ఏభాష అయినను ఇతరభాషలోనికి మార్చబడినప్పుడు దానియందలి మృదుత్వమును విడనాడి వైరస్యమును పొందును. యీగ్రంథమున శ్లోకార్థబోధకొరకు వ్రాయబడిన తెలుగుతాత్పర్యము స్వల్పతాత్పర్యము గలిగియున్నది. ఆది సహింపతగినదే. ॥౨౧॥

శ్లో॥ లోకస్య దృష్టిం ప్రతిపద్య విద్యా
సమన్వయే దుర్గతి రేవ తాభిః।
లోకస్య దృష్టిం వినివర్త్య విద్యా
సమన్వయే సద్గతి రేవ తాభిః॥ ॥౨౨॥

విద్యలన్నియు వైద్యవ్యాప్తికొరకు పుట్టబడినవి గాన లోకదృష్టితో విద్యలను సమన్వయించుటచే దుర్గతియు, లోకదృష్టిని మళ్ళించుకొని వివేకదృష్టితో సమన్వయించుటచే సద్గతియు కలుగుచున్నది. ॥౨౨॥

శ్లో॥ అనుక్రమే యే నవజా వికారా
స్తాత్కాలికా స్తే సముపాసితవ్యాః।
తత్తత్క్రియావ్యాపకకృత్సుధీభిః
కాలానుసారవ్యవహారదక్షైః॥ ॥౨౩॥

పరంపరాగతమయిన ముఖ్యకల్పమందు తాత్కాలికములయిన యే యే మార్పులు నూతనముగా బయలుదేరుచున్నవో కాలానుసారవ్యవహారములయందు సమర్థులైనట్టియు ఆయా కల్పములయందు వ్యాపకము చేయుచున్నట్టియు బుద్ధిమంతులచే ఆమార్పులన్నియు ఆచరించబడగినవి అయి వున్నవి.

శ్లో॥ భాషాంతరాపరిచయాధియుతాత్మకానాం
కుగ్రామవాసభిషజా మధికోపకారః।
భవ్యశ్చ సర్వగృహిణా మపి కల్పితోయం
నానావిధాగదవివేకసమంజసాయ॥ ॥౨౪॥

ఇతరభాషలయొక్క పరిచయములేనందున దిగులుపడిన మనస్సుకలిగినట్టియు, కుగ్రామములయందు నివసించియున్నట్టియు, వైద్యులకు మిక్కిలి ఉపయోగమయినట్టియు ప్రతిగృహస్థునకు ముఖ్యమయినట్టియు, యీగ్రంథము సమస్తవిధౌషధములయొక్కయు పరిజ్ఞానముకొరకు కల్పించబడినది. ॥౨౪॥

శ్లో॥ యద్భైషపంచాశతి రక్షరాణాం
సమస్తశాస్త్రశ్రుతిమూలరూపాః।
అతోర్క్షపంచాశతి చౌషధానాం
సమస్తవైద్యాగమమూలరూపాః॥ ॥౨౫॥

కేవల పంచాశద్వర్ణములే సమస్త వేదశాస్త్రములయొక్కయు మొదటిస్వరూపము లెట్లగుచున్నవో అట్లే యిక్కడచెప్పబడిన పంచాశౌషధములే (వర్ణాగదములే) సమస్తవైద్యశాస్త్రములయొక్కయు మొదటిస్వరూపములు అగుచున్నవి.

శ్లో॥ అభ్యాసానుసరీ కలేతి నిగమా జ్ఞాత్వా పురైకౌషధం
తద్యోగోపశమ క్రియాపరిచయ పాండిత్యతా మార్జయేత్।
ఏవంచ క్రమశో న్యదౌషధమపి స్వస్యాధికారా ద్భిష
క్సంపాద్యాఖిలతంత్ర మార్గవిదసౌ భూయాత్ప్రియత్నాద్ధ్రువం॥

(ఏవిద్య అయినను అభ్యాసమువలన పట్టుబడును) అని శాస్త్రములకలదు. గాన వైద్యాభిలాషగలవాడు ముందుగా ఒక ఔషధమును తెలుసుకొని దాని ప్రయోగోపసంహారములయొక్క వైశద్యమును అలవరచుకొనవలెను. యీప్రకారమే మరియొకటిమొదలు క్రమక్రమముగా తనయొక్క అధికారమునుసరించి అలవరచుకొని యీవైద్యుడే తగినప్రయత్నములవలన సమస్తవైద్యశాస్త్రములయొక్కయు మర్మములను గుర్తెరుంగువాడు కాగలడు ॥౨౬॥

శ్లో॥ వైద్యాగమాబ్ధితరణే నిహతోద్యమానా
మప్యాగమేషు విదితే స్వధిషై స్సుధీభిః
వైద్యాగమప్రితరణే సుధియాం కరోమి
శిరీ సోమయాజికృతిసత్పథనామధేయాం॥ ॥౨౭॥

బుద్ధిమంతులయిన అనేకమందిచే సమస్తశాస్త్రములు తెలుసుకొనబడినవైనను వైద్యశాస్త్రమను సముద్రమును దాటుటయందు కొట్టబడిన ప్రయత్నములవారలకు వైద్యశాస్త్రజ్ఞానము కలుగుటకొరకు పరీక్షామానుడయిన సోమయాజికృతి అయిన సత్పథమను నామను చేయుచున్నాను. ॥౨౭॥

శ్లో ॥ ఆయుః కామయమానేన
ధర్మార్థ సుఖసాధనే।
ఆయుర్వేదోప దేశేస్మి
న్విధేయః పరమాదరః॥ ॥౨౯॥

ధర్మార్థసుఖములకు సాధనమయిన యీ ఆయుర్వేదోపదేశమునందు ఆయుర్వాఞ్ఛ్యమునుగోరు పగితిమానవునిచేతను పరమాదరణము చేయదగినది. ॥౨౯

శ్లో ॥ కాలాంతరానేకకవిపగ్ధికాండ
పగికల్పితగ్రంథపరంపరాభి।
కూపాదివాంఛ స్స్వమతాభిలాష
ప్రయోజనం రాంతు భవిష్ణవోపి॥ ॥౨౮॥

ముందు ముందు బయిలుదేరబోవు వర్తమానులు ఆయా కాలములయందు అనేకులయిన కవిపుంగవులచే రచింపఁబడు గ్రంథపరంపరలచే నూతివల్ల మంచినీళ్ళుతెచ్చి వారివారి స్వేచ్ఛానుకూలవిషయములను గ్రహింతురుగాక. ॥౨౮॥

శ్లో ॥ చికిత్సికజ్యోతిషమంత్రవాదా
పదేపదే కాతుక మావహంతి।
అన్యాని శాస్త్రాణి వినోదమాత్రం
సాందృష్టికం తేషు ఫలం న కించిత్॥ ॥౩౦॥

వైద్యము, జ్యోతిషము, మంత్రశాస్త్రము ప్రత్యక్షఫలము కలుగుటచే పగితిక్షణము సంతోషమును కలుగఁజేయుచున్నవి యివిగాక యితరశాస్త్రములయందు వినోదమాత్రమే ఫలితముగ ని పగత్యక్షఫలితము లేశమయినను గానరాదు. ॥౩౦

శ్లో ॥ ఓషధీశస్య సోమస్య యజనం సోమయాజితా।
తతోసోమయాజి శబ్దార్థో భిషగిత్యభిధీయతే॥ ॥౩౧

ఓషధులకు పగిభువయిన చంద్రునికి పూజచేయుటయే సోమయాజిశబ్దమునకు యౌగికార్థము. గాన సోమయాజి అనగా వైద్యుడు(అనియు సత్పథం అనగా మంచిమార్గము అనియు, సోమయాజిసత్పథం అనగా వైద్యులకు మంచిమార్గమనియు నిర్వచనము) ఇందుకు శ్రుతిపగమాణము "ఓషధయ స్సంవదంతే సోమేన సహరాజ్ఞా। యస్మై కరోతి బాహ్మణస్తగ్ం రాజన్పారయామసి॥" తమకు రాజా అయిన చంద్రునితో ఓషధులు చెప్పుకొనుచున్నవి— మాకు రాజవగు ఓచంద్రుడా!

బ్రహ్మనిష్ఠుడయిన వైద్యుడు మమ్మలను యెవరికొరకు ఉపయోగించునో అట్టివాని ని మేము తప్పక (ఆరోగ్యవంతునిగా చేయుచున్నాము) రోగములనుండి దరి జేర్పగలము. ॥30॥

శ్లో। పాఠ్యభ్యాసకసౌఖ్యదప్రకరణా న్యాస స్సమస్తాగమే
ష్వవ్యస్మిన్నిగమే వినాప్రథమతః పాఠ్యాని బాలైరితి।
ప్రథాప్రక్రియాప్రకరణా న్యుక్తాని సంస్కృత్య తా.
న్యంతేవాసిగణైర్ద్రశేషభిషజ స్స్వధ్యాపయం స్త్వాదరాత్ ॥

సమస్తశాస్త్రములయందును పాఠ్యభ్యాసకులగు ప్రవేశసుఖమును కలుగజేయు ప్రకరణములు కలిగియున్నవి గాని వైద్యశాస్త్రమునందట్టి ప్రథమపాఠ్యములయిన ప్రకరణములులేవు. అని బాలకులకు మొట్టమొదట చదువుకొనుటకు యోగ్యమయినప్రకరణములు చెప్పఁడినవి. గాన వైద్యులనువారందరున్ను వీటియందలి దోషములను సవరించి అదరముతో తమశిష్యబృందముచే జదివింపజేయుదురుగాత.

శ్లో॥ అలం శిశుత్వే జనసి పయాంసి
తృప్త్యై న తాని క్రమశశ్శిశూనాం।
పారంభ తృప్తా వల మవ్యయం చ
తృప్త్యై న భూయా ద్ధృఢవిక్రమాణాం॥ ॥33॥

బాల్యావస్థయందు తృప్తికరమయిన తల్లిపాలు దృఢశక్తికిలిగిన పిల్లలకు క్రమక్రమముచే ఎట్లు తృప్తికరముకావో అట్లే ప్రథమాభ్యాసము తృప్తికరమయిన యోగ్యగ్రంథమున్ను పరిజ్ఞాధికులకు తృప్తికరము కాదు ॥33॥

శ్లో॥ పరిపాక్కృతా జాతకమర్మబోధినీ
తతోర్ధనారీశ్వరనామకవ్రతం।
శ్రీసోమయాజ్యంకితసత్ప్రథాభిదం
సుచితశ్చిత్రాగదసంగ్రహాఖ్యకం। ॥34॥

మొదట జాతకమర్మబోధిని అను గ్రంథమున్ను పిమ్మట అర్ధనారీశ్వరవ్రతము అను (గౌరీతపస్సాంపత్తిదాయపత్తిపాదకము) గ్రంథమున్ను తరువాత చిత్రాగదసంగ్రహమను పేరుగల సోమయాజిసత్ప్రథమున్ను నాచే వ్రాయబడెను. ॥34॥

శ్లో॥ యుంక్ష్వ ప్రస్తుత రుగ్మ వైద్య వికృతీ శ్చాస్త్రానభిజ్ఞాగద
కారాణా ముపకారికాం చ సుగమా భ్యానానుకూలాంకృతిం।

కుర్వాత్యాధునికై స్సుహృద్భి రితరైః కై శ్చిత్స్వయం చోదితః
కర్తుం తద్విషయపరిశ్రమం సులభం గ్రంథం భవా మ్యుద్యతః॥

ప్రస్తుతకాలమందు వైద్యులయొక్కయు, రోగులయొక్కయు, విలక్షణములయిన నడతలను బేర్చి శాస్త్రజ్ఞానసంపన్నులుకాని వైద్యులకు ఉపయోగమయినటువంటిన్ని, సులభప్రవేశానుకూలమయినటువంటిన్ని, గ్రంథమును వ్రాయవలసినది అని ఆధునికులచేతను, స్నేహితులచేతను, ఇతరులచేతను, మరికొంతమందిచేతనున్ను ప్రేరేపింపబడినవాడనై పూర్వోక్తవిషయములను సులభముగా తెలియజేయుయీగ్రంథమును రచించుటకు ఉద్యుక్తుడనైతిని, ॥3౫॥

శ్లో॥ శాస్త్రేషూక్త మశేష మేవ విబుధై ర్వాచ్యం పునర్నాస్తివా
ప్యాత్మ జ్ఞాత పరిస్థితి ప్రకటనం తత్కాలజానాం విధిః।
త న్మత్కాలపరిస్థితిప్రకటనం మత్కార్య మిత్యూహయా
మద్దీగోచరసర్వలోకవిషయా విజ్ఞాపితా భావినాం॥ ॥3౬॥

విద్వత్ప్రకాండులచే లోకమునకు అవసరమయిన పరిస్థితివిషయమును శాస్త్రములయందు పూర్తిగా చెప్పబడియేయున్నది లోకమునకు అవసరమయిన చెప్పవలసినవిషయము శాస్త్రమునందు చెప్పక వదలిపెట్టినది కానరాదు. అయినప్పటికిని ఎవరెవరి కాలములయం దెట్టిపరిస్థితులు లోకమున కనుపించుచున్నవో ఆపరిస్థితులను ప్రకటనచేయుట అయా కాలములయందున్నవారి విధి అయివున్నది గాన నాయొక్క కాలమందుగల పరిస్థితులను ప్రకటనచేయుట నావిధి యనెడు ఊహచే నాకు తెలిసినంతవరకు లోకమున వర్తమానకాలమునగల పరిస్థితులు కాబోవువారికి విజ్ఞాపన చేయబడుచున్నది. ॥3౭॥

శ్లో॥ జ్యోతిర్వైద్యక శాస్త్ర మాత్రిహననా దోర్ధ్వగ సిత్కాణాంనృణాం
నూనం సంహృత ఏవ వైతృకదినాభావా త్తిథివ్యత్యయాత్।
ఉద్వాహాదిముహూర్తసత్యసమయాజ్ఞానాత్కసిద్ధాంతినాం
స్వచ్ఛంద ప్రహితా గదా దసుహరా ద్దుర్వైద్యకానామపి॥ 3౮

జ్యోతిర్వైద్యశాస్త్రములయొక్క సాలిత్యమువలన పితృదేవతలయొక్కయు మనుష్యులయొక్కయు పరస్థితి నిశ్చయముగా హతమయినది ఎట్లనగా సిద్ధాంతుల తిథివ్యత్యయముచే పితృదినము నశించుచున్నది. ఇందువలన పితృదేవతలయొక్క తిథి తెలియుటలేదు. వివాహాది శుభముహూర్తములయందు నిజమయిన శుభముహూర్తము తెలియకపోవుట తటస్థమగుచున్నది. దుర్వైద్యులచే యథేష్టముగా ప్రయోగింపబడిన ప్రాణహరములగు మందులచేమనుష్యులయొక్క జీవితము కొట్టబడుచున్నది.

శ్లో॥ మధ్యేష్వపి వైద్యశాస్త్ర మతులం లోకోపయోగం మహ
త్తస్యాధ్యం చిరకాలపారపరనా భ్యాసైర్బుద్ధైః కేవలం।
తాదృక్శాస్త్ర మసంస్కృతై రభిమతం నిర్వర్త్యతే నిర్భయా
ద్యత్త చ్చితి మతీవ వాంఛతి జన స్తేభ్య శ్చికిత్సామితి॥ 3౮॥

వైద్యశాస్త్రము అరుశాస్త్రములలోను మానవులకు సంతతిదినము పరమావశ్యకము. పండితులగుచారిచే అవైద్యశాస్త్రము చిరకాలపారపరనముచేతనున్ను, అభ్యాసముచేతనున్ను సాధింపతగియున్నది. యిట్టివైద్యశాస్త్రము చదువుకొనినవారిచే వారివారియిష్టానుసారము నెరవేర్చబడుటయు లోక మిట్టివారివలన చికిత్సనుకోరుటయు మిక్కిలిచిత్రము. ॥3౮॥

శ్లో॥ ఆయుర్వేదదమితి స్మరంతి కతిచి త్కాలోచితాఽసంస్కృతం
స్వాభ్యస్తాన్యమతక్రియాపరిచయా త్సమ్యఙ్నతద్భావ్యతే।
యద్వస్తు ప్రకృతౌ నజాతు వికృతౌ రోగా న దోషేతరా
స్సంస్కారావసరోపి తస్య న కదా వైద్యానుమేయా ద్వినా॥ 3౯॥

కొంతమంది తమకుగల యితరవిధక్రియాపరిచయముచే ఆయుర్వేదమునకు కాలోచితసంస్కారము (రివెర్చి) జరుగుటలేదని తెలంచుచున్నారు ఇది అసంగతము. ఏలననగా వస్తుగుణము ఎల్లప్పుడున్ను ఒకటే రోగములు ఎప్పుడున్ను దోషజన్యములే. గాన వైద్యులు ఊహకలే ఆయుర్వేదమునకు సంస్కార మెన్నటికిన్ని అవసరములేదు ॥3౯॥

శ్లో॥ గ్రంథానకార్షు ర్మహత స్సుధీందా
స్తే పాఠగతా ప్రథమకారకా స్తత్।
పర్యః పురస్తా దయమేవ బాలై
స్తద్గ్రంథ జిజ్ఞా సుభి రాదరేణ॥ ॥౪౦॥

మేధావంతులయినవారు మహత్తరములయినగ్రంథములను రచించిరి. మొదటనే చదువుటకు అట్టిగ్రంథములు బుద్ధికిలొంగవు. గాన అగ్రంథములను చదువదలచినబాలకులు ముందుగా యీగ్రంథము చదువుతగినది. ॥౪౦॥

శ్లో॥ ప్రవిశ్య దుర్గేపి యథా కథంచి
త్తత్ర శ్చిత్పథై రేవ కృతప్రవేశాః।
అదా వశక్తా అపి సంచరేయుః

క్రమా ద్యథేష్టంచ తథాత్ర బాలాః॥ ॥౪౧॥

చొరరానిపరిదేశములయందుకూడ అతికష్టముచే కొన్నిపదములచే పరివేశించి పిమ్మట గమ్యస్థానమునకు చేరినవారై స్వేచ్ఛగా సంచరింతురు. బాలకులుకూడ ఆటులే మొగట అశక్తులయినప్పటికిన్ని కొన్నిపదములచే యీగ్రంథమందు ప్రవేశముకలవారై యథేష్టముగా సంపూర్ణపరివేశము కలవారలగుదురు. ॥౪౧॥

శ్లో॥ శాస్త్రేషు సర్వేష్వపి సంత్యసంఖ్యా
శ్చర్చాపరిధానా విషయా స్సమంతాత్।
తే కింతు విద్వాన్నిపుణైరుపాస్యా
నాభ్యాసయోగ్యాః పరిధమే ర్బకానామ్॥ ॥౪౨॥

పరితిశాస్త్రమందును ఎక్కడికక్కడికే చర్చింపవలసినవిషయములు సంఖ్యాతీతములు. ఆవిషయములు శాస్త్రపారంగతులయినవారికి అవసరములుగాని పరిధమాభ్యాసకులకు అవసరములేదు. ॥౪౨॥

శ్లో॥ స్మరణార్థో మితామ్నాయో ఽమితామ్నాయో భ్రమార్థకః।
అభ్యాసకై ర్మితం జ్ఞేయం నిష్ణాతైరి మితం మితం ॥॥౪౩॥

మితామ్నాయము, స్మరణకనుకూలము అమితగ్రంథభాహుళ్యము భ్రమకు కారణము గాన అభ్యాసకులచే మితగ్రంథపఠనము చేయుతగినది ప్రౌఢులచే మితగ్రంథపఠనమును అమితగ్రంథపఠనము కూడ చేయుతగినది

శ్లో॥ గ్రంథానలోకభీతానాం వైద్యానా మధునా ధ్రువం।
సూత్రిపాత్రియో భవే త్సోమయాజిసత్ప్రథనామకః ॥౪౪॥

గ్రంథపర్యావలోకనాభీతులైన వైద్యులకు వర్తమానకాలమున యీసోమయాజిసత్ప్రథమను గ్రంథము సూత్రిసమానమయినది.

శ్లో॥ విషగ్భిః పర్యతే సోమయాజిసత్ప్రథనామకః।
అధీత ఏవ దుర్బోధ స్సర్వవైద్యాగమస్థితిః ॥౪౫॥

యీసోమయాజిసత్ప్రథమను గ్రంథము వైద్యులచే పరింపబడినచో సమస్తవైద్యశాస్త్రమర్యాదయు తెలుసుకొనబడినదగును.

శ్లో॥ సంస్థాసు లోకోద్ధరణాయ సంతి
స్వదాపకుర్వం త్యతిధీపసంగాత్।

తేభ్యాసకై రభ్యసితుం న శక్యా
జ్ఞానాభివృద్ధ్యై సుధియాం భవంతి॥ ॥౪౬॥

సభలయందు విద్వాంసులు లోకోద్ధారణకొఱకు సామాన్యులబుద్ధికి గోచరలుగాని మహత్తరవిషయములనుగురించి ప్రశంసించుచుందురు. అట్టివిషయములు అభ్యాసకులకు దురవగాహములున్ను, మేధావంతులకు జ్ఞానదాయకములున్ను అగుచున్నవి. ॥౪౬॥

శ్లో॥ పరస్పరాశ్రయా విద్యా స్వానాలం స్వసమర్థనే।
తస్మా త్సర్వకలాభిజ్ఞా దేవ తత్త్వ మవాప్యతే॥ ॥౪౭॥

విద్య అనునది ఒకి దానితో నొకటి సంబంధము కలిగియున్నది. గాన ఇతరవిద్యయొక్క సహాయ మవసరములేకుండా ఏవిద్యకును దానితోనే దానికి సమాధానముకుదరదు అందుచే సమస్తవిద్యలయొక్క పరిచయముగలవానికే విద్యలయందలియాధార్ఢ్యము తెలియబడుచున్నది ॥౪౭॥

శ్లో॥ సద్య స్సంస్కరణాచ్ఛ్యతేశ్చ లఘున శ్శాస్త్రంచ ఘంటాపథ
స్థత్రిత్వేరివ రక్షితం యది యథాపూర్వత్వ మేత్యన్వహం।
ఏకస్యాస్థలలోకసంవృత మిదం కార్యం త్వసాధ్యం యతః
కర్తవ్యార్థవినిశ్చయే బుధసమావేశాయ సంస్థాః కృతాః ॥౪౮॥

స్వల్పముగా సలితమయిన శాస్త్రమును ఎప్పటికిప్పుడు అక్కడనున్నవారు సంస్కరించి సంరక్షించుచుండినయెడల రాజమార్గమువలె ఎల్లప్పుడున్ను నవీనముగానే ఉండగలదు సర్వలోకాయతమయిన యీశాస్త్రరాజమార్గసంస్కారము ఒకనికి శక్యముకానందున వీటిని పునరుద్ధారణాకార్యనిశ్చయమువిషయమై అందుకు సమర్థులయిన పెద్దలయొక్క సమావేశముకొరకు సంస్థలు ఏర్పాటు కాబడినవి.

శ్లో॥ నీతిపరివృఢ్యై కతి చిచ్చలోక జ్ఞానాభివృద్ధ్యై వ్యవహార వృద్ధ్యై।
పరిస్తావనాయాం కతిచిచ్చికిత్సాజ్ఞానాభివృద్ధ్యై కతిచి త్పరిశిష్టాః॥

యీగ్రంథము చాలభరకు నీతియొక్క అభివృద్ధికొరకున్ను లోకజ్ఞానాభివృద్ధికొరకున్ను, ప్రాసంగికజ్ఞానాభివృద్ధికొరకున్ను, చికిత్సాజ్ఞానాభివృద్ధికొరకున్ను ఉపయోగించుచున్నవి. ॥౪౯॥

శ్లో॥ లిఖంతు కావ్యా న్యవయో యది స్యుః
పరిస్పరిసాయంతు సురూపవత్యః।

శూరాస్తు కర్వంతు పరోపకారం
తదైవ తేషాం సఫలం హి జన్మ॥ ॥౫౦॥

కవియగువాడు కావ్యములను వ్రాయవలెను. రూపవతియగు స్త్రీ సంతానమును కనవలయును. శూరుడగువాడు పరోపకారమును జేయవలయును. అప్పుడే వారివారిజన్మలకు సార్థక్యము ॥౫౦॥

శ్లో॥ కియాన హం సత్కృతికల్పనాయ
విద్యాధికేభ్యస్తు వినేశ్వరేచ్ఛాం।
అగుప్తవిద్యోపధికం యథైవ
భుఙ్క్తే దదాతి స్మ ధనాధికేభ్యః॥ ॥౫౧॥

దరిద్రహీనుడు ధనాధికునికంటెను అధికపదార్థములు నెట్లనుభవించుచున్నాడో మరియు ధనాధికులనుమించి వితరణము నెట్లుజేయుచున్నాడో అట్లే పరమేశ్వరానుగ్రహముకంటె వినాగా సత్కావ్యమును రచించుటకు నేనెంతటివాడను. ౫౧

శ్లో॥ ధాతా యథా బహుఘనేషు వటాదికేషు
కూష్మాండకే ఘనసువర్ణఫలం యునక్తి।
వాణీ విశాలమతిమత్సు విచక్షణేషు
గ్రంథప్రకల్పనమతిం జడమావృణోతి॥ ॥౫౨॥

బ్రహ్మదేవుడు మిక్కిలికొప్పరయిన మఱి మొదలయిన వృక్షములుండగా మిక్కిలి అల్పమయిన గుమ్మడితీగెయందు గొప్పదియు, సువర్ణము కలదియు అగు ఫలములను ఎట్లు నిర్మించెనో అబ్రహ్మదేవునికి భార్యయగు సరస్వతీదేవియు విశాలమయిన మేధాశక్తిగల విద్వాంసులుండగా నావంటి మందబుద్ధిగలవానికి గొప్పదియు సువర్ణములు గలదియు మంచిఫలితముగలదియు అగు యీగ్రంథమును నిర్మించు సామర్థ్యమునుగూడ అట్లే సమకూర్చెను. ॥౫౨॥

—♦ విద్వత్ప్రార్థన ♦—

శ్లో॥ కుగ్రామే జననం నివాస మపి కుగ్రామేఽధికారశ్చమే
విద్యావ్యాపకసావకాశరహిత వ్యాపారసంఘాస్పదః।
ఆత్మానందశమగ్రహాహతబలం తాంతం దధాన స్థత
స్వాంగే పాగ్భవవాసనావిధివశాప్రాప్తా కృశా పాండితీ॥ ॥౫౩॥

కోసు ఒన్నించినది కుగ్రామము, నివసించినదికూడ కుగ్రామము. ఇదియుకు గాక కుగ్రామమునసే విద్యావ్యాసంగము కును సాధకాశమునేని వ్యాపారములకు ఉనికిపట్టయిన గ్రామాధికృతోద్యోగము, మంయు అత్యాసందకమగ్రహాపాత ఒలముకలపాడను యీ కారణములచే పాండిత్యమును నాయొక్క శరీరమునందే కృశించిపోయినది ॥౫౨॥

శ్లో॥ సామాన్యపరీక్షయే తి ర్ధితా స్తూలాత్మనా సర్వగు
జ్ఞానమాని పరీక్షాహధాని కతిచి త్కాన్వధానుపానాదికాన్।
తత్తద్వ్యాధినివేచనౌషధగుణ కాధక్రియాకల్పనం
నృద్ధానా ముపదేశేత స్వానుభవా ద్గ్రంథాంతరై ర్జ్ఞాయతామ్॥

బాలకులకు సామాన్యజ్ఞానము కలుగుటకొరకు మూలదృష్టిచే సర్వరోగముల యొక్కయు కొన్ని కొన్ని గుణములను రోగములయొక్క నామములను అయా రోగముల నుపశమింపజేయు మందులను అనుపానము మున్నగు చికిత్సలను చెప్పబడినవి. ఇవిగాక అప్పటికప్పుడు తాత్కాలికముగా సంభవించుచుండెడువ్యాధుల వివరణములను అయావ్యాధులకుండు వాడవగినమందులను అనుపానము మున్నగు విషయములన్నియు పెద్దలయొక్క ఉపదేశమర్మమును స్వానుభవమువల్లను గ్రంథపరిచయమువల్లనును తెలుసుకొనుచుండవలెను ॥౫౩॥

శ్లో॥ అనంతశాస్త్రం బహువేదితవ్య
మల్పశ్చ కాలో బహవశ్చ విఘ్నాః
యత్సారభూతం తదుపాసితవ్యం
హంసో యథా క్షీర మివాంబుమిశ్రం॥ ॥౫౪॥

శాస్త్రము అపారమయినది తెలుసుకొనవలసినవిషయములు సంఖ్యాతీతములు. కాలవ్యవధి మిక్కిలితక్కువ. విఘ్నములు మెండు గాన నీరములతోగలసిన పాలను హంసవలె సారమయిన విషయమును మాత్రమే గ్రహింపవలెను ॥౫౪॥

శ్లో॥ రోహంతి బీజాని కడంగరేపి
గృహ్ణాంతి నిష్ఠ్యూతరసాలసారం।
పిపీలికా స్వర్ణకృదుల్కకేభ్య
స్వర్ణం తథా సారవిన స్వదస్మాత్॥ ॥౫౫॥

పొల్లులోకూడా విత్తనములు దగబడి మొలచుచున్నవి. చీమలు నమిలి ఉమ్మి వేసిన నెరుకుపిప్పియందలి సారమును గ్రహించుచున్నవి. మసిగట్టువాడు సువర్ణము

కలిగిన మసిబొగ్గులలోనుండి సుగన్ధమునుతీయుచున్నాడు. అప్రకారమే సారచిత్తులు అయినవారు యీగ్రంథమువల్లనుంచి మంచినే గ్రహింతురుగాక, ॥౫౫॥

శ్లో॥ యద్వర్షం మధుతా ముపైతి సుభువి క్షీరత్వ మత్యూషరే
శుక్తౌ మౌక్తికతా ముపైతి సదసత్సంసర్గభిన్నా కృతిః।
గ్రంథ స్తద్వదయం విశేషసుగుణే సత్కావ్యతాం దుర్జనే
దుష్కావ్యత్వ ముపైతి దోషగణనా సర్వోపలబ్ధీశ్వరే॥ ॥౫౬॥

వర్షము మంచినేలయందు మంచినీళ్ళుగాను, చవటనేలయందు ఉప్పునీళ్ళుగాను, ముత్యపుచిప్పలయందు ముత్యములుగాను, ఉపాధులయొక్కమంచిచెడ్డలనుసరించి మారిపోయినట్లు యీగ్రంథముకూడా సుగుణసంపదకలవారికి సత్కావ్యముగాను దుర్గుణసంపదకలవారికి దుష్కావ్యముగాను కనుపించును ॥౫౬॥

శ్లో॥ అసమ్య గస్తీహ సతాం న కించి
త్సమ్యఙ్నదోషైకదృశాం మఖీహ।
అయంతు తస్మా దుభయప్రమోదం
దిశ త్యజస్రం సమమేవ నూనం॥ ॥౫౭॥

యీగ్రంథమందు సజ్జనులకు దోషములున్ను, దుర్జనులకు సాధువిషయములున్ను కనుపించవు. గాన యీగ్రంథము సజ్జనులకును దుర్జనులకును కూడ సమానముగానే సంతోషమును కలుగజేయును. ॥౫౭॥

శ్లో॥ దుర్జనో దోష మాదత్తే దుర్గంధ మివ సూకరః।
సజ్జనస్తు గుణగ్రాహీ హంసః క్షీర మివాంభసః॥ ॥౫౮॥

సూకరము దుర్గంధమునుబలె దుర్జనుడు దోషమును, హంస క్షీరమిశ్రితమైన నీరమునుండి క్షీరమునుబలె సజ్జనులు గుణమును గ్రహింతురు. ॥౫౮॥

శ్లో॥ భూజన్మతా కర్మపథానుగానాం
స్యాద్దూషణా యాపిచ భూషణాయ।
తద్దూషణం భూషణ మప్యపాస్య
గ్రంథోయ మార్యైవ మయా కృతోభూత్॥ ॥౫౯॥

కర్మమార్గానుసారులగు మానవులకు భూమియందు జన్మముకలుగుట దూషణకొరకున్ను భూషణకొరకున్నుకూడ ఆయివున్నది గాన దూషణ భూషణములను లెక్కచేయక నాచే యీగ్రంథము గచింపబడెను. ॥౫౯॥

శ్లో॥ కర్తా నాహం సర్వకర్తైవ యస్మా
జ్జీవే ష్వంత ర్వ్యాపకః పేరకశ్చ।
తద్దూష్యోహం నాస్మి సద్వైద్యకానాం
యత్నాధూనాం శిష్యశిష్యోస్మి ధన్యః॥ ॥౬౦॥

చరాచరస్వరూపమయిన సమస్తజీవులయందు వ్యాపించియున్నట్టియు, ప్రేరేపించుచున్నట్టియు సర్వకర్త ఎవ్వడుకలడో వాడే యీగ్రంథరచనకు కర్తగాని నేను కాను. అందుచే నేను దూషింపబడనేరను ఆధియునుగాక నేను సద్వైద్యులకున్న పండితులకున్న శిష్యశిష్యుండను అయి ధన్యుడనైతిని ॥౬౦॥

శ్లో॥ కోయం స్వల్పమతిః కిమస్యవిదితం చేత్యాగ్రహం మాకృధాః
పూర్వైర్యత్కథితం సుయూపరిచితం సంశ్లోకితం నాన్యధా।
ఊంతవ్యం విబుధై స్సుగంధమరుత స్సంవాంతిచే త్కుత్రచి
త్సారగ్రాహివిశుద్ధబుద్ధిసహితో నాఘ్రాతి కోవా జనః॥ ౬౧॥

మందబుద్ధియగు వీడెవడు? వీడికేమి తెలుసును! అని నాయందు కోపమును చేయవలదు. పూర్వీకులచే ఏదిచెప్పబడినదో ఆదియే నావల్ల అభ్యసింపబడినది. ఆదియే యీగ్రంథమున నాచే వ్రాయబడినదిగాని స్వకపోలకల్పితము ఏమియులేదు. గాన విద్వాంసులు తనుమింతురుగాక! రసమిసమేతమయిన గాలి వీచునపుడు ఎక్కడనో ఒకదగ్గిర ఆపరిమళమునుగ్రహించెదవారుగాని విస్మరించువారుగాని ఉండకపోరు ॥౬౧॥

శ్లో॥ న పాంతి భేకా స్సరసమంబుపద్మం
దూరస్థభృంగాస్తు తదేవ పాంతి।
తద్వైవ కేచి న్నపరంతు కేచి
త్సరంతు తస్మా న్నహి మే విషాదః॥ ॥౬౨॥

కప్పలు తమ సమీపమందున్న పద్మసౌరభమును అనుభవింపజాలవు. తుమ్మెదలు దూరమునందుండియు ఆపద్మసౌరభమున అనుభవింపగలుగుచున్నవి. అలాగున నే కొంతమంది ఈగ్రంథమును పరింపకుందురుగాక కొంతమంది పరిశీలింతురుగాక. దానికలన నాకు విషాదములేదు. ॥౬౨॥

—♦ కలిప్రకృతి ♦—

శ్లో॥ నిస్సారా పృథివీ నిరౌషధిలతా నీచా మహత్వం గతాః
భర్తా దారవశ స్సువాగపజయీ పుత్రాః పితృద్వేషిణః।
రాజానో ర్థపరాః ప్రజాః కుటిలినో విప్రా వికర్మస్థితా
ఇత్యేవం విదితాగుణాః కలియుగే ధర్మా వనాంతర్గతాః॥ ౬౩॥

పృథివి సారశూన్యమయింది ఓషధులును లతలును సారశూన్యములగును అల్పులు అధికులగుదురు భర్తలు భార్యలకు లొంగియుందురు. యథార్థవాదులు అపజయముగలవారగుదురు. కుమర్తృలు తండ్రులతో కలహపడుదురు. రాజు పన్నులను పెంపుచేయును ప్రజలు కపటమనస్కులగుదురు బ్రాహ్మణులు స్వకర్మపరిత్యాగమును చేయుదురు. యీపరికారము కలియుగమునందు అన్నియు అధర్మములే పరిఢలియుండును ధర్మములు మనుష్యులలేని అడవులయందుండును. ॥౬-౩॥

శ్లో॥ స్త్రీభిః పుమాంసః కులశాభి రార్యా
జామాతృభిస్స్వా మహిమాభి రఘ్నాః।
హతాస్మయేన పరిభవోఽసతాస
ద్వృత్తక్రియా స్సూచిముఖక్రియాభిః॥ ॥౬-౪॥

స్త్రీలచే పురుషులున్ను వ్యభిచారస్త్రీలచే పతివ్రతలున్ను జామాతలచే పుత్రులున్ను మహిషములచే గోవులును అహంకారముచే పరిభవులును అసత్యముచే సత్యమును యింజక్కులచే అనూచానక్రియలున్ను కొట్టబడుచున్నారు అనగా పరిధానమయినవానికంటె అపరిధానమయినవానియందు ఆదరణము అధికమనితాత్పర్యము

శ్లో॥ అధార్మికా ధర్మవిధిపరిధర్మకా
మూర్ఖా బుధజ్ఞానపరీక్షణోద్యమాః।
సతీవ్రతోత్సాహసరాశ్చ పాంసులా
వ్యత్యస్తధర్మస్య కలే ర్నమోనమః॥ ॥౬-౫॥

అధర్మపరివర్తకులే ధర్మవిధిపరిధర్మకులు. మూర్ఖులే పండితులనుపరీక్షించుపదవులుకలవారు. స్త్రైరిణులే పతివ్రతలయొక్కతలను వెక్కిరించువారు. యిట్టివ్యత్యాసధర్మభూయిష్ఠమయిన కలిప్రభావమునకు నమస్కారము ॥౬-౫॥

శ్లో॥ లబ్ధపతిప దాచార్యం లబ్ధారోగ్య శ్చికిత్సకం।
లబ్ధపుత్రా పతిం ద్వేష్టి లబ్ధపారస్తు నావికమ్॥ ॥౬-౬॥

విద్యనుపొందినవాడు గురువుతోను, ఆరోగ్యమునుపొందినవాడు వైద్యునితోను పుత్రవంతురాలయిన స్త్రీ భర్తతోను అవలిదరినిచేరినవాడు నావదాటించిన నావికునితోడను కలహింతురు. ॥౬-౬॥

శ్లో। యావత్ఖనిస్థం బహుమూల్యరత్నం
తత్రత్య సామాన్యసమానమేవ।
విద్యాధికం మృత్యు వినాసకోపే
తథైవ సామాన్యసమాన ఏవ॥ ॥౬-౭॥

విలువగలరత్నము గనిలోనుండున్నంతవరకు అగనిలోని సామాన్యశిలలవలెనే ఎట్లుకనుపించునో అట్లే విద్యాధికులుకూడ తమతమ నివాసప్రదేశములయందు ఆపరిసరములయందున్న సామాన్యజనులవలెనే సంచరించుచుందురు ॥౬౭॥

శ్లో॥ పురైవ సంతేః కవయోఽద్యచాపి
తే భావికాలేపి పున ర్భవంతి।
అద్యాపి పూర్వస్య చ భేద ఏష
శ్శైలాదృశాం మానకృ దవ్య మృగ్యః॥ ॥౬౮॥

కవులు పండితులు మున్నగువారు పూర్వకాలమందువలెనే యిప్పటికాలమందును నుకిలగు. భవిష్యత్కాలమందుకూడ నుండకలరు పూర్వకాలమునకును ఇప్పటికాలమునకును గల భేదమేమనగా ఆటువంటికవులయొక్కయు, పండితులు మున్నగువారియొక్కయు సన్మానముచేయువారు యీ కాలమునందరుదు. ॥౬౮॥

శ్లో॥ షణ్ణాం రుచీనా మిన్ధవస్య
రుచిప్రధానస్య మనోహరస్య।
యథా న మూల్యం సుధియః ప్రజానాం
వాణీ తథా నైవ కలా విభాతి॥ ॥౬౯॥

అరుచులలోను మనస్సునకు ఆహ్లాదకరమయినట్టియు, రుచులలో ముఖ్యమయినట్టియు, ఉప్పునకువలె ప్రజలలోకూడ పండితులకు విలువతక్కువగుటచే ఆ పండితులవాక్కున్న పుణ్యము యీకలియుగమున ప్రకాశించుటలేదు ॥౬౯॥

శ్లో॥ సంత్యేవా ర్థినశ్శ్వాశ్చ ఒభావ స్స్వార్థవ్యయాలక్ష్యకా
స్తేగోష్ఠీషు సతామతీవ విముఖా ష్షండా ష్షకాంతాస్వివ।
రత్నానా మపివారకేపి జలధౌ క్షోణ్యాంచ రత్నానినా
పాతుం తృట్పరిపీడితై రనుచితం తాన్మృగ్యతం సజ్జనైః॥ ॥౭౦॥

తమతమ ధనవ్యయమునకు లెక్కచేయుని ధనవంతులు యిప్పుడున్న వేనకువేలుగలరు. గాని వారు పండితగోష్ఠులయందు సుందరాంగులయందు నపుంసకులవలె విముఖులు. సముద్రుడు రత్నాకరుడయినప్పటికిని అసముద్రయినందున్న ఉప్పునీళ్ళు గాని రత్నములుగాని దప్పిగొన్నవారి దాహశాంతికి పనికిరావు. ఇట్లే పండితగోష్ఠివిముఖులయిన ధనవంతులద్రవ్యము సత్పురుషులఆసుధవమునకు ఉపయోగము కానేరదు.

శ్లో॥ హర్మ్యస్థాన మధర్మకర్మవితతే స్మర్మానభర్మాసనం
శాస్త్రస్తోమలలాటభూలిపిలయ శ్శాంతి స్సవానామపి।
సర్వామ్నాయవచస్సమాపనదినం సంస్థాఽనవర్ష్యాధిపే
రర్థాశాజనిభూ రభూ దిహ మహానర్థావ హోయం కలిఃll౭౧ll

అధర్మకర్మలకు సౌధము, దురహం కారమునకు బంగారుసింహాసనము, శాస్త్ర సముదాయముల లలాటలిఖితమునకు లయసమయము, యజ్ఞ యాగాదికర్మితువులకు సమాప్తి, సమస్త వేదములయొక్కయు ఉపసంహారదివసము, దుర్మార్గులనుపూజించుస్థానము దరిద్యాళకు పుట్టిల్లు యీకలియుగము యిట్టిగొప్పవయిన అనర్థములకు మూలాయతనము. ll౭౧ll

—♦ వైద్యుని మహత్వశుచిత్వములు ♦—

శ్లో॥ బ్రహ్మ కేవలదేహద స్మనుభృతాం కర్మానుగుణ్యక్రమా
త్తత్తత్కర్మ ధనప్రదానవివిధవ్యాధివ్యథాజర్జరం।
యోవద్యా త్తదనామయం దృఢతరం కృత్వాపున స్సత్వరం
స్వా స్థ్యవ్యాధివికారవారకతయా పిత్యక్షవిష్ణు ర్భిషక్॥ ll౭౨ll

సృష్టికర్త వారివారికర్మలకుతగిన దేహమునుమాత్రమే యివ్వగలుగుచున్నాడు సవైద్యుడు వారివారికర్మలకుప్రధానమయినవివిధవ్యాధులచే శిథిలమయినదేహమును శీఘ్రకాలములో దృఢమయినదానినిగాజేసి యిచ్చుచున్నాడు గాన సవైద్యుడు రోగులపాలిటి ప్రత్యక్షవిష్ణువు. ll౭౨ll

శ్లో॥ చికిత్సకో నామ పరప్రమాదే
స్వశక్తివిశ్రాణన మాతనోతి।
యదిత్యవశ్యం తదిహప్రశంస్యం
రుగ్వారితావా ప్యనివారితావా॥ ll౭౩ll

వ్యాధి ఉపశమించినను ఉపశమింపకున్నను ఆపత్కాలములయందు వైద్యుడగువాడు తనకుగల యావచ్ఛక్తిని ధారపోయుమన్నాడన్నమాట ఏదికలదో అదియే కొనియాడతగినది. ll౭౩ll

శ్లో॥ మస్తే దుస్తరవేదనాకబళితే మగ్నేస్వరేంతర్గళం
తప్తాయాం జ్వరపావకేన చ తనౌ తాంతే హృషీకవ్రజే,
దీనే బంధుజనే కృతపరిలపనే ధైర్యం విధాతుం పునః
కశ్శక్తః కలితామయపరిశమనా ద్వైద్యాత్పరోవిద్యతే॥ ౭౪॥

శిరస్సు భరింపరాని బాధకలిగి స్వరము కుత్తుకయందే లీనమై శరీరము జ్వరాగ్నిచే తప్తమై ఇంద్రియసముదాయము స్వాధీనముతప్పినదై బంధుజనమంతయు విచారించుచుండగా సంప్రాప్తమైనవ్యాధిని తొలగించువైద్యునికంటె ధైర్యముకలుగజేయుటకు సమర్థులు ఎవరుకలరు? ॥౨౨॥

శ్లో ॥ వైద్యః కులీనో యదివాధమోపి
పారిణాస్పదత్వా త్పతతం స శుద్ధః।
స్పృశ్యస్తతో రుగ్మిభి రేవ వైద్య
స్తదౌషధం గాంగ మివాతిపూతమ్॥ ॥౨౩॥

సద్వైద్యుడు మహాకులమందుపుట్టినవాడైనను నికృష్టకులమందు పుట్టినవాడైనను ప్రాణములనురక్షించుటకు ఆధారభూతుడు. గాన నిత్యశుద్ధుడుగాన ఇతడురోగులచే నిస్సంశయముగా స్పృశింపబడవచ్చును అవైద్యుడిచ్చినమందు గంగాజలమువలె పరమపవిత్రమైనది. ॥౨౪॥

శ్లో ॥ అస్పృశ్యోరుగ్మిస్పృశతాఘుచింతా
న నిత్యశుద్ధస్య చికిత్సకస్య।
అస్పృశ్యవైద్యస్పృశతాఘుచింతా
న రుగ్మిణాం రుక్పరిశామకాలే। ॥౨౫॥

వైద్యుడు నిత్యశుద్ధుడగుటచే యీరోగిని స్పృశింపవచ్చును, యీరోగిని స్పృశింపకూడదు అను నియమములేక ఎల్లజాతులవారిని స్పృశింపవచ్చును, రోగవ్యాప్తికాలమున రోగులు తమతమ ప్రాణధారణముగాను యీవైద్యుని స్పృశింపవచ్చును యీవైద్యుని స్పృశింపకూడదు అను నియమము అవసరములేండా వైద్యుడేజాతివాడైనను నిస్సంశయముగ స్పృశింపవచ్చును. ॥౨౬॥

—♦ సద్వైద్యలక్షణము ♦—

శ్లో ॥ లోకమేధ్యినవచేతనిందయా
జన్మపత్రిఫలితప్రశంసనం।
కచ్చురార్థయుతినామయక్రియా
తద్వ్రయం పరిహరే ద్విధిజ్ఞ॥ ॥౨౭॥

లోకమునకు బవిత్రమైన సద్గుణములయొక్కయు నిందచే జాతకఫలితము

నుపెప్పుటయు మలినపదార్థపరీక్షోగముయొక్క-దోషముచే వైద్యమును వాటిబలవ సంధవించుపాపము పరిహరించుకొను సామర్థ్యములేనివాడు విడిచిపెట్టబలయును.

శ్లో॥ లోకోత్తరగర్వసంధవిశిక్షణేన
చర్చాజయ స్యాన్నజయఃక్రియాసు।
క్రియాజయోభ్యాసగురూపదేశ
హస్తపరిభావాగమనుశిక్షణేధ్యః॥ ॥౭౮॥

లోకోత్తరమైన ఉద్గ్రంథపఠనముచే వాదమునందు జయముకలుగును గాని చికిత్సలయందు జయముకలుగదు అభ్యాసపాటవము, గురూపదేశము, హస్తపరిభావము శాస్త్రాధ్యయనము అనువాటివలన చికిత్సాజయముకలుగును, ॥౭౮॥

శ్లో॥ పాత్రీపరిధానం ఖలుశాస్త్ర మేత
ద్గవి తృణం క్షీర మహేఃపయశ్చ।
విషం యథాస్యా దమృతం విషంచ
విషం తథైవా మృతమర్థాయాం॥ ॥౭౯॥

గోవులయందు గడ్డి పాలుగాను, పాములయందు పాలు విషముగాను ఎట్లు మారిపోవుచున్నవో అట్లే యీవైద్యశాస్త్రము అర్థశ పరిధానముగాగలది. ॥౭౯॥

శ్లో॥ విశ్వాస ఏవాత్ర మహాన్పరిధానో
విశ్వాసహీనస్య వృథా సుధాపి।
సుహంతి సుంతాపిశి నచాంపి నృణాం
శుద్ధక్రియా ఏవ ఇహ ప్రతీతేః॥ ॥౮౦॥

మాటలే మహామంత్రములు, చెట్లే శుద్ధక్రియలు అనుపరీక్షితబలన చికిత్సావిషయమున నమ్మకమే ముఖ్యమైనది. ఆటిసమ్మకలేనివానికి అమృతముకూడా వ్యర్థముఅగును ॥౮౦॥

శ్లో॥ శరీరజవ్యాధివినిర్ణయశ్చ
నిర్ణీతతద్వ్యాధివికారశాంతిః।
వైద్యస్య వైద్యత్వ మిదం ప్రసిద్ధం
న వైద్యకోన్యః పరిభూరాయుష స్యాత్॥ ॥౮౧॥

వైద్యుడు వైద్యత్వమెంతటరకనగా యీవ్యాధి ఫలానిది అని నిర్ధారణ చే

యుటయు, అవ్యాధికి శమనోపాయము చెప్పటయు ఇంతే కాని వైద్యుడు అయు ర్దాయమును పోయగలిగినసమర్థుడు కాజాలడు ॥౮౧॥

శ్లో॥ గురోరధీతాఖిలవైద్యవిద్యః
పీయూషపాణిః కుశలః క్రియాసు।
నిరాగ్రహో ధైర్యధరః కృపాళు
శ్శుద్ధోధికారీ భిషగీదృశ స్స్యాత్॥ ॥౮౨॥

సద్గురువులవల వైద్యశాస్త్రసాంప్రదాయమును చక్కగా గ్రహించినవాడు ను, అమృతహస్తముకలవాడును, చికిత్సాసామర్థ్యము కలవాడును, కోపములేని వాడును, ధైర్యవంతుడును, దయాళువును, పరిశుద్ధుడును అయిన వైద్యుడు చికిత్సచే యుటకు అర్హుడు అట్టివాడె సద్వైద్యుడని వ్యవహరింపబడుచున్నాడు. ॥౮౨॥

శ్లో॥ దాక్షిణ్యవానేవ విధిస్వరూప
శ్చికిత్సకస్యా దసతాం సతాంచ।
అభేదబుద్ధ్యా కురుతే చికిత్సాం
స ఏవ సద్వైద్య ఇతి ప్రదిష్టః॥ ॥౮౩॥

అందరియందు సమానబుద్ధికలవాడే భగవత్స్వరూపుడు, అయోగ్యులకును, యోగ్యులకునుకూడ సమానబుద్ధితో ఎవడు చికిత్సచేయునో వాడే సద్వైద్యుడని చెప్పబడుచున్నాడు ॥౮౩॥

శ్లో॥ యో వై చికిత్సానిపుణ స్సమస్త
రుగ్జ్ఞానవా న్శాస్త్రవిచక్షణశ్చ।
సత్క్రియాయాయూ మపి తస్య సిద్ధి
ర్భవత్యవశ్యేన న సంశయోత్ర॥ ॥౮౪॥

క్రియలయందు నేర్పరియు, సమస్తరోగములను గుర్తరింగినవాడును, వైద్య శాస్త్రపరిశ్రమకలవాడును అగు వైద్యునికి చికిత్సలయందు జయముచేకూరును॥౮౪॥

—♦ కువైద్యలక్షణము ♦—

శ్లో॥ ఉపేక్షతే పక్వగదస్య శాంత్యై
యత స్త్వపక్వస్య గదస్య శాంత్యై।
వితద్విధో జ్ఞానలవానభిజ్ఞః
క్రియాస్వనర్హ్యాఖ్యు (కూటవైద్య॥) వైద్యజాల్మ॥ ॥౮౫॥

పక్వమయినవ్యాధియొక్క చికిత్సయందు ఉపేక్షించునట్టియు, అపక్వమయినవ్యాధియొక్క శాంతికొరకు ప్రయత్నించునట్టియు యిటువంటిజ్ఞానములేని మూఢవైద్యుడు చికిత్సచేయుటకు అర్హుడు కాడు. ॥౨౫॥

శ్లో॥ న ధాత్వో ర్విజ్ఞానం న చ పరిచయో వైద్యకనయే
న రోగాణాం తత్త్వానగతి రపి నో వస్తుగుణధీః।
తథా ప్యేతే వైద్యా ఇతి తరళయంత్రో జడజనా
ననూ న్మృత్యో ర్బ్భృత్యా ఇవ వసు హరంతే గదజుషామ్॥౨౬॥

ధైర్యవంతులగు మూఢవైద్యులు నాడీజ్ఞానమును, వైద్యశాస్త్రపరిచయమును, రోగపక్వాపక్వజ్ఞానమును ఔషధీగుణజ్ఞానమును ఎరుంగకయే వైద్యులమని పేర్లు పెట్టుకొని తెలియనివారిని భ్రమింపజేయుచు మృత్యుదేవతలకు దూతలై అనేకమంది రోగులయొక్క ప్రాణములనున్ను ధనమునున్ను అపహరించుచున్నారు. ॥౨౬॥

శ్లో॥ మిథ్యామధైర్వాంత మృషాకషాయై
రసహ్యాలేహ్యై రయథార్థతైలైః।
వైద్యా ఇమే వంచితరుగ్వరార్థాః
పిచండభాండం పరిపూరయంతి॥ ॥౨౭॥

వైద్యవేషధారులగు దుర్మార్గులు శాస్త్రోక్తములుగాని అబద్ధపుమందులచేతనున్ను, అసహ్యకరములయిన లేహ్యములచేతనున్ను, అబద్ధములైన వైద్యకపాయాదులచేతనున్ను, తమతమయిష్టానుసారముగా చికిత్సలుచేసి రోగులను మోసగించి తమపాడుపొట్టలను నిండించుకొనుచున్నారు ॥౨౭॥

శ్లో॥ అకాలమృత్యోర్ హరతారమూర్తయే
నమోఽస్తు వైద్యాయ యమాగ్రిజాయ।
యమస్త్వసూనేవ హరత్యశేషా
నహో నను ప్రాణధనాని వైద్యః॥ ॥౨౮॥

అకాలమృత్యుస్వరూపుడును, యమధర్మరాజానకు అన్నగారును, అగుమూఢవైద్యునకు నమస్కారము. యమధర్మరాజు ప్రాణములను మాత్రమే హరించుచున్నాడు. మూఢవైద్యుడు ప్రాణములనుగాకుండగ ధనమునుకూడా అపహరించుచున్నాడు. (కనుక నీ యమునికి అన్నగారు.) ॥౨౮॥

శ్లో॥ సంన్యస్తపాపస్మరణాంతరాత్మనా
మనన్యవిశ్వాసయుతానుహారిణామ్ ।
అజ్ఞాతరుజ్మూఢచికిత్సకానాం
నమో స్త్రిసంధ్యం నరమేధయాజినామ్॥ ॥౮౯॥

పాపభీతిని విడిచిపెట్టినటువంటిన్ని, ఇతరులను నమ్మక తనను నమ్మినవారి ప్రాణములనుమాత్రమే అపహరించునటువంటిన్ని రోగతత్త్వజ్ఞానములేకుండగ చికిత్సలకు సిద్ధపడునటువంటిన్ని నరులతో యాగముచేయు దుష్టవైద్యులకు త్రికాలముల యందు నమస్కారము. ॥౮౯॥

శ్లో॥ విద్యాధికానా మచికిత్సకత్వా
చ్చికిత్సకానా మనధీతృకత్వాత్।
విద్యాచికిత్సాన్వయహీన ఏక
శక్తోప్యయం నైవ చికిత్సకస్యాత్॥ ॥౯౦॥

విద్యాధికులు, చికిత్సావిషయముల నెరుంగనివారున్ను చికిత్సకులు శాస్త్రజ్ఞానములేనివారున్ను ఆయివున్నారు. శాస్త్రజ్ఞానమున్ను, చికిత్సాజ్ఞానమున్ను ఈరెండున్ను కలిగియున్నవాడే వైద్యులగుదురుగాని ఈరెంటిలో ఒకదానియందు సమర్థత కలిగియున్నప్పటికి రెండవదానియందు సమర్థతలేనియెడల అట్టివాడు వైద్యుడనిపించుకొనవీలరాదు. ॥౯౦॥

— ♦ అమృతహస్తలక్షణమ్ ♦—

శ్లో॥ యస్యోష్ణరేఖా బహవోంగుళీషు
వైద్యం త మేవాఽమృతహస్త మాహుఃl
పరీక్షికి యా న్యా త్పిఫలైవ తస్య
పరిమాదికే ష్వశ్వినయో రివ స్యాత్॥ ॥౯౧॥

ఎవనియొక్కచేతివ్రేళ్ళయందు ఊష్ణరేఖ లధికముగా నుండునో అట్టివాడు అమృతహస్తుడని చెప్పబడుచున్నాడు. ప్రమాదకరమయినవ్యాధులయందుకూడ అట్టి అమృతహస్తునియొక్క చికిత్స అశ్వినీదేవతలయొక్క చికిత్సవలె సఫలమయినదై అగుచున్నది. ॥౯౧॥

దగ్ధహస్తలక్షణం

శ్లో॥ కుష్ఠం పంగుం బధిరం మమతిం చాంధకం శీఘ్రకోపం
దుర్విత్తం వై మలినవసనం సర్వవిద్వేషభావమ్।
మూర్ఖం స్తబ్ధం దురితనచసం సంతతం కాష్ఠవాదం
సంధ్యాస్నానస్మృతివిరహితం పాణిగాఽకృష్ణరేఖమ్॥ ॥౯-౨॥

కుష్ఠురోగి, కుంటివాడు, చెవిటివాడు, మతిస్థిరములేనివాడు, గుడ్డివాడు, శీఘ్రకోపముగలవాడు, దుర్వ్యనిష్కర్షచేసుకొని చికిత్స సరిగాచేయనివాడు, మలినవస్త్రధారి, అందరితోను కలహించుస్వభావముకలవాడు, తెలివితక్కువవాడు, మందమతికలవాడు, కదిలిక లేనివాడు, దుర్భాషలాడువాడు, ఎల్లపుడు పిడివాదముచేయువాడు, సంధ్యావందనము, స్నానము, జపము చేయలేనివాడు అరచేతియందు నల్లని రేఖలు గలవాడు వీరు దగ్ధహస్తులుగాన విడిచిపెట్టవలెను. ॥౯3॥

శ్లో॥ వక్తాచ్ఛిష్టం వచనసమయే పైతృకగ్రామచారం
వామాభ్యాసం కుటిలహృదయం చాపి విశ్వాసఘాతమ్।
మిథ్యావాదం వికలకరణం కర్కశం మూర్ఖచిత్తం
ష్ఠా తైవ్తాదృగ్విధగుణయుతా స్వర్జయే ద్దగ్ధహస్తా॥ ॥౯-3॥

తుంపరలు చెదరునట్లు మాట్లాడువాడు, కాగ్ధదివసమున కాగ్ధమునిమిత్తము గ్రామయాచనకు బయలుదేరువాడు, ఎడమచేయి ప్రధానముగాగలవాడు, దుర్మార్గుడు, నమ్మినవారిని మోసముచేయువాడు, అబద్ధమాడువాడు ముదిమిరాక్షసుండే వరణకువాడు, కఠినమనస్కుడు, మూర్ఖస్వభావముకలవాడు వీరు దగ్ధహస్తులుగాన విడిచిపెట్టవలయును. ॥౯3॥

శ్లో॥ దుర్మంత్రీ రాజ్యనాశాయ గ్రామనాశాయ దుర్భిషక్।
స్యాలకో గృహనాశాయ సర్వనాశాయ మాతులః॥ ॥౯-౪॥

మంత్రి చెడ్డవాడయినచో రాజ్యనాశనమున్ను, వైద్యుడు చెడ్డవాడయినచో గ్రామనాశనమున్ను, భార్యసోదరుడు చెడ్డవాడయినచో గృహనాశనమున్ను, మేన మామ చెడ్డవాడయినచో సర్వనాశనమున్ను కలుగును. ॥౯౪॥

శ్లో॥ వైద్యం పానరతం నటం కుపరకం స్వాధ్యాయహీనం ద్విజం
యుద్ధే కాపురుషం హయం గతరయం మూర్ఖం పరివ్రాజకమ్।
రాజానంచ కుమంత్రిభిః పరివృతం దేశంచ సోపప్లవం
భార్యాయౌవనగర్వితాం పరరతాం ముంచంతి శీఘ్రం బుధాః॥

తాత్కాలికబోధయిన వైద్యుని, ఉచ్చారణవిశుద్ధి లేని నటుని, వేదము చదువని బ్రాహ్మణుని, యుద్ధమందు వెనుకకుమరలినవానిని, వేగముగానడవని గుర్రమును, మూర్ఖుడయిన యతిని, దుర్మంత్రులతోకూడుకొనిన రాజును, ఉపదేశముతోకూడుకొన్న దేశమును, యౌవనమత్తురాలును పరులయందాసక్తికలదియు నగు భార్యను తెలివిగలవాడు తీవ్రముగా విడిచిపెట్టవలెను ॥౯౫॥

—♦ మూఢవైద్యులకు కీర్తికారణం ♦—

శ్లో॥ అజ్ఞోపి సర్వజ్ఞసమీపదేశే నిశ్శంక మూహ్యానబలా చ్చికిత్సాన్
కరోతి ధైర్యాదితి యద్యధేష్టం తత్తాతమవ్యాజగృహస్థవైద్యమ్

మూఢజనులచే పిలువబడి సర్వజ్ఞులయిన వైద్యుల సమీపదేశములయందు అజ్ఞుడయినవైద్యుడు నిస్సంసయముగా తనయిష్టానుసారము చికిత్స చేయుమన్నా ఉన్న మాట యేదికలదో !ఆది వైద్యులయొక్క తాతమవ్యాజ్ఞానములేక అహ్వానముచేసిన గృహస్థులలోపము. ॥౯౬॥

శ్లో॥ నోగా స్సమస్తాః కతిచి ద్భవేన
శామ్యం త్యవశ్యం స్వయమేవ నూనం।
తథావిధవ్యాధయ ఏవ మూఢ
వైద్యస్య కీర్తిం పరినర్తయంతి॥ ॥౯౭॥

ఏవిధమో కొన్ని కనవ్యాధులుతిప్ప సామాన్యముగా చాలావ్యాధులు వాటంతట అవియే తగ్గుచుండును చికిత్సనేయటలో ఇట్టివ్యాధులే మూఢవైద్యుల కీర్తిని విస్తరింపజేయుచున్నవి. ॥౯౭॥

—♦ వైద్యులపారిశ్రమ్యం ♦—

శ్లో॥ ఆద్యాహృతా స్నిగ్ధసమూహృతశ్చ
మధ్యాహృతా సంతసమూహృతశ్చ
ఏవంచ రోగోపశమక్రియాసు
కర్తేహ కస్యాస్య ఫలం సుపర్యేష్యః॥ ॥౯౮॥

చికిత్సావిషయమై మొదట తీసుకురాబడిన వైద్యునికంటె మధ్య తీసుకురాబడినవాడును, మధ్యకాలమున తీసుకురాబడినవానికంటె రోగాంతమున తీసుకురాబడినవాడును పర్యాలోచకులుగా కనుపడెదరు. ॥౯౮॥

—♦ వైద్యసాంకర్యం ♦—

శ్లో॥ ఏకశాస్త్రవిధానేన వినాన్యౌషధైః క్రియామ్ ।
యస్మా త్కరోతి నైకోపి సంకరా స్సర్వరీతయః॥ ॥౯౯॥

ఇతరవిధములయినమందులను వాడకుండా ఒకవిధమయిన మందులనే వాడి చికిత్స చేయకపోవుట సంకరచికిత్స అని చెప్పబడుచున్నది. ॥౯౯॥

శ్లో॥ అసాంప్రదాయాచరణై రపూర్వ
క్రియాభి రప్యద్యతనై శ్చికిత్సా।
గ్రంథైర్భిషగ్భిశ్చ యుగక్రమేణ
ప్రత్యేకరీతిః ప్రతిభాత్యపారా॥ ॥౧౦౦॥

అసాంప్రదాయములయిన ఆచరణములచేతనున్ను, నవీనములయిన క్రియావిధానములచేతనున్ను, అధునికులచే విలక్షణముగా కల్పింపబడిన చికిత్సావిధానము. గ్రంథములచేతనున్ను, వైద్యులచేతనున్ను యుగధర్మమును అనుసరించి వివిధములుగానున్నది. ॥౧౦౦॥

శ్లో ॥ ఆహూయంతి పున స్త్యజంతి పున రాహూయంతి వైద్యాన్బహూ
న్రోగార్తోపకం పటు మేకదా ఒపటు మముం స్మృత్వాన్యదాన్యం పటుం।
దాస్యం తౌషధ మాహృతం బహువిధం స్వాప్తై ర్భిషగ్భిః ప్రేషితం
స్వేచ్ఛాసంకరతాం నయం త్యనుచితాహారాదిభి ర్వ్యాధిషు॥

అనేకమంది తరచుగా కంటికి కనుపించిన ప్రతివైద్యునిన్ని చికిత్సకొరకు పిలిపెట్టుచు పెంటనే వానిని తిరిగి విడిచిపెట్టుచు మరియొక వైద్యుని పిలిపెట్టుచుందురు. వారికితోచినట్లెల్ల చికిత్సలవిషయమ్మై ఒకానొక వైద్యుని సమర్థునిగాను, మరల వానిని అసమర్థునిగాను, మరియొకప్పుడు మరియొకనిని సమర్థునిగాను, తిరిగి వానినే అసమర్థునిగాను తలంచుచు వారివారియిష్టానుసారము వైద్యులను మార్చుచుందురు. యిటిగాక తమమిత్రులచేగాని ఆప్తులచేగాని పంపఁబడుమందులను యితరులకు తెలియకుండగ రోగులకుపోయుచుందురు. ఈపద్ధతి రోగమునకు విరుద్ధమయిన మందులను, ఆహారములను, అనుపానముల మొదలయినవాటినియిచ్చి సంకరమును పొందించుచున్నారు. ॥౧౦౧॥

మూఢరోగులు

శ్లో॥ దత్తౌషధం చే దహితం యది స్యా
త్పథ్యాదికం వైద్యకకల్పితం చ।
స్వయం త్వకృత్వైవ భిషక్ప్రణీతం
వదం త్యహో కృతిమదుర్గుణాం స్తు॥ ॥౧౦౨॥

వైద్యుడిచ్చిన మందుగాని, చెప్పినపథ్యపానాదులుగాని తమకు అంగీకారము గాలేనప్పుడు ,అమందు పుచ్చుకొనకయు, పథ్యపానములు చేయకయు, చేసినట్లు నటించి వాటివలన దుర్గుణములు గలిగినవని అపద్ధపుమాటలుచెప్పుచుందురు. ॥౧౦౨॥

శ్లో॥ నోచే ద్వికారం స్వకృతా దపథ్యా
త్తద్దోపయ త్యేవ వికారహేతౌ।
న తౌషధే న్యశ్యతి వానుపానే
చికిత్స కైర్జ్ఞేయ మిదం రహస్యం॥ ॥౧౦౩॥

రోగి తానుచేసిన అపథ్యములవలన వికారము కలుగకున్నచో దానిని కప్పిపుచ్చును. ఒకవేళ వికారము కలిగినచో ఆవికారదోషమును ఔషధమందో అనుపానమందో ఆరోపించును. యిట్టిరహస్యము గుర్తించుకొనుచుండవలెను. ॥౧౦౩॥

దోషప్రకోపస్వభావము

శ్లో॥ ఊర్ధ్వప్రపాతా ద్విషభక్షణాద్వా
జీవ త్యహో నిర్వికల స్తథైన।
అపథ్యదోషా దపి నిర్వికార
స్తథా ప్యపథ్యం న కదాపి కుర్యాత్॥ ॥౧౦౪॥

ఉన్నతప్రదేశమునుండి పడినను, విషముతిన్నను వికారముచెందక ఒకానొకప్పుడు మానవుడెట్లుజీవించుచుండునో అప్రకారమే రోగములయందుకూడ అపథ్యాదులవలన వికారము కలుగకపోవచ్చును ఇట్లని బుద్ధిపూర్వకముగా అపథ్యాదులను చేయరాదు. ॥౧౦౪॥

శ్లో॥ అధిశేతే యథా భూమిం బీజం కాలే చ రోహతి।
అధిశేతే తథా ధాతుం దోషః కాలే చ కుప్యతి॥ ॥౧౦౫॥

విత్తనము భూమియందు ఆణగియుండి కాలాంతరమున్నది మొలిచినట్లు వాతాదిదోషములుకూడ తమతమ స్థానములయందు ఆణగియుండి కాలాంతరమున పరికోపమును చెందుచున్నవి. ॥౧౦౫॥

శ్లో॥ అపరిజ్ఞాయైవ వరాను బీజాని కతిచి ద్భువి।
కాలాంతరే పరిరోహంతి కేచి దోగాశ్చ తాదృశాః॥ ॥౧౦౬॥

కొన్నివిత్తనములు (బ్రహ్మదండిగింజలు వాటినే చిన్నపిల్లలు ఏలు అనికుక్కి-అడుచుందురు) భూమియందు పరిజ్ఞానించియు వర్షాకాలమందు మొలకలు అటుపిమ్మట మొలచినట్లుగా కొన్ని కొన్నిరోగములు అపథ్యదోషముకలిగినవెంటనే పరికోపమును చెందక కొంతకాలమయినపిదప పరికోపించును. ॥౧౦౬॥

——♦ ఆనుషంగికోపద్రవములు ♦——

శ్లో॥ అజ్ఞానినో వాపి వదం త్యుపాయం
పరిజ్ఞాధికేభ్య స్స్వమతానుసారమ్।
పారిణాంతకంవా స్వకృతం తమస్తం
నోచే ద్భరిష్యం త్యుపచారకాసాగ్ర్యా॥ ॥౧౦౭

అజ్ఞానులుకూడ పరిజ్ఞాధికులకంటె యెక్కువగా వారివారి యిష్టానుసారము వారికితోచినట్టి ఉపాయములను చెప్పుచున్నారు. పారిణాంతకమయినదయినను వారు చెప్పినది చేయనియెడల ఉపచారముచేయువాని బాధించుచుందురు. ॥౧౦౭॥

శ్లో॥ దర్విష్టు కుగ్మిణ మాగతాః పునరవిూ తూష్ణీం న గచ్ఛంతి తే
కేచి ద్భూతబలిం వదంతి కతిచి ద్దర్విౌత్వచం వాయనమ్।
దృగ్దోషం కులదేవతా నిరసనం హోమం గ్రహాణామిచం
చాపన్నా స్వ్యధయంతి తాని వివిధా న్యౌత్పత్యజంతౌషధమ్

రోగిని చూచుటకు వచ్చినవారు రోగినిచూచి ఊరక పెడలరు. వీరిలో కొందరు భూతబలియివ్వమనియు, మరికొందరు రక్షరేకులను కట్టించమనియు, మరికొందరు దిగతుడుపు పెట్టమనియు, మరికొందరు దృష్టిదోషమును తీయుమనియు, మరికొందరు యిలవేల్పును నిరశించుటచేగలిగినబాధగాన కులదైవతమును ఆరాధింపమనియుననియు, మరికొందరు గ్రహశాంతి చేయవలయుననియు వారివారి యిష్టానుసారము ఆపత్తీడితులను భ్రమింపచేయుదురు యీ ఆపత్తీడితులు మనస్థిమితములేక వారివాటలనువిని మతులను లోనికిచ్చుట మాని చేయుమన్నారు. ॥౧౦౮॥

శ్లో॥ ఆహారపానీయవిహారపథ్య
భేదాత్పునారుక్కుపగతేషు।
అపథ్యకారుక్కుపసేవితానా
మజ్ఞానినో వా పరికల్పయంతి॥ ॥౧౦౯॥

నిజమును తెలియనిమూఢులు ఆహారము, పానీయము, విహారము వీటియొక్క లోపమువలన రోగము తిరగబెట్టినదిఅను అపవాదమును కల్పించుచున్నారు. ॥౧౦౯॥

శ్లో॥ నాజ్ఞాతా వసతి స్వయం తు సహసా జ్ఞాతేవ మధ్యాగత
స్వాజ్ఞాతం విషయం విచక్షతి బహుజ్ఞాతేవ తద్బంధుభిః।
సద్య స్సాఖ్యసుఖాశయోజ్ఞనచనభ్రాంతా స్సువైద్యం త్యజం
త్యేవం వైద్యవిధా యథార్హ్యవిధినా లోకేచికిత్సాహతా॥౧౧౦

రోగమధ్యమున రోగినిచూచుటకు వచ్చినవారు తెలియనివారు తెలియునట్లూహించుకొనక రోగితోను రోగియొక్క బంధువులతోను తమకు తెలియనిరోగములనుగురించి మిక్కిలి తెలిసినవారివలె తమకుతోచినపరికారము ఉపన్యసింతురు రోగభయముచే లొంగిపోటునబడినవారు రోగికి తక్షణమే సుఖము చేకూరునటులు ఆశతో ఆజ్ఞానులుచెప్పిన వెర్రిమొర్రిమాటలను విని భ్రాంతిపడి వెక్కసంగా వైద్యముచేయుచున్న వైద్యుని తక్షణమే ఆలోచనలేక విడిచిపెట్టుచున్నారు. ఈరీతిగా వైద్యవిధాన మసంపూర్ణమగుచున్నది ॥౧౧౦॥

—♦ ముగింపు ♦—

శ్లో॥ ఛిత్వా సద్య శ్శ్రోణసుఖదాశంచనాజ్ఞప్రలాపా
న్నాజ్ఞో వాఽపత్ప్రతిహతమనా ముహ్యతి త్యక్తధైర్యః।
ఆపన్నాస్తై స్సపది విపదాం సంఘటంతే ప్రయత్నా
త్యాస్వాదృష్టం ఫలతి మహ నా తిచ్ఛలే స్సాధుమాత్రా॥

సాధ్వులుకూడా ఆపత్తువలన మనోధైర్యము చెడి తెలివిలేమిన చెవులకింపయిన ఆవాచ్యుల ఆడంబరవాక్యములనువిని తమకుగల ధైర్యమును పూర్తిగా కోలుపోవుచున్నారు. ఆపన్నులు సామాన్యముగా ఆపత్తులందుసు ఆవాచ్యులతో అప్రయత్నముగా కలుసుకొనబడుచున్నారు. ప్రతివారిని వారివారి పూర్వకర్మానుసారముగరోగములున్ను ఆరోగములయొక్క ప్రకోపోపశాంతములను సంప్రాప్తములు అగుచుండును. అయినప్పటికి వారివారి పూర్వకర్మానుసారము ఫలప్రాప్తి

కలుగుచుండును. ఆయిష్పటికిన్ని ఆపాత్రాలయొక్క సమావేశము యీఆపాత్రాల అమాటవినుట అవునని సాక్షిమాత్రములు. ॥౧౧౧॥

శ్లో॥ కేచి త్తత్ర నివాసవద్భి రఖిలై రూనాధికై ర్వైద్యకై
ర్వైద్యం కారయితుం యతంతి చ ముఖస్త్రీత్వై సమస్తాత్మనామ్
తస్మా దేకతమస్య వా వితతరుక్ఛాంత్యాం తు కస్యాపివా-
శ్రద్ధా పరిత్యుత నైవ కింతు భవితృస్వార్థాభిహారో భవేత్ ॥

కొందరు తమమట్టుపట్ల నివసించుమన్న పాచాన్యవైద్యులచేతనున్న గొప్ప వైద్యులచేతనుకూడా మొగమాటము చెడకుండా అందరిచేత వైద్యముచేయించుట మంచిదని తలంచి అపకారముచేయుటకు ప్రయత్నించుచున్నారు. ఇందువల్లనుంచి ఆవైద్యులలో ఒకరికిన్ని రోగశమనోపాయంచింత ఉండదు వైద్యముయొక్క పూచీ తమయందులేదని యెవరిమట్టుకువారు అశ్రద్ధచేయుదురు. దీనివలన ముందు జరగవలసిన ఆరోగ్యచికిత్సకు అంతరాయముకలుగును. ॥౧౧౨॥

శ్లో॥ కేచి ద్భ్రాతృముద్ధ్రిత మేవ శాంతిం
న వైద్యకాయ క్వ చి దప్యుశంతి।
ఆయాంతి నమ్రాః పున రామయేషు
వాగ్వంచకా విస్మృతపూర్వచేష్టితాః॥ ॥౧౧౩॥

కొంతమంది రోగముయొక్క ఊధృతస్థితినిమాత్రము మిక్కుటముగాచెప్పచుందురు. రోగికి కలుగుచున్న సుగుణసంపత్తిని చెప్పరు. ఒకానొకప్పుడు వైద్యుని అనాదరణచేసినవారు ఆమయవ్యాప్తికాలమున పూర్వము తామొనర్చిన అనాదరణము మాటనుమరచి మిక్కిలి నమ్రిభావముతో వచ్చెదరు. (దీనివలన ఒకొక్కప్పుడు వైద్యవైషమ్యము యేర్పడును.) ॥౧౧౩॥

శ్లో। హితాయ తత్రత్యచికిత్సకానాం
తేభ్యోఖిలేభ్యః పరితిగృహ్య జాయుం।
రుగ్ణాయ సత్వాన మృషానదంతే
గుణాగుణా న్కే చి దహో భిషగ్భ్యః। ॥౧౧౪॥

కొంతమంది తమచుట్టుపట్లనున్న వైద్యులకందరికిని తమయందు అభిమానము కలిగించుకొనుటకొరకు వారిసభ్ద మందులనుగ్రహించి ఆమందులను రోగులకివ్వక వారికితోచినపకారము గుణములనుగాని దోషములనుగాని అబద్ధపుసంగతులను చెప్పుచుందురు. ॥౧౧౪॥

శ్లో॥ ప్రతికిర్యాయాం సుచిత్సకేన
సమ్యక్కృతాయామపి వా స్వభావాత్।
నివారణస్య వ్యవధానహేతో
స్సమానయం త్యన్య మముం విసృజ్య॥ ॥౧౧౫॥

తెలివిగలవైద్యునిచే చికిత్స చక్కగాచేయబడుచున్నను స్వభావసిద్ధముగ కొన్నివ్యాధులు కదురుటకు ఆలస్యమగును. అట్టిసందర్భములలో ఆలస్యమును సహింపక మరియొకవైద్యుని తీసుకొనివచ్చి చికిత్సచేయింతురు ॥౧౧౫॥

శ్లో॥ యుక్తౌషధైః కుర్వతి సచ్చికిత్సా
మాప్తేపి వైద్యే సుకుమారతంత్రైః।
త్వక్పత్రిమూలై రుపతాపలేప
క్రియా స్సమిచ్ఛంతి హి కేచిదజ్ఞాః॥ ॥౧౧౬॥

తనుశ్రేమమునుకోరినవైద్యుడు ఆయారోగ్యయోగములయిన మందులచేతను సుకుమారములయిన చికిత్సలచేతనున్ను జాగ్రత్తగా చికిత్సచేయుచుండగా కొంతమందిఅజ్ఞానులు యెరగోచెప్పినపసళ్ళచేతనున్ను వేళ్ళయొక్కయు ఆకులయొక్కయు కషాయములచేతనున్ను, పట్టుచేతను, కాపడము మొదలయినవాటిచేతనున్ను చికిత్సలనుకోరుచు సద్వైద్యమును విడువమన్నారు ॥౧౧౬॥

శ్లో॥ రుక్పక్వకాలాగతపాంథవాక్యైః
విసృజ్య వైద్యం కురుతే తదుక్తం।
దైవేషుణం భూతబలిం వ్రతంవా
రుగ్వారితా వైరితి విశ్వసంతి॥ ॥౧౧౭॥

రోగము పక్వమయ్యేసమయమునకు వీధిలోకివచ్చిన ఏబైరాగిమాటలకో నమ్మి అంతటితో రోగపారంభములగాయితు వైద్యముచేసి రోగనివారణచేసినవైద్యుని విడచి ఆబైరాగిచెప్పిన దిగదుడుపుపెట్టుటగాని ఏతిరపతియో వెళ్ళిదమనిగాని ఏవ్రతమునో చేసెదమనిగాని మొక్కిక్రియు వాటివలన రోగము తక్షణమే మళ్ళిపోయినదని నమ్మెదరు. ॥౧౧౭॥

శ్లో॥ విశ్వాసశూన్యా ఇతి న త్యజంతి
విశ్వాసయుక్తా ఇతి తత్క్రియాంతం।
నేచ్ఛంతి రుక్శాంతిపరా రుగాదే
స్తుదంతి మూల్యౌషధయోజనాయ్య॥ ॥౧౧౮॥

వైద్యునియందు లేకకు నమ్మిక లేదని విడిచిపెట్టరు. నమ్మిక కలదని రోగము పూర్తిగాకుదిరేవరకు మాడరు. రోగప్రారంభములగాయతు యింకా రోగనివారణ కాలేదనియు మంచిమందులను వేయమనియు వైద్యుని పీడించుచుందురు. ॥౧౧౬॥

శ్లో॥ స్వస్యేష్టవైద్యా గమనాంతరేషు
తత్కాలదోషప్రకృతిప్రసక్త్యా।
బలాదనిచ్ఛంతి చుపి క్రియార్థమై
పరివేశ్య పశ్చా ద్విసృజంతి వైద్యమ్॥ ॥౧౧౭॥

తమకు ఇష్టమయినవైద్యుడు వచ్చేలోగా వైద్యసహాయప్రసక్తిచే తనయింటి శుద్ధ చికిత్సకుయిష్టపడనివైద్యుని బలాత్కారముగా వైద్యమునకు పరివేళపెట్టి తమకిష్ట మయినవైద్యుడు రాగానే విడిచిపెట్టెదరు. ॥౧౧౭॥

శ్లో॥ యత్కించ దప్యౌషధ మేన దీయతే
నైకోపి తేషాం గుణతః కథం భవేత్।
ఇత్యాశయా కాల మపాస్య మోహితాః
కుర్వంతి సాధ్యా స్వపన రపసాధ్యకాః॥ ॥౧౧౮॥

యేదో ఒకమందు యిప్పించుచున్నాముకదా వాటిలో ఏదో ఒకటి పనిచేయు కపోవునా అను ఆశచే కాలమును వెళ్ళబుచ్చి సులభసాధ్యమయిన వ్యాధులను అసా ధ్యములయినవాటినిగా చేయుచున్నారు ॥౧౧౮॥

శ్లో॥ రోగేషు వక్రగమనేషు భిషక్చికిత్సాం
ఆమోదయం త్యవిదితాసుయభీతిభీతాః।
రోగే స్వవక్రగమనేషు భిషక్చికిత్సాం
నామోదయంతి కిముతాపహసంతి వైద్యమ్॥ ॥౧౧౯॥

వ్యాధి అసాధ్యముగానున్నపుడు వ్యాధిని గుర్తింపలేక భయపడి వైద్యుడొట్టి విధముగా చికిత్సచేసినను దానిని అంగీకరింపరు. వ్యాధి మళ్ళినదనితోచినప్పుడు వైద్యుని చికిత్సకు అంగీకరింపరుసరికదా వైద్యునికూడ పరిహసింతురు. ॥౧౧౯॥

శ్లో॥ వైద్యాలబ్ధే ర్మాఢవిశ్వాసనత్వా
ల్లోకానాంభావ్యాపదజ్ఞానవత్త్వాత్।
తత్తత్కాలపాప్త జాయూ నసాంశ్చ
రుగ్ణాం దత్వా హంతి చాఽమూఢి రేవ॥ ॥౧౨౦॥

అవసరమయినప్పుడు వైద్యుడు లభ్యము కాకపోవుటవల్లనున్ను వెరిన మ్మకముకలిగియుండుటవల్లనున్ను మందు కలుగబోవు అసందర్భస్థితి తెలియకపోవు టవల్లనున్ను అయా కాలములయందు తమకుదొరకిన అనవసరములయిన మందులనున్ను కషాయాదులను రోగులకుయిచ్చి తుదకు పీటివల్లనే రోగికి ఆపాయముకలుగజేయు చున్నారు. ॥౧౨౨॥

శ్లో॥ వ్యామోహకాభూషణదర్పవేష్టైః
కుర్వంతి మాయాం బహవస్స్వకృత్యే।
తా నిస్స్వసంతః కలిచిత్కదాచి
ద్ధ్రాష్వాపి తేహ్యాపదమేవ యాంతి॥ ॥౧౨౩॥

అనేకమంది తమకృత్యములయందు ప్రజాసముదాయమునకు మోహము కలుగ జేయు అడంబరవేషములతోను, సంభాషణతోను మాయనుచేయుచున్నారు. లోక ములోఅట్టివారిని నమ్మి ఒకానొకప్పుడు మోసపోవుచున్నది. ॥౧౨౩॥

శ్లో॥ రుక్పక్వపథ్యాగదయోజనేషు
వైద్యా స్త్వనత్యోక్తశలవర్మనాయ।
రుక్ఛాంతివైద్యాభినివేశమాంతీం
త్యజంత వాచం స్ఫుటమన్యసూచీమ్॥ ॥౧౨౪॥

కొంతమంది వ్యాధియొక్క పక్వాపక్వతలను నిర్ణయించుటలోను పథ్యపా నాదులు కల్పించుటలోను మందులు మొదలయినవి యిచ్చుటలోను వైద్యునికంటె తమకే ప్రావీణ్యత కలదని వెల్లడిచేయుటకు రోగోపశాంతియందు వైద్యునకుగల వి శ్వాసమును తొలగించుటకు వృథాలాపములను పలుకుచుందురు. ॥౧౨౪॥

శ్లో॥ ఏకైక మాతారగదం మారుణద్ధి
భ్రమోన్మిశ్రం నావ మివార్ణవేన।
రుగ్ణాయ మాదేశగతిర్యశాంతి
శాంతేతి బల్యాదికృతోపచారైః॥ ॥౧౨౫॥

సుడిలో పడిపోవుటకు సిద్ధముగానున్న నావ లంగరుచేతవలె ఒకానొకప్పుడు ఒక్కమాత్రచేతనే రోగము అరికట్టబడుచున్నది. అట్టిచోట యిది వ్యాధికాదనియు గ్రహాదోషము మొదలయిన వీడు అనియు తామాచరించిన (బలి) దిగతుడుపులు మొ దలయినవి టిచేతనే వ్యాధిబలిని బాధ తొలగించినదనియు చెప్పుచూరుగు ౧౨౫॥

—♦ పాణ్డిత్యకృత్యం ♦—

శ్లో॥ కుగ్రామవాసః కులహీనసేవా
రసానభిజ్ఞపరిణయోపలబ్ధిః।
నివాసదేవాంతికరుక్షికిత్సా।
వర్జ్యాణి చత్వారి సదా సుధీభిః॥ ॥౧౨౬॥

కుగ్రామమునందు కాపురము, కులహీనుని కొలచుట, సరసమెరుగనివాని తోస్నేహము, కాపురమున్నదగ్గిర వైద్యముచేయుట కొప్పుకొనుట, యీనాలుగింటిని విద్వాంసుడగువాడు విడిచిపెట్టవలెను ॥౧౨౬॥

శ్లో॥ వివాహవైద్య వ్యవహారజంతు
సంధానదూరస్థితవాన్సుధన్యః॥
తృణేంధనాంభస్సుతవైద్యమిత్ర
పత్నీసమీపస్థితవాంశ్చ ధన్యః॥ ॥౧౨౭॥

వివాహము, .వైద్యము, వ్యవహారము ఒంటుసంధానము యీనాలుగింటియొక్క-యు సంధానమందు దూరముగా ఉన్నవారున్ను గడ్డి కంటచెరకు, మంచినీళ్ళు కుమారుడు, వైద్యుడు, స్నేహితుడు, భార్య వీరికి సమీపముగా ఉన్నవారునుధన్యులు

శ్లో॥ శాంత్యున్ముఖేవాపి గదే నివృత్తౌ
ప్రోక్తేపి ధైర్యే సతివైద్యకేన।
నరోగిణాం జాతు శుభాని కుర్యా
దతీంద్రియజ్ఞోపి కదాచ లోకే॥ ॥౧౨౮॥

వ్యాధి ఉపశమించుటకు ఉన్ముఖముగా ఉన్నప్పుడున్ను, శాంతిపొందినకొంటనేనున్ను వైద్యుడు ధైర్యమునుచెప్పినప్పటికి అతీంద్రియజ్ఞానసంపన్నులు అయినవారుకూడా రోగులకు వివాహాది శుభకార్యములను చేయరాదు. ॥౧౨౮॥

శ్లో॥ భార్యాద్వయం మహిష్యేకా పరగ్రామే కృషిస్థధా।
రాజయుగ్మం భిషగ్యుగ్మం పంచామూన్వర్జయే ద్బుధః॥౧౨౯॥

ఇద్దరుభార్యలను వివాహముచేసుకొనుట, ఒకగేదెను మేపుట, పొరుగూరున వ్యవసాయము యిద్దరుపరిభువులతో స్నేహము, యిద్దరువైద్యులచే చికిత్సచేయించుట, పండితుడగువాడు యీ అయిదింటిని విడిచిపెట్టవలెను. ॥౧౨౯॥

—♦ వైద్యకపరివేషవిధి ♦—

శ్లో॥ పరియత్నా త్పాణినాం నిజహృది పురస్తా దభిమత
స్థదా తత్పరిత్రాణాం బహుళజనరుక్ఛాంతి సరళః।
చికిత్సాపారీణో నిఖిలజనబాహుళ్య (విదితః) వినుతః
పరివేష్టవ్యో న్వేష్య పరిభవితనిజవ్యాధిశమనే॥ ॥౧౩౦॥

పాణిముకంటే ముఖ్యవస్తువులేదు గాన చికిత్సావిషయమై ఆలోచించుండి వైద్యులలో చికిత్సలయందు పరిసిద్ధిచెందినట్టియు ప్రజలకందరకును సమ్మతమయినట్టియు చికిత్సలయందు వైశద్యముకలిగినట్టియు తమకు యిష్టమయిన వైద్యుని ముందుగానే ఆలోచించి చికిత్సకు పరివేషధరించవలెను ॥౧౩౦॥

శ్లో॥ స్వాసమ్మతో వాపి చికిత్సకేన
పాంత పరిసిద్ధాఖిలసమ్మతేన।
లోకాపవాదాపనయాయ రుగ్ణ
శ్చికిత్సితవ్యః స్వనశం విహాయ॥ ॥౧౩౧॥

తమకు ఇష్టము లేకున్నను పాంతివారులకందరికిన్ని ఇష్టుడయిన సుపరిసిద్ధవైద్యునిచే లోకోపవాదము కుందుటకొరకు చికిత్సచేయించవలయును ॥౧౩౧॥

శ్లో॥ ఆగంతుకేభ్య స్సులు దోషాతిశ్చ
దోషోద్భవేభ్య స్సుచికిత్సకేన।
రక్షే దృహస్థా న్సతతం గృహస్థై
ర్మంత్రౌషధజ్ఞో స్వవశే నియోజ్యో॥ ॥౧౩౨॥

యోగ్యుడయిన పురోహితుడు ఆగంతుకదోషములవల్లనుంచియు యోగ్యుడయినవైద్యుడు వాతాదిదోషజనితవ్యాధులవల్లనుంచియు గృహస్థులను కాపాడవలయును. గాన పతిగృహస్థుడున్ను పురోహితవైద్యులను తమస్వాధీనమందుంచుకొనవలయును. ॥౧౩౨॥

శ్లో॥ యద్యన్యవైద్యానయనప్రసక్తే
స్వవేశ్మవైద్యా స్తు సమూహితవ్యాః।
నోచే న్మహార్ల్భ్యభిషక్సహాయే
న సావకాశోఽస్త్యతిసూరవైద్యాత్॥ ॥౧౩౩॥

ఇతరవైద్యుని తీసుకురావలసిన అవసరము కలిగినేని తమకుటుంబవైద్యునిచేతనే వానిని రప్పించుకొనవలెను. అట్లుచేయుటయెడల మాటిమాటికి పొందవలసిన వైద్యసహాయమునకు దూరవైద్యునివలన సావకాశము ఉండదు. వీరికవుకు కూడపలుకుకొని వైద్యముచేయుట గృహస్థులకు మంచిసావకాశము. ॥౧౩౩॥

——♦ చికిత్సాప్రారంభకాలమున వైద్యుడు చెప్పవలసినది ♦——

శ్లో॥ పేక్ష్మా వాణి ష్వఖిలగృహిణాః ప్రార్థయంతే చికిత్సాం
సాధ్యాసాధ్యే ష్వపి భిష గిదం వాచయే ద్వైద్య పుత్రైన।
కుర్యా మధ్య ప్రభృతి సతతం సచ్చికిత్సా మహం త
త్క-ర్మాధీనం ఫలిత మపి తత్క-ర్మ మద్బుద్ధిరూపం॥ ॥౧౩౪॥

ప్రతిగృహస్థుడును రోగులప్రాణములయందు తనకుగల ప్రేమాతిశయముచే సాధ్యవ్యాధులయందును, అసాధ్యవ్యాధులయందునుకూడ చికిత్స చేయవలసినదిగా కోరుదురు. అప్పుడు వైద్యుడు- ఆయ్యా! ఇదిమొదలు నేను జాగ్రత్తగా చికిత్సచేయుదును. అచికిత్సాఫలితము రోగియొక్క కర్మాధీనమున్ను నాకర్మ నాబుద్ధిరూపమున్ను అయివున్నది అని చెప్పవలయును ॥౧౩౪॥

శ్లో॥ మమ క్రియా వో యది సమ్మతా స్యా
త్సరప్రతీకార మపాస్య మేవ।
ఇత్యేవ ముక్త్వా పురత స్తదిష్టం
జ్ఞాత్వా థ కుర్వీత భిష క్చికిత్సామ్॥ ॥౧౩౫॥

నాచికిత్సయందు మీకు అంగీకారముండెనేని యితరులచే చికిత్సచేయించుట మానవలెను. అనిచెప్పి వాని అభిమతమును తెలుసుకొని ఏమ్మటనే చికిత్స ప్రారంభింపవలయును. ॥౧౩౫॥

——♦ సమీపచికిత్సాదోషం ♦——

శ్లో॥ అత్యాసన్నతయా నూనం మహా న్యాయా త్యగౌరవం।
ఇంధనత్వం ప్రపద్యంతే సమీపస్థా ప్రచందనాః॥ ॥౧౩౬॥

సమీపస్థితివలన సులభసాధ్యమయిన మంచిగంధపు చెట్లు వంటచెరుకుగా వాడబడినట్లు ఎంతటిఘనుడైనను నివాసప్రాంతమున లాఘవమును పొందుచున్నాడు.

శ్లో॥ పాత్రగ్యావతా యూత్సవిలంబితేన
నతానవతా శామ్యతి రుక్కదాపి।
తదంతరే సన్నిధివైద్యయోగ
దోషేణ వైద్యం త్వరయంతి శాంత్యై॥ .౧౩౭॥

వ్యాధి కచ్చినంతత్వరగా ఎగ్గడుగ్గు శాంతింపదు యీలోపున సాన్నిధ్య స్థితిదోషముచే రోగోపశాంతికొరకు వైద్యుని తొందరచేయుదురు. ॥౧౩౭॥

శ్లో॥ శక్తాషధై ర్ఘుడితి రుక్మమితా స్మరంతి
భ్రాంతిం రుగుపశమితా భిషగపగల్భ్యః।
ఏకత్ర జాయువిహాపగమశ్రిమశ్చ
నిందాచ సన్నిధివశా దపరత్ర సిద్ధా॥ ॥౧౩౮॥

యుక్తములయిన మందులచే వ్యాధి శీఘ్రముగా ఉపశమించినయెడల ఇదిరోగమేమోయని భ్రాంతిపడితిమనియు, ఉపశమించనియెడల వైద్యలోపమునున్ను తలచుచున్నారు. మొదటిపక్షమున ఔషధవ్యయమున్ను శ్రమయున్ను, రెండవపక్షమున వైద్యుడు తెలివితక్కువవాడని నింద ఇవి సమీపస్థితిదోషములు అయివున్నవి.

శ్లో॥ భ్రాంతిం రుజ శ్శీఘ్రనివారణేన
తద్వ్యక్తయే శంసతి వైద్యలోపమ్।
చికిత్సక స్యాషధనష్ట మూహ్యా
పరత్ర కించాపయశో ద్వితీయే॥ ॥౧౩౯॥

కొంచమింముగా పైశ్లోకమునకు– తాత్పర్యమే దీనికిని సరిపోవును.౧౩౯

శ్లో॥ సమీపవైద్యస్య సదైవ సేవా
ధనంతు కాలే నిజమూరగస్య
బహుస్వభావో బలవత్తరోయం
విధేరపి ప్రత్యుత మున్నివార్యః॥ ॥౧౪౦॥

సమీపస్థుడయిన వైద్యునకు ఆనవరత సేవయు, దూరవైద్యునకు ద్రవ్యలబ్ధియు తటస్థమగుచున్నది ఇది అనేకమందికి అలవాటుగా ఉన్నది బలవత్తరమయిన తన విధియు ఆబ్రహ్మకుకూడా అనివార్యమయివున్నది. ॥౧౪౦॥

శ్లో॥ న స్నాంతి పర్వ ణ్యపి నార్చయంతి
తీర్థేచ దేవాయతనే సమీపే।
తీర్థాటనే తత్ర ఖిలే ఽప్యకాండే
నమంతి సాన్నిధ్యచికిత్సకాంశ్చ॥ ॥౧౪౧॥

పర్వకాలమందైనను సమీపమందున్న నదియందు స్నానమును, దేవాలయమందు అభిషేకాదులను చేయజాలరు తీర్థాటనసమయములయందు పర్వకాలము కాకున్నను ఆచ్చటి నద్యాలయాదులు ఖిలములయివున్నను స్నానాదికము అభిషేకాదికముకూడ చేయుదురు. అపకారమే సమీపదూరములయందున్న వైద్యులకును తారతమ్యముకలదు. ॥౧౪౧॥

శ్లో॥ విద్యా తదధ్యయనజపకీర్తిభా సమీపి
లోకేతర్ సేతుహిమవన్నగమధ్యదేశే।
దూరేణ భాతి విబుధో దీరిన పజానాం
వాసేన సన్నిధిగతేన న సాధు భాతి॥ ॥౧౪౨॥

ఆసేతుహిమాచలమధ్యదేశమందంతటను విద్యయు, యీవిద్యాభ్యాసముచే జనించిన కీర్తిభయు సమానమయినప్పటికి పండితుడగువాడు పర్వతముచలె దూరస్థితి కలన కీర్తాశించినట్లు సమీపస్థితికలన కీర్తాశింపడు. "దూరస్థాః పర్వతారమ్యాస్సమీపస్థాశ్చబర్బరాః" ॥౧౪౨॥

—♦ చికిత్సానర్హులు ♦—

శ్లో॥ అన్యప్రదిష్టాచరణానురక్తం
వైద్యాభిమానాన్విత మాశుకోపమ్।
విశ్వాసహీనం బహుశంకితారం
స్వద్వేషకం వా న చికిత్సయేత్తం॥ ॥౧౪౩॥

ఇతరులు చెప్పినదానిని చేయుటయం దాసక్తికలవాడు స్వతహాగా వైద్యాభిమానముకలవాడు శీఘ్రముగా కోపగించుకొను స్వభావముకలవాడు తనవైద్యమందు నమ్మికలేనివాడు మాటిమాటికి కుళ్ళంకలుచేయువాడు ఇట్టివాడు తనను పోషించువాడయినప్పటికి చికిత్సచేయరాదు. ॥౧౪౩॥

శ్లో॥ దాతా దాసశ్చ ద్వావేవ సహాయౌ వైద్యజీవనే।
శేషాః ప్రత్యుత వైద్యస్య జీవనాధారదారకాః॥ ॥౧౪౪॥

ధనవంతుడు ద్రవ్యమిచ్చువాడును సామాన్యుడు శుశ్రూషచేయువాడును మాత్రమే వైద్యుని కాలక్షేపమునకు సహాయకులు, ధనమునూ ఇవ్వక శుశ్రూషను చేయక వైద్యసహాయమునుకోరువారు వైద్యునిజీవనాధారమును పాడుచేసినవారు.

శ్లో॥ క్రియా స్వనుష్ఠానవిధి ర్వ్యచితి
రూప స్తదాత్మాభ్యసితక్రియాసు।
జ్ఞాత్వైవ లివ్వాం విచికిత్సయే త్తా
నాహ్వానిత స్సన్నిషగాత్మమానః॥ ॥౧౪౫॥

చికిత్సావిధానములు అనేకరకరకములుగా ఉన్నవి వాటిలో తనకు తెలిసిన చికిత్సను అనగా తనకు అభ్యాసమై యున్న చికిత్సయందు అభిలాషకలదో లేదో తెలుసుకొని ఆత్మగౌరవమును కోరు వైద్యుడు తనచికిత్సయందు అభిలాషకలవారికి మాత్రమే చికిత్సచేయవలయును ॥౧౪౫॥

—♦ చికిత్సాంగములు ♦—

శ్లో॥ రోగీ ద్రవ్యం సేవకో దీర్ఘ మాయు
ర్భృత్యో వైద్యో రుగ్ప్రశస్తౌషధంచ।
అంగా న్యాహు స్సప్త వైద్యక్రియాయా
స్తేషామేవ స్యా త్సమగ్రా చికిత్సా॥ ॥౧౪౬॥

చికిత్సకు– రోగి, ద్రవ్యము, సేవకుడు, దీర్ఘాయుర్దాయము, భృత్యుడు, తెలివిగలవైద్యుడు, రోగోపయుక్తమైన ఔషధము, అను ఏడుఅంగములు. ఈఅంగములు యెవరికిగలవో వారికే సంపూర్ణమయిన చికిత్స జరుగును. ॥౧౪౬॥

—♦ రుగ్మనైద్యనియమం ♦—

శ్లో॥ చికిత్సకా రుగ్మిషు దుష్టభావా
శ్చికిత్సకే దుష్టధియ స్సరోగాః।
ప్రయాంతి తే కౌరవమేవ తస్మా
త్ప్రవర్తితవ్యం పితృపుత్రధర్మాత్॥ ॥౧౪౭॥

రోగులయందు దురభిప్రాయముగల వైద్యులున్నను, వైద్యులయందు దురభిప్రాయముగల రోగులున్నను, ఘోరవాదినరకములను పొందుచున్నారు. గాన వీరు పరస్పరము పితృపుత్రభావములతో వర్తించవలయును ॥౧౪౩॥

—♦ చికిత్సానభిజ్ఞత ♦—

శ్లో॥ నిర్వాపయే త్తైలబలేపి దీపే
యథా సమీరేణ తథా పమృత్యోః।
ఆయుష్యయుక్తోపి హి జంతురేవం
హింస్యా చ్చికిత్సావిధినా సురత్యోః॥ ॥౧౪౪॥

తైలము పూర్తిగా ఉన్నప్పటికిన్ని గాలిచేత దీపము ఆర్పబడిన చందమున బ్రహ్మలిఖితమయిన ఆయుర్దాయము ఉన్నప్పటికి అపమృత్యుదాయకమయిన మిథ్యాహార విహారాదులవల్ల ఆయుర్దాయమునకు ఒక నొక ప్పుడు భంగములగునుగాన సద్వైద్యుడగువాడు చికిత్సావిధానముచే అటి మిథ్యాహారాది రూపమయిన దోషములను తొలగించి రోగులను రక్షించవలయును ॥౧౪౪॥

శ్లో॥ భవే చ్చరీరం యది చే దరోగం
లబ్ధుం చతుర్వర్గఫలం సుసాధ్యమ్।
రోగావృతం చే త్తదలభ్య మేవ
కర్తవ్య మస్మా దగదం శరీరమ్॥ ॥౧౪౫॥

శరీరము రోగరహితముకానిచో ధర్మార్థ కామమోక్షములు సాధింపబడవుగాన పురుషార్థములనుకోరు పండితుడవువాడున్ను తనదేహమును రోగరహితమయినదానినిగ తప్పక చేసుకొనవలయును ॥౧౪౫॥

—♦ చికిత్సాపరియోజనం ♦—

శ్లో॥ చికిత్స కస్యా-ఉపశ్నేతి భవక్వచిద్ధనం
క్వచి త్క్రియాభ్యాస మథ క్వచి ద్యశః।
ధర్మం క్వచి త్స్నేహ మతీవ గౌరవం
మూఢేషు లుబ్ధేషు చ వైరి మేవ॥ ॥౧౪౬॥

చికిత్సచేయుటవలన ఒకానొకచోట ద్రవ్యలాభమున్ను, ఒకానొకచోట అభ్యాసపాటవమున్ను, ఒకానొకచోట కీర్తియున్ను, ఒకానొకచోట ధర్మమున్ను

ఒకానొకచోట స్నేహమును, ఒకానొకచోట గౌరవమును పొందుచున్నాడు. మూర్ఖులకును లబ్ధులకును చికిత్సచేయుటచే వైద్యమును పొందుచున్నాడు ॥౧౫౧॥

— ♦ చికిత్సా (మహిమ) ఫలము ♦ —

శ్లో ॥ సర్వామ్నాయపురాణశాస్త్రచరనప్రఖ్యాతతీర్థాటన
త్రేతాగ్న్యాయతనేశ్వరాలయతటాకారామసంస్థాపనాత్ ।
ఉత్కృష్టవ్రతదేవతాస్మృతిజపస్నానాన్నపానాదికా
దేతస్మా త్తదశేష మేవ సుకృతం సద్వైద్యకృత్యా ల్లభేత్ ॥

చతుర్వేద పారాయణము, అష్టాదశపురాణపఠనము, ప్రసిద్ధములయిన క్షేత్రములకు పెడలుట, త్రేతాగ్న్యుపాసనము, శివాలయప్రతిష్ఠ, తటాకప్రతిష్ఠ, ఆరామ ప్రతిష్ఠ, మహోన్నతవ్రతాచరణము, పరమేశ్వరారాధన, జపము, స్నానము, అన్నదానము, చలివేంద్ర మొదలయిన సత్కార్యములన్నిటిచేతను ఎంతఫలితముకలదో అంతఫలితమున్ను సద్వైద్యముచేత కలుగుచున్నది. ॥౧౫౨॥

—♦ చికిత్సాలయావశ్యకత ♦—

శ్లో ॥ గచ్ఛంతి మేకస్య నిరీక్షణాయ
శతం సమాహూయ చ వైద్యమేకస్య।
తదుగ్గిసందర్శనపిష్ణుశాంత్యై
రుగ్ణం చికిత్సాలయ మానయంతే॥ ॥౧౫౩॥

వైద్యుడు రోగినిమాంచుటకుగాను తొందరగా పోవుచుండగా ఆవైద్యుని ఆవేశమంది పిలచుచుందురు అందుచే రోగినిమాంచుటకు విఘ్నమాకలుగును ఆట్టివిఘ్ను నివారణకొరకు (రోగిని ఎప్పుడుపడితే అప్పుడు చూడగలుగుటకు) రోగిని చికిత్సాలయమందిరమునకు తీసుకొని పెడలుదురు ॥౧౫౩॥

శ్లో ॥ యదుగ్గివాసస్య చికిత్సికాగమా
త్క్రియాలయస్యైన రుగన్వితాగమాత్ ।
యథార్హదివ్యౌషధయోజనాదధి
శ్చికిత్సక స్యాస్త్యచిరాయ సర్వదా॥ ॥౧౫౪॥

రోగియొక్క నివాసమునకు వైద్యుని తీసుకువచ్చుటకంటె చికిత్సాలయమునకు రోగిని తీసుకువచ్చుటవలన రోగానుకూలౌషధములను యిచ్చుటకు వైద్యునికి సౌకర్యముగా ఉండును. ॥౧౫౪॥

చికిత్సానిష్ఫలకాలము

శ్లో॥ రుజుత్వసంధాన మివానతేచ
జలాధికేంబూద్ధరణంచకూపే।
సుదుఃఖితే సాంత్వవచఃప్రచార
మంతాగతాౌషధ మప్యనర్థః॥ ॥౧౫౫॥

వంగిపోయినదానిని యథాప్రకారముగా చేయుటచేతను జలకలిగిననూతియం దధికముగా నీరుతోడుటచేతను విచారించువానిని ఓదార్చుటచేతనున్ను అనర్థమువాటిల్లినట్లు చంపుటకువచ్చిన రోగమునకు ఔషధప్రయోగములచేత దుస్సాధ్యములే అధికమగుచుండునుగాని, సుగుణసంపత్తి యెంతమాత్రము కలుగజేయరు. ॥౧౫౬॥

చికిత్సావిషయములు

శ్లో॥ ఔషధ స్యానుపానస్య సద్యస్స్మరణమేవచ॥
చికిత్సాయాం ప్రధానం స్యా త్పథ్యస్యాపిచ భూరిశః॥ ॥౧౫౭॥

వైద్యుడగువానికి రోగినిచూచుసరికిగాని రోగులు ఆడిగేసరికిగాని ఔషధమొక్కయు, అనుపానమొక్కను పథ్యపానాదులొక్కయు, స్మరణయే మిక్కిలి ముఖ్యముగా వుండవలయును. ॥౧౫౭॥

శ్లో॥ మాత్రావృద్ధౌ రోగతుల్యే గుణే వా
మాత్రాహ్రాసో రోగపక్వే వికారే।
కుర్యాత్కల్కాన్కేతకీచూర్ణతుల్యా
న్దంతాన్పృష్ఠం సర్వమప్యౌషధం చ॥ ॥౧౫౮॥

రోగము హెచ్చుతగ్గులులేక సమానస్థితిలోనున్నప్పుడున్ను గుణము కనుపించనప్పుడున్ను మోతాదులను పెంపుచేయవలయును. రోగము పక్వోన్ముఖమయినపుడును వికారములు శాంతించినపుడును మోతాదులను తగ్గించవలెను. మందులలో కలిపెడుచూర్ణాదులు (కంటిలో పెట్టెదనుమెరుగకుండ) మొగలిపుప్పొడివలె నుండవలెను. ఏమందు లోపలికిపుచ్చుకున్నను పండ్లకు తగలనీయకూడదు ॥౧౫౮॥

శ్లో॥ వ్యాధే ర్నిదానం బహుకష్టపాధ్యం
న రుక్క్రియా తాదృశకష్టసాధ్యా।
హృచ్ఛ్వాస మస్తిష్క మధిచ్యుతం చే
త్ప్రతిక్రియా తస్యతు వర్జనీయా॥ ॥౧౫౯॥

వ్యాధులనుపోల్చుటలో కష్టమున్నదిగాని చికిత్సచేయుటలో యొంతమాత్రి ముకష్టములేదు. ఏలాగికి హృదయము శ్వాసకోశము పెదవు చెడిపోవునో అట్టిరోగులకు చికిత్సచేయనవసరములేదు. ॥౧౫౪॥

శ్లో॥ నివేశ్య కర్ణాదిషు కంటకాదీ
న్బహిర్వదిష్యంతి న తజ్జభాధామ్।
శయ్యాసనస్థక్రిమికీటబాధాః
శోచ్యాః పురస్తా త్పృధుకామయేషు॥ ॥౧౫౫॥

శోథాదీంద్రియములయందు ముండ్లు, చింతగింజలు, పలకపుల్లలు, మొదలయినవాటిని ప్రవేశపెట్టుకొని వాటివలనకలిగినబాధలను చెప్పజాలక పసిబిడ్డలు బాధపడుచుందురు. ఆట్టిసమయములయందు పిల్లలుపరుండు పక్కలుమొదలయినవాటియందున్ను నివసించు క్రీడించు ప్రదేశములయందున్ను క్రిమికీటకాదులు ఉన్నవేమోయని పరికించియు పయినచెప్పిన ఇంద్రియసమూహమును పరిశీలించియు తగినచికిత్సలను చేయవలెను ॥౧౫౫॥

శ్లో॥ అంతర్గతే ష్వామయదుర్గుణేషు
రోగార్హపర్యాయబహిర్గతేషు।
అనూహ్య రుక్పర్యవసానరూపా
న్హ్రస్వ్యస్య రజ్ఞా యది దుశ్చికిత్సామ్॥ ॥౧౬౦॥

అంతర్గతములయిన రోగవికారములు రోగోపశమనరూపములు కాదలంచి బహిర్గతము లగుచుండగా అట్టివ్యాధులను వ్యాధిపర్యవసానరూపములుగా ఆలోచింపక దుర్గుణములు అని భ్రాంతిపడి దుశ్చికిత్సను చేయుదురు. ॥౧౬౦॥

శ్లో॥ చికిత్సయతి రోగాంతే యోభిషక్తేన రోగిణాం।
జీవితా న్మరణా ద్వాపి యశ ఏవోపలభ్యతే॥ ॥౧౬౧॥

యేవైద్యుడు రోగాంతమున చికిత్సకు ప్రవేశించుదో అట్టివైద్యుడు రోగి జీవించినను జీవించకున్నను యశస్సునే పొందుచున్నాడు. యేలనగా ఎవనికిని శక్యముగానివ్యాధిని కుదిర్చినాడు అనియు, ఎవనికిని శక్యముగానివ్యాధిని యితనుమాత్రము యొట్లుకుదర్చగలడనియో చెప్పుట్లరుగాని యొవరును నిందింపరు. ॥౧౬౧॥

శ్లో॥ రుగ్మిణి క్షేమగే దైవా ద్వైద్యస్యా నయనాంతరే।
యత్ప్రేమపరిత్యానయనే తేన విందే త్స్వకారవమ్॥ ॥౧౬౨॥

వైద్యుడు తనను రోగిదగ్గరకు తీసుకువెళ్ళిలోగా రోగి స్వస్థుడైయున్నప్పుడు తిరిగి తనను సాగనంపులలోగలపేమమునుబట్టి తనయందు వారికిగల గౌరవమును గుర్తించుకొనుచుండవలెను. ॥౧౬-౭॥

—♦ వైద్యకర్తవ్యం ♦—

శ్లో॥ న రోగశాంత్యై ప్రయతేత పూర్వం
యతేత రోగేషు వికారశాంత్యై
వికారశాంతౌ స్వయమేవ శామ్యే
ద్రోగస్తు నిర్ణీతదినావసానే॥ ॥౧౬-౩॥

వైద్యుడు రోగారంభమునందే రోగోపశాంతికొరకు ప్రయత్నింపరాదు. రోగమృత్యు బయలుదేరుచుండు వికారములయొక్క ఉపశాంతికొరకు ప్రయత్నింపవలెను వికారములు ఉపశమించినచో నియమిత కాలప్రకారము రోగము దానంతట అదిరీతి శాంతించును ॥౧౬-౪॥

శ్లో॥ అస్వస్థతా సుస్థితవత్స్వనేకా
స్వస్వస్థతాం తాం ప్రబలాం ఖురస్తాత్।
నివార్య పశ్చా దనశిష్టబాధాం
నివారయే దేన యథాక్రమేణ॥ ॥౧౬-౫॥

ఒకరోగికి అనేక విధములయిన బాధలు కలిగివున్నప్పుడు ఆబాధలలో ప్రబలమయినబాధను ముందుగా నివారణచేసి ఆటుపిమ్మట మిగిలినబాధలలో అధికముగానున్నబాధలలో ప్రబలమయినబాధను ముందుగానివారణచేసి పిమ్మట మిగిలినబాధలలో అధికముగానున్నబాధను క్రమక్రమముగా నివారణచేయుచుండవలెను.

శ్లో॥ ఇచ్ఛంతి కేచి త్పృథగస్రిదోషం
తత్రైకదోషోప శమూషధాని।
సహాస్రిశ స్సంతి తదేవ వైద్యా
దద్యుర్యథేష్టం వివిధౌషధాని॥ ॥౧౬-౬॥

అన్నివ్యాధులయందును వాతపిత్తశ్లేష్మదోషములు మూడుమాత్రమే. యీదోషములకంటె భిన్నమయిన రక్తదోషము కలదని కొంతమంది అంగీకరించుచున్నారు. యీదోషోపశమనౌషధములు వేనవేలుకలవు అకారణముచేతనే వైద్యులు వాటి

వారి యిష్టానుసారము దోషోపశాంతివిషయమై అనేకవిధములయిన మందులను ఉపయోగించుచున్నారు. ॥౧౬౫॥

శ్లో॥ ఏకౌషధే బహుళగ్రహణప్రభావో
హ్యేకామయాపహరణే వివిధౌషధాని।
గ్రంథాంతరై రనుభవేన యతః ప్రసిద్ధం
తజ్జాయునిర్ణయకరో భువి దుర్లభ స్స్యాత్॥ ॥౧౬౬॥

ఒక ఔషధమునందు అనేకవిధములయిన రోగములను కుదర్చుశక్తియు ఒకే వ్యాధియందు అనేకవిధములయిన ఔషధములను ఉపయోగింపవలసిన అవసరమున్ను గ్రంథములచేతనున్ను అనుభవముచేతనున్నుకూడ తెలియబడుచున్నది. గాన యీరోగమునకు యిదే మందు అని నిర్ణయించుటకుగాని ఊహించుటకుగాని ఎవ్వరికిని శక్యముకాదు ॥౧౬౬॥

శ్లో॥ ఏకః పరాత్మా బహుదేవరూపైః
పశ్యేద్యథోపాసకభావనాయాం।
అనేకరూపా గదశక్తి రేకా
రుజ శ్శమే ద్వైద్యకభావనాయాం॥ ॥౧౬౭॥

పరమాత్మ ఒక్కడే అయివప్పటికిన్ని ఉపాసకునియొక్క భావనావశముచే బహుదేవతాస్వరూపుడయి ఎట్లుప్రసన్నుడగుచున్నాడో అట్లే అనేకరూపములయిన మందులయందున్న కేవలశక్తియు వైద్యునియొక్క సమ్మతమునుసరించి రోగములను ఉపశమింపచేయుచున్నది. ॥౧౬౭॥

శ్లో॥ అత్యర్ధవద్భ్యః క్షుధితస్య తృప్తే
రనర్ఘవ త్తాలఫలం త్వలంహి।
తథోపయుంజ్యా త్సుకుమారభేదా
న్భిక్షూయాసు తదుగ్ర్యచితౌషధాదీన్॥ ॥౧౬౮॥

క్షుత్పీడితుడయిన ఒక్కొక్కనికి క్షున్నివారణకొరకు మిక్కిలి విలువగల పదార్థములకంటె విలువలేని తాటిపండు ఎట్లు సరిపడుచున్నదో అట్లే చికిత్సచెయుటలో వారివారి సుకుమారముల ననుసరించి వారివారికి తగినమందులు అహారాదికములయినవాటిని ఉపయోగపరచుచుండవలెను ॥౧౬౮॥

శ్లో॥ లోకాఃపరిమాదస్మరణం విహాయ
ప్లవం సమాశిత్య యథా మ్మ్రియేషు।
సారంగతా ఏవ భయావహేఽపి
వైద్యం సమాశిత్య తథాఽఽమయేచ॥ ॥౧౬౯

లోక సామాన్యము పరిమాదమునుమాటను విడిచిపెట్టి తెప్పను ఆధారముగా చేసుకొని అగాధములయిన జలాశయముల నెట్లు దాటుచున్నాడో అట్లే వైద్యుని ఆధారముగా జేసుకొని భయంకరమయిన వ్యాధినుండి విముక్తుడగుచున్నాడు ౧౬౯.

శ్లో॥ ప్రాణాస్పదం వాపి సమర్ప్య రుగ్ణం
వైద్యాయ మృత్యోర్న బిభేతి లోకః।
ప్రాణాస్పదత్వా ద్బిషజస్తు తస్మా
త్సమ్యగ్విదిత్వైవ చరేచ్చికిత్సామ్॥ ॥౧౭౦॥

తమ ప్రాణముకంటె ప్రియమయినరోగిని వైద్యుని ఆధీనముచేసి మృత్యువునకు భయపడడు. వైద్యుడు ప్రాణమును నిలుపుటకు ఆధారమయినవాడు. గాన రోగమును చక్కగా గుర్తించి చికిత్స చేయుచుండవలెను. ॥౧౭౦॥

శ్లో॥ నక్షత్రేంధకారే పరిబలాతపేవా
రాత్రౌ దినే పర్వణి వైతృకే వా॥
స్వాఽస్వస్థతాయాం విషమస్థితౌ వా
పరార్థసంధానవిధిః ప్రధానః॥ ॥౧౭౧॥

చికిత్సకునియొక్క విధియేమనగా వర్షమునందుగాని కటికిచీకటియందుగాని మొండియెండలయందుగాని రాత్రులయందుగాని పగటియందుగాని పర్వదివసముల యందుగాని పితృదినములయందుగాని తాను ఆస్వస్థుడై ఉన్నప్పుడుగాని మరియు అనేకవిధములయిన యిక్కట్టులయందున్నప్పుడుగానియితరుల యోగక్షేమమునిమిత్త ముపాటుపడుటయే ముఖ్యవిధి. ॥౧౭౧॥

శ్లో॥ ధనం గృహీతం యది వా దరిద్రా
ద్ధర్మ్యా చికిత్సా ధనినాం కృతాచేత్।
లుబ్ధస్య ధర్మ్యాయ ధనాయ వాపి
కుర్యా చ్చికిత్సాం సతు విప్రియైవ॥ ॥౧౭౨॥

దరిద్రులవద్దనుంచి ద్రవ్యమును తీసుకున్నను ధనవంతులకు ఉచితముగా వైద్యముచేసినను లుబ్ధులకు ద్రవ్యము తీసుకొనినాని ఉచితముగాగాని వైద్యము చేసినను అట్టివైద్యుడు బ్రహ్మహత్యాపాతకము చేసినవాడు అగుచున్నాడు ॥౧౭౨॥

శ్లో॥ స్పృష్ట్వా కరం రోగనిపీడితానాం
ప్రక్షాళయే చ్చే ల్స్వకరౌ చ సైన్యః ।
నిమద్వరక్షాళనయేవ శీఘ్రం
రోగా వినశ్యంతి హి తస్య రుగ్ణాః ॥౧౭౩॥

వైద్యుడు రోగులయొక్క హస్తములనాడులను పరిక్షించి వెంటనే తనచేతుల ను కడుగుకొనినయెడల తొలగనచే బురదపోయినట్లుగా రోగియొక్క వ్యాధి శీఘ్రకాలములో నివారణ అగుచున్నది ॥౧౭౩॥

శ్లో॥ వైద్యా త్వరారోగ్యవిధానకాలే
స్వారోగ్య మత్యంత సురక్షణీయమ్।
స్వారోగ్యభంగో యది చే ల్సకాపాం
ఆరోగ్యసంధాన నిరర్థక న్యాత్ ॥ ॥౧౭౪॥

వైద్యుడు తాను చికిత్సచేయుసమయములయందు తనయొక్క ఆరోగ్యమును మిక్కిలి జాగ్రత్తగా కాపాడుకొనుచుండవలెను తనయొక్క ఆరోగ్యమునకు భంగము కలిగించుకొనినచో యితరులకు ఆరోగ్యము కలుగజేయుటకు పనికిరానివాడగును. ॥౧౭౪॥

శ్లో॥ పురాకృతా చే దితరోపదిష్టా
స్వోక్తా చికిత్సా యది నిష్ఫలాపి।
న వైద్యదోషమ్యభవాపనాద
స్తస్యాధవా న్యాయకృతాపి నింద్యా ॥ ॥౧౭౫॥

బుద్ధిమంతుడయిన వైద్యుడు యితరులుచెప్పిన చికిత్సలను మంచిగా చేయని చ్చినయెడల పిమ్మట తానాచరించిన చికిత్స వ్యర్థమైనను వైద్యలోపమనెడు అపవా దము రాదు అట్లుచేయక తాను న్యాయమయినచికిత్సనే చేయుచున్నను ఒకవే ళ కాలకర్మవశమున తనచికిత్స వ్యర్థమయినచో వైద్యమునందలి లోపముగా నిందిం తురుగాన యితరులుచెప్పిన చికిత్సాపద్ధతిని తానంగీకరించుట మంచిపనిఆయివున్నది.

శ్లో॥ విసృజ్యతాం రోగిహితాభిలాషిణా
చికిత్సకే నాత్మహితాభిలాషిణా।
స్నానం నివాసం శయనం చ భోజనం
పరీయత్నత స్సద్మసు రోగవాసిషు॥ ॥౧౭౬॥

రోగుఒయొక్కయు తనయొక్కయు శ్రేయమునుకోరు వైద్యుడు రోగి నివసించి వున్న యింటియందు స్నానము, బసచేయుట, పరుండుట, భోజనముచేయుట వీటిని పరీయత్నపూర్వకముగా విడిచిపెట్టవలయును ॥౧౭౬॥

శ్లో ॥ కర్తుర్విజ్ఞానమౌషధానాం
అన్యస్య విజ్ఞాతు మశక్యమేవ।
తదన్యదత్రౌషధభేదతత్త్వం
సందృష్టకార్యేణ నిశ్చితవ్యం॥ ౧౭౭॥

ఔషధమును చూచినంతమాత్రముచే ఇది ఫలానిమందు అని నిర్ణయించుటకు వీలుండదు. ఏయేమందులు సమ్మోళనము గావింపబడినవో ఇచ్చినవారికితప్ప తదన్యులకు ఆమందులయొక్క సమ్మోళనము గోచరముకాదు గాన ఒకవైద్యుడిచ్చినమందును ఇంకొకవైద్యుడు పరీక్షించి యిది ఫలానిమందు అని నిర్ణయించుట పనికిరాని పని అయివున్నదిదు యీరాచారము అనేకచోట్ల ప్రబలముగానున్నది. ॥౧౭౭॥

శ్లో॥ ఆలోచ్య రోగే ష్వనుపానవాంతి
నశ్యానులేపాంజనలంఘనాని।
స్వేదక్రియాభోజ్య విరేకపథ్య
ధూపాని కుర్వీత నదేత బుధ్వా॥ ॥౧౭౮॥

చికిత్సాసమయమున అవసరమయిన అనుపానములు, వమనకర్మ, నస్యకర్మ పట్లు కట్లు కలికము (త్రివిధలంకణములలో ఏదోయొకవిధమయిన) .లంకణము స్వేదకర్మ, ఆహారనిర్ణయము, విరేచనసాధనము, పథ్యపానాదుల నిర్ణయము ధూపక్రియ మొదలయినవిషయములను తనబుద్ధిసూక్ష్మముచే ఆలోచించి చేయుచు చెప్పుచు ఉండవలెను. ॥౧౭౮॥

శ్లో॥ న జ్ఞాయతే రోగిముఖప్రపన్నతా
చికిత్సకస్యాపి ముహుర్నిరీక్షణాత్।
తస్మాత్సదాచి త్సకనిరీక్షణం జగు
ర్వికారశూన్యే ష్వఖిలామయేషు॥ ॥౧౭౯॥

రోగిని శ్రద్ధగా చూచుచుండుటవలన రోగియొక్క ముఖసౌష్ఠవము బాగుగా తెలియబడదు. గాన వికారశూన్యములయిన రోగములయందు ఆప్తులుకాని మాత్రమే వైద్యుడు రోగినిచూచుచుండవలెను. ॥౧౭౯॥

శ్లో॥ వికారనామాని న సంతి తస్మా
ద్వైద్యోన యాయా దసభిజ్ఞలజ్జాం।
యావన్న నశ్యం త్యృలేంద్రియార్థాః
కాలస్య కుర్యా త్కుటిలా గతి స్స్యాత్ ॥ ॥౧౮౦॥

వైద్యశాస్త్రమునందు రోగవికారములకు సంపూర్ణమయిన నామధేయములు గానరావు. గాన వైద్యుడు ఒకానొకప్పుడు రోగవికారములను గుర్తింపలేనంతమాత్రమున లజ్జను పొందరాదు. యేమనగా ఇంద్రియవ్యాపారము ఉపశమించువరకు చికిత్సచేయవలయును కాలగతి ఎవరికిని తెలియదు. ॥౧౮౦॥

శ్లో॥ స్వచ్ఛందగవ్యాళ విహంగనన్య
ద్విషా న్యథా బంధయతి ప్రసహ్య॥
అసాధ్యరోగేషు చికిత్సకోసా
యతేత యోద్ధుం సహ మృత్యునాపి॥ ॥౧౮౧॥

పట్టుకొనుటకు శక్యముగాక యథేచ్ఛముగా తిరుగుచుండు పాములను, పక్షులను, అడవియెనుగులను ధైర్యముతో కట్టగాడు యెట్లుబంధించుచున్నాడో ఆట్లే చికిత్సకుడున్ను అసాధ్యరోగములయందు మృత్యువుతో పోరాడుటకు ప్రయత్నింపవలయును. ॥౧౮౧॥

శ్లో॥ దీర్ఘేషు రోగేషు పరంతు పథ్యాత్
తృప్తో ర్యదనాభా నజమూర్ఖలేన।
మిర్యేత జాత్వా ర్తియుతః ప్రదద్యా
ద్యథోచితాహార ముపలం చ తృప్తై ర్య॥ ॥౧౮౨॥

ఒకానొకప్పుడు దీర్ఘరోగములయందు అహారపుష్టి చాలకి పథ్యము తినినవెనుకకూడా ప్రాణహాని సంభవించును. గాన అట్టిదీర్ఘరోగచికిత్సలయందు రోగియొక్క బీర్ణశక్తినిసరించి యథోచితాహారమును యివ్వవలెను. ॥౧౮౨॥

శ్లో॥ రోగేషు దీర్ఘేష్వపి చ జ్వరేషు
పాయ శ్శరీరస్య బలం పరిధానమ్।
సురక్షణీయం వివిధై రుపాయై
రాహార పానీయ మహౌషధాద్యైః॥ ॥౧౪3॥

దీర్ఘరోగములయందును దీర్ఘజ్వరములయందును శరీరబలము కాపాడబడ యును. గాన బహువిధములయిన ఉపాయములచేతను తత్తద్రోగోచితములయిన మ హౌషధాదులచేతనున్ను ఆహారాదులచేతనున్ను శరీరపుష్టిని కలుగజేయవలెను.

శ్లో॥ దేహాస్థితోష్ణాపగమే ఽపి తేషాం
యథాస్థితే ర్వాగ్భవసద్గుణానామ్।
కస్తూరికాద్యుష్ణక రౌషధాని
భోజ్యాని దద్యా త్పునరా యథోష్ణమ్॥ ॥౧౪౪॥

శరీరవేడిమి దగిపోయినప్పటికిన్ని రోగిక ఆరోగ్యస్థితియందున్న సుగుణసంప ద యథాపూర్వకారముగా నిలిచియున్నచో కస్తూరి మొదలయిన ఉష్ణక రౌషధముల నున్ను ఉష్ణకరాహారములనున్ను శరీరవేడిమి తిరిగి యథాపూర్వకాలస్థితిలోనికి వచ్చేవర కు ఇచ్చుచుండవలెను. ॥౧౪౪॥

శ్లో॥ రోగేషు సర్వే ష్వతిసారిపూర్వే
ష్వాహారలోపా దసుహాని మెతి!।
విణ్మూత్రబంధాది షు దేహకార్శ్య
ముక్తేషు దద్యా దుచితం చ హారమ్॥ ॥౧౪౫॥

అతిసారవ్యాధులయందున్ను మూత్రపురీషబంధాదివ్యాధులయందును శరీర మును కృశింపజేయు తదితరవ్యాధులయందున్ను ప్రాణాపాయము తటస్థింపకుండు నట్లు జీర్ణశక్తినానుసరించి రోగికి అనుకూలములయిన యుచితాహారములను యిచ్చు చుండవలెను. ॥౧౪౫॥

శ్లో॥ చికిత్సకై స్సాంసయికాలయేషు
రజః క్రియాయాం సముపాగతాయామ్।
జాయు స్సమక్షం గ్రసితవ్య ఏవ
స్వవైద్యనిర్బంధవిధే ర్పరేషామ్॥ ॥౧౪౬॥

సంశయమనస్కుల యింట్లలో తనమిత్రాదుల నిర్బంధభయముచే చికిత్స చేయ బలసివచ్చినయెడల అట్టిస్థితియందు వైద్యుడగువాడు తానిచ్చినమందును తనయెదుటనే రోగులచే మింగించుచుండబలయును. ॥౧౯౬॥

శ్లో॥ రోగస్య నామకరణా న్యతిభీతిదాని
కృత్వా ప్రిధృష్య కిల రోగయుతా న్సువైద్యః।
ఉన్మూలయే దతిభయంకర మప్యసాధ్యం
రోగంచ సాహసయుతో త్వరయా స్వశక్త్యా॥ ॥౧౯౭॥

సవైద్యుడయినవాడు రోగమునకు భయంకరమయిన పెద్దపెద్దపేర్లుపెట్టి రోగులను భయపెట్టక రోగము ప్రిమాదమయినదైనప్పటికిన్ని అసంగతి రోగికి తెలియనీయక ఆట్టిరోగమును అధికసాహసముతో శీఘ్రముగా నివారణచేయుటకు ప్రియత్నించబలెను ॥౧౯౮॥

శ్లో॥ తనూనపా చ్ఛతుర్ఘిషోపమాన
స్వల్పోపి రోగో హ్యనుపేక్షణీయః।
సమ్యగ్విచార్య ప్రిథమే తు రోగం
చరే చ్చికిత్సాం భిష గప్రిమత్తః॥ ॥౧౯౯॥

రోగము స్వల్పమయిదయినను అగ్ని, శత్రువు, విషము వీటితో పోల్చదగియున్నది. గాన ఉపేక్షచేయరాదు మొదటనే జాగ్రత్తగా ఆలోచించి చికిత్స చేయబలెను. ॥౧౯౯॥

శ్లో॥ అసాధ్యరోగే ష్వభిలాషవస్తు
దానే కదాచి త్క్రమయంతి రోగాం।
తద్వస్తు దద్యా త్తినహా సాహసేన
క్రియాప్రవీణో యది వైద్యక శ్చేత్॥ ॥౧౯౯॥

అసాధ్యరోగములయందు ఒకానొకప్పుడు రోగికి ఇష్టమయిన పదార్థములను ఇప్పించినచో రోగము ఉపశమించును. అసమయములయందు వైద్యుడు మిక్కిలిసాహసముతో రోగుల మనోభీష్టమును పూర్తిచేయించబలెను. ॥౧౯౯॥

శ్లో॥ నో లంఘనారంభ ముపక్రిమేత
స్థిరే త్వమాయాం నియమం న పథ్యే।
కాథఃప్రిమాదా ద్యది లుప్యతేగ్నౌ
శ్మీప్రోపయుంజిత తదర్థనీయమ్॥ ॥౧౯౦॥

వారములలో శనివారమున్ను, తిథులలో అమావాస్యయు మొదలిడి లంఘనాదులు చేయించరాదు పథ్యమిచ్చుటలో యీనియమమును పాటింపనవసరము లేదు. పయికూడనిరోజులలో లంఘనాగంధమవసరమయినయెడల రోగిచే బియ్యప్పుగింజను పంటితో నొరికించి యుమియింపవలయును. ప్రమాదవశమున కషాయము యిగిరిపోయినచో తయారు కాదగినకషాయములో సగముపోసి మసలకాచి దానిని ఉపయోగించవలెను. ॥౧౯౦॥

శ్లో॥ గతం కృతం శోచతి చానభిజ్ఞః
కర్తవ్యకృత్యం ప్రతి చాప్యభిజ్ఞః ।
ఉక్తో భయం శోచతి విందవిందు
శ్చైశ్యుః క్రియాయాం త్రిషు మధ్య ఏవ॥ ॥౧౯౧॥

తెలివిహీనుడయినవాడు గతించినదానిని గురించియు, తెలివిగలవాడు ముందు చేయవలసినదానిని గురించియు, తెలిసీతెలియనివాడు రెండువిధములుగాను అలోచింతురు. వీరి మూగ్గురిలోను మధ్య చెప్పబడినవాడే చికిత్స చేయుట కర్హుడు.

శ్లో॥ రోగోపశాంత్యాతురచిత్తనాశా
త్సంబంధినో హ్యామయవేధితస్య ।
దాస్యం త్యనాలోచనయైకవారం
సద్యః ప్రదద్యా న్మృత మౌషధం యత్॥ ॥౧౯౨॥

రోగిసంబంధీకులు రోగోపశాంతియందుగల అతురతచే మందంతయు (మోతాదుల వన్నింటిని) త్వరత్వరగా యిచ్చివేయుచుందురు కాన ఉద్ధృతవ్యాధుల యందు రోగుల కిచ్చు మోతాదులను మితముగా యిచ్చుచుండవలెను. ॥౧౯౨॥

శ్లో॥ ఆజీవితవ్యాపక మిష్టకాలే
రంగస్థలే దర్శయతే బహూనామ్ ।
గ్రంథే స్థధారోగసమూహరూపం
మేధా క్రియాశాస్త్రగురూపదేశైః॥ ॥౧౯౩॥

నాటకరంగస్థలమున ఆనేకుల జీవితచరిత్రమంతయు స్వల్పకాలములో ఎట్లు ప్రదర్శింపబడుచున్నదో అట్లే రోగసముదాయస్వరూపమున్ను ఆనేకగ్రంథముల యందు ప్రదర్శింపబడినది. కాన నారోగసముదాయస్వరూపమును బుద్ధిమేధత్వము చికిత్సాభ్యాసము, శాస్త్రపరిచయము, గురూపదేశము అనువాటిబలన చక్కగా తెలుసుకొనవలయును. ॥౧౯౩॥

శ్లో॥ శ్రుతోపమానాం చ్ఛ్రుతరూపచిహ్నా
రూపోపథే పశ్యతి తత్స్వరూపం ।
గ్రంథానుమేయా త్స్వగురూపదేశా
త్స్వయానుభూత్యా చ తథాఽమయానాం ॥౧౯౪॥

ఒక వ్యక్తిని గురించి కొన్ని పాదృశ్యములను విని అవ్యక్తిని ఎన్న డెరుంగ కున్నను వినియున్న పాదృశ్యములచే అవ్యక్తి యీరకముగా నుండవచ్చునని తన మనస్సున్యం దొక మాదిరిగా రూపకల్పన చేసి అవ్యక్తిని పోల్చుకొనుచున్నాడు. అపరిచారమే లోగములను కూడ గ్రంథవిచారణ, గురూపదేశము, స్వానుభవము, వీటిచే గుర్తింపబడెను. ॥౧౯౪॥

శ్లో॥ పతోక్షితం మూక్తిచూర్ణమూల్యం
ఘుబూర్థమానం ఘుటచూర్ణమూల్యమ్ ।
యత్కించి దర్ఘంచ యధార్హా మేవ
చికిత్సయే త్తుల్యగుణోపధ ప్రత్ ॥ ॥౧౯౫॥

ఒక్క తమలపాకునకు రాయతగిన వంచిమత్యపుభస్మ, కడిపెడు దర్వ్యము ఖరీదు కలిగి యుండును, కడిపెడు సున్నము ఒకసుస్వల్పవయిన ఖరీదు కలిగి యుండును. కాన గృహస్థులయొక్క తారతమ్యమును బట్టి వారి వారి తాహతుకు తగినట్లు యుక్తోచితాగదములతో చికిత్స చేయబడెను ॥౧౯౫॥

శ్లో॥ లోభాచ్చికిత్సాజనితం స్వపుణ్యం
నశ్యే త్యతోర్థం న బిభర్మిలిప్సేత్ ।
తథాపి లిప్సే న్నిజజీవితార్థం
ధనాధికేభ్యః పరజీవితార్థమ్॥ ॥౧౯౬॥

లోభత్వముచే చికిత్సచేయుటవలన కలిగినపుణ్యము నశించును. కాన వైద్యుడు ప్రతిఫలాపేక్షతో వైద్యముచేయరాదు. కాని తనజీవితము నిమిత్తమున్ను యితరుల (నిరుపేదల) జీవితమునిమిత్తమున్ను ధనవంతులవద్దనుంచి దర్వ్యమును స్వీకరించవచ్చును. ॥౧౯౬॥

♦ వైద్యులకు చండాలత్వము ♦

శ్లో॥ మనోహతం రోగిణ మాతుర్యజాయు
పరియోగసంహారవివేకమూఢమ్।
ముహు ర్ముహూ రోగినిరీక్షిణాతురం
వైద్యేషు చండాల ముదంతి సంతః॥ ॥౧౯-౭॥

రోగిని చూచినంతనే భయపడినట్టియు, ఔషధములయొక్క పరియోగోపసంహారములయందు ఊహాపోహాలు లేనట్టియు మరి మరి రోగినిచూడవలయునను తలంపుగలిగినట్టియు వైద్యుని చండాలతుల్యునిగా చెప్పెదరు. (అనగా గుణములను ఒట్టిదే వైద్యము చేయవలెననుట) ॥౧౯-౭॥

శ్లో॥ పారిశంసికపరికరణం య దిహ పరిణీతం
తత్తుల్యమేవ వివిధవైద్యవిధానరీతౌ।
యోగక్రియాసముపహారవిధానకృత్యే
హ్యారోగ్య మేవ ఫలితం సకలక్రియాణామ్॥ ॥౧౯-౮॥

వివిధములయిన వైద్యవిధానములయందును, ఔషధములయొక్క పరియోగోపసంహారక్రమమునందును యిక్కడచెప్పబడిన పరిశంసాపరికరణము సమానమే. అన్నివిధములయిన చికిత్సలకు ఆరోగ్యమే ఫలితము. ॥౧౯-౮॥

ఇతి చికిత్సాగదసంగ్రహాఖ్యే శ్రీసోమయాజిసత్పథే (సత్పథపరికరణేషు)
"పరిశంసాపరికరణమ్"

శ్రీగణేశాయ నమః

చిత్రాగదసంగ్రహాఖ్యే
శ్రీసోమయాజిసత్పథే
పరిభాషాప్రకరణమ్.



—♦ రోగాగమనకాలం ♦—

శ్లో॥ దివా బుభుక్షూనాం నిశి భోజనస్య
ధాతుత్రయస్యాపి యథా స్థితౌ వా।
తేషాం పురస్తా దపి మధ్యమే వా
న ఏవ కాలస్తు యదైవ రోగః॥ 1౧॥

పగటిభాగముయొక్కయు వసంతాదిఋతువులయొక్కయు, రాత్రిభాగముయొక్కయు, భోజనముయొక్కయు వాతాది ధాతుత్రయముయొక్కయు హెచ్చుతగ్గులతో సంబంధము లేకుండగనే పయిని చెప్పబడినవాటి మార్పుతో సంబంధముకలిగుండా మొదటగాని మధ్యగాని చివరగాని ఎప్పుడు రోగము సంప్రాప్తమగుచున్నదో అప్పుడే రోగసంచారంభికాలము అగుచున్నది ॥౧॥

శ్లో॥ ఆహారకాలనియమ స్సకాలమయూనాం
యస్మా త్సదాపి వివిధాం పరిభవంతి రోగాః।
తస్మా ద్ధరా జ్వలిత సర్వగుణా ముపాయా
స్తుల్యా ద్వచింత్య భిషగామయకారణాని॥ ॥౨॥

రోగముపచ్చుటకు ఆహారనియమనముగాని కాలనియమముగాని లేదు. అన్ని విధములయిన రోగములు కాలనియమములేకయే సర్వకాలములయందును అన్నిజీవులయందును వచ్చుచుండును గాన హేతుత్రిస్థములయిన వ్యాధులకు వైద్యుడు వ్యాధికారణములను (గుర్తించి) ఆలోచించి ఉపాయముచే చికిత్సచేయవలెను. ॥౨॥

శ్లో॥ క్వచి న్నజాయ త్యమరః పృథివ్యాం
కశ్చి త్తతో మృత్యు రవార్య ఏవ।
కంతు స్వశక్త్యా రుజ ఏవ వార్యాః
పరితిక్రియాదక్షచికిత్సకేన॥ ॥3॥

భూలోకమున మరణమునుపొందని ప్రాణులు జన్మింపడుగాన కాలమృత్యువు అనివార్యము. మరియు చికిత్సాసామర్థ్యములచే వైద్యునిచే వ్యాధులుపశమింపజేయబడవలయును ॥3॥

—♦ రోగజ్ఞానమునకు పంచోపాయములు ♦—

శ్లో॥ మిథ్యాన్నపానాది నిదానమాహు
రామాదిదోషాదిచ పూర్వరూపమ్।
మాంద్యం చ రూపం స్వగదం శమంచ
సంప్రాప్తి మేవం రుగభిజ్ఞతాం చ॥ ॥4॥

తత్వమునకు సరిపడని ఆహారాదులు నిదానమనియు, ఆట్టియాహారాదులచే జనించిన ఆజీర్ణాదులు పూర్వరూపమనియు ఆ ఆజీర్ణాదులచేజనించిన మాంద్యాదులు రూపమని, వాటినుపశమింపజేయు మందు ఉపశయమని, ఆయావ్యాధులకు చెప్పబడినలక్షణములచే వ్యాధి ఫలానిదని తెలియబడుట సంప్రాప్తియనియు చెప్పబడును

—♦ నిదానపంచకోపసంహారం ♦—

శ్లో॥ దుష్టా స్వన్న వాహారివిహారలోపా
న్మలా శ్చ తద్దోషనిశా ప్రభేద ముక్తా।
వ్యాధేశ్చ పరిజ్ఞానవిధౌ మిథ స్యా
ద్వ్యాధి ర్నిదానస్య నిదాన మస్య॥ ॥5॥

ఆహార విహారవైషమ్యముచే ధాతుత్రయవైషమ్యమున్ను, ధాతువైషమ్యముచే వ్యాధియున్ను పుట్టుచున్నవి కాన వ్యాధిని కనిపెట్టుటకు నిదానమున్ను, నిదానమునకు వ్యాధిన్ని పరస్పరాశ్రయములయి వున్నవి ॥5॥

—♦ రోగభేదములు ♦—

శ్లో॥ సంస్వేదకుష్ఠబధిరాస్థి ససర్పజాస్వ్య
రాగంతుకా శ్చ కథిత్తమరుజ్వరాఖ్యాః।
పాగామయా స్తు మలజా అపి కర్మజాశ్చ
తేధావిధాశ్చ కథిత్తమరుజ్వరాఖ్యాః॥ ॥6॥

స్థూలదృష్టిచే వ్యాధులు స్వాభావికములనియు, ఆగంతుకములనియు రెండు విధములు. వాటిలో కుంటి, గుడ్డి, చెముడు, మూగ కుష్ఠు మొదలయినవి స్వాభావిక

వ్యాధులు త్రిదోషజనితజ్వరాదులు అగంతుకవ్యాధులు ఇవి కర్మజన్యములని యు, దోషజన్యములనియు, కర్మదోషజన్యములనియు మూడువిధములుగా వ్యవహరింపబడుచున్నవి. ॥౬॥

శ్లో॥ ఏకైకేన చ దోషేణ త్రయోదాభ్యా మపి త్రయః।
త్రిదోషైరపి చైకస్యా దేవం సప్తవిధో గదః॥ ॥౭॥

వాతము, పిత్తము, శ్లేష్మము వీటిబలన ప్రత్యేకముగా జనించునవి మూడు వాత పిత్త శ్లేష్మముల ద్వంద్వములచే జనించునవి మూడు త్రిదోషములచే జనించునది ఒకటి. యీప్రకారము సకలవ్యాధులు ఏడువిధములయి ఉన్నవి ॥౭॥

శ్లో॥ సమ్యక్కృతాని యది వాప్యనివర్తితాని
స్వైఃకర్మజాని కఫపిత్తమరుద్భవాని।
దోషోద్భవాని గుణదాని చికిత్సితాని
కర్మక్షయాయ ఔషధగుణా న్యుభయాత్మకాని॥ ॥౮॥

నిదానశాస్త్రముచే వ్యాధిస్వరూపము బాగుగా నిర్ణయింపబడి యథానుకూలముగా చికిత్సచేయబడినను ఉపశమింపని వ్యాధులు కర్మజములు ఇవి పూర్వకర్మమునకించినపిదప శాంతినొందుచున్నవి వాతాదిధాతువులయొక్క వైషమ్యముచే జనించి యథావిధిగా చికిత్సచేయబడి శాంతిని చెందిన వ్యాధులు దోషజములు. ఇవి ఔషధాదులచే శాంతినొందుచున్నవి పూర్వకర్మములవల్లనున్ను వాతాదిదోషవైషమ్యమువల్లనున్ను జనించినవ్యాధులు కర్మదోషజములు (ఇవియే ఉభయాత్మకవ్యాధులు) ఇది పూర్వకర్మముయొక్క కృత్యము ఔషధసేవ వీటిచే శాంతినొందుచున్నది. ॥౮॥

శ్లో॥ శ్లేష్మరుగ్భ్యః పిత్తరోగాః పిత్తరుగ్భ్యశ్చవాతికాః।
బహవ స్తద్వాతపిత్త శ్లేష్మరీతి స్సమంజసా॥ ॥౯॥

శ్లేష్మవ్యాధికంటె పైత్తవ్యాధులు పైత్తవ్యాధులకంటె వాతవ్యాధులు అధికముగానున్నవి కాన యీవైద్యశాస్త్రమున వాత పిత్త శ్లేష్మములు అనుక్రమము సమంజసముగానే యున్నది. ॥౯॥

శ్లో॥ గాణం త్రిధాతు ష్వపహాయ భూయో
దేకస్య యుగ్మస్య చ వాపిధానమ్।
తద్దోషనా మైవ రుజః పిధానం
సర్వేషు రోగేషు వినిర్ణయంతి॥ ॥౧౦॥

వాత పిత్త శ్లేష్మములలో తక్కువగానున్నదానిని విడిచిపెట్టి హెచ్చుగానున్న ఒకదానియొక్కగాని రెండింటియొక్కగాని మూడింటియొక్కగాని పాఠిబ్యమునను సరించి ఆదోషముయొక్కపేరుతోనే సమస్తవ్యాధులయందును రోగముకు పేరిడుచున్నారు ॥౧౦॥

శ్లో॥ వికారోపశమో రోగశాంతి రేవ న సంశయః।
వికారో నామ రోగైక దేశోంగాంగీకృమేణ తు॥ ॥౧౧॥

వికారోపశాంతియే రోగశాంతి వికారమునగా రోగముయొక్క ఏకదేశము యీవికారమునకున్ను రోగమునకున్ను అంగాంగీభావము. ॥౧౧॥

శ్లో॥ యథైకబీజపరిభవా మనుష్యా
అన్యోన్యసాదృశ్యవిహీనరూపాః।
తథైకదోష పరిభవాశ్చరోగా
అన్యోన్యసాదృశ్యవిహీనరూపాః॥ ॥౧౨॥

ఏకబీజజనితులయినప్పటికిన్ని మానవులలో ఒకరినిపోలి ఇంకొకరు ఎట్లుండరో ఆట్లే ఏకదోషజనితములయినప్పటికిన్ని రోగములకూడ ఒకరోగమునుపోలి ఇంకొకరోగము ఉండదు ॥౧౨॥

శ్లో॥ జానాతి సంచారిణ మంధకారే
పార్శ్వస్థమప్యస్పృశతైవ చక్షుషా తాత్కాలికం।
తథైవ రోగోపి చికిత్సకేన
సందృష్టమాత్రేణ వినిశ్చితవ్యః॥ ॥౧౩॥

లోకసామాన్యముగా చీకటిలోపెద్దుచున్నమనుష్యుని పలుకరించకుండగనే ఎట్లుగుర్తించుచున్నారో అపరికారమే రోగిని చూచినంతమాత్రముచే ఆరోగిని పరీక్షింపనవసరములేకుండగా ఫలానిరోగమని పోల్చవలెను ॥౧౩॥

శ్లో॥ పతాగాదికం వీక్ష్య వినిశ్చయంతి
వృక్షేషు భేదా న్విహగేషు చాపి।
రోగాన్వితం వీక్ష్య తథైవ రోగం
వినిశ్చియం తేఽనుభవప్రవీణాః॥ ॥౧౪॥

ఆకులు మొదలయినవాటినిచూచి వృక్షజాతులనున్ను రెక్కలు మొదలయిన

వాటినిచూచివృక్షజాతులను రెక్కలనుచూచిపక్షులనెట్లుపోల్చుచున్నారో ప్రాపీణ్య తగలవైద్యులు రోగినిచూచినంతమాత్రమునసే రోగము ఫలానిదనిపోల్చుచున్నారు.

శ్లో॥ కాచాని రత్నాని సమస్వరూపా
న్యేవంచ ధాన్యాని వినిశ్చయంతి।
లోహాని వస్త్రాణి పశూ న్మనుష్యా
న్తైలాని కాంస్యా న్యురగా స్తథైవ॥ ॥౧౩॥

సమానాకారముగల గాజురాళ్ళనున్ను రత్నములనున్ను ధాన్యములను లోహములను, వస్త్రములను, పశువులను, మనుష్యులను చూచినానే యిది యీ (ఫలాని) జాతియనియు, వీడు ఫలానివాడనియు, ఎట్లుగుర్తించుచున్నారో అట్లే రోగములను పోల్చగలుగుచున్నారు ॥౧౪॥

శ్లో॥ ఏకామయోనేక విధామయత్వం
పరిపక్వనానావికృతిస్వరూపమ్।
పరియాతి శాంతిం విధిపక్వకాలే
చికిత్సకో వా నచ సంకరస్తు॥ ॥౧౬॥

సమర్థుడయిన వైద్యుడు చక్కగా చికిత్సచేయుచున్నను ఒక్కొక్కరోగము అనేకవ్యాధులుగా పరిణమించి కర్మపక్వమయినపిమ్మట ఉపశాంతినిపొందుచున్నది ఇట్టిసంకర్షమున క్రియాసంకరవ్యాధులు కుదురుట కష్టతరమైవున్నది ౧౬॥

శ్లో॥ పిత్తం పంగుః కఫం పంగుః పంగవో మలధాతవః।
వాయునా యత్ర నీయంతే తత్ర గచ్ఛంతి మేఘవత్ ॥౧౭॥

పిత్తకఫములు రెండును స్వతఃశక్తిలేక వాతమెచ్చటకు తీసుకొనిపోయిన అచ్చటికి మేఘములవలె పోవుచున్నవి ॥౧౭॥

శ్లో॥ కుపితానాంచ దోషాణాం శరీరే పరిధావతాం।
యత్ర సంగ స్త్వపేక్షణ్యా ద్దోష స్తత్రోపజాయతే॥ ॥౧౮॥

ప్రకోపించినదోషములు శరీరమున వ్యాపించుకాలమున ఎచ్చోటికిచేరునో అచ్చోటనే వ్యాధిని నిలుచుచుండును. ॥౧౮॥

శ్లో॥ రుగ్వేదవిజ్ఞాన మశేషమేవ
గ్రంథపరిశ్రా వశవర్ణితంవా।
సామాన్యతః పిత్తమరుత్కఫానా
మూహాధికజ్ఞాన మలం సమగ్రమ్॥ ॥౧౯॥

గర్భధారణసామర్థ్యముచే బహుళముగా వివరింపబడినను రోగజాతులు తెలియు బడలేదు. కాన వైద్యునికి వాతపిత్తశ్లేష్మములయొక్క వృద్ధిక్షయములను కనిపెట్టుజ్ఞాన ముండినచాలును. ॥౧౯॥

శ్లో ॥ ఉగ్రామహతే ర్జీవతి కశ్చి దాజా
వల్పాహతే ర్మృత్యు ముపైతి యదృత్॥
ఉగ్రామయా జ్జీవతి కశ్చిదేవ
స్వల్పామయా న్మృత్యు ముపైతి జాతు॥ ॥౨౦॥

యుద్ధమునందు ఒకానొకడు గొప్పగాయము తగిలియు జీవించుచున్నాడు. మరియొకడు స్వల్పమయిన గాయము తగిలినంతమాత్రమునే మృతినొందుచున్నాడు అప్రకారమే ఒకానొకడు అసాధ్యరోగములనుండికూడ విముక్తుడగుచున్నాడు. మరియొకడు సామాన్యరోగముచేతనే మృతినొందుచున్నాడు. ॥౨౦॥

శ్లో॥ జాతూదయ స్యాస్తమయస్య పశ్చా
న్నక్తందివా శేష ఇవ ప్రజాభిః।
రోగోద్భవ శ్చా పగమశ్చ తద్వ
త్సాధ్యాయుః పరిజ్ఞాతు మశక్యమేవ॥ ॥౨౧॥

దుర్దినమున (మేఘచ్ఛన్నమయి సూర్యదర్శనముకాని ముసురురోజున) సూర్యోదయ సూర్యాస్తమయసమయము లెట్లు తెలియబడవో అట్లే ఒకానొకప్పుడు రోగారంభ రోగోపశాంతి సమయములుకూడ తెలియబడవు ॥౨౧॥

శ్లో ॥ న జ్ఞాయతే భావికవర్షమానం
దృష్ట్వా పురస్తా దపిమేఘమాలా।
రోగావధి స్తద్వదనూహ్య ఏవ
చిరంత నాభ్యాస విశారదైర్వా॥ ॥౨౨॥

నీలమేఘపరంపరలు ఎదుట కనబడుచున్నను ఇంతపరిమితిగల వర్షముకురియు నని ఎట్లు తెలియబడదో అట్లే రోగములయొక్క ఉద్భవోపశాంతి నియతికూడ తెలియబడదు. ॥౨౨॥

శ్లో॥ యోద్దుర్జయ స్యాఽపజయస్యహేపి
పురస్థితస్యాపి తథాన్యనోవా।
విచిర్ణయే నా స్తి యథావకాశ
శ్శాంతా వశాంతౌ రుజి స్తిక్యకర్మ॥ ॥౨౩॥

యుద్ధభటునిచే తప్పుగాని ఎగుటివాఁడుగాని వధ్యాధ్యములను నిర్ణయించుటకు ఎట్లు శక్యముకాదో అట్లే వైద్యునిచే రోగము తగిన సాధ్యమగునో కాదోయూహింపఁగూడదు ॥౨౩॥

శ్లో॥ అపాస్థే వినివారణే తికుపితం జంఘూమరుత్వాదికం
భావిష్ణ్వై స్వభవానకాలసుఖన తం స్థం న శక్యం యదా।
పూర్వం జ్ఞాతమపి ప్రశ్న ర్దరణై శ్చ్యాదిభి స్సత్వరం
చాతుర్యాఽపనయాత్మం విధిగతం దివ్యోష్ణధైర్వామయమ్॥

ముందుముందు జరుగబోవుసంగతి మొదటనే తెలుసుకోఁబడినప్పటికిన్ని బలవత్తరమయిన గాలివాన మొదలయినవి గాక రాకపోయుటకుగాని మళ్ళించుటకుగాని శక్యాభావములు మొదలయినపరికరములచే ఎట్లు ప్రయోజనముండదో అట్లే అవృతోపమానములయిన మందులను రోగము పుట్టకముందు రోగరక్షణముకొఱకుగాని ఉపయోగించి రోగము రాకుండ నివారణచేయుటకుగాని వెఱచునట్లుగాని చేయుటకు శక్యముగాదు ॥౨౪॥

శ్లో॥ ఉపాస్యమూనంచ సుగోపనాదా ం
లతాదికం పుష్పసమూగమాయు।
ప్రతీక్షతే కాలమహో తథైన
ప్రశస్తికిర్మాన్య స్తికలాగదేషు॥ ॥౨౫॥

తరులతాదులు ఆకాలమున రోపణ చేయబడియు పుష్పాద్యుత్పత్తికి కాలసమాగమము నెట్లునిరీక్షించునో అట్లే రోగములయందు చేయబడినచికిత్సయు కాలకర్మముచే సంపూర్ణారోగ్యమును కలిగించును ॥౨౫॥

శ్లో॥ అస్తి పరివాహేఽభిముఖే నివృత్తా
వివ్లవానాం గతితారతమ్యమ్।
తథ్దేవరోగేఽభిముఖే నివృత్తౌ
దష్టోషధానాం గుణతారతమ్యమ్॥ !౨౬

పడకలకు పరివారమంతా ఎంతగా పోవుటలోను వాలుగా పోవుటలోను ఎట్టిశారీరతమ్యముకలదో ఆట్లే రోగము అభిముఖముగా నున్నప్పుడున్ను మళ్ళుమొగముగా నున్నప్పుడున్ను మందులు పనిచేయుటకుకూడా గుణతారతమ్యము కలిగియుండును. ॥౨౬॥

శ్లో॥ రోగోద్ధృతిం శాంతి మివాపశాంతిం
రోగోద్ధృతిం పశ్యతి జాతు లోకః।
శాస్త్రోపదేశానుభవా త్స్వపుత్రై
ర్విజ్ఞాయతే కేన చిదత్రితధ్వమ్॥ ॥౨౭॥

ఒకొక్కసమయమందు రోగమొకొక్క ఉద్ధృతిమును ఉపశాంతిగాను, ఉపశాంతిని ఉద్ధృతముగాను చూతురు యీఉద్ధృతోపశాంతుల వాస్తవస్థితి శాస్త్రపరిచయము గురూపదేశమహిమచేతనున్ను స్వానుభవము వీటిచేత తెలుసుకొనబడుచున్నది. (యీవిషయము బ్రహ్మజ్ఞానమువంటిది) ॥౨౭॥

శ్లో॥ క్లిశ్నాత్యన్యా న్వాతరు క్షిత్తరోగీ
క్లిశ్యత్యాత్మ న్యేవచ శ్లేష్మరోగీ।
క్లిశ్నాత్యన్యా న్క్లిశ్యతి ద్వంద్వరోగీ
వ్యక్తాఽన్యక్తక్లేశభాగ్యుగాత్రిః॥ ॥౨౮॥

వాతరోగి చూచువారికి బాధనుకలుగజేయును. (అనగా బాధచూడలేక చూచువారు బాధపడుదురు) పైత్యరోగి తనలోతానే బాధపడుచుండును శ్లేష్మరోగి ఇతరులను బాధపెట్టుచు తాను బాధపడుచుండును ద్వంద్వరోగి అనిర్వాచ్యమయినబాధలతో ఒకప్పుడు తనలోతానే బాధపడుచును, ఒకప్పుడు ఇతరులను బాధపెట్టుచుండును ఒకప్పుడు అరోగ్యవంతుడుగాను ఉండును. ॥౨౮॥

—♦ రోగసహానశక్తి ♦—

శ్లో॥ అహ్న స్సమీపా త్తిమిరం తుసాయం
యస్మన్యతే పరిపథమే కరోరవ్।
కర్మాన్నిశీథే విరళం తదేవ
గుగ్వ్యాకులః పాక్పరత స్తథైవ॥ ॥౨౯॥

చీకటి సాయంకాలమున తక్కువగా ఉన్నప్పటికిన్ని పగటికి సమీపసమ

యమగుటచేత ప్రబలముగాను నిషిధమున ప్రబలముగా నున్నప్పటికిన్ని సామాన్య ముగాను ఎట్లు తలచబడుచున్నదో అట్లే రోగాతురతయు సహింపబడుచున్నది.

—♦ వంశానుక్రమరోగములు ♦—

శ్లో॥ క్షయాదియుక్తా యది రోగవంశ్యా
స్తదోగబీజాని శరీరగాని।
అల్పేపి హేతౌ సతి సంభవంతి
తదోగపుంజస్తు కులోద్భవానామ్॥ ॥30॥

రోగియొక్క పూర్వీకులు క్షయాదిరోగములు గలవారయినయెడల ఆరోగబీజములు వంశపరంపరా ముదుమింది అవయవమునపుట్టబోవు వారిరక్తమునందిమిడియుండుటచే స్వల్పమయినరోగహేతువు కలిగినను వంశపరంపరాగతమయిన పూర్వీకులకుగల పూర్వోక్తరోగములుగా మారిపోవుచున్నవి ॥30॥

—♦ సాంక్రామికరోగములు ♦—

శ్లో॥ అక్షిరోగో హ్యపస్మారః కుష్ఠక్షయ మశూచికాః।
దర్శనా త్స్పర్శనా ద్ఘ్రాణా త్సంక్రామంతి నరాన్నరమ్॥ 31

నేత్రవ్యాధులు అపస్మారము (మూర్ఛ), కుష్ఠరోగము, మశూచికము, ఈరోగములు ఆ రోగముకలవారిని చూచుటచేతనున్ను ముట్టుటచేతనున్ను వారివద్దనుండివస్తుపరిగ్రహముచేయుటచేతనున్ను ఒకరినుండి మరియొకరికి సంక్రమించుచున్నవి

—♦ సాధ్యాసాధ్యయాప్యరోగలక్షణములు ♦—

శ్లో॥ జాయో రభావే సతి పూర్వకాలే
సాధ్యోపి యాప్యత్వ ముపైతిరోగః।
యాప్యో ప్యసాధ్యత్వ ముపైతిపశ్చా
దసాధ్య మాయూ ర్యధ మారకత్వమ్॥ ॥31॥

రోగారంభమునందు ఔషధసేవ చేయనిచో సాధ్యరోగమే యాప్యరోగము అగును (ఔషధసేవ చేయుచున్నంతకాలము యాప్యరోగి సుఖముగానుండును) యీయాప్యరోగమే యధోచితమయిన ఔషధసేవచేయక ఉపేక్షించినయెడల అసాధ్యరోగము అగును. యీఅసాధ్యరోగమే మారకోపద్రవమును కలుగజేయును.

——♦ అసాధ్యరోగములు ♦——

శ్లో॥ జ్యోతిర్విదాం జ్ఞాతు మశక్యమేవ
ప్రాయుః కళత్రాయురపత్యభూతీః।
జలోదరశ్లీపదయక్ష్మకుష్ఠా
శ్చికిత్సకానా మపి గుహ్యవార్యాః॥ ॥౩౪॥

కళత్రవిషయము, ఆయుర్విషయము సంతానవిషయము, ఐశ్వర్యవిషయము ఇవి జ్యోతిష్కులకు తెలియవు జలోదరము, బోద, క్షయ కుష్ఠు ఇవి చికిత్సకులకి కుదర్చశక్యములు కావు ॥౩౪॥

——♦ సర్వరోగశమనోపాయం ♦——

శ్లో॥ పురాణవేదశ్రవణం సుకర్మ
దీనార్తసంరక్షణ మన్నదానం।
గ్రహార్చనం ఙ్ఞానతి తీర్థయానం
హన్యా దృజ సూర్య ఇవాంధకారమ్॥ ॥౩౫॥

పురాణములనువినుట, చతుర్వేదపారాయణము సత్కర్మానుష్ఠానము, దీనులను ఆపన్నులను కాపాడుట, అన్నదానము నవగ్రహారాధన, దేవతాదర్శనమున కువెళ్ళుట, తీర్థయాత్రలకువెళ్ళుట, ఇవినివి సూర్యుడు చీకటిని పోగొట్టునట్లు సమస్తరోగములను పారదోలుచున్నవి ॥౩౫॥

——♦ వైషమ్యక్రియావిశేషము ♦——

శ్లో॥ అల్పస్య కార్యావసరేషు కాలా
యథాపృథాస్యా స్మ్రహదాశయేణ॥
తథాల్పరోగేషు మహాసమర్థై
ర్వినా స్వసామ్యాధికరణ్యయోగాత్॥ ॥౩౬॥

గొప్పవారిని అశ్రయించుటచే సామాన్యనిపనులు ఎల్లుచెడిపోవునో అట్లే సామాన్యవ్యాధులయందు ప్రబలయౌషధములను ప్రయోగించుటచే ప్రయోజనము కానరాదు. కాన రోగోచితౌషధములనే ప్రయోగించవలెను. ॥౩౬॥

శ్లో॥ అల్పౌషధాని ప్రబలేచ రోగే
నాల్పేచ దద్యా త్ప్రబలౌషధాని।
పూర్వప్రదత్తౌషధవీర్యశాంతా
వన్యౌషధా న్యాగుణలాభసిద్ధ్యై॥ ॥32॥

రోగము ప్రబలముగా నున్నపుడు బలహీనమయిన మందులను, రోగము స్వల్పప్రయాసముగా బలవత్తరమైన మందులను యివ్వరాదు మొదట యిచ్చిన మందు పనిచేయలేదనితోచినయెడల అమందుయొక్క బలము తీసివేసినపిదప (లేనిచో తీసివేయకుండా) సుగుణము కలిగేవరకున్ను మందును మార్చి యిచ్చుచుండవలెను ॥32॥

శ్లో॥ యథా నిశీథప్రతిభాసిఘోరో వా
దివా న దీపో రుచిరో విభాతి ॥
గుణప్రదోవా హ్యగదో రుగాదా
వారోగ్యకాలే త్వగుణప్రదస్యాత్॥ ॥33॥

దీపము నిశీథమున ప్రకాశించునట్లు పగటిభాగమునం దెట్లు ప్రకాశింపదో అట్లే రోగము ప్రబలముగా నున్నపుడు పనిచేసిన మందు ఆరోగ్యము వచ్చుచున్న కొలది పనిచేయదు ॥33॥

—♦ఔషధావస్థ♦—

శ్లో॥ స్యా దేవ మధ్వాదిరస స్సమస్త
ద్రవ్యే గురుత్వాదిగుణ శ్చ శక్తిః ।
ఉష్ణాదివీర్యో మధురాదిపాక
స్తత్సర్వ మౌష్ణ్యవిర్యలీనం॥ ॥34॥

ప్రతిఔషధద్రవ్యమునందును మధురాదిషడ్రసములు, గురుత్వాదిగుణములు, ప్రభావము, ఉష్ణాదివీర్యము, మధురాదివిపాకము, అను అయిదు శక్తులు కలవు. లోకమునందలి ద్రవ్యసమూహ మంతయు చందనూర్యాత్మకం బౌటచే ప్రతిద్రవ్యమునందును యిమిడియున్న వీర్యము, ఉష్ణత్వము, శీతలత్వముగాని అగుచుండుటచే ఉష్ణవీర్యము, శీతవీర్యము అని రండువిధములుగా నుండును. ॥34॥

శ్లో॥ దీపోర్ధ్వధూమం వినిహం త్యకస్మా
ద్దీపోర్ధ్వకాంత్యర్పితకాచశక్తిః ।
వ్యాధే ర్వికారా నపి జాయుశక్తి
స్తథా కథాచి త్సహసా చిరేణ ॥ ॥౪౦॥

దీపముయొక్క మీదుభాగమున కాంతినిమిత్తము ంచబడిన చిమ్నిలోని శక్తి తత్క్షణమే దీపమునందలి పొగను సంహరించిన చందమున రోగోపశాంతికొరకు ప్రయోగించబడిన ఔషధములోని శక్తి వ్యాధియందలి వికారములను ఒక్కొక్కప్పుడు శీఘ్రముగాను, ఒక్కొక్కప్పుడు ఆలస్యముగాను సంహరించును ॥౪౦॥

శ్లో ॥ జీవప్రపంచేపి జడప్రపంచే
చైతన్యశక్తి స్సదృశీ హి యస్మాత్ ।
తత్తుల్యవస్తూషధసంప్రయోగే
శీఘ్రేణ తద్వ్యాధినివారణా స్యాత్ ॥ ॥౪౧॥

చరములయిన పార్థివసముదాయమునం ట్లే చైతన్య (పార్థివధారణా) శక్తి కలదో అట్టి చైతన్యశక్తియే అచరములయిన తరుగుల్మలతాదులయందు కూడి కలదు. కాన శరీరమున లోపించిన శక్తిని పూర్తిచేయుటకుగాను, అట్టిశక్తిగల వస్తువులను తిరిగి దేహమందు ప్రవేశపెట్టుటచే రోగము శీఘ్రముగా తగ్గుచున్నది. ॥౪౧॥

—♦షడ్రసోత్పత్తి♦—

శ్లో॥ మధ్వబ్ధితిక్తకట్వమ్లకషాయా ష్షడ్రసాః క్రమాత్ ।
భూతైజ్ఞ్యగ్నిమరుద్వ్యస్యాతాం ద్వాభ్యాంయథోత్తరం॥

పృథివ్యాదిపంచభూతములలోను పృథివి, ఉదకము, వీనిచే మధురరసము, ఉదకము, తేజస్సు వీనిచే లవణరసము, అగ్ని, వాయువు, వీటిచే కషాయరసము. పృథివి, అగ్ని వీటిచే ఆమ్లరసము, పృథివి, వాయువు వీటిచే తిక్త (కటుక) రసము పుట్టుచున్నవి ॥౪౨॥

—♦ఔషధనైవిధ్యం♦—

శ్లో॥ గ్రాహ్య ప్రమాథి వమన దీపన పాచనాను
లోమ న్యవాయి శమన భేదనధాతునృద్ధిః ।
విస్రంసనాఽను హరణ లేఖన శోధ శుకోర్
త్పత్తి ప్రభేద బల రసాయన కాశి సూత్రాః॥ ॥౪౩॥

ద్రవమును శోషింపజేసి దీపనపాచనములను కలుగజేయు శొంఠి, పిప్పళ్ళు, జీలకర్ర మొదలయినవి గార్హస్థ్యౌషధములు. కర్ణనాసాముఖరంధ్రములలో ప్రవేశించి, స్వళక్తిచే అచ్చటి దోషము పోగొట్టు మిరియములు, వస మొదలయినవి పరిమాధ్యౌషధములు. అపక్వమైన పిత్తమును గాని, శ్లేష్మమును గాని ఊర్ధ్వముఖంబున పోగొట్టు వుంగకాయ మొదలయినవి వమనౌషధములు. ఆహారపదార్థమునుమాత్రము పచనము గావించు పెద్దసోపు మొదలయినవి పాచనౌషధములు. ఆమమును పచనము గావింపక అగ్నిని పెంపొందించు పెద్దసదాకు మొదలయినవి దీపనౌషధములు. దీపనపాచనములను కలుగజేయు చిత్రమూలము మొదలయినవి దీపనపాచనౌషధములు. ఆహారపదార్థమును పచనము గావించి దాని బంధమును పోగొట్టి అధోముఖమున వెడలించు ఆరక్కాయ మొదలగునవి అనులోమౌషధములు. భుజించినవెంటనే దేహమంతటను వ్యాపించి వెంటనే జీర్ణమగు గంజాయి, నల్లమందు మొదలగునవి వ్యవాయౌషధములు. సమాస్థితిలో నుండు నవాతాదులకు విరోధమును కల్పించక పరిబలమైనట్టియు, విషమమైనట్టియు నగు దోషములను సమానముగాచేయు తిప్పతీగె మొదలగునవి సరళవనౌషధములు. ఒకదానితో యింకొకటి కలిపియుండెడెడు దోషములయొక్క బంధమును తక్షణము విడగొట్టి స్వస్థానమున చెర్పు క్షారములు శొంఠి, పిప్పలి మిరియాలు, శిలాజిత్తు మొదలగునవి భేదనౌషధములు. శుక్రమును వృద్ధిచేయు పెస్నెరు, నేలతాడి, ఎంచదార, పిల్లితేగలు మొదలయినవి ధాతువృద్ధ్యౌషధములు పచనము కాతగిన పదార్థమును పచనముచేసి వాని, వాని స్థానములను పొందించునట్టియు, మలాదులను కిందికి వెడలించునట్టియు రేలజిగురు మొదలయినవి సంసనౌషధములు వికాసి, వ్యవాయి, సూక్ష్మ, భేది మద గుణములు గలిగి ప్రాణంబులతీయు వసనాభి మొదలయినవి ప్రాణహరౌషధములు. దోషధూయిగ్గయిన రసాది ధాతువులను మలమును శుష్కింపజేసి శమనంబును పొందించు తేనె, వేడినీరు, వస, యవలు మొదలయినవి లేఖనౌషధములు. వాతాదులలో కలసి స్వస్థానమందుండు మలాదులను ఊర్ధ్వముఖముగా గాని, అధోముఖముగా గాని, వెడలించు డావరడంగి మొదలయినవి సంశోధకౌషధములు. శుక్రమును ప్రవర్తింపజేయు పాలు, మినుగులు, ఉశిరికపర్ణ్లు మొదలయినవి శుక్రోత్పత్త్యౌషధములు. స్వమూర్ధమున బాధించియున్న మలమూత్రములను అధోమార్గమున వెడలించు కటుకరోహిణి మొదలయినవి భేదనౌషధములు సంభోగశక్తినికలిగించు చిట్టామట్టు చిన్నచెర్లగడ్డ, పంచదార, దూలకుండవిత్తులు మొదలయినవి వాజీకరణౌషధములు దేహమునందలి రోగమును పోగొట్టి యుదిమిని రాకుండాజేయు తిప్పతీగె, అడవిళసగలు కరక్కాయ మొదలగునవిరసాయనౌషధములు. కీళ్ళపట్లను బదలించి, కాంతినికలుగజేసి, రసాదిధాతువులద్వారా ఓజస్సును కలుగజేయు పోకచక్కలు, కొర్రిలు మొదలగునవి వికాస్యౌషధములు దేహమందలి సూక్ష్మరంధ్రములయందు ప్రవేశించు స్నేహబలవణము, తేనె, వేపనూనె, నువ్వులనూనె మొదలగునవి సూక్ష్మౌషధ

మ్ములు. వైద్యస్తవులకే ఔషధము లనియు, వస్తువు లనియు గూడ వ్యవహరింతురు. గాహ్యౌషధములు, గ్రాహ్యద్రవ్యములు. ఇట్లే మిగిలినవాటి నూహించవలెను. కషాయరసబుగల కొడిశపాల, దుందిలము మొదలగునవి స్తంభనౌషధములు. మరియు తనోగుణపరిధానములై, బుద్ధిమాంద్యమును కలుగజేయు కల్లు మొదలగునవి మద ద్రవ్యములు. గురుత్వగుణము కలిగి, రసవహస్రోతస్సుల నడ్డగించి, శరీరమునకు గురుత్వము కలుగజేయు పెరుగు మొదలగునవి అభిష్యందిద్రవ్యములు.

ద్రవ్యము (ఔషధము) లయందు ఇన్నివిధములయిన తేడా వున్నది, అని తెలియుటకు సంగ్రహముగా చెప్పబడినవి. వివరములను అభ్యాసవైశద్యముచేతనున్ను గ్రంథాంతరములచేతనున్ను తెలియనగును. ॥౪౩॥

—♦ఔషధానా మాగమనం♦—

శ్లో॥ యద్ద్రవ్య మాదౌ పరికీర్తితం త
న్నాన్నైవ తద్యోగకృతాం చ యోగాత్ ।
త్యజే దయుక్తం గణకీర్తితం వా
సంయోజయే ద్ద్రవ్య మకీర్తితం వా॥ ॥౪౪॥

వైద్యశాస్త్రమున తరచుగా ఏయే యోగములయం దేయే ద్రవ్యములు మొదట చెప్పబడుచున్నవో అద్రవ్యప్రధాన మయిన పేర్లున్ను, కొన్నిచోట్ల ఆ ఔషధకర్తల పేర్లుతోను, కొన్ని కొన్ని ఔషధములు గలవు. ఉదాహరణము— బోళబద్ధవటి, సుదర్శనచూర్ణము మొదలయినవి యే ఔషధగణమందయినను చెప్పబడిన ద్రవ్యము ప్రస్తుతరోగమునకు అనుపయోగ మయినచో దానిని విడిచిపెట్టవలయును చెప్పకున్నను ఉపయోగ మయిన ద్రవ్యమును గ్రహింపవలయును. ఇది అనుభవము కలిగి చికిత్స చేయు వైద్యుని అధీనమై యున్నది. ॥౪౪॥

—♦ఔషధగోపనము♦—

శ్లో॥ అభక్ష్యపే యాఽపరిశుద్ధవస్తు
సఘ్మీళనాసహ్యకరౌషధానామ్ ।
నివేదనా దుక్ష్మవై పరీత్య
దోషా స్తదన్నై ర్గదో న వాచ్యః॥ ॥౪౫॥

భక్ష్యయోగ్యములు కానట్టియు, పానాగ్ర్యములు కానట్టియు, అపరిశుద్ధములయినట్టియు నగు భస్తువుల సఘ్మీళనముచే అసహ్యకరము లయిన ఔషధములను

తెలుపుటకలన ఒకానొకప్పుడు రోగోపశాంతికి బదులుగా వ్యతిరేకమయిన దోషములు బయలుదేరును. కాన యిది ఫలానిమం దని తెలియనివ్వరాదు. ॥౪౫॥

శ్లో॥ బూర్తియా ద్బహిః సౌషధనామ వైద్యః
కదాచి దప్యాశ్మజనాయ హాపి।
యథైవ మంతే ప్రకటీకృతే త
చ్ఛక్తి ర్వినశ్య త్యగదేపి వైద్యః॥ ॥౪౬॥

మంత్రమును ప్రకటన చేయుటచే దానియొక్క శక్తి ఎట్లు తగ్గిపోవుచున్న దో అట్లే మందుయొక్క శక్తికూడ నశించిపోవుచున్నది కాన రోగికి యిచ్చుచున్న మందు ఫలానిదని తనయొక్క స్వజనము తోకూడ చెప్పరాదు. ॥౪౬॥

—♦ ఔషధసేవకు కాలము ♦—

శ్లో॥ కాలేఽనుక్తే పాతరంగే జలాస్యుః
భాగేనుక్తే తత్ర భాగం సమానమ్।
పాత్రేఽనుక్తే మృణ్మయం చాఽద్రవేంధ
స్తైలేనుక్తే గ్రాహ్య మేవం తిలోత్థమ్॥ ॥౪౭॥

ఔషధసేవకు కాలనిర్ణయము చెప్పనిచోట్ల పాతఃకాలమందుమాత్రమే పుచ్చుకొనవలయును. భాగనిర్ణయములేనిచోట్ల సమానభాగములు, పాత్రనిర్ణయములేనిచోట్ల మట్టిపాత్ర, దవ్రదవ్యము చెప్పనిచోట్ల మంచినీళ్ళు, తైలమును చెప్పనిచోట్ల నువ్వులనూనె ఉపయోగించవలెను ॥౪౭॥

—♦ దేశజ్ఞానం ♦—

శ్లో॥ అనూపదేశం బహుసీరవృక్షం
వాతప్రకోపం లఘుసీరవృక్షమ్।
పిత్తాధికం జాంగలదేశమాహు
స్సాధారణం ద్వంద్వవిపర్యయేణ॥ ॥౪౮॥

విస్తారమయిన నీరు, వృక్షములు గలిగి అనూపదేశము. అప్రదేశమందు వాత సంబంధమయినవ్యాధియు, కఫసంబంధమయినవ్యాధియు కలిగియుండును. స్వల్పమయిన నీరు, వృక్షములుగలది జాంగలదేశము. ఈ రెండుదేశములు కాకుండా సాధారణదేశమయి

Post Graduate Library

ట్టియు, రక్తవికారసంబంధమయినట్టియు వ్యాధులుకలిగియుండును. యీరెండుప్రదేశములకంటె యితరమయినది (అనగా యే చికిత్సయిన ఉదకము, వృక్షములుకలది) సాధారణదేశము. అసాధ్యదేశమందు యే చికిత్యవ్యాధులు కలిగియుండును. ॥౪౯॥

—♦ అనుపానావశ్యకత ♦—

శ్లో॥ వ్యాప్నోతి సర్వతశ్చ సమీరయోగా
దహ్నేర్యథా వైశ్వానరరేణుకేశః।
తథౌషధం చాప్యనుపానయోగా
ద్వ్యాప్నోతి సర్వతశ్చ సమం శరీరే॥ ॥౪౯॥

అగ్నికణము స్వల్పమయినదియైనను వాయుసహాయముచేత శీఘ్రకాలమునందంతటను వ్యాపించునట్లు ఔషధమున్ను అనుపానసహాయముచే శరీరమంతటను శీఘ్రముగా వ్యాపించును. ॥౪౯॥

—♦ లంఘనావశ్యకత ♦—

శ్లో॥ న పచ్యతే భస్మసమన్వితేగ్నా
వన్నాదికం సామకఫాదిదుష్టే।
తద్వైవ తస్మాజ్జరరే జ్వరార్తా
నాదోషపక్వా దుపవాసయేత్తాన్॥ ॥౫౦॥

నిగురుచెకప్పబడిన నిప్పుయందు అన్నాదికము ఎట్లు పచనముకాదో ఆశ్లేష్మఫాదిదోషభూయిష్టమయిన జఠరకోశమందు భుజింపబడిన అన్నాదికమున్ను జీర్ణముకాదు. ఆ ఆమాదిదోషములు పక్వమయ్యేవరకు జ్వరితులను లంఘనము చేయించవలయును. ॥౫౦॥

శ్లో॥ కఫపిత్తే దరివే ధాతూ సహేతే లంఘనం మహత్।
ఆమక్షయా దూర్ధ్వ మతో వాయు ర్న సహతే క్షణమ్॥౫౧।

శ్లేష్మమును, పైత్యమును దరిస్వరూపధాతువులుకాన లంఘనమును సహింపకలిగియుండురు. ఆమ (ఆపక్వ) దోషము క్షీణించినపెనుక కేవల శుద్ధవాతము లంఘనమును సహింపలేదు. లంఘనము జ్వరములయందు ముఖ్యచికిత్సగాన లంఘనమును శరీరము సహించగలిగియుండునని తెలియవలయును. ॥౫౧॥

శ్లో॥ భావ్యామయోపశమయోగ్యసదౌషధేన
తత్తాంతవాసిగృహమేధిసమాశ్రయేణ।
రుగ్వ్యాకులక్షుభితరక్షణదీక్షితేన
సద్వైద్యకేన భువి కోన్య ఇహాస్తి తుల్యః॥ ॥౫౨

ముందు రాబోవు వ్యాధులయొక్క ఉపశాంతికి అనుకూలమయిన మందులను భవ్యపరిచయున్నట్టియు ఆయాపాంతములయందు నివసించియున్న గృహస్థులకు ఆధారభూతుడయినట్టియు రోగాతురతచే క్షోభించుచున్నవారియొక్క రక్షణయందు దీక్షకలిగియున్నట్టియు సద్వైద్యునితో సమానమయినవాడు యీభూలోకమున యెవడు కలడు? ॥౫౨॥

♦ లంఘనకర్మం ♦

శ్లో॥ శుష్కోపవాసం యది సామవాతో
మందోష్ణభోజ్యం యది పిత్తరోగః।
శ్లేష్మాశయే ద్రవరూపాహారః
పాచ్యైస్తథా లంఘన ముక్తమేవమ్॥ ॥౫౩॥

సామవాతమునందు యే చితాహారమును, సామవాతమునందు శుష్కోపవాసమున్ను పిత్తరోగమందు తేలికగాను, గోరువెచ్చగానున్న ఆహారమున్ను శ్లేష్మరోగమున ద్రవరూపమయిన ఆహారమున్ను ఇవ్వవలెను ॥౫౩॥

♦ లంఘనము పనికిరానివారు ♦

శ్లో॥ క్షీయామయైర్దాహృదయవృద్ధబాలై
ర్దూరాపయాతైశ్శ్రమగైః కృశాంగైః।
హృద్రోగయుక్తైర్గ్రహణీరుగార్తై
రనౌదనం లంఘన మేవ వర్జ్యమ్॥ ॥౫౪॥

క్షయరోగులు, గర్భిణీస్త్రీలు, పసిబిడ్డలు, దూరము నడిచినవారు, క్షీణించినవారు, హృద్రోగము గలవారు, గ్రహణీరుగ్మతిసారరోగములు గలవారు వీరికి లంఘనము పనికిరాదు ॥౫౪

—♦ సాకృశ్యకృత్యములు ♦—

శ్లో॥ స్యూ ర్లంఘనే యే లఘుభోజనేన
సుప్తా గుణా నేత్రనిమీలనేన।
మానే గుణా యే మితభాషణేన
నిస్పర్శనే యే శ్రుతివేష్టనేన॥ ॥౫౫॥

లఘుభోజనము లంఘనముతోను, కన్నులు మూసుకొనుట నిద్రతోను, మిత భాషణము మౌనముతోను, చెవులుమూసుకొనుట నిర్వాతస్థితితోను సమానము.॥౫౫॥

—♦ పథ్యాపాముఖ్యత ♦—

శ్లో॥ న రోగిణో హ్యౌషధ మస్తి పథ్యా
దపథ్యకా స్యౌషధ మప్యసర్థమ్।
సేవేత తత్పథ్యయుతః పరిక్షం
క్షేమస్య మారోగ్యసుఖానుభూత్యై॥ ॥౫౬॥

రోగికి పథ్యముకంటె ఔషధము యెక్కువయినది కాదు. పథ్యముచేయని వానికి ఔషధము ఒకానొకప్పుడు అపాయకరము. అందుచే రోగి పథ్యముచేయు చు ఆరోగ్యాభివృద్ధికొరకు తత్వానుకూలౌషధమును సేవింపవలయును. ॥౫౬॥

—♦ పథ్యకాలనిర్ణయం ♦—

శ్లో॥ ఆశోషితవీరిహిభువాం పరిసేక
శ్శీఘ్రాభివృద్ధిం వితనోత్యవశ్యమ్
తథా దరివాహారవిశోషితానాం
దద్యా త్క్రిమా దన్నమయం చ పథ్యమ్॥ ॥౫౭॥

ఆరకట్టబడిన వరిచేలకు నీటిపారుదలవలన శీఘ్రాభివృద్ధి ఎట్లు కలుగుచున్న దో ఆపకారమే దరివాహారముచే శోషింపచేయబడినరోగులకు అన్నమయమయిన పథ్యమున్ను క్రమక్రమముగా శీఘ్రాభివృద్ధిని కలుగజేయుచున్నది. ॥౫౭॥

—♦ అభ్యాసవస్తుపరిముఖ్యత ♦—

శ్లో॥ అభ్యాసవ స్త్వామయవృద్ధికృద్యా
త్యాజ్యం త దభ్యాసితవస్తునైవ।
త్యక్తం తదభ్యాసితవస్తు చేర్ష్య
న్నవీనరోగాః పరిభవంతి మానమ్॥ ॥౫౮।

చిరకాలమునుండి అభ్యాసమై వున్నవస్తువు రోగోపశాంతికి అవరోధకమయినదయినను దానిని రోగిచే పరిత్యజింపరాదు ఎందువల్లననగా చిరకాలాభ్యస్తమయిన వస్తుపరిత్యాగముచే కొత్తవికారములు కలుగునుగాన దానిని యుక్తాపరిహారముగానే సేవింపచేయవలెను ॥౫౮॥

—♦ వైద్యవృత్తాంతము ♦—

శ్లో॥ రుజ్యా యథా దోషజదుర్గుణానాం
నిర్హార్వాఽన్యనిర్వాచ్యతయా భిషగ్భ్యః ।
వార్యా స్వధీగోచరితక్రియాభి
స్తత్కాలరుక్శాంతిసమంజసాభిః॥ ॥౫౯॥

రోగములయందు అయా దోషానుగుణ్యముగా జనించెడు దుర్గుణములు ఎవరికిని చెప్పుటకు సాధ్యములు గావు కాన అయా కాలములయందు సంప్రాప్తములయిన వ్యాధులయందు వైద్యులవలన వారివారిబుద్ధికి స్ఫురించిన రోగోపశమహేతుచికిత్సలచే చికిత్స చేయబడవలయును ॥౫౯॥

శ్లో॥ ఆసేతో స్తుహినాద్రిమధ్యభువనే ష్వేకత్ర కాశ్చి త్తథా
ఓషధ్యః కతిచి త్పరత్ర కతిచిదోహంతి యస్మా దమ్బుధాః।
తత్తత్కాలమహౌదధీభి రమితా న్నిశ్చేష్టు యోగా న్నగు
స్తత్కుర్వంతి చికిత్సకాః ప్రవిపదం పారిప్లవౌధీభిః క్రియాః॥

సేతువు మొదలు హిమవత్పర్వతమువరకు మధ్యయందుగల ఒక పరిదేశమందు కొన్ని రకములును, మరియొక పరిదేశమందు మరికొన్ని రకములున్ను, ఓషధులు మొలచుచున్నవి. అందువల్ల నే అయాస్థలములయందు సంప్రాప్తములయిన ఓషధులతో ఆటకట్టనున్న విద్వాంసులు వివిధములయిన యోగములను గ్రంథములయందు నుడివియుండిరి. ఆ కారణముచే వైద్యులుకూడ వారువారు నివసించుప్రాంతములయందు తమకు సులభసాధ్యమయిన ఓషధులతోనే చికిత్సలను నెరపేర్చుచున్నారు. ॥౬౦॥

శ్లో॥ తచ్చాభిజాశేషవనస్పతీం స్తు
నైకస్య వా జ్ఞాతు మశక్య మేవ ।
పార్థివేన తత్కృత్యమహౌషధీనాం
చికిత్సకై ర్జ్ఞాన ముపార్జితవ్యమ్॥ ॥౬౧॥

పై కారణములవలన భూమండలమున అసంఖ్యాకములైన ఓషధులను తెలుసు కొనుట కొకానొకనికిన్ని శక్యము కాదు కాన తరచుగా వైద్యులు తమ పరిసర ములయందుండు ఓషధులను తెలుసుకొనవలసియున్నది. ॥౬౧॥

శ్లో॥ నలోకదృశ్వా చతురబ్ధిమధ్యం
న సర్వవిద్యాసు సమానబుద్ధిః ।
సర్వౌషధిజ్ఞో న చికిత్సకేషు
న పక్షపాతాన్య స్వసమాశ్రితేషు॥ ॥౬౨॥

చతుస్సముద్రమధ్యగతమైన భూమినంతయు తిరిగి చూచినవాడున్ను, తనకు వచ్చిన విద్యలన్నిటియందు సమానపాండిత్యము కలవాడున్ను, ప్రపంచమున గల ఓషధుల నన్నింటిని గుర్తెరింగిన వైద్యుడున్ను, తనను ఆశ్రయించినవారివిషయమై పక్షపాత ములేనివాడున్ను ఉండడు. ॥౬౨॥

శ్లో॥ శుద్ధి ర్నిజజ్ఞాతవనస్పతీనాం
ప్రయోగసంహారపరిశ్రమశ్చ ।
వృద్ధై స్సదా స్వానుభవాచ్చ వేద్యం
గ్రంథై స్స్వశక్త్యా సతతం భిషగ్భిః॥ ॥౬౩॥

వైద్యుడగువాడు తనచే తెలుసుకొనబడిన ఓషధులయొక్క శుద్ధినిన్ని ప్ర యోగోపసంహారవిధానమునున్ను పెద్దలవల్లనుంచిన్ని, స్వానుభవమువల్లనుంచిన్ని గ్రంథవినుర్నవల్లనుంచిన్ని తన బుద్ధికుశలత ననుసరించి, తెలుసుకొనుచుండవలెను.

శ్లో॥ దివ్యౌషధీనాం బహవః ప్రభావా
బృందారకానా మివ విస్ఫురంతి ।
తత్తా న్విదిత్వైవ చరే చ్చికిత్సాం
సంభావ్య తస్యావరజౌషధీనామ్॥ ॥౬౪॥

దేవతలకు వలెనే ఓషధులును, అసంఖ్యాకములయిన ప్రభావములు కలిగి యున్నవి. కాన వాటిని బాగుగా తెలుసుకొని మీదటనే చికిత్స చేయవలయును.

శ్లో॥ దర్వ్యేషు యోగే ప్యప చౌషధీషు
నాస్త్యేవ సంఖ్యా విధిషు లోకే ।
జ్ఞాతాని తజ్ఞేన తు యాని యాని
తైతే చేవ కుర్యా దఖిలాం చికిత్సామ్॥ ॥౬౫॥

బహువిధములైన ద్రవ్యములు, ఔషధయోగములు, ఓషధులు నివి యసంఖ్యాకములైనందున యెవనిచే ఏవి తెలుసుకొనబడినవో వాటిచేతనే యావత్తు చికిత్సలను నెరవేర్చవలెను. ॥౬౫॥

శ్లో॥ ఏకస్మి న్బిందా వణవో యావంత్య స్సంత్యమీ యథా ।
స శక్యా వక్తు మోషధ్యా గుణా అపి సవిస్తరమ్ ॥౬౬॥

ఒక్క నీటిబొట్టనందుగల ఋణువులను చెప్పుట కెటులు శక్యముకాదో ఆటులే నొక యౌషధియం దెన్నిగుణములు కలవో వాటిని పూర్తిగ చెప్పుట శక్యముకాదు ॥౬౬॥

శ్లో॥ వృక్షేషు చారోహణ మప్యుతార్ణం
చేపేషు లక్ష్యం పరనం స్యకేషు ।
అభ్యస్య సూక్ష్మేషు యథైవ పశ్చా
త్కృతీ భవే జ్జాయుషు చ క్రియాసు॥ ॥౬౭॥

సూక్ష్మమునయిన వృక్ష మలయం దారోహణమును (ఎక్కుటను) ఉదకములయం దీదుటను, బాణములయందు లక్ష్యమును, ఆశుతరములయం దుచ్చారణమును, సున్నితము ఆచరించుకొని పిమ్మట కేర్పరు లెట్లగుచున్నారో అప్రకారమే ఔషధములయందును చికిత్సలయందునుకూడ నేర్పరులు కాగలరు. ॥౬౭॥

శ్లో॥ అనామయి న్మోహ ముపైతి వైద్యో
న వేత్తి పశ్య న్నపి భేషజాని ।
క్రియాక్రియామో భేషజమూల ఏవ
తద్భేషజజ్ఞాన ముపార్జితవ్యమ్॥ ॥౬౮॥

ఔషధములను జూచుచు వాటిపేర్లను తెలియజాలని వైద్యుడు వినసక్కుడగుచున్నాడు చికిత్సావిధాన మంతయు ఔషధములయం దాధారపడియున్నది. కాన ప్రతివైద్యునిచేతనున్ను తనబుద్ధి లొంగినంత ఔషధవిజ్ఞానము సంపాదింపతగియున్నది. ॥౬౮॥

శ్లో॥ గోపైః కాననవాసిభిః స్వదితరైర్వైద్యక్రియాకోవిదైః ।
రాన్యైస్తాపసిభిః ప్రసిద్ధపథికైర్దేశాటనైర్ఋక్షుకైః ।
స్వాజ్ఞౌషధ్యభిధానవర్ణచదనవ్యక్తిప్రమాణాకృతీ
ర్జ్ఞాత్వా గ్రంథవిమర్శనేన విషయాన్వైద్యా ద్భిషగ్భేషజమ్॥

పశుకాపరులు, వనవాసులు, వీరికంటె ఇతరులయినవారు, వైద్యవిశారదులు, దొరుకలవాళ్లు, యోగులు, తెరువరులు, దేశాటనముచేయువారు, భిక్షాటనముచేయువారు, వీరివల్లనుంచి తనకు తెలియని ఓషధులయొక్క పేర్లను, జాతులను, ఆకులపోలికను, చెట్లు లేక తీగెలయొక్క స్వరూపస్వభావాదులను తెలుసుకొనుచు, వైద్యుడగువాడు గ్రంథవిమర్శనముచే వివిధములగు ఔషధములు తెలుసుకొనుచుండవలెను.

శ్లో॥ స్వజ్ఞాతైరఖిలైర్యధేష్టమపి సద్వైద్యాఃప్రశాంతిం రుజాం ।
కుర్వంతౌషధసంగ్రహైశ్చ వివిధైస్సర్వౌషధీసంగ్రహైః ।
ఆయుర్వేదవిపశ్చితాం కుశలినాం పాంతౌషధీజ్ఞానినామ్
నస్యాత్పణ్యసకూహృతాఖిలవిధవ్యాధ్యౌషధాప్యవ్యధా॥ ౭౦॥

ఆయుర్వేదవైద్యులు తమకు తెలిసిన వివిధ ఓషధులచేతను, వివిధౌషధములచేతను, రోగోపశాంతిని జేయుచున్నారు. తమ తమ పాంతములయందుగల ఓషధీ పరిజ్ఞానము కల వైద్యునకు బజారునుండి రోగోపశాంతి కనకూలమైన మందులను తీసుకొనుటవలెను శ్లేష ముండదు ॥౭ ॥

శ్లో॥ స్వస్మిన్న తృప్తా న్విసృజంతు తృప్తా
న్యశోర్థినా స్నాధు చికిత్సయంతు ।
స్వానిష్టవైద్యా ద్దురితం న కించి
త్పరేష్టవైద్యా త్సుకృతం న కించిత్॥ ॥౭౧॥

వైద్యుడు తన చికిత్సయందు సంతుష్టిలేని రోగులను విడిచిపెట్టవలయును. (అనగా అన్యనిర్బంధముచేతనయినను అట్టివారికి చికిత్స చేయకూడదనుట) తనచికిత్సయందు సంతుష్టిగల రోగులను చక్కగా చికిత్సింపవలెను తనయందు తుష్టిలేని వారికి చికిత్సచేయుటకంటె దోషమున్నూ, తనయందు తుష్టికలవారికి చికిత్సచేయుటకంటె సుకృతమున్నూ కంటె మరొకటి లేదు ॥౭౧॥

శ్లో॥ వైద్యస్సర్వామయవ్యాపి యముక్తం దోషలక్షణమ్ ।
దర్శనస్పర్శనప్రశ్నైస్తత్సమ్యగుపలక్షయేత్ ॥ 22 ॥

వైద్యుడనువాడు సర్వరోగములయందును అనగా కాలములయందు వ్యాపించియున్న దోషలక్షణములను విమర్శించుట, రోగిని జూచుట, రోగిని స్పృశించుట, రోగితో సంభాషించుట, మొదలయినవాటిచే రోగమును కనిపెట్టవలెను ॥22॥

శ్లో॥ కఫప్రకోపే వమనం సనస్యం
విరేచనం పిత్తభవే వికారే ।
వాతాధికే వస్తివిశోధనం చ
సంసర్గదోషేషు యథోచితేన॥ ॥23॥

కఫము వృద్ధిజెందినప్పుడు నస్యముతోకూడిన వమనమును, పిత్తము వృద్ధిచెందినప్పుడు విరోచనమును, వాతము వృద్ధిచెందినప్పుడు వస్తికర్మనున్న ద్వంద్వరోగములయందు యథోచితచికిత్సలనున్న చేయవలయును ॥23॥

శ్లో॥ క్రియాం కఫఘ్నామనిశం చ కుర్యా
చ్చికిత్సకస్సన్నిషు జాగరూకః ।
శ్లేష్మే కపే సత్యళులే క్రిమిణ
దోషోఽవశిష్టస్స్వయమేన శామ్యేత్ ॥ ॥24॥

వైద్యుడు సన్నిపాతరోగములయందు మిక్కిలిజాగరూకతతో శ్లేష్మహరచికిత్సలను చేయవలెను కఫము కనుపించకుండినను కఫహరచికిత్సను తప్పక చేయవలయును. ఏలనగా సన్నిపాతివ్యాధులయందు కఫదోషము విశేషముగా హరించిన పిమ్మటనే మిగిలినదోషమున్నయు నాటంకట లనియే శాంతినిపొందెను స్వభావము ॥24॥

శ్లో॥ ద్విధా చోపక్రమస్తేషాం తర్పణం చాపతర్పణం ।
బృంహణం లంఘనం చేతి తత్పర్యాయ ఉదాహృతః ॥ 25 ॥

సర్వవిధరోగములయందును తర్పణము, అపతర్పణము అను రెండుక్రియలను చేయవలయును. బృంహణము, లంఘనము అనునవి తర్పణము అపతర్పణము అను వాటియొక్క నామాంతరములు ॥25॥

శ్లో॥ బృంహణం యచ్ఛ్లేష్మహరాయ లంఘనం లాఘవాయచ।
బృంహణం లాఘనం వాతపిత్తశ్లేష్మోచితం చరేత్॥ ॥౭౬॥

పుష్టికొరకు బృంహణక్రియ లాఘవముకొరకు లంఘనక్రియ చేయించవలయును. వాతపిత్తశ్లేష్మరోగములయందు యుక్తానుసారముగా బృంహణ లంఘనక్రియలను చేయించవలయును. ॥౭౬॥

శ్లో॥ రోషరోపే ఘనేల్పే చ ప్రాగ్వాతం వాడీం పరీక్షయేత్।
ఆదావంతే స్థితి స్నాన్యా విజ్ఞేయా భిషజా స్ఫుటమ్॥ ॥౭౭॥

వైద్యుడు వాతపైత్తికఫములలో ఇది ఆధిక్యముగానున్నది, ఇది తక్కువగానున్నది అను విషయమును తెలుసుకొనుటకై రోగిని పరీక్షించి అనాడియొక్క ఆద్యంతస్థితిని తెలుసుకొనుచుండవలెను ॥౭౭॥

శ్లో॥ ఆదౌ సర్వేషు రోగేషు నాడీం జిహ్వాం చ మూత్రికమ్।
లఘుత్రయం విదిత్వైవ తత్పశ్చాద్భృగ్నం చికిత్సయేత్॥ ॥౭౮॥

సర్వరోగములయందును ముందుగా నాడి, నాలుక, మూత్రము వీటిని పరీక్షించి చికిత్సచేయవలెను దీనినే లఘుత్రయమ్మనమని చెప్పుదురు ॥౭౮॥

శ్లో॥ ప్రతిక్రియాయా మేతస్యాం కృతాయాం
అన్యో న కుర్యాత పునశ్చికిత్సామ్।
ప్రతిక్రియా ద్వంద్వకృతా యది స్యా
త్సాంకర్యతా మేత్య నిహంతి సిద్ధిమ్॥ ॥౭౯॥

ఒకరోగికి ఒక వైద్యుడు చికిత్సచేయుచుండగా ఇంకొక వైద్యుడు చికిత్స చేయకూడదు. ఇద్దరువైద్యులచే చికిత్సచేయబడినయెడల ఆచికిత్స సాంకర్యమును పొంది ఒకానొకప్పుడు రోగులను చంపును ॥౭౯॥

శ్లో॥ శ్లేష్మకశ్లేష్మ మవాతకోనిలం
భ్రామ్య త్యపిత్తో హ్యతిపిత్త మాత్మనః।
తదా చరన్నామయి లక్ష్యసక్తన
స్నిగ్ధశ్చరేద్భాగం త్యతిరేకసాధనమ్॥ ॥౮౦॥

శ్లేష్మరోగము కానివాడు తనకు శ్లేష్మరోగమనియు, వాతరోగము కానివాడు తనకు వాతరోగమనియు, పిత్తరోగము కానివాడు పిత్తరోగమనియు, భ్రమచెం

నును. ఆట్టిసందర్భములలో నేర్పరియగు చికిత్సకుడు రోగియొక్క-మతము నే తానవలంబించినట్లు సంచరింపుచు రహస్యముగా రోగియొక్క-తలంపునకు వ్యతిరేకమయిన మందులను రోగికి ఫలానిమందు అని గుర్తుతెలియకుండా యిచ్చి రోగోపశాంతిని కలుగజేయవలయును ॥౮౦॥

శ్లో॥ నిస్వార్థనగ్రిహాణ మర్థయుతాయ ధర్మం
వైద్యః కరోతి యది శక్త్యనుసార మేవ।
న క్షీణతే స్వనపుసం విచికిత్సితం చా
ప్యేతా వుభౌ శ్వపచకా విన వర్జితవ్యౌ॥ ॥౮౧॥

దరిద్రులయిన దగ్గర ద్రవ్యము పుచ్చుకొని వైద్యముచేయువాడును, తనయందభిమానము కలిగియుండుటకు ప్రవర్తనునికి ఉచితముగా చికిత్సచేయువాడును, వైద్యునివల్లచికిత్సనుపొంది తనశక్త్యనుసారము శుశ్రూషచేసిగాని ద్రవ్యముచేసిగాని వైద్యునివద్ద తనశరీరమును తిరిగి పొనుకోనివాడును, చండాలురుగాని వీరిరువురు పంక్తిబాహ్యులు ఇట్టివా డేసుకృతముచేసినను వైద్యునికేచెందును ॥౮౧॥

శ్లో॥ అన్యపిధాన ప్రణయస్థలేషు
స్వస్నేహభావా నవ గాధకర్తారః।
యథానుకూలా ప్రణిపత్తి పూర్వం
సయంతి కాలం కృతవ స్తు పశ్చాత్॥ ॥౮౨॥

అన్యులయొక్క- చికిత్సలయందు లక్ష్యబుద్ధి కలిగినవా డన్ని తనకు స్నేహితులయినటువంటిన్ని వాగులయొక్క-గృహములయందు తనయొక్క-స్నేహభావమునకు భంగముకలుగకుండా యథానుకూలముగా సమయోచితమైనట్లు తాను చికిత్సచేయుకాలమును గడుపుకొనుచైద్యుడు ఎవడో అట్టివాడే శ్రేష్ఠుడు. ॥౮౨॥

శ్లో॥ వ్యాధా వబుద్ధే పతి తచ్చికిత్సా
త్యాజ్యైవ తద్వ్యాధివివేచనాత్మా।
నశ్యాపి గచ్ఛే ద్బిషగేవ నోచే
చ్ఛూ స్త్వయా రుక్పరిలీ కృతేతి॥ ॥౮౩॥

చికిత్సచేయునప్పుడు అవ్యాధి తనకు తెలియనిచో చికిత్సచేయుట మానవలెను అట్లుమానక అవ్యాధియేదియో తెలుసుకొనుతలంపుతో ఇంకొకవైద్యునియొద్దకు రోగితోపాటు తానుకూడావెళ్ళినచో యీవ్యాధి నీ అకృత్యమువల్లనే బ్రబలమయినదని నిర్ధారణచేయబడును. ॥౮౩॥

శ్లో॥ నివార్యతే ప్రాచ్య మయైన రోగో
నాన్యత్ర గచ్ఛే దితి వైద్యవాచ్యః।
గచ్ఛం త్వత్పృష్ట యది చేత్తునస్తే
పరిత్యాగతా స్యత్ర్కియయాదృతవ్యాః॥ ।౨౪॥

యీరోగము తప్పక నాచే నివారణచేయబడుచున్నదిగాన ఇంకొకవైద్యుని వద్దకు వెళ్ళరాదు ఆన ఎవరిని అపకూడదు తనచికిత్సయందు యిష్టములేనివారు వారి వారి యిష్టానుసారము చికిత్సగులశద్దకు వెడలుదురుగాక ఆట్లు వెళ్ళినవారు ఒకానొకప్పుడు చికిత్సావిషయమై తిరిగి తనదగ్గరకేవచ్చినయెడల నిస్సంశయమయిన మనస్సుతో జాగ్రత్తగా చికిత్సచేయవలయును. ॥౨౪॥

శ్లో॥ చికిత్సకో వాహనమంతరేణ
న క్వాపి గచ్ఛే త్పథి పాదచారీ।
తథాపిగచ్ఛే దసహాయక స్స
న్నాసాయ మారభ్య తథాదయాంతమ్॥ ॥౨౫॥

వైద్యుడెన్నడును వాహనము (శకటాదులు) లేకుండ పాదచారియై చికిత్సకు బయలుదేరకూడదు రాత్రిభాగములయందు ఆట్టివాహనములపయినికూడా సహాయములేక ఒంటరిగా వెడలరాదు ॥౨౫॥

శ్లో॥ వ్యపేంధకారే పరిబలాతపేవా
రాత్రౌ దినే పర్వణి వైతృకే వా।
స్వాస్థ్యస్థతాయాం విషమస్థితౌ వా
పరార్థసంధానవిధిః పరిధానః॥ ॥౨౬॥

చికిత్సకునియొక్క-జీవితము వర్షము, కటికచీకటి, మొండియెండలు, రాత్రి, పగలు, పర్వకాలము, వైతృకదినము, తాను అస్వస్థుడైవుండుకాలము, అనివార్యమయిన చిక్కు-నితులు వీటియందుకూడా యితరులయొక్క యోగక్షేమమునిమిత్తము పాటుపడుటయే పరిధానముగాకలది. ॥౨౬॥

శ్లో॥ ఆహృత్యౌషధ మన్యత స్తు కురుతే వైద్య శ్చికిత్సా మసౌ
పరిపోష్ణ త్యేవ యదా కదాచి దపి వా నిస్సంశయం వంచనామ్
తస్మా దన్యసమాహృతౌషధచికిత్సాయా స్స్వకీయౌషధం
పరిశిస్యం గుణదాయకం సముచితం దాతుం యథాశక్తితః॥

యితరులవద్దనుంచి మందులు తెచ్చిచికిత్సచేయువాడు వాటిపాఠశాస్త్రాభ్యాసాలను తెలుసుకొనజాలనందున ఎప్పుడో ఒకప్పుడు పరాభవమును పొందవలసివచ్చును. కాన సాధ్యమయినంతవరకు వైద్యుడగువాడెల్ల తాను స్వయముగా చేసుకొనినమందులనే వాడవలయును. దానివలన మందులకు పాఠశాస్త్రమున్న గుణాధిక్యతయు (గుణమును కనిపెట్టుకొనుటకు తగినసావకాశము) తనశక్తంచవలేకుండా అందరికి మందులను ఉచితముగా పంచిపెట్టుటకువీలున్ను కలుగుచున్నది ॥౨॥

శ్లో॥ రుజ స్స్వభావా ద్గతినా స్థితే శ్చ
తత్త్వానుసారేణ తదన్యహేతోః।
మాత్రాప్రమాణం పరికల్పనీయం
క్రియాసున్నైద్యేనసదామయానామ్॥ ॥౨౨॥

రోగస్వభావము స్థితిగతులు రోగియొక్కతత్త్వము ఇంకను తాత్కాలిక ములైన యితరగుణములు వీటినెనుసరించి మోతాదులయొక్క సరిమాణమును నిర్ణయించవలయును ॥౨౨॥

శ్లో॥ సమ్యగ్విచార్యౌషధదేశకాలాత్మ
వపుర్వయస్సాత్మ్య బలాగ్నిమాత్రామ్।
వికారహేత్వాకృతిసాధ్యతాంశ్చ
తతశ్చికిత్సేద్భిషగామయార్తాన్॥ ॥౨౩॥

వైద్యుడు ఔషధమును దేశము, కాలము, శరీరము, వయస్సు, సాత్మ్యధర్మము, బలము, జఠరాగ్ని వికారహేతువులు, ఆకారము, సాధ్యత్వము వీటినిభాగుగా తెలుసుకొని రోగులకు చికిత్సచేయవలెను. ॥౨౩॥

శ్లో॥ నిర్మాణకాలే భిషగౌషధానాం
దద్యా ద్విషాణ్యంతత ఏవ ఖల్వే।
ఏవం ప్రమాదా ద్యదివా ద్విచారం
విషానుసంధానవిధి ర్నభూయాత్॥ ॥౨౦॥

ఔషధములను తయారుచేయునపుడు ఖల్వములో విషపదార్థములను అన్నివస్తువులకంటె చిట్టచివర చేయవలయును అప్రకారముగా విషపదార్థములను చిట్టచివర చేయుటవలన పొరపాటుచేతనయినను రెండవసారిచేయుట తటస్థపడదు. ॥౨౦॥

శ్లో॥ స్యాదౌషధానాం విషమపరిదానా
దుపజాం విరుద్ధౌషధసంపరిదానాత్।
పాణిస్య హానిః పరిభవే త్కటాచి
త్తస్మా దనాలోచనయా న కుర్యాత్॥ ॥౯౧॥

పొరబాటున ఒకమందుకు బదులుగా ఇంకొకమందు ఇచ్చుట, రోగమునకు సరిపడని (ఆపాయస్థితిని కలుగజేయు) మందు ఇచ్చుట వీటివలన ఒకానొకప్పుడు ప్రాణాపాయము తటస్థపడగలదు. కావున ఈపనులను చేయునపుడు బహుశ్రద్ధతోను ఆలోచనతోను చేయుచుండవలెను. ॥౯౧॥

శ్లో॥ మానే తులాయాం చ సిరూపణే వా
విశారిణనే ప్యౌషధసంగ్రహాణామ్।
భూయా ద్భిషక్కల్పితజాకరూక
శ్శ్రద్ధాళు రత్యంతశుచి స్సుశీలః॥ ॥౯౨॥

ఔషధములో వేయు దవ్యములనుగాని, ఔషధములనుగాని కొలుచుట తూచుట ఔషధములను తయారుచేయుట రోగులకుమందిచ్చుట, వీటియందు వైద్యుడు మిక్కిలిజాగ్రతతోను శ్రద్ధతోను, సదాచారసంపత్తితోను (తనకులాచారధర్మముతోను) నుంచిమనస్సుతోను ఉండవలయును. ॥౯౨॥

శ్లో. దోషోపశాంత్యై పరిదీయమానం
వినా న శిష్యాయ బహిః ప్రకాశ్యం
యత స్త్రిదోషాజ్ఞతయా జడానాం
తత్తచ్చికిత్సాభి రపభ్రమంతే॥ ॥౯౩॥

వైద్యుడు చికిత్సచేయుచున్నప్పుడు రోగులకిచ్చెడు మందులను తనశిష్యులకు తప్ప తదితరముల కెవ్వరికిని తెలియనివ్వరాదు. ఎందువల్లననగా వైద్యులుకానివారు త్రిదోషతారతమ్యములను గుర్తింపజాలక యీమందులపేర్లు జ్ఞప్తియుందుంచుకొని వారివారియిళ్ళయందుగాని వారిపొరుగులగల మరియొకచోటగాని మూఢచికిత్సనుచేయనుద్యమింతురు ॥౯౩॥

శ్లో॥ కుర్యా చ్చికిత్సాం వ్యవహారిమేవ
శాస్త్రం వినా జ్యోతిష మప్యనశ్యమ్।
పురోహితత్వం సతు విపరీతావ
శాస్త్రం పరీయత్నేన విచారయే త్తత్॥ ॥౯౪॥

వైద్యము, వ్యవహారము, జ్యోతిషము, యూహ్యకము యీనాలుగింటిని శాస్త్ర సాంప్రదాయమును తెలియకచేసినవానికి బ్రహ్మహత్యాదోషము గలుగుచున్నది. కాన వీటిని నెరవేర్చువారు ఆయాశాస్త్రజ్ఞానసంపన్నులయి యుండవలయును.

శ్లో॥ జ్ఞాతాని యావం త్యపి తేభ్య ఏవ
జ్ఞేయాని సర్వస్య బహూని తస్మాత్।
ప్రయోగసంహారవి దల్పజాయు
ర్వైశ్యోనభిజ్ఞాదికజాయుగుప్తేః॥ ॥౯-౫॥

లోకమున సామాన్యముగా ప్రతివారికిన్ని తెలుసుకొనబడినవిషయములకం తె తెలుసుకోతగినవిషయములే ఎక్కువగాఉండును, కాన ప్రయోగోపసంహారం విధానమును తెలియబడని పలువిధములైన ఔషధములను జాగ్రత్తపెట్టినవానికంటె ప్ర యోగోపసంహారములు చక్కగా తెలియబడిన స్వల్పసంఖ్యాకములైనమందులను, జాగ్రతపెట్టినవాడే కొనియాడగగినవాడు. ॥౯-౫॥

శ్లో॥ ఆహ్వానకారీ మనుతేఽవమాన
మనాగమేఽన్యానయనే తదర్థే।
ఆహూయమాన శ్చ తత స్సుఖార్థీ।
నేచ్ఛే ద్వ్యయా దాత్మ సుఖం కదాపి॥ ॥౯-౬॥

ఒకపనిని నెరవేర్పవలెనన్న యిద్దరునాయకులచే ఆపని ఎన్నడు సాంతముగా నెరవేర్పబడదు యెందువలననగా ఎలిచినప్పుడు పెళ్ళినిచో పిలిచినవాడు అవమాన మును పొందుచున్నాడు. పిలవబడినవాడు పెళ్ళేసరికి అపనినిమిత్తము ఇంకొకడు వచ్చినచో పెళ్ళినవాడుఅవమానమును పొందుచున్నాడు కాన సుఖాభిలాషగల వాడు ఒకపనినిమిత్తము యిద్దరునాయకులను యెన్నడు నియమింపరాదు. ॥౯-౬॥

శ్లో॥ వైద్యే వర స్స్వార్థనిరర్థకారీ
పాశౌషధాఽర్ఘ్యగ్రహణప్రవీణః।
ఆహ్వానమాత్రాగ్రమనానుకూల
స్స్వాచారనిదాశ్లేశనవర్జితాత్మా॥ ॥౯-౭॥

తనస్వంతపనులను పాడుచేసుకొనువాడు, ముందుగానే ఔషధమూల్యమును రాబట్టుకొనునేర్పుకలవాడు, పిలచినతోడనే వెంటబయలుదేరివచ్చువాడును, ఆచారమును విడిచిపెట్టినవాడును పేళ్ళకు నిదా్రహారముల నపేక్షింపనివాడును వైద్యము చేయుటకు తగినవాడు. ॥౯-౭॥

శ్లో॥ నిర్ణీతవిత్తస్య చ రోగశాంతి
పరీక్షితస్తోవిధసంగ్రహాప్తిః।
అనిశ్చితస్యౌషధయోగ్యమూల్య
ప్రాప్తి ర్ద్వయం దుర్లభ మేత దేవ॥ ॥౯౮॥

ద్రవ్యనిర్ణయముచేసుకొని వైద్యముచేయించుకొనువానికి రోగోపశాంతికి అనుకూలమైనమందును ద్రవ్యనిర్ణయముచేసుకొనక వైద్యము చేసినవానికి మందుకు తగినఖరీదున్ను యీరెండు తటస్థపడుట దుర్లభమయినసంగతి అయివున్నది. ॥౯౮

శ్లో॥ వ్యాపారచరమే నంధి స్సద్వైద్యానయనం తథా।
వ్యాధా వసాధ్యేసద్బుద్ధి ర్వేదాంతపరిభాషణే॥ ॥౯౯॥

వ్యాపారాంతమనందురాజీపడుటయు, వ్యాధి అసాధ్యమయినతర్వాత అనుకూలమయినవైద్యుని తీసుకువచ్చుటయు, వేదాంతపరిసంగముచేయుసమయమున సద్బుద్ధియు యివి సామాన్యముగా లోకమందు పాఠ్యికములు అయివున్నవి ౯౯.

శ్లో॥ యావ త్పరీదాస్య త్యఖిలౌషధాని
యావ త్స్వయం గచ్ఛతి రోగిసద్మ।
యావన్న పృచ్ఛ త్యణువామహా ద్వా
కేచి త్పరీక్షంసంతి చికిత్సకం తమ్॥ ॥౧౦౦॥

మందులను పంచిపెట్టుచున్నంతకాలమున్ను రోగులను తనంతటతానేపెళ్ళి చూచుచుండునంతవరకున్ను స్వల్పముగాగాని అధికముగాగాని ప్రతిఫలమును కోరనంతవరకున్ను కొంతమంది వైద్యుని పొగడుచుందురు ॥౧౦౦॥

శ్లో। త్ర్కాగారదధేనుమాతగురుసద్వైద్యాదిషు క్రూర్యతే
స్వార్థాదౌ బహుగౌరవాతిశయితా మధ్యే ప్యుదాసీనతా।
స్వార్థాంతే కుటిలస్వభావపరతా విస్మృత్య పూర్వాదరం
తచ్చింత్యంనహితత్రితత్రిభగవా ద్విశ్వాన్కృతజ్ఞాంస్సృజేత్॥

మజ్జిగపోసినవారు, కాపురముండుటకు ఇల్లు ఇచ్చినవారు, పశువులు, సేవకుడు, సత్పురుషులు, గురువు మొదలయినవారు వీరియందు పారంభమున అధికగౌరవమును, మధ్యకాలమున పామాన్యగౌరవమును, (ఉదాసీనభావమున్ను) తుదకు అపహానబుద్ధియుకలిగి మొదటిమేలును మరచిపోవుదురు. ఇట్లని విచారింపలసినపనిలేదు షడ్గుణైశ్వర్యసంపన్నుడయిన విధాత ఆక్కడక్కడ ఇద్దరినో ముగ్గురినో మొదటిమేలునుమరిచిపోని కృతజ్ఞులనుకూడా సృజించియేయుండును. ॥౧౦౧॥

శ్లో॥ అవిశ్వాసాపగమనం సవిశ్వాసాగమస్మృతౌ।
ద్వితీయం పుత్రికాతుల్యం తృతీయం పుత్రినమం విదుః॥ ౧౦౨॥

తమయందు విశ్వాసములేనివారు (తమవద్దకు చికిత్సకు రాకుండ వెళ్ళిపోవుట-విశ్వాసముగలవారి రాకకలసె గొప్పగా ఎంచబడుచున్నది పీటిలో మొదటిది పుత్రికాజననతుల్యము రండవది పుత్రికాజననతుల్యము. ॥౧౦౨॥

శ్లో॥ కష్టం భిషగ్జీవితి మన్యదుఃఖితః
శోచత్యహోరాత్రిషుపి స్వయం యతః।
రోగీ మృతశ్చేద్భిషగేన మారకో
జీవత్యసౌ దైవవశం వదంతి యత్॥ ॥౧౦౩

నిరంతరము యితరులకు సంప్రాప్తమయిన దుఃఖముతో దుఃఖించుచుండువైద్యులయొక్క-జీవితము మిక్కిలి కష్టమయినదయియున్నది. రోగి మృతినొందినచో చంపినవాడు వైద్యుడే అనియు, జీవించినచో దైవయోగము బాగున్నందున జీవించినాడనియు చెప్పుదురు. ॥౧౦౩॥

శ్లో॥ స్యా దేకధేను ర్గృహిణీద్వయంచ
గ్రామాంతరే సేవ్య మమాయకత్వం।
అపార్థితోపాయ నివేదకత్వం
భిషద్వ్యయం రాజయుగం సుఖఘ్నాః॥ ॥౧౦౪॥

ఒకఆవునుమాత్రమే మేపుట (యిరుగుపొరుగునకు పెల్లపాలు, పథ్యపువారి మజ్జగతేట గోమయము, వీటికి ఉపయోగించును ఎవరికయినా ఒకరికి వీటివిషయమై లోటుబచ్చుటయు, వారితోవివాదపడుటయు తప్పను మేపినఆసామికి పేడకూడి మిగలదు) ఇద్దరుభార్యలను వివాహముచేసుకొనుట, ఊరిపక్క-వూళ్ళో వ్యభసాయముచేయుట, మాయతెలియకుండా సంచరించుట, (యదార్థవాదము మొదలయినవి) పరోపకారబుద్ధితో ఎదటివారు తనను ఆడగకపోయినను వారివద్దకేగి వారికిహితబోధచేయుట, ఇద్దరువైద్యులచే వైద్యముచేయించుట, సమానఫాయిగా యిద్దరు పక్షువులతో సంబంధముకలిగియుండుట ఇవి యెప్పటికయినను సుఖమునకు భంగము కలుగజేయునవై యున్నవి. ॥౧౦౪॥

శ్లో॥ ప్రతిఫలరహితం స్యా ద్వ్యాపకం యస్యలోకే
తృణమపి నహి తస్య వ్యాపక స్యావకాశః॥
ప్రతిఫలవిషమం స్యా ద్వ్యాపకం యస్య పుంసః
తృణమపి నహి తస్య వ్యాపక స్యావకాశః॥ ॥౧౦౩॥

ప్రతిఫలాపేక్ష లేనివానియొక్క వ్యాపకమునకు తృణమయినను సావకాశ ముకలిగియుండదు విపరీతమయిన ప్రతిఫలాపేక్షకలవానికి ఒక్కతృణమయినను వ్యాపకముచేయబడసినపని ఈండదు. ॥౧౦౪॥

శ్లో॥ జ్ఞాతా సుధీ ర్వా యది మోహమేతి
వ్యామోహకాడంబరపుంశ్చలీషు॥
వివాహ వైద్యవ్యవహారగోషు
తెపిష్టలోకోపి తధైవ కాలే॥ ॥౧౦౬॥

సర్వసామాన్యముగా మోహమును కలుగచేయు పటాటోపముగల వ్యభిచార స్త్రీలయందు, పరిజ్ఞాతలయినవారికికూడ వ్యామోహముకలిగినట్లు స్వతస్సిద్ధమయిన తొట్టిపాటుకిల లోకమున్న వివాహము, వైద్యము, వ్యవహారము, పశువులు వీటివిషయమయి మోహమునుపొంది మోసపోవుచున్నారు. (ఇది సర్వానుభవసిద్ధము)

శ్లో॥ తిరస్కరిణ్యా మపవిప్లవాయాం
అనేకచితాకృతికంపనంచ।
స్త్రీవేషకే పుంసి భజంతి నాట్యం
తథాభిషగ్వేషధరే చికిత్సామ్॥ ॥౧౦౭॥

తెర నిశ్చలమయినదని ఎరిగియుండియు దానియందు అనేకవిధములయిన ప్రతిమలయొక్క చలనమును, స్త్రీవేషధారియగు నటకుడు పురుషుడని ఎరిగియుండియు వానియొక్క నాట్యమును చూచుటకు ఎట్లు సిద్ధపడుచున్నారో అట్లే సవైద్యుడు కాని వైద్యవేషధారియొక్క చికిత్సకును సిద్ధపడుచున్నారు. ॥౧౦౭॥

శ్లో॥ జాయు ష్వసత్స్వేవ చికిత్సకేషు
ప్రయోగసంహార వివేకమూఢాః।
కృతక్రియావ్యత్యయమానభాగ్భి
ర్భిష్టా. కృశం వైద్యకలా తిరోధేవమ్॥ ॥౧౦౮॥

ముందులులేకుండా చికిత్సకు సిద్ధపడువారు కొందరు, ఔషధములయొక్క

ప్రయోగోపసంహారపరిచయములేనివారు కొందరు, చేసినవైద్యమునకు తగినసన్మాన ము జగగనివారుకొందరు వీరిచే చికిత్సావిధానము కృశించుచున్నది ॥౧౦౯॥

శ్లో॥ వైద్యే వ్యాధినివారణం సముదితప్రత్యక్షజం జ్యోతిషే
పాండిత్యావసరో నచాస్తి హి తయో రూనాధికవ్యాకృతిః।
ఏతద్భిన్నకలాసు పాండితిగపి న్యూనాధికత్వాదికమ్
తత్కాలానుభవప్రధానఫలితాభావా ద్బుధై ర్గణ్యతే ॥౧౧౦॥

వైద్యమునందు వ్యాధి త్వరలో నివారణయగుటయు, జ్యోతిషమునందు చె ప్పినఫలితము ఋజువునకు సరిపడుటయు ముఖ్యవిషయములైయున్నవి. గాన యీ రెండుశాస్త్రములయందును పాండిత్యప్రకర్షతోను చిన్నపెద్ద తారతమ్యముతోను పనిలేదు. వీటికంటెభిన్నములయిన శాస్త్రములయందు తాత్కాలికఫలితము కను పించనందున పాండిత్యప్రకర్షయు, చిన్నపెద్దలతారతమ్యమును పరిగణింప తగినవై యున్నవి. ॥౧౧౦॥

శ్లో॥ జ్యోతిర్వైద్యవ్యాపకాలంబనేన
స్వచ్ఛందాత్మా మాన్యనృత్తి స్సమేభ్యః।
యాతీ త్యల్పః పామరోవా మహత్త్వం
తావన్మాత్రా ద్ధ్యాయతే తన్మహత్త్వం॥ ॥౧౧౧॥

ఆందరికంటె చిన్నవయస్సుకలవాడుకాని కులహీనుడుకాని జ్యోతిర్వైద్య శాస్త్రపరిసక్తి కలిగినంతమాత్రముచే తనసంవారిలో స్వేచ్ఛాజీవనముకలవాడయి సన్మానమును పొందుచున్నాడన్నమాట యేదికలదో దానివల్లనుంచే ఆయుశాస్త్ర ములయందుగల అధిక్యత తెలియబడుచున్నది ॥౧౧౧॥

శ్లో॥ ఆయుర్వేదోఽత్యంతశస్త్వచ్చికిత్సా
విధావితి ప్రత్యహమేవ సర్వైః।
ప్రశంసితోవాపి విసృజ్యతేహి
వేదాశ్చ శాస్త్రాణి యథా ప్రజాభిః ॥౧౧౨॥

చికిత్సావిధానములో ఆయుర్వేదచికిత్సకంటె ప్రశస్తమయినచికిత్స యింకొ కటిలేదని ప్రజలచే ఎల్లప్పుడూ కొనియాడబడుచున్నను సకాలములయందుమాత్రము వేదశాస్త్రములవలెనె విడిచిపెట్టబడుచున్నది. ॥౧౧౨॥

శ్లో॥ ఖడ్గాఽభిభూతా దపి జాత్వమృతోక్తా
సూచిపరివేశా న్మృతి స్తథాపి।
శస్త్రాలయాఽశిక్షితవైద్యకైస్తు
తూన్నచికిత్యా జాత్వపి నైవకార్యా॥ ॥౧౧౨॥

ఒకానొకప్పుడుఖడ్గపరివారాముల్లకూడా మృత్యువు కలుగుటలేదు. అట్టిస్థితిలో నూదిని శరీరమందుగుచ్చినంతమాత్రముచే ప్రాణాపాయమురాదు. ఇట్లని శస్త్రాలయశిక్షితులుగానివారు యింజక్షను యెన్నడుచేయకూడదు. ॥౧౧౨॥

శ్లో॥ నదౌషధా దస్త్వనివారితారు
గ్విషపరియోగాన్మృతి మేతి నూనం।
సమాన మేత త్సకలాగదేషు
వాగ్విన్యతా మేత్య చరే త్క్రియాం తత్॥ ॥౧౧౩॥

మంచిమంచిమందులవలన రోగము కుదరకపోవచ్చునుగాని విషపరియోగము వలన ప్రాణముతప్పకపోవును ఇందుకుసందేహములేదు. ఈవిషయము అన్నివిధములయిన మందులయందును సమానమే గాన చికిత్సాప్రావీణ్యతను సంపాదించిన పిదప చికిత్సచేయుట ప్రారంభించవలెను ॥౧౧౩॥

శ్లో॥ కువైద్యజోపదవశాంతి రేవ
కష్టం భవే ద్యోగ్యచికిత్సకస్య।
స్వాభావికవ్యాధినివారణా
త్తద్ధ్యాహ్యం నజాత్వౌషధ మజ్ఞ వైద్యాః॥ ॥౧౧౪॥

మూఢవైద్యులుచేసిన చెడు చికిత్సవలన సంభవించెడు ఉపద్రవములను మరలించుట స్వాభావికమయిన వ్యాధిని కుదుర్చుటకంటె మిక్కిలికష్టమయినది. గాన మూఢవైద్యులవద్దమందు ఎన్నడును పుచ్చుకొనరాదు. మూఢవైద్యులయందు ప్రవర్తనమ్మకముకలవారు చెడుచికిత్సచే కలిగిన ఉపద్రవమునుకూడ వ్యాధియొక్క స్వభావమేఅని తలంచుచుందురు. ॥౧౧౪॥

శ్లో॥ కష్టం చతుష్షష్టికలాసు వైద్యం
సర్వం పరవేత్యు మముత్ర యస్మాత్।
క్రియాప్రవీణోపి న సావకాశో
జాయుపరియోగస్య వినాస్యతృప్తిమ్॥ ॥౧౧౫॥

ఆయుర్వేదినాలుగువిద్యలలోను వైద్యవిద్య ఒక్కటిమాత్రమే కష్టమయినది. ఎందువల్లనగా యీ వైద్యవిధానమంతయు పరాధీనవిషయము ఎంతగొప్పవైద్యుడయినను రోగులయొక్క అంగీకారము లేనియెడల తనప్రజ్ఞావిశేషములుగాని, ఔషధప్రయోగోపసంహారప్రావీణ్యతనుగాని ఉపయోగపరుచుటకు తగినసావకాశము ఉండదు ॥౧౧౪॥

శ్లో॥ బిలేశయాద్యా ఇవ బాడిశాద్యై
ర్మిథః ప్రయుక్తై రనభిజ్ఞరోగాః।
దోషం ప్రకల్పై ర్వ్యవ విబోధ్యవార్యాః
ప్రయోగసంహారవిదా సదాపి॥ ॥౧౧౬॥

గహస్యముగాదాగియున్న సర్పాదులు గేలము మొదలయిన ఎరలచే బయటకు లాగబడినట్లుగా రసాదిధాతువులయందు అణగియున్నరోగములనుప్రయోగసంహారనిష్ణాతయగు వైద్యుడు అహారరూపమయి దోషకల్పనచే (అనగా వ్యాధికి సరిపడని ఆహారము) ఇదియే అనుపశయమాదురు. బయటకులాగి నివారణ చేయవలయును.

శ్లో॥ అగ్న్యాదిసామ్యం పరిశోధనీయం
ప్రకల్ప్య దోషం దవరూపహారైః।
యదా జ్వర స్యాన్న కృతాల్పదోషా
న్నిందాద్య దుగ్గంతే జరరాగ్నిసామ్యమ్॥ ॥౧౧౭॥

దవస్వరూపములయిన ఆహారాదులచే దోషకల్పనచేసి జరరాగ్నియొక్క ఏ ఏ గుణములను కనిపెట్టవలెను సారూప్యమయిన లేక దవరూపమయిన ఆహారముచేత జ్వరముకలుగనియెడల జరరాగ్నిహెచ్చుతగ్గులులేక సమానముగానున్నదని తెలియవలయును. యీజరరాగ్ని భేదములు ముందుచెప్పబోవు అజీర్ణరోగవివరమున తెలియనగును ॥౧౧౭॥

శ్లో॥ త్వగ్జం త్వమూల్యం నిజభావిజీవితం
సద్య స్స్వసౌఖ్యస్పృహయైవ రుగ్మిణః।
రోగే ష్వపథ్యా దహహోప్యవైద్యకా
న్నిందాద్య చతస్తా న్నకదాపి తాదృశేః॥ ॥౧౧౮॥

రోగులు సంతృప్తిచేయుజాలక తమయొక్క అమూల్యమయిన జీవితమును తక్కువసుఖప్రదమయిన అపథ్యములచేత ఎల్లకోలుపోవుచున్నారో అపకారమే

కూడైద్యునివల్లనున్న కోలుపోవుచున్నారు. గాన ఆట్టివారిని నిందచేయరాదు (ఇది అనివార్యము) ॥౧౧౯॥

శ్లో॥ శుష్కోపవాసప్రముఖైకభుక్త
వ్రతాదికం చాన్యవిధవ్రతాని।
ఆరోగ్యసూత్రప్రతిపాదకాని
జీర్ణాంతవిశ్రాంత్యుచితాన్యుపాసేత్
(పాశ్చాత్యైరుపాస్యా న్యఖిలానితాని) ॥౧౧౯॥

నిరాహారోపవాసముచేయు వ్రతములు, ఏకభుక్తము (మధ్యాహ్నముమాత్రము భోజనముచేయువ్రతములు) యింకా పలువిధములయినవ్రతములు యిని అన్నియు ఆరోగ్యసూత్రప్రతిపాదకములు అయివున్నవి. (జీర్ణకోశమునకు విశ్రాంతిని కలుగచేయుటకుగాను యీవ్రతములన్నియు ఆచరింపతగినవై యున్నవి) గాన పాశ్చాత్యులగువారిచే ఇవన్నియు ఆచరింపతగినవి. ॥౧౧౯॥

శ్లో॥ భూతైర్గృహీత మితి భూతవిదో వదంతి
వైద్యా వదంతి కఫపిత్తమరుద్వికారమ్।
జ్యోతిర్విదో గ్రహగతిం పరిశీలయంతి
కర్మేతి నిశ్చితధియో మునయో వదంతి॥ ॥౧౨౦॥

మంత్రశాస్త్రజ్ఞులు గ్రహబాధ కలదనియు వైద్యులు వాతాదిదోషములు కలవనియు చెప్పుదురు. జ్యోతిశ్శాస్త్రజ్ఞులు గ్రహగతులను (గోచారస్థితిని) పరిశీలింతురు మునులు కర్మానుభవమనియు చెప్పుదురు ॥౧౨౦॥

శ్లో॥ వ్యాధి తస్యార్థ నాశస్య దేశాంతరగతస్యచ।
సర్వస్య శోకదగ్ధస్య సుఖార్థస్య మహాభిషక్॥ ॥౧౨౧॥

రోగగ్రస్తుడు, సర్వస్వముపోయినవాడు, దేశాంతరగతుడు, అపత్ప్రీడితుడు వీరలకు మిత్రసందర్శనమే ఔషధము. (చూడగానే విచారముపోయి సంతోషము కలుగునటుల) ॥౧౨౧॥

శ్లో॥ యథా మృతస్యాగమనం తథైవ
వృష్టిప్రతిష్టంభదినేషు వర్షమ్।
అంధస్య దృగ్లాభ మివ స్మరంతి
వైద్యస్య సందర్శన మామయేషు ॥౧౨౨॥

చనిపోయినవాడు తిరిగి బ్రతికినప్పుడున్ను వర్షప్రతిబంధకదివసములయందు సుపృష్టికలిగినప్పుడు అంధునికి దృష్టిలాభము కలిగినప్పుడున్ను ఎట్టిసంతోషము కలుగుచున్నదో రోగపీడితులకు రోగోపద్రవకాలమున వైద్యునియొక్కదర్శనమాత్రమాత్రచేతనే అట్టిసంతోషము కలుగుచున్నది ॥౧౨౨

శ్లో॥ పితౄణాం సమ స్వాపది రోగహారీ
మధ్యే భవే బంధుసమాన ఏవ।
స్నానే భవే నిర్మలసమ సుఖగాత్రి
రోగ్యే భియాతిః ప్రతికృష్టదృష్టా॥ ॥౧౨3॥

నీచులదృష్టియందు వైద్యుడు ఆపత్కాలమున తండ్రివలెను మధ్యకాలమున బంధువునివలెను ఆరోగ్యస్నానకాలమున మిత్రునివలెను సంపూర్ణారోగ్యముకలిగిన వెనుక శత్రువునివలెను కనుపించును ॥౧౨3

శ్లో॥ ఔషధాన్యపి మంత్రాణి నిమిత్తకుశలానిచ।
భాగ్యకాలే ప్రసన్నాని సిద్ధులా న్యపరతశ్చ॥ ॥౧౨౪॥

ఔషధములు, మంత్రములు, శకునములువల్లసంధిసంధించు క్షేమములు ఇవి అదృష్టదినములలో అనుకూలములును దురదృష్టదినములలో ప్రతికూలములునుఅగును.

శ్లో॥ సూతికా సూతికా చైవ భామినీ నాయిక స్తథా।
వైద్యోపాధ్యాయదీపాశ్చ కార్యాంతే నిరసం త్యమూన్॥౧౨౫

మంత్రసాని, సేవకుడు స్త్రీ నాటదాటించు పల్లెవాడు వైద్యుడు ఉపాధ్యాయుడు దీపము వీరు కార్యము ముగిసినవెనుక తిరస్కరింపబడుచున్నారు. ॥౧౨౫

ఉపచారలక్షణము

శ్లో॥ రోగిప్రియ స్సాహసిక సువక్తా
ప్రసన్నవక్త్ర స్స్మితపూర్వభాషి।
ప్రశాంతరోషః పటుధైర్యశాలీ
నిరామయ స్యా దుపచారయోగ్యః॥ ॥౧౨౬॥

రోగికి ఇష్టమయినవాడును రోగియందిష్టముకలవాడును సాహసముకలవాడును కర్తృత్వముకలవాడును కోపములేనివాడును నవ్వుచు మాట్లాడు స్వభావము కలవాడును నిర్మలమయిన ముఖకాంతికలవాడును ధైర్యశాలియును నీరోగియును అయినవాడు రోగికి ఉపచారముచేయుటకు తగినవాడు. ॥౧౨౬॥

—♦ నియతకృత్యములు ♦—

శ్లో॥ ప్రాత ర్ముఖక్షాళన మేకవారా
భ్యంగం ద్వివా రకుర మాసనస్యమ్।
ద్విమాసవిష్టా యనవాంతి రేవ
త్ర్యహా న్నమా వేశన వాసుస్తు॥ ॥౧౨॥

నూర్యోదయము కాకముందు దంతధావనము, వారమున కొకపర్యాయము అభ్యంగనము, పక్షమునకొకపర్యాయము తురకర్మ, మాసమునకొకపర్యాయము నఖ్యకర్మ రెండుమాసముల కొకపర్యాయము శిరోవేచనమునకు సాధనము, ఆరుమాసముల కొకసారి వాంతిసాధనము మూడురోజుల కొకసారి సంభోగము, పత్నిరోజునను ముందుగా ఎడమపార్శ్వమున శయనించుట యివి నియతముగా ఉండవలెను.

—♦ దినచర్య ♦—

శ్లో॥ సంతోషజీవస్య నిరోగ మేవా
రోగ్యస్య మూలా దివసస్యచర్యా।
ముఖ్యాహి యన్మా దతి విస్తృతాత్ర్
సాసంగతా పర్తిస్తుత ఇత్యహేయా॥ ॥౧౩॥

మానవునియొక్క సంతోషజీవితమునకు ఆరోగ్యమున్ను ఆరోగ్యమునకు దినచర్యయు కారణముగా ఒకదానికొకటి కారణములయియున్నవి. గాన వాటిలో పరిధానమయిన ఆదినచర్య మిక్కిలి విపులముగా చెప్పబడినది. ఇదిశైద్యశాస్త్రమునకు సంబంధించినదని ఏవగించుకొనగూడదు. ॥౧౩॥

శ్లో॥ దీర్ఘాయు రారోగ్య సమస్తభాగ్య
మూలా గృహాస్థేహపరానుకూలాః।
యే ముఖ్యధర్మా దివసస్య చర్యా
పసంగ ముద్దిశ్య సమీరయంతే॥ ॥౧౪॥

దీర్ఘాయుర్దాయము ఆరోగ్యము ఐశ్వర్యము వీటికి కారణములున్ను గృహస్థుల ఇహపరములకు అనుకూలములున్ను అయిన ముఖ్యధర్మములు యేవికలవో అవి దినచర్యాపరిసంగశబ్దముచే చెప్పబడుచున్నవి. ॥౧౪॥

శ్లో॥ సంవేశవిశ్రాంతిగతేంద్రియాణి
ప్రీతఃప్రసన్నాని నిశాంతయామే।
తత్ప్రీతరుత్థాయ పురా స్మరేత్స్వ
శయ్యాముక్త్వా ముహు రిష్టదైవమ్॥ ॥౧౨౯॥

నిద్రించునప్పుడు ఇంద్రియములన్నియు విశ్రాంతినిపొందియుండును గాన ప్రీతఃకాలమున నిద్రనుండి లేచునపుడు మనస్సు నిర్మలముగా నుండునుగాన యీ యింద్రియములకు తిరిగి వ్యాపారప్రసక్తికలుగకుండా నిర్మలమయిన మనస్సుతో శయ్యనుండి దిగకయే తనయిష్టదైవమును అనేకపర్యాయములు ధ్యానించవలెను.

శ్లో॥ అత్యుత్తమాంగా న్యధ మాంగతుల్యా
న్యతీవ నిద్రాసమయే స్రవంతి।
సుప్తోత్థిత స్స్వేయహృషీకశుద్ధ్యై
ప్రక్షాళయే దంగవిశాన మాశు॥ ॥౧౩౦॥

నిద్రించునపుడు ఉత్తమములయిన జ్ఞానేంద్రియములుకూడా అధమములయిన కర్మేంద్రియములవలెనే మలమును స్రవించు స్వభావముకలవైయున్నవి. గాన నిద్రనుంచిలేవగానే యింద్రియములయొక్క పరిశుద్ధినిమిత్తము ప్రక్షాళనముచేయుట మిక్కిలి ఆవశ్యకము ॥౧౩౦॥

శ్లో॥ దుర్గంధనాశాయ ముఖస్య రుచ్యై
తాల్వాక్షిదంతాస్య విశుద్ధయేన।
శీతోదకే నోషసి వక్త్రశుద్ధిం
కుర్వీత నిత్యం ముఖ రక్షణార్థ్యై। ॥౧౩౧॥

ముఖముయొక్క దుర్గంధము పోవుటకొరకును తాలువులు కన్నులు దంతములు నోరు ఇవి పరిశుద్ధము లగుటకొరకును చల్లనినీటితో దంతధావనముచేయవలెను.

శ్లో॥ తృణైశ్చ పర్ణై ర్గ్రథితై ర్వదగ్భిః
కాష్ఠైః సయస్యందిభి రప్యవక్రైః।
కుర్వీత సూర్యోదయపూర్వమేవ
దంతావయధ్వంసక దంతశుద్ధిమ్॥ ॥౧౩౨॥

తీపిగలిగినట్టిగాని చేమగలిగినట్టిగాని తృణములచేతనున్ను ఆకులచేతనున్ను

సాలు కలిగినట్టియు శంకరలేనట్టియు పుల్లలచేతనున్ను నూర్యోదయము కాకమున్ను పే దంతరోగములను గాకుండాచేయు దంతధావనమును చేయవలయును. ॥౧౩౨॥

శ్లో॥ నిర్వర్త్య శారీరకనిత్యకృత్యం
మూతాగ్నిదోత్సర్జనమూలకంచ।
పరిక్షాళ్య పాదాదిక మేవ కుర్యా
ద్దండూషణం పశ్చాత్తసప్తవారమ్॥ ॥౧౩౩॥

మలమూత్రవిసర్జనము మొదలయిన శరీరమునకు విధాయకమయిన నిత్యకృత్యములను నెరవేర్చుకొని వెంటనే పాదప్రక్షాళనము గావించుకొని యేడుమార్లు పుక్కిలించి ఉమ్మివేయవలెను, ॥౧౩౩॥

శ్లో॥ చతుష్పథే దేవగృహే స్మశానే
వల్మీకవాపీ విషవృక్షపార్శ్వే।
తీర్థాంతికే జాతవనస్పతీంశ్చ
నైవోపయుంజీత మలవిదేశే॥ ॥౧౩౪॥

నాలుగుతోవలుకలసిన ప్రదేశము, దేవాలయము, స్మశానము, పుట్ట దిగుళ్ళు బావులు, విషవృక్షములు, నీళ్ళరేవులు, మరుగుదొడ్లు మొదలయినవాటియందు గాని వాటిసమీపములయందుగాని మొలచిన చెట్లనుగాని వాటికొమ్మలు ఆంగములనుగాని ఉపయోగింపరాదు ॥౧౩౪॥

శ్లో॥ కాయో నవచ్ఛిద్రసమన్వితోయం
మలం స్రవత్యేవ దివా నిశాచ।
స్నాయాత్త్రికాలం మలశోధనాయ
కోష్ణేన శీతేన జలేనవాపి॥ ॥౧౩౫॥

నవరంధ్రములతోకూడిన యీశరీరము సర్వకాల సర్వావస్థలయందు మలమును స్రవించుచుండుచుండును గాన యీమలమును పోగొట్టుకొనుటకై మానవుడు ప్రతిరోజున్ను ప్రాతర్మధ్యాహ్న సాయంకాలములందు స్నానముచేయవలెను

శ్లో॥ స్నాయా న్మృహూర్తం సలిలై స్సుశీతై
ర్యది ద్విజశ్చే దధమర్ణాద్యైః।
స్నానా ద్వినశ్యంతిహి దాహతాప
శ్రీమాతషాయానమలా స్సదేహాత్॥ ॥౧౩౬॥

బ్రాహ్మణుడు ఆఘమర్షణాది మంత్రములచేతను బ్రాహ్మణేతరులు అమంత్రముగాను రెండుఘడియలసేపు స్నానమాచరింపవలెను స్నానమువలన దాహము, తాపము, శ్రమ, యెండదెబ్బ మొదలయినవి నశించుచున్నవి. ॥౧౩౬॥

శ్లో॥ గుణాదశ స్నానపరస్య సాధో
రూపంచ తేజశ్చ బలంచ శౌచమ్।
ఆయుష్య మారోగ్య మలోలుపత్వం
దుస్స్వప్ననాశ స్సుమతిశ్చ మేధా॥ ॥౧౩౭॥

స్నానముచేసిన సత్పురుషునికి రూపము తేజస్సు బలము శుచిత్వము ఆయుర్వృద్ధి ఆరోగ్యము ధైర్యము దుస్స్వప్ననాశము బుద్ధిధారణాశక్తి అను పదిగుణములు కలుగును. ॥౧౩౭॥

శ్లో॥ వసా శుక్ర మస్థి మజ్జా కర్ణ వినిర్మాత్రీ విణ్ణఖాః।
శ్లేష్మాశ్రుసూషికా స్వేదా ద్వాదశైతే మలానృణామ్॥౧౩౮

కొవ్వు రేతిస్సు నెత్తురు ఎనిమిది గులివి మూత్రము విడి చీమిడి తెమడ కన్నీరు కంటిపుసి చెమట అని మలములు పన్నెండు ॥౧౩౮॥

శ్లో॥ స్నానం తు నేత్రోత్తరకాయ సౌఖ్యం
హృదాదిసర్వాంగగరక్తనాడీ
తతే ర్వికాసం వితనోతి దేహా
దుర్గంధనాశం చ శరీరపుష్టిమ్॥ ॥౧౩౯॥

స్నానమువలన నేత్రములకును, శిరస్సుకును సౌఖ్యమును హృదయము మొదలయిన సమస్తఅవయవములయందునుగల రక్తనాళీములును విస్తరించుచున్నవి మరియు దేహమునందుగల దుర్గంధము నశించి శరీరమునకు బలము కలుగుచున్నది.

శ్లో॥ స్నానే దానే జపే హోమే వైశ్వదేవే సురార్చనే।
పాయశ్చిత్తే తథా శ్రాద్ధే విషనాడీ ప్రశస్యతే॥ ॥౧౪౦॥

స్నానము దానము జపము హోమము వైశ్వదేవము దేవతార్చనము పాయశ్చిత్తము శ్రాద్ధము వీటికి విషగడియలు మంచివి. ॥౧౪౦॥

శ్లో॥ ఆధ్మానవాతశ్వయథినేత్రరోగా
తత్కాలభోక్తా గ్రహణీరుగార్తః।
అజీర్ణరుక్పీనస తాపయుక్త
స్స్నానం త్యజే త్తోస్ఫయుతోఽతిసారీ॥ ౧౪౧॥

కడుపుబ్బరము వాతరోగము కర్ణరోగము నేత్రరోగము ఆప్పుడే భోజన ముచేసినవాడు గ్రహణీరోగము అజీర్ణము పీనస (పడిశము) తాపము ఈరోగములు కలవారు స్నానముచేయరాదు ॥౧౪౧॥

శ్లో॥ కులోచితం వైవికకర్మకృత్యా
స్వవృత్తిసద్వర్తన మాతనోతు।
భుంజ్యా త్పిబే స్స్వస్యయథానుకూలం
న రోధయే న్మూత్రపురీషవేగమ్॥ ౧౪౨॥

స్నానానంతరము తనకులకర్మాగతమయిన యిష్టదైవముయొక్క ధ్యానపూజాదికర్మలను చెరవేర్చుకొని పిమ్మట తనజీవితమునిమిత్తము యథాన్యాయమయిన వృత్తిని చేసుకొనవలయును తనతత్వమునకు అనుకూలమయినపదార్థములను తినవలెను. మితముగా దాహము పుచ్చుకొనవలెను మూత్రపురీషములను ఆసమానము కలిగినచెంటనే విడిచిపెట్టుచుండవలెను ॥౧౪౨॥

శ్లో॥ ధర్మానురక్తో విజితేంద్రియశ్చ
పథ్యాన్నభోక్తా యది సత్యసంధః।
దీర్ఘాయురాప్నోతి చిరాయనూనం
గోవిప్రమాతాపితృదేవభక్తః॥ ౧౪౩॥

ధర్మమునం దాసక్తి జితేంద్రియత్వము, పథ్యభోజనము, సత్యభాషణము, గోవులు బ్రాహ్మణుల తల్లిదండ్రులు దేవతలు వీరియందు భక్తికలిగియుండుట వీటి చే దిర్ఘాయుర్దాయమును పొందుచున్నాడు. ॥౧౪౩॥

శ్లో॥ అవిత్తసంపాదక ముత్సృజంతి
దారాశ్చ పుత్రాశ్చ సహోదరాద్యాః।
తం విత్తవంతం పున రేవయాంతి
విత్తం హి లోకే పురుషస్య బంధుః॥ ౧౪౪॥

భార్య కుమారులు సోదరులు మున్నగువారందరును ధనార్జనచేయలేనిపురుషు

ని విడిచిపెట్టుచున్నారు నిర్ధనుడయిన అపురుషుడు ధనవంతుడాయెనేని తిరిగి వానివద్దకు చేరుచున్నారు. గాన యీశ్లోకమున దరిద్యుడే పురుషునకు బంధువు

శ్లో॥ ప్రజానురాగేణ ధనం చినుష్వ
తనేనధర్మం ప్రతిపాలయస్వ।
ధర్మేణ సంపాదయ దివ్యకీర్తిం
కీర్త్యాచ లోకా నఖిలా న్సునీధాః॥ ॥౧౮౫॥

జనకుండొకముహూర్తమాత్రమయినను ప్రజానురాగమువలన దరిద్యమును అర్జింపవలెను. తానుసంపాదించిన దరిద్యమువలన గృహస్థధర్మములను జరుపుకొనవలెను. గృహస్థాశ్రమములలో తానాచరించుచున్న ధర్మకార్యములచే కీర్తిని సంపాదించుకొనవలెను. ॥౧౮౫॥

శ్లో॥ ఆయాత మాయాత మనేకమయం
గతం గతం సర్వ ముపేక్షణీయమ్।
అలం వృథా ఖేదనమోదనాభ్యా
మలంఘనీయాహి గతి ర్విధాతుః॥ ॥౧౮౬॥

ధనార్జనము చేయునప్పుడు యేది తినకు లభ్యమగుచున్నదో దానినినిగురించియే ప్రయత్నించవలెను యేది సంపాదింపతగినదయినను పోవునో గానినిగురించి విచారింపరాదు వ్రాతలిఖితముదాట శక్యముకాదు. ॥౧౮౬॥

శ్లో॥ నష్టం కులం భిన్న తటాకకూపం
పరిభ్రష్టరాజ్యం శరణాగతంచ।
గాం బ్రాహ్మణం దేవగృహం చ జీర్ణం
య ఉద్ధరే త్పూర్వచతుర్గుణం స్యాత్॥ ॥౧౮౭॥

క్షీణించుచున్నకుటుంబము, పాడయిపోవుచున్నట్టియు, పాడయిపోయినట్టి యుచెరువులు, నూతులు, దేశము, శరణుపొందినవాడు, గోవులు, బ్రాహ్మణులు, దేవాలయములు వీటిని యెవరు పునర్నిర్మాణముచేసి ఉద్ధరించుచున్నారో వారికి పూర్వము పరిష్కచేసినవారికంటె నాలుగురెట్లు ఫలితముకలుగును. ॥౧౮౭॥

శ్లో॥ యశస్కరే కర్మణి మిత్రసంగ్రహే
ప్రియాసు నారీ ష్వధనేషు బంధుషు।
కృతౌ వివాహే వ్యసనే రిపుక్షయే
ధనవ్యయో ష్టాసు న గణ్యతే బుధైః॥ ॥౧౮౮॥

పుణ్యకార్యము, మిత్రసంగ్రహము, తనకుటుంబములోని స్త్రీలు (భార్య కు మారైతులు కోడండ్రు మనుమరాండ్రు మొదలయిన ఆత్మీయులు) ధనహీనులయిన బంధువులు యజ్ఞయాగాదికర్మలు, వివాహము ఆపత్కాలము శత్రుసంహారము యీయెనిమిదింటివిషయములోను ఆయ్యేడుఖర్చును పార్శ్వులు లెక్కచేయరు.

శ్లో॥ స్వదత్తా ద్విగుణం పుణ్యం పరదత్తానుపాలనమ్।
పరదత్తాపహారేణ స్వదత్తం నిష్ఫలం భవేత్॥ ॥౧౪౯॥

ఇతరులుచేసిన ధర్మసంస్థను రక్షించుటవలన తాను స్వయముగా చేసినదాని కంటె రెట్టింపుఫలితము కలుగుచున్నది ఒకరుచేసినదానిని చెడగొట్టినయెడల తాను స్వయముగా జేసినదికూడ నిష్ఫలమగుచున్నది ॥౧౪౯॥

శ్లో॥ శ్వఃకార్య మద్యకర్తవ్యం పూర్వాహ్ణేచాపరాహ్ణికమ్।
నహి ప్రతీక్షతే మృత్యుఃకృతం నవ్యధివాకృతమ్॥౧౫౦॥

వీడికి అవసరమయినపనులు పూర్తిఅయినవా లేదా అని మృత్యుదేవత నిరీక్షింపదుగాన ప్రతిమానవుడు రేపటికార్యమునకు తగినసన్నాహమును యీరోజున ను మధ్యాహ్నమునందు జేయదగిన కార్యసన్నాహము ఉదయకాలమందును జేసు కొనుచుండవలెను ॥౧౫౦॥

"ఋణం చిత్తం ఋణం విత్తం ఋణం కిలమహాభయం। యమస్యకరుణా నాస్తి ధర్మస్య త్వరితాగతిః॥" ఆర్షము సుగమం

శ్లో॥ వాగ్దానమర్కసంబంధం పరాన్నం దారభాషణమ్।
యతీ మిత్రత్వ మిచ్ఛంతి తత్రి తీర్ణే వినర్జయేత్॥ ॥౧౫౧॥

యెక్కడ స్నేహమునుగోరుదుగో అక్కడ వాగ్విషయము యిచ్చిపుచ్చు కొనుట పురుషులు యింటివద్దలేనిసమయమున స్త్రీలతో ప్రసంగించుట వీటిని విడి చిపెట్టవలెను. ॥౧౫౧॥

శ్లో॥ చత్వారి ఖలు కార్యాణి సంధ్యాకాలే వివర్జయేత్
ఆహారం మైథునం నిద్రాం స్వాధ్యాయం చ తతఃపరమ్।
ఆహారాజ్జాయతే వ్యాధిర్మైథునాద్గర్భసంభవమ్
శ్రీయోహారతి నిద్రాయాం స్వాధ్యాయాన్మరణం ధ్రువమ్॥

భోజనము, సంభోగము, నిద్ర, వేదపఠనము, ప్రదోషకాలమున యీనాలు గింటిని విడిపెట్టవలెను. అట్లుచేయనియడల భోజనమువల్ల రోగమున్ను సంభోగమువల్ల గర్భపాతమున్ను నిద్రవల్ల శ్రీయోనాశమున్ను వేదపాఠమువల్ల మరణమున్ను కలుగును.

శ్లో॥ శవదాహే గాత్రిమదాహే సపిండీకరణాత్తథా।
శౌక్త్యాత్సవేచ సంక్రాంతౌ నగచ్ఛే త్పరవాసరే॥ ॥౧౫3

శవదాహము గాత్రిమదనానము సపిండీకరణము (చనిపోయిన పన్నెండవరోజు) అమ్మవారిజాతగ సంక్రాంతి పీట్లకు మరుచటిదివసములయందు అగ్నినుము నుండి కదలకూడదు (ప్రయాణము చేయరాదు) ॥౧౫3॥

శ్లో॥ న సభాం ప్రవిశే త్సాగ్నిర్జ్ఞ-స్సభ్యలోప మవేక్ష్యతా।
అబ్రువ న్వివ్రువ న్వాపి సభ్యదోషై స్సలిప్యతే॥ ॥౧౫౪॥

తనకు కనుపించుచున్న సభ్యులోపములను చెప్పకపోయినను, చెప్పినను రెండువిధములచేతనుకూడా దోషమునే పొందుచున్నాడుగాన సాగ్నిడు సభలో ప్రవేశింపరాదు ॥౧౫౪॥

శ్లో॥ విచిత్రవస్త్వాది సుసంగ్రహోపి
ప్రీమాదికస్యా దఖిల స్తదేవ।
వాంఛం త్యదానేన తు వైర మేతి
తెవ్వస్తునాశః ప్రతిదాపనేన॥ ॥౧౫౫॥

అపురూపగమయిన వస్తుసంగ్రహము ప్రీమాదకరము. ఎందువల్లనగా ప్రతివారు అవస్తువునే కోరుచుందురు. (యెరువు అడుగువారు) ఇవ్వనియెడల వారితో విరోధముపలెను యిచ్చినయెడల అవస్తువ యింక ఉపయోగముపకుపనికిరాదు.

శ్లో॥ శయ్యాసనాచ్ఛాదనధారణేషు
ప్రవిశ్యచాత్మజ్వలనాని యస్మాత్।
తత్తోపవిష్టేష్వపి సంక్రమంతి
తస్మా న్నధార్యాణి పరై రమూని॥ ॥౧౫౬॥

పరుండుశయ్య, కూర్చునెడు ఆసనము, కప్పుకొనెడు కట్టుకొనెడు వస్త్రములు, వీటియందు ప్రవేశించియున్న తన ఆత్మశక్తియొక్క ప్రజ్వలనములు వాటియందు ప్రవేశించినవారియందు సంక్రమించుచున్నవి. కాన (ఒకరుధరించినవి ఇంకొకరు ధరింపకూడదు.) అందువల్ల తన ఆత్మశక్తియొక్క ప్రజ్వలనములు అక్కడలేనందువల్ల తిరిగి తానాస్థానమందు ప్రవేశించినప్పటికి కొంతకాలమునకుగాని తిరిగి యథాప్రకారమయిన ఊహాపోహాలుకలుగవు. (ఇది అనుభవసిద్ధమయినవిషయము)

శ్లో॥ వేషం న విశ్వసే త్సాధ్వ్యా వేషో దోషాయ కల్పతే।
రావణో భిక్షురూపేణ జహార జనకాత్మజామ్॥ ॥౧౫౭॥

రావణుడు సర్వసంగపరిత్యాగరూపమయిన యతివేషముచే సీతాదేవిని అపహరించెనుగాన పాపిష్ఠుడయినవాడు యెన్నడును యెవరివేషమునుచూచి మోసపోకూడదు వేషమే ఇతరులను మోసముచేయుటకు సాధనము ॥౧౫౭॥

శ్లో॥ అధికారశ్చ గర్భశ్చ రుణంచ శ్వానమైథునమ్।
ప్రవేశే సుఖమాప్నోతి నిర్గమే ప్రాణసంకటం॥ ॥౧౫౮॥

ఉద్యోగము గర్భోత్పత్తి రుణము కుక్కతంచెము ఇవి ప్రారంభకాలమున సుఖముగానున్నను విడుదల కాలమున దుఃఖకరములు. ॥౧౫౮॥

శ్లో॥ పిత్యశ్చ గురవస్తాత్యాః పరోక్షే మిత్రబాంధవాః।
కార్యాంతే దాసభృత్యాశ్చ నకదాచన పుత్రకాః॥ ॥౧౫౯॥

యెనుట గురువులున్ను చాటున మిత్రులు బంధువులున్ను కార్యాంతమున దాసదాసీజనులున్ను కొనియాడతగియున్నారు తనకుమార్చు యెన్నడును కొనియాడతగినవారు కారు (అనగా కొనియాడకూడదనుట) ॥౧౫౯॥

శ్లో॥ వరం వనం వ్యాఘ్రగజాదిసేవితం
జలేన హీనం బహుకంటకావృతమ్ ।
తృణాని శయ్యాపరిధానవల్కలం
న బంధుమధ్యే ధనహీనజీవనమ్॥ ॥౧౬౦॥

బంధుజనమధ్యమున ధనహీనజీవనము చేయుటకంటె పెద్దపులులు, ఏనుగులు, మొదలైనవి కలిగినట్టియు, ఉదకము లేనట్టియు, ముండ్లమయమైనట్టియు గడ్డితక్కతగా కలిగినట్టియు, చెట్లతొక్కలే వస్త్రములుగా కలిగినట్టిదియు నగు వనవాసము మంచిది ॥౧౬౦॥

శ్లో॥ పతివ్రతాయాః కుచకుంభయుగ్మ
మత్యుగ్రశార్దూలనఖావళిశ్చ।
లుబ్ధస్య విత్తం రణశూరశస్త్రం
చత్వార్యకామాన్యని చిరాయురిచ్ఛతా॥ ॥౧౬౧॥

దీర్ఘాయుర్దాయమును కోరుకొనుమానవుడు పతివ్రతను మోహించుట, జీవించియున్న పెద్దపులిగోళ్ళను సంపాదింపచెంచుట, లుబ్ధునియాచించుట యుద్ధసన్నద్ధు

డైన కూరునిచేతియందున్న శత్రువును ఊడబెరుకుటకు ప్రయత్నించుట యనువాటిని మానవలెను.

శ్లో॥ మాతా గరీయసీ లోకే మాతురప్యధికం ఖలుః ।
మాతా ఎలం కరే న్యేవ జిహ్వాయా హ్యాళతే ఖలుః ॥౧౬౨॥

లోకమందు ప్రతివ్యక్తికిని అందరికంటె తల్లి గొప్పది. దుర్మార్గుడు యీతల్లికంటె గొప్పవాడు. ఎందువల్ల ననగా పిల్లవాని మలమును తల్లిచేతితో తీయుచుండు దుర్మార్గుడు తన కిష్టము లేనివారిపై లేనిపోని అపవాదములను కల్పించి వాని మలమును నాలుకతో తీసివేయుచున్నాడు ॥౧౬౨॥

శ్లో॥ స్వోపకారం కపం వైద్యం మంత్రిణం మంత్రివాదినం ।
స్వామినం ధనికం మూర్ఖం జాలినం న ప్రకోపయేత్ ॥౧౬౩॥

తన కుపకారము చేసినవాడు, కపీశ్వరుడు, చికిత్సకుడు, మంత్రి, మంత్రశాస్త్రజ్ఞుడు, ప్రభువు, ధనవంతుడు, తెలివితక్కువవాడు ఇంద్రజాలికుడు వీరికి కోపమునుకలిగింపరాదు ॥౧౬౩॥

శ్లో॥ ప్రమాద మిల్పస్య తు దోష మూహుః
కృహాత్మనాం దోష మపిప్రమాదం ।
వాత్రస్థితేఽణౌ తదపస్య జంతే
శవేషు కుల్యాదిషు నత్యజంతే॥ ౧౬౪॥

లోకి స్వభావ మెట్టిదనగా చిన్నచిన్న గృహస్థులయొక్క ప్రమాదమును దోషముగాను, గొప్పవారియొక్క దోషమును ప్రమాదమనుగాను, ఎంచుదురు. ఉదాహరణ॥ చెంబులోని నీటిలో నలకి కనుపించినవాటిని పరిహరింతురు. కాలవలు మొదలయినవాటిలో శవములు చేతికి తగిలినను అనీటిని విడిచిపెట్టరు. ॥౧౬౪॥

శ్లో॥ స్త్రియాం శియాం వా యది నాస్తి వాంఛా
సర్వత్ర పూజ్యేత కులాధమో వా
తే ష్వస్తి వాంఛా యది చేత్తదానీం
నైవ ప్రపూజ్యేత యహీశ్వరో నా॥ ॥౧౬౫॥

కాంతాకనకములయందు వ్యసనము లేనివాడు కులాధముడైనను అంతటా పూజింపబడును వాటియందు వ్యసన మున్నవాడు జగదీశ్వరు డైనను ఎక్కడను పూజింపబడడు. ॥౧౬౫॥

శ్లో॥ ధనాధికస్యాపి దరిద్ర ఏవ
స్వయం ధనాపేక్షితయా ప్యజ్ఞానమ్ ।
మహాదరిద్రోపి ధనాఢ్య ఏవ
పాప్యేపి వాఞ్ఛే హ్యతినిస్పృహత్వాత్ ॥ ॥౧౬౬॥

ధనమందు అపేక్ష కలిగియుండుటవలన యెంతటి ధనవంతుడైనను దరిద్రుడే యగును. లభ్య (మగుచున్న) ము కాతగిన ధనమందుకూడ అపేక్ష కలిగియుండక పోవుటవలన యెంతటిదరిద్రుడైనను ధనవంతుడే యగును. ॥౧౬౬॥

శ్లో॥ అనార్జనే వా పరసేవనే వా
స్వీయా తుదంతిస్మ గృహంగతా స్తే ।
త్యాగేచ మానే వ్యణుమాత్రలోపే
ద్వయానుసంధానవిధౌ గృహస్థాః॥ ॥౧౬౭॥

ధనసంపాదన లేనప్పుడు, ఇతరులకు సేవ చేయవలసివచ్చినపుడు స్వజనము పీడపెట్టుదురు. ఖర్చుయందుగాని, మర్యాదయందుకాని ఏమాత్రపు స్వల్పలోపము వచ్చినను యింటికివచ్చిన బంధువులు మొదలయినవారు పీడపెట్టుదురు. ఈరెండుని షయముల సమీకరణము నిమిత్తము గృహస్థుడు బాధపడుచున్నాడు ॥౧౬౭॥

శ్లో॥ ఇచ్ఛం త్యకార్యకరణేన ధనాగమశ్చే
త్తత్కర్తు మేవ నిజదారసుతాదయ స్తు।
తస్మా దిహాపరసుఖానుభవానుకూల
వృత్త్యార్థమే ద్ధన మపి స్వకుటుంబభృత్యై ॥ ॥౧౬౮॥

అకార్యకరణముచే ధనలాభము కలిగినప్పటికి దారాపుత్రాదులు ఆట్టి ధనలాభము నపేక్షింతురు. కాన పతిగృహస్థుడున్న ఇహపరములకు బాధకములేని వృత్తివలన కుటుంబభరణముకొరకు ధనము నార్జింపవలెను. ॥౧౬౮॥

శ్లో॥ అనాహూతోధ్వరం గచ్ఛే దాహూత శ్శుభకర్మణి।
అనాహూతోపి వాఽహూతో న గచ్ఛే చ్ఛ్రాద్ధకర్మణి॥౧౬౯॥

యజ్ఞయాగాదికర్తవులకు పిలవబడకుండాను, శుభకార్యములకు పిలవబడియు వెళ్ళవలెను. శ్రాద్ధకర్మకు పిలవబడకుండాను, పిలవబడియు కూడా వెళ్ళకూడదు.

శ్లో॥ దేశాటనం సత్పణియ శ్చ వేశ్యా
సంభాషణం రాజసభాప్రవేశః ।
అనేకశాస్త్రార్థవిలోకనం చ
చాతుర్యమూలాని భవంతి పంచ॥ ॥౧౭౦॥

దేశాటనము, పండితులతో స్నేహము, వేశ్యలతో సంభాషించుట, రాజసభల కేగుట, అనేకశాస్త్రములయందు పరిచయము, యీఅయిదున్ను చాతుర్యకారణములు. ॥౧౭౧॥

శ్లో॥ అశ్వత్థ మేకం పిచుమంద మేకం
న్యగ్రోధ మేకం దశ తింత్రిణీకమ్ ।
కపిత్థబిల్వామలకత్రయంచ
నవామ్రవాపీ నరకం న పశ్యేత్ ॥ ॥౧౭౨॥

ఒక రావిచెట్టు, ఒక వేపచెట్టు, ఒక మఱ్ఱిచెట్టు, పదిచింతచెట్లు, ఒకవెలగచెట్టు, ఒక మారేడుచెట్టు, ఒక పెద్దఉసిరికచెట్టు, తొమ్మిదిమామిడిచెట్లు, ఒకనడబావి, వీటిని స్థాపనజేసినవాడు నరకమును చూడడు (యిదియే వనసంతర్పణచేయుటకు అర్హమై యున్నది

శ్లో॥ సతాం బహూనాం బహుభావనత్వా
ద్బహుస్థితానాం గృహిణాం కదాచిత్ ।
తత్ర స్వభావై ర్బహుధోపలబ్ధం
సహ్యం సుఖం వాప్య సుఖం సమానం॥ ॥౧౭౩॥

కుటుంబవృద్ధిగల గృహస్థులకు వారి వారి మతముల ననుసరించి అనేకరకములయిన సుఖములుగాని, కష్టములుగాని, సంభవించుచుండును వీటిని ప్రతిగృహస్థుడున్ను సమానముగానే భావించవలెను. ॥౧౭౩॥

శ్లో॥ రుగౌషధే ర్విషం మంత్రై ర్దైన్యం విత్తా ద్వినశ్యతి
జాయుమంత్రౌషధై ర్వాపి వాగ్వ్యయం న నివర్తతే ॥౧౭౩॥

మందులవలన రోగమున్ను, మంత్రములవలన విషమున్ను, ధనమువలన దైన్యమున్ను, నశించుచున్నవి. ఔషధము వలనగాని, ధనమువలనగాని వాగ్వ్యయము నశింపదు. ॥౧౭౩॥

శ్లో॥ వృద్ధి రన్నా ద్విషా న్మృత్యో రుజీవా సవిపర్యయా।
దత్వా విరోధ మాప్నోతి హృత్వాచ పరిణయంతథా ॥౧౭౮॥

అన్నముచలన అభివృద్ధియు విషముచలన మరణమున్ను, లోకప్రసిద్ధమైయున్నవి. అయినప్పటికిన్ని రోగముచే యివి వ్యత్యయములగు రోగములందు విషముచలన అభివృద్ధియు, అన్నముచలన మృత్యువున్ను ఎట్లు పొందుచున్నవో అట్లే దాన ముచలన విరోధమున్ను, అపహరించుటచలన పరిణయమున్ను సంపాప్తమగుచున్నవి

శ్లో॥ గమ్యతే యది మృగేంద్రమందిరం
లభ్యతే ద్విరదకుంభమౌక్తికం।
జంబుకాలయగతేన లభ్యతే
వచ్చపుచ్ఛ మపి చర్మఖండనమ్ ॥ ॥౧౭౯॥

సింహము నివసించు పాదయందు ప్రవేశించుటచే ఏనుగులయొక్క కుంభస్థలములయందలి ముత్యములనున్ను, నక్క నివసించు బొరియయు ను ప్రవేశించుటచే వచ్చపుచ్ఛము, తోఁముక్కలు, మొదలయినవాటిని పొందగలుగుచున్నాడు

శ్లో॥ దారా న్పరేషాం జనయే మిన స్వాం
విత్తాంశ్చ లోష్టా న్వ్యఖిలా నివ స్వాన్।
సర్వాత్మనా పశ్యతి యో విపశ్చి
త్స ఏవ దీర్ఘాయు రుపై త్యరోగమ్॥ ॥౧౮౦॥

ఇతరుల భార్యలను తల్లులవలెను, విత్తములను కుండపెంకులవలెను, అందరిని తనవలెను, అన్నివిధములచేతను ఎవడు చూచుచున్నాడో అట్టివాడు దీర్ఘాయుర్దాయమును, ఆరోగ్యమును పొందుచున్నాడు ॥౧౮౦॥

శ్లో॥ సాధ్వీ ద్వారగవాక్షచత్వరతలే నైకాకినీసంవసే
ద్దోష్మీ ష్వటతీర్థనాటకకథోద్వాహా న్నగచ్ఛే త్స్వయం।
దుశ్చర్యా విధవా భృకుంపపిశునీ సంభాషణం నాచరే
దేకాంగీవ చరే త్పసాధితతనుర్భర్త్రా సహార్థాంగ్యపి ॥౧౮౮॥

పతివ్రతయగు స్త్రీ పొత్తికిట, (గ్వారములపక్క) కిటికిటీలదగ్గర ముందరి వాకిట్లలోను ఒంటరిగా నిలువబడియుండరాదు. సభలు యింటికి చేరిగాని, సమీపమందుగాని, ఉద్యానవనములు, తీర్థములు, నాటకములు, హరికథలు, వివాహాదులు, వీటికి ఒంటరిగా పోరాదు. దుర్నడతలు గలవారు, విధవాస్త్రీలు, భర్త పోయిన కలే

విశేషమయిన భర్తలు గల వ్యభిచారులు, స్త్రీలు, స్త్రీవేషధారియగు పురుషుడు, కొండెములు చెప్పువారు, వీరితో సంభాషింపరాదు. అలంకరించుకొనబడిన దేహ ముకలవై ఎల్లపుడూ కూడా భర్తతో ఏకాంగివలె సంచరింపవలెను ॥౧౩౭॥

శ్లో॥ నిర్దార్వగ్ని రివ క్షుధాతురతనా దాహారదారుక్షయా
న్మాంద్యం ప్రాప్నోతి జారర స్సపచతే భుక్తం నిరాహారకః।
వాతాదీ న్సపచతే త్రిదోషపచనే ధాతుక్షయం చ క్రిమా
న్హంతిః ప్రాణిః పచతే తదేవ నియమాద్భుంజ్యాద్ద్వివారం క్షుధీ॥

కట్టెలు లేక అగ్ని చల్లారునట్లు, ఆకొన్నవాడన్నమును తినని యెడల (జఠరాగ్నికి ఆహారమే కట్టెలు) ఆహార మను కట్టెలు లేక జఠరాగ్ని మందగించును. భుజింపబడిన ఆహారాదికమును జఠరాగ్ని పచనము గావించుచున్నది భుజింపనివాడు వాతాదిదోషములను పచనము గావించుకొనుచున్నాడు. అత్రిదోషములు పచనము గావింపబడినచో (త్రిదోషములు నశించినచో) క్రిమిముగా రసాదిసప్తధాతువులున్ను నశించును. అధాతుక్షయమువే ప్రాణములు నశించును కాన భోజనేచ్ఛా కాలమంగు ప్రతిరోజూనా నియమపర్వకారము రండుసార్లు భోజనము చేయవలెను

శ్లో॥ భోజ్యం సుపక్వం నను కించిదుష్ణం
త్యాజ్యం సదా పర్యుషితం చ శీతం।
స్వపే ద్దివా నపిబే త్సపంక
మంబుత్యజే జ్జాగరణం నిశీథే ॥ ॥౧౩౮॥

చక్కగా పక్వమయినట్టియు, కొంచము వెచ్చగా (గోరువెచ్చగా) నున్నట్టియు వస్తువులను భుంజింపవలెను నిన్నటిపదార్థమును పాసిపోయినను, కుళ్ళిపోయిన పదార్థమును తినరాదు పగటిభాగమందు నిద్రింపరాదు. మురికినీరు త్రాగకూడదు. రాత్రి మేలుకొనగూడదు ॥౧౩౯॥

శ్లో॥ పరాన్నేన ముఖం దగ్ధం హస్తౌ దగ్ధౌ ప్రతిగ్రహాత్ ।
పరస్త్రీభిర్మనోదగ్ధం శాపశక్తిః కుతఃకలౌ ॥ ॥౧౪౩॥

పరాన్నభుక్తిచే ముఖమున్ను, ప్రతిగ్రహదోషముచేహస్తమున్ను, పరస్త్రీలచే మనస్సున్ను, తగులపెట్టబడుచున్నవి. అగుచుండగా వాక్కుర్థి ఎక్కడిది.

శ్లో॥ శతం విహాయ భోక్తవ్యం సహస్రం స్నానమాచరేత్ ।
లక్షం విహాయ దాతవ్యం కోటిం త్యక్త్వాహరిం భజేత్ ॥౧౪౧॥

నూరుపెత్తుకులను విడిచిపెట్టి భోజనమును, వేలకొలది బిందువులచే స్నానమును, లక్షమును విడిచిపెట్టి దానమును, చెయువలెను. జపము చేయునప్పుడు శాపశమనందలి మేరువుప్రాసను విడిచిపెట్టి లెక్కచూచుకొనవలెను.

శ్లో॥ విషస్య తైలస్య నకించిదతరం
మృతస్య సుప్తస్య నకించిదంతరం।
ఋణస్య దానస్య నకించిదంతరం
ద్విజస్య దేవస్య నకించిదంతరం ॥ ॥౧౮-౭॥

నూనెకును విషమునకున్ను, నిద్రించినవానికిని చనిపోయినవానికిన్ని, దానమునకును బదులునకున్ను, దేవునకును బ్రాహ్మణునకున్ను, స్వల్పాంతరమ్యము. ॥౧౮-౭

శ్లో॥ స్వయం హిపాకః పచనియవేవ
స్వబంధుభి శ్రోత్రియముఖ్యవర్గైః
దారైశ్చ పుత్రైరథవాప్యశిష్యైః
కృతస్స్వయం పాకవదేవ భూయాత్ ॥ ॥౧౮-౮॥

సామాన్యముగా పతిమానవుడును స్వయముగా వంటచేసుకుని భుజింపవలెను. ఆయినప్పటికిన్ని తనబంధువులు శ్రోత్రియులు ముఖ్యవర్గము భార్య పుత్రుడు తనయొక్క శిష్యులు విరిచేచేయబడిన వంట తను స్వయముగ చేసుకొన్నట్లే అగును.

శ్లో॥ వాషండదీనశ్వపచాల్పరుగ్ణాం
దృష్టిర్నిషిద్ధా నిషుసే నగాశాం।
మాతా పితృస్వీయ ఎధూపియాణాం
సూదస్య వైద్యస్య చ దృష్టిః ॥ ॥౧౮-౯॥

భోజనకాలమందు నపుంసకులు, దీనులు, అకొన్నవారు, నీచులు రోగముగలవారు వీరలయొక్క దృష్టి దోషభూయిష్టమైనది తల్లి తండ్రి తనభార్య స్నేహితులు, వంటవాడు, వైద్యుడు వీరలయొక్క దృష్టి దోషరహితమయినది

శ్లో॥ నోచ్ఛిష్టశంకా మధుపర్క సోమ
ఫలేక్షుతాంబూలపరిగ్రహేషు।
భుక్త్యంతధౌతాంగులినంయుతాజ్యే
బాలేషు వృద్ధేషు హవిర్ముఖేషు॥ ॥౧౮-౧౦॥

వివాహకాలమున చేయబడు మధుపర్కప్రాశన (పెరుగు మొదలయినవి) సోమపానము, ఫలములు, చెరకుకర్రలు తాంబూలము, భోజనముచేసి చేతిని కడుగుకొనినతరువాత చేతిని దిగబడిన చమురు, బాలురు, కృష్ణులు హవిస్సు (హోమమునిమిత్తముకండిన అన్నము మొదలయినవి) వీటికి యెంగిలిలేదు ॥౧౪౩॥

శ్లో॥ తస్మా త్కుంభశతం జలం పరిహారే త్కూపాదిదోషె తదా
దద్యా త్తత్రి చ పంచగవ్య మసకృత్ప్రీరం చ సర్పిఃపచేత్।
ప్రోక్ష్య తౌమకటాది తూలమలినే సంశోధయే దాతపే
హస్తోచ్ఛిష్టజలం పదంబుపతనా ద్దంశీషు స్పృశ్యతా ॥౧౪౪॥

నూతులు చెరువులు మొదలయినవి అపవిత్రితనొందినప్పుడు అట్టివాటినుండి నూరుకడవలజలములు ఎత్తి పారబోసి శేషించిన నీరుగల కూపాదులయందు పంచగవ్యమును చల్లవలెను. (గోమహిమవద్ద యీపంచగవ్యము చెప్పబడినది) పాలు నెయ్యి కాచుటచేతను పట్టుబట్టలు చాపలు మొదలయినవి దూది నీళ్ళుచల్లి ఎండవేయుటవల్లను ఎంగిలిచెయ్యి కడిగినదగ్గిర కాళ్ళుకడుగుకొనుటచేతను శుద్ధియగుచున్నది. యీగలు మొదలయినవి ఒకరినుండి ఒకరికి ఎంగిలితాకించినను అపవిత్రపదార్థములను స్పృశించి పవిత్రపదార్థములను స్పృశించినను దోషములేదు. ॥౧౪౬॥

శ్లో॥ మలస్య మూత్రస్య విసర్జనే స్త్రీ
సంగే ఋతుస్త్రీశ్వపచోక్తికాలే।
క్షౌరే శవోద్వాహవిధా గతౌచ
వినిర్ణిక్తస్యనిశం నివీతీ॥ ॥౧౪౭॥

మలమూత్రములను విడిచిపెట్టునప్పుడు సంభోగకాలమందు రజస్వలాస్త్రీలతోను చండాలురతోను సంభాషించునప్పుడు క్షౌరకాలమందు శవమును మోయునప్పుడు తోడనడచుచున్నప్పుడు యీయెనిమిదిసమయందు ఎల్లప్పుడు నివీతి (దండ్యములు పేరుగా ఉంచుకొనుట) చెప్పబడినది ॥౧౪౭॥

శ్లో॥ చండాలసూతికాత్రైయీపతితేభ్యో యథాక్రమం
ఏకం, ద్వే,త్రీణి, చత్వారి యుగాన్యుత్సృజ్యసంచరేత్ ॥౧౪౮॥

చండాలురు, సూతికాస్త్రీలు బహిష్టయినస్త్రీలు పతితులు (కులముచెడినవారు) వీరికి క్రమముగా 1-2-3-4 బండికాడులు దూరములువిడిచి సంచరించవలెను.

శ్లో॥ షడ్రాత్రా న్యవ్రతఘ్నాని గురోర్వచన మౌషధమ్।
బ్రాహ్మణస్యచ కామాయ కందమూలం జలం పయః ॥౧౮౪॥

గురువాక్యాచరణము, ఔషధము, బ్రాహ్మణునియొక్క-కర్మసంపూర్తి కందమూలములు ఉదకము పాలు వీటిని సేవించుటవల్ల యేవ్రతమునకున్ను భంగము కలుగజేయరు ॥౧౮౫॥

శ్లో॥ అజ్ఞాతం శుచి సర్వమాపణిగతం భైక్షం గుడం మాక్షికం
శృంగం చర్మ పతత్రిఖండితఫలం కారోః కరం స్త్రీముఖమ్।
దంతస్థాః పృషత శ్చ వేదవిదుషా మాచామలేశాశ్నుభా
శ్నాయ్యా వక్త్రవధూక మండలుసుతా స్వీయాశ్చ మేధ్యాస్సదా॥

అపవిత్రమయినట్టి మనకు తెలియనిది (మనముచూచేసరికి పవిత్రముగా నున్నట్టి) పణితవస్తువయు బజారునందు (గుణాణమందు) ఉన్నదియు, మధూకాన్నము, బెల్లము తేనె, గారగేదికొమ్ము కృష్ణాజినము చిలకకొట్టినపండు కంసాలియొక్క-ముంజెయ్యి స్త్రీముఖము కేరోచ్ఛారణచేయునప్పుడు నోటనుండివెడలు తుంపరలు ఆచమనముచేయునప్పుడు చెదరెడునీళ్ళు పక్క-ఒట్ట భార్య కిమండలము కుమారుడు వీరు ఎల్లప్పుడు పవిత్రకులవారు. ॥౧౮౬॥

శ్లో॥ యజ్జలేన దివా పక్వం యత్పక్వం తుషయా సహా।
తత్సర్వం ఫలనజ్జేయం శేలాట్వంబుసితాదయుః ॥౧౮౭॥

ఉదకముతో ఉడకనిది, (కాల్చబడిన కందమూలాదులు) పొట్టుతోకూడా ఉడికినవి (ఆటుపులు) యీమొదలయినవిన్ని, పచ్చికాయలలోని నీరు, పంచదార మొదలయినవి ఫలములతో సమానము ॥౧౮౭॥

శ్లో॥ స్యా చ్చంచలం చిత్త మసత్యచారిణాం
తచ్చింతచాంచల్య మనాయు రాస్పదమ్।
తద్ధర్మసంస్థాపితసత్యవర్తనం
సౌఖ్యాధికారోగ్యచిరాయు రాస్పదమ్॥ ॥౧౮౮॥

అసత్యవాదులయొక్కయు, అసత్యప్రవర్తకులయొక్కయు, మనస్సు ఎల్లప్పుడున్ను చంచలముగా నుండును. అచిత్తచాంచల్యము అయుర్దాయమును హరించును గాన ధర్మనిర్మీతమయిన సత్యప్రవర్తనము సౌఖ్యమునకు, ఆరోగ్యమునకు, దీర్ఘాయుర్దాయమునకును అస్పదమగుచున్నది. ॥౧౮౮॥

శ్లో॥ పత్యుస్స్వకృత్యేషు కరోతిమాయాం
సానవ్యబాధా యది సత్యసంధః ।
సైవాన్యబాధా కృతసత్యసంధ
స్తదేవ సత్యానృత తారతమ్యమ్ ॥౧౯3॥

పతివాడును తనయొక్క కృత్యమును నెరవేర్చుకొనుటలో కొంత మాయను కల్పనచేసిన అట్టిమాయ ఇతరులకు బాధకరము కానిచో సత్యసంధుడేయగును అమాయ ఇతరులకు బాధకరమైనచో అసత్యవర్తనము కలవాడగును, ఇదియే సత్యమునకునకును అనృతమునకున్న గల తారతమ్యము. ॥౧౯3॥

శ్లో॥ జరా భవేద్దూరపరిశ్రమేణ
మార్గప్రయాణేన సదా నరాణాం ।
తస్మా న్న గచ్ఛే దతిదూరమార్గం
వినైవ శేష్వ చ్ఛకటాదికంచ ॥ ॥౧౯౪॥

దూరము నడచుట చేతను మార్గాయాసముచేతను ముదిమి కలుగుచున్నది గాన బండియొదలయిన వాహనాది పరికరములు లేక దూరము పెళ్ళరాదు. ॥౧౯౪॥

శ్లో॥ ధార్యాణి వస్త్రా ణ్యతినిర్మలాని
శుచిప్రదేశేషు ప్రవాసితవ్యం ।
విలేపయేద్వాసిత వస్తుభిస్స్వ
దేహం శిరోజా నపి సర్వదైవ ॥౧౯౫॥

పరిశుభ్రములయిన వస్త్రములనుధరింపవలెను నిర్మలపయినప్రదేశములయందు నివసింపవలెను. పరిమళద్రవ్యములచే దేహమునకును శిరోజములకును లేపనము చేసుకొనవలయును ॥౧౯౫॥

శ్లో॥ పక్షేచ పక్షే క్షురకర్మ తైలా
భ్యంగంచ వారే నియమేన కుర్యాత్ ।
న చర్మ రోగా ప్రభవంతి జాతు
శ్రోత్రేంద్రియ స్యాధిక సౌమ్యతా స్యాత్ ॥ ॥౧౯౬॥

పక్షమున కొకసారి క్షురకర్మ వారమున కొకసారి అభ్యంగనముచేయవలెను. ఇందువలన చర్మరోగములు పుట్టవు శ్రోత్రేంద్రియమునకు సౌఖ్యముకలుగును.

శ్లో॥ తైలాభ్యంగా త్తాప మర్కే కుజేంతం
జీవే నిస్వం భార్గవే స్యాద్విపత్తిః।
సోమే కాంతీ రౌహిణేయే సుసంప
త్సామ్రాజ్యశ్రీ ర్మందవారేణ రాణామ్॥ ॥౧౯౭॥

ఆభ్యంగనముచేయుటకు ఆదివారము తాపమును, మంగళవారము మృతిని, గురువారము దరిద్రిమును, శుక్రవారము విపత్తును, సోమవారము కాంతిని, బుధవారము సంపదను, శనివారము అఖండసామ్రాజ్యవైభవమును కలుగజేయును.

శ్లో॥ వాంతిక్రియా మ ప్యయనేన కుర్యా
న్మాసద్వయే నైవ విరేచనాని।
మాసేన నశ్యం త్రిదినైశ్చసంగం
వామేన శయ్యా శయనం పురస్తాత్॥ ॥౧౯౮॥

ఆరుమాసములకొకసారి వాంతిక్రియ, రెండుమాసములకొకసారి విరేచనసాధనము మాసమునకొకసారి నశ్యకర్మ మూడురోజులకొకసారి సంభోగము ప్రతిరోజూనా పరుండునప్పుడు ముందుగా ఎడమపక్కనుపరుండుట ఆచరింపతగినవైయున్నవి. ॥౧౯౮॥

శ్లో॥ దదాతి నిద్రా స్వశరీరపుష్టిం
ఉత్సాహశక్తిం జరరాగ్నివృద్ధిమ్।
ఆహారజీర్ణం నిజధాతుశక్తిం
మనోవికాసం మృదుదేహకాంతిమ్॥ ॥౧౯౯॥

నిద్రాబలన శరీరమునకు బలమును ఉత్సాహమును జరరవృద్ధియు ఆహారము జీర్ణమగుటయు ధాతువులకు సత్తువకలుగుటయు మనోవికాసమును దేహకాంతియు కలుగుచున్నవి ॥౧౯౯॥

శ్లో॥ ఆరోగ్యయుక్తస్తు సుఖేనభుఙ్క్తే
నిద్రాత్యజానన్నపి చన్యదేహమ్।
నారోగ్యతో న్యత్సుఖమస్తికించి
త్తస్మాత్సమన్వేష్టవ్యమాసాధుసాసితవ్యమ్॥ ॥౨౦౦॥

ఆరోగ్యవంతుడు సుఖముగా భుజంపుచున్నాడు. సుఖముగా నిద్రించుచున్నాడు. గాన ఆరోగ్యముకంటె ఇతరమయినసుఖము ఇంకొకటిలేదు. సర్వజనుల చేను ఆరోగ్యమే సంపాదించుకోతగినవైయున్నది. ॥౨౦౦॥

శ్లో॥ దివాకృతవ్యాపకదోషశాంత్యై
తద్వ్యాపకాంతే ముహురిష్టదైవమ్।
దుస్వప్నశాంత్యై శయనస్యపూర్వం
ధ్యాయేదనిద్రాస్థితికాలమేవ॥ ॥౨౦౧॥

ప్రతిమానవుడు తాను పగటిభాగమందుచేసిన జీవితవ్యాపారమునందు సంపాప్తములయినదోషములు ఉపశమించుటకై అయావ్యాపారమును ముగించుకొని నపిమ్మట దుస్వప్నములు రాకుండగలందులకు నిద్రవచ్చేవరకు తన యిష్టదైవమును ధ్యానము చేసుకొనుచుండవలెను. ॥౨౦౧॥

శ్లో॥ యః కాల మిత్థం నయతి ప్రవీణః
కరస్థ ఏవాస్య సుఖోపలంభః।
చికిత్సక స్యోపకృతిస్తు తస్య
నాస్త్యేవ ధర్మాచరణా దజస్రమ్॥ ॥౨౦౨॥

ఏమానవుడు తనజీవితమును యీప్రకారముగా గడుపుకొనుచుండునో ఆమానవునకు సుఖము ఆరచేతియు దిమిడియుండును. పూర్వోక్తములయిన ధర్మముల నాచరించినవానికి చికిత్సకుని అవసరము యెన్నడును ఉండదు. (అనగా జీవితకాలము ఆరోగ్యముగానే ఉండుననుట) ॥౨౦౨॥

—♦ సర్వరోగకర్మవిపాకం ♦—

శ్లో॥ దేవబ్రాహ్మణవైభవాపహరణా త్పాండుర్జ్వరో వా గురు
ద్వేషా ద్గుల్మ మపస్మృతి ర్గురుపరస్త్రీసంగమా దశ్మరీ।
చండాలీగమనా త్ప్రమేహ మథవా తుద్రోగవిద్విజఘ్నాత్క్షయ
శ్శ్యాలా గోద్విజసంగమేన వధయూ దత్తాపహారాదపి॥ ॥౨౦౩॥

దేవతలయొక్కయు బ్రాహ్మణులయొక్కయు ద్రవ్యమును అపహరించుటచేపాండువుగాని జ్వరముగాని గురుద్వేషముచే గుల్మరోగముగాని అపస్మారముగాని గురుభార్య పరస్త్రీలసంగమముచే అశ్మరీరోగము చండాలీసంగమముచే ప్రమేహముగాని తుదరోగములు గాని బ్రహ్మహత్యవలన క్షయ గోవు బ్రాహ్మణస్త్రీ వీరసంగమముచే గాని వీరి వధచే గాని లేక యిచ్చినదానమును తిరిగి అపహరించుటచేగాని కుష్ఠరోగమును సంపాప్తమగుచున్నది.

శ్లో॥ దారోత్సర్జనయా గ్రహణ్యధిపతి ర్దోషేణ వాత స్సురా
పానా త్పిత్త మనర్థవిత్తహరణా చ్ఛ్లేష్మాకృతఘ్నాదితః ।
పుంస్పిణ్యా గమనా ద్ధృదగ్ని విషదా దామానిల శ్లీపదం
గోత్రస్త్రీగమనా ద్భగందరమపి వ్యర్థాలపాత్కుష్ఠతా ॥ ౨౦౪॥

పతిత్రితయము భార్యను విడినాడుటచే గ్రహణీరోగము అధికారిని మోసవు చ్చుటచే వాతరోగము, సురాపానముచే పిత్తరోగము, దరిద్రుల ధనమును అపహరించుటచేతనున్ను ఇతరులబల్ల పొందినమేలును మరచుటబల్లనున్ను శ్లేష్మరోగమున్ను బహిష్టయిన (ముట్టయిన) స్త్రీలతో భోగించుటబలన హృద్రోగమున్ను, అగ్నిపరీక్ష విషపరీక్షలచే అమవాతమున్ను స్వగోత్రస్త్రీని భోగించుటబలన శ్లీపద వ్యాధి (బోద) గాని భగంధరవ్యాధి గాని వ్యర్థమయిన లేక (కారణమయిన) సంభాషణముబల్ల కుష్టురోగమున్ను సంపాప్తమగుచున్నవి, ॥ ౨౦౫॥

శ్లో॥ హిక్కా నిత్యజపాగ్నిహోత్రవిరహా చ్ఛ్వాపాదినాశా దుదా
వర్తం దాహ మదాహతః కృపణతా జీర్ణం స్వకర్మా సృతేః।
ఉన్మాదం వమనం కదన్నవితరా చ్ఛూహ్యం రుజా సంభవం
రుగ్ణాం కర్మవిపాక మప్యనుదితం జారత్వ చౌర్యాదిభిః ॥ ౨౦౬॥

పరిత్రిరోజుపా చేయబలసిన షట్కర్మపరిత్యాగము అగ్నిహోత్రపరిత్యాగము వీటిబలన హిక్క నూతులు చెరువులు మొదలయినవాటిని పాడుచేయుటచే ఉదావర్తము దాహనిష్ప్రకాపోవుటచే తృష్ణ లోభత్వముచే అజీర్ణము స్వకర్మత్యాగముచే ఉన్మాదము పురుగులు పట్టినట్టి గాని పాసిపోయినట్టి గాని కుక్కలు కాకులు మొదలయిన వాటిచే ముట్టబడినట్టి గాని అన్నాదులను ఇతరులకు పెట్టుటచే వాంతి సంపాప్తములు అగుచున్నవి. మరియు ఇందు చేర్చనబడని జారత్వ చౌరత్వాది దోషములచే సంపాప్తములు కాతగిన వివిధ వ్యాధులు ఊహ్యంబులు ॥ ౨౦౭॥

—♦స్వ ల్ప యు ర్ల క్ష ణ ము లు.♦—

శ్లో॥ రాత్రౌ దాహో భవతి చ దివా జాయతే శీతలత్వం
కంఠే శ్లేష్మా పిరసవదనః కుంకుమాకారనేత్రే।
కృష్ణా జిహ్వా వహతిచ సదా స్థూల నూత్నాచ నాడీ
తద్భేషజ్యం మనుజవితతే రామ రామేతి నామ ॥ ౨౦౮॥

రాత్రి భాగములయందు దాహము పగటి భాగములయందు శీతలము కంఠమందు శ్లేష్మము ముఖకళ మారిపోవుట కండ్లు ఎఱ్ఱబడుట నాలుక నల్లఁబడుట నాడి ఒకానొకప్పుడు లావుగాను, ఒకానొకప్పుడు సన్నముగాను నడచుట యిట్టి లక్షణములుగల రోగికి రామ నామ స్మరణకంటె ఔషధ మింకొకటి లేదు. (అనగా అసాధ్యరోగముల యందు భగవన్నామస్మరణమే కర్తవ్య మనుట.) ॥-౨౦౬॥

శ్లో॥ ఘుష్కాస్య శ్శ్యామ కోష్ఠో ప్యసితరదతతి శ్శీతనాసాపిదేశ
శ్శోణాక్ష్యశ్చైక నేత్రో లులితపదకర శ్శోణితక్షీవితత్వయుక్తః।
శీతస్వాసో ధ్వక్ష్ణ శ్శ్వసనసముదయ శ్శీతగాత్రప్రకంప
స్సోద్వేగో నిష్ప్రపంచః ప్రభవతి మనుజస్సర్వదా మృత్యుకాలే॥

నోరెండుట పెదవులు దింతములు నలుపెక్కుట ముక్కుదగ్గిర (శ్వాస) చల్లబడుట ఒకకన్ను మూయబడియు ఒకకన్ను తెరవబడియు యుండుట, కాళ్ళు చేతులును పట్టువడలినట్లుండుట చెవులు వేలబడుట శ్వాస చల్లగాగాని వెచ్చగాగాని వచ్చుట అయాసము శరీరి మెత్తి కుదవేయుట భయోత్పాతము కలుగుట, కర్తవ్యాకర్తవ్యజ్ఞానము లేకుండుట యిట్టిలక్షణములుగల రోగికి మరణమాసన్నమయినదని తెలియవలయును ॥-౨౦౭॥

శ్లో॥ స్వేదో లలాటే హృ ధవే న్నరస్య
సీతార్ది తస్యాపి సుపిచ్ఛిలస్య।
కంఠస్థితం శ్లేష్మకృతప్రయత్నై
ర్బహిర్న యా త్యంతరపి ప్రియే త్సః॥ ॥౨౦౮॥

ఏరోగికి శరీరము చల్లబడి ముఖమున చమటయు దేహమున జిగటయు ఎన్ని విధములచికిత్సచేసినను కంఠగతమయిన శ్లేష్మము పయికిగాని కిందికిగాని కదలక యుండునో అట్టిరోగి తీవ్రకాలమున మృతినొందును. ॥-౨౦౯

శ్లో॥ ఏకం కాదక్షిం చ భుగ్నం వికసిత మపరం మీలితం యస్యచక్షు
స్తారా వా యస్య పశ్యే న్న కిమపి కుటిలం చోర్ధ్వగం
యస్య వా స్యాత్।
కాదక్షిం యఃపిధత్తేవా భ్రియుయుతమథవా కంపయుక్తార
కోవా
దృష్టి ర్యస్యాతిసాధ్యానభవతి మనుజోరోగయుక్తః కదాచిత్

రోగికి ఒక్కసారిమాత్రము తెరచికొనియుండి భయంకరముగాను వికారముగాను వంకరగాను చూచుచు రెండవకన్ను మూతపడి ఒకవేళ తెరచినయడల నల్లగుడ్డుకనపడకపోయినను మరియు వంకరగాను పైకి ఈడ్చినట్లున్ను భయంకరముగాను నల్లగుడ్డునకు రణుపుకలిగియు చూచినయడల అట్టిరోగము అసాధ్యమయినదని తెలియవలయును. ॥౨౦౯॥

శ్లో॥ కూర్పభూయుగనాసికాగ్రిరసనావక్త్రస్థలావర్ణనం
ప్రాకోపస్య కృశాజ్ఞతా శ్రుతిరనా శక్తి ర్నిశాశాశనే।
వ్యాహారశ్వివణాత్మమత్వ ముభయోస్థానంబనాస్పందనే
పక్ష్మస్తృవిజృంభణే తనురుహావ్యపచ్యుతి స్యా న్మృతిః॥౨౧౦॥

కనుబొమ్మలమధ్యపదేశము కనుబొమ్మలు నాసికాగ్రము నాలుక ఇవికను పించకపోయినను ముంచేయి ఎక్కడలాగునున్నదో ఎక్కడ సన్నముగనున్నదో తెలియకపోవుట చెవులుమూసుకొనినచో హోరు వినబడకుండుట, భోజనమందు (ఆయిష్టము) అపేక్షలేకుండుట (ఏవగింపు) ఎదటివారుచెప్పినమాట వినుటయందు ఆయిష్టము ఊర్ధ్వాధరోష్ఠములు రెండిటియొక్కయు వ్రేలాడుటగాని చలించుట కనురెప్పలు లోనికిడ్చుకొనిపోవుట లేక విస్తరింపునొందుట రోమకూపములనుండి రక్తముస్రవించుట వీటివలన మరణమాసన్నమయినదని తెలియవలెను. ॥౨౧౦॥

శ్లో॥ బద్ధం శ్యామం నితాంతం మరుతి సకుపితే పిత్తకోపేతుపీతం
పానీయాభం సఫేనం కఫరుషిచ మలం నాచరి పాండువర్ణమ్।
రక్తే వృద్ధే స రక్తం జలనిభమధతద్వంద్వకోపే ద్విలింగం
సర్వే ర్దోషై స్సరోషై ర్భవతి కిలమలం రోగిణ స్సర్వలింగమ్

మలము వాతప్రకోపమున నల్లగాను పిత్తప్రకోపమున పచ్చగాను, కఫప్రకోపమున నీటివలెను నురుగుతోను గట్టిగాను తెల్లగాను రక్తప్రకోపమున రక్తవర్ణముకలిగి నీటితో సమానముగాను ద్వంద్వప్రకోపమున ద్వంద్వచిహ్నములు కలిగియు త్రిదోషప్రకోపమున సర్వచిహ్నములు కలిగియు ఉండును. ॥౨౧౧॥

శ్లో॥ దుర్గంధశ్యామవర్ణం మలమురుణనిభం పాండురాభంవిచిత్రం
మాంసాంభ మేచకం తత్ప్రభవతి మరణాయైవ రోగాన్వితస్య।
విస్రం శైథిల్యయుక్తం ముహు రతినిపత త్యస్య దజీర్ణాచ్చవర్చో
దిఙ్మోత్థం చైతదేవం నిగదిత మగదై ర్లక్షణం వర్చసోఽపి॥

మలము దుర్గంధముగాను, నల్లగాను, కొంచము ఎర్రగాను, లేక తెల్లగాను, అనేకరకములయిన రంగులు కలిగిగాను. మాంసముపలెను, బూడిదపలెను ఉన్నచో ఆట్టివాడు జీవింపడు అజీర్ణమునందు మలము పెంటికలుగాను శిథిలముగాను అనేక పార్శ్లగాను అగును. ॥౨౧౨॥

♦ దీర్ఘాయుర్లక్షణములు ♦

శ్లో॥ సౌమ్యా దృష్టి ర్వదతి విమలం హాస్తపాదా సదోష్ణా
స్వల్పో దాహస్సురసవదనః కోమలా యస్య జిహ్వా।
నాసా శ్వాసో వహతి సరళం స్వేదహీనో జ్వరో సౌ
సాధ్యో రోగీ భవతి నియతం వైద్యభైషజ్యయోగ్యః॥ ॥౨౧3॥

నిర్మలమయినదృష్టి మంచిమాటలు కాళ్ళు చేతులు వేడిగానుండుట స్వల్ప దాహము ముఖము కళగలిగియుండుట నాలుకకు రుచి తెలియుట శ్వాసలు సరళముగానడచుట చమటపట్టకుండా జ్వరముపచ్చుట యీలక్షణములుగలరోగి చికిత్సచేయుటకు తగినవాడు. ॥౨౧3॥

శ్లో॥ దేహే లఘుత్వాన్నిమగతక్లమమోహతాపాః
పాకో ముఖే కిరణసాప్టవ మవ్యధత్వమ్!
స్వేదః తృతం ప్రకృతియోగ మనోన్నలిప్సా
కండూశ్చేమూర్ధ్ని విగతజ్వరలక్షణాని॥ ॥౨౧౪॥

దేహము చులకనగానుండుట, శ్రమ, మోహము, తాపము ఇవిలేకుండుట ముఖము వికాసముగానుండుట, దేహము తేలికగానుండుట యేవిధమయినబాధలులేక చమటపట్టుట తుమ్ములపచ్చుట మనస్సు యథాస్థితిగానుండుట అన్నముయందభిలాష తలయందు దురద యీలక్షణములు కలిగినచో జ్వరము మళ్ళినట్లు తెలియనగును.

శ్లో॥ యస్య నిద్రా సుఖేన స్యా త్శరీరం సోద్యమం భవేత్।
ఇంద్రియాణి ప్రసన్నాని సరోగీ నైవ నశ్యతి॥ ॥౨౧౫॥

సుఖముగా నిద్రపట్టుట పనులయందాసక్తి కరచరణాద్యంగములు పటుత్వముకలిగియుండుట యిట్టిలక్షణములుగలరోగి తప్పక జీవించును ॥౨౧౫॥

♦ మూత్రపరీక్ష ♦

శ్లో॥ మంజిష్ఠాభం ధూమ్రవర్ణం చ నీలం
స్నిగ్ధం మూత్రం వారితుల్యం చ సీతమ్!
జ్ఞాత్వాచిత్తే బుద్ధిమాన్మానుషాణాం
కుర్యా త్తత్వం భేషజం రోగిణాం చ॥ ॥౨౧౬॥

మూత్రము మంజిష్టరంగు (ఎర్రరంగు) కలిగియు పొగరంగు గలికియు చిక్కగానుకలిగియు నీటివలెను చల్లగానుండునట్టి యడల ఆట్టిరోగికి చికిత్సచేయవలెను

శ్లో॥ నీలం చ రూక్షం కుపితే చ వాయౌ
పీతారుణం తైలసమంచ పిత్తే।
స్నిగ్ధం కఫే పల్వలవారితుల్యం
స్నిగ్ధోష్ణరక్తం రుధిరప్రకోపే॥ ॥౨౧౭॥

రోగియొక్క-మూత్రము వాతప్రకోపమువల్ల నల్లగాను, పిత్తప్రకోపమున పచ్చగాను యరుగాను నూనెవలెను కఫప్రకోపమున బంకగాను బురదవలెను రక్తప్రకోపమున పెచ్చగాను బంకగాను ఎరుగాన ఉండును. ॥౨౧౭॥

శ్లో॥ పిత్తానిలే ధూమ్రజలాభ ముష్ణం
శ్వేతం మరుచ్ఛ్లేష్మణి బుద్బుదాభమ్।
సశ్లేష్మపిత్తే కలుషం సరక్తం
జీర్ణజ్వరేసృక్కృదృశంచ పీతమ్॥ ॥౨౧౮॥

పిత్తవాతప్రకోపమున పొగరంగుగనీళ్ళవలెను పెచ్చుగాను బంతకఫప్రకోపమున నురుగుగాను కఫపిత్తప్రకోపమున రక్తవర్ణముకలిగియు జీర్ణజ్వరమున ఎరుపు పసుపు రంగుగను ఉండును. ॥౨౧౮॥

—♦తైల బిందు లక్షణం—

శ్లో॥ వికాసిచే త్తైల మథాసుమూత్రే
సాధ్య స్సరోగో నవికాసితం చేత్।
స్యా త్కష్టసాధ్యో యదిమగ్న మేవా౨
సాధ్య శ్చికిత్సాం ప్రతివైద్యకస్య ॥ ॥౨౧౯॥

మూత్రమున విడిచిపెట్టబడిన తైలబిందువ బాగుగావికసించినయడల ఆరోగము సాధ్యమనియు వికసించనియడల కష్టసాధ్యమనియు ములిగినయడల అసాధ్యమనియు తెలియనగును. ॥౨౧౯॥

శ్లో॥ పూర్వ ప్రత్యగాశా సరణాత్సుసాధ్యం
యామ్యప్రసారా దగదేనసాధ్యం।
ఉదక్ప్రసారా త్వరిపక్వరుక్ష్యం
విదిక్ప్రసారా న్మరణం చ విందాత్ ॥ ॥౨౨౦॥

మూత్రమున విడువబడిన తైలబిందువ పూర్వదిక్కు-నకు గాని పశ్చిమదిక్కు-నకు గాని వ్యాపించినయెడల దానంతట ఆదియే సుఖముకలుగుననియు దక్షిణదిక్కు-నకువ్యాపించినయెడల ఔషధసేవచే సుఖముకలుగుననియు ఉత్తరదిక్కు-నకు వ్యాపించినయెడల రోగము రహితమయినదనియు విదిక్కు-లకు వ్యాపించినయడల మరణము కలుగుననియు తెలియనగును. ॥౨౨౦॥

ఇతి చికిత్సాగదసంగ్రహాఖ్యే శ్రీ సోమయాజిసత్పథే
(నత్పళ పరికర నైషు)
పరిభాషా పరికరణమ్. శ్రీ శ్రీ శ్రీ.

శ్రీగణేశాయ నమః

చిత్రాగదసంగ్రహాఖ్యే
సోమయాజిసత్పథే
శరీర ప్రకరణమ్

శ్లో॥ భవంతి సర్వాణి జగంతి యస్మా
త్పునర్వినీయంతి జగంతియస్మిన్।
త మక్షరం శాశ్వత మేవ వందే
సవిూరమూర్ధ్నైకవిరాజమానమ్॥ ॥౧॥

సమస్తలోకములు యెవరివలన పుట్టి తిరుగ యెవనియందు లీనమగుచున్నవో శాశ్వతుండును కేవల వాయుమార్గసంచారియునగు అట్టిపరమాత్మకు నమస్కరించుచున్నాను.

శ్లో॥ అనుక్షణం పాణినిగణావనాయు
ర్వేదస్సమస్తోపి శరీరముఖ్యః।
దేహ స్థికిశాస్త్రాతయైవ యస్మా
త్పురా తదుత్పత్తి ముదాహరామః॥ ॥౨॥

ప్రతిక్షణము పాణినికోటిని సగక్షించు వైద్యశాస్త్రమంతయు శరీరముపై న ఆధారపడియున్నది. అశరీరము అనేకవిధములైన రోగములకు మూలాధారమగుటచే ముందుగా శరీరోత్పత్తినిగురించి ఉదహరింపుచున్నాను ॥౨॥

శరీరభాగములు

శ్లో॥ త్రేధా విభాజ్యం సృశరీరమాద్యం
శిర స్తథా గ్రీవగుదం ద్వితీయమ్।
హస్తౌ చ పాదౌ తదను తృతీయం
నత్యంతి భాగా స్త్రితయే క్రమేణ॥ ॥3॥

మనుష్యశరీరమును మూడుభాగములుగా విభాగింపవచ్చును. అందు మొదటి భాగము తల, రెండవభాగము మొండెము, మూడవభాగము కాళ్ళు చేతులు వీటి యందలిభాగములు క్రమముగా చెప్పబడుచున్నవి.

—♦ శిరస్సు ♦—

శ్లో॥ ధీమూలమస్మిన్ మముతత్శీర్షే
స్థితం ద్విభాగా స్థ ఇమో త్తమాంగే।
ఆద్యం కపాలం వలయాకృతీకం
పేటీవ దష్టాస్థివినిర్మితంసత్॥ ॥౪॥

బుద్ధికి కారణమయిన మెదడు తలలోపలనున్నది. యీతలయందు రెండుభాగములుగలవు. అందు మొదటిది కపాలము (పుర్ర) ఇది యెనిమిది యెముకలచే నిర్మింపబడి గుండ్రనిఆకారముగలిగి పెట్టివలెనున్నది. ॥౪॥

శ్లో॥ అస్థీని తాని కృకచస్థదంత
న్యూతాని వానోన్యసమన్వితాని।
తత్సంధయః పోతకపోలభాగే
పశ్యంతి తేఽమీ కృమశః ఖిలా స్స్యుః॥ ॥౫॥

ముందుచెప్పబడిన ఎముకలు యెనిమిదిన్ని అంపపుపండ్లవంటి పండ్లుకలిగి ఒకదానిలో ఒకటి ఇమిడియున్నవి యీఅతుకులు పసిబిడ్డలతలలో కనబడుచున్నవి. పెద్దవారయినకొలది యీఅతుకులు కానరావు ॥౫॥

శ్లో॥ ద్వితీయభాగం ముఖమేవశీర్ష్ణ
శ్చతుర్దశాస్థీని ముఖోర్ధ్వభాగే।
షట్సంఖ్యయా ద్వాదశపార్శ్వగాని
కపాలభాగం చుబుకాస్థిచైకమ్॥ ॥౬॥

తలయందలి రెండవభాగము ముఖము. యీముఖమునయొక్క పైభాగమందు ఒకొక్కపక్కకు ఆరుచొప్పున పన్నెండుయెముకలు ఉన్నవి. గడ్డమంతయు ఒకయెముకగా ఉన్నది. ॥౬॥

శ్లో॥ చతుర్దశాస్థి స్వధనూస్థి చైకం
చల త్యజస్రం శివణాంత సూతమ్।
దంతా స్సుంతా దధరోర్ధ్వతాల్వో
శ్శరీరసంరక్షకభక్షణార్థాః॥ ॥౭॥

పెట్టెగానున్న మొదటిదియగు కపాలభాగమునందలి అడుగుయెముక ఒకటి ఇరుపార్శ్వములయందును పైదవడలకు సంబంధించిన యెముకలు పన్నెండు. గడ్డము గానున్నయెముక ఒకటి ఇవన్నియుకలసి పద్ధానుగు పీటిలో ఇరుపక్కలాయుండు చెవులదగ్గిర అమర్పబడి గడ్డపుటెముకమాత్రము కదలికగలిగియున్నది. దొడలకు కిందిభాగమందును పైభాగమందును శరీరసంరక్షణకు కావలసిన పదార్థభక్షణమునకు తగినపండ్లు ఇమిడియున్నవి. ॥౭॥

—♦ మొండెం ♦—

శ్లో॥ త్రయోత్తరత్రింశ దియం కశేరు
ర్మాలేవ తతోర్ధ్వగతా న్యణూని।
ఏకత్రి తాని గధితాని చే తున్య
రేకాస్థివ న్మధ్యబిలాన్వితాని॥ ॥౮॥

వెన్నెముక ముప్పదిమూడు పూసయెముకలచే దండగా నిర్మింపబడినది. యీ వెన్నెముకదండయందు పైపూసలు క్రమముగా చిన్నవి మధ్యభాగమున రంధ్రములుగల ఈపూసయెముకలు ఒకదండగానిర్మింపబడినవో వక్క ఎముకవలెనుండును

శ్లో॥ కశేరుకాయా ముపరిస్థితాని
సప్తాల్పకుల్యాని శిరోధిరాసన్।
శిరో వహాత్యేష శిరోధిరస్యా
ధస్తా స్థినతో ద్వాదశకుల్యసంఘః॥ ॥౯॥

వెన్నెములలో పైభాగమందున్న ఏడుపూసలు మెడ అని చెప్పబడుచున్నది. ఇది తలను మోయుచున్నది. ఈమెడకు కిందిభాగమున పన్నెండుపూసలు ఉన్నవి.

శ్లో॥ తద్ద్వాదశాస్థీని చ పార్శ్వకుల్యై
స్సంబంధ మాపాద్య వహంతి కాయమ్।
ఊర్ధ్వోర్ధ్వబద్ధాని నహంతి మధ్యం
పంచాల్పకుల్యా న్యధమస్థితాని॥ ॥౧౦॥

పైనిచెప్పబడిన పన్నెండుపూసలున్ను పక్కయెముకలతో సంబంధముకలిగి శరీరమును మోయుచున్నవి. (అనగా నిలబెట్టుచున్నవి) వీటికి కిందభాగమందున్న అయిదుపూసలు నడ్డి అని చెప్పబడుచున్నవి. ॥౧౦॥

శ్లో॥ శిశౌ పరివృద్ధే సతి మధ్యమూధః
కుల్యాని పంచైక విధాస్థి భూయాత్।
త్రికం తదేవాస్యతురీయకుల్య
చతుష్టయం చైకవిధాస్థి సాగ్రమ్॥ ॥౧౧॥

పిల్లలు పెద్దవారయినప్పుడు నడుముక్రిందనున్న అయిదుపూసలుకలిసి ఒకపూసవలె అగును. దీనికే త్రికాస్థి అనిపేరు. ఈత్రికాస్థి చివరనుండు నాలుగుపూసలున్న కలసి తోకవంటి ఒకపూసవలె అగుచున్నవి ఇదియే తోకటిక ॥౧౧॥

శ్లో॥ త్రయోత్తరత్రింశ దమూని భూయః
షడ్వింశ దస్థీని భవంతి చైవమ్।
పార్శ్వస్థితద్వాదశకుల్యసంఘా
కశేరుకాహ్వాత్తనుసప్తకుల్యా। ॥౧౨॥

పైన చెప్పబడిన ముప్పదిమూడుపూసలున్ను పెడపూసలు ఏడు, పెడకింద పూసలు పన్నెండు. నడ్డిపూసలు అయిదు, త్రికాస్థి ఒకటి, తోకటిక ఒకటి, ఈ పరికారము యిరవైఆరుగా మారిపోయినవి నడ్డివైపున ఒక్కొక్కపక్కకు పన్నెండుగా యున్న ఎముకలతోను రొమ్మువైపున ఏడుయెముకలతోను పెన్నెముక కలసియున్నది ॥౧౨॥

శ్లో॥ హృదగ్నిసంయుక్త మృజూపకుల్య
స్సూత శ్చ పంచాస్థిచయ స్తతోఽహా।
ఉచ్ఛ్వాసనిశ్వాసగతౌ తదేత
త్పంచాస్థిబృందం చలతి పరికామమ్॥ ॥౧౩॥

రొమ్మునొక్కచివరనుండెడు పెత్తని ఉపాస్థితో అయిదుయెముకలు ఇమిడియున్నవి. అందువల్లనే ఉచ్ఛ్వాసనిశ్వాసములయందు యీపంచాస్థిబృందము ధారాళముగా చలింపగలుగుచున్నది. ॥౧౩॥

శ్లో॥ కశేరుహృద్దండనిబద్ధ మేత
త్పార్శ్వాస్థిబృదం నలయూకృతీదం।
హృచ్ఛ్వాసకోశక్షతజాఽధినాళా
న్నిత్యత్వజస్రం నిజమథ్యమస్థా ॥ ॥౧౪॥

కపాలమునకు తొమ్మిదిమర్మములు కట్టబడిన యీపార్శ్వాస్థులగొట్టము పీపా కట్టినట్లె గుండ్రని ఆకారముకలిగియుండి తనమధ్యనున్న గుండెకాయ నున్ను ఊపిరి తిత్తులనున్ను పెద్దరక్తనాళములనున్ను కాపాడుచుండును. ॥౧౪॥

శ్లో॥ ఆద్యాది సప్తాంత మతిప్రవృద్ధం
అష్టాది చాఽద్వాదశే ఖర్వమేవం !
విశాలతల్పోన్నత పర్శుకాభ్యాం
హృదస్థిన స్తః ఖలు కంఠకుల్యే ॥ ॥౧౫॥

యీపార్శ్వాస్థులలో మొదటియెముక మొదలు ఏడవదానివరకు అంతకంతకు పొడవు గాను ఆచ్చటనుండి పన్నెండవదానివరకు అంతకంతకు చిన్నవిగాను ఉండును. విశాలముగాను బల్లపరుపుగాను ఉండు ప్రక్కఎముకలతో కంఠఎముకలు రొమ్మెముకనుండి వచ్చి కలియును ॥౧౫॥

—♦కాళ్ళు చేతులు♦—

శ్లో॥ ఏకైకపాదావయవే త్రిభాగా
ఊర్వస్థిజా న్యస్థిచ పాదకుల్యం !
ఏభ్యోన్యదల్పా స్థ్యభవద్ద్విజానా
పూర్వస్థి సజ్ఞీకృత మూర్ధ్వకాయాత్ ॥ ॥౧౬॥

ఒక్కొక్క కాలియందు తొడఎముక మోకాలుఎముక పాదపుఎముక అని మూడు భాగములు గలవు ఇవిగాక మోకాలుదగ్గిర ఒక చిన్నఎముక కలదు. తొడ ఎముకయొక్క పయిభాగము మొండెమునందు ఇమిడియున్నది ॥౧౬॥

శ్లో॥ అస్థిద్వయం తుంగ మతుంగ మేకం
తుంగంచ జానో పురతశ్చ వృత్తం !
అన్యోన్యసంబంధ మిదం పరిసార
సంకోచమోగ్యం భవతి ప్రకామమ్ ॥ ॥౧౭॥

మోకాలియందు ఒకటి పెద్దదియు ఒకటి చిన్నదియు అగు రెండుఎముకలు ఉన్నవి, వీటికి ఎదుట గుండ్రముగానున్న ఇంకొక ఎముక ఉన్నది. దీనికి మోకాలుచిప్ప అనిపేరు. కాలు చాచుటకును ముడుచుటకును ఇది మిక్కిలి ఉపయోగించుచున్నది. ॥౧౭॥

శ్లో॥ అస్థీని షష్ట్యంశతి రంఘ్రిదేశే
జంఘేతు కుల్యాని భవంతి సప్త ।
ఏకైకదోష్ణ్యంఘ్రివ దేవ భాగాః
ప్రగండకా శ్రోణిశయాః కపోణ్యామ్ ॥ ॥౧౮॥

పాదములయందు యిరవైఆరు ఎముకలున్ను పిక్కలయందు ఏడుఎముకలున్ను కలవు. కాలిపరి చేతియందున్ను మోచెయ్యి (జబ్బ) కూర్పరము (మోచెయి మొదలుగుత్తివరకు) అరిచెయ్యిఅని మూడుభాగములుగలవు ॥౧౮॥

శ్లో॥ ఏకాస్థివృత్తం ద్వితయం పరికోష్ఠే
తత్సీని చాట్టౌ మణిబంధభాగే ।
ఏకోనవింశ చ్ఛయదేశ ఏవాం
ఽగుష్ఠేద్వయం చ త్రితయం విశిష్టమ్॥ ॥౧౯॥

మోచేతియందు గుండ్రనై పొడవైన ఒకఎముకయును కూర్పరమునందు రెండుఎముకలున్ను మణిబంధమందు (గుత్తియందు) యెనిమిది ఎముకలున్ను అరిచేతియందు పంధొమ్మిది యెముకలున్ను బొటనవ్రేలియంగు రెండుయెముకలున్ను మిగిలనవేళ్ళయందు మూడేసియెముకలున్ను కలవు. ॥౧౯॥

శ్లో॥ పంచైకయుగ్మాస్థియుతం నృకాయం
సర్వాంగసంధి ష్వపి సర్వతోపి।
బద్ధం సిరాభి స్తనుభి ర్మహద్భి
స్సంచారయోగ్యం సుఖజీవనార్హమ్॥ ॥౨౦॥

మానవులు జీవనమునకు తగి స్వేచ్ఛానుసారము సంచరించుటకు యోగ్యమైన శరీరము రెండువందలపదిహేను ఎముకలుగలిగి సర్వాంగసంధులయందున్ను సర్వశరీరమందున్ను సూక్ష్మమైనట్టియు దృఢమైనట్టియు సిరలచే కట్టబడి ఉన్నది ॥౨౦

—♦అస్థ్యాదినిరణము♦—

300 2 1 6 16 7 16 7 1 14

శ్లో॥అస్థ్యాం, తోర్ణి, దుక, కూర్చ, కండర, కలా,జాలా, శయు,ప్లీహ సం

7 3 2 1 1 14 1 7

ఘాత, త్వ, జ్మల వృక్క, పుప్ఫుస, యకృ, త్ప్లీమంత, హృ,ద్ధాతవః

500 107 700 3 24 9 900

పేశీ, మర్మ, సిరా, శ్చ దోమ, ధమనీ, స్రోతాంసి, చ స్నాయవ,

7 4 210

శ్చాస, న్సేవని, రజ్జు, నంధయు, అమీ, తే, సుశ్రుతే, విస్తృతాః॥

యీశరీరమునగల అస్థులు, అంత్రిములు, ఊండుకము, హార్చులు, కండరములు కలలు, జాలములు, అశయములు, స్లేహ, సంఘాతములు, త్వక్కు-లు, మలములు, కృ క్క-లు, పుప్ఫుసము, యకృతు, సీమంతములు, హృదయము, ధాతువులు, పేశీలు, మర్మాలు, సిరలు, దోషములు, ధమనులు. స్రోతస్సులు, స్నాయువులు, సేవనులు, రజ్జువులు, సంధులు, ఆనునవి సుశ్రుతశారీరభాగమున విశదీకరింపబడినవి. ॥౨౧॥

—♦ మూలప్రకృతి ♦—

శ్లో॥ మూలప్రకృతి రవ్యక్త మహద్ధర్వాచలాదిగా।
చరాచరనిదానాభూ దష్టధా భోక్తృభోగ్యగా। ॥౨౨॥

మూలప్రకృతియనబడు అవ్యక్తము పృథివ్యాదిపంచభూతములకు కారణమై అవ్యక్తము, మహత్తు, అహంకారము, పృథివ్యాద్యష్టధోవాయ్వాకాశ రూపమైన పంచతన్మాత్రలు అనబడు ఎనిమిదివిధములైన రూపమును పొంది స్థావరజంగమ స్వరూపమైన యీప్రపంచమునకు కారణమై సమస్తకర్మజీవులకు అధారమైయుండును

—♦ మహదుత్పత్తి ♦—

శ్లో॥ ప్రకృత్యహంతా మమతాభిలాష
కర్మాత్మదుఃఖాని యథోత్తరాణి।
భవంతి దేహస్థితికారణాని।
సర్వాత్మనా గ్రంథివిభేదనే స్వమ్ ॥ ॥౨౩॥

మూలప్రకృతివలన అహంకారము. దానివలన మమకారము, దానివలన విషయాభిలాష, దానివలన కర్మ, దానివలన శరీరము, దానివలన దుఃఖమును, యథాక్రమముగా ఒకదానివలన ఒకటి కలుగుచున్నవి. ఇవియే దేహధారణకున్న దేహస్థితికిన్ని కారణములైయున్నవి. అన్నివిధములచేతనుకూడా గ్రంథిభేదమైనగాని స్వరూపవ్యాప్తి కలుగనేరదు. ॥౨౪॥

—♦అహంకారోత్పత్తి♦—

శ్లో॥ త్రిగుణాత్మక మవ్యక్తా న్మహా త్తత్త్రిగుణాత్మకః।
అహంకార శ్చ త్రివిధ శ్చక్రమేణైవ ప్రజాయతే ॥ ॥౨౪॥

అవ్యక్తము (మూలప్రకృతి) వలన సత్వ రజ స్తమోగుణాత్మకమయిన మహత్తత్వమూ (బుద్ధితత్వము)దానివలన సత్త్వ రజ, స్తమో, గుణాత్మకమైన అహంకారమున్ను పుట్టుచున్నవి. ॥౨౦॥

—♦పంచతన్మాత్రోత్పత్తి♦—

శ్లో॥ సరాజసాత్సత్వయుతాత్తమోగుణా
త్తన్మాత్రకోవేత సుబాదిమాత్రాః।
భవంత్యమీషాం మతిసూక్ష్మవర్త్మా
త్సుఖాదిభోగానుభవాతిరేకాః ॥ ॥౨౧॥

రాజసగుణసహాయమువలన సత్వగుణముతోకూడిన తామసాహంకారమువలన శబ్ద స్పర్శ రూప రస గంధములు అను పంచతన్మాత్రలు జనించును అవి అతి సూక్ష్మములగుట వలన సుఖ దుఃఖాతీత యోగ్యములయి ఉండును ॥౨౨॥

—♦ ఇంద్రియోత్పత్తి ♦—

శ్లో॥ సృష్టేర్నిదాన మవ్యక్తం తన్మహత్త్రిగుణాత్మకమ్।
అహంతా తత్తేంద్రియాణి మనసైకాదశా భవన్॥ ॥౨౩॥

అవ్యక్తమనగా సృష్టికిమూలకారణము అట్టి అవ్యక్తమువలన సత్వరజస్తమోగుణాత్మకమైన మహత్తత్వము (బుద్ధితత్వము) జనించును. యీమహత్తత్వమందు మమతయు, దానియందు త్వక్చక్షుశ్శ్రోత్రజిహ్వాఘ్రాణములు, వాక్పాణిపాదపాయూపస్థలు మనస్సు అను పదమూడు ఇంద్రియములు జనించుచున్నవి. మహత్తత్వం (అహంకారము) అనగా హిరణ్యగర్భలింగదేహము మమత (అహంత) అనగా జీవునియొక్క లింగదేహము. ॥౨౩॥

—♦ ఇంద్రియస్వరూపమ్ ♦—

శ్లో॥ క్షేత్రజ్ఞ ఏష స్సుదుఃఖభోక్తా
కర్ణాంబరస్య త్వచి మారుతస్య।
దృశ్యర్చిషోపాం రసనేంద్రియే చ
ఘ్రాణే పృథివ్యాః పరిధితాధిభాగః॥ ॥౨౪॥

సుఖదుఃఖభోక్తయగు క్షేత్రజ్ఞుడు శ్రోత్రమునందు ఆకాశభాగము, త్వక్కు(చర్మము) నందు వాయుభాగము, దృష్టియందు తేజోభాగము, జిహ్వయందు ఉదకభాగము, ఘ్రాణమందు పృథివీభాగము, అధికముగాకలవాడై యుండును.౨౪॥

ఇందియార్థనిరూపణమ్

శ్లో॥ త్వగాదికం తద్వ్యవహారశబ్ద
స్పర్శాదికం భౌతిక మాహురనంతి।
తద్భాదిభూతప్రకృతే ర్వికారం
దధ్యాదిరుగ్ధా దివ తన్మయాఖ్యమ్ ॥ ॥౨౮॥

త్వక్కుతో శ్రోత్రము జిహ్వా ఘ్రాణములను ఈ ఇందియముల యొక్క వ్యాపారము లయిన శబ్ద స్పర్శ రూప రస గంధములున్ను భౌతికములు. పృథివ్యాది పంచభూతముల యొక్కయు ప్రకృతి యొక్కయు వికారము పాలవలన పెరుగు మొదలయినవి వలె తన్మయమను పేరను పొందుచున్నవి. ॥౨౮॥

ఇందియములయొక్క విషయగ్రాహకత్వమ్

శ్లో॥ ఇందియే ణేందియార్థం తు స్వం స్వం గృహ్ణాతి మానవః।
నియతం తుల్య యోనిత్వా న్నాన్యే నాన్య మితి స్థితిః ॥ ॥౨౯॥

జలము భూమిని యొక్క జలప్రాంతమును పొందినట్లు భూతములు తమతమ యోనిప్రాంతములను పొందగలవనుటవలన మానవుడు శ్రోత్రాదీందియములవలన శబ్దాది విషయములను నియతముగా గ్రహించుచుండును. గాని ఒక ఇందియముచే ఆనియత మయిన మరియొక విషయమును గ్రహింపజాలదు ॥౨౯॥

బుద్ధ్యాద్యధిష్ఠానదేవతలు

శ్లో॥ వాయ్వ ర్కా ఽశా వారిధాత్రీ స్వగాదే
ర్వహ్ని శ్చేందో ర్విష్ణు మిత్రౌ స్వయంభూః।
బుద్ధే ర్బ్రహ్మాహంకృతే ర్మానసస్య
రుద్ర శ్చాది స్వామిన స్యుః క్రమేణ ॥ ॥౩౦॥

త్వక్కునకు వాయువు, చక్షుస్సునకు సూర్యుడు శ్రోత్రమునకు దిక్కులు జిహ్వాకు వరుణుడు (ఉదకము) ఘ్రాణమునకు భూమి వాక్కునకు అగ్ని పాణికి ఇంద్రుడు, పాదమునకు విష్ణువు, పాయువునకు మిత్రుడు, ఉపస్థకు ప్రజాపతి, బుద్ధికి బ్రహ్మ, అహంకారమునకు రుద్రుడు, మనస్సునకు చంద్రుడు అధిపతులు.

——♦తన్మాత్రవిశేషములు♦——

శ్లో॥ శబ్ద స్పర్శ ంచ రూపంచ రసగంధా వనుక్రమాత్ ।
తన్మాత్రాణాం విశేషాస్స్యు స్థూలభావ ముపాగతాః ॥ ॥౩౧॥

శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములు, పంచతన్మాత్రలయొక్క— విశేషంబులై యున్నవి. ఈశబ్దాదులు స్థూలభావమునుపొంది జీవకోటులనుభవించు సుఖదుఃఖమోహానుభవమునకు కారణములుగా ఉండును. ॥౩౧॥

——♦ చతుర్వింశతితత్త్వములు ♦——

అవ్యక్తం మహా దప్యహంకృతి రభూ చ్ఛబ్దాదయ స్తత్పరం
జ్ఞానాదీంద్రియపంచకంచ హృదయం కర్మేంద్రియా ణ్యద్వయః
భూతా ఇత్యుదితప్రకార మభవ త్పృథ్వ్యై శ్చతుర్వింశతి
స్సర్వత్ర ప్రతిభాతి యోహి పురుషః పూర్వోక్తతాత్త్వికః॥

అవ్యక్తము, మహత్తు, అహంకారము, శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము, త్వక్కు— చక్షుస్సు శ్రోత్రము, జిహ్వా ఘ్రాణము, మనస్సు, వాక్కు— పాణి, పాదము, పాయువు,(గుదస్థానము) ఉపస్థ, పృథివి, అప్పు, తేజస్సు, వాయువు, ఆకాశము, అని యిరవైనాలుగుతత్వములు మూలప్రకృతియందును, తత్కారణములైన మహదాదులయందును (యిరవైనాలుగుతత్వములయందును) ప్రతిభించి యుండును. యిరవైఅయిదవతత్వస్వరూపుడు పురుషుడు అని చెప్పబడుచున్నాడు. పృథివ్యాది పంచభూతములకు గుణములుగా ఘ్రాణాదిపంచవాయువులు అను మతాంతరము కలదు. ॥౩౨॥

——♦ జ్ఞానకర్మేంద్రియవిషయవివరణమ్ ♦——

శ్లో॥ జ్ఞానకర్మహృషీకాణాం శబ్దాద్యా విషయాః క్రమాత్।
భాషణాదానసంచార విసర్గానందనామకాః॥ ॥౩౩॥

పైయిరవైనాలుగుతత్వములలో జ్ఞానేంద్రియములైన త్వగాదులకు క్రమముగా త్వక్కు—నకు స్పర్శము, చక్షుస్సునకు రూపము, శ్రోత్రమునకు శబ్దము జిహ్వకు రసము, ఘ్రాణమునకు గంధమును, కర్మేంద్రియములైన వాగాదులకు క్రమముగా వాక్కు—నకు సంభాషణము, హస్తమునకు గ్రహణము, పాదమునకు గమనము, గుద

మునకు (పాయువునకు) మలోత్సర్జనము, ఉపస్థకు ఆనందమున్ను, (బుద్ధికి నిశ్చయము అంహంకారమునకు అభిమానము, మనస్సునకు సంకల్పవికల్పములు) విషయములు.॥33॥

——♦ ప్రకృతివికృతిజన్యత్రాపత్రయమ్ (అధిభూతాదివివరణమ్) ♦——

శ్లో॥ శేముష్యహంకారమనోహృషీక
వర్గస్య తత్తద్విషయాన్స్వరూపాత్।
భోగాశ్రకత్వాత్తున్య రతోధిభూతా
ధ్యాత్మాధిదైవాః క్రియయా భవేయుః॥ ॥38॥

బుధ్యహంకార, మనో, జ్ఞానేంద్రియ, కర్మేంద్రియములకు వాటివాటివిషయములగు నిశ్చయాదులు (జ్ఞానకర్మేంద్రియవిషయవివరణమున చెప్పబడినవి) విషయములు. యీబుధ్యాదులు పంచభూతములయందు స్వరూపసంబంధముచే మిళితములై భోగసాధనములగుటవలన అధిభూతమనియు, శరీరమును ఆశ్రయించుటవలన అధ్యాత్మికములనియు, దేవతాసంబంధము కలిగియుండుటవలన అధిదైవతములనియు చెప్పబడును. ॥38॥

——♦ ప్రకృతివికృతివివరణమ్ ♦——

శ్లో॥ ప్రకృతి ర్నామ సర్వైకా వికృతి ర్నామ తద్భవా।
ఉక్తేంద్రియాణి భూతాని వికారా స్త్రీడశాఽభవన్॥ ॥39॥

ప్రకృతి అనగా అన్నిటికిని (అవ్యక్తము, మహత్తు, అహంకారము, పృథివ్యాది పంచభూతములకున్ను) కారణము. వికృతి అనగా అవ్యక్తివ్యతిరిక్తములైన మహదాదులు ఏడున్ను సైన ఉదహరింపబడిన అవ్యక్తమునుండి పుట్టుటవలన యిదివర లోచెప్పబడిన ఇంద్రియములు పదకొండున్ను (జ్ఞానేంద్రియ, కర్మేంద్రియ, మనస్సులు) పృథివ్యాదివికారములు అయిదున్ను కలసి పదహారువికారము లగుచున్నవి.

——♦ తత్త్వప్రకృతి ♦——

శ్లో॥ అచేతనావ్యక్తసముద్భవాని
తత్త్వాని భూయాసుగచేతనాని।
తథాపి తా న్యాయతనాని పుంస
శ్శుగాదిమూలాని యథోదనాని॥ ॥35॥

అచేతనమైన అవ్యక్తమునుండి పుట్టుటచే అవ్యక్తములైన యిరవైనాలుగు తత్త్వములుకూడ అవ్యక్తములే అగుచున్నవి. అయినప్పటికిన్ని అచేతనమైన ఆహారాది

కము జీవులయొక్క అభివృద్ధికారకు అయినట్లు యీతత్వములున్ను పురుషునిక సుఖ దుఃఖ కారణములు అగుచున్నవి. ॥3౬॥

—♦ ప్రకృతిపురుషసాధర్మ్యమ్ ♦—

శ్లో॥ ప్రకృతిః పురుష శ్చోభా వనాద్యంతా వలింగకా।
నిత్యా వవ్యాపకౌ సర్వ గతా వస్మా త్సధర్మతా॥ ॥32॥

మూలప్రకృతి, పురుషుడు వీరిరువురున్ను కారణము, నాశము, అకారము, లేనివారున్ను, నిత్యులున్ను (అనగా భూతభవిష్యద్వర్తమాన కాలములయందుండువారున్ను) వీరికంటె శ్రేష్ఠమైనదింకొకటి లేనివారున్ను అంతటను వ్యాపించియుండువారున్ను అగుటచే ప్రకృతిపురుషులిరువురికిన్ని అనాదిత్వాదిధర్మములు, సమానముగాన సాధర్మ్యము అని చెప్పబడుచున్నది ॥32॥

—♦ ప్రకృతిపురుషులకు వైధర్మ్యమ్ ♦—

శ్లో॥ మహదాదీనాం మూలత్వా చ్చరాచరవిజృంభణాత్।
సుఖాదిభుక్తే కేయం బీజప్రసవమధ్యతా॥ ॥33॥

మూలప్రకృతి ఏకత్వసంఖ్యకలది మరియు మహదాదులకు కారణమగుటచలన బీజధర్మముకలది. మహదహం కారాదికర్మముగా చరాచరరూపముగా పరిణమించినందున ప్రసవధర్మముకలది సుఖదుఃఖము లనుభవించుచుండుటచలన మధ్యస్థధర్మముకలది గనుక పైన ఉదహరింపబడిన ఏకత్వ, బీజత్వ, ప్రసవత్వ, మధ్యస్థత్వధర్మములు పురుషులకు (జీవులకు) విరుద్ధధర్మంబులు అనగా యీధర్మములు పురుషులయందు నిజముగా లేవు. ॥33॥

—♦ కేవలపురుషధర్మమ్ ♦—

శ్లో॥ వ్యాపారశూన్యోపి పుమా న్స్వభావా
త్సంకర్మ్య కార్యే మహదాదికే చ।
మూలప్రకృత్యాం భ్రమయ త్యజస్రం
జగంత్యయస్కాంతశిలేవ సూచిం॥ ॥34॥

యీపురుషుడు స్వతహాగా వ్యాపారశూన్యుడైనను, ప్రకృతికార్యములైన మహదాదులయందు సంకర్మించి అయస్కాంతశిలసూదినివలె జగత్తును భ్రమింపచేయుచున్నాడు. ॥34॥

—♦ వ్యాకృతపురుషస్థితి ♦—

శ్లో॥ సృష్టిం మహత్త్వాదిభి రేత్య సూక్ష్మా
స్సంతస్థితా బ్రహ్మవిదేకదృశ్యే।
లింగే శరీరే పురుషాస్త ఏవ
మూలప్రకృత్యాయతనా స్సదామీ॥ ॥౪౦॥

మహదాదులచే సృజింపబడి సూక్ష్మరూపములనుపొంది బ్రహ్మవేత్తలకుమాత్రమే గోచరమైన లింగశరీరమున నివసించువారే పురుషులని వ్యవహరించబడుచున్నారు. స్థూలోపాధి దొరికేవరకు వీరు మూలప్రకృతియందు నివసించియుందురు.

శ్లో॥ అవ్యక్తజ ప్రతిబింబపంచ
వింశ త్స్వరూపస్య సమస్తతత్త్వైః।
తాదాత్మ్యకత్వా త్ప్రకృతిస్వభావ
గుణా స్తదీయానుభవశ్చ తస్య॥ ॥౪౧॥

అవ్యక్తమందున్న, యీఅవ్యక్త కార్యములైన మహదాదులయందున్న ప్రతిబింబించి యిరవైఅయిదవ తత్త్వస్వరూపుడైన పురుషునికి పూర్వోక్తములైన యిరవైనాలుగు (చతుర్వింశతి) తత్త్వములతోను తాదాత్మ్యము కలగియుండుటవలన ప్రకృతిగుణములైన సుఖదుఃఖాదికము ఆ పురుషునకుకూడా కలిగియుండును. "తత్త్వతాదాత్మ్యభోజీవ స్తత్త్వసాక్షీక ఈశ్వరః॥" అనగా జీవుడు తత్త్వతాదాత్మ్యధర్మము కలవాడు ఈశ్వరుడు తత్త్వసాక్షీ అని తెలియవలెను. ॥౪౧॥

శ్లో॥ భ్రాంతో ప్యాత్మజనేషు తిష్టతి యథా నోపెత్య తద్రూపతా
మన్నప్రాణమనోమయాదిషు జగత్సాక్షీ తథైవ స్థితః।
వేత్యాగామిగతాగతత్రిదశవా గాదీని గోళాంతర
స్సుప్తో పార్థివసూక్ష్మకారణవరః ప్రాగ్వాసనాధిష్ఠితః॥ ॥౪౨॥

మానవుడు తనకిష్టమైన దారాపుత్రాదులయందు భ్రాంతికలవాడైనను ఆదారపుత్రాదులయొక్క స్వరూపమును తానెట్లు పొందలేడో జగద్యోనియగు పురుషుడున్ను అన్నమయ, ప్రాణమయ, విజ్ఞానమయ, ఆనందమయ మనోమయములగు పంచకోశములయందును అట్లే విలక్షణముగాయుండి సుషుప్తియందు స్థూల, సూక్ష్మ కారణ దేహములనువిడచి సుషుప్త్యవస్థయందు (అనగా దేహమెరుగని గాఢనిద్రయందు) యెవరికిన్ని శరీరపరిగ్రహముండదు. జాగ్రదవస్థరాగానే కలుగుచుం

డును. వాసనామాత్రాధిష్ఠాతయై భూతభవిష్యద్వర్తమానరూపములైన త్రిదశలను వాగాదులను తెలుసుకొనగలుగుచున్నాడు ॥౮౨॥

శ్లో॥ అవ్యక్తాదిక్షోభకృ త్పరిత్యగాత్మా
సూక్ష్మః పారిణామవశ్య ఇత్యక్షరస్య
క్షేత్రజ్ఞోఽణు స్తన్మయోతీంద్రియు శ్చ
జ్ఞాతా సాక్షీ విశ్వయోని స్స ఏన॥ ॥౮౩॥

యీపురుషుడు ప్రకృతికి క్షోభకరుడు. ఈపురుషుడే పరిత్యగాత్మ. సూక్ష్మ రూపి, పారిణామవశ్యుడు, అక్షరుడు, క్షేత్రజ్ఞుడు, అణువు, తన్మయుడు, అతీంద్రి యుడు, జ్ఞాత, సాక్షీ, విశ్వయోని, అని వ్యవహరింపబడుచున్నాడు. ॥౮౩॥

—♦ క్షేత్రజ్ఞనిరూపణమ్ ♦—

శ్లో॥ వినా గృహాచ్ఛాదనసూక్ష్మరంధ్ర
వ్యాప్తాతపేన త్రిసరేణుపంక్తిః ।
తథైవ సూక్ష్మోష్మపరత్రి పంచ
భూతాత్మక శ్శోణిత శుక్లయోగే। ॥౮౪॥

త్రిసరేణువు స్థలాంతరములయందు గానరాక, గృహచ్ఛిద్రాగతాతపాంతర ములయందు కనుపించుచుండునట్లు పంచభూతాత్మకశరీరసమవాయమైన క్షేత్ర్ఞు డు శుక్లశోణితసంయోగమునందు కనుపించుచున్నాడు ॥౮౪॥

—♦ క్షేత్రజ్ఞస్థితి ♦—

శ్లో॥ అగోచరోవాపి సనాతనోను
మానపరిమాణవ్యవహారరీత్యా।
గర్భాశయే శోణితశుక్లయోగే
వ్యనక్తి సూక్ష్మేణ మరుత్పరీక్షిత్॥ ॥౮౫॥

సనాతనమైన ఆత్మ అగోచరమైనదైనను శుక్లశోణితవిశిష్టమైన గర్భాశయ మునందు సూక్ష్మరూపమున వాయువుచే పరీక్షపెట్టబడి అనుమానపరిమాణముచే తెలుసుకొనబడుచున్నది. ॥౮౫॥

శ్లో॥ స్వకర్మణా ప్రేరితచిత్తవృత్తేః
పర్యాయ్యయత్నా 'త్తృణరక్తవేవ।
క్షేత్రజ్ఞ ఏషః కరణాంతరాణి
తిర్యఙ్మనుష్యాదిషు సర్వనిత్యః॥ ॥౪౬॥

సనాతనమైన క్షేత్రజ్ఞుడు తనమనస్సుయొక్క పాపపుణ్యకర్మలచే ప్రవర్తించు మనోగతివలన జలగ ఒకతృణమునుపట్టుకొని తానంతకుముందు పట్టుకొనివున్న తృణమును విడిచిపెట్టుచందమున తిర్యఙ్మనుష్యాదిరూపమైన ఒకదేహము నవలంబించి పూర్వదేహమును విడుచుచుండును ॥౪౬॥

క్షేత్రజ్ఞగుణములు

శ్లో॥ చరోచ్ఛ్వాస్నేమ, నిమేష, ధీ, విషయ, హ్రీ, ద్విజ్ఞాన, యత్న, స్మృతి
ద్వేషే, చ్ఛాధ్యవసాయ, దుఃఖ, సుఖ, సంకల్పా, స్వపానా, ఇతి।
సంత స్సప్తదశప్రమాణగగుణా స్తానేవ చాహుః కలా
క్షేత్రజ్ఞే సహజా స్తవేవ తు గుణా న్నాలే వినానాశ్రయాః॥ ॥౪౭॥

ఆక్షేత్రజ్ఞునికి ఊహాపోహాలు, ఉన్మేషనిమేషములు, బుద్ధి, విషయజ్ఞానము (శబ్దాదివిషయకజ్ఞానము) మనస్సు, శిల్పాదిశాస్త్రజ్ఞానము, కార్యారంభోత్సాహము అనుభూతపదార్థవిజ్ఞానము, ద్వేషము, ఇచ్ఛ, అధ్యవసాయము, (శాస్త్రాదిజ్ఞానము) దుఃఖము, సుఖము, సంకల్పము, ప్రాణము, అపానము అను పదిహేడుగుణములు కలవు—వీటిని కళలు అనికూడచెప్పెదరు యీగుణములు క్షేత్రజ్ఞునికి సహజములైనవైనను నూలదేహమునందుగాని వ్యక్తములు కావు. ॥౪౭॥

కేనలపురుషస్థితి

శ్లో॥ తత్వేభ్యోన్యః పంచవింశ త్స్వరూప
స్సాస్య జీవ స్తస్య కించిద్ధజ్ఞతైవ।
షడ్వింశో యః పంచవింశ త్ప్రకృత్స
స్సాస్యాధీశ స్తస్య సర్వజ్ఞతైవ॥ ॥౪౮॥

చతుర్వింశతితత్వములకంటెఇతరుడును ఇరువదిఅయిదవ తత్వస్వరూపుడును యెవడుకలడో వాడేజీవుడు, యీజీవునికి కించిద్ధత్వమేకాని సర్వజ్ఞత్వములేదు. పంచవింశతత్వస్వరూపుడైన జీవునికంటె యితరుడును యిరువదిఆరవతత్వ (షడ్వింశ

త్తత్త్వ) స్వరూపుడును ఎవడుకలడో వాడే ఈశ్వరుడు. యీశ్వరునికి సర్వజ్ఞత్వమే కాని కించిజ్జ్ఞత్వములేదు. ॥౨౬॥

శ్లో॥ దీపప్రదీపయుగ మేక మపి స్వభావా
ద్దీపే ప్రదీపమతి మేతి నకోపి లోకే।
జీవంతధేశ ఇతి తత్ప్రభయేవకించి
త్సర్వజ్ఞతాయుగవశేనతు జీవ మీశమ్॥ ॥౨౭॥

స్వభావసిద్ధముగా దీపము, కాగడా ఈరెండును ఒకటే అయినప్పటికిన్ని దీపమును కాగడా అనికాని కాగడాను దీపము అనికాని ఎట్లనుకొనరో అట్లె జీవుడు ఈశ్వరుడు ఈరెండును ఒకటే అయినప్పటికినీ జీవుని ఈశ్వరునిగాను, ఈశ్వరుని జీవునిగాను యెవరును అనుకొనరు ముందుచెప్పబడిన దీపమును, కాగడాను కాంతి భేదముచేతనున్ను, జీవుని ఈశ్వరుని కించిజ్జ్ఞత్వ సర్వజ్ఞత్వముల చేతనున్ను తెలుసుకొనవలెలు. ॥౨౭॥

—♦పురుషవాసన♦—

శ్లో॥ పూర్వదేహానుభూతాంస్తు భూతాత్మా స్వపతః ప్రభుః।
రజో యుక్తేన మనసా గృహ్ణాత్యర్థాం న్శుభా శుభాన్ ॥ ॥౨౮॥

నిద్రించునపుడు క్షేత్రజ్ఞుడు ఆనేకజన్మములయందు తాను పూర్వదేహములతో అనుభవించిన శుభా శుభ రూపములయిన విషయములను సుఖ దుఃఖ భోగాసక్తమయిన (రజోగుణభూయిష్ఠమైన) మనస్సుచే వాసనా బలమున తెలుసుకొనకలుగుచున్నాడు ఇదియే స్వప్నము. ॥౨౮॥

—♦జాగ్రదవస్థావిశేషములు♦—

శ్లో॥ సత్వేన జాగ్రదృజసా జ్ఞాతా చ
క్షేత్రజ్ఞ యోగా త్తమసా సుషుప్తిః।
తస్మిన్నిధానా దగుణస్య తద్వ
త్కాచస్థదీపస్య చ కా చ కాంతిః ॥ ॥౨౯॥

ఆపురుషుడు సత్వగుణముతో కలిసినచో జాగ్రదవస్థయు రజోగుణముతో కలిసినచో మదావస్థయు (అజ్ఞానావస్థయు) తమోగుణముతో కలిసినచో నిద్రావస్థయు కలుగును. గుణవిహీనుడయిన ఆక్షేత్రజ్ఞునకు గాజుపాత్రలోని దీపమునకు గాజు కాంతివలె సత్వాది గుణసంపర్కముచే అవస్థాభేదము కలుగుచుండును. ॥౨౯॥

పంచీకరణము

శ్లో॥ ద్విధా విధాయ ప్రతిభూత మాదౌ
విభాజయే త్తాని పరం చతుర్ధా ।
స్వైకైక మాత్మార్ధయుతం స్వభిన్నం
కర్మేణ పంచీకరణం తదేవ॥ ॥౫౨॥

ఆపంచీకృతపృథివ్యాద్యేజోవాయ్వా కాశరూపము లైన పంచభూతములలోను ప్రతిభూతమును ముందుగా రెండేసి భాగములుగా చేసి, పిమ్మట ప్రతిభూతముయొక్క ఉత్తరార్ధమును నాలుగు భాగములుగా చేయవలయును తనకంటె శేషమైన భూతములయొక్క ఉత్తరార్ధచతుర్థాంశములను క్రమముగా ప్రతిభూతములయొక్క పూర్వార్ధభాగముతో కలుపవలెను ఆదియే పంచీకరణము. మనకు దృశ్యములగు చున్న భూతములన్నియు పంచీకృతములే, ప్రతిభూతమందును స్వభాగ మరపాలు న్ను తనుగాక మిగిలిన నాలుగు భాగముల యొక్క భాగములలో ఎనిమిదవపాలు చొప్పునను ఉండును. ఈప్రకారము పంచీకృతములైనభూతములవలన జన్మకలిగి పాక కర్మకర్మచే సంపాదింపబడిన శరీరమే స్థూలశరీరము. ఇదియే సుఖదుఃఖాది భోగము లకు సాధనము

పంచీకరణపట్టిక

	పృథివి	అప్పు	తేజస్సు	వాయువు	ఆకాశము
పృథివి	4	1	1	1	1
అప్పు	1	4	1	1	1
తేజస్సు	1	1	4	1	1
వాయువు	1	1	1	4	1
ఆకాశము	1	1	1	1	4

ఇదియే పంచమహాభూత పరస్పరాపకర్షము. ॥౫౩॥

విద్యాసంకర్షణము

శ్లో॥ యే పూర్వదేహేభ్యసితాః ప్రకామం
తా నాప్నుయా ద్భావిభవేపి జంతుః ।
సంస్కారసంబంధవశా ద్బలీయ
స్తస్తా న్స్వకీయాంతరనుప్రవిష్టాన్॥ ॥౫౪॥

పూర్వదేహములయందు విస్తారముగా అనుభవింపబడినట్టియు అంతఃకరణయందు దృఢమైన సంస్కారముతో కూడినవియు అగు గుణములు భవిష్యజ్జన్మలయందు కూడ క్షేత్రజ్ఞునికి కలిగి యుండును ॥౫౩॥

—♦దేహత్రయవిరూపణమ్♦—

శ్లో॥ స్థూలం పృథివ్యాది వికారరూపం
సూక్ష్మంస్వసత్సంప్రగశాతరూపం ।
కేచి న్మనో బుధ్వనిలాతరూపం
మూలాజ్ఞతాం కారణదేహమాహుః ॥ ॥౫౪॥

పాంచభౌతిక (పృథివ్యాది పంచభూతవికారమైన) దేహమును స్థూలశరీరమనియు ఇదివరలో చేర్కొనబడిన చర్చాది సప్తదశ గుణములతో కూడిన దేహమును సూక్ష్మశరీరమనియు మూలాజ్ఞానమునకు కారణశరీరమనియు కొంతమంది మన్ను, బుద్ధి, ప్రాణాది పంచవాయువులు, ఇంద్రియములు, పదికలసి సూక్ష్మశరీరమనియు చెప్పుచున్నారు. మూలాజ్ఞానరూపమైన కారణశరీరము అనుభవైకవేద్యము.

—♦సూక్ష్మదేహావర్జ్ఞానసంగతిం♦—

శ్లో॥ దగ్ధ్వా జాయుం ముహురానయంతి
తదాదినాభౌ రితియ త్ప్రసిద్ధిః ।
అర్భస్యకే నాశనికృతపూర్వా
దేహాద్వయ స్యైతదలం ప్రమాణమ్ ॥ ॥౫౫॥

దన్మించిపెట్టినే శిశువుఏడవనియడల బొడ్డుకోయనిముందు మాపిని తగలపెట్టి పిమ్మట మరి విజగ్గరనుండి శిశువుయొక్క బొడ్డుతరకుమ్మ చేదుదురు.(తోడుదురు) ఇట్లు చేసినతర్వాత శిశువు ఏడ్చుట కారంభించుట కూడ ఆచ్చటచ్చట కలదు. అట్లు చైత్యాను కలిగి శిశువు ఏడ్చినపిమ్మట బొడ్డు కోయుదురు. రెండు శరీరములుకలవని చెప్పుటకు యీ ఉదాహరణము చాలును. (సూచకపరిమాణమ్) ౫౫

శ్లో సర్వత్ర బాహ్యేషు విభాతి సూక్ష్మ
దేహాప్రకాశోగ్ని రివేంధనేషు ।
తద్ధేవ సూక్ష్మస్య గుణత్రయం చ
జాగ్రత్సుషుప్తైః పరిణయగ్భావాః ॥ ॥౫౬॥

సూత్మ్మదేహముయొక్క— పంచకాశ, కర్మాలయం దిమిడియున్న అగ్నిబలె స్థూలదేహం దంతటను ప్రకాశించుచున్నది ఆ సూత్మ్మదేహమునకు సత్వ, రజ, స్తమో గుణములున్న జాగ్రత్స్వప్న సుషుప్యవస్థలున్న ప్రళయమున్న సహజములు.

—♦నిద్రాస్వరూపం♦—

శ్లో॥ దైనందినప్రళయ మన్వహా మాత్మసంజ్ఞం
వ్యాహు ర్మహాప్రళయ మిత్యుభయ స్వభావః।
దైనం దినప్రళయగస్య పునః ప్రబోధో
నస్యా న్మహాప్రళయగస్య పునః ప్రబోధః॥ ॥౫౭॥

ఆత్మసంజ్ఞకల పురుషునికి దైనందినప్రళయమనియు, మహాప్రళయమనియు రెండు స్వభావములు కలవు అని చెప్పుచున్నారు నిత్యప్రళయమును పొందిన ఆత్మకు తిరిగి దానంతట ఆదియే మెలకువ కలుగుచున్నది నిత్యప్రళయమనగా నిద్ర, ఇదియే దైనందినప్రళయము మహాప్రళయమును పొందిన ఆత్మకు తిరిగి మెలకువ కలుగదు. మహాప్రళయమనగా మృత్యువు ॥౫౭॥

శ్లో॥ సుప్తస్తమో జాగరణస్య సల్వా
నోచే ద్బలిష్ఠా ప్రకృతి స్తిగ్మనా।
శుభాదికర్మప్రతిబంధకీయం
వికారనైసర్గికతామసాఖ్యా॥ ॥౫౮॥

నిద్రావస్థకు తమోగుణమున్న జాగ్రదవస్థకు సత్వగుణమున్న లేక బలిష్టమైన స్వభావమున్న కారణములు శుభాశుభకర్మప్రతిబంధకమైన యీనిద్ర వైకారికి, స్వాభావికి, తామసి, అని మూడువిధములు కలిగియున్నది. ॥౫౮॥

శ్లో॥ స్రోతస్సు సంజ్ఞానహానేషు సుప్తా
తమోయుతశ్లేష్మసమావృతేషు।
తామస్యభిఖ్యానవబోధికీ సా
సమస్తసుప్తౌ తమ ఏవ మూలమ్॥ ॥౫౯॥

నిద్రయందు సంజ్ఞావహీనులను స్రోతస్సులు తమోగుణప్రధానమైన కఫముచే ఆవ్రహింపబడినవయ్యేనని పునరుత్థానములేని తామసియను నిద్రకలుగును. ఆనగామరణము. పైనచెప్పబడిన మూడువిధములైన నిద్రలకును తమస్సే కారణము.

శ్లో॥ వైకారికీ జాతు యదా సుషుప్తి
స్వాభావికీ నోపసహోద్భవేయమ్।
సా తామసీ సర్వసుషుప్తిమూలా
నిద్రా తు మాయా ఖలు వైష్ణవీవ॥ ॥౬౦॥

ఆప్పుడప్పుడు (రాత్రి) కాలమందుగాక అకాలమందు) జనించెడు నిద్ర వైకారికి అనియు, సహజమైన (రాత్రి)భాగమందు) నిద్ర స్వాభావికి అనియు, సమస్తసుషుప్తులకు సామాన్యకారణమైనదగ్ర తామసి అనియు చెప్పబడును నిద్ర అనగా విష్ణుసంబంధమైన మాయయే అయివున్నది ॥౬౦॥

శ్లో॥ అర్థాత్రైతత్సంస్కృతిదస్యభోగాఽ
జ్ఞానైః కర్మా జాగరణాద్యవస్థాః।
దేహాత్మనో తస్య తు విస్వతైజః
ప్రాజ్ఞాభిధానాని దశాకర్మా తస్యాః॥ ॥౬౧॥

జ్ఞానకర్మేంద్రియములచే ప్రయోజనములను (తత్తద్వ్యాపారములను) గ్రహించుట జాగ్రదవస్థ. ఆజాగ్రదవస్థయందలి సంస్కారములవలనపుట్టిన ప్రయోజనములను నిద్రియందుగ్రహించుట స్వప్నావస్థ ఏవిషయమును గ్రహింపలేక గాఢనిద్రనొందుట సుషుప్త్యవస్థ. జాగ్రదవస్థయందు స్థూలదేహాభిమానియగు జీవునికి విశ్వుడనియు స్వప్నావస్థయందు సూక్ష్మశరీరాభిమానియగు జీవునికి తైజసుడనియు, సుషుప్త్యవస్థయందు కారణశరీరాభిమానియగు జీవునికి ప్రాజ్ఞుడనియు పేరు.

శ్లో॥ కరణానాంతు వైకల్యే తదుపాధిపరిక్షతే।
అస్వప్నమపి భూతాత్మా పరిసుప్త ఇవ లక్ష్యతే॥ ॥౬౨॥

తమోగుణమువలన ఇంద్రియములు వైకల్యమునుపొందియుండగా క్షేత్రజ్ఞుడు మెలకువకలిగియు నిద్రించువానివలె ఉండును. ॥౬౨॥

♦ ప్రాణవాయుకృత్యము ♦

శ్లో॥ నాభిస్థితో ప్రాణమరుద్ధృదబ్జ
వ్యాప్యగలా ద్విష్ణుపదామృతస్య।
సంయమేగాత్పవనేత్య నాభిం
ప్రేరణాతిదేహం జఠరానలం చ॥ ॥౬౩॥

నాభిస్థానము నాశ్రయించియుండు ప్రాణవాయువు హృదయకమలమును వ్యాపించియుండి, ఆకాశమందలి విష్ణుపాదామృతమును పానముచేయునిమిత్తము కంఠస్థానమునుంచి పైకివచ్చి విష్ణుపాదామృతమును పానముచేసి మరల శరీరములో ప్రవేశించి శరీరమునందుగల రక్తమును శుభ్రపరచి దేహమునకున్ను జఠరాగ్నికిన్ని బలమును ఇచ్చుచుండును ॥౬-౩॥

—♦ జాగ్రత్స్వరూపమ్ ♦—

శ్లో॥ స్వపతః ప్రాణ ఉరుతః కంఠబాహ్యా గతస్యహా।
శబ్దసంఘర్షణా త్స్పర్శా త్వచో జాగ్ర త్ప్రజాయతే॥ ॥౬-౪॥

నిద్రించుచున్నవానియొక్క కంఠమునుండి బాహ్యగతమైన (విష్ణుపాదామృతపానమునిమిత్తము పైకివచ్చిన) ప్రాణవాయువునకు శబ్దసంయోగముచేతగాని త్వగింద్రియస్పర్శచేతగాని తిరిగి జాగ్రదవస్థ కలుగుచున్నది. ॥౬-౪॥

—♦ ఆయుర్మరణలక్షణమ్ ♦—

శ్లో॥ ప్రాణస్య దేహస్య చ యోగ మేవ
మున్నయే దాయు రితి ధ్రువేణ।
తయో ర్వియోగం మృతి మేవ యస్మా
ద్ద్వాభ్యా మ్మహాన్మృతజీవితా భ్యామ్॥ ॥౬-౫॥

ప్రాణవాయువునకును దేహమునకునుగల సంబంధమునే ఆయువు (జీవితకాలము) అనియు, ఆప్రాణవాయువునకును దేహమునకునుగల వియోగమునే మరణమనియు తెలియనగును మృతినొందినవానికిన్ని, జీవించియున్నవానికిన్ని ప్రాణవాయు సంచారమే వ్యాకర్తకము (అనవాలు) గోళములు సమానములే. ॥౬-౫॥

—♦ హృదయస్వరూపమ్ ♦—

శ్లో॥ పద్మకోశప్రతీకాశం హృదయం చాప్యధోముఖమ్।
జాగ్రత స్తద్వికసతి స్వపత స్తన్ని మీలతి॥ ॥౬-౬॥

హృదయము తామరమొగ్గవలె ఉండి అధోముఖముగా ఉండును. ఆహృదయకమలము జాగ్రదవస్థయందు వికసించియు, నిద్రావస్థయందు ముకుళించియు ఉండును. ॥౬-౬॥

శ్లో॥ చత్వార్యావరణాని సంతి హృదయే ద్వే ద్వే స్థితే పార్శ్వయో
ర్ద్వంద్వం దక్షిణ ఏవ తత్ర సిరయా సంముద్ధరక్తం వ్రజే
ద్వ్యద్వం వామమితే స్రుతం సదభిత స్సంజీవయే ద్బృంహయేత్

హృదయమందు నాలుగుగదులుగలవు వాటిలో రెండు కుడిపైపుననున్ను రెండు ఎడమపైపుననున్ను ఆవర్భవించియుండును కుడిపైపుగదులు రక్తమును గ్రహించి శుద్ధిపరచి అక్కడినుండి సిరద్వారా అశుద్ధరక్తమును ఊపిరితిత్తులలో విడిచిపెట్టును. అరక్తమక్కడనుండి ఎడమపైపుగదులలో ప్రవేశించి ఇక్కడ నుంచి (బృహద్ధమనీద్వారా) శరీరమునకంతకును ప్రసరించి జీవనమును పోషణమును చేయుచుండును. ॥౬౭॥

శ్లో॥ హృదయం చేతనాస్థాన ముక్తం సర్వశరీరిణామ్।
జ్ఞానకర్మేంద్రియవ్యాప్తం మన స్స్థాన ముభయాత్మకమ్ ॥౬౮॥

సర్వజీవులకు హృదయము చేతనస్థానము. (ప్రాణాధారమైనస్థలము) మనస్సు జ్ఞానేంద్రియ కర్మేంద్రియములకు పరస్పరసంబంధము కలుగజేయుచున్నదగుటచే ఉభయాత్మకమగుచున్నది ॥౬౮॥

♦చికిత్సార్హపురుషలక్షణమ్♦

శ్లో॥ శుక్లశోణితసంయోగా త్పంచ భూతపరిణామజం।
పురుష స్ప్రకృతిమూలశ్చ చికిత్సార్హో భవత్యసౌ॥ ॥౬౯॥

శుక్లశోణితసంయోగమువలన పంచభూతములే పరిణామముగాకలిగి జన్మించినట్టియు, ప్రకృతియే కారణముగా కలిగినట్టియు పురుషుడు (స్థూలశరీరము) చికిత్సార్హుడగుచున్నాడు ॥౬౯॥

♦ శరీరపోషణమ్ ♦

శ్లో॥ సిరాధమన్యో నాభిస్థా స్సర్వం వ్యాప్య స్థితా స్తనుం।
పుష్ణంతి చానిశం వాయో స్సంయోగా త్సర్వధాతుభిః॥ ॥౭౦॥

నాభిస్థానమును ఆశ్రయించియుండుసిరలు, ధమనులు సర్వశరీరమును వ్యాపించియుండి వాతసంబంధముచేతను సప్తధాతువులుచేతను పోషింపబడుచున్నవి.॥౭౦॥

ఆహారగతి

శ్లో॥ ఆహారస్తు చతుర్విధోఽఖిల రసః పాక్వాశయాభిస్రుతో
పాక్వాశ్యా మాశయమత్రి పాకమధురం స్నేహత్వ మేత్యక్రమాత్
ఆంత్రే పాచకపిత్తవహ్నితనా దామ్ల స్సమానానిలా
త్సంపాక్యగ్రహణీ మితస్తు కటుతాం కోష్ఠాగ్నినా పాచితః॥

షడ్రసయుక్తమై ఆశిత, ఖాదిత, పీత, లీఢ, రూపమున చతుర్విధమగు ఆహారము ముందుగా పాక్వాశయవాయువుచే ప్రేరేపింపబడి ఆమాశయమును పొంది అక్కడ మధురపాకమును, స్నేహత్వమును (నురుగువలె అగుటను) పొందును. పిమ్మట చిన్నపేగులయందు పక్వాశయంచి అనూత్రాంత్రములయందు పాచకపిత్తముచే విదగ్ధమై అమ్లత్వమును (పులుసుకలుగుటను) పొందును తర్వాత సమానవాయుప్రేరితంబై గ్రహణిని పొంది అచ్చట కోష్ఠాగ్నిచే పాచితంబై కటుత్వమును పొందును. యీగ్రహణి ముందుచెప్పబడుచున్నది ॥౭౧॥

శ్లో॥ కుక్షౌ విహోమాశయ పచ్యమాన
పక్వాశయా స్త్ర్యంశహ స్తమారాః।
అగ్న్యంతయో ర్వాస్తమితం చ గుహ్యా
ద్వ్యంత్యంశె దాంత్యం గళ ఏవ మాసీత్॥ ॥౭౨॥

ఉదరమున ముప్పదిరెండుమూరల పరిమాణముగల నాడియున్నది ఇందొక మూర కంఠమందును, దానికిదిగువ పదిమూరలలో ఆమాశయమును, దానికి పదిమూరలలో పచ్యమానాశయమును, దానికి పదిమూరలలో పక్వాశయమును దానికిదిగువ నొకమూర గుదస్థానమందును ఉన్నది ॥౭౨॥

శ్లో॥ భుక్తం జారరవహ్నినా సుపచితం స్యాచ్ఛే దసి చ్చాన్యథా
త్వామ స్తత్రి స ఏవ జారరబలా త్స్నిగ్ధత్వమాధుర్యతాం।
ప్రాప్నైవామృతసమ్మిత స్సుఖకరః పుష్ణాతి ధాతూ న్సమై
మందాగ్నే ర్యది పాచితో విమసమః కట్ల్వాఽమ్లసంమిశ్రితః॥

భుజింపబడిన ఆహారము జఠరాగ్నిచే చక్కగా పచనమైనచో రసధాతువు గామారును. అట్లు పచనము కానియడల ఆమము అగును. పూర్వోక్తరసము జాఠర బలముచే మాధుర్య, స్నిగ్ధభావములను పొంది, అమృతతుల్యమై రసాదిధాతువులకు బలమును కలిగించును. ఆరసము మందాగ్నిచే పచితంబాయెనేని కటు, అమ్ల, రసవిశిష్టంబై విషసమమగును. లేనియడల రోగములనైనను పుట్టించును. ॥౭౩॥

శ్లో॥ ఆహారేషు బలం రసశ్చ విబలం కిట్టం భవేత్తన్మలం
వస్తా వేష్యతి మూత్రితాం మలగతిం పక్వాశయే స్థంసితం।
తద్విడ్వ్యాతిబహిర్వ్రళితక్రియవథా చ్చాపానవాతేరణా
ద్ధృత్వా ప్యోక్తరస స్సరూనకలితో యూత్వ్రకతాం పాచిత్॥

భుజింపబడిన ఆహారమునందలి సారము ఆయినది రసమగాను, సారములేనిది మలముగాను మారును. సారహీనమైన దగ్ధరసము మూత్రవాహిసిరలనుండి పక్వాశయమున పరిణమించును. సారహీనమైనకిట్టము (పిప్పి) పక్వాశయమున పరిణమించును అమలము అపానవాయుప్రేరితమై గుదస్థానమందున్న వలిత్రయమార్గమునుండి బయటకువచ్చును. పూర్వోక్తరసము సమానవాయుప్రేరితమై ఊర్ధ్వముఖంబుగా హృదయమునుచేరి యకృత్, ప్లీహల యందలి పిత్తముచే పచితంబై రక్తధాతువుగా మారును. ॥౨౨॥

శ్లో॥ తదస్రిక్త మాధార మశేషదేహ
సం చారజీవస్య విదగ్ధ మన్యత్।
రసశ్చ పిత్తా త్పచితం క్రమేణ
శుక్రత్వ మాయాతి రజశ్చ మాసాత్॥ ॥౨౩॥

ఆరక్తము సర్వదేహమందును సంచరించు ప్రాణమున కాధారమైయుండును ఆది విదగ్ధమైనచో పిత్తముబలె రోగమును పుట్టించును. పూర్వోక్తరసమున్ను పిత్తదగ్ధముచే పచితమగుచు క్రమక్రమముగా రక్తాదిధాతువులయొక్క స్వరూపమును పొందుచు ఒకమాసమునాటికి పురుషులకు శుక్రధాతువుగాను స్త్రీలకు రజస్సుగాను పరిణమించును. ॥౨౪॥

శ్లో॥ సప్తభి ర్దివసైః కేచి త్త్రిభి రేకేన చక్రిమాత్।
సప్తభి ర్ధాతికాభి శ్చ ధాతుః పరిణమే దితి॥ ॥౨౫॥

భుజింపబడిన ఆహారము ఏడేసిదినములకును, మూడేసిదినములకును ఒక్కొక్కదినమునకును, ఏడేసిరకియుండును, ఒక్కొక్కధాతువుగా మారునని ఇట్లనేకనుంది గ్రంథకారులచే అనేకవిధములుగా కాలనిర్ణయము నిరూపించబడినది కాల విషయమై ఇట్టిభేదములు ఆహారద్రవ్యనిష్పన్నులను గురుత్వాలఘుత్వాది గుణములచేతను ప్రభావాదులచేతను కలుగునని యూహించుకొనవలయును.

—♦ గ్రహణీనిర్ణయం ♦—

శ్లో॥ అగ్న్యధిష్ఠాన మున్నస్య గ్రహణా ద్గ్రహణీమతా
నాభేరుపరిసాహ్యాగ్ని బలోపస్తంబ బృంహితా।
అపక్వా ధారయత్యన్నం పక్వం త్యజతి చాప్యధః।
షష్ఠీపిత్తధరా నామ యూ కలా పరికీర్తితా॥
పక్వామశయమధ్యస్థా గ్రహణి సా పరికీర్తితా॥ ॥౭౭॥

గ్రహణి యనునాడి నాభికి పైభాగమందుడును. యిది జఠరాగ్నికి ముఖ్య స్థానమై భుజింపబడిన ఆహారపదార్థములను గ్రహించి జఠరాగ్నిబలముచే తాను బలిష్ఠమై పక్వముగాని ఆహారపదార్థమును ధరించుచు, పక్వమయినదానిని గుదస్థానము నుండి అ 'మార్గమున కెలుపలకు .తోయుచుండును. ఇదే పచ్యమానాశయము. మరియు గ్రహణి యనునది పక్వాశయమునకును, ఆమాశయమునకును మధ్యభాగము నందుండెడు కల ఆయి వున్నది. ॥౭౭॥

—♦ మలత్రయవివరణం ♦—

శ్లో॥ పరివాహీ పరిసరణా త్సర్జనా చ్చ విసర్జనీ।
క్లుప్తి స్సంవరణీ త్యేవం గుదస్థానవళిత్రయం॥ ॥౭౮॥

మలమును సరఫరాచేయుటవలన పరివాహిని అనియు, విసర్జించేయుటవలన విసర్జని అనియు, సంకుచింపచేయుటవలన సంవరణి అనియు గుదస్థానమున మూడు మడతలు కలవు. ॥౭౮॥

—♦ సప్తధాత్వగ్నివరణం ♦—

శ్లో॥ పంచభూతాత్మసంయోగా త్పక్వాస్య చ్ఛుక్లధర్మతః।
తప్తద్ధాత్వ యస్యం వ్యా త్వచో జాయంతి నప్తధా॥ ॥౭౯॥

ఆత్మలు పంచభూతములయొక్క సంయోగమువలన పక్వమయిన శుక్లశోణితవికారముచే కాచిన పాలయందు మీగడ మొదలయినవి పుట్టినట్లు శరీరముపైన (అవకాశాంతికదేహమున) ఏడుసర్మములు పుట్టుచున్నవి. అవకాశాంతికదేహమునగా గర్భాశయమందు శుక్లార్తవములు కలిగి పిండీభావమునుపొందిన అవస్థ అని తెలియునది. ॥౭౯॥

శ్లో॥ అద్యావఽ భాసినీ పశ్చా ల్లోహిత శ్శ్వేత తామ్రికాఃl
వేదినీ రోహిణీ మాంస ధరాఃపోక్తాఃకలాస్సప్తతాఃll ॥౪౦॥

యీయేడు చర్మములలోను మొదటిది అవభాసిని రెండవది లోహిత మూడవది శ్వేత నాల్గవది తామ్ర ఐదవది వేదిని ఆరవది రోహిణి యేడవది మాంసధర యనబడును. ॥౪౦॥

—♦సప్తధాతుసప్తాశయవివరణము♦—

శ్లో॥ రసాసృఙ్మాంసమేదో స్థి మజ్జాశుక్రాంతరేష్వమీl
వాతాగ్ని శ్లేష్మామమల మూత్రరక్తాశయాంతగేll ॥౪౧॥

రసము, రక్తము, మాంసము, మేదస్సు, అస్థి, మజ్జ, శుక్రము, అను సప్తధాతువులకును, వాత, పిత్త, శ్లేష్మ, అమ, మల, మూత్ర, రక్తాశయములకును, మధ్యభాగమందు యీయేడుకలలున్ను ఉండును. ॥౪౧॥

—♦సప్తకలావివరణం♦—

శ్లో॥ మాంసా సృఙ్మేద శ్లేష్మావి డ్పిత్తశుక్రధరాఃకలాఃll ॥౪౨॥

కలలలో మొదటిది మాంసధర, రెండవది రక్తధర, మూడవది మేదోధర, నాలుగవది శ్లేష్మధర, అయిదవది పురీషధర ఆరవది పిత్తధర, ఏడవది శుక్లధర, అనబడును ॥౪౨॥

శ్లో॥ యధా బిసమృణాళాని వివర్ధంతే సమంతతఃl
భూమా సపంకోదకాయాం తధా మాంసే సిరాదయఃll ॥౪౩॥

బురదయు, ఉదకమున్ను కలసిన స్థలమందు తీగెలు, ఆకులు, పూవులు మొదలయినవి వృద్ధిచెందెదువిధమున మొదటిదియగు మాంసధరయు కల వాళ్ళయించి శిరలు మొదలయినవి వృద్ధిపొందును ॥౪౩॥

శ్లో॥ వృక్కోద్యథావఽ భిప్లవతా స్త్రీరిణాఃక్షీర మావహేత్l
మాంసా దేవం కృతాత్క్షిప్రం శోణితం సంప్రసిచ్యతేll ॥౪౪॥

పాలతోకూడిన వృక్కమును భేదించినయెడల దానియందు తక్షణమే పాలు స్రవించినట్లు, మాంసమునుభేదించిన తక్షణమే రెండవకలయగు రక్తము స్రవించును. ॥౪౪॥

శ్లో॥ స్థూలాస్థిషు విశేషేణ మజ్జాత్వభ్యంతరాశ్రితాః॥
అథేతరేషు సర్వేషు సరక్తం మేద ఉచ్యతే॥ ॥౨౩॥

లావుగానుండు ఎముకల లోపలిభాగమందు మజ్జ అను పదార్థము ఉండును, సన్నని ఇతరఎముకల లోపలిభాగమందు మేదస్సు అను మూడవకల, రక్తముకలోల సి యుండును. ॥౨౩॥

శ్లో॥ స్నేహో భ్యక్తే యథైవాక్షే చక్రసాధుపరివర్తతే।
సంధయ స్సాధు వర్తంతే సంశ్లిష్టా శ్లేష్మణా తథా॥ ॥౨౪॥

యిరుసు నాళ్రియించియుండుచక్రము చమురుచే తడుపబడి బాగుగా తిరుగునట్లు హస్తపాదాదిసంధులకూడ నాలుగవకలయగు శ్లేష్మముచే వ్యాప్తములై బాగుగ చలించుచుండును ॥౨౪॥

శ్లో॥ యకృత్సమంతా తోక్థం చ తధోండ్రాణి సమాశ్రితా।
ఉందుకస్థం విభజతే మలం మలధరా కలా॥ ॥౨౫॥

మలధరయను ఆయిదవకల కోష్ఠాంతర్గతమైన యకృత్, ప్లీహము, హృదయము, పుప్ఫుసము, పేగులు అనువానియందంతటను వ్యాపించి ఉందుకమందుండు మలమును విభజనచేయుచుండును ॥౨౫॥

శ్లో॥ అశితం ఖాదితం తం లీఢం కోష్ఠగతం నృణాం।
త జ్జీర్యతి యథాకాలం శోషితం పిత్త తేజసా ॥౨౬॥

అశితము అనగా దంతములపని విశేషముగా అవసరములేక తినబడు అన్నాదులు ఖాదితంఅనగా దంతములచే నమిలి భక్షింపబడు పిండివంటలు మొదలైనవి. పీతంఅనగా పానముచేయబడు పాలుమొదలయిన ద్రవపదార్థములు, లీఢముఅనగా నాలుకతో చప్పలించబడు పచ్చళ్ళు మొదలయినవి, యీనాలుగువిధములయిన అన్నపానాదులున్ను, కోష్ఠమునుచెంది అరవదియగు పిత్తకలయొక్క తేజస్సుచే శోషితమై ఉచితకాలము నతిక్రమింపక జీర్ణమును చెందును. (దీనినే గ్రహణి యందురు.) ॥౨౬॥

శ్లో॥ యథా పయసి సర్పిస్తు గుడశ్చేక్షురసే యథా।
శరీరేషు తథాశుక్రం నృణాం విద్యా ద్భిషగ్వరః॥
ద్వ్యఙ్గుళే దక్షిణే పార్శ్వే వస్తిద్వారస్య చాపృథక్।
మూత్రసోతః పథాచ్ఛుక్రం పురుషస్యవివర్తతే॥ ॥౨౭॥

పాలయందు నెయ్యి, చెరకురసము గు బెల్లము, సర్వశా వ్యాపించియుండు నట్లు పాణులయొక్క సర్వశరీరమందును, శుక్లికల వ్యాపించియుండును. వస్తి ద్వారమునకు రెండంగుళముల క్రిందుభాగమున కుడిపక్కనొకటియు, ఎడమపక్కనొకటియు మూత్రిసోతస్సులు కలవు వాటినుండి పురుషునకు ఏడవకలయగు శుక్లము బయటకు వచ్చుచున్నది. ॥౯౯॥

— ♦ధాతుమలములు♦ —

శ్లో॥ రసనేత్రణగండసంధనం
యకృదాలంబితపిత్తకోశకం।
పుప్ఫిజం రదమేఢ్రికటిజం
నఖజం వక్త్రిజ మేవ చెంచుజం॥ ॥౯౦॥

నాలుక, నేత్రములు, చెక్కిళ్ళు వీటినుండి స్రవించునది రసధాతుమలము. యకృత్తునాశ్రయించియుండు పిత్తకోశమునపుట్టునది రక్తమలము, చెవులనుండి పుట్టునది (గులివి) మాంసమలము, దంతములు, చంకలు, మేఢ్రము, వీటినుండి పుట్టునది మేదోమలము, గోళ్ళు, నేత్రములు, వీటినుండి పుట్టునది అస్థిమలము, ముఖమునందుండు నునుపు మజ్జామలము, ముఖమంగుపుట్టు మొటిమల శుక్లిమలము. ॥౯౦॥

— ♦ఉపధాతువులు♦ —

శ్లో॥ స్తన్యం రజో నఖా స్నేహో దంతలోమాజస స్మృతాః।
నారీణాం పార్శ్వ రుం కాలా చ్ఛ్యా నఖే త్వచి త్వచిత్॥

— ♦ రసాదిధాతువుల కృత్యం ♦ —

శ్లో॥ ప్రణనం జీవనం లేప స్నేహధారణపూరణాః।
గర్భోత్పత్తిశ్చ ధాతూనాం కర్మ శ్లేష్మం స్మృతం క్రిమాత్॥

రసధాతువులవలన మనస్సుకు ప్రీతియు, రక్తధాతువులవలన శరీరమునకు ఓజస్సును వృద్ధిపరచి జీవనాధారమును మాంసధాతువులవలన అస్థులపై నంటిపెట్టుకొని యుండుట మేదోధాతువులవలన శరీరమునకు జిడ్డును, అస్థిధాతువులవలన శరీరమునకు ధారణాసామర్థ్యమును, మజ్జాధాతువులవలన అస్థులయందలి రంధ్రములు పూరింపబడుట, శుక్లధాతువులవలన గర్భోత్పత్తికలుగుట, ఆనునవి సంభవించుచున్నవి. ॥౯౬॥

—♦యకృత్ ప్లీహోద్భవోత్పత్తి♦—

శ్లో॥ అసృజ ప్లేష్మణ శ్చాపి యః ప్రసాదః పరో మతః।
తం పచ్యమానం పిత్తేన వాయు శ్చా ప్యనుధావతి॥
తతోఽస్యాం తాణి జాయంతే గుదం దష్టిశ్చ దేహినః।
ఉదరే పచ్యమానానా మూధ్వాన్నా ద్రుక్క సారవత్॥
కఫశోణితమాంసానాం సారో ఽహ్వా ప్రిజాయతే।
యథార్థ మూష్మణా యుక్తో వాయు స్సోత్రాంసి ధారయేత్॥
అనుప్రవిశ్య పిశితం పేశీ ర్విభజతే తథా।
మేదస స్స్నేహ మాదాయ సిరా స్నాయుత్వ మాప్నుయాత్।
సిరాణాంతు మృదుః పాక స్స్నాయూనాంతు తతః ఖరః।
అశయ్యాభ్యాసయోగేన కరోత్యాశయసంభవం॥ ॥౯-3॥

రక్తశ్లేష్మములయొక్క సారభాగము ఎత్తిమయొక్క ఊష్మచే పక్వమగు నప్పుడు దానియందు వాయువు ప్రవేశించుచున్నది ఇందువలన ప్రాణులకు పేగులు, గుదము, వస్తి, ఆనునవి జనించును బలకారమనేకి సాగ్లు పుటముపెట్టుటచే దాని యందలిసారము (మేలిమి) ఒయలుపెడల్నట్లు ఉదరమందు పిత్తోష్మములవల పచనమునుపొందు కఫరక్త, మాంసములవలం వాటిసారాంశమైన జిహ్వా జనించును. పిత్తోష్ముతోకూడియున్న వాయువు రసరక్తాదులను వహించు స్రోతస్సులను విభజన చేయును. అప్రకారమే మాంసమందుప్రవేశించి పేగులను విభజనచేయును. మేదస్సుయొక్క స్నేహమునుగ్రహించి గర్భస్థమయిన పిత్తోష్ముచే పచనము గావింపబడి, శిరలను స్నాయువులను ఒనంపచేయును యీమేదస్సారముయొక్కమృదుపాకముచే సిరలును క్రినపాకముచే స్నాయువులును కలుగును. యీవాయువు తనయొక్క స్థితి సహవాసములచే అశయములను జనింపజేయును. ॥౯-3॥

శ్లో॥ మేదో ప్రినృక్కౌ నఘరక్తహృచ్చ
కఫాప్రిమేగోనిలమాంసజాండా।
హృదాశయియాః ప్రాణనహోధమన్యాః
ప్లీహా యకృచ్చాపి హృద స్త్వధస్తాత్॥ ॥౯-౪॥

రక్తమేదస్సారములవల వృక్కలు (కుక్షిగోశములు) ను, కఫరక్తసారములవల హృదయమును, కఫరక్త, మేదో, వాయు, మాంస సారములవల వృషణములున్ను,

జనించును. పాణివాహినీధమనులు హృదయకమలము నాశ్రయించియుండును. ఆ హృదయమునకు కిందుగా ఎడమపార్శ్వమున ప్లీహము, కుడిభాగమున యకృత్ఖండములున్ను ఉండును. ॥౯౪॥

శ్లో॥ యకృత్ ప్లీహోందుకా రక్తా దక్షేనాచ్ఛ పుష్ఫుసః ॥ ॥౯౫॥

యకృత్, ప్లీహము, ఉందుకము అనునవి రక్తముబలన జనించును. పుష్ఫుసము (శ్వాసావయవము) రక్తమయొక్క నురుగుబలన పుట్టుచున్నది. ॥౯౫॥

—♦ శ్రోతోవివరణం ♦—

శ్లో॥ స్రోతాంసి నాసికాకర్ణా నేత్రేపాయ్వాస్యమేహనం।
స్తనౌ రక్తవహశ్చేతి నారీణామధికం త్రియం॥ ॥౯౬॥

స్త్రీపురుషులకు నాసికారంధ్రములు, చెవులు, నేత్రములు, గుదము, నోరు మేఢ్రము, అను తొమ్మిదిస్రోతస్సులున్ను సమానముగానేయుండును. యివిగాక స్తనములు, ఆర్తవమునుబహించు యోనిమధ్యమందుండు స్రోతస్సు అనునవి మూడు స్రోతస్సులుమాత్రం పురుషులకంటె స్త్రీలకు అధికముగానుండును. ॥౯౬॥

—♦ మనుష్యాదిజన్మకారణం ♦—

శ్లో॥ జీవినో భూతసంయోగా త్తరుకిల్మినృపక్షిణః।
ఉద్భిత్స్వేదజరాయ్వండా స్యధా యాంతి న శక్యతే॥ ॥౯౭॥

సూక్ష్మజీవులు పంచభూతసమాహారముచే తరు, గుల్మగుపములయిన ఉద్భిజ్జములుగాను, కిల్మిరూపములయిన స్వేదజములుగాను, మనుష్యపక్ష్యాదిరూపములయిన జరాయుజములుగాను, పక్ష్యాదిరూపములయిన అండజములుగాను ఎట్లు పుట్టుచున్నవో తెలియబడదు. ॥౯౭॥

శ్లో॥ సూక్ష్మాః ప్రతీక్షంతి జనేరతోయ
స్వస్థో న గచ్ఛే ద్గ్రహిణీం పవిత్రామ్।
తతూనాక్ష్మజన్మ ప్రతిబంధకత్వా
దభవ త్యవశ్యం సతుబాలగోఘ్నుః॥ ॥౯౮॥

సూక్ష్మజీవహారులయినజీవులు ఎల్లప్పుడున్ను జన్మకొరకై నిరీక్షించుచుందురు. కాన ఆరోగ్యవంతుడై ఎన్నడు ఋతుస్నానముచే (గర్భధారణకొరకు) పవిత్రురా

రాలయిన తనభార్యతో కలుసుకొనడో అట్టివాడు పూర్వోక్తసూక్ష్మజీవుల జన్మకు ప్రతిబంధకమును కలుగజేసినవాడు అగుచున్నాడు. కనుకనే ఇతడు బాలకులను గోవులను చంపినపాపములుగలవాడగుచున్నాడు ॥౯౮॥

—♦ నారకజీవ కర్మజీవనిర్ణయం ♦—

శ్లో॥ అనాయుషో గర్భగతా అజాతా
స్థర్యాదిగా నారకజీవినస్స్యుః।
చరా స్తదన్యే ఖలు కర్మజీవా
స్తస్మా ద్విధా జీవగణః పరిదిష్టః॥ ॥౯౯॥

పుట్టినకొంటనే చచ్చెడివారున్ను, గర్భమందే మృతినొందెడివారున్ను, తరు గుల్మలతాదిరూపములను పొందినవారున్ను నారకజీవులనియు, మిగిలిన తిర్యఙ్మను ష్యాదులు కర్మజీవులనియు జీవగణము రెండువిధములు. ॥౯౯॥

—♦ కర్మజీవులకు జన్మసంప్రాప్తి ♦—

శ్లో॥ బీజాని శస్తాని భవంతు తేషు
రోహంతి వై కాని చి దేవ భూమ్యామ్।
తద్వైవ జీవాణుషు శుక్లగేషు
భువి ప్రజాయంతి హి కర్మజీవాః॥ ॥౧౦౦॥

విత్తనములు ప్రశస్తమైనవయినను వాటిలో కొన్నిమాత్రమే భూమియందు ఎట్లు మొలచుచున్నవో అట్లే సూక్ష్మజీవులలో కొంతమంది కర్మజీవులుమాత్రమే శుక్లశోణితగతులై జన్మించుచున్నారు ॥౧౦౦॥

—♦ గర్భోత్పత్తిసాధనాలు ♦—

శ్లో॥ ఋత్వంబుబీజక్షేత్రసంగమేన
యథాంకురాణి ప్రభవంతి నూనమ్।
ఋత్వన్నసారేంద్రియ రక్తగర్భా
శ్శైవైక యోగా దపి గర్భయోగః॥ ॥౧౦౧॥

వర్షాదిఋతువు, ఉదకము, బీజము, క్షేత్రము యీనాలుగింటిసమాహారము చేతను అంకురము లెట్లుమొలచుచున్నవో అట్లే ఋతుకాలము జరరాగ్నిచే బక్వము

గావింపబడిన అన్నరసము, శుక్లశోణితములు, గర్భాశయము ఆను ఈనాలుగింటియొక్క-సమాశ్రయముచేతను గర్భోత్పత్తి కలుగుచున్నది. ॥౧౦౧

శ్లో॥ ఋతౌ గతే పాగ్దివసత్రయే స్యాం
పాగ్దీనరక్తం పరివిన్యస్య పశ్చాత్।
నవార్తవాసృక్పునరుద్భవేన
నారీ స్వపత్యార్హవతీ పరిభూయాత్॥ ॥౧౦౨॥

స్త్రీలకు ఋతుకాలమున మూడురోజులు గడిచినపిమ్మట పాగ్దీనమయిన శోణితము నశించి నవీనశోణితము ప్రతిమాసమునను ఉత్పత్తియగుటచే స్త్రీ సరిశుద్ధురాలై సంతానార్హత కలది యగుచున్నది ॥౧౦౨॥

—♦ ఋతుస్నీ నియమం ♦—

శ్లో॥ నవార్తవా యాదృశమీక్షతే పా
క్నాతే యత స్తాదృశమేవ పుత్రమ్।
తదార్తవే న్యం న నిరీక్షయేత్సా
శుద్ధా విపశ్యేత పతిం పురైవ॥ ॥౧౦౩॥

ఋతుస్నాతయగు స్త్రీ ముందుగా ఎట్టిపురుషుని నిరీక్షించునో అట్టిరూపలావణ్యాదులుగల బిడ్డనే కనుచున్నది గాన ఋతుస్నానానంతరము (మూట్లునీళ్ళుపోసుకున్నతరువాత) సోగరులు తండ్రి యున్నవారిని చూడక ముందుగా భర్తనే చూడవలయును

—♦ ఋతుస్నీ సంభోగనిషేధం ♦—

శ్లో॥ రమంతి చే త్పాగ్దివసత్రయేస్యాం
మూఢా వినశ్యంతి హి గర్భనాశే।
నోచే దసంపూర్ణ హృషీకయుక్తా
స్స్వల్పాయుషోవా పరిభవంతి నూనమ్॥ ॥౧౦౪॥

స్త్రీ ఋతుమతిఅయిన మొదటిమూడురోజులలోను రమించినయెడల ఆట్టి మూఢునకు ఆయుర్దాయమునశించును మరియు గర్భముకూడ నశించును. ఒకవేళ ఆట్లునశించక నిలచినను అంగవైకల్యము కలిగినట్టిగాని ఆయుర్దాయము లేనట్టిగాని, సంతానము కిసుగుట నిల్చియుండు ॥౧౦౪॥

శ్లో॥ నదీప్రవాహాభిముఖప్రయాతా
యథా నివర్తంతి ఋతూత్థరక్తా।
నిష్క్రుష్టశుక్రం బహిరేవయాయా
న్నత్రద్రమేత్ప్రాగ్దివసత్రిభ్యేస్యాత్॥ ॥౧౦౩॥

నదీప్రవాహాభిముఖముగా ఎదురుగా వేయబడిన తృణకాష్ఠాదులు ప్రవాహవేగమున కెదురుగా పోలేక తిరిగివచ్చినచందమున ఋతుకాలమున మొదటిమూడురోజులలోను ఋతురక్తప్రవాహమున కెదురుగా వుంచబడిన శుక్లము గర్భకోశమును చెందక బయటకువచ్చునుగాన ఋతుప్రారంభమున మొదటిమూడురోజులలోనూ స్త్రీని ముట్టరాదు ॥౧౦౩॥

శ్లో॥ నదోష్ణబలహారీణాం పయస్నదోష్ణబలప్రదం।
స్త్రియం గచ్ఛేత్పయఃపీత్వా స్త్రియం త్యక్త్వా పయఃపిబేత్॥

స్త్రీ బలమును తక్షణమే హరించును పాలు తక్షణమే బలమునుకలుగజేయును. కాన స్త్రీసంగమమునకు ముందున, ఆనంతరమునకూడా పాలు త్రాగవలెను.

శ్లో॥ సంకోచం ప్రతిపద్యతే॒ హనిగతే యోనిశ్చకదాప్యార్తవే
తస్మా న్నేంద్రియ మాదదాతి ముకుళీధర్మం ప్రపద్యధ్రువమ్।
స్త్రీణాంద్వాదశవత్సరా త్పరిధృతిచా॒పంచాశదబ్దా త్త్రయం
మాసస్య ప్రసరే ద్రజఃపరమతి స్సంక్షీయతే కేవలమ్॥౧౦౪

ఋతుదివసములు గతించినపెనుక యోని ముకుళీభావమునుపొంది శుక్రమును గ్రహింపసమర్థము కాదు, స్త్రీలకు ఋతుప్రాదుర్భవకాలమయిన పన్నెండవసంవత్సరము మొదలు యాబదియవసంవత్సరం వచ్చువరకు ప్రతిమాసమునందును మూడురోజులు రజస్సు స్రవించును ముదిమిచే సప్తధాతువులు శరీరమున వాడిపోవుటచే యేబదిసంవత్సరములకుపిమ్మట రజస్సు క్షయమగును ॥౧౦౪॥

—♦ స్త్రీపురుషజన్మనిర్ణయం ♦—

శ్లో॥ శుక్లాధికే జన్మసుతస్య భూయా
దశ్లాధికే జన్మ భవే త్సుతాయాః।
శుద్ధేదినం ద్వాదశరాత్రియశ్చ
రోభ్యాన్య పర్వస్వపివా దివాచ॥ ॥౧౦౫

భార్యాభర్తల సంయోగ కాలమున శుక్లభాగమధికమయినచో పురుషుడున్ను, శోణితభాగమధికమైనచో స్త్రీయున్ను జన్మింతురు. పర్వదినంబులు, పగటిభాగము బుతుపా్రరంభమున మొదటిమూడురోజులు ఇవిగాక శుద్ధిదివసమున్ను పిమ్మట పన్నెండురాతు్రలున్ను (స్నానదివసముతోసహా పదమూడురాతు్రలు) సంభోగార్హములు ॥౧౦౪॥

శ్లో॥ యోగ్యా చతుర్థేహని భర్తృయోగే
హవ్యాదికర్మ స్వపి పంచమేతు।
కేషాంచి దస్యేవ మతశ్చతుర్థే
యోగ్యా న చేత్యే మపపేఠుణీయుఃఃః

——♦అంగోత్పత్తి♦——

శ్లో॥ అంగప్రత్యంగనిర్వృత్తి స్వభావా దేవ జాయతే।
అంగప్రత్యంగసైషమ్యం పూర్వకర్మ నిమిత్తజమ్ ॥ ॥౧౧౨॥

హస్తపాదాద్యవయవములున్ను, అంగుళ్యాది ప్రత్యంగములున్ను గర్భస్థపిండమునకు స్వభావసిద్ధముగానే (సహజముగానే)జనించును. సౌందర్యాదులున్ను, అంగవైకల్యాదులున్ను గర్భస్థపిండములకు వారివారి పూర్వకర్మానుసారమ్ముసంప్రాప్తములగుచుండును. ॥౧౧౨॥

శ్లో॥ సన్నివేశ శ్శరీరాణాం దంతానాం పతనోద్భవౌ।
తలేస్వసంభవోయస్య లోమ్నామేత త్స్వభావతః॥ ॥౧౧౩।

కరచరణాదులయొక్క— ఆకారము, దంతములు మొలచుట, ఊడుట అరిచేతులయందును, అరికాళ్ళయందును రోమములు మొలవకుండుట మొదలయిన వన్నియు స్వభావముగానే కలుగునవైయున్నవి ॥౧౧౩॥

——♦గర్భమునకు మలాద్యభావకారణము♦——

శ్లో॥ మలాఽల్పపక్వాశయవాయుసూత్ర్మా
న్నాఽమీ జరాయో ర్ముఖవాయుమార్గాః।
కంఠం కఫా దోదితి నావృతత్వా
చ్ఛ్వాసాదికం మాతృవశా ద్భవంతి॥ ॥౧౧౪॥

గర్భస్థ శిశువునకు మలమున్ను పక్వాశయ సంబంధమయిన వాయువున్ను అల్పమై యుండుటవలన వాత మూత్ర పురీష విసర్జనములు ఉండవు ముఖమున్ను వాయుమార్గమున్ను జరాయువుచేతనున్ను కంఠము కఫముచేతనున్ను ఆవ్రుగింపబడుట వలన రోదనముచేయకుండును. తల్లియొక్క ఉచ్ఛ్వాస నిశ్వాసాదులచేతనే గర్భస్థశిశువునకు ఉచ్ఛ్వాస నిశ్వాసములు చలనము నిద్ర మొదలయినవి కలుగును. ౧౧౪॥

——♦గర్భప్రాణనివరణం♦——

శ్లో॥ మనశ్శిలాగంధకచిత్ర్కభాను
తోరాదిసంయోగవశా ద్యథాగ్నిః।
అంగా న్యవకాంతమయే సకాలే
స్వయం తథా ప్రాణ ఉదేతి జంతోః॥ ॥౧౧౫॥

మనుశిల, గంధకము, మూరే కాగము మొదలయిన ఔషధుల సంయోగముచే ఉగ్ని దానంతటదియే పుట్టినట్లు ఆవ కాంతికదేహమున అంగ ప్రత్యంగములవలె ప్రాణమును దానంతటదియే గర్భస్థపిండమునకు యుక్త కాలమున కలుగుచున్నది.

—♦గర్భ వృద్ధి♦—

శ్లో॥ గర్భస్థపిండం పరితిర్యగ్య మాతృ
భుక్తాన్నసారో రసవాహనాడ్యాం।
మాతుర్నబద్ధీకృతగర్భనాభి
నాళాధ్వనా గర్భశిశుం వివృద్ధ్యాత్ ॥ ॥౧౧౬॥

తల్లిచే భుజింపబడిన ఆహారరసము తల్లియొక్క రసవాహనాడియందు కట్టబడిన గర్భనాభినాళమార్గమున గర్భస్థపిండమును చెంది శిశువును వృద్ధిచేయును.

శ్లో॥ వాయు స్తనో త్వగ్నిభాగమగ్ని
పచ త్యము సించతి వారి పృథ్వీ।
సంహంతి తం నర్భయతి గ్యు రేష
శ్శాఖాశిరో మధ్యషడంగజుష్టః ॥ ॥౧౧౭॥

వాయువు ప్రసవకాలపర్యంతమున్ను చేతనాసహితమయిన గర్భముయొక్క వాతాది దోషములను, రక్తాదిధాతువులను, మలములనుకరచరణాద్యంగములను, అంగుళ్యాది ప్రత్యంగములను, విభజనచేయుచుండును తేజస్సు గర్భమునకు రూపాంతరమును కలుగజేయును. ఈప్రకారము వాయువు బలన విభక్తమై తేజస్సంబంధములవలన పరిణామమును (రూపాంతరమును) పొందిన గర్భమును తేజస్సు శోషింపచేయుచుండగా దానిని ఉదకము తడుపుచుండును. ఉదకసంబంధములవలన స్రవించు గర్భమును పృథివి గట్టిగాచేయుచుండును అట్టి గర్భమును ఆకాశము వృద్ధిచేయుచుండును యీవిధమున పంచమహాభూత సంబంధముచే అభివృద్ధినొందిన గర్భము కాళ్ళు, చేతులు, శిరస్సు మధ్యభాగము, (మొండెము) అను ఆరుఅంగములతో కూడుకొని యుండును. మరియు ఒక్కొక్కటిగానుండు తల, కడుపు, వీపు, నాభి, నుదురు, ముక్కు, గడ్డము, పొత్తికడుపు, కంఠము) అవయవములున్ను, జంటలుగానుండు (చెవులు, నేత్రములు, ముక్కురంధ్రములు, కనుబొమ్మలు, కణతలు, భుజశిరస్సులు, చెక్కిళ్ళు, చంకలు, స్తనములు, వృషణములు, పిక్కలు, పిరుదులు, మోకాళ్ళు, మోచేతులు, తొడలు, మొదలయిన) అవయవములున్ను అంగములనియు శ్మశ్రువులున్ను స్రోతస్సులున్ను ప్రత్యంగములనియు తెలియవలెను. ॥౧౧౭॥

——♦గర్భిణీచ్ఛా పరిపూర్తి కారణమ్♦——

శ్లో॥ ప్రారబ్ధకర్మానుగుణేప్సితాని
స్యుర్దౌహృదే గర్భగతస్య వైవాత్।
గర్భాన్వితాయాం యది తా న్యలభ్యా
స్తద్వస్తు ముఖ్యేంద్రియగర్భలోపః ॥ ॥౧౧౪॥

గర్భస్థశిశువుయొక్క— ప్రారబ్ధకర్మానుగుణ్యము లయిన కోరికలు గర్భిణీస్త్రీకి గర్భధారణా కాలమున వైవశ్యమున కలుగుచుండును మరియు, గర్భిణీస్త్రీకి దోహద కాలమున శ్రవణేంద్రియమునకు ప్రియమైన గానాది శ్రవణమునం దిచ్ఛకలిగినప్పు డది గర్భిణీస్త్రీకి లభింపజేయనియడల గర్భస్థశిశువుయొక్క— శ్రోత్రేంద్రియమునకు బాధ. ఇట్లే ఏఇంద్రియమునకు ప్రధానమయిన వస్తువయందు ఇచ్ఛకలిగినప్పుడు ఆవస్తువ లభింపచేయనియడల గర్భస్థశిశువునకు, ఆఇంద్రియమునకు బాధ కలుగుటయే కాక గర్భిణీస్త్రీకిగూడ పీడకలుగును గాన గర్భస్థశిశువుయొక్క— బాధా నివారణార్థము గర్భిణీస్త్రీకోరెడు పదార్థములను తప్పక ఇవ్వవలయును. ఆపని కారము ఇంద్రియార్థములయందు మనోరథపరిపూర్తి ఆయినయడల గర్భిణీస్త్రీ సుఖప్రసవముగలిగి సుఖమునొందును ॥౧౧౫॥

——♦గర్భిణీలక్షణములు♦——

శ్లో॥ గర్భే పిపాసా వమనాని కార్శ్యం
భ్రూమేళనం చూచుకకృష్ణవర్ణమ్।
గ్లానిశ్చ యోనిస్ఫురణం పరిస్రవం
దోషాళిద్ద్ధ రుధిరావబంధః ॥ ॥౧౧౬॥

దాహము, వమనములు, చిక్కిపోవుట, కనుబొమ్మలు కలుసుకొనుట, స్తనాగ్రములు నల్లబడుట, ఆయాసము, యోని స్ఫురించుట, నోట నీళ్ళు కారుట, నూగారు ప్రకాశించుట శుక్లశోణితములు బయలువెడలకుండుట. యిట్టిలక్షణములు గల స్త్రీకి గర్భధారణ కాబడినదని తెలిసికొనవలయును. ॥౧౧౬॥

——♦గర్భిణీనియమములు♦——

శ్లో॥ వ్యవాయదుఃఖార్త భయానహాస్యా
వ్యాయామనిమ్నోన్నత దేశసంస్థాః।
త్యాజ్యా నిశా జాగరధూపసుప్తి
ప్రభోజనాదీని చ గర్భవత్యా ॥ ॥౧౧౭॥

గర్భవతియగు స్త్రీ మైథునము దుఃఖించుట, అభ్యాఖ్యానోహణము. భయంకరములయిన పనులను చూచుట, వినుట, శ్రమపడుట, మిట్టపల్లపు నేలయందు కూర్చుండుట, కాళ్ళు చేతులు ముడుచుకొని కుదియబడి కూర్చుండుట, రాత్రి మేలుకొనుట పగలు నిద్రించుట, అధికముగా భోజనముచేయుట, పలుమారు భుజించుట, మలమూత్రములను అనుమానముకలిగిన వెంటనే విడువక ఆటంకపెట్టుట మొదలయినపనులను మానవలెను. ॥౧౨౦॥

—♦పరిసవకాలవిజ్ఞానమ్♦—

శ్లో॥ క్రమేణ పశ్చా న్నవమాసపూర్తౌ
హృన్బంధముక్తౌ శిథిలేచ కుక్షౌ ।
శూలాన్వితే తజ్జఘనేపురీష
మూత్రేపరిస్రవ్యతి సపది ప్రసూతిం॥ ॥౧౨౧॥

తొమ్మిదిమాసములు నిండినతరువాత హృదయబంధము విడిపోయి కడుపు దిగబడి (జారిలబడి) పిరుదులయందును, పక్కలయందును, శూల (పోటు) కలిగి మాటి మాటికిన్ని మూత్రపురీషములను విడిచిపెట్టవలసినఅవసరము కలిగియుండుట, మొదలయిన లక్షణములచే పరిసవకాలసామీప్యము తెలియనగును. ॥౧౨౧॥

—♦పరిసవకాల కృత్యం♦—

శ్లో॥ ఉష్ణోదకాభ్యంగకృతాంచబాల
పరీవృతాం ప్రాశితసద్యవాగూమ్ ।
పరిస్రవన్తీనాం తు కృతోపధానా
ముక్తాసనాయాం చ వినమ్రసక్థిమ్ ॥ ॥౧౨౨॥

గర్భిణీస్త్రీకి పరిసవకాలము సమీపించినతోడనే ఉష్ణోదకముతో అభ్యంగనముగావించి బాలకులతో చుట్టువారుకొని యుండునట్లుగాచేసి, మధురములైన పాయసాదుల యథానుకూలముగా తినిపించి, మృదుశైనశయ్యలయందు దిండ్లుమొదలైనవిచేత వాటియందానుకొని పరుండునట్లు చేయవలయును. ॥౧౨౨॥

శ్లో॥ అశంకనీయా అఖిలా శ్చతస్రో
వృద్ధా స్సమర్థాః పరిసర్పచారే।
విక్షిప్తసర్వేయనఖాః ప్రకామం
గరాభ్యన్వితాం తామువచారయంతి॥ ॥౧౨౩॥

నమ్మకగినవారును, వృద్ధురాండ్రిన్ను, ప్రసవసంబంధమయినవ్యాపారము నందు నేర్పుకలవారున్ను అయిన నలుగురు మంత్రసానులు గోళ్ళు బాగుగా తీసివేసుకొనినవారై ప్రసవకాలమున గర్భిణీస్త్రీకి ఉపచారములు చేయుచుండవలెను.

శ్లో॥ తైలాదికం యోనిముఖేభిషిచ్య
గర్భాన్వితాం వీక్ష్య వదే దధైకా।
స్వస్థేప్రవాహ స్వతతో విముక్తే
తద్గర్భబంధే చ పునఃపున స్త్వమ్। ॥౧౨॥

అనలుగురిలో ఒక మంత్రసాని గర్భవతియొక్క - యోనిద్వారమున సుఖముగా నుండునట్లు జిడ్డుగల అముదము మొదలైన తైలాదులను లేపనముచేసి పిమ్మట గర్భిణీస్త్రీనిచూచి, అమ్మా! నీవు స్వస్థచిత్తముకలదానవై ఆధైర్యమునొందక కర్తవ్యముగా ముక్కుటచే నీగర్భనాడీబంధము శిథిలమై నీగర్భస్థితమైన శిశువు బయలువెడలునటుల ప్రయత్నింపుము (ముక్కుట అనగా ముక్కుశ్వాసను బిగించి వాయువును ఆ ముఖముగా ప్రవర్తింపజేయుట) నీగర్భస్థితమైనశిశువు గర్భాశయమునువిడచి కొంతవరకు బయటపడినయడల దృఢముగా ముక్కుము. గర్భము (శిశువు) యోని ముఖమును పొందినయడల మరింత అధికముగా ముక్కుము అనిచెప్పవలయును. ౧౨

శ్లో॥ ప్రవాహణా ద్వ్యర్థకృతా దకాలే
గర్భాంగవైకల్య మనేకధా స్యాత్।
తద్గర్భవత్యా సమయే వినైవ
ప్రవాహణం నైవ చరేదకాలే॥ ॥౧౩॥

ప్రసవవేదన పూర్తిగా కలుగకుండ ప్రపథమమునుండియే ముక్కునచో గర్భస్థపిండమునకు చెవుడు, మూగ, వికృతములయిన అంగసంధులు, శిరోభిఘాతము, కాస, శ్వాస శోష మొదలైన పలువిధంబులగు అంగవికారములున్ను, రోగములున్ను కలుగగలవు గాన ప్రసవబాధ అధికమై గర్భస్థపిండము గర్భాశయమును విడిచినట్లు గ్రహించి అట్లసమయములయందు ముక్కువలయునేగాని ఆకాలములయందు ముక్కరాదు. ॥౧౩॥

—♦ సద్యోజాతశిశూపచారం ♦—

శ్లో॥ శిశౌ ప్రజాతే సతి తజ్జలాయుం
నిమృజ్య కంఠస్థకఫం చ సూత్కృత్।

బద్ధ్వైవ నాభ్యంగుళిదూరదేశే
నికృంత్య సించే దుచికంచ దద్యాత్॥ ॥౧౨౬॥

శిశువు జన్మించగానే శరీరముమీదనుండెడు మావిని జాగ్రత్తగా తొలగించి చేతివ్రేలితో నేర్పుగా శిశువుయొక్క కంఠమునందున్న కఫమునంతయు మిక్కిలిజాగ్రత్తగాతీసి తర్వాత (నాభినాళమును లాగకుండా) నాభీ బొక అంగుళముదూరమునకుపైగా గారముతోకట్టి మిగిలిన నాభినాళమును (అనగా కట్టుపైని) పదునైనకత్తితో బొడ్డు లాగకుండాకోసి ఆపైని స్నానముచేయించి అముదమును తాగించవలయును. సున్నిపిండి వగైరాలతో నలుగుపెట్టకుండా పెద్దపురుడు పదిరోజులున్న సమశీతోష్ణమైన వేడినీటితోనే శిశువునకు అభ్యంగనము చేయించుచుండవలయును.

శ్లో॥ తస్యాస్నా త్వ్రితిబోధనేన సహసా సంభర్త్సనా ద్బాలక
శ్శీఘ్రా దాహరణా త్త్రిదోషవిషమవ్యా పే స్తథోత్తేపణాత్।
కుబ్జ స్యాదుపవేశనా దసమయే తస్మాదిమా న్వర్జయే
న్మాతా బాలహితార్థినీ పరిజనా స్తద్బంధుతా జాత్వపి॥౧౨౭॥

బాలుడు హఠాత్తుగా లేపఁడినచో భయపడుదురు భయపెట్టుట-శీఘ్రముగా తీసుకొనుట, ఎగరవేయుట, వీటిచే వాతపిత్తశ్లేష్మములయొక్క వైషమ్యస్థితి తటస్థించును. కూర్చుండతగినవయస్సు రాకుండగనే కూర్చుండపెట్టినయడల గూను రాగలదు గాన బాలుడహితవుగోరుతల్లలు, నేవకులు, బంధువులు యెప్పుడున్ను పయిన చెప్పినపనులు చేయరాదు. ॥౧౨౭॥

—♦ జన్మపర్యోజనం ♦—

శ్లో॥ జ్ఞానం హి సంపాద్య ఫలం జనేస్తు
జ్ఞానం తు విద్యాభి రిమా స్తు దేహాత్।
దేహం సదారోగ్యవశేన లభ్యం
స్వారోగ్య మూరోదితసద్విధానైః॥ ౧౨౮

జన్మ దొరికినందులకుగాను ప్రతిమానవుడున్ను సంపాదించుకొనవలసినది జ్ఞానము. ఈజ్ఞానము విద్యలవల్లను విద్యలు దేహధారణమువల్లను, దేహము ఆరోగ్యవిధులచేతను, ఆరోగ్యవిధులు పెద్దలు ఏర్పరచిన విధానాదులచేతను లభ్యములు.॥౧౨౮॥

♦ శరీరోపయోగం ♦

శ్లో॥ వసే త్సదారోగ్యయుతే కళేబరే
పరత్ర చేహాపి చ సాధనం మనః।
తస్మా త్సదారోగ్యయుతం కళేబరం
జీవస్య చాధార ముశంతి సంతః॥ ॥౧౨॥

ఇహపరములకు సాధనమైన మనస్సు ఆరోగ్యముగలదేహమందేగాని సరిగా యుండదు కాన ఆరోగ్యముగలిగియున్న దేహ మీ మానవునియొక్క జీవితమునకు మూలాధారము ॥౧౨॥

♦ ఆరోగ్యానశ్యకత ♦

శ్లో॥ చిత్తస్య నిర్వర్తయితుం పరివృఢిం
కళేబరం ప్రాతినిధిత్వమృచ్ఛతి।
తస్మా చ్ఛరీరస్య సుఖం నిదానం
యథాస్థితే ర్వా మనసః పరీక్షామ్। ॥౧౩౦॥

మనస్సుయొక్క ఊహలను (పరివృత్తులను) సరవేర్చుటకు శరీరము ప్రతినిధిగా ఏర్పరుపబడినది కాన మనస్సు సరిగానుండుటకు శరీరారోగ్యమే కారణమైయున్నది ॥౧౩౦॥

♦ అవయవము కు సహజకృత్యం ♦

శ్లో॥ దేహస్య సర్వావయవాని సైన్య
కల్పాని తా న్యన్యపదార్థమోక్షే।
కుర్వంతి తత్సంగర మేవ దేహీ
పరీయాతి నానావికృతిస్వరూపమ్॥ ॥౧౩౧॥

దేహపంజరమునందుగల అవయవములన్నియు దేహమునకు సైనికులవంటివి. సైనికకల్పములయిన యీఅవయవములన్నియు దేహమందు పరివేష్టించియున్న చెడు పదార్థములను తొలగించివేయుటకుగాను చేయుపోరాటమే అనేకవిధములయిన రోగస్వరూపములు మారిపోవుచున్నవి ॥౧౩౧॥

♦ మనశ్శరీరములకుగలసంబంధము ♦

శ్లో॥ శరీరసంరక్షకజీవధారణా
శక్తిం తు చైతన్య ముశంతి పండితాః।
వినాస్య సాహాయ్య మధోపయుజ్యతే
మన శ్శరీరం న కదాపి లేశతః॥ ॥౧౩౨

శరీరమును కాపాడుచున్న ప్రాణధారణాశక్తియే చైతన్యమనిచెప్పబడుచున్నది ఈచైతన్యసహాయములేక మనస్సుగాని శరీరముగాని లేశమాత్రమయినను ఉపయోగపడజాలవు. ॥౧౩౨॥

♦ చైతన్యనిర్ణయం ♦

శ్లో॥ చైతన్య మిత్యత్ర న శోచనీయం
బ్రహ్మాండచైతన్య మితి ప్రమాదాత్।
అరూపిణ స్తస్య కుత శ్చికిత్సా
సర్వత్రపూర్ణస్య కుతోఽధవాపి॥ ॥౧౩౩

చైతన్యమనగా బ్రహ్మాండచైతన్యమని ఆలోచింపరాదు ఏలనగా బ్రహ్మాండచైతన్యము స్వరూపములేనిదనిన్ని, సర్వవ్యాప్తమైనదనిన్ని రెండుపక్షములు యీ రెండుపక్షములయందునుకూడ చికిత్స అసంభవము ॥౧౩౩॥

♦ చైతన్యప్రకాశ ♦

శ్లో॥ న భా త్యగారే విశదే సధూమే
యథా న దీపం ఖలుకాంతిమ ద్వా।
చైతన్యశక్తి ర్న విభాతి తద్వ
ద్దోషేషు వైషమ్యగతేషు దేహే॥ ॥౧౩౪॥

దీపము కాంతికలదైనను స్వచ్ఛమైనయింటియందు ప్రకాశించినట్లు పాగ చూరినయింటియందు ఎట్లుప్రకాశించదో చైతన్యశక్తికూడ ఆశ్లే ష్మాతుశ్రేయ (వాత పిత్తశ్లేష్మ) సామ్యముగలదేహమున ప్రకాశించినట్లు ధాతుశ్రేయశ్చైషమ్యముగల దేహమునందు ప్రకాశింపదు. ॥౧౩౪॥

శ్లో॥ చైతన్యశక్తే ర్విషమస్థితీ రుజ
మారోగ్య మస్యైవ యథాస్థితి శ్చేత్।
అన్యోన్యసంబంధవశా చ్ఛరీర
చైతన్యయో స్స్యా దుగరు క్నచాపి॥ ॥౧౩౫॥

యీచైతన్యశక్తియొక్క విషమస్థితియే రోగము సమానస్థితియే ఆరోగ్యము దేహమునకున్ను చైతన్యమునకున్ను గల పరస్పరసంబంధమువలననే రోగమయొక్కయు, ఆరోగ్యమయొక్కయు స్థితిగతులు తెలుసుకొనబడుచున్నవి. ॥౧౩౫॥

—♦ స్థూలదేహ సూక్ష్మదేహములకుగలసంబంధము ♦—

శ్లో॥ లోహస్య సూచే రివ సర్వదాపి
స్థూలస్య సూక్ష్మస్య తథానుబంధః।
నదేహసంరక్షకజీనశక్తి
ర్బంధభిన్నె సతి నైవ జీవః॥ ॥౧౩౬॥

నూదిగంటికాంతికిన్ని నూదికిన్ని ఉన్న సంబంధమువంటి సంబంధమే స్థూలదేహమునకున్ను సూక్ష్మదేహమునకున్నుకలదు. ఇదియే దేహమును కాపాడుచున్న ప్రాణధారణాశక్తి (చైతన్యము) యీసంబంధము విడిపోయినచో ప్రాణము దేహమును యెడబాయును, ॥౧౩౬॥

శ్లో॥ యథాతితె నెఒయసి పిండ్రోలె
సర్వతో పూర్ణః పరిదృశ్యతేఒగ్నిః।
స్థూలే సమంతా దపి సూక్ష్మదేహ
పరీకాశసంబంధ మసి పరీకాశమ్॥ ॥౧౩౭॥

యర్రగా కాల్చబడిన ఆయఃపిండమునం దగ్నియొక్క పరీకాశమంతటను యెట్లుకలుగుచున్నదో సూక్ష్మదేహమయొక్క పరీకాశస్థూలదేహమందును అటులనే కలుగుచున్నది. ॥౧౩౭॥

శ్లో॥ ఉష్ణం కృశానౌ పరిసవే సుగంధ
స్స్నిగ్ధోనిలేంతర్బహి రంతరిక్షమ్।
బీజేంకుర స్త్రీరుధిరే పయో వా
చైతన్య మేవం మిళితం శరీరే॥ ॥౧౩౮॥

అగ్నియందు వేడిమి, పుష్పమందు సువాసన, వాయువునందు స్పర్శ, బాహ్యాభ్యంతరములయందు ఆకాశము,బీజములయం దంకురము స్త్రీపురుషిరమందుపాలు, ఎట్లుమిళితములైయున్నవో అటులే చైతన్యశక్తియు శరీరమున మిళితమైయున్నది.

——♦ స్థవిస్థితిలయ విషయం ♦——

శ్లో॥ పరిజాయతే వర్ధతి నశ్యతే సా
యథా చరశ్చా ప్యచరశ్చ విశ్వం॥
న జ్ఞాయతే కేనచి దత్ర తథ్యం
తమేక మీశంచ వినా తథా రుక్॥ ॥౧౩౯॥

చరాచరస్వరూపమైన యీప్రపంచ మెట్లుపుట్టుచున్నదో యెట్లు వృద్ధినొందుచున్నదో యెట్లు నశించుచున్నదో ఆపరమేశ్వరునికితప్ప యెవరికిన్ని తెలుసుకొనుట కెట్లుశక్యముగాదో రోగమును అపకారమే యెట్లు ఉత్పత్తియగుచున్నదో యెట్లు అభివృద్ధినొందుచున్నదో యెట్లునివారణఅగుచున్నదో తెలుసుకొనుటకు శక్యముకాదు ॥౧౩౯॥

శ్లో॥ జారగ్నో భగవానగ్ని రీశ్వరో న్నస్య పాచకః।
సాక్ష ద్రిసా నాపధానో విసేక్తుం నైవశక్యతే॥ ॥౧౪౧॥

షడ్గుణైశ్వర్యసంపన్నుడయిన ఈశ్వరుడే జఠరాగ్నిస్వరూపుడై భుజింపబడిన ఆహారమును పచనముగావించి ఆఆహారరసమును గ్రహించుచుండును. ఈకార్యమును జఠరాగ్నిస్వరూపమైన చైతన్యశక్తి యెట్లునెరవేర్చుచున్నదో తెలుసుకొనుటకు శక్యముకాదు. ॥౧౪౦॥

శ్లో॥ బలస్యమూలో జరగో జీవితస్య బలం తథా॥
అజ్ఞానా ద్బంధ మేత్యాత్మ జ్ఞానా న్ముక్తిం చ మానవః॥౧౪౧॥

బలమునకు జఠరాగ్నియు, జీవితమునకు బలమును కారణములు. అజ్ఞానమువల బంధమును ఆత్మజ్ఞానమువలన ముక్తియును కలుగును ॥౧౪౧॥

శ్లో॥ జీన శ్చతుర్వింశతితత్వరూపై
నపుర్ణ హే పాపసుఖాదిరూపైః।
దేహేతిలోకే మనసా చ బుధ్యా
కామాదిభిస్తైర్దశభిః పరిబద్ధః॥ ॥౧౪౨॥

జీవుడు చతుర్విధ శరీరస్వరూపమైన శరీరమును గృహమున పాపము, పుణ్యము దుఃఖము, సుఖము, మనస్సు, బుద్ధి, కామము, క్రోధము, లోభము, మోహము, మదము, మాత్సర్యము, (అహంకారము) జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు అనువానిచే కట్టబడి దేహ మనబడును ॥౧౪_౭॥

♦ శరీరపోషణం ♦

శ్లో॥ పలాశ రేఖాకృతయశ్చ భిన్నా
స్నాయ్వాస్థి సిరా స్నర్వతనౌ పరికీర్ణాః।
తథా మృణాళాంతరరంధ్రరూప
స్సిరాంసి భిన్నాని విసృత్వరాణి॥ ॥౧౪ ౭॥

సన్ననిసరంబులు మిక్కిలిసూత్మంబులై అకులయందలి రేఖలనుబోలియు పెద్దనరంబులు తామరనాళములనుపోలియు శరీరమువందంతటను వ్యాపించియున్నవి

శ్లో॥ నద్య స్సతోయై ర్జలధిం యథైవ
తా స్తర్పయం త్యన్నరసై శ్శరీరమ్।
స్థూలాత్మకా తాసు సహాపిపూర్వా
స్వానప్తి ర్ధాతిసమాశ్రితాసు॥ ॥౧౪3॥

నదులు నిజజలంబుచే సముద్రమును పెంపొందించునట్లు పైన ఉదహరింపబడిన నాడులు దేహి సేవించు ఆహారరసముచే దేహమును వృద్ధినొందించుచున్నవి. వాటిలో పదిహందల డెబ్బదిరెండునాడులు స్థూలనాడులు అయియున్నవి ॥౧౪3॥

శ్లో॥ పంచేంద్రియాణాం చ గుణగ్రహా స్స్యా
ర్థన్యా హి తా ఏవ సిరా శ్శరీరే।
మూలాశ్రితాః పంచ సిరాః పురోక్తా
నాభౌ ప్రవిష్టాః ఖలునాభిచక్రే॥ ॥౧౪౪॥

పైన చెప్పబడిన నాడులలో శబ్ద స్పర్శ రూప రస గంధాత్మకమైన పంచేంద్రియములయొక్కయు గుణములను గ్రహింపలిగిన నాడులే మిక్కిలిప్రశస్తములయినాడులైదున్ను మూలాధారమును నాశ్రయించి నాభిచక్రమునందు ప్రవేశించియున్నవి. ॥౧౪౪

శ్లో॥ నాభేస్తాను దశోర్ధ్వ మేత్య విషయాన్వాప్తోక్ష్ణ జృంభాదికా
న్నేతో మూత్రవిడార్తవాది చ దశ ప్రాప్యైవ నాభేరధ: ।
తిర్య గ్వ్యాప్త చతుర్భవా స్త్వనుగతా శ్చిన్వంతి భుక్తద్రవం
స్వీకుర్వంతి చ రోమకూపవివరైశ్లేపాది ఘర్మం బహిఃll౧౪౫ll

పూర్వోక్తములయిన నాడులయందు పదినాడులు నాభియొక్క ఊర్ధ్వభాగమందు వ్యాపించి శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములను గ్రహించుము శ్వాస, మాటలాడుట, ఆవలింత, తుమ్ము, నవ్వు మొదలయిన వాటినిన్నీ పదినాడులు నాభియొక్క అధోభాగమందు వ్యాపించి రేతస్సు, మూత్రము, మలము, ఆగ్నిభవము, మొదలయినవాటిన్నిన్ని ఆడ్డముగా వ్యాపించిన నాలుగునాడులయందు బయలుదేరిన అనేకములగు నాడులు రోమకూపములయందు ప్రతిబద్ధములయి దేహమంతటను వ్యాపించి భుజింపబడిన అన్నపానసారమును దేహమంతటను వెదజిమ్ముచున్నవి మరియు స్నానాభ్యంగలేపనాదులను రోమకూపములనుండి దేహములోని కాకిర్ణం చుచున్నవి దేహములోని చమటను స్వేదమును) వెలికి కోరుచున్నవి. ॥౧౪౫॥

శ్లో॥ బభ్నో యథాంత్రై రివ చక్రినాభి
ర్బద్ధ స్సినాభి ర్మనుజస్య నాభిః ।
ప్రాణాశ్చ నాభీ స్సహజానుబంధాః
పరస్పరేణైవ కృతానుదార్వ్యాః ॥ ॥౧౪౬॥

అటులచే బండి చక్రమెనడిమితూములలెనే నరులచే మనుష్యులయొక్క నాభియు కట్టబడియున్నది అగ్నియు అరణియువలె ప్రాణములు నాభియు సహజాను బంధము. (అనగా పుట్టినప్పటినుండి కలిగియున్నవి ॥౧౪౬॥

శ్లో॥ వ్యాప్నువం త్యభితో దేహంనాభితః ప్రసృతా స్సిరాః ।
ప్రతానాః పద్మినీకండా ద్బిసాదీనాం యథాజలమ్ ॥ ॥౧౪౭॥

తామరకాడ మొదలయినవి చుంపనుండి బయలుదేరి నీటియందంతటను వ్యాపించినటుల సిరలు నాభినుండి బయలుదేరి శరీరమంతటను వ్యాపించును ॥౧౪౭॥

శ్లో॥ ఆసాదతః ప్రభృతి గాత్రిముశేష మాసా
మామస్థ కా నపి చ నాభిపురస్థితేన ।
ఏతన్మృదంగ ఇవ చర్మమయేన బద్ధా
దేహం నృణామిహసిరాశతసప్తకేన॥ ॥౧౪౮॥

నాభిస్థానమునాశ్రయించి పాదములమొదలు శిరఃపర్యంతము వ్యాపించియుండెడు ఏడుకుండలనాడులచే మానవుశరీరము మృదంగము చర్మముచేకట్టబడినట్లు బంధింపబడియున్నది ॥౧౪౯॥

—♦ నాడీపరిజ్ఞానం ♦—

శ్లో॥ అనామికాతర్జనిమధ్యమాసు
ద్వంద్వేషు వాతాస్రికఫాంశ్చ మిశ్రాన్।
మందా దశోర్ధ్వం సముశన్త్యరోగ
మసాధ్యసన్నిద్వగదప్రకృత్తాజ్జ్ఞాత్ ॥ ॥౧౪౯॥

అనామికచేలియందు వాతనాడియు, తర్జనీచేలియందు పిత్తనాడియు, మధ్యమచేలియందు శ్లేష్మనాడియు, మందగతిగల ఆజీర్ణనాడియు, ద్వంద్వాంగులయందు మిళ్రనాడియు, దశమస్థితిచే ఆరోగ్యనాడియు ఒకమారుకనుపించియు ఒకమారు కనుపించనియెడల అసాధ్యనాడియు, వాతపిత్తశ్లేష్ములలో ఫలానినాడి అనితెలుసుకొనుటకు వీలుచేసినిర్ణయంలో చూడగలుగుట వలన పాతనాడియనియు తెలియబలయును. ॥౧౪౯॥

—♦ నవనాడీనిర్ణయం ♦—

శ్లో॥ పిత్తశ్లేష్మాసిలాజీర్ణ్యారోగ్యసన్నికనామకాః।
శ్లేష్మపైత్య శ్లేష్మవాత స్సీతపైత్యాః ప్రకీర్తితాః॥ ॥౧౫౦॥

(1) పిత్తనాడి (2) శ్లేష్మనాడి (3) వాతనాడి (4) ఆజీర్ణనాడి (5) ఆరోగ్యనాడి (6) సన్నిపాతినాడి (7) శ్లేష్మపిత్తనాడి (8) శ్లేష్మవాతనాడి (9) సీతపిత్తనాడి అని నాడీభేదము లొమ్మిదివిధములైయున్నది ॥౧౫౦॥

—♦ స్త్రీపురుషనాడీభేదవిషయం ♦—

శ్లో॥ అధోముఖ స్తిష్ఠతి నాభిమూర్ధ్నః
పుంసాం సదా ప్యూర్ధ్వముఖో నధూనామ్।
ఉసూత్రమాసం నిరపాయమేవ
బిభర్తినారీ కలం యుత స్తత్ ॥ ॥౧౫౧॥

నాభికమలము పురుషులకు అధోముఖముగాను స్త్రీలకు ఊర్ధ్వముఖముగాను (సంపుటముగా) ఉండును. గనుకనే స్త్రీ ప్రసవకాలమువరకు గర్భస్థపిండమునకు ఎట్టిఅపాయము కలుగకుండా తొమ్మిదిమాసములు మోయుచుగున్నది ॥౧౫౧

శ్లో॥ తత్తూర్ధ్వనైష ణ్యనశ్చేన నాడీ

వామేవధూనా మపి దక్షిణే చ।
పుంసాం ప్రకోష్ఠే పరిమృశ్యతే రు
గ్బలాబలజ్ఞాన నిదానయోగ్యా। ॥౧౫౨॥

ఆనాభికమలమయొక్క భేదముచేతనే నాడి స్త్రీలకు ఎడమపార్శ్వమందు పురుషులకుడిపార్శ్వమందున్ను ఉండి రోగములయొక్క సాధ్యత్వాసాధ్యత్వము లను తెలియజేయుచున్నది. గాన ముంజేయి (మణికట్టుదగ్గిర) పరీక్షింపబడుచున్నది.

—♦ నాడీపరీక్షాక్రమం ♦—

శ్లో॥ నాడీ యస్య స్పందతే నైకధైవ
త్రింశద్వారం వీక్షితం తస్యలోకే।
స్థితాస్థితా స్పందతే చేత్తధైవ
త్యక్తం వైద్యా ద్వర్జితవ్య స్సరోగీ॥ ॥౧౫౩॥

ఏరోగియొక్క నాడి ఏకరీతిగా ముప్పదితృటి కాలములు హెచ్చుతగ్గులు లేక ముప్పదిదెబ్బలు వరుసగా కొట్టుచుండునో అట్టిరోగి ఎంతఅపాయస్థితిలోనున్నను తప్పకజీవించును ఏరోగినాడి అగిఅగి కొట్టుచుండునో అట్టిరోగిని వైద్యుడు శీఘ్ర కాలమునసే విడిచిపెట్టవలెను ॥౧౫౩॥

శ్లో॥ వాద్యై రన్యైకై ర్మృగపక్షి యూనై
ర్గంధైషునాడీ గతి రీరితాపి।
విజ్ఞాయ తేనాధునికై ర్గుణేభ్య
పినా తదభ్యాసకృతప్రియ స్సైన్యః॥ ॥౧౫౪॥

వైద్యగ్రంథములయందు నాడీగమనము, మృగములయొక్కయు, పక్షుల యొక్కయు, నడకలతోను, వాద్యభేదములతోను, సరిపోల్చి చెప్పబడినది, అయిన

ప్పటికిన్ని ఉదాహరణములవలన నాడీగమనము తెలియబడుటదుర్లభము. గుణముల ననుసరించియే తెలియబడవలయును ॥౧౫౪॥

శ్లో॥ యథాక్షరాణా మనుభూతిమాత్రా
త్సమస్తశాస్త్రవ్యవహారశక్తిః।
నాడీపరిజ్ఞానవశాత్సమస్త
రూపామయానా మనుభూతేసిద్ధిః॥ ॥౧౫౫॥

కేవల అక్షరజ్ఞానమాత్రముచే సమస్తశాస్త్రసరనపారసామర్థ్యము అలవడు చున్నట్లు నాడీపరిజ్ఞానమలవడిన వా సమస్తరోగనిరూపణాశక్తియు కలుగును

శ్లో॥ నాడీపరీక్షార్జనతో ధిగన్యా
సర్వత్ర లభ్యో జ్వర మానయంత్రైః।
దీక్షావతోపి భ్రమసాధనీయ
ఇవ స్వపాకే పరపాకభుక్తేః॥ ॥౧౫౬॥

భోజననియమముగలవానికికూడ పరపాకభోజనమువలన శ్రమసాధ్యమైన స్వయంపాక భోజనమందు శ్రద్ధతగ్గినట్లు సర్వత్ర లభ్యమగుచున్న జ్వరమానయం త్రము (థర్మామీటరు) చే నాడీజ్ఞానసంపాదన శ్రద్ధ పస్తుత కాలమం దడుగంటి నదని చెప్పవచ్చును. ॥౧౫౬॥

శ్లో॥ జ్ఞాతోపి వా స్వేన పురా స ఏవ
స్థానా త్పరైరివ నిరీక్షిత శ్చేత్।
యథాచరాయ స్మృతిగోచర న్యా
న్నాడీ తథా ద్వితినిరీక్షణేన॥ ॥౧౫౭॥

పూర్వము తనచే తెలియబడిన వాడయినను ఆస్థానమందుతప్ప తదితరస్థానమం దున్నప్పుడు అతనినిపోల్చుటకు చాలా కాలమువరకు శక్యముకాదు. అపరిచారమే నాడీసంచారమునూడా రెండుమూడుపర్యాయములు చూచినగాని పోల్చుటకు శక్యముకాదు, ॥౧౫౭॥

శ్లో॥ స్త్రీచే దార్తవగర్భిణీ వివరణాదీ న్యాణికాలం విషం
మూత్రం తత్వగతిం పురీషసుఖనిద్రే జీర్ణశక్తిం కిమీన్।
వ్యాధే ర్లక్షణ మించియం సుఖరుజో భుక్తౌషధం తత్ఫలం
రూపస్పర్శనశబ్దనేత్ర రసనా నాడీ జ్వరాభ్యానకాన్॥ ॥౧౫౮॥

రోగి స్త్రీ అయినచో ఋతుసంబంధమైనట్టియు, గర్భిణీసంబంధమైనట్టియు ప్రసవసంబంధమయినట్టియు కాలభేదములను, కాలపరిమితులను వీటిలోవచ్చిన లేక వాటిలోయుండెడు వైషమ్యస్థితులనున్ను స్త్రీపురుషులకు అందరకును వ్యాధి ఎంత కాలమునుంచి ఉన్నదియు, విషప్రయోగమొతగిలిన అనుమానమును, మూత్ర ముయొక్క-స్థితిని, తత్వమును (పిత్తతత్వమయినది, లేక వాతతత్వమయినది, శ్లేష్మతత్వ మయినది, ద్వంద్వతత్వమయినది) విశేచనముయొక్క-స్థితిని, నిదర్శిపట్టుచున్నది లేని దిన్ని, జీర్ణశక్తి సరిగానున్నది లేనిదిన్ని, క్రిములను వ్యాధియొక్క-స్వభావమును, ఇంద్రియస్థితిని, సుఖవ్యాధులువివరమును, రోగోపశాంతికొరకు లోగడపుచ్చుకున్న మందులను, వాటివలనకలిగినఫలితమును, రూపము, స్పర్శ, శబ్దము, నేత్రములు, నాలుక, నాడి, అప్పుడప్పుడు జ్వరముపచ్చులాలవాటు, నల్లమందు మొదలైనవస్తువులయొక్క- అలవాటు వీటినన్నింటిని ముందుగా తెలుసుకొనవలయును. ॥౧౫౮॥

—♦ నాడీదేవతలు ♦—

శ్లో॥ వాతనాడ్యా భవే ద్బ్రహ్మా
పిత్తనాడ్యా శ్చ శంకరః।
శ్లేష్మనాడ్యా భవే ద్విష్ణు
ర్నాడీదేవా స్త్రయో మతాః। ॥౧౫౯॥

వాతనాడికి బ్రహ్మ, పిత్తనాడికి శంకరుడు, శ్లేష్మనాడికి విష్ణువు అధిపతులు

—♦ వాతాదులకుస్థానములు వాటిగతులు ♦—

శ్లో॥ వాతస్య పక్వాశయ మేవ ముఖ్యం
పిత్తస్య నాభి ర్శ్లేష్మదయం కఫస్య।
వృద్ధిః క్షయ స్థాన మధోర్ధ్వతిర్య
క్త్వేకోష్టమరాస్థి విబంధనేషు। ॥౧౬౦॥

వాతమునకు పక్వాశయమున్ను, పిత్తమునకు నాభిస్థానమున్ను కఫమునకు హృదయమున్ను ముఖ్యస్థానములు. వాతాదిత్రిదోషములయొక్కగతులు వృద్ధి, క్షయము, స్థానము, అని మూడువిధములు. వాతాదులు తమతమస్థానములయందు అధికముగా వృద్ధినొందుట వృద్ధి,తగ్గియుండుటక్షయము, వృద్ధిక్షయములు లేకుండుట స్థానము. మరియు యీవాతాదులు శరీరమున కిందికిని పైకిని అడ్డముగాను, వ్యాపించుగతిభేదములు మూడు. త్వక్కు-అయందును, కోష్ఠమయందును మర్మాలయొక్కయు, అస్థుల యొక్కయు సంధులయందును సంచరించుగతిభేదములు మూడు. యీవిధముగా దో

షములకు గతిభేదములు తొమ్మిదివిధములు. యీగతిభేదము ననుసరించి చికిత్సకూడా భిన్నమైయుండును. ॥౧౬౦॥

అష్టస్థానపరీక్ష

శ్లో॥ రోగాక్రాంత శరీరస్య స్థానా న్యష్టౌ పరీక్షయేత్।
నాడీం మూత్రం మలం జిహ్వాం శబ్దస్పర్శరూపాకృతీః॥ ౧౬౧

ప్రతిరోగమందు వైద్యుడు ముందుగా రోగియొక్క నాడి, మూత్రము, మలము, నాలుక, మాట, స్పర్శము (తనుకాక) నేత్రములు, ఆకారము అను అష్టస్థానములను బహుసేర్పుతో పరీక్షింపవలెను ॥౧౬౧॥

నాడి తెలియనివారు

శ్లో॥ కలంజమాంసా సిలమద్యపాయినాం
సుప్తగ్రిహా వేశిత రాజయక్ష్మణామ్।
స్నాతాశిత శ్రాంతకృశోపవాసినాం
నాకాంక్షితోన్మత్తనితంబసంగినామ్॥ ౧౬౨॥

కంజాయి, మాంసము, పాణిగ్రాహమము, మద్యపానముకలవాడు, నిద్రించినవాడు, గ్రహావేశముకలవాడు, క్షయరోగముగలవాడు, స్నానముచేసినవాడు, రోదనముచేసినవాడు, అలసినవాడు, కృశించినవాడు, ఉపవాసముచేసినవాడు, భోజనముచేసినవాడు, ఉన్మాదముకలవాడు, స్త్రీసంభోగముచేసినవాడు, వీరలకునాడి సరిగా తెలియదు గాన ఇట్టిపనులనుచేసినవారికి వైద్యుడు (పెంటనే) నాడీపరీక్ష చేయకూడదు. ॥౧౬౨॥

నాడులయొక్క ఉత్పత్తి

శ్లో॥ హృదంతరపాణిమరుత్ప్రకంపా
చ్చివ్వంతి నాడ్యో రుధిరం శరీరే।
రక్తప్రసారవ్యవహారదుష్టా
నాడ్యో భవేయు ర్యది రుక్తదైవ॥ ౧౬౩॥

వ్యానవాయువర్తియగు పాణివాయువుయొక్క గతివిశేషముచే రక్తవాహినులు అగునాడులు రక్తమును శరీరమునందంతటను ప్రసరింపజేయుచున్నది. ఆనాడులు రక్తప్రసరణవ్యవహారమునం దసమర్థములైనయడల అప్పుడే రోగము సంభ

వించుచున్నది. ఉదాహరణ—ఒకానొకప్పుడు కొన్నిచోట్ల ప్రసవభారముచేజనించినశిశువునకు అలజడికలుగుటవలన ప్రాణవాయువు చలించని కారణముచే ఏడవని యడల శిశువుయొక్క—గుండెలమీదనున్ను, గుండెలకిందురుగా వెన్నుమీదనున్ను చరిచెదరు ఇట్లు చరిచినతరువాత ప్రాణవాయువు చలించుట కారంభించి శిశువు ఏడ్చుట మొదలుపెట్టును. దీనినిపట్టి ఆలోచించగా ప్రాణవాయువుయొక్క—చలనమే జీవితము అనితేటబడుచున్నది. గుండెలపైనిచరిచెడుఆచారమును వినుచున్నాము

—♦ వాతాదులకు నామసార్థక్యం ♦—

శ్లో॥ శరీరదూషణాద్దోషా ధాతవో దేహధారణాత్।
రసాదిధాతుపుష్ట్యాద్యా మలనిస్కరణా న్మలాః॥ ॥౧౬౪॥

వాత పిత్త కఫములను యీమూడుధాతువులున్ను శరీరమును దూషించుటచే. దోషములనియు, దేహమును ధరించుటచే ధాతువులనియు, రసాదిధాతువులను మాలిన్యపరచుటచే మలంబులనియు చెప్పబడుచున్నవి ॥౧౬౪॥

—♦ వాతవివరణం ♦—

శ్లో॥ శ్వాసాదికమాదధాతి హృది యః ప్రాణోభవత్పంచధా
నాభౌ వాత్యగతాని జీర్యతి యథాకాలం సమానస్తథా।
జీర్ణాహోతి గుదే త్వపానసననః కంఠే ఫ్యుదాన స్స్వనం
వ్యాన స్సర్వతనౌ నసృష్ట్యుత్క్లేమేపాదిసూతేనిశమ్॥

వాతపిత్తశ్లేష్మంబులు సాధారణముచే ప్రత్యేక ప్రత్యేకముగా ఐదువిధములుగా నుండును. వీటిలో వాతము హృదయమునుండి గర్భాశయమందన్నాదులను ప్రవేశింపజేయుచు ఉచ్ఛ్వాస నిశ్వాసములను కలుగచేయుచుప్రాణవాయువనియు నాభియందుండి అన్నాదులనుజీర్ణింపజేయుచు సమానవాయువనియు గుదమందుండిమలమూత్రరేతస్సులను అ ముఖమునొందించుచు అపానవాయువనియు కంఠమందుండి సంభాషణాదులను పుట్టించుచు ఉదానవాయువనియు సర్వశరీరమును వ్యాపించి స్వేదాసృజ్మేపాదులను పుట్టించుచు వ్యానవాయువనియు చెప్పబడును

—♦ పిత్తవివరణం ♦—

శ్లో॥ అగ్న్యాశయత్వగ్యకృదక్షిహృత్సు
స్థా తాస్పచకభ్రాజకరంజనాని।
ఆలోచకం సాధక మేవ జీర్ణ
ప్రభాస్రిరుజ్ఞానధయఃకరోతి॥ ॥౧౬౬॥

అగ్న్యాశయమందుండి అన్నాదులను పచనంబుగావించుచు పాచకపిత్తమనియు చర్మమునుండి అభ్యంగలేపాదులను పచనంబుగావించుచు శరీరమునకు కాంతిని కలుగజేయుచు భ్రాజకపిత్తమనియును యకృత్తునందుండి రసధాతువును రక్తధాతువుగా పరిణమింపజేయుచు రంజకపిత్తమనియును నేత్రములయందుండి నీల, పీత, సూక్ష్మ, స్థూలరూపాదిభేదవిజ్ఞానమునకలుగజేయుచు ఆలోచకపిత్త మనియును హృదయమందుండి మేధ, ప్రజ్ఞ పీటినికలుగజేయుచు సాధకపిత్త మనియును చెప్పబడును. ॥౧౬౬।

—♦ శ్లేష్మ వివరణం ♦—

శ్లో॥ తనౌ సదా మూశయశీర్షకంఠ
హృత్సంధిషు శ్లేగకస్నేహనాఖ్యే।
శ్లైష్మ్యం పటుత్వం రసనాత్మంబ
శ్లేష్మాణి కుర్వంతి యథోచితేన ॥ ॥౧౬౭॥

ఆమాశయమందుండి శ్లేదమనియును శిరస్సునుండి స్నేహమనియును కంఠమునుండి రసనమనియును హృదయసంగముండి అవలంబకమనియును సంధులయందుండి శ్లేష్మకమనియును చెప్పబడును శరీరమునకు స్థిరత్వమును, పటుత్వమును కలుగజేయుచున్నది ॥౧౬౭॥

శ్లో॥ అరుక్సమున్మాదిరసత్వసాతా
తృప్తేంద్రియత్వం తిథి చేష్టు రిబ్రూణాం।
స్వాత్మన్యవస్థే గురుత్వమప్యసాతా
తృప్త్యాయుచారః ప్రతిబింబనాడ్యా॥ ॥౧౬౮॥

ప్రాణాది పంచవాయువులును తమ తమ స్వస్థానములయందు యథోచితముగా ప్రసరించుచుండుటవలన ఆరోగ్యము, పీటిలో ఒకటిగాని రెండుగాని మూడుగాని నాలుగుగాని అయిదుగాని హెచ్చుగాగాని తక్కువగాగాని ప్రసరించుటవలన అనారోగ్యమున్ను కలుగుచుండెను. ఆహారాయుసంచారము ప్రతిబింబస్వరూపమయిననాడిచే తెలియబడుచున్నది ॥౧౬౮॥

—♦ శ్వాసవివరణం ♦—

శ్లో॥ శ్వాసాస్తథా రోగవతాం భవంతి
హృత్స్పందతే తత్త్రిగుణా ద్విఘట్యాం ॥
హృచ్ఛ్వాసత స్తత్త్రి చతుర్గుణేన
స్పందేద్వికారేషు విపర్యయేన॥ ॥౧౬౯॥

ఆరోగ్యవంతునికి ఒక విభుడియ కాలములో అరు ఊచ్ఛ్వాస నిశ్వాసములును అఱు ఊచ్ఛ్వాసనిశ్వాసలకు మూడురెట్లధికముగా హృదయస్పందమును, అహృదయస్పందమునకు నాలుగురెట్లధికముగా నాడీయుచలించుచుండును రోగవికారాదులయందు యీచెప్పబడినరీతికి వ్యత్తిరేకముగా నుండును ॥౧౬౯॥

—♦ కోష్ఠవివరణం ♦—

శ్లో॥ స్థానా న్యామాగ్ని పక్వాశాం మూత్రస్య రుధిరస్య చ।
హృదున్దుకః పుప్ఫుసశ్చ కోష్ఠ ఇత్యభిధీయతే॥ ॥౧౭౦॥

ఆమాశయము, అగ్న్యాశయము, పక్వాశయము, మూత్రాశయము, రక్తాశయము, హృదయము, ఉందుకము, పుప్ఫుసము, అనునవి కోష్ఠసంజ్ఞకములు ॥౧౭౦॥

—♦ కోష్ఠవిశేషవివరణం ♦—

శ్లో॥ సప్తధ్వా స్వరపేటికాన్నసరణి ర్హృత్పుప్ఫుసౌ భ్రాజకం
కాలేయం ద్విదళం యకృ త్తిలపరం జ్ఞాశయః ప్లీహకమ్।
అన్యోన్యానుగతాని పిత్తనిలయం చాంత్రానసం పక్వకం
మూత్రాండౌ క్రిమికా పురీషనిలయః కోష్ఠే త్రిమూత్రాశయః

కోష్ఠమందు (కంఠముమొదలు అసనముదరకుగల మొండెమునందు) సప్తపథ, స్వరపేటిక, అన్నవాహిక, హృదయము, పుప్ఫుసములు, (ఊపిరితిత్తులు) భ్రాజకము, హృదయకుహరమునకును గర్భకుహరమునకును మధ్యగానున్నపొర యకృత్ప్లీహనియు, తిలకమనియు, సంజ్ఞకల రెండుదళములుకల కాలేయము, జ్ఞాశయము, ప్లీహ పిత్తకోశము, అంత్రానుఖము, పక్వకము మూత్రపిండములు క్రిమిక, మలకోశము, మూత్రాశయము కలవు. ॥౧౭౧॥

—♦ దేహతత్త్వం ♦—

శ్లో॥ షట్చక్రం షోడశాధారం త్రిలక్ష్యం భూతపంచకమ్।
దేహస్థం యో న జానాతి స్తద్వైద్య స్య కథం భవేత్॥ ॥౧౭౨॥

మూలాధారాదిచక్రములు అరు దశేంద్రియాద్యాధారములు పదిహారు. ద్రష్ట్రిదర్శనదృశ్యాత్మాదిలక్ష్యములు మూడు. పృథ్వ్యాద్యపంచీకృతభూతములు అయిదు. యీదేహమునందందరికిని యుండును. వీటిని తెలుసుకొననివాడు వైద్యుడెట్లగును. వీటిని తెలుసుకొనినవాడు వైద్యుడుగాడనుమాట. ॥౧౭౨॥

—♦ అష్టచక్రనామములు ♦—

శ్లో॥ ఆధారం చాప్యధిష్ఠానం మణిపూర మనాహతం।
విశుద్ధాజ్ఞా సహస్రార ద్వాదశాంతాని తాని హి॥ ॥౧౭౩॥

మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరానాహత, విశుద్ధాజ్ఞా, సహస్రార, ద్వాదశాంతములని చక్రములు యెనిమిది. వీటిలో మొదటివి ఆరును షట్చక్రము లు అనియు మొత్తమన్నియుకలసి అష్టచక్రములనియు వ్యవహరింపబడును. ॥౧౩౩॥

—♦ అష్టచక్రస్థానములు ♦—

శ్లో॥ పాయ్వంగనాభిహృదయ కంఠభ్రూమధ్యమస్తకాః।
స్కంధోపరి శిరోధస్తా త్క్రమేణైవ తనౌ నృణాం॥ ॥౧౨౪॥

గుదస్థానమున మూలాధారచక్రమును, మేఢ్రస్థానమున స్వాధిష్ఠానచక్రము ను, నాభిస్థానమున మణిపూరచక్రమును, హృదయస్థానమున అనాహతచక్రమును కంఠస్థానమున విశుద్ధచక్రమును, భ్రూమధ్యమున ఆజ్ఞాచక్రమును, కపాలమందు సహస్రారచక్రమును ముచ్చిలిరుంటయందు ద్వాదశాంతచక్రమును కలవు ॥౧౨౪॥

—♦ షట్చక్రస్వరూపం ♦—

శ్లో॥ ఆధారస్తు చతుర్దళోరుణరుచి ర్వాసాంతవర్ణాశ్రయ
స్స్వాధిష్ఠాన మనేకసైన్యతనిభం బాలా న్తమట్పత్రికమ్।
రత్నాభం మణిపూరకం దశదళం ఆద్యం ఫకారాంతకం
వర్ణద్వాదశకం త్వనాహతపదం హైమం కరద్యోతకమ్॥౧౨౫॥

మూలాధారచక్రము నాలుగుదళములకలిగి ఎఱ్ఱని కాంతికలిగి నాలుగుదళ ములయందు వరుసగా వ, శ, ష, స, అను నాలుగుఅక్షరములు కలిగియుండును స్వాధిష్ఠానచక్రము ఆరుదళములుకలిగి ఆనేకమైనసైన్యములవలె దేదీప్యమానమై ఆరుదళములయందు వరుసగా బ, భ, మ య, ర, ల అను ఆరుఅక్షరములుకలిగి యుండును. మణిపూరచక్రము పదిదళములుకలిగి రత్న కాంతికలిగి పదిదళములయం దు వరుసగా ట, ఠ, డ, ఢ, ణ, త, థ, ద, ధ, న అను పదిఅక్షరములు కలిగియుం డును. అనాహతచక్రము పండ్రెండుదళములుకలిగి బంగారువంటి పసుపురంగుకలి గి పండ్రెండుదళములయందు వరుసగా క, ఖ, గ, ఘు, ఙ, చ, ఛ, జ, ఝు, ఞ, ట, ఠ, అను పండ్రెండు అక్షరములు కలిగియుండును. ॥౧౩౫॥

శ్లో॥ మాద్యాదిస్వరషోడశాక్షరయుతం జ్యోతిర్విశుద్ధాబ్జకం
హాంక్షం ద్వ్యక్షరసంయుతం ద్విదళకం రత్నాభమాజ్ఞాపురమ్
తస్మా దూర్ధ్వమధోముఖం వికసితం పద్మం సహస్రచ్ఛదం
నిత్యానందమయం సదాశివపదం జ్ఞేయం సమస్తైరిదమ్॥౧౨౬॥

విశుద్ధచక్రము పదహారుదళములకలిగి పరాకాశమానమై పదహారుదళముల యందు వరుసగా అ, ఆ, ఇ, ఈ, ఉ, ఊ, ఋ, ౠ, ఌ, ౡ, ఎ, ఏ, ఐ, ఒ, ఓ, ఔ అను పదహారు (అచ్చులు) అక్షరములు కలిగియుండును. ఆజ్ఞాచక్రము రెండుదళములుకలిగి రత్నవికారమయిన కాంతికలిగి రెండుదళములయందు వరుసగా హం, క్షం, అను అక్షరములుకలిగియుండును. ఆట్టి ఆజ్ఞాచక్రమునకుపైనున్న శిరోమధ్యభాగమందు సహస్రారకమలముండును. యిది వేయిదళములుకలిగి అధోముఖమై వికశించిన పద్మాకారముకలిగి నిత్యానందస్వరూపమై పరమేశ్వరస్థానమైయుండును. యిదియే ముముక్షువులచే తెలుసుకొనతగినదైయున్నది, యిదిగాక ద్వాదశాంతమనుపేరుగల చక్రము ముచ్చిలిగుంటయుండుకలదు. ద్వాదశాంతమనగా జ్ఞానేంద్రియ కర్మేంద్రియములు పదియు, మనోబుద్ధులు రెండును కలసి పండ్రెండు ఇవి ఇక్కడ లయమగునుగాన ద్వాదశాంతమునిపేరు యిందుదహరింపబడిన యీనిమిషచక్రములను యోగశాస్త్రమునకు సంబంధించినవి. ॥౧౩౬॥

—♦ షోడశాధారములు ♦—

శ్లో॥ దశేంద్రియాణి చిత్తంచ మహాభూతాని పంచచ।
ఆధారాఃషోడశ జ్ఞేయా స్సర్వం వ్యాప్యం జగత్త్రితమ్॥ ౧౩౭॥

జ్ఞానేంద్రియకర్మేంద్రియములు పది. చిత్తము, అపంచీకృతపృథివ్యాదిభూతములు ఆయిను, ఇవి పదహారును ఆధారములు పరిపంచమంతయు వీటిచే వ్యాప్తమైయుండును. ॥౧౩౭॥

—♦ త్రిలక్ష్యములు ♦—

శ్లో॥ వక్తృవచనవాక్యాది దర్ష్టృదర్శనదృశ్యకమ్।
శ్రోతృశ్రవణశ్రావ్యాది త్రిలక్ష్యం త్రిపుటీకృతమ్॥ ౧౩౮

వక్త, వచనము, వాక్యము దర్ష్ట, దర్శనము, దృశ్యము, శ్రోత, శ్రవణము, శ్రావ్యము, యీ మొదలైన త్రిలక్ష్యములే త్రిపుటిఅనియు, పంచీకృతపృథివ్యాదులు భూతపంచకము అనియు చెప్పబడుచున్నది. ॥౧౩౮॥

ఇతి శ్రీ చిత్సాగదసంగ్రహాఖ్యే శ్రీసోమయాజిసత్పథే
(సత్పథ ప్రకరణేషు)
శరీర ప్రకరణమ్॥

చికిత్సాగదసంగ్రహాఖ్యే
శ్రీసోమయాజిసత్పథే
నిదానపరికరణమ్

శ్లో॥ శంఖం చక్రమురర్వ్యధశ్చ కరయో ర్దివ్యౌషధం దక్షిణే
వామే స్వాన్యకరే చ సంభృతసుధాకుంభం జగత్ప్రాణదం।
బిభ్రాణః కరుణాకర శ్శుభకరః స్సర్వామయధ్వంసకః
స్సర్వం నో దురితం భినత్తు భగవా నన్వంతరిక్ష్ధార్మికః॥ ॥౧॥

ప్రథమమందున్న రెండుచేతులతోను, దక్షిణహస్తమున శంఖమును, వామహస్తమున చక్రమును, క్రిందిభాగమందున్న రెండుచేతులతోను దక్షిణహస్తమున దివ్యౌషధములనున్ను, వామహస్తమున లోకమునకు ప్రాణప్రదమైన అమృతకుంభమును ధరించినవాడు, దయాస్వరూపుడు, శుభసంధాయకుడు, సమస్త రోగాపహారకుడు, ధార్మికుడు అయినధన్వంతరిభగవానుడు మనలయొక్క రోగానుభవరూపమైన దురితమును పోగొట్టుగాక! ॥౧॥

నిదానశబ్దనివర్తనం

శ్లో॥ హేతులక్షణజాయూనాం స్కంధా స్త్యాగదాగమే।
హేతులక్షణయో స్స్కంధే నిదాన మితి కథ్యతే॥ ॥౨॥

వైద్యశాస్త్రమున రోగోత్పత్తికి కారణములను తెలుపుభాగము హేతుస్కంధము. అరోగములయొక్క లక్షణములను నిర్దేశించి వివరించుభాగము లక్షణస్కంధము. ఔషధములయొక్క నిర్మాణగుణాదులను వివరించు అయా వ్యాధులయందు ఉపయోగించవలసిన చికిత్సావిధానాదుల వివరించుభాగము ఔషధస్కంధము. రోగలక్షణములను, రోగహేతువులను వివరించుభాగము నిదానము అనియు చెప్పబడును. ॥౨॥

రోగవిభాగక్రమమ్

శ్లో॥ జ్వరతృద్దోషకృమిసన్నిమూర్ఛా
హృదామశూలాశ్మరిశోషహిక్కాః।

అజీర్ణగుల్మోదరకాసమేహా
తీసారచర్దిక్రిమయోపాండుసంగాః॥ ॥3॥

జ్వరము, వాతము, పిత్తము, శ్లేష్మము, కిమి, సన్నిపాతము, హృద్రోగము అపస్మారము, శూల, అశ్మరి, శోఫ, హిక్క, అజీర్ణము, గుల్మము, ఉదరరోగము, కాస, మేహము, అతిసారము, చర్ది, పాండువు, సంగదోషము. ॥2॥

శ్లో॥ ఏత త్క్రిమేర్నైవ వినృణ్మ హేత్క్రి
సుఖప్రివేశాయ పురా ర్భకానాం।
సాధర్మ్యమూహ్యైవ చరే చ్చికిత్సాం
తత్కాలసంప్రాప్తరుజా ముపాయాత్॥ ॥౪॥

బాలకులకు ముందుగా వైద్యశాస్త్రప్రవేశము సులభముగా కలుగుటకొరకు వైన పేర్కొనబడినప్రకారము రోగవివరణము చేయబడుచున్నది. అయుర్వేదములయందు సంపూర్ణములయ్యెడు రోగములయొక్క రూపసాదృశ్యమును ఊహించి ఉపాయముచే చికిత్సను నెరవేర్చుచుండవలెను. ॥౪॥

రోగ విజ్ఞేయము.

శ్లో॥ నిదాన మాదా వథ లక్షణాని
భేదం ప్రమాణం రుగహేః ప్రమాదం।
సాధ్యం తథాఽసాధ్య మపి క్రియాం చ
సమున్నయే ద్వైద్య కృ దామయేషు॥ ॥౫॥

వైద్యుడగువాడు ప్రతిరోగమందును, రోగకారణము, రోగలక్షణములు, రోగభేదము, రోగోక్తప్రమాదదినములు, సాధ్యత్వము, అసాధ్యత్వము, చికిత్స అనువాటిని ఊహించవలెను. ॥౫॥

శ్లో॥ కస్యాం చి దుర్జి వా ప్యగోచరతయా గ్రింథోక్తలక్షణాం
కించి ద్జ్ఞాపకశక్తివిభ్రమతయా గ్రిథప్రపంచస్య చ।
పాఠాన్యామయసాముదాయకగుణా ఏవాత్ర సంభాషితా
స్తత్తచ్ఛాలరుగుత్థితేతరగుణా స్తర్క్యా భిషగ్భి ర్ధియా ॥౬॥

గ్రింథోక్తలక్షణములు పూర్తిగా ఒకానొక వ్యాధియందును గానరాకపోవుటచేతను, గ్రింథవిస్తరణము బాలకులకు జ్ఞాపకశక్తిని పోగొట్టుట చేతను,

పరిధానవ్యాధులయొక్క కొన్ని కొన్ని సముదాయగుణములు మాత్రమే యిందువ
ర్ణింపబడినవి. యిం దుదహరింపబడినవాటికంటె ఇతరము లైనట్టియు, తత్తత్కా-
లసంప్రాప్తములైనట్టియు రోగములయందు కలిగెడు గుణములను వైద్యులు తమ బు
ద్ధిచేతనే ఊహింపదగియున్నది. ॥౬॥

—♦త్రిదోషసామాన్యవిజ్ఞానమ్♦—

శ్లో॥ న వాతేన వినా శూలా న కండూ శ్లేష్మణా వినా ।
న పిత్తేన వినా ఛర్ది ర్నాజీర్ణేన వినా జ్వరః॥ ॥౭॥

వాతదోషము లేకుండ శూలయు, శ్లేష్మదోషములేకుండ దురదయు, పిత్తదో
షములేకుండ ఛర్దియు, అజీర్ణదోషము (అమదోషము) లేకుండ జ్వరమును కలుగవు ॥౭॥

—♦జ్వరసంప్రాప్తి♦—

శ్లో॥ మిథ్యాహారవిహారాభ్యాం దోషా హ్యామాశయాశ్రయాః ।
బహి ర్నిరస్య కోష్ఠాగ్నిం జ్వరదాస్యా రసానుగాః॥ ॥౮॥

ప్రకృతికి విరుద్ధము లైన (తత్త్వమునకు సరిపడని) ఆహారవిహారములవలన వా
తపిత్తశ్లేష్మములు జఠరాగ్నికి మాంద్యమును కలుగజేసి రసధాతువు వాళ్ళియించి
జఠరాగ్నిని వెలికిత్రోసి జ్వరమును కలుగజేయును. ॥౮॥

శ్లో॥ వాతాదిదోషాః కుపితాః ప్రకామ
మామాశయం ప్రాప్యచ తత్ర కోష్ఠే ।
అజీర్ణితాహారరసేనయుక్తా
స్స్రోతాంసి కూపాని పిధాయ సూనమ్॥
బహి ర్నిరస్యాగ్ని మమీ తు తేన
వ్యాప్తా స్సమంతా జ్వరదా శ్శరీరే ।
స్రోతో నిబంధా జ్వరనంయు తేషు
జ్వరో న భూయూ దృహుళామయేషు॥ ॥౯॥

వాతాదిదోషములు తమ తమ స్థానములయందు వృద్ధిచెంది, జీర్ణశయమున
ప్రకోపించి, అక్కడ నున్న అన్నరసముతో కలసిపోయి నాడీద్వారములు నడ్డగించి,
అంతర్గతమైన జఠరాగ్నిని బహిర్గతము గావించి, ఆజఠరాగ్నితోపాటు తామునూడ
శరీర మంతయు వ్యాపించి జ్వరమును కలుగజేయుచున్నవి. నాడీద్వారములు అజీ

క్షీణశారీరరసముచే (ఆమదోషముచే) ఆక్రమింపబడుటవలన వివిధములైన రోగములు గల జ్వరితులకు చెప్పబడును. ॥౯॥

——♦జ్వరసామాన్యలక్షణమ్♦——

శ్లో॥ స్వేదావరోధ స్సంతాప స్సర్వాంగగ్రహణం తథా ।
యుగపద్యత్ర దోషే చ స జ్వరో వ్యపదిశ్యతే॥ ॥౧౦॥

చెప్పబడుచున్నది. దేహము, మనస్సు, ఇంద్రియములు, వీటియందు సంతాపము, సమస్తేంద్రియములయందు వేదన, యీలక్షణములు ఏకకాలమునం దెప్పుడు కలుగుచున్నవో, అదియే జ్వర మని చెప్పబడుచున్నది. ॥౧౦॥

——♦జ్వరమున కవస్థాచతుష్టయం♦——

శ్లో॥ ఆమా త్రిభి స్సప్తభి రేవ పచ్య
మానా తథా దోషవినిశ్చయమానా ।
దినై ర్నిరామేతి దశోర్ధ్వమానై
ర్దశా వివిక్తా స్సకలజ్వరేషు॥ ॥౧౧॥

సర్వవిధజ్వరములయందును మూడు రోజులవరకు ఆమావస్థ, ఏడురోజులవర కు పచ్యమానావస్థ, పదిరోజులవరకు దోషవినిశ్చయమానావస్థ, పదిరోజులకు పిమ్మట నిరామావస్థ అని యీప్రకారముగా జ్వరములుగువిధము అయిన అవస్థలు నిర్ణయింప బడినవి. ॥౧౧॥

——♦ఆమావస్థాలక్షణం♦——

శ్లో॥ హృల్లేశశూలా ఏమిగాత్రభార
మూత్రాధికాలస్య విపాకతందాః ।
తృన్నాశవైరస్య హృషీకవర్గ
స్తబ్ధత్వ మామస్య వదం త్యవస్థామ్॥ ॥౧౨॥

రసాదిధాతువులయందలి దుష్టములున్న, వాతాదిదోషములున్న, పక్వము గా వంతరి కుండు జ్వరము ఆమ మనియు, పక్వమైనపిదప నిరామ మనియు చెప్పబడును. ఆమజ్వరమందు పరగు కలిగిన బాధ, నోట చొల్లుకారుట, ఓకిరింత, శరీరము ఒరుపుగా నుండుట, మూత్రము ఎనేక సార్లు విడుచుట, పనులయం దాసక్తి లేకుండుట, అజీర్ణము, మైకము, అకలి లేకుండుట, రుచి తెలియకుండుట. అవయవములు

మొద్దపారి యుండుట యిట్టి లక్షణములు కలిగియుండును. అనుజ్వర మనగా ఆపక్వజ్వరము. ॥౧౨॥

—♦ పచ్యమానావస్థాలక్షణం ♦—

శ్లో॥ జ్వరస్య శీఘ్రాగమనప్రలాప
శ్వాసభ్రమతృణ్మలవిట్ప్రవృత్తిః।
పక్వేషు దోషాదిషు పచ్యమానా
వస్థాం నిగద్యంతి వమిప్రసూతిం॥ ॥౧౩॥

పచ్యమానజ్వరమందు దోషములున్ను, మలములున్ను, పరిపాకమును పొందుచుండ జ్వరము శీఘ్రముగావచ్చుట, అసందర్భముగా మాట్లాడుట, శ్వాస, (ఆయాసము,) ఒడలుతిరుగుట, దాహము, మలమూత్రవిసర్జనము, (మలమూత్రములు ధారాళముగాపోవుట,) వాఁతగుణము (డోకుర బోవుటట్లుండుట) కలిగియుండును. పచ్యమానజ్వరమనగా పాకోన్ముఖమైనజ్వరము. ॥౧౩॥

—♦ దోషవినిశ్యమానావస్థాలక్షణం ♦—

శ్లో॥ దంతాః కుందసమానకాంతికలితా నాడీగతిర్నిర్మలా
జహ్వోష్ఠాణిరుచిర్జ్ఞతా శుభమతి శ్చేదోద్భవః ప్రాశనే॥
రేఖాపక్ష్మనఖాక్షిరక్తజననం సంతోషసంభాషణం
ప్రజ్ఞాదోషవినిశ్యమాననియమావస్థా నిరామాంతికా॥ ॥౧౪॥

నిరామావస్థకు సమీపమునుండున్న దోషవినిశ్యమానావస్థయందు; దంతములు మల్లెమొగ్గలవలె తెల్లగానుండుట, నాడి నిర్మలముగానడచుట నాలుకకు రుచియు, ముక్కు-నకు వాసనయు తెలియుట. ధారాళమైనతెలివి దాహముమొదలైనవి పుచ్చుకొనినపెంటనే చెమటపట్టుట. అరిచేతులు, అరికాళ్ళు వీటియందుగల రేఖలు, కంటి రెప్పలు గోళ్ళు, కన్నులు వీటియందు రక్తమునకనుపించుట, సంతోషముగా మాట్లాడుట, జ్ఞానశక్తి యిట్టిలక్షణములుకలిగియుండును. ॥౧౪॥

—♦ నిరామావస్థాలక్షణం ♦—

శ్లో॥ లఘుత్వ మంగేషు శరీరశక్తి
ర్బుభుక్షణాలిప్సా గమనాభిలాషః।
త్రిదోషసామ్యం సిధుసాఽజరత్వా
ద్భాంతి ర్నిరామస్య వదం త్యవస్థాం॥ ॥౧౫॥

నిరామజ్వరము (దుష్టములున్ను, దోషములున్ను సంపూర్తిగా పరిపాకమును పొందినజ్వరము)నందు అతయభములన్నియు లేలికగానుండుట, శరీరము పటుత్వము గానుండు, సంతోషము, అన్నమందభిలాష, (తినుబండారములయందువాంఛ) లేచి నడుచుటలెనఱుకోరిక, వాతపిత్తశ్లేష్మములు హెచ్చుతగ్గులులేక సరళముగానుండుట, భుజించినపిమ్మట జ్వరమురాకుండుట, శరీరకాంతి యిట్టిలక్షణములుకలిగియుండును.

—♦ అంతర్వేగ (జ్వర) లక్షణం ♦—

శ్లో॥ అంతర్దాహోఽధికస్తృష్ణా పరిలాప శ్శ్వసనం భ్రమః।
అస్వేదసన్ధిస్తోద దోషవర్చో వినిగ్రహః॥ ॥౧౬॥

దేహాంతర్గతమైన వ్యాధయాదులయందు వేగమునుచూపుజ్వరము అంతర్వేగజ్వరము. దీనియందు అంతరవయవములయందు తాపము, దప్పిక, అసందర్భపరిలాపము, శ్వాస మతిధృతు (చిత్తచాంచల్యము) చెమటపట్టకుండుట, కీళ్ళసంధులయందును. ఎముకలయందును, నొప్పి, వాతాదిదోషములు, మలములు, మందగించి యుండుట యిట్టిలక్షణములు కలిగియుండును. ॥౧౬॥

—♦ బహిర్వేగ (జ్వర) లక్షణం ♦—

శ్లో॥ సంతాప స్త్వధికో బాహ్యా స్తృష్ణాదీనాం సుమార్దవం।
బహిర్వేగస్య లింగాని సుఖసాధ్యత్వ మేవ చ॥ ॥౧౭॥

చర్మముపైన వ్యాపించినజ్వరము, బహిర్వేగజ్వరము, దీనియందు శరీరము యొక్క పైభాగమందు వేడిమి, (సంతాపము) స్వల్పమైనదాహము, పరిలాపము, శ్వాస, భ్రమ, చెమట, సంధులయందు నొప్పికలిగియుండి చికిత్సకు సులభసాధ్యమై యుండును. ॥౧౭॥

—♦ జ్వరభేదములు. ♦—

శ్లో॥ జ్వరా స్సమస్తాః పరిదృశ్యమానా
స్సామాన్యత స్సప్తవిధాః ప్రదిష్టాః।
దంద్వాభిభూతానిలపిత్తభూత
శ్లేష్మైక రజ్జీర్ణేన సదా నరాణాం॥ ॥౧౮॥

ద్వంద్వజ్వరము, అభిభూతజ్వరము, వాతజ్వరము, పిత్తజ్వరము, భూత (పిశాచ) జ్వరము, శ్లేష్మజ్వరము, ఆజీర్ణజ్వరము, అని సామాన్యముగా జ్వరములు ఏడు విధములు. ॥౧౮॥

—♦ శ్లేష్మ పైత్య జ్వరలక్షణం ♦—

శ్లో॥ ఉద్గారవాంతిజ్వరసోఫమూర్ఛా
నాహోతి దాహోక్షి జలాతితాపాః।
అనిద్రితారాసనకంటకాశ్చ
స శ్లేష్మపిత్తజ్వరలక్షనాని॥ ॥౧౯॥

పైనచెప్పబడిన సప్తనిధజ్వరములలోచేరిన ద్వంద్వజ్వరములలో శ్లేష్మపిత్త జ్వరమునందు, ఓకిరింత, వాంతులు, జ్వరము, శోఫ (వాపు) మూర్ఛ, అనాహము, (కడుపుబ్బరము), అతిదాహము, కళ్ళు నీరుకారుట, తాపము, నిద్రపట్టకుండుట, నాలుక యందుముండ్లు యిట్టిలక్షణములు కలిగియుండును. ॥౧౯॥

—♦ శ్లేష్మ వాతజ్వరలక్షణం ♦—

శ్లో॥ అంగవ్యధాశ్లేష్మముఖాగ్నిమాంద్య
పరిలాపరోమాంచ మలావరోధాః।
అనాహకంప శిరణాక్షిశూలా
శ్లేష్మానిలోత్థజ్వరలక్షణాని॥ ॥౨౦॥

శ్లేష్మవాతజ్వరమునందు శరీరమంతయు బాధ, శ్లేష్మసంబధమైన అగ్నిమాంద్యము, కఫవాట్లు, (మలబరింతలు,) దేహము గరిపొడుచుట, మలబంధము, అనాహము, దేహము వణకుట, చెవులయందును, నేత్రములయందునుశూల ఇట్టిలక్షణములు కలిగియుండును. ॥౨౦॥

—♦ సీత పైత్యజ్వరలక్షణం ♦—

శ్లో॥ అంగవ్యధా నీలముఖాగ్నిమాంద్య
పరిలాపనేత్రాంబుమలావరోధాః।
ఉద్గారనిద్రా వమనాతిదాహా
పిత్తానిలోత్థజ్వరలక్షణాని॥ ॥౨౧॥

సీతపైత్యజ్వరమందు దేహమునందు బాధ, ముఖము పల్లబారుట, అగ్నిమాంద్యము, కఫవాట్లు, కన్నులు నీరుకారుట, మలబంధము, ఓకిరింత, నిద్ర, వాంతులు, అధికమైనదాహము కలిగియుండును. ॥౨౧॥

—♦ అభిభూతజ్వరలక్షణం ♦—

శ్లో. మతిభ్రమస్వేదసమస్తదేహ
వైకల్యవైరస్యశనదాహవాంఛాః
జ్వరేభిభూతే బహుమూత్రమూర్ఛా
ప్రయాణజే వ్యాపకసంభవేస్మిన్॥ ॥౨౨॥

మూత్రప్రయాణము చేయుటవల్లను, అధికమైన వ్యాపకము చేయుటవల్లను, సంభవించు స్వభావముగల అభిభూతజ్వరమందు మతిభ్రమణము, చమట, శరీరమంతయు నొళ్ళులు, దేహము చల్లబడుట, భోజనమందును, దాహమందును, అభిలాష యిట్టిలక్షణములు కలిగియుండును ॥౨౨॥

—♦ వాతజ్వరలక్షణం ♦—

శ్లో॥ ప్రలాపరోమాంచవిదాహకండూ
నీలాస్యవైకల్యమలావరోధాః।
అత్యుష్ణశీతలతాతితృష్ణా
ప్రోక్తాని వాతజ్వరలక్షణాని॥ ॥౨౩॥

వాతజ్వరమందు కలవాట్లు, శరీరము గరిపొడుచుట, విదాహము, దురదలు, ముఖమునలుపెక్కుట, మలబంధము, శరీరము మిక్కిలి వేడిగాగాని లేక మిక్కిలి చల్లగాగాని ఉండుట, నాలుక పొనిబడియుట, యిట్టిలక్షణములు కలిగియుండును.

—♦ పిత్తజ్వరలక్షణం ♦—

శ్లో॥ క్రోధాతినిద్రాధికదాహవాంతి
ప్రలాపహిక్కాస్యవిశోషమూర్ఛాః॥
పురీషమూత్రారుణతాతితాపా
స్స్యుమూని పిత్తజ్వరలక్షణాని॥ ॥౨౪॥

పైత్యజ్వరమందు దద్దుర్లు, అధికమైననిద్ర, విదాహము, వాంతులు, కలవాట్లు, ఎక్కిళ్ళు, ముఖము ఎండిపోవుట, మూర్ఛ, మూత్రపురీషములు యెరగ్గానుండుట, యిట్టిలక్షణములు కలిగియుండును. ॥౨౪॥

—♦ భూతజ్వరలక్షణం ♦—

శ్లో॥ ఉన్మాదకంపజ్వరభోజనాశా
విరూపదృజ్నర్తనహాస్యగీతాః।

పరిలాపరోమాంచశిరోరుజాబాధా
స్వేదశ్చ భూతజ్వరలక్షణాని॥ ॥౨౫॥

భూతజ్వరమునందు ఉన్మాదము (పిచ్చి) కలుగుట, జ్వరము, భోజనమందాసక్తియంకరమైనచూపు, ఆడుట, పాడుట, నవ్వుట, కన్నీళ్లాట్లు, గగుర్పాటు, శిరోవేదన, చమట యిట్టిలక్షణములు కలిగియుండును. ॥౨౫॥

శ్లేష్మజ్వరలక్షణం

శ్లో॥ అనాహాప్రైత్యపరిలపాగ్నిమాంద్య
శ్వేతాస్యనిద్రావిరహాంగగౌరవాణి।
శ్వాసాఽరుచికాసజ్వరవాంతిహిక్కా-
శ్లేష్మప్రయుక్తజ్వరలక్షణాని॥ ॥౨౬॥

శ్లేష్మజ్వరమందు అనాహము ప్రైత్యము, (పసరు) కలవాట్లు, అగ్నిమాంద్యము, ముఖము రక్తవిహీనమై తెల్లబారుట, నిద్రలేమి, దేహమునందుపోట్లు, శ్వాస అధికముగా వెడలుట, అరోచకము, జ్వరము, వాంతులు, ఎక్కిళ్ళు, యిట్టిలక్షణములు కలిగియుండును. ॥౨౬॥

అజీర్ణజ్వరలక్షణం

శ్లో॥ అంగవ్యధాకాంతివిహీనదాహా
హిధ్మాఽరుచిశ్వాసమలావరోధాః।
హిక్కాన్నవిద్వేషశిరోవ్యథాతి
జ్వంభాహ్యజీర్ణజ్వరలక్షణాని॥ ॥౨౭॥

అజీర్ణజ్వరమందు శరీరమునబాధ, శరీరము కాంతివిహీనమైయుండును. దాహము, తోపిరిగొట్టునొప్పి, అరుచి, శ్వాసతొందరగానడచుట, మలబంధము, ఎక్కిళ్ళు, అన్నమునందయిష్టము, శిరోవేదన, (తలనొప్పిలేకపోటు) ఆవలింతలు కలిగియుండును. ॥౨౭॥

విశేషజ్వరములు

శ్లో॥భూతస్వేదాఽభిభూతాఽనిశ,విషమనిశా,శ్లోష్మకా,గంతుకామ,
కోపా,నిదాగ్ని,భిచారాగ,మధ,వమన,పురాణా,తపా,నాహా,కాసాః ।
మూర్ఛాం,తర్దాహ,శోష,వ్రణ,పికట,హారిద్రా,ప్రలాపా,పచార
పాత్రక్ష్మధ్యాహ్నసాయం,కిమి,ఏవవిధనాడీజఘుష్టాహిక్కాద్యాః ॥

(1) భూతజ్వరము, (2) స్వేదజ్వరము, (3) అభిభూతజ్వరము, (4)అనిలజ్వరము, (5) విషమజ్వరము, (6) నిత్యజ్వరము, (7) సోష్మకజ్వరము. (8) ఆగంతుకజ్వరము, (9) ఆమజ్వరము, (10) కోధజ్వరము, (11) ఆనిద్రాజ్వరము, (12) అభిచారజ్వరము, (13) ఔషధజ్వరము, (14) శమజ్వరము, (15) పురాణజ్వరము, (16) ఆతపజ్వరము, (17) ఆగాఢజ్వరము, (18) కాసజ్వరము, (19) మూర్ఛాజ్వరము, (20) అంతర్దాహజ్వరము, (21) రోషజ్వరము, (22) క్షీణజ్వరము, (23) పిటకాజ్వరము, (24) హరిద్రాజ్వరము, (25) ప్రలాపజ్వరము, (26) అపచారజ్వరము, (27) పూర్వాహ్ణకాలజ్వరము, (28) మధ్యాహ్నకాలజ్వరము, (29) సాయంకాలజ్వరము, (30) క్షిమిజ్వరము, (31) పిత్తజ్వరము, (32) శ్లేష్మజ్వరము, (33) వాతజ్వరము, (34) అజీర్ణజ్వరము, (35) రసశుక్రజ్వరము. (36) సన్నిపాతజ్వరము, (37) శ్లేష్మపైత్యజ్వరము, (38) శ్లేష్మవాతజ్వరము, (39) వాతపైత్యజ్వరము, (40) తుష్ణీజ్వరము, (41) అహోరాత్రజ్వరము, (ఏకాహికజ్వరము, ద్వ్యాహికజ్వరము, త్ర్యాహికజ్వరము, చాతుర్థికజ్వరము, అని అహికజ్వరము నాలుగువిధములు.) అనిశబ్దముచే (42) రసాంత, (43) మూసాంత, (44) రక్తాంత, (45) సంతతజ్వరంబు అవ్యాయములు. ॥౨౬॥

రోగవివక్షోపసంహారము.

శ్లో॥ పృథక్పృథగ్ల క్ష్యవివక్షితా వా
రుజ స్తనంతాకృతయ స్సమూహ్యాః।
వైద్యై ర్యత స్తత్తదభిఖ్యయేతి
గ్రంథః పరిపంచీకృత ఏవ నాత్ర॥ ॥౨౭॥

పరిత్యక్త పరిత్యక్తలక్షణములతో వేరు వేరుగా వివరింపబడినను, రోగములు అనంతములైన రూపములుకలిగినటులను వైద్యులచే వాటివాటి పేరులనుసరించియే ఊహింపతగియున్న రోగవివరణవిషయమై గ్రంథము విస్తరింపబడలేదు. అనగా సామాన్యాకారణ చెప్పబడినదనుట. ॥౨౭॥

సప్తవిధదోషము

శ్లో॥ విషమశ్వేతకృష్ణాఽసృపీతజిహ్వాకసంగమాః॥
విషమార్ద్ర స్సృగ్ధైవ మపథ్యా ద్దోషసంభవః॥ ॥౩౦॥

జ్వరములయందు అపథ్యదోషముకలనను (1) విషమదోషము, (2) శ్వేతజిహ్వాకదోషము, (3) కృష్ణజిహ్వాకదోషము, (4) రక్తజిహ్వాకదోషము, (5) పీతజిహ్వాక

దోషము, (6) సంగతుదోషము. (7) విషమశీతదోషమునని ఏడువిధములైన దోషములు కలుగుచున్నవి. మరియు,

విషమదోషమున — నాడి కర్కగతిగానుండుట. మూర్ఛ, దాహము, శ్రాపము, కడుపులోమంట, జ్వరమున్న,

శ్వేతజిహ్వాకదోషమున — నాలుక తెల్లగానుండుట, గొంతుగ పగులుట, (గొంతుకలో ఉడికినట్లుండుట,) శరీరము నొచ్చుట, కంపము, భ్రమ, చమట, అతిసారము, కక్కుట, మూర్ఛయున్న,

కృష్ణజిహ్వాకదోషమున — నాలుక నలుపెక్కి—పిడకవలెనుండుట, నాలుకపై ముండ్లు, శ్రాపము, కలవరింతలు, అయాసము శరీరము దుర్గంధముగానుండుట, దాహము,

రక్తజిహ్వాకదోషమున — నాలుక ఎరుపు, నాలుకపైముండ్లు, జ్వరము, దాహము, శ్రాపమును.

పీతజిహ్వాకదోషమున — నాలుక పసుపు, నాలుకపగిలి తడిలేక ముండ్లుకలిగియుండుట, జ్వరము, భ్రమ, మూర్ఛ, ఎక్కిళ్ళును.

స్త్రీసంగతుదోషమున — శరీరము చిక్కుకొట్టినట్లుండుట, రణము, గుండెలో మంట, కలవరింతలు, శ్రాపము, కాళ్ళు, చేతులు చల్లబడుట,

విషమశరీరదోషమున — రొజునకు నాలుగైదుపాళ్ళు చలియు, జ్వరమును, కచ్చుట, దాహము, భ్రమ, తలనొప్పి, నాలుక కరిపైమె ముండ్లుకలిగియుండుట, ఇట్టిలక్షణములు కలిగియుండును యీవిధముగా దోషలక్షణసంగ్రహము తెలియునగును. ॥3౮॥

—♦ జ్వరాదినపరిమాణం ♦—

శ్లో॥ పిత్తజ్వరే పడ్డివసాని సప్త
వాతే నవశ్లేష్మణి దోషజేషు।
షట్ స్పదంతే జ్వరతో వినుక్తి
ర్నస్యోక్తశుద్ధాణజ్వరసాధనాని॥ ॥3౧॥

పిత్తజ్వరమునకు, వరి, వాతిజ్వరమునకుఏను, శ్లేష్మజ్వరమునకు తొమ్మిది దోషజ్వరమునకుపదిహేను, పరిమాణవిశేషములైయున్నవి, యీపరిమాణప్రకారములతో జ్వరములు విడువనిచో పురాణజ్వరములగుచేయు చికిత్సలను చేయుటకలయును ॥3౧.

శ్లో॥ సప్తాహ్నైవ పచ్యన్తే సప్తధాతుగతా మలాః
నిరామ శ్చైవ్యతః పశ్చాజ్వరః పాయో ఽల్పమే హని॥ ॥3౨॥

రస, రక్త, మాంస, మేదో, ఆస్థి, మజ్జా, శుక్ర, మూ లని ధాతువులు ఏడు। వీటికి సంబంధించిన మలములు జ్వరప్రారంభము మొదలు ప్రకృతిమూగా ఏడుదిన

ములకు పక్వమగుచున్నది. యీయేడుదినములలోపల జ్వరము అవశ్యమాయిష్టమైయుండి యెనిమిదవనాటికి నిరామత్వమును(పరిపక్వతను)పొందును। ॥32-ఎ॥

శ్లో॥ సప్తహాఽభ్యంతరే తస్మా న్న దద్యా ద్భేషజం భిషక్।
దత్తం చే దామదోషేతు పున ర్జనయతి జ్వరం॥ ॥33॥

పూర్వోక్తప్రకారము జ్వరారంభము మొదలుకొని ఏడుదినములలోపల రసాది ధాతువులు అమదోషసహితములైయుండును, గాన ఆఏడురోజులలోగా జ్వరమునకు చికిత్స చేయరాదు, అట్లుచికిత్సచేయుట మానక అమాశయందు ఔషధమునుయిచ్చి నయాడల ఆఔషధముకూడ జీర్ణముగాక తిరిగి జ్వరమును పుట్టించును। ॥33॥

ఔషధప్రయోగకాలము.

శ్లో॥ సప్తరాత్రా త్పరం కేచి న్మన్యంతే దేయ మౌషధం।
దశరాత్రా త్పరం కేచి ద్దాతవ్య మితి నిశ్చితం॥ ॥34॥

ఏడురాత్రులుగడచిన పిమ్మట ఔషధమిచ్చుట మంచిదని కొందరు, పదిరాత్రులకు పిమ్మట ఔషధమునిచ్చుట మంచిదని కొందరు నిశ్చయించుచున్నారు. ॥34॥

జ్వరప్రమాదసమములు.

శ్లో॥ త్రిపంచసప్తాంకదినశసూర్య
స్వభూపురాణాధ్వరసంజ్ఞకాని
ప్రమాదికాఽహాని బహుజ్వరేషు
స్యు స్సన్నిపాతే ప్యధికాని యేషు॥ ॥35॥

బహువిధములైన జ్వరములయందును, సన్నిపాతసంబంధమైన రోగములయందును, యింకా అనేకవిధములైన రోగములయందును మూడు, అయిదు, ఏడు, తొమ్మిది, పందిలుపన్నెండు, పదునారు, పదిహేనిమిది, యిరవైనాలుగు ఈరోజులు ప్రమాదకరములైనవి. యీరోజులలో కొత్తకొత్తవికారములు కలుగుచుండును. ॥35॥

జ్వరాంతలక్షణములు.

శ్లో॥ ధాతూ స్సంక్షోభయ న్దోషో మోక్షకాలే తు దీపవత్॥
తతో నగ శ్శ్వాసఖిద్యన్కాఙ్క్ష న్మతి చేష్టతే। ॥36॥

దీపము తైలమంతయు హరించి ఆరిపోవుటకు సంసిద్ధముగానున్న సమయమున, భగభగలాడుచు ఆరిపోవు చందమున, జ్వరమువిడుచుటకుముందు, వాతాదిదోషములు

పరిశ్రమము చేసి, రసాదిధాతువుల నల్లకల్లోలముచేయును, ఆట్టిసవ్యయముగ రోగి, శ్వాస నధికముగావిడచును, చవటపట్టును, మూలుగును, వాంతిఅగును, యింకనుఅనేకవిధ ములైన చేష్టలకలిగియుండును, యీవిధముగా అకలతనుపొంది జ్వరమపూర్తిగావిడ చుసరికి యీచేష్టలన్నియు తగ్గి దీపముచలె శాంతినొందును ॥36॥

శ్లో॥ దాహ స్స్వేదో భ్రమ స్తృష్ణా కఫవిడ్భేదసంజ్ఞితా।
కూజనం చాస్య వైగన్ధ్య మాకృతి ర్జ్వరమోక్షణే॥ ॥37॥

దేహముశ్రాంతియించియున్న జ్వరము విడుచుటకు ముందు, శరస్సుయందు మంట, దాహము, కణకు, మలముసరళముగా బయలువెడలుట, ఒడలుతెలియకుండుట, మూలుగుచుండుట, నోరు జ్వరావసనకలిగియుండుట, దేహముచమటకంపుకొట్టుట యిట్లులక్షణములుకలిగియుండును, ఇట్టిభయోత్పాతలక్షణములుకలిగినప్పుడు జ్వరము విడుచుటకు అభిముఖముగానున్నదని తెలియవలెను ॥38॥

జ్వరిత వర్జ్యములు.

శ్లో॥ త్యజే ద్దివా స్వాపన సూపభక్ష్యం
గుర్వన్నశీతోదకకందమూలాన్।
వ్యాయామచింతా ఽర్ద్రభయోషణాఢ్య
స్నానవ్యవాయా న్జ్వరితః పరీక్ష్యం॥ ॥39॥

జ్వరపీడితుడు పగటినిద్ర, పప్పు, పిండిపదార్థములు, కఠినపదార్థములు, చల్లని (శీతని)నీళ్లు, కందమూలములు (దుంపజాతి)భక్షింపడుట, విచారము, గురుత్వము మొదలైనవాహనములనెక్కుట, భయంకరములైనపనులనుచూచుట. దూరమునడచుట. స్నానము, సంభోగము వీటిని విడువవలెను ॥39॥

చికిత్స అనవసరములేని జ్వరములు

శ్లో॥ భూతా ఽజీర్ణాభిధా తాఖ్యా స్తత్కాలోపద్రవాత్మికాః।
వైషమ్యక్రియయా వాపి జాతు శామ్యం త్యమీ స్వయం॥ ॥40॥

భూతజ్వరము, అజీర్ణజ్వరము, ఆభిభూతజ్వరము, మొదలైనవి చికిత్స అవసరి ములేకుండా వాటంతట అవియే తత్కాలమందుపశమించు స్వభావముకలవి। యివిఒ కానొకప్పుడు వైషమ్యక్రియలచే కూడా శాంతించినట్లు కనుపించును. ॥40॥

సర్వరోగసంపాప్తికి సామాన్యలక్షణం.

శ్లో॥ వైషమ్యాశ్లేషసంగమా ఽతపజలక్రీడా దివా స్వాపకృ
త్క్షీధాదిశ్రమవేగవారణసురా పానత్వపా జాగరాః।

మధ్వాద్యుష్ణఘనాతిశీతపిశితా పథ్యాదయ స్సర్వరు
గ్మూలాః పోక్తవిలక్షణా పరితిరుజ స్యుః కేచి దన్యే గుణాః ౮౦

విషమాశనము (ఎక్కువగాని. తిక్కువగాని తినుట) స్త్రీసంభోగము, ఎండలోతిరుగుట, నీటిలోయీదుట లేక నానుట. పగలునిద్రించుట ఏడ్చుట, క్రోధము మొదలైనవి కలుగుట, మలమూత్రములను నిరోధించుట, కల్లుత్రాగుట, రాత్రిమేల్కొనుట. తీపిమొదలైన షడ్రసములయొక్కయు, మిక్కిలి వేడిగానున్నట్టియు, మిక్కిలిగట్టిగానున్నట్టియు, మిక్కిలిచల్లగానున్నట్టియు, ఆహారము, మాంసము, తత్త్వమునకు సరిపడనిపదార్థము, మొదలైనవి సర్వరోగములకు కారణమైయుండును. యివిగాక ప్రతిరోగమునకు ప్రధానముగాను యితర గుణములకూడా కలిగియుండునుగదా

త్రిదోషసంప్రాప్తి

శ్లో॥ విషౌషధకోపశోచపాత
క్రోవానమానాభిభయాతితాపైః
పాతాదికాచ్చాన్యదనిలోత్కోపా
త్పిత్తం చ తద్వేగవశాత్కఫోపి॥ ॥౮౧॥

విషము, ఔషధము, కోపము, పశోచము, గర్భపాతము గర్భస్రావము అవమానము, మొదలైనవి, భయము, పీడ (బాధ) తాపము, పడుట, మొదలైనవి, వీటివల్లనుంచి వాతమున్ను యీవాత ప్రకోపమువల్ల పిత్తమున్ను పిత్తప్రకోపమువల్ల శ్లేష్మమున్ను పుట్టుచున్నది. ॥౮౧॥

సర్వరోగసామాన్యలక్షణం.

శ్లో॥ వేగావగ్రహశోషకాసగురుతా వైవర్ణ్యనేత్రప్లవా
స్సాంతోక్ష్యపరీయతాతపానిలజలే ష్విచ్ఛా ప్యనిచ్ఛారుచిః
రోమాంచక్లమసిద్ధితాతిశిర శ్శూలాంగజానుక్లమా
వాతే జృంభణ మశ్రుదాహ మనలే న్నద్వేషణం శ్లేష్మణి॥ ౮౨॥

మల మూత్రాదులను నిరోధించుట, వాళ్ళు, కాస, శరీరము బరువుగానుండుట, శరీరము వివర్ణముగా (పాలిపోయినగాని కాంతి విహీనమైగాని) ఉండుటకన్నులు నీరుకారుట, మంచిమాటలను కూడవినుటకిష్టములేకుండుట (సంభాషణమునందయిష్టము, మాటిమాటికి ఎండయందుగాని, గాలియందుగాని, నీటియందుగానిఇచ్ఛకలుగుట లేక అయిష్టములకలుగుట, అరుచి గగుర్పాటు, శ్రమ (బడలిక) నిద్ర, (ముంద

కొడితనము) సుఖములేగుండుట, శిరోవేదన, శరీరముపిక్కలు, వీటియందుచూప యీలక్షణములు సామాన్యముగా సర్వరోగములయందును కలిగియుండును, వాతప్రధానరోగం దాటలింతలు, పిత్తప్రధానరోగమందు కన్నులు పకపక లాడుట శ్లేష్మప్రధానరోగమున అన్నము నందయిష్టమును కలిగియుండుట. ॥౪-౩॥

——♦వాతభేదములు♦——

శ్లో॥ జిహ్వాంగస్కంధపాదస్ఫలనకటివసాపక్షుఘూతాష్ఠజానూ
త్వగ్భాగాజీర్ణసంధిభ్రమణముఖవిధూమాంత్రమగుల్మానులోమాః।
ఉన్మాదోర్ధ్వస్థిమజ్జాక్షుతనయనదధిశ్రోంఖలాస్నాయుగృధ్రీ
స్త్యానాంగైకాగమందక్షతబధిరకలాకుక్షికార్థాంగగుల్భాః ॥

శ్లో॥ కోష్ఠాధ్యో జంఘునాసాసిరమధుకఫరక్తోరువిస్ఫోటపార్శ్వ
శ్వాసోరుస్తంభఖంజాంత్రపతిమిరధనుస్సూతికామూత్రబద్ధాః।
వస్త్యంగుళ్యంగధూమాంత్రాః కికసమలవిబంధే శిరఃపంగుకర్ణా
శ్వక్ష్యం కంపో విలోమస్వపనగళకృశాంబాహుకంపాదికాస్యుః ॥

(1) జిహ్వాంగవాతము, (2) స్కంధవాతము, (3) పాదవాతము, (4) స్ఫలవాతము, (5) కటివాతము, (6) వసావాతము, (7) పక్షుఘాతవాతము, (8) అష్ఠవాతము, (9) జానువాతము, (10) త్వగ్వాతము. (11) భాగవాతము, (12) అజీర్ణివాతము, (13) సంధివాతము, (14) భ్రమణవాతము, (15) ముఖవాతము. (16) విధూమవాతము, (17) అమవాతము, (18) గుల్మవాతము, (19) అనులోమవాతము, (20) ఉన్మాదవాతము, (21) ఊర్ధ్వవాతము, (ఎగురువాతము) (22) అస్థివాతము, (23) మజ్జావాతము, (24) క్షుతవాతము, (25) నయనవాతము, (26) దధివాతము (27) శ్రోంఖలావాతము, (28) స్నాయువాతము, (29) గృధ్రీవాతము, (30) స్త్యానవాతము, (31) అగ్నివాతము, (32) ఏకాంగవాతము, (33) నందవాతము, (34) క్షతవాతము (35) బధిరవాతము, (36) కలావాతము (37) కుక్షివాతము (38) ఆర్థాంగవాతము, (39) గుల్భవాతము (40) కోష్ఠవాతము (41) అధ్యవాతము (42) జంఘావాతము (43) నాసావాతము (44) సిరావాతము (45) మధువాతము (46) కఫవాతము (47) రక్తవాతము (48) ఊరువాతము (49) విస్ఫోటవాతము (50) పార్శ్వవాతము (51) శుష్కవాతము (52) ఊరుస్తంభవాతము (53) ఖంజావాతము (54) అతపవాతము (55) తిమిరవాతము (56) ధనుర్వాతము (57) సూతికావాతము (58) మూత్రబంధవాతము (59) బస్తివాతము (60) అంగుళివాతము (61) సర్వాంగవాతము (62) ధూమవాతము (63) కికసవాతము (64) మలబంధవాతము (65) శిరోవాత

ము (66) పంగువాతము (67) కర్ణవాతము (68) శుక్లవాతము (69) కంపవాతము (70) విలోమవాతము (71) సుప్తవాతము (72) ఖరవాతము (73) క్షీణవాతము (74) బాహుకంపవాతము అదిశబ్దముచే (75) అణువాతము (76) పాంశువాతము (77) స్వరహీనవాతము (78) దంతవాతము (79) కాకవాతము (80) సాధ్యవాతం బు లాహ్యంబులు. ఇట్లు వాతభేదములు 80 విధములు. ॥౪౩॥

జిహ్వాంగవాతమున:— నాలుక మొనుకకు లాగుకొనిపోవుట, తాపము, బధిరము, జ్వరము, భ్రమ, మాటలాడకుండుట, దాహమును,

కంధవాతంబున — జ్వరము, కన్నులు చీకట్లు కమ్ముట, తలతిరుగుట, మెడగుళ్లలో నొప్పియును,

పాదవాతంబున — కడుపు, పాదములు. మొల, తుంటలు, గజ్జలు, గుహ్యము, కన్నులు, చెవులు, తల, పీటియందు శూల, శరీరమున నూదులు గుచ్చినట్లుండుట, శ్రమయును,

స్ఫులవాతంబున — శుక్లపక్షానంతరము శరీరము చల్లదనము కలిగియుండుట, శ్రమకు, శ్వాస, తాపము, మూర్ఛ, భ్రమట, ఆరిపాదములయందు నొప్పియు,

కటివాతమున:— దుప్పిలాపము, కటిప్రదేశమంతయు బద్దలకొట్టినట్లు లుండుట, నొప్పి, క్రోధము, మూర్ఛయును,

ప్రసాదవాతమున:— వాపు, నిద్రలేమి, తలనొప్పి, జ్వర, (కొవ్వు) శుష్కించుటయును,

పక్షిఘాతవాతమున — పాదాదిశిరఃపర్యంతము ఒకపార్శ్వమున శూల, శరీరమంకయు నొప్పియును,

అస్థివాతమున — శరీరబరువు, క్రులితేర్పిణుపు, అరుచి, అజీర్ణమును,

జానువాతంబున — కలనరింతలు, గుండెలలో మంట, మోకాళ్ళు ఎండిపోవుట, నొప్పులు, వాంతి, శ్రమకు, మూర్ఛయును,

త్వగ్వాతంబున:— కాళ్ళు చేతులు మంటలు, పార్ష్ణిభాగము (మడమలు) యితరావయవములు పగులుటయును,

భోగవాతంబున:— శరీరము నొప్పులు, తేర్పిణుపులు, శరీరమంతయు క్రులుసుకంపు, మంట, శ్రమకు, నొప్పి, వాతప్రకోపమును,

అజీర్ణవాతంబున:— అజీర్ణము, ఒళ్ళు నెళ్ళులు, మలబద్ధము, తలనొప్పి, కార్శ్యము, (చిక్కుట) అకలిలేకుండుట, ఒడలికయును,

సంధివాతంబున:— శరీరము మాటిమాటికి గరిపొడుచుట, ఒడలంతయు పోట్లు, కలవాట్లుకీళ్ళన్నియు నొప్పులున్నూ,

భగ్నమణవాతంబున — ఒడలు తిరుగుట, మూర్ఛ, దాహము, వికారము, కీళ్ళు వాచుట, కార్శ్యము, గుల్మముగాని, ఉదరముగాని, గలుగుటయును

ముఖవాతంబున:— కృశత్వము, తెనుడ పెడలుట, మురద, ఊబ్బసమును,

ధూమకవాతమున:— జ్వరము, విచారము, తలపోటు, కళ్ళు ఎఱుపును,

అమవాతమున:— వాంతి, జ్వరము, శరీరము మూత్రము తెలుపుగానుండుట, కన్నులు పసుపుపచ్చగు కలిగి యుండుటయును,

గుల్మవాతంబున:— అజీర్ణము, తలనొప్పి, కడుపులో పోటు, విచారము, అన్నమం దయిష్టమును, మలమూలు శుష్కించుటయును,

అనులోమవాతంబున:— శరీరము పాడిచుట, ధాతువులు (రసరక్తమాంసమేదోస్థిమజ్జామాంసములు) శోషించుట, తల దురద, వాంతి, భ్రమ, చమట, శ్వాస, మగతయును,

ఊన్మాదవాతమున:— పిచ్చివానివలెనుండుట లక్షణములును.

ఊర్ధ్వవాతమున:— మలబంధము, అజీర్ణము, దగ్గు, అన్నమందయిష్టము, అరుచి, అగ్నిమాంద్యము, ఒడ్డకమును,

ఆస్థివాతమున — చమట, బధిరము, ఎముకలనొప్పి, వ్రణము, శాపము, జఠరాగ్ని మందముగానుండుటయును,

మజ్జావాతమున — కీళ్ళవాపు, ఎక్కిళ్ళు, భ్రమ, (ఒళ్ళుతిరుగుట) తూలి, పడుకొను

శుక్రవాతమున — తుమ్ములు, అన్నమందయిష్టము, వికారము, జ్వరము, దాహము, నీరసము,

నయనవాతమున:— కన్నులచురుట, మండుట, నీళ్ళుకారుట, వాతప్రకోపము తలలిప్పుటయును,

దధివాతమున — అతిసారము, ఊర్ధ్వాంగవిలములు, (చెవులు, కన్నులు, ముక్కులు,) తూలగిలియుండుట, ఎక్కిళ్ళు, లఘుత్వమును,

శృంఖలావాతమున — పాడుకుళ్ళము తలనొప్పి, నిద్రలేకుండుట, వాంతి, శరీరమున కీలిక్లుబొబ్బలు, కార్శ్యమును,

స్నాయువాతమున:— శరీరము పగులుట, పీడ, కంటినొప్పియును,

గృధ్రివాతమున:— వాతప్రకోపము, నడక తడబడుట, కాళ్ళు, చేతులు, మండుట, చమటపట్టుట, వాచుట, కలవాట్లు, దాహమును,

సామాన్యవాతమున:— వాతప్రకోపము, ఒళ్ళంతయుపోట్లు, అకలి మందగించుట, నుడుటయును,

అగ్నివాతమున:— దేహము కాల్చబడినట్లుండుట తలనొప్పి, దాహము, వికారము, కాంతిహీనత, మూర్ఛయును,

ఏకాంగవాతము:— వాతప్రకోపము, జ్వరము వణుకు, వికారము, వాంతి తలతిరుగుట, మలబంధము, కడుపులోనుంట, తుమ్ములును,

ముందవాతము:— కఱకరింతలు, భ్రమ, శాంతిశాపోవునట్లుండుట, పాండు వర్ణము, కంఠమందు చమటయును,

తృతీవాతమున.— కడుపుబ్బరము, ఒళ్లునంట, వణుకు, కడుపులోమంట, మూత్రసంరోధమును, (బొట్లుబొట్లుగా గాని, కొంచెముకొంచెముగా గాని, వెడలుట యును)

బధిరవాతమున:— చెముడు, చెవులలోహోరును,

కిలావాతమున,— కళ్లెఱుపు, నాలుకనలుపు, శాంతిహీనత, పాండు వర్ణము, శరీరమంతయు పోట్లును,

కుక్షీవాతమున:— కడుపులోపోటు, కిళ్లు మొగము తిరుగుట, శరీరము వాచుటయును,

అర్ధాంగవాతమున:— సగముశరీరము స్తంభించుట, నిద్రలేమి. మలబంధము కడుపులోమంటయును,

గుల్మవాతమున:— నిద్రలేమి, కళ్లమంట శాపమును,

హృద్వాతమున:— శరీరముపచ్చబడుట, చమట, మలబంధము, వికారము,అన్న మందయిష్టము, జీర్ణశ్వాసను;

ఆధ్యవాతమున:— కళ్లముఖముతియగుట, కంఠము, చెవులయందు, పాదము లయందు, పోట్లును;

జంఘావాతమున:— భయము, గరిపొడుచుట అనిమిషత్వము (రెప్పపాటు లేకుండుట) కనుబొమ్మలమధ్యను, ఒళ్లంతయును, పోట్లు, మూర్ఛయును,

వాసావాతమున:— ముక్కునుండి రక్తము కారుట, దౌర్బల్యము, భయము, పిత్తప్రకోపమును,

నీరావాతమున'— వరములుపోట్లు, నీరసము, పాండిమ, లేక పచ్చని, శరీర కాంతి కలుగుటయును,

మధుమేహవాతమున:— హిక్క, పాండిమ, ముక్కులనుండి రక్తముస్రవించుట మూర్ఛ, దగ్గును,

కఫవాతమున:— వాపు, దగ్గు, జ్వరము, స్వరము హీనమగుట, చిక్కిపో వుట, లేకబలియుటయును,

రక్తవాతమున:— రక్తముకక్కుకొనుట, ఎక్కిళ్లు, దాహము, కాంతిహీనతయును,

ఊరుస్తంభవాతమున:— తెల్లటిదేహ కాంతి, తెల్లటిమూత్రము నురుగుకట్టివెడలుట, కళ్లు మొగముతిరుగుట, వికారమును,

విస్ఫోటవాతమున:— భ్రమ, బొబ్బలు తీవ్రతిష్ణ, బాధయును,

పార్శ్వవాతమున:— సగముశరీరముచల్లగాఉండుట, తీవ్రతిష్ణ, ఉన్మాదము;

శుష్కవాతమున:— వాతప్రకోపమునందుండు ఉపద్రవములు, కృశత్వము వణుకు, తాపము, చెమట, చెముడు, భ్రమయును,

ఊరుస్తంభవాతమున:— తొడలుకదలకుండుట, నోటినుండి చక్కముక్కెడలుట, గోళ్లునొప్పి మోధ్యము, గుదము, పాదములు, పీటియందు, పోటును,

ఖంజవాతమున:— రాత్రినిద్రలేకుండుట, పగలునిద్రించుట, అజీర్ణము కడుపులోఉండుట శరీరము స్వాధీనములోనుండకపోవుటయును,

ఆక్షేపవాతమున.— కళ్లు తెల్లఒడుట, వికారము, పార్శ్వభీతి, చెప్పుటకలవిగాని ఆక్షేపవిధములైనబాధలును,

తిమిరవాతమున — చర్మముదళిగరెక్కి— స్పర్శజ్ఞానము తెలియకుండుట, కృశత్వము, ఒళ్లునుంటలును,

దనుర్వాతమున:— శరీరమువిల్లువలె వంగిపోవుట, మూతిపెట్టుట, మూర్ఛ అగ్నిమాంద్యమును,

సూతికావాతమున:— జ్వరము, తలనుకు, దాహము, కన్నులు నీరుకారుట, శరీరము ఒరుపుగానుండుట, చల్లగానుండుట, వాపుకలిగియుండుటయును.

మూత్రగ్రంథివాతమున — కాంతివిహీనత, కడుపుబ్బరము, గుండెలోనొప్పి మూత్రళంగి, మూత్రసాళమున మంటయును,

వస్తివాతమున — జ్వరము, విదాహము, బద్ధకము, బల్బునొప్పులు, తలత్రిప్పు శరీరముల్లగానుండుట, పెడ నిలవబడకపోవుట, నిద్రలేమియు,

అంగుళీవాతమున — జీర్ణము, శరీరము, పీటియందు మంటయు, మూతియవములు ముడగలాగుటయును,

సర్వాంగవాతమున — (అక్షయవాంగవాతమున) బల్బునొప్పులు, మంటలు, మలమూత్రబద్ధము, తలనొప్పి, నిద్రలేమియును,

ధూమవాతము. విషూచి (కలరాంటిది) వాంతి, తాపము, జ్వరము, పిత్తప్రకోపము, మూర్ఛ, భ్రమ, వికారమును,

కిక్కరవాతమున.— నడుముచుట్టూకూల, పక్షికీలు పట్టుపట్టుట, తిరుగు, పాదములు పీటియందు తిరుగుట,

మలబద్ధవాతమున:— మలమూత్రబంధము, కడుపుబ్బరము, తలతణుకు, గుండెలలోమంటయు,

శిరోవాతమున:— తలనొప్పి, కృశత్వము, బల్బుమంటలు, గుండెలోనొప్పి గగుర్పాటును,

పంగువాతమున:— రెండుతొడలు యిరుకువడి నడచుటకు సాధ్యముకాకుండుటయును,

కర్ణవాతమున:— చెవులుపోటు, వినబడకుండుటయును,

శుక్లవాతమున:— శక్తిము బయటపడకుండా శరీరమునందేయిమిగుట, శిరస్సులో మంట, వికారమును,

కంపవాతమున:— చేతులు, కాళ్ళు, వణుకుట, తోచకుండుట, నిద్రలేమియు

విలోమవాతమున:— ఉబ్బసము, వేతిళ్ళకూల, ఎక్కిళ్ళు, ఓకిరింత పాండుతెయును,

సుప్తవాతమున:— చెవికొనలయందునొప్పి, స్పర్శజ్ఞానశూన్యత, వికారము, భయము, క్రోధము, కృశత్వము, చమటయును,

కళవాతమున — (కంధరవాతమున) తాపము. వాపు, నిదర్, కలవాట్లు, దాహము, జ్వరమును,

క్షీణవాతమున:— కృశత్వము, తల, ముక్కు, గోళ్ళు, ఆవయవములు, కపాలము, కన్నులు, పీటియందు నొప్పి (లేక) పోట్లు, నిదర్ బొత్తిగాపట్టకుండుటయు,

బాహుకంపవాతమున — ఒంటిచెయ్యి వణుకుట, వికారమును,

ఆణువాతమున:— శరీరము మణగలాగుకొనిపోయి గిడసబారుట, ఒళ్ళు విరుపు, నడుము వంగిపోవుట, ఎడచుటపై సామర్థ్యములేకపోవుటయును,

పాంశువాతమున — గుదస్థానమందును, మీఢస్థానమందును, వీర్యసారము, చమట, భ్రమ, మూర్ఛ, దాహము చేతులు కాళ్లు మండుటయును,

స్వరహీనవాతమున — స్వరము హీనమగుట, జ్వరము, కలవాట్లు, చెవిపోటు, కృశత్వమును,

దండవాతమున — శరీరము కర్రవలె కదలకుండుట, వాతప్రకోపము, దగ్గు పాండిపు, నిదర్, కడుపుయందు గంధలేపనచేసినవాసన, అగ్నిమాంద్యమును,

శాకవాతమున కాళ్లు, చేతులు, వణుకు, తలతిర్పు, కళ్ళుగిరగిరలాడుటయు,

సాధ్యవాతమున — ఎగుర్పాటు బధిరము, ఒళ్ళుపోట్లు, తలతిర్పు, మూర్ఛమును కిలిగియుండును

పైత్యభేదములు.

శ్లో॥ సూర్యావర్తకుసుమసుధురస్వేదదుర్గంధసీతాః
క్రోధోన్మాదాఽమ్లమదనశిరశ్చర్మసూర్చ్ఛా వివర్ణాః।
భ్రింశావర్ణే కరపదభుజంగే కుధా పుండరీకే
తృష్ణా రక్తే నిగదిత మిదం కామిలా దుష్టభాషే॥ ॥౨౨॥

(1) సూర్యావర్తపైత్యము (2) కుసుమపైత్యము (3) మధురపైత్యము (4) స్వేదపైత్యము (5) దుర్గంధపైత్యము (6) సీతపైత్యము (7) క్రోధపైత్యము (8) ఉన్మాదపైత్యము (9) అమ్లపైత్యం (10) మదనపైత్యం (11) శిరఃపైత్యం (12) చర్మపైత్యం

(13) మూర్ఛాపైత్యం (14) వివర్ణపైత్యం (15) ధ్వంసపైత్యం (16) అమ్లపైత్యం (17) కరపాదపైత్యం (18) భుజంగపైత్యం (19) తుంధాపైత్యం (20) పుండరీకపైత్యం (21) లృష్టపైత్యం (22) రక్తపైత్యం (23) కామిలాపైత్యం (24) సుర్భపాపైత్యం అనిపైత్యములు యిరవైనాలుగు విధములు.

సూర్యావర్తపైత్యమున:— కన్నులుతిరుగుట, మూర్ఛ విదాహము,

కుసుమపైత్యమున — నోటినుండిగాని ముక్కునుండిగాని రక్తము కక్కుటొనుట విదాహము ఎండసహించు కొనలేక పోవుటయును,

మధురపైత్యమున — అరుచి, ప్రసేకము అధికముగా నుండుట, తలతిరుగుట, నోరుతియ్యగానుండుట, వాంతి, రోమాంచమును

స్వేదపైత్యమున — ఎక్కువగా చెమటపట్టుట, నిస్సత్తువపడుట నీరుపట్టుటయును,

దుర్గంధపైత్యము.— అంతర్దాహము (తాపము) శరీరముపైభాగమంతయు చల్లగానుండుట, చెమట, దేహమునుదుర్గంధం కలిగియుండుటయును.

శీతపైత్యమున:— అరుచి, శరీరము చల్లగానుండుట,అగ్నిమాంద్యము అజీర్ణము, ధ్వంసము, మూర్ఛ, చెమట,

క్రోధపైత్యము — తామసము, దుర్లక్షణములు, క్రోధాధిక్యమును,

ఉన్మాదపైత్యమున — విదాహము వికారము, వాంతి, మూర్ఛ, శరీరము పుట, పుటమూతిపెదములు వీపుముగా పెడలుట, పిచ్చిమాటలున్ను,

అమ్లపైత్యమున — పుల్లగాను, చేదుగాను ఊడు లేక్కిణిపులు, పులుపుగలిగివాంతి, దాహము, అరుచి. కంఠతాపినత, నాలుక, చర్మము ఆడురుట, అజీర్ణము, ఆయాసము, శరీరము పగులుట, ఒడలులబరువు, గొంతుక ఎండిపోవుట, తాపము, మోహము, ఉబ్బసము, ఓకిరింత, కలవాట్లు, కడుపునొప్పి, తలనొప్పి, జ్వరము, చిక్కిపోవుట, గుండెలలోను కడుపులోను, మంట, చమట, శ్లేష్మసహితమైన పుల్లని వాంతి, నోటినుండియు, ముక్కునుండియు, పుల్లని రసముపెడలుట, దురదకర్దుర్లును.

పటనపైత్యమున — కాంబూలము కడకపోవుట, సంభోగమందిచ్ఛాభాష, మూర్ఛ, చమట, తలతిరుగుటయును

శిరఃపైత్యము.— సర్వకాల సర్వావస్థలయందు తలతిరుగుట. నోటనీళ్లు కారుట, అరుచి, వాంతి, పులుసు పదార్థములయందిష్టము, శరీరతాపమును

చర్మపైత్యమున.— నాలుక, శరీరము, ఆరిచేతులు, అరికాళ్లు, పెదవులుమొదలైనపైదేశములయందు చర్మముఊడుట, శరీరమంతయు అపాకమైన దురదకలిగియుండుట, నిస్సత్తువ, ఎక్కిళ్లును,

మూర్ఛాపైత్యమున:— అరుచి, నోరుతియ్యగానుండుట, నోటనీళ్లు కారుట,

తలతిగ్గిప్పు, వాంతి, గగుర్పాటుము,

విదర్ణిపైత్యమున:— చనట, కాంతివిహీనత, చప్పి, దేహము దుర్గంధముగానుయుండుట రోమములూడిపోవుట తిలతిగ్గిప్పుటయును,

భిన్నపైత్యమున — మాటలతడబడుట తోచకపోవుట, విచారము, రెప్పపాటుకలుగకుండుట, గర్వణమూటలును,

విదర్ణిపైత్యమున — ఒళ్లు కన్నులు, తల తిరుగుట, మూర్ఛ, చనట, దాహము, మలమూత్రములు తొందరగాను, శీఘ్రముగాను పడలుటయును.

కరపాదపయిత్యమున — కాళ్లు, చేతులు మండుట, దేహ కార్శ్యము, కేదనయు,

భుజంగపయిత్యమున.— దేహము పయిదర్మము పాముకుబుసముపలె నుండుట కాంతిహీనత, శిరోఘాతము, అరుచి, కుష్టురోగముపలె ఆకారము కలుగుట, దాహమును,

క్షుధాపయిత్యమున — మిక్కిలిగాకలి కలిగియుండుట, పిదాహముభుజించిన వెంటనే అన్నము జీర్ణమైగాకలిగానుండుట కళ్లుపోటు ఎక్కిళ్లును,

పుండరీకపయిత్యమున — తామరదుద్ద అటంటి దద్దుర్లు, గగుర్పాటు తురద ఉష్ణాధిక్యము దాహమును.

తృష్ణాపయిత్యమున — ఉదయకాలమున దాహాధిక్యత రొమ్ములోను కంఠములోను మంటయును,

కామిలాపయిత్యమున — ముఖము గోళ్ళు మలమూత్రములు పచ్చగానుండుట దాహము అకలిలేకుండుటయును,

దుర్జాపపయిత్యమున — దేహముకృశించి యుండుట దేనియందు ఇష్టము లేకుంట స్వప్నమున కలచాట్టునరములు పట్టుకోగుట దుర్జాషలాడుటయును కలిగియుండును ॥౪౪॥

శ్లేష్మభేదములు.

శ్లో॥ కృష్ణోపజిహ్వాకఫజిహ్వాకకంఠజిహ్వా
శ్లేష్మోర్ధ్వచిప్పికదధిఖ్యపిత్తజిహ్వాః
పూర్వానుర క్తకఫభంగకపాండుశుక్లా
వాతఘ్నతో చ కఫకుష్ఠ ఇతి ప్రసిద్ధాః॥ ॥౪౫॥

(1) కృష్ణకాస (2) ఉపజిహ్వాకాస (3) శ్లేష్మజిహ్వాకాస (4) కంఠజిహ్వాకాస (5) శ్లేష్మకాస (6) ఊర్ధ్వకాస (7) చిప్పకాస (8) దధికాస (9) ఘృతకాస (10) పిత్తకాస (11) జిహ్వాకాస (12) పూర్వకాస (13) అనుకాస (14) ర

క్తకాస (15) శ్లేష్మధంక కాస (16) పాండు కాస (17) శుక్తికా కాస (18) వాత కాస (19) తృయ కాస (20) శ్లేష్మకుష్ఠ కాస అనిశ్లేష్మరోగములు యిరవైవిధములు.

క్షిప్త కాసయందు --- రాత్రిభాగములయందు మిక్కుటమైనదగ్గునిద్రలేమి శరీరమునలుపెక్కుటయును

ఊపజిహ్వక కాగయందు --- నాలుక మొదయింకొక నాలుక పుట్టి నట్లుండుట భుజించుచుండ శక్తిలేకుండుట రాత్రులయందు అధికమైన దగ్గును,

శ్లేష్మజిహ్వా కాసయందు --- నాలుకయందు దగ్గుగ్గను పక్కులను గుర్రపు కురుగలక్షణము పెదవులు కాంతిహీనత వ్రణములు కట్టులేకుండుట నీరూట్టాడుశక్తిలే కుండుట నిద్రలేమి చింతిలుత్వము విసుగుకలుగుండుటయును.

కృతజిహ్వా కాసయందు --- నాలుక విషమునలెనుండుట దగ్గు, వాంతి, మూర్ఛ ఒడలిశక, నిద్రలేమియును,

శ్లేష్మ కాసయందు --- గొంతుగిండ లెమడకట్టియుండుట శ్లేష్మప్రకో పము దాటింపగల్గు దగ్గును,

ఊర్ధ్వ కాసయందు -- ఎగిరొగ్గస శ్వాసమ్మట్టినప్పుడు పెదవులు ఊబ్బుట, (కేంద్రాంజి) ను,

పిప్పి కా కాసయందు --- నోరుఆసన్యముగానుండుట, దీనుము నిరసిగ లాడుట అరుచి శరీరమునందుబరువు కష్టముపలె దేహము కదిలినముట ఆగ్నిమాం ద్యమును,

దధి కాసయందు:--- దగ్గు పెరుగుపందయిష్టము రాత్రులయందుదగ్గి పగటి భాగమున నిద్రయు,

తృయ కాసయందు:--- ఒళ్ళునొప్పులు జ్వరము దాహము మోహము (బడ లుతెలియకపోవుట) దగ్గినపుడు ప్రాణముపిలుపినట్లుండుట దగ్గికములేనికఫమును ఉ మ్మివేయుట దౌర్బల్యము మాంసము క్షీణించుట చీము రక్తము కక్కుటొనుటయు ను కలిగియుండును. త్రిదోషజనిత్మై చికిత్సకులన కుదరనిది తృయ కాస యీతృయ కాస చిక్కిపోయినవానికి జనించినచో బ్రతికించుట దుర్లభము. బలిష్టులకు కొత్తగా జనించినచో సాధ్యము కావచ్చును.

పిత్త కాసయందు:--- గుండెలలోమంట జ్వరము నోటతడిలేకుండుట నోరు చేదు దాహము పచ్చగాను కారముగాను వాంతిఅగుట దగ్గు శరీరము పాండించుట కావుమును,

జిహ్వా కాసయందు:--- నాలుక శ్లేష్మపూరితమైయుండుట కంఠావరణ యందశక్తి కృశత్వము నిద్రలేమి రాత్రియందుదగ్గును,

పూర్వ కాసయందు --- రోగప్రారంభమునగాయితు ఇంద్రియములకు దత్తు తలేకుండుట ఆహారాత్రిమలు మిక్కుటమైనదగ్గు పార్శ్వశూలమునందాహారాస్యము

లేకుండుటయును,

అమకాసయుందు:--- శైత్యము దగ్గు పెరుగునందసవ్యము తలనొప్పి కృశత్వము దాహమును,

రక్తకాసయుందు --- దగ్గినప్పుడు కఫరక్తములు పుమియుట గుండెలలో నుంట కాంతిహీనత శరీరము మిక్కిలి వేడిగానుండుట దౌర్బల్యమును.

శ్లేష్మధంగ కాసయుందు --- నోటియందుమేక లెమడ క్షీణంటి లెకుడ దీగాను కన్నులపచ్చగానుండుట చెవుడు దిబ్బిబ్బుమాటలు పూర్ణ శీనా అయాసమును,

పాండు కాసయుందు,-- పాండుపర్ణమ ా త్రిభాగమందు దిగ్గును.

క్షుద్ర కాసయుందు:--- అగ్నిమాంద్యము కృత్తుకయందు లెకుడ ఇంద్రియములు పట్టులేకుండుటయును,

వాత కాసయుందు --- గొమ్ములు కణతలు శంఖ్ము కడుపు పార్శ్వములు వీటి యందుశూల నోటతడిలేకుండుట ధాతువులుక్షీణించుట స్వరభేదము మాటిమాటికి పొడిదగ్గును.

తృత కాసయందు (అధికసంగమము ,మోయజాలని బరువుమోయుట యుద్ధము చేయుట గుర్రములుమొదలైనజంతువులు కరుగెత్తునప్పుడు వాటికెడ్డముదగులుట వీటిచే రొమ్ములు విస్తరింపనొంది దానియందు వాతము ప్రేలలై కాసనుత్పత్తించును యీదగ్గుపుట్టుటకుముందు పొడిదగ్గు రక్తముతోకూడినకఫముగడుట కఠినమునొప్పి శూలచే రొమ్ములప్పుడింపనలవిగాకుండుట పక్క- లయందు అనిర్వాచ్యమైన వేదన శూల క్షీణవిసంగులు విడిపోయినట్లుండుట జ్వరము శ్వాస (అయాసము) దాహము స్వరభేదమును,

శ్లేష్మ కాసయుందు --- గొంతుక శ్లేష్మపూరితము గానుండుట రాత్రింబగల్ దగ్గును,

క్షత్ల కాసయుందు --- అనుగుపాటు వికారాకారము అతయత్నముల యందు బాధ దుర్గంధ పాండించుట కలిగియుండును. ॥౪౫॥

క్రిమిరోగసంప్రాప్తి

శ్లో॥ అజీర్ణభోజీ మధురామ్లనిత్యో
దధివపియుః పిష్టగుడోపభోక్తా
వ్యాయామహీనశ్చ దివా శయానో
విరుద్ధభుక్సంలభతే క్రిమీంస్తు। ॥౪౬॥

భుజింపబడిఅన్నము జీర్ణముకాకుండ తిరిగి భోజనముచేయుట తియ్యనిపదార్థములు, పుల్లనిపదార్థములు దధిపదార్థములు చలిమిడి బెల్లము వీటినితినుట పని చే

యుండుట పాత్రలుమాలిన పగలునిద్రింపుట విషమ భనము వీటివలన క్రిమిరోగ ముపుట్టును. ॥౪౬॥

—♦ క్రిమిరోగలక్షణం ♦—

శ్లో॥ విద్ధేదనోపశమనాభిప్రంభకార్శ్యపారుష్యపాండుతాః।
రోమాంచవమిమందాగ్నిగుదకండూర్విమార్గతా॥ ॥౪౭॥

క్రిమిరోగమందు మలము ఊడలు ఊడక గాఢమగుట శూలమలబద్ధము కృశత్వము శరీరము గరగరలాడుట తెల్లపారుట (పాండించుట) రోమాంచము వాంతులు అగ్నిమాంద్యము గుదప్రదేశమునందురద యిట్టిలక్షణములుకలిగియుండును. ॥౪౭॥

—♦ క్రిమిభేదములు ♦—

శ్లో॥ తేషాంపురీషమూత్రాహారవ్యవహారప్రసూతాస్తే
స్థానసంస్థానవర్ణాకృతయోయూకాపిపీలికాః
కఫశోణితవిట్పూతిమూత్రద్విధాతవే
రజ్ఞాంకురాణుపృథుచిత్రవర్ణాం॥ ॥౪౮॥

పురీషమూత్రాహారవ్యవహారములనుండి పుట్టినవి తిలపరిమాణ ముకలిగి నలుపు తెలుపురంగులుకలిగి పేలుఈనియు యీర్కుఈనియు కఫము రక్తము నుండి మూత్రమువీటియందుపుట్టినవి ప్రారంభకాలమున మొలకలుతెలు చిన్నవిగాను పెద్దవిగాను ఆనేకరంగులుకలిగియుండును పూర్వోక్తపరికారము యీక్రిములు రెండువిధములైయున్నవి. ॥౪౮॥

—♦ సన్నిపాతసంప్రాప్తి ♦—

శ్లో॥ అపథ్యదోషాజ్జ్వరితస్య జాతు
దోషాణిదోషేషు రభిసన్నిపాతాః।
దోషేషుషట్సుపరిమాణమూహ్యం
కాలాన్తరైర్నైవయదాకదాచిత్॥ ॥౪౯॥

జ్వరితునికి అపథ్యదోషములవలన ఒకానొకప్పుడు దోషములుపుట్టి వాటిచే సన్నిపాతజ్వరములు సంభవించును. దోషనిదానములకు సామాన్యముగా పదిహేను రోజులు పరిమాణము అయివున్నది అయినను ఒకానొకప్పుడు యీ పరిమాణము సరిపడకపోవచ్చును ॥౪౯॥

—♦ సర్వసన్నిపాతసామాన్యలక్షణం ♦—

శ్లో॥ రాత్రౌ జాగరణం దివా చ కృశతా మూర్ఛాఽతిదాహో మరు
ద్భ్రాన్యం స్వేదమతిప్రలాప మరతి ర్మాద్యం చ హృత్పీడనం
శ్వాసశ్వాసవివర్ణశైత్యతపన శ్లేష్మోత్థమాంగవ్యథా
జిహ్వాదగ్ధకృశత్వ మంగపులకా మే కన్నిపాతజ్వరే॥ ॥౫౦॥

రాత్రియందు నిద్రపట్టక పోవుట పగలు ఒళ్ళకిముగానుండుట మూర్ఛ విదాహము వాతము వృద్ధిచెందుట చలి నవ్వుట. చమటపట్టుట ఎక్కువగా మాట లాడుట సుఖము లేకుండుట మాంద్యము రొమ్ములో మచ్చట దగ్గు అయాసము రూపు మారురూపుపడుట దేహము చల్లగానుండుట జ్వరము గొంతుగనిండ్లేష్మము శీతో దన శాలుక పీడచక్కట్టుట యీలక్షణములు సామాన్యముగా అన్ని సన్నిపాత ములలోను కలిగియుండును. ॥౫౦॥

సన్నిపాతభేదములు

శ్లో॥ హృద్దాహాచిత్తభ్రమకంరకుబ్జ
ప్రలాపరక్తోష్ఠకభుగ్ననేత్రాః।
శీతాంగతంద్రాంతకసన్నికాభి
న్యాసాః పరం కర్ణికజిహ్వకాఖ్యాః। ॥౫౧॥

(1) హృద్దాహసన్నిపాతము, (2) చిత్తభ్రమసన్నిపాతము (3) కంరకుబ్జస న్నిపాతము (4) ప్రలాపసన్నిపాతము (5) రక్తోష్ఠకసన్నిపాతము (6) భుగ్ననేత్ర సన్నిపాతము (7) శీతాంగసన్నిపాతము (8) తాంద్రికసన్నిపాతము (9) అంతక సన్నిపాతము (10) సంధికసన్నిపాతము (11) అభిన్యాససన్నిపాతము (12) కర్ణిక సన్నిపాతము (13) జిహ్వకసన్నిపాతము అని సన్నిపాతములు 13 విధములు.

హృద్దాహసన్నిపాతమున.— ఆధికముగా మాటలాడుట, తాపము, మోహ ము, గొంతునొప్పి, మనస్థిమితము లేకుండుట, విదాహము, పెదవు లెండుట, దగ్గు, మాంద్యము, వణుకు, కలవాట్లు, కంఠము, ఉలాటము, వీటియందు చమటయును.

చిత్తభ్రమసన్నిపాతమున — శరీరము తాయ పట్టు కుని వట్లుండుట, వాత పిత్తములు ప్రకోపమును చెందుట, స్థిమితము లేకుండుట, స్మృతితప్పుట, కనుబొ మ్మలు ముడుచుకొనుట, పాడుట, ఉడుట, కిలకిల తలును,

కంఠకుబ్జసన్నిపాతమున — విదాహము, తల త్రిరుగుట, (తలవిసుగు) మెళ కువియ్యబడుట, విస్తారముగా మాటలాడుట, తెప్పు, మూర్ఛ, అవయవములు పట్టు లేకుండుట, వణుకు, వాంతి, ఎక్కిళ్ళు, గద్గదస్వరముతో మాట్లాడుట, శిరోవే దనయున్ను,

శ్లేష్మజ్వరమును పాతమున:- శ్లేష్మము, అతిసంభాషణ, తాపము, వాతశ్లేష్మ ప్రకోపము. ఎక్కిళ్ళు జ్వరమును

రక్తోష్ణమును పాతమున — వాలుక, పెదవులుపగిలి రక్తము కారుట దగ్గు, వణుకు, తలతిరుగుట, వాలుకనలుపెక్కిళ్ళు మొదలగునవియును,

భుగ్నజత్రుమును పాతమున — కన్నులు ఊడిపడిపోవునట్లుండుట, నీళ్ళు కారుట, చూపు కనబడకుండుట, అతిభాషణము, వణుకు, భ్రమయు,

శీతాంగమును పాతమున — దేహము చల్లగానుండుట, దగ్గు, అయాసము, ఎక్కిళ్ళు, ఏకీలును పట్టులేకుండుట, వాంతి, తాపము, మూర్ఛ, విగోచనము, వణుకుటయును,

అంతకమును పాతమున — దాహము, మోహము, తిలవర్ణము, కలవరింతలు, వాంతి, ఎక్కిళ్ళు, జ్వరమును,

సంధికమును పాతమున — శరీరము ముట్టాప్రకృతిగానేయుండుట, కూల శరీరము వాచుట, వాతము, బొబ్బ, దగ్గు, సోషుడితనము, తాపమును,

అభిన్యాసమును పాతమున — త్రిదోషములును ప్రకోపించియుండుటఁ జ్వరము అయాసము, ముఖము జిడ్డుగానుండుట, అమితమైననిద్ర, కాంతిహీనత, తాపము, నిస్సత్తువ, దాహము, వగుటయు,

కర్ణికమును పాతమున — అతిభాషణము, వాలుక బీటలుత్రియుట, ఎక్కిళ్లు దగ్గు వణుకు, చెవికొనలయందువాపు, తాపమును,

జిహ్వకమును పాతమున — నిట్టూర్పు తిందరగాడుమిట, తాపము, దగ్గు వాలుకకినమై మండ్లుకలిగియుండుట, మాటలుడిగిపోవుట, చెముడు, శూలస్యము, ఇట్టిలక్షణములు కలిగియుండును. ॥౪౧॥

కర్ణికలక్షణం

శ్లో॥ జ్వరస్య పూర్వం జఠరమధ్యకాలే
జ్వరాంతిమేవా శ్రుతినూలశోథః।
కర్ణికా దసాధ్యాఃక్షుతు కష్టసాధ్య
స్సుఖేన సాధ్యో ముసిభిః ప్రదిష్టః॥

సన్నిపాతసంబంధమైనజ్వరములలో చెవులకింది వాపుకలుగును ఇది కొంతమందికి ఒకచెవికిందనుమాత్రమేకలుగును కొంతమందికిరెండుచెవులకిందనుకలుగును దీనివలన కొందమంది జీవించకపోవుటగూడకలదు. యీవాపు జ్వరమువచ్చు మొదటనేతొన్నయెడల అసాధ్యమనియు, మధ్యనలిగినయెడల కష్టసాధ్యమనియు, అంతరున కలిగినయెడల సులభసాధ్యమనియు, తెలుసుకొనవలెను. ॥౪౨॥

సన్నిపాతదినపరిమాణం

శ్లో॥ నఖాధ్వరే సన్నిమనూధిగష్టా
పఙ్క్తిం చ తత్త్వం చ దిగబ్ధిపఙ్క్తౌ।
మాసత్రయం షోడశవాసరాణి
యదా కదాచి న్ముని తాంద్రికే స్యాత్॥ ॥౫3॥

హృద్దాహసన్నిపాతమునకు (20) చిత్తభ్రమసన్నిపాతమునకు, (21) కంఠకుబ్జసన్నిపాతమునకు, (13) పరిలాపసన్నిపాతమునకు, (14) రక్తోష్ఠసన్నిపాతమునకు, 10 భుగ్నజిహ్వసన్నిపాతమునకు, (8) శీతాంగసన్నిపాతమునకు, (15) తాంద్రిక సన్నిపాతమునకు,(25) అంతకసన్నిపాతమునకు,(10) సంధికసన్నిపాతమునకు(7)అభిన్యాససన్నిపాతమునకు, (15) కర్ణికసన్నిపాతమునకు,(90) జిహ్వాకసన్నిపాతమునకు,(16) తాంద్రికసన్నిపాత మునకు ఒక్కొక్కటి కల్పము, (7)పరిమాణనిశ్చయములుఅయివున్నవి,

సాధ్యసన్నిపాతనామములు.

శ్లో॥ స్యుస్తాంద్రిక సన్నికర్ణికే చ
పరిలాపచిత్తభ్రమజిహ్వకాఖ్యాః
షట్సన్నికావాతకఫ పరిధానా
స్సాధ్యా స్యు రేతా స్సుచికిత్సకస్య॥ ॥౫౪॥

ఇదివఱలో చెప్పబడిన పదమూడు సన్నిపాతములలోను, (1) తాంద్రికసన్నిపాతము (2) సంధికసన్నిపాతము (3) కర్ణికసన్నిపాతము (4) పరిలాపసన్నిపాతము (5)చిత్తభ్రమసన్నిపాతము (6) జిహ్వాకసన్నిపాతము అను ఆరున్ను శ్లేష్మవాతపరిధానములు యివి చికిత్సకుసాధ్యములు ॥౫౪॥

అసాధ్యసన్నిపాతములు.

శ్లో॥ హృద్దాహరక్తోష్ఠకకంఠకుబ్జా
భిన్నాసశీతాంతకభుగ్ననేత్రాః
పిత్తాధికాదాహవిరేకయుక్తా
స్సన్నైవైద్యస్య పి భవనం త్యసాధ్యాః॥ ॥౫౫॥

(1) హృద్దాహసన్నిపాతము (2) రక్తోష్ఠకసన్నిపాతము (3) కంఠకుబ్జసన్నిపాతము (4) అభిన్యాససన్నిపాతము (5) శీతాంగసన్నిపాతము (6) అంతకసన్నిపాతము

పాతము (7) భుగ్న శ్లేష్మసన్నిపాతము. అనుపశయమును పిత్తప్రధానములు యివిచికిత్స కుసాధ్యములు కావు. ॥౫౪॥

హృద్రోగసంప్రాప్తి

శ్లో॥ అత్యుష్ణగుర్వ్లమకషాయతిక్త
శీతాభిఘాతాఽధ్యయనపరిసంగైః
స్త్రీసంగమాద్వేగనిరోధనేన
హృదామయాః పంచవిధాఃపరిద్రిష్టాః॥ ॥౫౫॥

మిక్కిలి వేడిచెయ్యునట్టియు, అజీర్ణమునైనట్టియు, పులుపు, కారము, చేదుకలిగిన పదార్థములను, పరిశ్రమ, అభిఘాతము, మితిమీరినగువుట, బిగ్గరగామాట్లాడుట, సంభోగము, మలమూత్రనిరోధనము వీటిచేహృద్రోగము లనింపబడును,యీహృద్రోగములుఅయిదువిధములు ॥౫౬॥

హృద్రోగలక్షణము

శ్లో॥ వాతే హృది స్పోటనకుడనాని
పిత్తే తృడుష్మాఽస్యవిశోషధూమాః
కఫేఽగ్నిమాంద్యారుచిహృద్గురుత్వం
స్యాత్సన్నిపాతక్రిమిసర్వలింగం॥ ॥౫౭॥

వాతసంబంధమైన హృద్రోగమందు — హృదయమునందు అంపగుచ్చుతోకోసినట్లుబాధ, గుండెలుబిగుటయు,

పిత్తసంబంధమైన హృద్రోగమున — దాహము, శరీరమునకువేడిమి, నోరిగసట, నోటితుక లోపొగవచ్చినట్లుండుటయును

కఫసంబంధమైనహృద్రోగమందు — అగ్నిమాంద్యము, అరుచి, గుండెలలోబరువును,

సన్నిపాతదోషము వల్లనున్ను క్రిమివల్లనున్ను సంబంధించిన హృద్రోగములయందు వాతాదులకు పేరుపేరుగాచెప్పబడిన లక్షణములును కలిగియుండును, హృద్రోగము గుల్మరోగముతరి హృదయమందుపుట్టును. ॥౫౭॥

అనుదోషప్రాప్తి

శ్లో॥ యద్యే వాపక్వం దోషాణాం మలానాం చ రసాదిషు।
త మేవాఽమస్య సంప్రాప్తం విజానీయా త్సబాధిషక్॥ ॥౫౮॥

రస, రక్త, మాంస, మేధో౽స్థి, మజ్జా, శుక్రములను, సప్తధాతువులను ఆశ్రయించియున్న వాతాదిదోషములున్ను, మలములున్ను, యెప్పుడు పక్వములు గానో, అదియేమదోషసంపాప్తి అని సర్వరోగములయందు తెలియబడెను ౫౯॥

ఆమదోషలక్షణం.

శ్లో॥ ఆలస్యతంద్రాహృదయావిశుద్ధి
ర్దోషా౽పరిపక్వాన్నరసామలభావైః
గురూదరత్వా౽రుచిసుప్తతా౽భి
రామాన్వితం వ్యాధి ముదాహరంతి॥ ॥౫౯॥

అలస్యము, బద్ధ మ, ఆహారము మీరిన గర్వము గానుండుట, ప్రతికూలమున విశేషచలనములు, హృదో ష్మకుంఠత, మూ లో ద్గ్రహణముల్ని, కడుపుబరువు, అరుచి, నిద్ర) యివిలిమ (ఆదర్శ) రోగలక్షణము ॥౫౯॥

శూలరోగసంపాప్తి

శ్లో॥ ఆరోహణా౽వరణే మార్దవ్య
ర్యవ్యన్నరూక్షోదకపానసంగైః
క్షోణోష్మగాహో౽గ్నిహరాస్యవైక్ల్యై
స్త్రిదోషశూలాని జఠరప్రభేదం॥ ॥౬౦॥

గుర్వాహారములైనవాటిపై సవారిచేయుట తిక్తకషుంచిన ఆయాసపడుట పరిశ్రమచేయుట మొదలైనపి రిగినపదార్థములు తినుట మరికినీరుత్రాగుట, సంభోగము తొప్పుతినుట, మిక్కిలి కోడిగానున్నవీరుత్రాగుట, కోపము, వస్తుట, వృత్యము చేయుట. వీటివలన శూలరోగము జనించును యీశూలరోగము వాత, పిత్త, శ్లేష్మ శ్లేష్మపిత్త, శ్లేష్మవాత, త్రిదోషవైక్ల్య, సన్నిపాత, ఆమ, భేదములచే ఎనిమిదివిధంబులై యుండును. ॥౬౧॥

శూలరోగ సామాన్యలక్షణం

శ్లో॥ శంఖుస్ఫోటనవత్తస్య యస్మా త్తీవ్రాతివేదనా।
శూలాసక్తస్య భవతి తస్మా చ్ఛూలేతి కథ్యతే॥ ॥౬౨॥

ఇవపోకుదిగగొట్టినట్లు తీవ్రమైనబాధకలిగియు డుటవలన, ఇది శూలవ్యాధి అని చెప్పబడుచున్నది. ॥౬౨॥

(1) మూత్రకృచ్ఛ్ర, (2) మూత్రాఘాత,
(3) మూత్రాశ్మరీరోగసంప్రాప్తి

శ్లో॥ పృథఙ్మిలా సై్సస్త్రయః కుపితా నిదానై
స్సర్వేఽథవా కోప ముపేత్య వస్తౌ।
మూత్రస్య మార్గం పరిపీడయంతి
యదా తదా మూత్రయతీహకృచ్ఛ్రాత్॥ ॥౬-౨॥

వాత, పిత్త, శ్లేష్మములు, ప్రత్యేక ఏకత్యేకముగానిని, అన్నియుకలిసియుగాని, పరికోపమునుపొంది వస్తియందు (పాత్తిరడు ప్రయుందు) చేరి మూత్రమునడ్డగించును. ఇట్టిసమయమున మిక్కిలికష్టముచే మూత్రము బయలుపెడలును. ॥౬-౨॥

శ్లో॥ దుశ్చాఽధ్వలంఘనాయాసై రభిఘాతా త్ప్రపీడనాత్॥
స్వస్థానా ద్వర్తి రుద్భృత్తస్థూల స్థిమతి గర్భవత్ ॥౬-౩॥

తొందరగాతోలివడచినను, కాలబలుమొదలైనవాటిని దాటినను, శక్తికితగని ఆయాసపడినను, వస్తిపరిదేశమునందళ్ళిఘాతము (దెబ్బ) కలిగినను, వస్తిప్రదేశమును (పాత్తిరడుపును) పిసికినను, మూత్రపిండము స్వస్థానమునుండి కదలి గర్భమనలె స్థూలముగాపెరుగును.

మూత్రకృచ్ఛ్రమునకును, మూత్రాఘాతమునకును, స్వల్పమైన తారతమ్యము కలిగియుండును. మూత్రకృచ్ఛ్రమున మూత్రబంధము స్వల్పము, బాధలు అధికముగాను, కలిగియుండును. మూత్రాఘాతమున బాధలు స్వల్పను, మూత్రబంధము అధికముగాను కలిగియుండును. వలమూత్రాదులుదొక్కకీడమును అడ్డుపడుటచే వాత, పిత్త, కఫములు, పరికోపమునుజెంది మూత్రాఘాతము కలుగుచున్నది మూత్రాశ్మరియందు శ్లేష్మము ముఖ్యముగా కారణమగును త్రిదోషములలో వాతము పరికోపించి వస్తియందుండు మూత్రపిండమునందుచేరి వస్తిద్వారమునడ్డగించి శుక్రముతోకూడినమూత్రమును కాని, ప్రకృతరూపమైన పిత్తముతోకూడిన మూత్రమును కాని, కఫముతోకూడిన మూత్రమునుగాని, కేవల మూత్రమునుగాని, బోషింపజేయును. అట్లు బోషింపబడినమూత్రమునందు గోళ్ళ యొక్కపిత్తమున గోరోచనము కలిగినవలె రాతిరంటి గడ్డలయలదేరును. ఇదే మూత్రాస్మరీఅనబడును

(1) వాతజము, (2) పిత్తజము, (3) శ్లేష్మజము, (4) సన్నిపాతజము, (5) శుక్లజము, (6) పురీషజము, (7) అశ్మరీజము, (8) క్షుద్రజము, అని మూత్రకృచ్ఛ్రము లెనిమిదివిధములు.

(1) మూత్రకృచ్ఛ్ర, (2) మూత్రోత్సంగము, (3) మూత్రజము (4)మూత్ర

నాదము (5) మూత్రశుక్రము (6) మూత్రధర (7) మూత్రాతీతము (8) మూత్రక్షయము (9) అష్ఠీల (10) విడ్విఘాతము (11) ఉష్ణవాతము (12) బస్తికుండలి (13) వాతబస్తి (14) వాతకుండలి అని మూత్రాఘాతము పద్ధానుసువిధములు (1) వాతజము (2) పిత్తజము (3) శ్లేష్మజము (4) శ్లేష్మపైత్యజము (5) శ్లేష్మవాతజము (6) పిత్తపైత్యజము (7) కర్కరీశ్మరి (8) బాలాశ్మరి (9) శుక్రాశ్మరి ఆదిమూత్రాశ్మరి తొమ్మిదివిధములు కాయినప్పటికిన్ని యీమూడువిధములైన మూత్రవ్యాధులు మూత్రమునకే సంబంధించిన బడుటచేతను పోల్చ శక్యము కానిబడుటచేతను విశేషించిప్రత్యేక లక్షణములతో వివరించి వ్రాయలేదు. ॥౬-3॥

శోఫరోగసంప్రాప్తి

శ్లో॥ మద్ధ్యామయాఽభోజనకర్శనాద్వై కృశాః
క్రూరాఽమ్లతీక్ష్ణోష్ణగురూపసేవాత్।
దధ్యాఽమమృచ్ఛాకవిరోధిదుష్ట
గరోపసృష్టాన్నినిషేవణేన॥ ॥౬-౪॥

మనవిరేచనాధులచే శరీరమును ఎక్కువగాశోధించినను, శోకముచేతను ఉపవాసాదుల నధికముగాచేయుటచేతను, శరీరబలము కృశించిపోవుటచేతను ఉప్పు పులుసు, తీక్ష్ణములైనవి (బలస్యముగా అరుగునవి) వేడిచేయునవి, అగుపదార్థములను మితిమీరి భుజించుటచేతను, పెరుగు, చిచ్చిడి, (పక్వములుకానివి) మట్టి, ఆకుకూరలు పరస్పరవిరుద్ధములను, (క్షీరదధ్యాదులు) పచాగ్గములు, దుష్టజంతుబులయొక్కయు విషముయొక్కయు, స్పర్శకలిగినపదార్థములు వీటని సేవించుటచే శోఫ, (వాపు) రోగము జనించును. ॥౬-౪॥

శోఫరోగసామాన్యలక్షణం

శ్లో॥ సగౌరవం స్యా దనవస్థితిత్వం
సోత్సేధమూష్మాఽధసిరా తనుత్వం।
స లోమహర్ష శ్చ వివర్ణ తాపి
సామాన్యలింగం శ్వయథోఃప్రణీతం॥ ॥౬-౫॥

వాపు నిలకడగా ఒకచోటనేఉండక వాచుచుండుట, వేడికల్గుట, సిరలు సన్నగిలియుండుట పెంటుగ్రికలు గడిపొడుచుకొనియుండుట, వాపుకలిగోటున దేవకాంతి మారియుండుట, ఇవి శోఫరోగమునకు సామాన్యలక్షణములు. ॥౬-౫॥

—♦ శోఫరోగభేదములు. ♦—

శ్లో॥ త్రిదోషై శ్చ ద్వయై స్సర్వై ర్గభిభూతా ద్విషా త్తథా।
శోథం న వాత్మకం విద్యా త్సాధ్యం స్వజ్ఞాం స సంశ్రితం॥

వాత, పిత్త, కఫరూపమైన ఒక్కొక్కదోషముచేతను, రెండేసిదోషముల సంసర్గముచేతను, అన్నిదోషముల సమిష్టిచేతను, అభిభూతముచేతను, విషముచేతను శోఫరోగము జనించును యీశోథరోగము సైన ప్రకరించినకారణము తొమ్మిదివిధములు. మరియు, సామాన్యముగా, శోఫకు త్వక్కును, మాంసమును, స్థానములు

వాతజశోఫయందు — వాపు ఒక్కొక్కచోటనే నిలకడగానుండక వాపు గల పరిదేశమందు చర్మము రంగుమారి కలసనై ప్పుచ్చి తెలియక రోమములనిగడ్చి నొప్పితో కూడియుండును ఒక్కొక్కప్పుడు దానంతట ఆరిపోయి తిగ్గుచుండును. తెలిత్రోసినయడల గుంటపడి మరల కిమ్మనకుండా పూడిపోవును.

పిత్తజశోఫయందు — వాపుగలప్రదేశము మెత్తదనముకలిగి రంగుమారి చమటకలిగియుండును. మరియు జ్వరము, దాహము, నిద్రమిగులేకుండుట మలబంధము వాపుగలప్రదేశమునొప్పి, మంట, ఒక్కొక్కప్పుడు కూడా కలిగియుండును.

శ్లేష్మజశోఫయందు — వాపుగలప్రదేశమున బరువు, కాఠిన్యము, తెలుపురంగు కలిగియుండును మరియు, దేనిడుదను ఇష్టములేకుండుట, (అరుచి) నోట నీళ్ళుకారుట, నిద్రలేమి, వాంతి, అగ్నిమాంద్యము, ఇట్టిలక్షణములు కలిగియుండును

ద్వంద్వజన్యపాతశోఫలయందు — పూర్వోక్తలక్షణములు మిశ్రమములై యుండును

అభిఘాతజశోఫయందు — కర్రలచ్చలు, శస్త్రఘాతము తడిగాలి, సమువర్షగాలి, జీడిగింజలరసము లేక బొగ, దూలకుండనూరు, ఇవి అగంతుకకారణములుగాన వీటివలనకలుగు శోఫ అగంతుకశోఫ, వాపుగలప్రదేశమునందు ఎరుపు, వేడికలిగియుండుట, పిత్తజశోఫలక్షణములను కలిగియుండుట, వాపు ఒకచోటనే ఉండకపోవుట, యిట్టిలక్షణములు కలిగియుండును. అభిఘాతశోఫఅన్నను, అగంతుకశోఫఅన్నను, ఒకటేఅని తెలియవలెను.

విషజశోఫయందు — వాపుగలప్రదేశమందు మెత్తగాను, చంచలముగాను, వ్రేలాడుచునుండి మగటయు, నొప్పియు, గలిగియుండును విషజశోఫఅనగా విషముగలజంతువులు దేహమునపాకుట, విషజంతువులతాలూకు మలమూత్రములు దేహమునకతగులుట, విషజంతువులయొక్క పళ్ళు, దంతములు, గోళ్ళు, వీటిచే ఆభిఘాతముకలుగుట, విషజంతువుల మలమూత్ర శుక్రములతోకలసిన వస్త్రాదులను ధరించుట, విషస్పృష్టసమీపమున సంచరించుట, విషలాంఛితమైన గాలినిపీల్చుట, విషయుక్తమైన దవ్యమును తరిగిమున భుజించుట మొదలైనవాటివలన కలుగునది అని తెలియవలయును. ॥౬-౬॥

శ్లో॥ యస్తు పాదాభినిర్వృత్త శ్శోథ స్సర్వాంగగో భవేత్।
పురుషం హంతి నారీంచ ముఖజో గుహ్యజో ద్వయం॥ ॥౬౭॥

క్రిందినుంచి మీదుగావ్యాపించువాపు పురుషులను, పైనుండి క్రిందుగా వ్యాపించువాపు స్త్రీలను, గుహ్యస్థలమున వ్యాపించినవాపు స్త్రీపురుషులను చంపును.

శ్లో॥ శ్వాసః పిపాసా దౌర్బల్యం జ్వర శ్చర్ది రరోచకః।
హిక్కాతిసారకాసాశ్చ శోథినం తూపయం త్యమీ॥ ॥౬౮॥

శ్వాస, దాహము, నీరసము, జ్వరము వాంతి, అరోచకము, ఎక్కిళ్ళు, అతిసారము, దగ్గు, యీలక్షణములుగల శోథరోగము రోగులను హింసించును. ॥౬౮॥

—♦ హిక్కారోగసంప్రాప్తి ♦—

శ్లో॥ శాలూక పిష్టాన్న విదాహి తైల
పిణ్యాకదధ్యాది నిషేవణేన।
సోత్తస్సు సంజ్ఞావహనేషు వాయుః
ప్రకుప్య హిక్కాం జనయే త్ప్రకామం॥ ॥౬౯॥

కందమూలములు, పిండితంటలు, విదాహమునుకలిగియుపదార్థములు, నువ్వులనూనె, తెలకపిండి, పెరుగుమొదలైన పదార్థములను సేవించుటచే వాతము ప్రకోపించి సంజ్ఞావహస్రోతస్సులయందు వ్యాపించి హిక్కను పుట్టించును. ॥౬౯॥

—♦ హిక్కాభేదములు ♦—

శ్లో॥ క్షుద్రాన్నగంభీరమహాయమాఖ్యై
ర్హిక్కాభయః పంచవిధః ప్రణీతః॥ ॥౭౦॥

క్షుద్రహిక్క, అన్నజహిక్క, గంభీరహిక్క, మహాహిక్క, యమళహిక్క అని హిక్కారోగము అయిదువిధములు,

క్షుద్రజహిక్క:— గాఢతుకయందుపుట్ట చాలా కాలము రోగమునుహింసించి అయాసపడినప్పుడు అధికమై ఉపద్రవమును సేవించిపిమ్మట ఉపశమించును.

అన్నజహిక్క:— అనిశిభోజనములవల్ల జనించును ఉదరస్థానమునే ఉపశమించును.

గంభీరహిక్క:— బొడ్డుదగ్గరనుండి మిక్కిలివేగముతో తీవ్రమైన ధ్వనిగలిగి బయలుదేరును. ఇది ఒకానొకప్పుడు పక్వాశయమునుండికూడా బయలు

దేహము. దీనియందు శ్రమము, పరిజ్ఞానాశము, దౌర్బల్యము, ఊర్ధ్వాపాతశోధము కలిగియుండును.

మహాహిక్క:— తీవ్రమైన వేగముకలిగి ప్రణాలమైనశబ్దముతో బయలుపడులక్షణము మరియు, కనుబొమ్మలు పడలుట, కణతలు స్తంభించుట, కన్నులలోనబడి నీరు కారుట, కలిగియుండును. ఇది ఒక్కొక్కటిగాగాని రెండేసిగాని, మూడేసిగాని, అనేక రకములుగాని, రాత్రచ్చును యమళహిక్కకంటె యిది మిక్కిలి భయంకరమైనది.

యమళహిక్క:— (క్షుద్రహిక్క) రెండేసిచొప్పున బయలుదేరి చాలా కాలముకరకు ఉండును. ఆహారము జీర్ణమగుసమయమున పుట్టిన యమళహిక్కకే క్షుద్రహిక్కయందురు. ॥౩౦॥

♦ అజీర్ణరోగసంప్రాప్తి ♦

శ్లో॥ ఈర్ష్యాభయాలభ్యమనోరథేన
క్రోధేన రుద్ధైన్యనిపీడితేన।
విద్వేషయుక్తేన చ సేవ్యమాణం
మన్నం న సమ్యక్పరిపాక మేతి॥ ॥౩౧॥

ఇతరుల ఐశ్వర్యమును సహింపలేకపోవుట, భయపడుట, పొందతగ్గదిమరి కానిదానియందు కోరికకలుగుట, కోపము, రోగము, దరిద్రము, శోకజీవత్వము, ద్వేషము, వీటితో భుజించినఆహారము జీర్ణముకాదు. అన్నమూంద్య, ఆలసక, విసూచి, ఛర్ది, ఆరోచకములు, అజీర్ణభేదములు ॥౩౧॥

శ్లో॥ అనాత్మవంతః వశువ దృజంతే యేఽపిమానాతః।
రోగానికస్య తే మూలం అజీర్ణం పాపుర్మవంతి తే॥ ॥౩౨॥

ఏమానవులు తమదేహస్థితినిన్ను, అన్నఔషధమునున్ను, తెలుసుకొనక పశు ప్రాయులలె మితిమీరి భుజించెదరో అట్టివారు రోగసమూహమునకు కారణమైన అజీర్ణ రోగమునకు గురియగుచున్నారు. ॥౩౨॥

♦ జఠరాగ్నిభేదములు ♦

శ్లో॥ మంద స్తీక్ష్ణోఽథ విషమ స్సమశ్చేతి చతుర్విధః।
కఫపిత్తాఽనిలాధిక్యా త్తత్సామ్యా జ్జాఠరోఽనలః॥ ॥౩౩॥

జఠరాగ్ని మందమైనఔషధమును జీర్ణముచేయును. ఈజఠరాగ్ని మందము తీక్ష్ణము, విషమము, సమము, అని నాలుగువిధములు. ఎట్లన శరీరమందుండు వాత,

పిత్త, కఫములలో శ్లేష్మము స్వప్రమాణముకంటే అధికముగానున్నయడల జాయాగ్ని (దేహమందుండుజఠరాగ్ని) మందగించును. గాన ఇది మందాగ్నియగును పిత్తము అధికముగానున్నయడల (పిత్తము అగ్నేయమగుటచే) జాయాగ్ని మరింత వృద్ధియగును గాన ఇది తీక్ష్ణాగ్నియగును. వాతము అధికముగానున్నయడల అవాతముచే జఠరాగ్ని (జాయాగ్ని) విషమగతిని పొందును. గాన ఇది విషమాగ్నియగును. వాత పిత్త, కఫములు మూడున్ను వృద్ధిక్షయములులేక స్వపరిమాణమునందుండి ఉన్నయడల జఠరాగ్ని సమానస్థితియందుండును. గాన ఇది సమాగ్నియగును. ॥23॥

అజీర్ణభేదములు.

శ్లో॥ ఆమం విదగ్ధ విష్టబ్ధం కఫాగ్న్యనిలసంభవం।
అజీర్ణం కేచి దిచ్ఛంతి చతుర్థం రసశేషతః॥ ॥24॥

కఫప్రకోపముచే జఠరాగ్నిని మందగింపచేసి ఆహారమును జీర్ణముకానీయక, యుండునది ఆమాజీర్ణమనియు, పిత్తప్రకోపముచే, జఠరాగ్నిని ప్రజ్వలింపజేసి ఆహారమును జీర్ణముకానీయక యుండునది విదగ్ధాజీర్ణమనియు, వాతప్రకోపముచే జఠరాగ్నిని విషమముగచేసి మలబంధమును కలుగజేయునది విష్టబ్ధాజీర్ణమనియు, భుజింపబడిన అన్నమయొక్క సారమగు రసమును జీర్ణముకానీయకుండునది రసశేషాజీర్ణమనియు తెలియవలెను.

ఆమాజీర్ణమున — భుజింపబడిన అన్నాదికము రసధాతువుగామారక తియ్యటితేనెఱుపులు, శరీరము బరువు నోటిపెంటనీరు, చెక్కిళ్లువాపున్ను;

విదగ్ధాజీర్ణమున — చవట, మూర్ఛ, దప్పి, పైత్యాధిక్యము ఒడలుతిరుగుటయును,

విష్టబ్ధాజీర్ణమున — వాతసంబంధమైన వికారములు మలమూత్రనిరోధము శరీరమునుస్తంభించుట, మూర్ఛ, కడుపులోగుడగుడలాడుట, కడుపులోనొప్పియును

రసశేషాజీర్ణమున — అన్నద్వేషము, ఒడలుబరువు, గుండెలలోబరువును కలిగియుండును, అగ్నిమాంద్య, హర్ష, ఆహారోచకములు స్పష్టములు, కడుపుబ్బరముకలిగి దాహమునడంగక సహింపరానిబాధకలిగి తీవ్రమైన రోగములుగలది 'ఆలసక' అనియు, భుజింపబడిన ఆహారము జీర్ణముగాక రసాదిరూపమునుగాని, విశేషరూపమున గాని బలువెడలక అట్టె శయమందే నిలిచియుండునది 'విలంబిక' అనియు, నూదులతోగుచ్చినవిధమున దేహమంతయు బాధకలిగియున్న అజీర్ణము 'విషూచి' అనియు తెలియవలయును. ॥25॥

గుల్మరోగసంప్రాప్తి

శ్లో॥ దుష్ట్వా తౌ దదతోత్కర్షం మిథ్యాహారవిహారతః।
కుర్వంతి పంచధా గుల్మం కోష్ఠాంతర్గ్రంథిరూపిణమ్॥ ॥26॥

పరిపక్వానికి సరిపడని ఆహారవిహారాదులచే వాతపిత్తశ్లేష్మములు ప్రకోపించి కోష్ఠమునొక్క- లోపలిభాగమున గడ్డవలెనుండు గుల్మమును కలిగించును, ఇది త్రిదోషజములు, సన్నిపాతజము, రక్తజమునుఅనుభేదములచేఆయిదువిధములైయుండును

గుల్మరోగలక్షణములు.

శ్లో॥ అరుచిఃకృచ్ఛ్రవిణ్మూత్రతా వాతాంత్రవికూజనం।
అనాహాశ్చోర్ధ్వవాతత్వం సర్వగుల్మేషు లక్షయేత్॥ ॥౭౬॥

ఆరోచకము, మలమూత్రాల్ల పొసవాతము,అతికష్టముగాపెడలుట, పేగులరచుట. కడుపుబ్బరము, శ్వాసఒడముగాపెడలుట, ఇవిసామాన్యముగా సర్వవిధగుల్మములకు ముఖ్యలక్షణములు, ఆయి, ఉన్నవి యీగుల్మరోగము వెనుకచెప్పబడిన వాతపిత్త, కఫములచే వేరువేరుగాను సన్నిపాతముచేతను, రెండేసిదోషములచేతను సర్వసామాన్యముగా అందరికిని కలుగును స్త్రీలకుమాత్రము బుతురక్తము ప్రతినెలలోను యథాక్రమముగా పైలపెడలక గర్భసంధినిలిచియుండి గర్భాధిరూపమును ధరించును, ఇదియేరక్తగుల్మము, ఇది పురుషులకు కలుగుటకవకాశములేదు, యీరక్తగుల్మమున బుతురక్తముప్రతినూనమాదును పైలపెడలక గర్భసందు నిలచియున్నను పదిమాసములకు పిల్లలుగాని ప్రసవమైపట్టదు, గనపదిమాసములపైన ఆగాపదోండవమాసము మొదలుకొని గర్భలక్షణములతోకూడిన గుల్మమును గర్భము కాదని రూఢిగాతెలుసుకొని చికిత్సచేయుటలయును గర్భిణీకాలమున సంభవించు కుచాగ్రైవల్యము పాలుపడుట మొదలయినవి రక్తగుల్మరోగమునందుకూడా ఉండును ఆయితేగర్భము, కాళ్లుచేతులు, మొదలుగాగల భేదములచలనముతో ఆప్పుడప్పుడు బాధలేకకదలును, రక్తగుల్మమునొండా ఋతుమై ఆవయవభేదములేక కొలదిబాధతోగి కదలను, గర్భిణీకాలమున గర్భముదినదినాభివృద్ధినొందును, రక్తగుల్మరోగమున గుల్మముమాత్రమే వృద్ధినొందును, ఇట్టిపరస్పరభేదములను విచారించి గర్భమైనది, రక్తగుల్మమైనది తెలుసుకొనవలెను, ఒకానొకప్పుడు కాలనియమములేకయే గర్భధారణ చేయబడుచున్నది అట్టితరి రక్తగుల్మమును భ్రాంతినొందరు పూర్వోక్తలక్షణములన్నిటిని చక్కగా తెలిసికొని రక్తగుల్మమునకుచికిత్సచేయువలసియుండును॥ ॥౭౭॥

ఉదరరోగసంప్రాప్తి.

శ్లో॥ అతిసంచితదోషాణాం పాపంకర్మచికీర్షతాం।
ఉదరాణ్యుపజాయంతే మందాగ్నీనాం విశేషతః॥ ॥౭౭॥

మిక్కిలివృద్ధిపొందిన మూత్రపురీషాది దోషములన్ని వాతాదిదోషములన్ని కాయాగ్నిమందగింపచేసి దోషములను వృద్ధినొందించుటచే ఉదరవ్యాధి జనించును॥

ఉదరరోగలక్షణములు

శ్లో॥ అధ్మానదౌర్బల్యవిదాహతంద్రా
శోథాగ్నిమాంద్యకృశవేగరోధాః।
గతాసవశ్చక్తిరజఃక్షయేషు
భవంతి దోషేషు బలాధికేషు। ॥౭౮॥

పయిన చెప్పినప్రకారముదోషములుకృద్ధిపొంది నప్పుడు, కడుపుబ్బరము, బలహీనము, దాహము, (శూపము) మైకము, వాపు, అగ్నిమాంద్యము, శరీరము కృశించుట, మలమూత్రనిరోధము, కడుబలశక్తిలేకుండుట, అన్నివిధములైన ఉదరవ్యాధులయందు ఉండును. ॥౭౮॥

ఉదరరోగభేదములు

శ్లో॥ త్రిదోషై స్సన్నిపాతేన ప్లహబద్ధకృతోదకైః।
అష్టధా త్యుదరవ్యాధి ర్విజ్ఞేయస్సర్వవైద్యకైః ॥౭౯॥

వాత, పిత్త, కఫ భేదములచే ప్రత్యేక ప్రత్యేకముగాను, సన్నిపాతము చేతను ప్లీహకృద్ధిచేతను, ప్లవకృద్ధినొందుటచేతను, బద్ధగుదోదరము తృతోదరను జలోదరము, అను భేదములచేతను యెనిమిదివిధములు. అనితెలియ వలయును.

వాతోదరమున — కడుపు తోలుతిత్తివలెబిగిసి నల్లనిసరములతో నిండియుండుట, పూటులుగుచ్చినట్లు, కడుపులోను, ఇరుప్రక్కలయందును, బాధ, మిగాటు మోచేతులు, నాభి, వీటియందు వాపు, కీళ్లనొప్పి, శూలబంధమును,

పిత్తోదరమున — కడుపు పచ్చని, లేక ఎర్రనిరంగుగల నరములతో నిండియుండుట, జ్వరము, తాపము, మూర్ఛ, దాహము, భ్రమ, అతిసారము. నోరు చేదుగానుండుటయును,

శ్లేష్మోదరమున — కడుపునీటిచిడపవలె మొద్దుబారి తెల్లటనరములతో నిండియుండుట, దేహకార్శ్యము స్పర్శజ్ఞానము లేకుండుట, వాపు, గురుత్వము, నిద్ర, వాంతిరాబోవునట్లుండుట, అరుచి, అయాసము, దిగ్గు, శరీరము తెల్లబారుటయును,

సన్నిపాతోదరమున.— (దూష్యోదరమున) వాతాదులతమ తమరూపములుగా చెప్పి నలక్షణములుకలిగియుండుట, శీతకాల, వర్షాకాలములయందును, దుర్దినమయిన దును, (సూర్యోదర్శనము కాక, మేఘములతో ఆకాశము నిండియున్నదినమందును, ప్రకోపించుట, తాపము, మూర్ఛ, దేహకార్శ్యము, నోటతడిలేకుండుట, ఇట్టి లక్షణములుకలిగియుండును విషమమిశ్రితములైన అన్నపానాదుల సేవించుటచే రక్తము చెడి వానిచలన పుట్టుటచే దూష్యోదరమని చెప్పబడుచున్నది.

ప్లీహోదరమునకు:— శాపమును, ద్రవమునుపుట్టించుపదార్థములనుఅమితముగా సేవించుటచే రక్తశ్లేష్మములుపాడై ప్లీహముగాని, యకృత్తుగాని, వృద్ధినొందుటచే జనించును. యిది త్రిదోషలక్షణములు కలిగియుండును.

బద్ధగుదోదరము:— పెంట్రుకలుమొదలయినవికల ఆహారాదికము, జిగురుగల పదార్థములు వీటిని భుజించుటచే పేగులయందలిగంధ్రిములు మూసుకొనిపోయి మలములు సంచితములై హృదయమునకును, బొడ్డునకును, మధ్యభాగమున జనించును

క్షతోదరము:— పేగులయందు రంధ్రములుకలుగుటచే ఆట్టిరంధ్రిముల నుండి నీరు స్రవించి గుదస్థానమునుండి బయలుపెడలును యిట్టితరి పొత్తికడుపున ఉదరము జనించును. యిదియు త్రిదోషలక్షణములనే కలిగియుండును.

జలోదరము — పొటకరించిన (బుడగవలె ఆకారమునుధరించిన) కొడ్డుకదలినప్పుడు కడుపులో బొబుకు బొబుకుమనుశబ్దము, క్లోమస్థానమున (యకృత్ స్థానమున) జలాధిక్యముగలిగియుండుట, [ఛాయము, కడుపుమీద ఆనేకరకములైన నరములువ్యాపించియుండుట, యిట్టిలక్షణములుకలిగి త్రిదోషలక్షణముల ధరించియుండునని తెలియుతలయును. ॥౭౯॥

—♦ సాధ్యాసాధ్యోదరనిర్ణయము ♦—

శ్లో॥ సర్వేఽప్యసాధ్యా ఉదరామయాఃస్యుర్వి
పాయ స్వభావేన తథాఽపి జాతు।
బలాన్వితా న్యాభినవోత్థితం యు
త్పీయత్నసాధ్యం విజలం యుటా న్యాత్॥ ॥౮౦॥

యిదివరలో చేర్కొనబడిన సర్వవిధములయిన ఉదరవ్యాధులన్ను, స్వభావముగానే చికిత్సకు అశక్యములనిపైయుండును. అయినప్పటిన్ని బలాధ్యునకు నవీనముగా బయలుదేరి జలములేనియుడల ఒకానొకప్పుడు తగినచికిత్సచే సాధ్యమగుచున్నను. ॥౮౦॥

—♦ కాసరోగసంప్రాప్తి ♦—

శ్లో॥ రసస్య ధూమస్య నిరోధనేన
నుష్ణాన్నభుక్త్యాఽతిపరిశ్రమేణ।
విమార్గయానా దసితస్య వేగ
క్షుశావరోధేన చ కాసరోగః॥ ॥౮౧॥

శరీరమునగల అమరసము, శరీరాంతర్గతమైన వాతముచే పొగను నోటితో

గాని, ముక్కుతోగాని, ఊర్ధ్వముఖము గాంచిపబడుట, అరికట్టుట, విరుద్ధాన్నధక్ష్ణము, శక్తికిమించి ఆయాసపడుట, భుజించునప్పు డాపాదము యితరమార్గమున పోవుట, మలము, మూత్రము, రుమ్ము వీటినాపుకొనుట, వీటివలన కాసరోగము జనించును.

—♦ కాసరోగభేదములు ♦—

శ్లో॥ పంచకాసా స్సముద్భూతా వాతపి త్తశ్లేష్మక్షతక్షయైః।
క్షయాత్తేషాం పృథక్ తా స్సర్వే బలినశ్చోత్తరోత్తరం॥ ॥౮౩॥

వాతము, పిత్తము, శ్లేష్మము, క్షతము, క్షయ, వీటిచే కాసరోగము, (దగ్గు రోగము) జనించును. యిది ఒకదానికంటె ఒకటి ఉత్తరోత్తరముగా బలములు. వీటిని యుక్తకాలమందు చికిత్సచేయక ఊరుకున్నచో క్షయరోగమును (కాళ్వత ముగా) కలుగజేయును.

వాతకాసయందు — కంఠస్వరము హీనముగానుండుట, కణతలు, హృదయము, పిడుపు, తల, పిక్కలు, వీటియందునొప్పి, కృశత్వము, పొడిదగ్గును,

పిత్తకాసయందు — నోట తడిలేకుండుట, దాహము, శోరుచేదు, రొమ్ములో మంట, జ్వరము, పసరు, పాండుభగ్నము, దగ్గినప్పుడు పసరుతోకూడిన కఫమును

శ్లేష్మకాసయందు — నాలుకజీరురు, అరుచి, హృద్యము, తలనొప్పి, దేహమంటినుబిల. దగ్గినపుడు కఫమును.

క్షతకాసయందు — (అభిఘాతాదులచే హృదయమున పుండుకలిగిన కాసయును) ఊపిరిపీల్చినప్పుడు రక్తముతోకూడిన లేపడపెడలుట, రొమ్మునొప్పి, నూదులు గుచ్చినట్లుండుట, కిళ్ళనొప్పులు, జ్వరము, శ్వాస, దాహము, స్వరభేదము, గొంతుకలో పిల్లికూతలును,

క్షయకాసయందు — మూర్ఛ, జ్వరము, దేహమంతయునొప్పి, మంట, కృశత్వము, ఊపిరిపీల్చినప్పుడు రక్తముతోకలసిన చీమును, కలిగియుండును. వాత, పిత్త శ్లేష్మజములయిన మొదటి మూడువిధనులగు కాసలు నవీనజనులయినచో ఒకానొక ప్పుడు చికిత్సకు సాధ్యమునను, మిగిలినరెండును రోగిజీవించియున్నంతవరకు తక్కిన నుకూలములైన ఔషధాహార, విహారములచేగడుపుకొనవలసినవియునుఅయివున్నవి

—♦ మేహారోగసంప్రాప్తి ♦—

శ్లో॥ శ్లేష్మ చ్ముఖం స్వప్నసుఖం దధీని
గ్రామ్యోదకానూపరసాః పయాంసి।

నవాన్నపానం గుడపాకృతీని
పరిమేహహేతుః కఫకృత్సమస్తం॥ 103॥

పనిపాటలుచేయక ఎల్లప్పుడు కూర్చుండుట, నిద్రించుట మొదలగు, పెరుగు, గారెమండలను తరచుగా తినుట, జలపానంతోభోజనంచేయుట, నిమ్మ చింతపులుపుమాంసము, పాలు, కొత్తబియ్యము, కొత్తనీరు, బల్లమతోచేయబడిన పిండి వంటలు, (భక్ష్యములు,) స్నిగ్ధపిష్టాన్నములైన పదార్థములు వీటినిసేవించుటచే, మేహరోగము, పుట్టించును. ॥103॥

— మేహరోగభేదములు —

శ్లో॥ సుంజిపిష్టసికతాక్షార క్షీరసర్పిర్వసా మజ్జ శుక్ర
క్షౌద్రక్షారసాంద్రమధుహస్తిపహారిద్రా।
మజ్జాసురోదకక్షైద్రరక్తనీలతిలా
లాలేతి కాల్పిత్తిపిలజ్ఞాని పరిమేహాః॥ 104॥

(1) సుంజిపిష్టమేహమును, (2) సికతామేహము, (3) క్షారమేహము, (4) క్షీరమేహము, (5) సర్పిర్మేహము, (6) వసామేహము, (7) మజ్జమేహము, (8) శుక్లమేహము, (9) క్షౌద్రమేహము, (10) సాంద్రమేహము, (11) మధుమేహము, (12) హస్తిమేహము, (13) హారిద్రమేహము, (14) మజ్జామేహము, (15) సురోదకమేహము, (16) క్షైద్రమేహము, (17) రక్తమేహము (18) నీలమేహము, (19) తిలమేహము, (20) లాలామేహము, అను క్రమములచే మేహరోగము యిరువైవిధములు. వీటిలో (10) కఫజములు, (6) పిత్తజములు, (4) వాతజములు, అని తెలియగలెను. మూత్రము ఎక్కువగా పెడలుట, మూత్రకృచ్ఛ్రముండుట, యీరోగములలక్షణములను సామాన్యముగా అన్నిమేహరోగములయందును గుండును పరియు, తెలుపు, నలుపు పసుపు, ఎరుపు మిశ్రవర్ణము, వీటిలో ఏదోవర్ణంకూడా కలిగియుండును.

సుంజిపిష్టమేహమున — ఎర్రటిరంగు, దుర్గంధముగల మూత్రమును,
పిష్టమేహమున — పిండికలిపినీటివలె తెల్లనైనమూత్రమును,
సికతామేహమున — మూత్రమందు ఇసుక కలెను
శుక్లమేహమున — ఇంద్రియమతోకూడిన మూత్రము, వీర్యేంద్రియముతో సమానాకారముగల మూత్రమును,
క్షౌద్రమేహమున — తేనెవంటిమూత్రమును,
ఇక్షుమేహమున — చెరకురసముతో సమానస్నిగ్ధమగు మూత్రమును,
సాంద్రమేహమున — తొలిరోజుసాయంకాలమున పుట్టినపాత్రలో పట్టిన

యుడల మరుచటిఉదయమునకు చిక్కబడునట్టిమూత్రమును,

క్షౌద్రమేహమున:— కషాయ, మధు, గంధములుగల మూత్రమును,

హస్తిమేహమున:— గజమదముతో సమానవర్ణముకలిగి, కఠినపిత్తమైన మూత్రమును

వసామేహమున:— మాంసముకడిగిన నీటివంటిమూత్రమును,

హరిద్రామేహమున:— పచ్చనిరంగుకలిగి మంటతోగూడినమూత్రమును,

మజ్జామేహమున:— కొవ్వుకలసినమూత్రమును,

ఘృతమేహమున:— కిల్లువంటిమూత్రమును, మరియు, పిడచినమూత్రము పైన తేరి తేటగలెను, అడుగుభాగమున పుడ్డిగాను, ఉదకమేహమున, స్వచ్ఛమై, గంధశూన్యమైన మూత్రమును,

శనైర్మేహమున:— బొట్టుబొట్టుగాగాని, స్వల్పముగా గాని మెల్లగా గాని కడలునట్టిమూత్రమును,

రక్తమేహమున:— రక్తవర్ణముకలిగియుండి, దుర్గంధయుక్తముగాను, వేడిగా కడలునట్టిమూత్రమును,

శీతమేహమున:— మధు గంధయుక్తమై చల్లదనముకలిగి నిక్కిలిశీతముగా కడలునట్టిమూత్రమును,

లాలామేహమున:— చొల్లుకలె జిగురుకలిగి తీగెలంసాగెడు మూత్రమును,

కాలమేహమున:— బొగ్గునీళ్ళవంటి మూత్రమును,

నీలమేహమున:— ఆకాశరంగుగల మూత్రమును కలిగియుండును. పైని ఉదహరింపబడిన మేహరోగములు, యుక్తకాలమున చికిత్సింపబడనిచో కర్మము కర్మముగా మూత్రమునందు తీపిచేరి కొంతకాలమునకు మధుమేహముగా మారును. దీనినే ఆతివమూత్రమనియు, బహుమూత్రమనియు, చెప్పుదురు. శరీరమునగల తీపిచే మూత్రమున తీపిచేరిన పరిణతమేహమును, మధుమేహము అని చెప్పబడుచున్నది.॥౨౪॥

—♦ బహుమూత్రలక్షణములు ♦—

శ్లో॥ దుర్గంధస్వేదకార్శ్యశ్రుతిశయగసనాపాదనేత్రోపతాపా
శీతేచ్ఛాపాండువర్ణక్షుతధుశిథిలతాకంరతాల్వోష్ఠశోషః।
వక్షోఽసహ్యేఽతిదాహస్ఫుటతరపిటకాగాత్రతాపీతమూత్రం
మూత్రస్థామాక్షికాద్యాః ఖలు నను బహుమూత్రాఽమయే సంభవంతి॥ ॥౨౫॥

బహుమూత్రరోగమున శరీరమునందు దుర్గంధమును, చమట, కృశత్వము, చెవులు, అరిచేతులు, కాలుక, అరికాళ్ళు వేడిగాలులు వీచియున్నట్లు తాపము, చల్లటి

పదార్థమలయందభిలాష, శరీరము పాండించుట, దగ్గు, శరీరము పట్టులేకుండుట, కండరము, దవడలు, పెదవులు, ఇవి ఎండుట, నోరుఅసహ్యముగానుండుట, విదాహము, శరీరమునందు పిటకలుజనించుట, మూత్రము పచ్చగానుండుట, మూత్రమునందు యీగలు, చీమలు, మునుగుట, ఇట్టిలక్షణములుకలిగియుండును.

అతిసారరోగసంప్రాప్తి

దేహాప్రవృద్ధదోషరూపధాతు
ర్విధాయ మాంద్యం మలసంప్రయుక్తం।
అపానవిద్ధం సరతిప్రకాయం
జ్ఞేయం హ్యతీసార మిదం సుఘోరం॥ ౪౬॥

దేహమునందు మితిమీరి వృద్ధినొందిన దోషధాతువులు (రసము, జలము, మూత్రము, చమట, మేదస్సు, కఫము, పిత్తము, రక్తము, మొదలైనధాతువులు) జఠరాగ్నిని చల్లార్చి మలముతోకూడినకాక అపానవాయువుచే ప్రేరేపింపబడి మాటికిమాటికి బయలుపెడలుచుండును యీఅతిసారవ్యాధిని మిక్కిలి క్రూరమైనదానినిగా తెలియనగును. ౪౬॥

అతిసారరోగలక్షణం

శ్లో॥ సామం శకృన్నిరామం వా కేన వా ప్యతిసార్యతే।
సోతిసారోఽతిసరణా దాశుకారీ స్వభావతః॥ ౪౭॥

ఏవ్యాధిచేతనైనను పక్వముగానట్టిగాని, పక్వమైనట్టిగాని, మలము అధోమార్గమున పెడలింపబడునో అదియే అతిసారరోగము. ఇది అధికముగా పెడలుటచేతను అతిసారమునని చెప్పబడుచున్నది. యీఅతిసారరోగమందు స్మరణకు వచ్చినంతమాత్రమునచే మలము పెలుబడుచుండును. ౪౭॥

అతిసారరోగభేదములు

శ్లో॥ ఏకైకశస్త్రిదోషైశ్చ శోకేనామేన షడ్విధః।
అతిసారం విజానీయా ద్ద్వంద్వశోభేదేన కేచన॥ ౪౮॥

యీఅతిసారరోగము వాత, పిత్త, శ్లేష్మములచే ప్రత్యేకముగాను, త్రిదోషసముదాయముచేతను, దుఃఖాదికముచేతను, అజీర్ణముచేతను, అసుసిద్ధములైనదానినిగా

లెసుకొనగలెన మరియు, కడుపుతో నడవగుడి స్నానము, గుదము, బొడ్డు, పొత్తికడుపు, కాళ్ళు చేతులు, కోష్ఠము, వీటియందునొప్పి, ఆపానవాయువు, మలము ధారాళముగాబయలుపెడలుచుండుట, భుజించినపదార్థము యుక్తకాలములో జీర్ణము కాకుండుట. యీలక్షణములు సామాన్యముగా అన్నివిధములైన అతిసారరోగములయందును ఉండును.

వాతాతిసారము — మలము పెడలునప్పుడు సహింపరానిబాధ, శబ్దము, ఎర్రని నురుగతోకూడినమలము, రుక్షముగానిమలము, కొంచెము కొంచెముగా పెడలుటయును.

పిత్తాతిసారమున — గుదస్థానముమంటపుండు, పచ్చని లేక ఎర్రని లేక నల్లని, రంగుగలమలము మాటిమాటికిపెడలుటయు, దాహము,

కఫాతిసారము — గుగ్గుళ్ళవలెయుక్తమై జిగురుగల తెల్లటిమలమును. సన్నిపాతాతిసారమున (త్రిదోషాతిసారమున) పయినచెప్పిన లక్షణములలో కొన్నిగాని అన్నియుగాని కలిగియుండుటయు, మలము, మాంసము, కలిగిననీటివలెనుండుటయు

శోకాతిసారమున — ధనక్షయము, పుత్ర, మిత్ర, కళత్రాదుల మరణము, వీరివియోగము, వీటిచే అహారాదులకు సుందయిష్టమైకలిగి దేహమునందు ఒకవిధమైన అవిరిబుత్తులుదేగుట, జ్వరాగ్నియందు వగిజేరిచి రక్తమును పాడుచేసి స్వస్థానము నుండి అరక్తమును కలింపచేయును. ట్టితర మలసంయుక్తమైనట్టిగాని, ఎర్రని నురుగలవు, అనేకసారు బయలుపెడలుట, కలిగియుండును భుజింపబడినఆహారము జీర్ణముగాక అనేకవిధములైనవర్ణములుగలిగినవాటిమాటికిమలముపెడలినయడల అమాజీర్ణమనియు పిత్త, రక్తములకు తేడాలేనందున పిత్తాతిసారమే రక్తాతిసారమనియు, తత్వమునకు సరిపడని ఆహారాదులచే మలము స్వస్థానమున సంచితమై బలాత్కారమున బయలు పెడలినయడల ప్రవాహికయనియు, జ్వరమును అతిసారమునుకూడ ఏకకాలమునందే జనించినయడల జ్వరాతిసారమనియు, మలమును నీటిలోవేసినయడల మునిగినరోగి సరిగా ఎక్కువలేపనియు, మూత్రము సైకితేలినరోగి సరిగా పక్వమైనదనియు, మలమూత్రములు రివిగాపెళ్ళుట మొదలిడినరోగి అతిసారవ్యాధి మళ్ళుగలపట్టినదనియు, తెలుసుకొనవలెను ॥౨౨॥

—♦ ఛర్దిరోగనంపాప్తి ♦—

శ్లో॥ స్నిగ్ధగురవ్యాయ్యనభ్యవహారైర్వినాశనైః
కాలాతిరేకైర్విషమైశ్చ భోజనైః
చర్దిర్గదేద్వీత్యధికశ్రమాదిభి
శ్చామాశయస్థాకృమిణాం చ గుర్వ్యాణాం॥ ॥౨౩॥

జిడ్డుగలిగినవి, మనస్సుకింపులేనివి, ఉప్పు ఎక్కువగాకలవి, మిక్కిలి స్నిగ్ధరూపమైనవి, సరియైన కాలనియమములేనిది, తినగలిగినమితి నతిక్రమించినిలుట, ఇట్టి భోజనములచేతను భయము, శ్రమపడుట, మొదలైనవి చేతను అమాశయము పాములుగాని, పురుగులుగాని ఉండుటచేతను, గర్భధారణచేతను, ఛర్దిరోగము కలుగును. ॥౮౯॥

శ్లో॥ ఉద్గారరోధోహృల్లాసః ప్రసేకో లవణాస్యతా।
అన్నే పానేఽసహ్యతా చ ఛర్దిరోగస్య లక్షణం॥ ॥౯౦॥

తేనుపులు సరిగారాక లోపలనే ఆగిపోవుట వికారింతలు, నోట నీళ్ళు కారుట. నోరుఉప్పగానుండుట, అన్నమందు, దాహమందును, అసహ్యము, ఛర్దిరోగమున ఇట్టిలక్షణములు కలిగియుండును ॥౯౦॥

——♦ ఛర్దిభేదములు ♦——

శ్లో॥ పంచధాఽగంతుకశ్ఛర్దిస్త్రిదోషఃసన్నిపాతజః।
అసహ్యదర్శనాద్యన్యాత్సప్తమీవాఽగంతుకిన్నరాట్॥ ॥౯౧॥

వాత, పిత్త, శ్లేష్మ, సన్నిపాత, ఆగంతుకభేదమునచే ప్రత్యేక ప్రత్యేకమగా ఛర్దిరోగము అయిదువిధములు

వాతఛర్దియందు — హృదయము పక్కలు, వస్తి, వీటియందు నొప్పియు తలనొప్పి, నోరెండుట, కంఠమునందును, శరీరమునందును, భేగ స్వరము మారిపోవుట, స్వల్పముగాను, కష్టముగాను వాంతియగుటయును.

పిత్తఛర్దియందు — పళ్ళు, మొగము తిరుగుట, నోటతడిలేకుండుట, దాహము, మూర్ఛ, కన్నులమండుట, చేదుగాను పిడిగాను, ఉండుట, నిరు నోటినుండి వెడలుటయును,

శ్లేష్మఛర్దియందు — రుచితెలియకుండుట. భుజించినట్లు మందుగానుండుట, నోరు ఎర్రగానుండుట. నిద్ర, ఒళ్ళుబరువు, తెల్లనితెవడ నోటనుండి వెడలుటయును,

సన్నిపాత త్రిదోషఛర్దియందు — అజీర్ణము, దాహము, అయాసము, కడుపునొప్పి ఒళ్ళుతెలియకుండుట, అరుచి, ఫుల్లని లేక ఉప్పనివాంతి చిక్కగా నగుటయును కలిగియుండును

ఆగంతుకఛర్దియందు — ఛర్దిరోగసంప్రాప్తియందు చెప్పబడినలక్షణము లన్నియు, ఆగంతుకకారణములేయగుటవలన వాటిపల్లనుంచి పుట్టుటచే ఆగంతుక ఛర్దిఅని చెప్పబడుచున్నది. ॥౯౧॥

—♦ రోగసంప్రాప్తి ♦—

శ్లో॥ వేగావరోధా ద్వనితావిహారా
ద్వ్యాయామయోగా ద్విషమాశనాచ్చ।
పర్యాయతే హేతుచతుష్టయేన
రోగస్త్రిదోషప్రబల సకామం॥ ॥౯-౨॥

మలమూత్ర అపానవాతాదులను అరికట్టుట, అధికమైన వనితావిహారము, తన శక్తికిమించిన పనులనుచేయుట, మితినివిడిచి ఎక్కువగానైనా, తక్కువగానైనా భుజించుట, యీనాలుగు కారణములచేతను, త్రిదోషప్రకోపమైన (సాన్నిపాతికమైన) రోగవ్యాధికలుగుచున్నది. ॥౯-౨॥

—♦ రోగలక్షణములు ♦—

శ్లో॥ కార్శ్యాజీర్ణశిరోభ్రమారుచిక్లాదోకాగ్నిమాంద్యజ్వరో
న్మాదాయాసవినిద్రితాగ్రహణిహృల్లాస స్స్వర్వ్యత్యయాః।
హృత్తాపక్షవథుభ్రమా బలహరుద్వాంత్యన్నవిద్వేషణా
నాహోత్తాపవిశూలరంతనుతా హేతూత్థా భవేయుః రోగే॥ ॥౯-౩॥

చిక్కుట, ఆజీర్ణము, తలతిరుగుట అరుచి, మిక్కుటముగా శ్లేష్ము బయలు పెడలుట, అగ్నిమాంద్యము, జ్వరము, ఉన్మాదము, ఊబ్బసము, నిద్రపట్టకుండుట, గ్రహణి, ఓకిరింతలు, స్వరహీనమగుట, లేక స్వరమువేరుట, గుండెలలోమంట, దగ్గు, ఒళ్ళుతిరుగుట, నీరసము, వాంతులు, వలి, అన్నమందయిష్టము. కడుపుబ్బరము (మలమూత్రసంకోచము) తాపము, శూల, ఓరమోడుట, ఊసిరిగొట్టునొప్పి, యివి సాధారణముగా అన్నివిధములైన రోగలయందును ఉండును త్రిదోషజనితములైన యీరోగములన్నియు,

ఏకాదశరూపములు — (1) స్వరభేదము, (2) శూల, (3) భుజములు, (4) జ్వరము, (5) దాహము, (6) అతిసారము. (7) నోటినుండిగాని, ముక్కునుండిగాని, రక్తముపెడలుట, (8) శిరోభారము (9) అన్నద్వేషము (10) దగ్గు (11) పెడ నిలబడకుండుట, గలవియు,

షడూపద్రవములు:— (1) పార్శ్వశూలయుండు నొప్పి, (2) స్వరభేదము, (3) అతిసారము, (4) జ్వరము, (5) దగ్గు, (6) అరుచి గలవియు,

త్రిరూపములు:— (1) జ్వరము, (2) దగ్గు, (3) రక్తవికారము, గలవియు అయివున్నవి. యీమొ తము ఏకవింశతిరోగయని చెప్పబడుచున్నవి. ॥౯-౩॥

—♦ క్షయరోగభేదములు ♦—

శ్లో॥ యక్ష్మాఽజీర్ణగహణివమ నోద్గారదాహాతిసారా
హిక్కాహిధ్మా కృశకఫహరిద్రక్తమందాగ్నిమూర్ఛాశ్చ।
శోషా పాండు స్సకలవిధరుగ్రూపగా మీతి శాంతై
శ్శక్యో నాయం పరిణతిగత శ్శోషసంజ్ఞాపతంద్రాః॥ ॥౯౨॥

రాజయక్ష్మ (క్షయరోగము) అజీర్ణము. గ్రహణి, వమనము, ఉద్గారము (దగ్గు) దాహము అతిసారము, హిక్క (ఎక్కిళ్లు) హిధ్మ (ఊపిరిగొట్టునొప్పి) కృశత్వము, కఫము, హరిద్ర (పసుపుపచ్చపాతుట) రక్తము, మందాగ్ని, మూర్ఛ, శోషపాండువు శోఫ, సంజ్ఞాపము. తంద్ర, ఆనువివిధవ్యాధులయొక్క రూపమునుపొంది, ఆయా రోగవికారములను ధరించి పోల్చుటకుగాని చికిత్సకుగాని శక్యముకాదు, యీక్షయ రోగము అనులోమ, ప్రతిలోమభేదములచే రెండునిధములు, మలమూత్రాదుల నిరోధముచే వాతాదులు కుపితములై రసధాతువునాడులను ఆవ్రగించును, అందువలన రస ధాతువు స్వస్థానమందేయుండి రక్తాది ధాతువులకుబలమును కలుగచేయజాలదు, గాన మిగిలిన ధాతువులన్నియు శుక్రముపరకు అనులోమక్రమమున క్షీణించును (ఇదేఅనులోమక్షయ) మితిమీరిన స్త్రీసంగమంచే శుక్రధాతువు క్షీణించినచో మిగిలినధాతువులన్నియు రసముపరకు ప్రతిలోమక్రమమున క్షీణించును, (ఇదేప్రతిలోమక్షయ)

—♦ పాండురోగసంప్రాప్తి ♦—

శ్లో॥ వ్యాయామ (వ్యయామ) మామ్లం లవణం చ మధ్యం
మృదం దివా స్వాప మతీవ తీక్ష్ణం
నిషేవ్యమాణస్య విమార్గ్య రక్తం
కుర్వంతి దోషా స్సచి పాండు మేతే॥ ॥౯౩॥

మితిమీరిన, దీపపరిశ్రము (మితిమీరిస్త్రీసంగమము) పులుపు, ఉప్పు, మద్యము, మన్ను, పటినిద్ర, కారము, లేక తీక్ష్ణమైన (కఠినమైన) పదార్థములు, వీటిని మిక్కుటముగాసేవించుట, బలవాంతిదోషములు, శరీరమునందలిరక్తమును, పాడుచేసి, చర్మమునందు పాండువర్ణమును కలుగజేయును, కామిల, కుంభికామిల, హలీమకములు పాండురోగభేదములైయున్నవి॥

—♦ పాండురోగలక్షణములు ♦—

శ్లో॥ హృత్స్పందనిష్ఠీవనమాంద్యకార్శ్యాఽ
న్వేదక్షయప్రేక్షణకూటశోథాః

త్వక్పోఫటమృద్భక్షణపీతవేగా-
న్నద్వేషకర్ణధ్వనిలోమశాతాః॥ ॥౯౬॥

పాండురోగమునగుండెలలోదుడుకు, నోటనొ్ల ,ఆగ్నిమాంద్యము, చిక్కుట చవుటపట్టకుండుట ఆయాసము, కంటికింపులుండువాపు, చర్మముపగులుట పట్టి తినుట, మలమూత్రములు పచ్చగానుండుట, అన్నద్వేషము, చెవులలోహోరు, శరీర మునగుదలి పెట్టుకొలూడిపోవుట ఇట్టిలక్షణములు కలిగియుండును. ॥౯౭॥

—♦ పాండురోగభేదములు ♦—

శ్లో॥ పాండురోగాః పంచవిధా వాతపిత్తకఫైస్త్రయః।
సన్నిపాతాచ్చతుర్థశ్చ పంచమో భక్షణాన్మృదః॥ ॥౯౮॥

వాత, పిత్త, శ్లేష్మభేదములచే పృత్యేకముగాను, త్రిదోషసముదాయము (సన్నిపాతము) చేతను, మట్టితినుటచేతను, కలుగుటబలన యీపాండురోగము అయిదువిధములైయుండి,

వాతజపాండువునందు — మలమూత్రములు, కన్నులు, చర్మము మొదలైనవి, నునుపులేక, యెరుపెక్కి, పోటు, వణుకు, కడుపుబ్బరము, ఒళ్లంతిరుగుట మొదలైనలక్షణములును,

పిత్తజ పాండువునందు — మలమూత్రములు, కన్నులు, శరీరముపచ్చగా కలిగియుండుట, తాపము దాహము, జ్వరము, మూర్ఛ, చమట, చల్లదనమందయిష్టము, అన్నద్వేషము, నోరుచేదు, మలము ఊడలుకట్టుటయును,

శ్లేష్మజపాండువునందు— నోటినుండి తెమడ పెడలుచుండుట, దాహ, నిరుత్సాహము, ఒళ్లుబరువు, మలమూత్రములు, కన్నులు, శరీరము, తెలుపుకలిగియుండుట, శ్వాస, దగ్గు, నోరుతియ్యగానుండుట, వడిని, కారమున సహించుటయును,

సన్నిపాతపాండువునందు— వాతాది పాండురోగలక్షణమును కలిగియుండుట, జ్వరము, అరోచకము, ఏకిరింత, వాంతి, దాహము, బడలిక, దౌర్బల్యము చక్షురాదీంద్రియములకు పాటవము లేకుండుటయును,

మృత్పాండువునందు— నిస్సత్తువ, కన్నులు, చెక్కిళ్లు, కనుబొమ్మలు, పాదములు, బొడ్డు, గుహ్యాంగదేశము వీటియందువాపును, కడుపులోపాములుపుట్టుట యిట్టిలక్షణములుకలిగియుండును, పాండురోగమున స్వతస్సిద్ధముగాగాని శీఘ్ర పిత్తాధిక్యముచేగాని కామిలావ్యాధి జనించును,

యీ కామిల వ్యాధియందు— కన్నులు, చర్మము, గోళ్లు, ముఖము పచ్చగానుండుట మలమూత్రములు పచ్చగాగాని, ఎర్రగాగాని, యుండుట, చిక్కుట, పని పాటలయందసామర్థ్యము ఒళ్లునొప్పులు యిట్టిలక్షణములు కలిగియుండును, కామి

లాలోగమువందు తగినచికిత్సచేయుక కాలయాపనచేసినచో ఆకామిలావ్యాధి కోష్ట గతమై స్థిరరూపమునొందుటవలన కుంభికామిలయనఁబడును

యీకుంభకామిలయందు — కామిలాలక్షణములేకలిగియుండును, పాండు రోగమున శరీరము అకుపసుపు లేక గలుపు లేక పసుపు రంగులలో ఏకోబకరంగు కలిగి విశృతముగానున్నచో మాలీనకమని చెప్పబడును,

యీమాలీనకవ్యాధియందు— బలము, ఊత్సాహము, జఠరాగ్ని, జ్వరము మందగించుట (తగ్గిపోవుట) జ్వరమస్వల్పముగావచ్చినచో ఆట్టిసమయమున స్పృహ లేకుండుట, ఒళ్లునొప్పులు, దాహము, ఒళ్లుమంటలు, అరుచి, ఒళ్లుగిరుగుట, యిట్టిలక్షణములు కలిగియుండును, యీపాండురోగమునకు వ్యాధికి, లోధ్రమనియు, ఆలసమనియు, నామాంతరములు చూడబడుచున్న ద్రవ్యములన్నియు పచ్చిగా గానిలేక తెల్లగా గాని కనుపించుట, మలమూత్రములు పచ్చగాగాని తెల్లగాగాని, కొంచెము కొంచెముకొంచెముగా అనేకసార్లుపెడలుట, తెల్లబడుట, బొత్తికాబలములేకుండుట, వాంతి మూర్ఛ, దంతినులపక్రమించుటమాలీనము, గోళ్లు, కనురెప్పలు, శరీరము, నీటియందు, రక్తమువర్ణించుట అకుపచ్చవాంతులై, మిగాళ్లుమిగాచేతులు, కన్నువాచి మిగిలిన శరీరధ్వంసదోషము ఎండిపోవుట లేక అంతయాంత వ్యధదోషములు కృశించి, శరీరసుధ్యభాగము వాచుట, గుహ్యము, వృషణములు వాచుట అతిసారము ఇట్టిలక్షణములు ఏపాండువునందున్నను, అట్టిపాండువ్యాధి అసాధ్యము. ॥౯౩॥

—♦ స్త్రీసంగమదోషలక్షణములు ♦—

శ్లో॥ సర్వాంగవైకల్యవికంపతాహ్ల
త్తాపపరిలాపభ్రమదాహవాతాః।
శిరోవ్యథా హస్తపదాతిశైత్య
మిత్యేదోషకోపా రతజా గుహ్యస్యుః॥ ॥౯౪॥

స్త్రీసంగమదోషమున శరీరమంతయు విరుగగొట్టినట్లుండుట, వణుకు, గుండెలోమంట, అనవసరమైనమాటలు, (పేలాపన) ఒడలుతిరుగుట, దాహము, చలి, తలపోటు, కాళ్లు, చేతులు చల్లగానుండుట, వాత, పిత్త, శ్లేష్మములు ప్రకోపించుట ఇట్టిలక్షణములు కలిగియుండును. ॥౯౪॥

—♦ స్వస్థలక్షణమ్ ♦—

శ్లో॥ సమదోషసమాగ్నిశ్చ సమధాతుమలక్రియః।
ప్రసన్నాత్మేంద్రియమనాస్స్వస్థ ఇత్యభిధీయతే। ॥౯౫॥

వాత, పిత్త, శ్లేష్మములు, జఠరాగ్ని, రసాదిధాతువులు, మలము. చర్యలు, (నిత్యకృత్యత్యక్తహారములు) ఇవి సరిగా (హెచ్చుతగ్గులులేక యథాప్రకారముగా) నుండుట, నిర్మలమైన ఆత్మ, ఇంద్రియములు, మనస్సు, ప్రసన్నములై యుండుట, ఇట్టిలక్షణములుకలవాడు స్వస్థుడు, (నీరోగి) అని చెప్పబడుచున్నాడు. ॥౯౯॥

శ్లో॥ ఇత్యేకవింశద్విధరుక్స్వరూపం
బాలప్రబోధాయ లఘుప్రణీతం।
ఇతః క్రియాఽభ్యాసజపారిపాట్యా
సమున్నయే చ్ఛాఽనుభవా దనుక్తా॥ ॥౧౦౦॥

ఈప్రకారము బాలకులకు సులభముగా తెలియునిమిత్తమై యిరవైఒక్కవిధములైన వ్యాధులయొక్కపోలిక సంగ్రహముగాను, (సులభముగాను,) చెప్పబడినది గాన బాలకులు యీగ్రంథపఠనము క్రమక్రమముగా అలవడిన అభ్యాసపాటవను. స్వానుభవము, అనువాటిచే యీగ్రంథమున చేర్చినబడనివియు, తమకు, తటస్థపడునవియు, అగు సర్వవిధవ్యాధులను ఊహాబలముచే తెలుసుకొనగలరు.॥ ॥౧౦౦॥

ఇతి శ్రీచికిత్సాగదసంగ్రహాఖ్యే శ్రీసోమయాజిసత్పథే
సత్పథప్రకరణేషు
నిదానప్రకరణమ్.

శ్రీగణేశాయ నమః.

చిత్రాగదసంగ్రహాఖ్యే
శ్రీసోమయాజిసత్పథే
వర్ణాగదప్రకరణమ్

వర్ణాఽగదప్రకరణమ్

శ్లో॥ నమామి ధన్వంతరి మాదిదేవం
సురాసురై ర్వందితపాదపద్మం
లోకే జరారుగ్భయమృత్యునాశం
దాతార మీశం వివిధౌషధీనాం॥ ॥౧।

దేవతలలో మొదటివాడు, దేవదానవులచే నమస్కరింపబడు పాదపద్మము కలవాడు. ముదిమి, వ్యాధులు, అపమృత్యువు, పీటియొక్క భయమును పోగొట్టువాడు సకలవిధములయిన ఓషధులను ఇచ్చువాడు, ఐశ్వర్యసంపన్నుడు అయిన ధన్వంతరిని నమస్కరించుచున్నాను॥

శ్లో॥ బాలానాం సుఖధారణాయ గృహిణాం సంపాప్తరుక్శాంతయే
వైద్యానా మఖిలామయ పరిమనవిజ్ఞోపలంభాయ చ।
ఆమూలాగ్రవిలోకనం మతిమతాం సర్వక్రియాసిద్ధయే
పాఠయేణాఽల మముష్య ముఖ్యవిషయపరిజ్ఞానసంపత్తయే। ॥౨॥

యీగ్రంథముయొక్క ఆమూలాగ్రపఠనము, బాలకులకు సుఖధారణ. గృహస్థులకు వారాత్పద్రములయిన రోగములనుపోగొట్టుకొనుట వైద్యులకు,సమస్త రోగములయొక్క ఉపశాంతిని కలుగజేయుటపరిజ్ఞానసంపాదించుకొనుట, వైద్యశాస్త్ర మునందుగల ముఖ్యవిషయములయొక్క విజ్ఞానములను పొందించుట, ఆనువాటికొరకు చాలును. ॥౨॥

వర్ణాఽగదప్రకరణమ్

శ్లో॥ సౌభాగ్యం ప్రకటీకరోతి లఘు వా మాంగల్యసూత్రం ధృతం
మూల్యా న్యాభరణాని చంచలదృశాం సర్వా ణ్యతిక్రమ్య చ।

వైద్యత్వం ప్రకటీకరోతి పరితం కావ్యం సదేత త్తథా
సాధ్యాసాధ్యసరూహ్యభేషజయుతగ్రంథా నతిక్రమ్యచ॥ 13॥

సూత్మ్మమయిన దయినప్పటికి (తక్కువలెకలదయినప్పటికి) మంగళమూ త్రము, ధరింపబడినదగుచు, గొప్పఖరీదుగలిగిన, అభరణములా నతిక్రమించి. స్త్రీల యొక్క సౌభాగ్యమును ఎట్లుప్రకటన చేయుచున్నదో, అట్లేసూత్మ్మమయినద యినప్పటికి యీకావ్యము పది పఒడినదగుచు కొన్నిసాధ్యములున్ను, కొన్ని అసా ధ్యములున్ను ఆయి ఊహించుటకతూడా సాధ్యముకాని యోగములతో కూడిన గ్రంథముల నతిక్రమించి వైద్యత్వమును ప్రకటనచేయుచున్నది॥

శ్లో సామాన్యయోగేషు నిమజ్జితాని
యా న్యల్పయత్నాని గుణాధికాని
ఉద్ధృత్య తాని ప్రకటీకృతాని
వర్ణోపమా నాగదసంజ్ఞయాతి॥ ॥8॥

సామాన్యములయిన యోగములతో కలసిపోయినవి స్వల్పమయిన న్యూన ప్రయాసలు కలవి అధికమైన గుణములు కలవి ఆయిన యోగములువీని కలో అవియే, ఎత్తి వర్ణాగదములు (అత్తరములతోపోల్చతగినమందులు) అనుసంజ్ఞతో యిక్కడ, ప్రకటన, చేయబడినవి ॥8॥

శ్లో బాలానాం పరిధమపరిహేశసమయే వర్ణా ఇవాఽతాగదాః
పంచాశ త్సమ్మదీరితాః పరిధమత స్నానభ్యసే ద్వత్నతః।
పాగ్వర్ణగ్రహణా త్సమ స్తనిగమపాజ్ఞాభవేయు ర్వశ్యై
వాతోక్తౌషధకల్పనోచితధయ స్సర్వాగదజ్ఞానినః॥ ॥9॥

బాలకులమ అత్తరాభ్యాసకాలమున అత్తరములవలె (50) పందులుచెప్పబడినవి గాసనాటియొక్క నిర్మాణ ప్రయోగోప సంహారములను అభ్యసింపవలెను పంచాశద్వర్ణ విజ్ఞానముచే వివిధ స్త్రీ పారంగతు లెట్లగుచున్నారో, అట్లేయిక్కడ చెప్పబడిన పంచాశదగద విజ్ఞానముచే సకలగ్రంథోదితౌషధవిజ్ఞాన పారంగతు లగుచున్నారు॥ ॥10॥

శ్లో సర్వే స్యుర్విధౌషధాని కతిచి ద్వా నైవ కుర్యు ర్యత
స్తస్మిన్స్వీయ (స్వస్వ) మతైక్యతాతడఖిలైకార్యాహివర్ణాగదాః

తస్వర్ణాగదసంప్రయోగశమనజ్ఞానప్రపద్యేత పరం
సంపాద్యాస్యకలాగదాః ప్రతిభయా వ్యక్తైరివాన్యాకరాః॥

వైద్యులందరున్నకలసి ఒకేవిధమయిన మందులను కొన్నిటినయినా తయారుచేయకపోవుటవలన యీవైద్యులకు ఏకమతావలంబనము లేకపోవుచున్నది, గాన ప్రతివైద్యుడున్ను మందుగా వర్ణాగద సంజ్ఞాకౌషధములను వాటి విజ్ఞానమును అలవరచుకొని, తదనంతరము వారివారి ప్రజ్ఞావిశేషము ననుసరించి యీ ధేష్టౌషధములను పంచాశ్చర్య విజ్ఞానముచే, ఇతరకలలవలె సంపాదింపవలయును॥ ॥౬॥

శ్లో ఆరోగ్యానుభవేచ రోగశమనే సృష్టా స్విధాతా నృణాం
కాంత్యంబుశ్వసనా నపాన్య యతతే ప్రాగేన జాయూ న్పతి।
వూర్వారోగ్య మపి త్యజం త్యనుచితై ర్జాయుప్రయోగై స్తత
స్సేవ స్తా నవశిష్టరోగశమనే జాయూ న్భజే త్సర్వదా ॥౭॥

మానవులయొక్క ఆరోగ్యానుభవముకొరకును రోగోపసంహారముకొరకున్ను బ్రహ్మదేవునిచే సృజింపబడిన వెలుతురు వాయువు ఆనువాటినినిడిచి వెట్టి మందుగానే మందులకొరకున్ను వైద్యులకొరకున్ను ప్రయత్నించి రోగానుచితము అయిన మందులుపొందలయినవాటిచే పూర్వారోగ్యమునుకూడా కోలుపోవుటతప్పడు చున్నదిగాన వ్యాధి అంకురించగానే మానవులసౌఖ్యముకొరకు సృజింపబడిన వెలుతురు గాలి అనువాటినియధోక్తముగా సేవించి ఆట్లుసేవించినను ఉపశాంతి నొందక నిలిచియున్నరోగోపశాంతికొరకు మంత్రులను సేవింపవలయును ॥౭॥

శ్లో వర్ణాంకాగదశిక్షణేన భిషజా నవ్యౌషధవ్యాకృతి
ర్గ్రంథేభ్యః కులవైద్యకేభ్య ఇతి హా విఖ్యాయికేభ్యోన్వహం।
జ్ఞేయః కింతు ఫలశ్రుతిప్రమరణవ్యాన ర్థకై శ్శిద్ధయా
రుగ్మ్యా మ్యామయశాంతయే ప్రతిభయాసంయోజయేదూహయా

వైద్యుడుగువాడు వర్ణసజ్ఞా గద విజ్ఞానమును సంపాదించి ఆటుపిమ్మట గ్రంథాభ్యాసము కంటపరంపరాగత వైద్యాభ్యాసముకలవారు పరంపరోపదేశము కర్తలు అమందులయొక్కగుణాగుణములు పొందలయినవాటిని తెలుపు పరిచారకులు వీటిచేకొత్తమంత్రులయొక్క విజ్ఞానమును సంపాదింపవలయును ఇట్లువిజ్ఞానమునుసంపాదించి తనయూహచే రోగోపశాంతికి తగినమందుయివ్వవలయును ॥౮॥

—♦ అగ్నికుమారం ♦—

శ్లో సూతం గంధకటంక మేక ముదితం త్ర్యంశం వరాటం విమ
శంఖం చాష్టగుణం మరీచమఖిలం జాత్యై ర్దినంమర్దయేత్।
తాంబూలీదళసంయుతం పరిమితంఖాద్యం పిబే చ్ఛీతకం
హన్యా దగ్నికుమార మాశు సకలాజీర్ణా న్విషూచీ రపి॥ ॥౯॥

పాదరసము గంధకము వెలిగారము ఒక్కొక్కభాగము జాజికాయ్యళ్ళస్మ శంఖభస్మమూడేనిభాగములు మిరియములు ఎనిమిదిభాగములు వీటిని నిమ్మరంట్లర సముతో మర్దించబిళయునుఇదిభుగ్నికుమారము దీనిని. తమలపాకులతోసమలి శీతోద కమును త్రాగినచో సమస్తవిధములైన అజీర్ణములు విషూచిరోగములు శాంతించును ॥౯॥

—♦ ఆనందభైరవి ♦—

శ్లో సౌభాగ్యహింగుళకటుంచ విషం మరీచం
సమ్మర్ద్య నింబుకరసేన దినత్రయంచ।
ఆనంద భైరవమిదం తు వరీప్రమాణం
నానానుపానసహితం సకలామయఘ్నం ॥౧౦॥

వెలిగారం ఇంగిలికం పిప్పళ్లి సాళి మిరియాలు వీటిని జీలకర్రరసముతో మూడుదినములు మర్దించి కందిగింజపరిమాణమును రోగయుక్తానుపానములతో సేవించినయెడల సమస్తవిధములయిన రోగములు శాంతినొందును. ॥౧౦॥

—♦ (3) ఆనందరసం ♦—

శ్లో వరాటజాతీఫలసైంధవాఽప్రకాంచగుంరీవిషహేమబీజం।
ధుత్తూరమూలస్యరసేన మర్ద్యం యామంతధాఽనందరసంప్రదిష్టం।

గళ్యభస్మ జాజికాయ సైంధవలవణము ఇంగిలికము పిప్పళ్లిశొంఠి సాళి ఉ మ్మెత్తగింజలు వీటిని ఉమ్మెత్తవేళ్లరసముతో ఒకయామము మర్దించవలెను ఆనందరసము॥ ॥౧౧॥

శ్లో గుంజాప్రమాణంజరరామయఘ్నంనిహంతివాతంకఫశూలదోషా
ఆమాతిసారంగ్రహణీవికారం నిహంతి కార్శ్యంసితయాసమేతం॥

యీఆనందరసమును గురిగింజ ప్రమాణము సేవించిన జఠరరోగములు వాత

కఫ శూలలు హరించును పంచదార అనుపానముతో సేవించిన అమాతిసారము గ్రహణీవికారము కార్శ్యము హరించును. ॥౧౨॥

(4, కనకసుందరరసం

శ్లో॥ ఉన్మత్తటంకణమరీచికణా రసేంద్ర
సేమావిషాణిననుయామయుగం సుమర్ద్యః
భృంగద్రవైః కనకసుందర ఏష మాన్యా
ద్వాతాతిసారందధిపథ్యమాజం॥ ॥౧౩॥

ఉమ్మెత్తగింజలు పెలిగారం మిరియాలు పిప్పళ్లు రసము గంధకము నాభి వీటిని గుంటగలగ శాకురసముతో రెండుయామములు మర్దించవలెను ఇదికనకసుందర రసము వాతాతిసారములను శమింపచేయును మేక పెరుగు అన్నము పథ్యము. ॥౧౩॥

(5) కాలకూటం

శ్లో॥ హింగూగ్నిశ్వరతామ్రగంధకశిలాటంకం హాదర్శ్నకం
సంమర్ద్యం తిక్షలం కటుత్రయవిషం ప్రత్యేకచూర్ణం పృథక్।
ఏకైకత్రిచతుర్మరుద్భృతుగసబ్రహ్మాంక దిగ్వాదశే
స్థాణ్వంశై రనిలామయప్రశమనం సంమర్దయే ద్భావిభిః ॥౧౪॥

ఇంగుభస్మ ఒకొక్కభాగము రసముమూడుభాగములు తామ్రభస్మాలుగుభాగములు గంధకము ఆయిదుభాగములు గుణశిలవెలిగారము ఆరేసిభాగములు హరిదళము చిత్రమూలము 9భా॥ త్రిక్షలములు 10భా॥ త్రికటుకములుపన్నెండుభా॥ నాభిపదకొండుభాగములు వీటిని యీదినుశరసములతో ఒకొక్కదానితో ఒకొక్క యామము మర్దింపవలయును ఇది కాలకూటము ॥౧౪॥

శ్లో॥ శిగ్రుగ్రహ్యనలార్ద్రలాంగలిగివిష్లోదిశీ తామ్రికా
తాంబూలీసితకోలమూలలశునాజంభాటవీశిగ్రుకైః
క్షుణ్ణం మర్ద్యచ కాలకూట మగదం శామ్యంతి సర్వామయా
స్నానం చందనలేపనం దధి భజే త్తాపే పథ్యాతేసతి॥ ॥౧౫॥

ములగ ఊడుగు చిత్రమూలము అల్లము చిన్నచిర్లగడ్డ జిల్లేడు వాంసపాది గలివింత తమలపాకు వావిలి పంచకోలములు (పిప్పలిపిప్పలిమూలము చవ్యము చిత్ర మూలము శొంఠి) పంచమూలములు (మయ్యాకుపాన్న కోలపాన్న ములక వాకుడు

పల్లేరు) కొల్లుల్లి నిమ్మరసము అడవిగులగ వీటిరసములతో (కషాయముతో) కర్కిత్యే కపర్కిత్యేకముగా ఒక్కొక్క జాము మర్దించి గురిగింజపరిమాణము రోగయుక్తాను పానములతో సేవింపజేయును దీనిని సేవించుకాలమున స్నానము మంచిగంధము పూసుకొనుట పెరుగు పోసుకొనుట మొదలయిన పథ్యములు లిగియుండవలెను॥ ॥౧౪॥

— ♦ (6) కాంతవల్లభరసం ♦ —

శ్లో కిట్టం కాంత మయో రజో మనుశిలా టంకం శిలాఽ త్థ్థా
పశ్చాత్సూర్యకలా చతుర్దశగజాఽశా షట్క్రిమా త్సంగ్రహే।
పూతం సర్వసమంచ గధకమపి క్షిప్త్వాఽర్ద్రిమూపోదరే
సప్తాహేనతు కాంతవల్లభరస స్స్యా ద్వాలుకాయంత్రకే॥ ॥౧౬॥

మాండూరధస్మ పన్నెండుభాగములు కాంతధస్మపదహారుభాగములు ఖడ్గలోహ ధస్మ పద్ధానుగుభాగములు పటికిల యెనిమిదిభాగములు వెలిగారము పదిభాగములు కర్పూరకీలాజిత్తు ఆరుభాగములు పాదరసము వీటికన్నిటికినిసమానము గంధకము రసమునకుసమానము వీటినన్నిటిని ఏకముచేసి ఆర్ద్రికాసాయందుంచి వాలుకాయంత్ర మున ఏడురోజులు వండవలయును. ॥౧౬॥

శ్లో పాండుశ్వాసభగందరక్షవథురుక్లేహోదరార్శోఽనిలాఽ
క్షీణారోచకశూలకుష్ఠవమిసంతాపగ్రహాణ్యామయాన్।
శోషంహంతిచవీర్యవృద్ధి మమితం పుష్టిం తథా జారరం
సంతోషం వితనోతి మాక్షికయుతో నిష్కప్రమాణంభజేత్॥

యీ కాంతవల్లభరసమును నిష్కప్రమాణము తేనెతో సేవించిన పాండువు శ్వాస భగందరము దగ్గు ప్లీహరోగము మూలశంక వాతవ్యాధి అజీర్ణము అరోచకము శూల కుష్ఠరోగము వాంతి జ్వరము క్షయము శోష మొదలియినవ్యాధులు ఉపశ మించును వీర్యవృద్ధి పుష్టి బలము అగ్నిదీపనము సంతోషము కలుగును. ॥౧౭॥

— ♦ (7) క్రిమిముద్గరరసం ♦ —

శ్లో క్రిమోత్తరం పారదగంధమోద
విడంగముష్టిశ్వసనఘ్నబీజం।
నిపేయ నిష్కంమధునాఽథ పేయం
నుస్తాకషాయం క్రిమిముద్గరోయం॥ ॥౧౭॥

రసము ఒక భాగము గంధకము రెండు భాగములు అజామోదము(వాము)మూడు భాగములు వాయువిడంగాలు నాలుగు భాగములు నిమ్మపిప్పి ఐదు భాగములు ఆయిరు భాగములు మోదుగుమాడిలు ఆరు భాగములు వీటినిఏకముచేసి నిమ్మ్రప్రమాణము లేకతోసాకి పిమ్మట తుంగముస్తలక పాయము తాగిన కిమ్ములునకంచును ఇదిక్రిమిముద్దరరసము

(8) గర్భనిరో సం

శ్లో॥ హ్యోమంత్రిభాగం సతురంశె మంస్థం
లనంగజాతీముకుళం నికర్షం।
సార్ధం పలం మూషీచ గర్భిణీనాం
హన్యాద్ధ్రువం గర్భనిరో సనామా॥ ౧౧౯॥

కొంచి పిప్పలి మిరియాలు మూడుభాగములు ఇగిలీకము నాలుగుభాగములు అనంగములు జాజిమొగ్గలు మూడేసికర్షములు ప్లక్షము మిగిలిన ఒకటిన్నరపలము వీటిని ఏకముచేసి ఉల్లిరసముతో పుచ్చుకొని గర్భిణీస్త్రీలకు గంధపించు గర్భ సంబంధమయిన సమస్తవ్యాధులు శాంతించును॥ ౧౧౯॥

(9) చతుర్జోహారసాయం

శ్లో॥ అభ్రం కాంతభుజంగవంగసుసులం భాగోత్తరంయుర్దయే
ద్వారాహేశతపోటచంపకతావర్ష్యం సునాయూషతః।
చాతుర్జోహ్యసాయనం ప్రకథితం యుక్తాగుపాకైర్హృతం
హన్యాత్కాసమపస్మృతిగ్రహనిలక్ష్వేడ్యశ్వరీకామిలాన్॥

అభ్రకము ఒకభాగము కాంతలోహము రెండుభాగములు నాగభస్మము మూడుభాగములు వంగభస్మము నాలుగుభాగములు వీటిని వేలతాడిగడ్డలు తుంగేడు సమూలము పిల్లతీగలు ఇవి ప్రతివస్తువు ఏడుపాయలతో పర్యేకమ్ పర్యేకముగా ఒక్కొక్క యామము నుర్దించిపిలెచు ఇది చతుర్జోహ్యసాయనము దీని నిత్యసేవనము అనుపానములతో సేవించువారలకు కాసము, అపస్మారము, గ్రహణి, పాండువు, ఆశ్మరి, కామిలరోగములు శమించును॥ ౧౨౦॥

(10) చింతామణి

శ్లో॥ సూతం గంధక మభ్రకం చ విమలం సూతార్ధభాగం విమ
తస్యార్ధేశం జయపాల మూల్లసుదితం తద్దోళకంవేష్ట మేత్॥

పత్త్యై ర్మంజుభుజంగవల్లిజనితై ర్నిష్పీడ్య భాతే పుటం
దత్వాకుక్కుటసంజ్ఞకం సహదలైస్సంచూర్ణ్యతత్పీఠితే॥ ౨౧॥

పాదరసము గంధకము కృష్ణాభ్రకము విమలము (పూర్వపరిభేదము) పసుపు భాగములు పాదరసములో సగము శాఖి శాఖిలో మూడవభంతు వేపాకులరసము పట్టు పీటిని చూర్ణించి చింతపండులోపొడిగిడానిచ్చినట్లూ తమలపాకులు చుట్టి గోతియందుంచి దానిపయిని కుక్కుటపుటము పెట్టబలయును అపుటముపర్యుషాగాహే తీసిదానికి చుట్టినతమలపాకులతో కూడానూరలెను. ॥౨౧॥

శ్లో॥ భాగార్ధం జయపాలబీజమమృతం తత్తుల్యమేకాపృతం
గుంజానాగరసింధుచిత్రకయుతశ్చింతామణిర్నామకః।
శూలం సంగ్రహణీగదం చ జఠరం సర్వజ్వరా న్నాశయే
త్తాపేనేచన మాచరేద్గదవరాం పంథ్యంతు దద్యోదనం॥

అట్లు నూరినదానితో భాగమున్నరచొప్పున వేపాకుభృంజరసమును, సగ భాగమున్న యారెండింటిని ఏకముచేసి వానితోసమానము గుంటగింజకషాయ, శొంఠి, సైంధవలవణము, చిత్రక, మూలము పీటిచూర్ణములనున్న, పైబొఒషధములనున్న, ఏకము చేసి తమలపాకురసముతో మర్దింపవలెను ఇది చింతామణి ఇది శూల, గ్రహణీ ఉదరరోగము, శోపము, సర్వవిధజ్వరములు, పీటిని పోగొట్టును. ఈసుందు పుచ్చు కొనుటకంత శోపమాకలిగినచో స్నానముచేయుమందుటగాని, తడిబట్టలతో తుడు చుకొనుటగాని చేయుటలెను. యీమందుపుచ్చుకొన్నపెంటనే పెరుగుఅన్నము తినవలయును. ॥౨౨॥

శ్లో॥ భూశయ్యాసముపాగతేఽపి చ మృతప్రాయే పరిక్లిష్టాయే
మాంద్యాజీర్ణమరుత్పిదోషవిషమే నవ్యజ్వరే దుర్విధే।
అధ్మానామయమూఢరోగసహితే వాతాఽతిసారాదికే
దేయం భేషజ మేతదేవ భిషజా సద్యో గుణం దృష్ట్వతే॥ ౨౩॥

భూశయనముచేసినవానికిన్ని, ప్రాణమామీదకుకచ్చి బ్రతుకుట సంశయము యినవానికిన్ని, రోగము అసాధ్యస్థితిలోనున్నవానికిన్ని, అగ్నిమాంద్యము, అజీర్ణ వాతము, త్రిదోషవిపర్యయము, కొత్తజ్వరములు, ముక్కుమూలములులేని (తుద మొదలులేని) రోగములు, కడుభ్భరము, మూఢరోగ, వాతాతిసారము మొదలయిన వీటికి యీమందిచ్చినచో వెంటనే గుణమిచ్చును. ॥౨౩॥

(11) జ్వరాంకుశం

శ్లో॥ వత్సకభాగం రసగంధకం చ
గోదంతశుంఠీ విషటంకమర్ధం।
దినత్రయం భృంగరసేన మర్ద్యం
జ్వరాంకుశం స్యా దుచితానుపానం॥ ॥౨౪॥

పాదరసము, గంధకము ఒక్కొక్కభాగము హరిదళము, శొంఠి, వెలిగారము, వాళ్ళ అర్ధభాగము చొప్పున వీటిని గుంటగలగరాకురసముతో మూడురోజులు మర్దించవలెను. ఇది జ్వరాంకుశము దీనిని సకలవిధజ్వరములయందును యుక్తానుపానముతో ఇవ్వవలెను. ॥౨౫॥

(12) జ్వోగినీరసం

శ్లో॥ గంధటంకణవిషాణిపారవం
వ్యోమదంతికఫలాని తాళికం
భృంగరాజసమర్దితం భజే
జ్వోగినీరస మసుప్రదాయకం॥ ॥౨౬॥

గంధకము వెలిగారము వాళ్ళ పాదరసము త్రికటుకములు వేపాళములు త్రిఫలములు ఇవి సమానభాగములు. వీటిని గుంటగలగరసముతో మర్దించవలెను. ఇది జ్వోగినీరసము. ప్రాణమును ఇచ్చును. పనిబిడ్డలకు క్షేమమయినమందు. ॥౨౭॥

(13) తారకేశ్వరరసం

శ్లో॥ మర్ద్యమృద్భృంగకరసం దివసంత్రయం
కాకజంఘికేన సహ మాష మితం భజేత్!
తారకేశ్వరరసో బహుమూత్రజి
ద్ధేమదుగ్ధఫలచూర్ణసమన్వితం॥ ॥౨౮॥

అభ్రకభస్మము రసభస్మము శంఖభస్మము వీటినిలేకతో ఒకరోజు మర్దించవలెను. ఇది తారకేశ్వరరసము. దీనిని మేడిపండ్లచూర్ణముతో లేకపోపి సేవించిన బహుమూత్రము ఉపశమించును. ॥౨౯॥

—♦ (14) నవగ్రహ ♦—

శ్లో॥ గౌరీతాళకయుగ్మగంధకకఫరీమాయూరతుత్థాఽరుణ
శిగ్రుకంరేచిగ్రుమూలిగా న్నశతరం నింబోగ్రికాండదగ్ధైఃశ్లక్ష్ణైః।
సమ్మర్దైర్వ్రణవిఘ్నస్ఫుటీ పతిసారం తద్వాలుకాయాం పచే
చ్ఛ్లేష్మాదీని నవగ్రహీ వినిహితాం యుక్తానుపాన్సై ర్హరేత్॥

గౌరీపాషాణము ఒకటి తాళకము పిండితాళకము గంధకము కఫరీ మయూరతుత్థము ఇంగిలీకము పాదరసము సమంగా వీటిని కపాకు కాకరాకురసములతో భావించి శ్లక్ష్ణచూర్ణముగా నష్టాంశాయిగా యవమువంచోప్పున ఆవగా మొత్తముమీద లోంశైయగా వములు వర్ణించి దానిని పైలోపెట్టి వాలుకాయంత్రమునందు దండ కలయును. ఇది నవగ్రహి దీనిని యోగిచుకానుసారములతో సేవించినయడల శ్లేష్మ ము మొదలయిన వ్యాధులు శమించును. ॥౩౭॥

—♦ (15) నారాచరసం ♦—

శ్లో॥ మరీచిసౌభాగ్యరసం సయూంశం
ద్వ్యంశం కణాగంధకహేమధాని।
ఎంతీసి సర్వాంశసమాని పేషం
ప్లహాగ్ని నారాచరసం నివోధ॥ ॥౩౮॥

మిరియాలు వెలిగారము పిప్పళ్ళు ఒక్కొక్కభాగము పిప్పళ్ళు గంధకము లొంతి రెండేసిభాగములు వీటినిన్నిటి సమానమొత్తమయిన తొమ్మిదిభాగములు నేపాళములవీటిని ఏకముచెయుచుయును, ఇదే నారాచరసము. దీనిని నిశ్శంకతో సేవింపవలెను ప్లీహాదులు తొలగించును దీనిని సాధువిరేచనములగును. ॥౩౮॥

—♦ (16) నిత్యానందరసం ♦—

శ్లో॥ శూలేంధకతామ్రకాంస్యేఖరటి లోహం చ గౌరం సమం
శంఖం చూప నరాటికాతి సఖిలై స్తుల్యం పృథ క్మర్దయేత్।
నిత్యానందరసం కటుత్రయశరీ దారుద్వయైలావచా
పథ్యామూలపిరంగపారవపుమా చవ్యానరా తూవరైః॥ ॥౩౯॥

పాదరసము గంధకము తామ్రభస్మము కంస్యభస్మము మంగభస్మము లో హభస్మము హరిదళము సమానభాగములు వీటన్నిటి సమానము శంఖభస్మము

గశృంభ్మము (యీరెండుకలిపి సమానము) వీటిని త్రిగటికములు కచ్చూరాల చేత దారు కృద్ధదారు ఏలకులతీగెల రసకర్కాలు పిప్పలిమోదు వాయుగడంగాలు చిరుబొద్ది బోడసంము చక్యము త్రిఫలములు అనువాటికపాయముతో ప్రత్యేక ప్రత్యేకముగా శుద్ధిపరచలయును. ఇది నిత్యానంచరసము. ॥౨౯॥

శ్లో॥ వాతశ్లేష్మభవం చ రక్తపలలవ్యాప్తం చ మజ్జాశ్రితం
హన్యా చ్ఛ్లీపదమాంత్రివృద్ధి మనిలవ్యాధిం కృమీనర్బుదం।
అర్శోరోగభగందరామయగదవ్యాధీ నశేషా నిదం
దద్యా ద్దివ్యదృక్కృదాత్మశక్తినిపుణ శ్శీఘ్రాంబునా శ్లీపదే॥

యీనిత్యానందరసమును చల్లనినీటితో సేవింపవలయును. వాతశ్లేష్మముల్లపుట్టి రక్తమాంసమేదోగతిమయిన శ్లీపదవ్యాధిని (బోదను) అంతర్వృద్ధిని వాతవ్యాధిని కృములను అర్బుదములను మూలవ్యాధిని భగందరములు గుదరోగమును పోగొట్టును. తెలివికలవైద్యుడు శ్లీపదవ్యాధియందు ముఖ్యముగా దీనినే వాడుకలయును. ॥౩౦॥

(17) పరితాపలంకేశ్వరం

శ్లో॥ ఏకాంశం విషగంధసూతపటలం శంఖం చ లోహం కటు
ర్వస్వర్ధ్యగ్నిమితం కిలైకమటవీశుష్కం కృమా ల్పేషయేత్
దంతార్శోనిలసూతికాగ్రహణికు ష్ఠశ్లీష్మజ్వరాన్నన్వతే
శంకీకృష్ణఫలత్రియూఽర్దకరసైః పారితాపలంకేశ్వరమ్॥ ॥౩౧॥

వాళి గంధకం పాదరసము అభ్రకము ఒక్కొక్కభాగము శంఖభస్మము రెండింటిభాగములు లోహభస్మము నాలుగుభాగములు పిప్పళ్లుమూడుభాగములు ఆడవిపిడకలు (ఏడుపిడకలభస్మ) పత్రపారదభాగము వీటిని కలిపి సూరణలయును ఇదిపరితాపలంకేశ్వరము దీనిచేత దంతరోగములు మూలవ్యాధులు వాతవ్యాధులు మూత్రాఘాతము గ్రహణిరోగము శ్లేష్మజ్వరములు శమించును యీఔషధమును రెండింటి మిరియాలు కరక్కాయ వుసిరికలు అల్లము వీటిరసములతోను కషాయములతోను తత్వానుకూలమును అనుసరించి సేవింపనగును॥ ॥౩౧॥

(18) పరిజాంశికరసం

శ్లో॥ భాగాష్టమాంశం [illegible] పభు
[illegible]

వోహం తులాత్ర్యంశక మేకవారం
కన్యాజలై ర్మర్ద్య మసృగ్దరాంతకం॥ 13॥

రసము శుంగము రజతము గంధకము ఇవి గవ్వధిస్మము ఒక్కొక్కభాగము లోహభస్మము తులములోమూడవభంతు వీటిని కలబందరసముతో ఒకరోజు మర్దింప వలెను ఇదిప్రదరాంతకరసము దీనిని యుక్తానుపానములతో సేవించుటవలన స్త్రీల కుసంధవించు అన్నివిధములైన కుసుమరోగములు శమించును. ॥13॥

—♦ (19) పూర్ణచంద్రోదయం ♦—

శ్లో॥ గంధస్వర్ణరసంకలైర్వసుభిః కన్యాఽపరికార్వాసజై
స్సమ్మర్ద్యాథ నిధాయ కాచవివరే సంవేష్ట్య మృత్కర్పటైః
అగ్నౌ తీవ్రపచే ద్దినాని సికతాయంతే చ చంద్రోదయం
యోషిద్దర్వనుదుత్తమౌషధమిదం తాంబూలపత్రాశితం॥

నూరింటంతమాత్రమునవే భస్మము కాతగినంత వలుచనయిన బంగారపురేకలు ఒకభాగము పాదరసము రెండుభాగములు గంధకము పదహారుపలములు వీటినిమొ ర్రిపత్తిపూవులరసముతోనున్ను కలబందరసముతోనున్ను మర్దించి గాజుకుప్పియం దుంచి గుడ్డలుచుట్టి మట్టిపూసి మూడురోజులు వాలుకాయంత్రమునందు సామాన్య మయిన అగ్నితోపచనముచేయగా చిగురుటాకువలె సుందరమయిన భస్మముఅగును ఇదిపూర్ణచంద్రోదయము దీనిని మాషప్రమాణము తేనెపాకుమధ్యనుంచి నమిలిమిం గినయడల మిక్కిలిన దోన్మత్తులయిన స్త్రీల గర్వమునడంచు వాడగును॥ ॥33॥

—♦ (20) వైశ్వాంతకరసం ♦—

శ్లో॥ ఏకాంశం విమలైంధవం చ సుమహీశృంగం షడంశాన్వితం
ద్వ్యంశం సింధుర మవ్యరూపదరిదం త్ర్యంశం సుమర్ద్యం దృఢం
జంభీరేణతు వైశ్వశాంతికరసం మాషప్రమాణంభజే
ద్వైశ్వాజీర్ణముఖామయభ్రమవమాన్హిక్కాగ్నిమాంద్యాన్హరేత్

నాభి సైంధవలవణము ఒక్కొక్కభాగము తెల్లజీలకర్ర ఆల్లము ఆరేసిభా గములు. రససింధూరము రెండుభాగములు, ఇంగిలీకము మూడుభాగములు. వీటిని నిమ్మపండ్లరసముతో మర్దింపవలెను. ఇది వైశ్వాంతకరసము దీనినిసేవించినయడల వైశ్వములు అజీర్ణములు నోటిపూతలు భ్రమ (బ్రష్టితిరుగుట) వాంతి ఎక్కిళ్లు అగ్ని మాంద్యము ఈవలసించును. ॥34॥

—♦ (21) బాలసూర్యోదయం ♦—

శ్లో॥ ఏకాంశం దరదం రవిప్రియమథోద్వ్యంశం తృభాగంవిషం
తుల్యం పర్వతసంభవం శరమితం చార్ధాంశకం చామరం
శ్యామం సర్వసమం సమీకృతి మిదం శ్రీబాలసూర్యోదయం
నానావ్యాధిసమాగతజ్వరహరే యుక్తానుపానైర్జయేత్॥ 13॥

రసము ఒక భాగము శొంఠి ఒక్కటిన్నర భాగము ఉశిరిక ఒక్కటిన్నర భాగములు గంధకము పావు మూడొంతుల భాగములు ఆభ్రకము అయిదు భాగములు ఇంగుళఅర్ధభాగము మిరియాలు పిప్పళ్ళు ఇవన్నీ సమానము వీటిని ఏకముచేయుటలయును ఇది బాలసూర్యోదయము దీనిని యుక్తానుపానముతో సేవించిన యెడల అన్నివిధములయిన రోగములనుండి పుట్టిన జ్వరములు శాంతినొందును॥

—♦ (22) భేదిజ్వరాంకుశం ♦—

శ్లో॥ ఏకాంశం విషపారదం ఒలివసాద్వ్యంశం చభాగ్యకం
పంచాంశం మరిచం షడంశయుతితం దాంతంచ చామదయం
మర్దాత్తైర్బహుఫుద్గవై స్సజలం చానాతపే శోషయే
ద్దద్యా దార్ద్రిసానుపానసహితం భేదిజ్వరాద్యంకుశం॥ 13॥

పాళ్ళు పాదరసము ఒక్కటి ఒక భాగము గంధకము రెండు భాగములు మిరియాలు అయిదు భాగములు వేపాకులు అరుభాగములు వీటినిముగ్గ కుడ్లురసముతో రెండుయామములు మర్దించవలయును ఇది భేదిజ్వరాంకుశము దీనిని జ్వరపర్వకాలమందు అల్లపురసముతో ఇవ్వవలయును. 13॥

—♦ (23) మాలినీవసంతరసం ♦—

శ్లో॥ రసకయుగళభాగం వేల్లజం చైకభాగం
ద్వితయమపి చ మర్త్యం వాసరాణాం త్రయేణ।
రుగుచితమనుపానం నింబనీరేణ భావ
జ్వరహర మధ కుర్వా న్మాలినీపార్థివసంతం॥ 32॥

కర్పరకెండుగాగములు విడియాలుభాగము వీటినిశేరుచెక్కరసముతో మూడురోజులుమర్దింపవలెను ఇవియే లిఖితప్రకారము దీనితో శ్వానుపానాదులతో సేవించినయెడల సమస్తవిషమజ్వరములు శాంతించును॥ 33॥

శ్లో॥ జీర్ణజ్వరే ధాతుగతేఽతిసారే
రక్తాన్వితే రక్తవిమోక్షరూపే।
జ్వరేస్థిగే మాంసగతే పురాణే
వల్లద్వయం దుగ్ధ మతీవ పథ్యం॥ 13వ॥

దీనిచేత జీర్ణజ్వరము ధాతుగతజ్వరము అతిసారము రక్తాతిసారము రక్తనిష్ఠీవనములు అస్థిగతజ్వరము మాంసగతజ్వరము పురాణజ్వరము శమించును పాలుపథ్యము॥ 13వ॥

(24) మేహనంగరాజీయం

శ్లో॥ త్ర్యంశం త్రిపుర్గంధక మేకభాగం
సూతం విశైకేన కుమారికార్ద్ధ్యా।
సమ్మర్ద్య కాచే సికతాఖ్యయంతే
దినం పచే న్మేహకనంగరాజం॥ 13గ॥

వరాగధస్మ గంధకము మూడేసి భాగములు పాదరసము ఒకభాగము వీటినిక లబంధరసముతో ఒకరోజునూర్చించి కానకుప్పెయంచుచి వాలుకాయుత్రిమంచు ఒకకోజువండుంలెను ఇది మేహనంగరాజీయము మేహనంగేశ్వరునికూడా కొన్ని కొన్ని గంధములయుంగు చేర్చి నఒడినది ఐనని తత్వానకూలానుపానములతో సేవించియుడల సమస్తమేహవ్యాధులు కూంతించును॥ 13గ॥

(25) మృత్యుంజయరసం

శ్లో॥ గంధం మూలసమోచితం గణకణం చైకైకభాగం విషం
తద్వ్యంశం త్రిపురాంతిబీజ మథవా సిక్తంసుదర్వం జలాత్
తత్తద్రోగయుతానుపానకలితం హన్యా త్సమస్తజ్వరా
న్వ్యామస్యాంతర ఏవ రోగనిచయం మృత్యుంజయోయం రసః॥

గంధకము పిప్పలిమూలము (నాడి) నిరిమూలు పాలిగారం పిప్పళ్ళు వాళ్ళి ఒక్కొక్కభాగము వీటికన్నటికిన్ని చెట్టి పు పాదరసమునుగాని ఇంగిలీకమునుగాని చెల్చి నీటితోమర్దించియు ఆవిమృత్యుంజయరసము దీనినిరోగయుక్తానుపానములతో సేవించియుడల సమస్తజ్వరవ్యాధులుఒకయామములోపలనేకాంతినొందును మరియు సకలరోగములు కూంతించును॥

(26) రోగరాజగర్వభంగరసం

శ్లో॥ పారాగాగరచవ్యజీరక [illegible]
జాజీ చంద్రియవాఖిమోచిలకో ర్వ్య మూలమూలాంగాః

కుంచా స్వర్ణపహింగువేల్లవిషదా తుల్యం విభాగం వరా।
చూర్ణం సర్వసమంచ గుగ్గులురజ స్సమ్మర్దయే న్మాషికాత్ ॥

ఓషధాది (చిరుబొద్ది) శొంఠి, పిప్పళ్ళు, మిరియాలు, పిప్పళ్ళ, గంటిభారంగి, వస, రేణుకలు, బాజీగాయ, కొడిశపిత్తులు, వాము, కటుకరోహిణి, చాగదుంపలు, పిప్పలిమోడి, చిత మూలము, గజపిప్పలి, వెల్లగాలు, ఇంగువ, చాంపు విడంగాలు, అతివస, ఇవి సమానభాగములు, ఈఅన్నిటికిని, రెట్టింపు త్రిఫలచూర్ణము, యీమొత్తమునకు సమానము గుగ్గిలము, వీటిని, తేనెతో మర్దింపవలయును ఇదియోగరాజ గుగ్గులు ॥౪౧॥

శ్లో॥ యోగరాజపురనామభేషజం। కుష్ఠగుల్మహృదయామయాపహం
శూలమూలగుదపాండ్వపస్మృతి। శ్వాసకాస మపి యోనిపీడనం ॥

ఈయోగరాజగుగ్గులను సేవించుటచే, కుష్ఠరోగము, గుల్మము, హృద్రోగము, శూల, మూలశంక, పాండువు, అపస్మారము, శ్వాస, కాస, యోనిశూల, హరించును. ॥౪౨॥

—♦ 27) రజతచంద్రోదయం ♦—

శ్లో॥ రౌప్యం భాగయుగం రసం గజమితం గంధం కలాసమ్మితం,
సమ్మర్ద్యా బలయా త్రివాసరమితం గంపాచయే ద్వాలుకే।
హన్యా త్సర్వవిధానుపానసహితో రౌప్యాది చంద్రోదయం
శుక్లవ్యాధిసమస్తమేహజగదా ఽఽయాసాగ్నిమాంద్యజ్వరాన్ ॥

రౌప్యభస్మ రెండుభాగములు, పాదరసము యెనిమిదిభాగములు, గంధకము, పగడపొరుభాగములు, వీటిని కలాంగరసముతో మర్దించి, వాలుకాయంత్రమున మూడురోజులు వండవలెను ఇది రజతచంద్రోదయము వీనిని తత్తద్యానుకూలానుపానము మిలతో సేవించినయెడల శుక్లనష్టము, సమస్తమేహములు, మేహనిదానూపద్రవములు, అగ్నిమాంద్యము, జ్వరమును శాంతినొందును ॥౪౩॥

—♦ (28) రసరాట్ ♦—

శ్లో॥ ఏకైకం రససింధురం చ దరదం కర్పూరకం హింగుళం
చాతుర్భాగమయో రజోబలివసాఽష్టాంశం కుమారీద్రవైః।

సమ్మర్ద్యైవ పచేత్కరావపుటకే కన్యాదళైర్మర్దయేత్।
తన్యాదేత దసరా ట్సమస్తకఫజా న్వాతామయాన్నాశయేత్।

రసనేందూరిము, పాదరసము, కసకరుప్పరము, ఇంగిలీకము ఒక్కొక్కటి భాగము లోహము నాలుగు భాగములు, గంధకము యెనిమిది భాగములు వీటిని కలబందరసముతో మర్దించి మూకుళ్ళలో పుటము వేయవలయును ఇది రసరాట్. దీనిని యుక్తానుపానములతో సేవించుటవలన కఫజనితవ్యాధులన్ని, వాతజనితవ్యాధులన్ని ఉపశమించును.

(29) రామబాణగుళిక

శ్లో॥ పారదామృతలవంగగంధకం భాగయుగ్మ మురిచేన మిశ్రితం।
అత్రిజాతిఫల మర్ధభాగకం తింత్రిణీఫలరసేన భావితమ్ ॥౪౫॥

పాదరసము, కరక్కాయపెచ్చులు, లవంగాలు, గంధకము, ఒక్కొక్కటి భాగములు, మిరియాలు రెండుభాగములు, జాజికాయ అరభాగాలు, వీటిని చింతపండు రసముతో మర్దింపవలయును

శ్లో॥ మాషమాత్ర మనుపానసేవితం రామబాణగుళికారసాయనం।
నాగపత్ర మరిచేన భక్షితం సద్య ఏవ జరరాగ్నివర్ధకమ్ ॥౪౬॥

ఇది రామబాణగుళిక దీనిని మాషపరిమాణముగ అనుపానవిశేషములతోను మిరియాలు, తమలపాకులు, వీటి రసముతోను పుచ్చుకొనిన జఠరాగ్ని వృద్ధినొందును

30 లక్ష్మీవిలాసరసం

శ్లో॥ జంబీరేణతు హింగుళం దృఢతరం సమ్మర్ద్య సంశోషయే
దద్యో తే తదిదం నిధాయ సహసా నారంగనాఖ్యే ఫలే।
ఆవేష్ట్యాంశుకకర్పటేన తదువరి మృల్లేప్య దద్యా త్పుటం।
హన్యా ద్దాలకఫామయా నతితరాం లక్ష్మీవిలాసో రసః ॥౪౭॥

ఇంగిలీకమును నిమ్మపండ్లరసముతో బాగుగా మర్దించి నీడ నారబెట్టి దానిని నారింజపండులో పెట్టి, పయిన గుడ్డచుట్టి, మట్టిపూసి, పుటము పెట్టవలెను. ఇది లక్ష్మీవిలాసరసము. దీనిని సేవించినయెడల చంటిపిల్లలకు కలిగెడు సమస్తవిధములైన శ్లేష్మరోగములు శమించును. ॥౪౭॥

—♦ (31) లఘుకర్పూరాదరసం ♦—

శ్లో॥ ఏకాంశేంచ సువర్చలంతు దరదం ద్వ్యంశం మరీచం తథా
టంకం గంధకమేవ తుల్య మనలం ఘుంఠీలవంగం కణా ।
లోహం మూల మమూని చామ్లజరసై స్సమ్మర్దయే త్పప్రథా
తక్కోష్ణేవ పిబే దజీర్ణహరణం కర్పూరనామౌషధమ్ ॥౪౮॥

సౌవర్చలవణము, సొంఠిరసము ఒక్కొక్కభాగము మిరియాలు, దాలిచినారము, గంధకము, చిత్రమూలము, శొంఠి, లవంగాలు, పిప్పళ్ళు, లోహము, పిప్పలిమూలము, రెండేసిభాగములు పిట్టను ఆమ్లద్రవ్యములచే ఏకభావనలు చేయవలయును ఇది లఘుకర్పూరాదరసం దీనిని పెద్దగుగ్గిలతో సేవించినచో సర్వవిధ జీర్ణములు శాంతించును మాదీఫలము, నిమ్మ, నారింజ, ఉమ్మడిచెట్ల, చిరుపిట్టరసము గాయము ఫలములచాస్లు మనుజుడు ॥౪౮॥

—♦ (32) లఘుచంద్రోదయం ♦—

శ్లో॥ గంధం పారద మభ్రకం గిరిభవం వంగం సమం చైలకం
రంభామూలజలేన యామనియమా త్సమ్మర్దయే ద్యత్నతః ।
పిత్తానేకసమస్తశామిలగదా మేహామయా న్సత్వరం
హన్యా త్సర్వవిధానుపానసహితశ్చంద్రోదయోయం లఘుః ॥

గంధకము, పాదరసము, అభ్రకము, కిర్మాణిశిలలు, వంగభస్మము, ఏలకులు, దరూనాభాగములు, పటిని ఎనిమిదిభాగములు అరటిమొదలి రసముతో రెండేసిగంటలనాలుగుసార్లు నూరవలయును ఇది లఘుచంద్రోదయము, దీనిని తగినఅనుపానములతో సేవించినచో పిత్తప్రకోపములనాలుగువిధములైన ప్రమేహములు, అన్నివిధములైన వాతరోగములు నిశ్చయముగా శాంతినొందును ॥౪౯॥

—♦ (33) లఘునారాయణకవచం ♦—

శ్లో॥ రససింధూరము లోహాస్రక్కటకం త్రిపుకం భూతుణసీసమర్దితం ।
నవఘుస్రం సకలామయాపహం లఘునారాయణ వర్మనామకం ॥

రససింధూరము, లోహము, ఇంగిలీకము, తామ్రభస్మము, వంగభస్మము, వీటిని భూతులసారసముతో తొమ్మిదిరోజులు మర్దించవలయును ఇది లఘునారాయణ

కవచము చిటీ గోళీయుండలు నిండుగా నేసి చిన్న పుట్టీపుమీదయిన ఫ్రేమ్ర వ్యాఖ్యలు ఊరకొని సుము ॥౩౮॥

—♦ (34) లోకనాథరసం ♦—

శ్లో॥ లోకనాథరస మేకభాగకం మాంసురం చ వటకా మరీచకం।
ద్వ్యంశకం ఘృతమాలపత్రికా స్మర్దయే త్తమధునాక్షయావహం

మాండ్మూరభస్మము, గిప్పనస్మము ఒక్కొక్కభాగము, మిరియములు, రెండు భాగములు, వీటిని నెయ్యి, తెమలపాకులరసము, వీటితో మర్దింపవలయును ఇది లోకనాథరసము, దీనిని తేనెతో సేవించినయెడల సకలవిషమములయిన క్షయరోగములు, శమించును ॥౩౯॥

—♦ (35) వసంతకుసుమాకరం ♦—

శ్లో॥ గాంగేయం రజతం ద్విభాగ మురగం కాంతం త్రికుత్ర్యంశకం
చాతుర్భాగక మభ్రవిద్రుమరసం ముక్తాఫలానాం రజః।
గోక్షీరేక్షురసాఽటరూష కదలీ శ్రీపీతనీరద్వయై
ర్భాజీపద్మసుబద్రికై రపి వృధ కన్యక్తకిమాద్యావయేత్ ।

సువర్ణభస్మము, కనకక్షీరిభస్మము రెండేసిభాగములు సీసభస్మము, నాగభస్మము రెండుభాగములు, వెండిభస్మము మూడేసిభాగములు కృష్ణాభ్రభస్మము, పగడభస్మము, ముత్యభస్మము, నాలుగేసిభాగములుగా వీటన్నిటి ఆవుపాలు, చెరుకురసము, అడ్డసరము, తులసిరసము, మంచిగంధము, పసుపు, పసుపచేరు, కట్టవేరు, వీటి కషాయములలోను, మాలతీపుష్పపుష్పాల (మాలపుష్పాల) పద్మములు వీటి రసములలోను పర్యాయాలుగా ఏడేసిరుద్రాక్షి ప్రమాణముగా ఎండబెట్టుకొనవలయును ॥౪౦॥

శ్లో॥ కిస్తూర్యా లఘునా వసంతకుసుమాకారం నామకం।
సేవే చ్ఛర్కరయా ద్విపల్లవటికాం హన్యాజ్జరాం పాండుతాం।
శూలోన్మాదవిషప్రయోగసకలతృష్ణక్షయాఽశ్మయూ
న్మాంతా యూవనగర్వభంగపటుతాం పాప్నోతి తత్సేవకః ॥౪౧॥

పూర్వభావనచేసిన కస్తూరిని కలపవలయును. ఇది వసంతకుసుమాకరమును, దీనిని రెండువల్లములు, పరిణామము, పంచదారతో సేవించిన యెడల ముదిమి, కామలవు, శూల, ఉన్మాదము, విషప్రయోగజనితరోగము, తృష్ణారోగము, క్షయ, గిక్తవ్యాధి, కాంతిచుచును మరియు దీనిని సేవించినవారు స్త్రీల యౌవనగర్వమును భంగపరుచుటలో సామర్థ్యముకలవారగుదురు. ॥౪౧॥

—♦ (36) వాతగజాంకుశం ♦—

శ్లో॥ అష్టాంశం విషముష్టిగంధకరసం పథ్యేకతః కేవలం
తథ్యాంశం చ త్రిఫలం కటుత్రికమిదం జంభ్వాంభసా మర్దయేత్।
నామ్నా వాతగజాంకుశో మునివరైర్నిర్ధారితోయం రసః
వాతాశీతి వినాశనే రుచిహితైర్యుక్తానుపానైర్భజేత్ ॥౩౪॥

పిప్పళ్ళు, మిరియాలు, సొంఠి, ఆముదపుచెట్టు యొక్కవేరుచూర్ణములు, త్రిఫలచూర్ణము, త్రికటుచూర్ణము సమానంగా కలిపి ఒక పాలు, పిప్పళ్ళ కషాయముతో మర్దనచేసి బఠాణీ ప్రమాణమాత్రలుగా చేసి ఎండించి ఉంచుకొని తగిన అనుపానములలో వాడుచుండిన 80 వాతవ్యాధులు నశించును ॥౩౪॥

—♦ (39) వాతరాక్షసం ♦—

శ్లో॥ కాంతిం గంధకమభ్రకం మృతరసం తామ్రం సమాంశం తథా
వర్షాభూతికటుత్రయాగ్నితులసీభిర్నోద్భవానాం రసైః।
సమ్మర్ద్య త్రిదినం పృథగ్లఘుపుటం దత్వా పునస్సంచితం
విఖ్యాతం భువి వాతరాక్షసమిదం సర్వానిలోన్మూలనమ్ ॥౩౫॥

కాంతిలోహము, గంధకము, అభ్రకభస్మము, రసభస్మము, తామ్రభస్మము, పటికబెల్లగిలిజేరు, శొంఠి, పిప్పళ్ళి, మిరియాలు, చిత్రమూలము, తులసి, తిప్పతీగ వీటియొక్క— నిజరసములతో ప్రత్యేకప్రత్యేకముగా మూడేసి రోజులు మర్దనాచేసి సమ్మటలఘుపుటం పెడివలయును ఇది వాతరాక్షసము దీనిని ఎవరెవరు ఏయే అనుపానములతో సేవించినయెడల సమస్తవాతవ్యాధులు శాంతించును ॥౩౫॥

—♦ (37) వాతవిధ్వంసి ♦—

శ్లో॥ తామ్రాభ్రతీక్ష్ణనాగగంధమరిచం లోహం రసం టంకణం
చైకైకాంశ ముదీరితం కటువిషం సార్ధం చతుర్భాగకం।
సమ్మర్ద్య త్రిదినం పృథక్పృథగపి క్షుణ్ణం త్రివారం కణా
భూకాశానలనాగరోషణరుజా భృంగద్రవైః తత్పరమ్ ॥౩౬॥

తామ్రభస్మము అభ్రకభస్మము, వంగభస్మము, సీసభస్మము, గంధకభస్మము,

మిరియాలు, కాంతిపిప్పళ్ళు, పొదరసము, వెలిగారము, కొంచెము బంగారుభాగము, నాగ నాలుగున్నరభాగములు, పీటని ఎప్పళ్ళు, వేలతాడిగడ్డలు, చిత్రమూలము కొంచెం, మిరియాలు, చుంగిల్వకోష్ఠు, గుంటగలగర పీట రసములతోనున్ను,

శ్లో॥ నిర్గుండీవిజయార్ద్రివాసజరసై ర్జంబీరనీరై ర్దినం
సమ్మర్ద్యం వివిధానుపానసహితం స్యా ద్వాతవిధ్వంసకం।
ప్లీహాపస్మృతికుష్ఠమాంద్యకఫరు క్కూలగ్రహాణ్యామయా
న్సర్వాన్పర్శనసన్నిపాతజనితవ్యాధీ న్నిహన్యా ద్ధ్రువం ॥ 42 ॥

వావిలి, నింబాయి, ఉల్లము, ఉడ్డిసాము పీట కిపాములతోను, నిమ్మపండ్ల రసముతోను ప్రత్యేకప్రత్యేకముగా మూడేసిగోళీలు చొప్పున కల్పించి వాత విధ్వంసి దీనిని అనుపానభేదములతో సేవించినయెడల ప్లీహగోగములు, అపస్మారము, కుష్ఠము, అగ్నిమాంద్యము, కఫగోగములు, శూలలు, గ్రహణి, సన్నిపాతములు మొదలయినవి శాంతించును ॥42॥

—♦ (39) విజయసింధూరం ♦—

శ్లో॥ త్ర్యంశం పారదనాగవంగరజతం చాష్టాదశాంశం నభ
స్సమ్మర్ద్యైవ నిధాయ శాచవివరే కన్యావిలాసద్రవైః।
పశ్చాద్వాలుకయంత్రకే సముచితం కాలం పున ర్మర్ద యేత్
పూర్వాభ్యాం విజయాఖ్యసిందుర మిదం మేహానశేషాన్హ రేత్ ॥

పాదరసము, సీసపిండము, వంగపిండము, వెండిపిండము, ముగ్గురిపిండములు, గంధకము పద్దెనిమిదిభాగములు, పీటని కలంచగసతోను, గుమ్మాయితోను, కిపాయముతోను మర్దించి కాచెకుప్పెయందు దూది వాలుకము [illegible] యీ ౌషధమంతయు యుక్తముగా చిందూరించేవరకు ఆగినంచలాలను పునఃపునఃపోసి వనిల భూగోళ్కిరసములతో పర్దించవలెను ఇది విజయసింధూరము దీనిని పత్థ్వాను పానానుపానములతో సేవింపగ సమస్తవిధమలయిన మేహాములు శాంతించును

—♦ (40) శీతాంశురసం ♦—

శ్లో॥ ఏకాంశం హరితాళకం మనుశిలా ద్వ్యంశం తథా వ్యోషకం
మర్ద్యం నింబజలేన సుందతరం శీతాంశునామా రసం।

హన్యా త్కాసవిషాఽరుచిజ్వరవమిశ్వాస్రానిలప్లీహరు
గ్గుల్మానాహపిచండకామలముఖా న్తత్వానుకూలదర్శనాత్। (౫౯)

నారదళిము, మణిశిల, ఒక్కొక్క భాగము, తిక్కలుకపులు రెండుభాగములు, వేప
కొల్లగింజతో వ్యాపువుగా మర్దించవలెను. పై శీతాక్షరసము దీనిని తమ్మపా
పాణపశోషములతో సేవించినయెడల గాస, ఉపప్లీహోదావర్తవ్యాధి, అరుచి,
జ్వరము, వాంతులు, శ్వాస, వాతము, ప్లీహగుల్మ ఘోరవ్యాధులు, కడుపుబ్బ
రము, ఊర్ధ్వశ్వాసము, రక్తమిలా మొదలగు వ్యాధులు తొలగిపోవును. (౫౯)

—♦ (41) శూలకుఠారం ♦—

శ్లో॥ దంతీ బీజరసేంద్రగంధకవిషం గౌరం వరా తూత్థిణా
టంకం తామ్ర మనూని ఖూర్జకవరై స్సమ్మర్దయేత్సుందరం।
సేవే తూలకుఠారమార్ద్రకరసై ర్గుంజావిమాణం తతో
హన్యా తూలశతాని రాజసగణం తద్విష్ణుచక్రం యథా ॥ 60

నేల ఉసిరి, వాయువిడంగము, గంధకము, పటిక, నాగార్జునము, చిత్రమూలము
తోడి, పిప్పలి, చుక్కకూర, వెలిగారము, తామ్రభస్మము, వీటిని సమంబులగా కొ
నదముతో మర్దించవలయును. ఈ శూలకుఠారము దీనిని అల్లపుచ్చరసముతో సేవించు
టవలన విష్ణుచక్రము, ఇంద్ర వజ్రము, ఎట్టి దుర్భేద్యములయిన శూల
లను భేదించుచున్నది ॥౬౦॥

—♦ (42) మర్కటాం ♦—

శ్లో॥ ఏకాంశం దరదం షడంశ ముదితం గంధం కుమారీరసై
ర్మర్దర్యం త్రింశదహాని కాచవివరే తీవ్రాస్య వచే ద్వాలుకే।
ఏత త్తద్గుణమామయోచితరసై స్సంసేవితం సత్వరం
హన్యా దింద్రియనష్టకార్శ్యవదన వ్యాధివ్రమేహజ్వరాన్ ॥

పాదరసము ఒక భాగము, గంధకము ఆరుభాగములు, వీటినికి లబందరసముతో
మూడ్రోజులు మర్దించి కాచకుప్పయందుంచి, వాలు కాయంత్రమున, వండివలయు
ను ఇది షడ్గుణము దీనిని రోగయుక్తానుపానములతో సేవించినయెడల శుక్లనష్టము,
శుష్కాంగిట, నోటెల్లాత్తు, ప్రమేహములు, జ్వరములు, శాంతించును. ॥౬౧॥

(43) సన్నిపాతభైరవి

శ్లో॥ ఏకాంశం రసగంధతాళకశిలా టంకం విషం త్ర్యంశకం
వంగం సర్వసమం, హుతాశనభిమ గ్జంబీరనీరైః పృథక్ ।
సమ్మర్ద్యం దినమేవ భైరవ మిదం స్యా త్సన్నిపాతా దిమం
తత్తద్రోగయుతానుపానసహితం హన్యాదనేకామయాన్ ॥

రసము, గంధకము, తాళకము, మణిశిల, వెలిగారము, ఒక్కొక్కభాగము, నాల్గి మూడుభాగములు, ఇంగిలీకము, వీటికన్నిటికి సమానము. వీటిని చిత్రమూలం కషాయము, అల్లపురసము, నిమ్మపండ్లరసములతో ప్రత్యేకప్రత్యేకముగ ఒక్కొక్కరోజు మర్దించవలయును. ఇది సన్నిపాతభైరవి దీనిని ఆయా రోగోచితానుపానములతో సేవించినయెడల అనేకవిధములయిన వ్యాధులు శాంతిపొందును ॥౬-౭॥

(44) స్వచ్ఛందభైరవి

శ్లో॥ ఏకైకాంశ ముదీరితం బలివసాసూతం విషం జాతికం
త్వర్ధాంశం సకలై స్సమం కటరజ స్తాంబూలపత్రీదవైః ।
స్వచ్ఛందాద్యకభైరవం భిషగిదం సంయోజయే (ద్యత్నతః)
చ్ఛ్రీద్ధయా
ఎల్లీదోగిసుమూర్ధ్నికోత్థితగ్రహై ర్జీర్ణజ్వరే పీనసే। ॥౬-౩॥

గంధకము, పాదరసము, నాల్గి ఒక్కొక్కభాగము, జాజికాయ అర్ధభాగము, వీటికన్నిటికి సమానము పిప్పలిచూర్ణము, వీటిని తమలపాకులరసముతో మర్దింపవలయును ఇది స్వచ్ఛందభైరవి. దీనిని తమలపాకులు, తుమ్మిపువ్వులు, అల్లము, వీటి రసములలో దేనితోనయినను వైద్యుడు ప్రయత్నపూర్వముగా శ్రద్ధవహించి యిచ్చిన యడల జీర్ణజ్వరము, రొంప మొదలయినవి హరించును. ॥౬-౩॥

(45) సిందూరభూషణం

శ్లో॥ ఏకైకాంశమయో రజస్త్రిపుశిలాజిద్గంధకం విద్యుమం
టంకం హింగుళ మభ్రకం సముదితం సర్వై స్సమం సిందు ం
మర్ద్యం హంసపదాంబునా సముచితం సిందూరకం భూషణం
గర్భిణ్యామయపైత్తికజ్వరమిమం స్నాన్యా త్త్రిదోషజ్వరా ॥౬-౪॥

తా॥ కాంతలోహము, వంగభస్మము, శిలాజిత్తు, గంధకము, పగడభస్మము, వెలిగారము, ఇంగిలీకము, అభ్రకము ఇవి ఒక్కొక్కభాగము, వీటి కన్నిటికి సమానము రసచించూరము; వీటిని హంసపాదియాకు రసముతో తగినంతసేపు మర్దింపవలయును. ఇది సిందూరభూషణము దీనిని రోగోచితానుపానములతో సేవించుటవలన గర్భిణీ స్త్రీలకు సంభవించు సమస్తవ్యాధులన్ను, పైత్యసంబంధమయిన వ్యాధులున్ను జ్వరములన్ను, వాంతులన్ను, త్రిదోషజనితవ్యాధులన్ను ఉపశమించును. ॥౮౪॥

(46) సింహపత్రీపాలనం

శ్లో॥ సూతం గంధకకల్పనాభగరళం వైనైకభాగాన్వితం
మర్ద్యం హంసపదాంబునా పరిమితం యుక్తానువానైర్జయేత్ ।
అభ్యంగం చ జలోపచార ముదితం పథ్యం చ దగ్ధోదనం
వాతశ్లేష్మజవర్దోషశమనం సింహపత్రీపాలనం॥ ॥౮౫॥

తా॥ రసము, గంధకము, నాళి, గరళము, (పామువిషము) వీటిని హంసపాదియాకు రసముతో మర్దింపవలయును. ఇది సింహపత్రీపాలనము. దీనిని మితపత్యకారము రోగోచితానుపానములతో సేవించినయెడల వాతశ్లేష్మజనితము లయిన సకలవిధవ్యాధులను ఉపశమించును ॥౮౫॥

(47) సూతరాజీయం

శ్లో॥ షడ్భాగం తిలజం రసం రవిసుహృత్ క్షార్యస్య షోడశాంశం తథా
గంధం సైంధవ మష్టభాగ ముదితం జంభీరజై ర్వాసరం ।
సమ్మర్ద్యాతపశోషణేన రుచిరం సూతాదిరాజీయకం
నేవే తార్ద్రిజలేన మారిచరసా ద్వ్యేష్మాణిలా న్నాశయేత్ ॥

తా॥ వెలిగారము 6 భాగములు, పాదరసము, తామ్రభస్మము 16 శేని భాగములు, గంధకము. సైంధవలవణము 8 వేసి భాగములు వీటిని నిమ్మపండ్లరసముతో ఒకరోజు మర్దించి, ఎండిలో పెట్టవలయును. ఇది సూతరాజీయము. దీనిని అల్లము, లేక మిరియాలు వీటి కషాయముతో సేవించినయెడల సమస్తశ్లేష్మవ్యాధులు శమించును. ॥౮౬॥

(48) సూతికాభరణం

శ్లో॥ సూతం శాణమితం విషం పలమితం సంచూర్ణ్య కాచాంతరే
క్షీప్త్వా యామయుగం పచే ల్లఘుసుచే స్నాప్య చూర్ణీకామండనం।
సంగృహ్యార్కశరానలగ్న మగదం సూచ్యా క్షీపే న్మాత్రిని
క్షీరేణాఽథ విలేపనే ల్లఘపృజం తాపే దిశే న్మాత్రధురమ్ ॥౬౭॥

తా॥ పాదరసము ఒక శాణము, నాగ ఒక పలను, వీటిని చూర్ణముచేసి గాజుపళ్ళెమునం దుంచి పైనపరియొక గాజుపళ్ళెమును మూసి సంధిబంధముగావించి రెండుయామములు సూక్ష్మాగ్నిచే వండివలయను ఆదిసూచికా (సూచికా) భరణము పైన బోర్లించిన పళ్ళెమున కంటుకొనిన యీ రసౌషధమును సూదిమొనతో తీసిఆసూదిమొనపై వచ్చినంతమందును మార్భటుడైన రోగియొక్క-ఎరస్సుమీ దుంచి' ఆసూది గుచ్చిన స్థలమందు వచ్చిన రక్తముతో యీమందు కలియునట్లు వేలితో మర్దింపవలయును. పిమ్మట ఆవుపాలు కూడా పోసి మర్దింపవలయును. యీ చికిత్సవలన రోగికి తాపము కలిగినేని మధురపదార్థములను శీతలపదార్థములను భక్షింపవలెను. ౬౭॥

(49) సూర్యావర్తి

శ్లో॥ ఏకాంశే కాంశకే మధ్యే సూక్ష్మకరజః కార్యాసబీజాంశకం
టంకం రక్తఫలస్య బీజ మధికం హేమాహ్వికం త్ర్యంశకమ్ ।
ఛిన్నాసత్వకహింగుశం సురుచిరం జంభీర్యజై ర్మర్దయే
చ్ఛార్యావర్తి రరోచకై త్యనమసశ్వాస ఇకా గ్నాశయేత్॥౬౮॥

తా॥ వస, మర్త్యభస్మము, చనుడిపట్టిగింజలలోని పప్పు, పెలిగారము, కాకి దొండిగింజలలోని పప్పు, హేమ కీకభస్మము ఇవి ఒక్కొక్క-భాగము, తిప్పసత్తు, ఇంగిలీకము మూడేసిభాగములు, వీటని నిమ్మపండ్లరసముతోను, అల్లపురసముతోను మర్దించవలెను. ఇది సూర్యావర్తి, దీనిని సేవించుటచే అరోచకము, శైత్యములు, వాతులు, శ్వాస మొదలయిన సమస్తరోగములు నిర్మూలము లగును ॥౬౮॥

(50) హుతాశనరసము

శ్లో। ఏకాంశం శివబీజటంకణబలి త్ర్యంశం విషం మాగిచం
చాష్టాంశం వరజంభజాతపయసా సమ్మర్దయే ద్వాసరమ్ ।

సేవ్యం చార్ద్ధరసా ద్ధుతాశవరసం హన్యా దజీర్ణామయ
ప్లీహోదరోచకసన్నిపాతజవసవ్యాధీ న్విషూచీ రపి ॥ ॥౬౯॥

తా॥ పాదరసము వెలిగారము, గంధకము, ఇవి ఒక్కొక్కభాగము. నాభి మూడుభాగములు, మిరియాలు ఎనిమిదిభాగములు, వీటిని నిమ్మపళ్ళరసముతో ఒక రోజు మర్దింపవలయును ఇది హుతాశనరసము దీనిని అల్లపురసముతో సేవించిన యెడల అజీర్ణరోగములు, గుల్మరోగములు, అరోచకము, సన్నిపాతవ్యాధులు, విషూచి మొదలయిన వ్యాధు లన్నియు శమించును ॥౬౯॥

— ♦ జ్వరనిర్వచనము ♦ —

శ్లో॥ జ్వరో భవే ద్దారుణకాలకోపా
త్సదాగ్నిగామీ సకలాయుర్హారీ ।
పాపాయుషః పీడయతీహ మర్త్యా
న్దుస్సాధ్యరూపా న చికిత్సితస్య ॥ ॥౭౦॥

తా॥ తెరుముగా పథ్యపులకు ముంచి నట్టిముండు రోటువలె రాబోవు రో గమునకు గుర్తయిన జ్వరమన్ను రోగములకంటె ముందుగా సంపాదిస్తమగు చుండును కాన పథ్యరోగముండును ముందుగా యీజ్వరమునకు చికిత్స చేయువల యును. (బంటను సేవించిన పథ్యపు వస్తువులను పుచ్చుకొన్నట్లు జ్వరమునకు చికిత్స చేసిన వాఁ తెరుముగా రోగము నెవఁ ణ ంపిల వచ్చు) ॥౭౦॥

శ్లో॥ జ్వరో భవే జ్జారపాపకర్మ బహ్వాగతల్వం సకలేంద్రియేషు ।
బహిర్గతాశ్చేష్ట ప్రణ రాసు చాంత ర్గతత్వ మేన జ్వరి వారణంహి ॥

తా॥ జారుండగ్ని స్థానమునుండి చెదరి నవ్వారియమలయందును బహి ర్గత మగుటయే జ్వరము బహిర్గతి యయిన యీ వారుగ్నిని తిరిగి స్వస్థానమునకు చేరు కొనునట్లు చేయుటయే జ్వరివారణము ॥౭౧॥

శ్లో॥ రోగస్య హ్యాగో ర్విషమస్థితి ర్వాత
దారోగ్య మున్ప్రకృ యథాస్థితి ర్యేత్ ।
యయా సమస్తాం శ్చికిత్సేతి వదంతి తజ్ఞాః ॥ ॥౭౨॥

తా॥ వాతపిత్తశ్లేష్మములయొక్క వైషమ్యస్థితియేరోగమనియు, వీటియొక్క సమానస్థితియే ఆరోగ్యమనియు యే యే క్రియలవలన యీ ధాతువులు వైషమ్యస్థితిని విడిచి సమత్వమును పొందుచున్నవో, అదియే చికిత్స అనియు చెప్పబడుచున్నది.

శ్లో॥ సర్వేశ్వరానుగ్రహ వర్ధితాంగ వైసర్గికాఽఽజ్యాత్మక వైకృతీనాం । భూయోనుకూలీకరణం చికిత్సావిధాన మాహుస్సు చికిత్సకస్య ॥ 23॥

తా॥ పాణికోటి పగమేశ్వరుం డనుగ్రహించిన ఇంద్రియములయొక్క సహజస్థితికి సంభవించిన పోరాటరూపమైన వికృతులయొక్క సరిచేయుటయే చికిత్స అని చెప్పబడుచున్నది అనగా దేహమునకు సరిపడని పదార్థమును ఇంద్రియములే బహిష్కరించుచుండును. ఇదియే ఇంద్రియములయొక్క పోరాటము 23॥

శ్లో॥ రసం విషం గంధకహింగుళాదీ । నుక్తే స్వనుక్తేపి చరే ద్విశుద్ధ్యా । మితా సనుక్తౌ పరిహారం పరిభాతం । తైలాంబువాతాంశ ముదీరితం పాక్రే॥ 24॥

తా॥ పాదరసము, నాగ, గంధకము ఇంగిలికము మొదలయినవాటిని శుద్ధి చేయ మని చెప్పనను, చెప్పకున్నను, శుద్ధిచేసి వాటనే ఉపయోగింపవలెను దోష ధమ్మర్దనమునకు కాలనిర్ణయమును చెప్పనిచో ఒకయామము మాత్రమే మర్దింపవలయును. ఔషధసేవకు కాలనిర్ణయమును చెప్పనిచో పాతఃకాలమందు మాత్రమే పుచ్చుకోనవలయును। తైలము ఉదకము, పాత్ర, భాగములు, వీటిని గురించి పరిభాషాపకరణమున చెప్పబడినది 24॥

ద్వితీయ వ్యాప్తికాలము

శ్లో॥ రాత్రౌ దినేచప్రథమద్వితీయ । తృతీయభాగాగ్రే కఫపైత్యవాతాః। చరంతి దేహే సతతం నరాణాం। వ్యాప్యేణ పిణ్డేయ మిదం భిషగ్భిః।

తా॥ రాత్రిగాని, పగలుగాని, మొదటిభాగమున కఫాధిక్యము, రెండవభాగమున పైత్యాధిక్యము, మూడవభాగమున వాతాధిక్యము, కలిగియుండును. అని వైద్యులచే గుర్తింపబడవలయును. 25॥

—♦ దోషశ్రీముశమనోపాయము ♦—

శ్లో॥ స్నేహోపచిభి స్మృతి మివానిలం చ। జాఢ్యాపహరు స్మృతి మివాఽతి శైత్యైః। జ్ఞాతాఽగతాఽద్య స్మృతి స్థ్ర్యశ్వాస్థం। కఫం జయే చ్ఛమృతి మివాఽతితీక్ష్ణైః॥ 28।

తా॥ స్నేహములచే మిక్కిలి వశపరచుకొను విధమున వాలరోగమునున్ను మిక్కిలి శైత్యమైన పదార్థములచే అల్లుని వశపరచుకొను విధమున పిత్తరోగమునున్ను, తీక్ష్ణము లయిన కషాయాదులచే శత్రువును జయించునిధమున శ్లేష్మరోగమునున్ను తత్తత్ప్రశస్తరీతము లగు యుక్తానుగుణ్యక్రియలచే నంచింపవలయును॥ ॥28॥

శ్లో॥ ఉష్ణోపచారాణి చ వాతికేషు। శైతోప్యుపచారా స్సితి పైత్తికేషు। ద్వంద్వేషు మిశ్రాణి కఫామయేషు। కుర్యాద్విభక్తాన్యపి సన్నిపాతే బుద్ధ్యా॥ ।।22।।

తా॥ వాతరోగములయందు ఉష్ణోపచారములను, పిత్తరోగములయందు శైతోప్యచారములను, ద్వంద్వరోగములయందు మిశ్రోపచారములను, శ్లేష్మరోగములయందు శ్లేష్మహరోపచారములను సన్నిపాతరోగములయందు వాతాదిదోషములను విచారించి ఆలోచించి, చేయుచుండవలయును॥ ॥22॥

—♦ వాతహరానుపానములు ♦—

శ్లో॥ ఆకారకారభవిలాకపుత్రీ మాషా। భూనింబభా స్సురదారు జాతీపర్ణ్యంగా। కృష్ణాగిరుద్భవిక్షీరతుల్యా యవాన్నాని భవంతి వాతనిమూలకక్షీకచ్ఛుస్నపానాని పూజ్యా। ।23।

తా॥ అక్కలకర్ర, నరుగాయి, కొండి, ఎప్పో, పిరియాలు, నేలవేము, గంటుపారంగి, దేవదారు, కటుకరోహిణి, దిల్లేడు, గుంటగలగర, కర్కాటకశృంగి, తిప్పతీగి, రేల, వావిలి, వేప, పిప్పలిమొదళ్ళు, మూలగుండ్రడ్డరము ఇవి వాతమును హరించును.

—♦ పిత్తహరానుపానములు ♦—

శ్లో॥ కటుచిరత్వం త్రిఫలం సుగంధి। శతావరీ గోరకభద్రదారూన్యం। దాడింబవంశీ ఫలికాబలాకా। సర్పాటలాజాఽఽమలకానలఘ్నాః।

తా॥ తిప్పసత్తు, కరక తాడి వుశిరికలు, పాలసుగంధి, పిల్లితేగలు, జీలకర్ర, ధనియాలు, దానిమ్మ, తవాక్షీరి, ఏలకులు, ఒలసు, పర్పాటకము, పేలాలు, వుశిరి కాయ ఇవి పత్తమును హరించును ॥౭౯॥

— ♦ శ్లేష్మప్రహారాన్నపానములు ♦ —

శ్లో॥ జశేన్నుహీ రాష్ట్రి రసోన మాంసి । లిక్షంశివార్కాక్షిరాశ్వ సింహీ । గుడూచికా స్యంధనపత్రికాణి । లవంగపథ్యా తులసీ కఫఘ్నాః । ॥౭౯॥

తా॥ అవిసెయిడు, బంపరాష్ట్రము, కలిగిరాగిసె, వెల్లి, ఎటావాసి, తెల్లతెగడ, మునగ, వాము అడ్డసరము, చిప్పతీగ, స్యంధమణము ఆపపత్రికము, లవంగాలు, కరక్కాయ, తులసి ఇవి శ్లేష్మమును హరించును ॥౮౦॥

—♦ రక్తవృద్ధ్యనుపానములు ♦ —

శ్లో॥ ద్రాక్షాఽగ్నిజా క్షీరమధుసృగాలికా । పలంకషా గోపురశర్కరా తీరాః । నవోద్ధృతం సీతశివా చ జాతికా । ఫలం జహా రక్త వివృద్ధిదాయకాః ॥ ॥౮౧॥

తా॥ ద్రాక్షపండు, ఇర్రూరుపండు, వాలుతేని, నేలగుమ్మడు, గల్లేరు, తుంగముస్తలు, పటికబెల్లము, (లేక చీనాపంచదార) గొబ్బిగింజలు, వెన్న, సోపు, జాజికాయ, దూలగుండుగింజలు, నేలతంగేడుపువ్వులు ఇవి రక్తమును వృద్ధిచేయును.

—♦ మాత్రాప్రమాణం ♦ —

శ్లో॥ మాత్రాయా ఏవ స్వస్థానం రోగ మిగ్నిం బలం నయ । వ్యాధిం ద్రవ్యం చ కోష్ఠంచ వీక్ష్య మాత్రాం ప్రయోజయేత్ ॥

తా॥ బుద్ధిమంతుడగు వైద్యుడు రోగము, జఠరాగ్ని, రోగియొక్క దేహబలము వయస్సు, వ్యాధి, ద్రవ్యము, కోష్ఠము అను వాటిని బాగుగ గుర్తింగి సమయానుగుణ్యముగ మాత్రాప్రమాణమును ఊహించి కల్పించుకొనవలెను గాని మాత్రకు పరిమితి యథాస్థితిగ నుండదని తెలియవలయును. ॥౮౨॥

— ♦ క్రి యా స్థి తి ♦ —

శ్లో॥ రోగస్యానుచితం గుణోక్త మపి తత్తద్ద్రవ్యా దనుక్తం గుణా-
నుక్తం రోగసమాజనం స్వమతిభి స్సంయోజయే దాపథే
సంపూర్ణా-ఽనుభవప్రయుక్తిభిరభి మాయత్తతామా మిదం
న్యస్తం తత్సమయానుకూల మఖిలవ్యాధిప్రశాంత్యై సదా ॥

తా॥ ఎట్టి ఔషధయోగమం చైనను చెప్పబడిన ద్రవ్యము రోగోపశాంతికి అనుపయోగ మైనచో దానిని విడిచిపెట్టవలయును. చెప్పబడకపోయినను రోగోప శాంతికి ఉపయోగ మైనచో దానిని చేర్చవలయును. గణి అనుభవముకలిగి చికిత్స చేయు వైద్యుని ఆధీనమై యున్నది ॥౨౩॥

శ్లో॥ పాశ్చాత్యోగా స్వచికిత్సితాస్తు కుపితాః కుర్వం త్యనేకాను బూ-
కేచి ద్భద్రదరూపహేతుకలితా భూతాన్వి-ఽన్యకాలకృతాః ।
శామ్యం త్యేన న కేచి దన్యవిధగు ప్మాలాస్తుదంతి స్వయం
గుచ్ఛాంకర్య మనేక్ష్యేన మనిశం గంభీరయే ద్వైద్యకాన్ ॥౨౪॥

తా॥ తమంతట తాము స్వతంత్రముగ బలించి బాధించు చుండునట్టి వాటికి తగిన చికిత్స చేయుకి, ఉపేక్షించినచో ఆరోగ్యములే ప్రబలములై ఇతర విధములైనచెప్పకరోగములను పుట్టించును అట్టిచెరరోగముల రోగహేతువును పోలియుండును వాటిలో ఒక రోగము ఇంకొకరోగమును పుట్టించి, తనకు తానే పెనుందును పట్టుకొక రోగము ఇంకొక రోగమునకు తాను కారణముగా నుండి పరిపాకిరోగము ను పుట్టించుటలో కాంచనోందదు. తాను పుట్టించిన ఆరంభరోగముతో పాటు కలిసి బాధించును యీ ప్రకారముగా వ్యాధుల యొక్క సాంకర్యము చికిత్సచేయు విషయములో వైద్యులకు మిక్కుటముగా కష్టమును కలిగించును, ఇట్టి సంకీర్ణవ్యాధుల గోకుచుట, వైద్యులకు మిక్కుటముగా కనుపించుచున్నవి. ॥౨౪॥

శ్లో॥ స్వతంత్రితాయాం ఎరక్తత్రితాయాం పాశ్చాన్య ముద్దిశ్య రుజ
శ్చరే త్క్రియాం । తదా పరిధానే సహోఽపరిధాన వ్యాధిశ్చ
శామ్య త్యనిశం క్రమేణ॥ ॥౨౫॥

తా॥ జ్వరాదిరోగములయందు ఇతరరోగములు గలిగియున్నయడల వాటిలో ప్రధానరోగ మేది? అప్రధానరోగ మేది? అని ఆలోచించి, ప్రధానవ్యాధిని గుర్తెరింగి, దానికి తగిన చికిత్సను చేయవలయును. అట్లు చేసినయెడల ప్రధానమైన రోగముతో పాటు ఆ ప్రధానమైన రోగమన్ను ఉపశమించును. అప్రధానరోగమునకు వేరే చికిత్స చేయనవసరము లేదు యీ సౌకర్యముకొరకే వైద్యుడు ప్రధానాప్రధాన రోగవిజ్ఞానమును సంపాదించుకొని యుండవలయును. ॥౨౫॥

శ్లో॥ కదాచి చాగంతుకృతై రనూహ్యైః । పాణ్డ్రోషశూన్యేపి హరా త్ప్రకోపః । దోషత్రయస్య ప్రభవే దతీవ । తేనైవ సంపాద్య రుపద్రవాన్స ॥ ॥౨౬॥

తా॥ ఒక్కొక్కప్పుడు ఆగంతుకములయిన శస్త్రక్షత అభిఘాతాదులచే ఆంతకు పూర్వము కోపసంచయము లేకున్నను తక్షణమే వాతాదులు ప్రకోపమును పొంది పోటు, నొప్పి, మొదలయిన ఉపద్రవములను కలుగజేయును. ॥౨౬॥

శ్లో॥ ఏవం సంభవితామనూన్ జనయే దోగాంతరం తద్వ్యధా సంతాపా కృతరక్తపిత్తమనుగా తాపస్తథా శోషణమ్ । స్నేహా తర్ప్యమహోదరం శ్వయథురు గ్దుర్నామకం చోదరం గుల్మం జాగరకాదిభి శ్చశి దినా కాసః క్షయ శ్శోషణమ్ ॥౨౭॥

తా॥ యీప్రకారము స్వస్వకారణము లయిన మిథ్యాహారవిహారాదులచేత నున్ను, శస్త్రఘాతాదులచేతనున్ను, జనించినరోగము మరియొక రోగమును పుట్టించును ఏట్లనగా జ్వరసంతాపముచే రక్తపిత్తమున్ను, దానిచే జ్వరమున్ను, యీ రెండింటివలన శోషయు, దానిచే స్నేహాధిక్యవృద్ధియు ఇట్లే మహోదరమున్ను శోథయు ఉదర్దరోగమున్ను, ఊరుస్తంభవ్యాధియు, గుల్మమున్ను కలుగును. ॥౨౭॥

♦ పంచవిధస్వేదములు ♦

శ్లో॥ వాతప్రకోపేపి చ సన్నిపాతే । విష్టా జ్వరప్రాణవిముక్తికాలే । స్వేదోద్భవః ప్రాగ్వ్యయతో ర్ముహూ స్యా । ల్లలాటసర్వాంగగళ పరిదేశే ॥ ॥౨౮॥

తా॥ వాతప్రకోపము, సన్నిపాతవ్యాధి, మలవిసర్జనకాలము, జ్వరముపిడుచు సమయము, ప్రాణముపోవుసమయము యీ అయిదు కాలములయందును చెమట

పట్టును. వాతపిత్తకోపమునందు, సన్నిపాతమునందు పలుమారును, మలవిసర్జనకాలమందు లలాటమందును, జ్వరము విడుచుసమయమునందు సర్వాంగముల యందున్ను, పాత్రాపాయసమయన కంఠపర్యంతమందున్ను ఈపరికారము అయిదువిధములుగా చెప్పబడియున్నది.

♦ మాననిర్ణయము ♦

శ్లో॥ గుంజం వ్రీహిచతుష్టయం పరిభుమిత్రవ్రీహిశ్చ చిన్నం క్రమా ।
న్మాషం షణ్మితగుంజకం సమభవ చ్చాణం చతుర్మాషకం ।
కోలం శాణయుగం పలం ద్వినయుగం కర్షం తు కోలద్వయం
వింశన్మాషమితం తులం సముదితం శుక్తి ర్ద్వికర్షం భవేత్ ॥

నాలుగు వడ్లగింజలు ఒకగురిగింజ పదహారు వడ్లగింజలు ఒకచిన్నము. ఆరు గురిగింజలు ఒక మాషము నాలుగుమాషములు ఒకశాణము. రెండుశాణములు ఒకకోలము. రెండుకోలములు ఒక కర్షము యిరవై మాషములు ఒకతులము. రెండుకర్షములు ఒక శుక్తి. రెండుకోలములు ఒకపలము. ఈరీతిగా తూనికలను గుర్తింపవలెను.

మాషమునకు హేమము, ధాన్యకము అనియు, శాణమునకు ధరణము, టంకము అనియు, కోలమునకు తూద్రధము, వటకము, వంక్షణము అనియు, కర్షమునకు పాణిమానికము, అక్షము, పిచువము, పాణితలము, కించిత్పాణి, తిందుకము, బిడాలపదనము, మోడశికము, కరమధ్యము, హంసపదము, సువర్ణము, కబళగ్రహము, ఉదుంబరము అనియు, శుక్తికి అర్ధపలము, అష్టమిక అనియు, పలమునకు ముష్టి, అమ్రము, నఖర్తిక, ప్రకుంచము, మోడశీవల్వము అనియు, పర్యాయపదములు.

వడ్లగింజలు.	గురిగింజలు.	చిన్నము.	మాషము.	శాణము	కోలము	కర్షము	తులము	శుక్తి	పలము
4	1			.			.	.	. .
16	4	1	.	...	...	...	..	. .	...
24	6	1½	1		. .	...	...	...	...
96	24	6	4	1	...	...	...	...	...
192	48	12	8	2	1	. .	...	...	...
384	96	24	16	4	2	1	...	...	...
480	120	30	20	5	...	...	1	...	...
768	192	. .	32	8	4	2	...	1	...
1536	384	...	64	16	8	4	3,1/5	2	1

—♦ యంత్రములు ♦—

శ్లో॥ పాతాళవిద్యాధరటంకకోష్ఠ
డోలాతులాకచ్ఛపగర్భగౌర్యః ।
తేజఃపయోభూధరవాలుకాని
భైషజ్యయంత్రాణి సమీరితాని ।

1 పాతాళయంత్రము, 2 విద్యాధరయంత్రము, 3టంకయంత్రము (ఊర్ధ్వనలికాయంత్రము,) 4 కోష్ఠయంత్రము, 5 డోలాయంత్రము, (స్వేదనాయంత్రము,) 6 తులాయంత్రము, 7 కచ్ఛపయంత్రము, 8 గర్భయంత్రము, 9 గౌరీయంత్రము, 10 తేజోయంత్రము, (లంబికాయంత్రము,) 11 జలయంత్రము, 12 భూధరయంత్రము, 13 వాలుకాయంత్రము, ఇవి నానౌషధములను తయారుచేయు యంత్రముల పదమూడు.

—♦ (1) పాతాళయంత్రము ♦—

నోరు వెడల్పుగల మండిగను కుతికవరకు భూమిలో పాతిపెట్టి మరియొకకుండలో ఔషధద్రవ్యములనుంచి దానిపయిని చిన్నని రంధ్రములుగల మూకుడును అధోముఖముగా బోర్లించి యీరెండింటికి సంధిబంధిము గావించి దానిని భూమిలో పాతిపెట్టిన మండిగపయిని బోర్లించి ఆబోర్లించిన కుండపై తంపటవేయగా మూకుడు యొక్కరంధ్రముల ద్వారా నెలయంను పాతిన మండిగలోకి తైలము (దావకము) స్రవించును. సాంగశీతలమున (కదముగా చల్లారినతర్వాత) దానిని ఉపాయముగా గ్రహించవలెను. ఇది పాతాళయంత్రము

—♦ (2) విద్యాధరయంత్రము ♦—

పాయ్యిమీద నొక కుండనుంచి, దానిలో పాదరసముంచి, ఆ పాదరసము పోసిన కుండపయిని మరియొక కుండను ఊర్ధ్వముఖముగా పెట్టి యీ రెండుకుండలు కలిసినచోట సంధిబంధమచేసి పయికుండనిండా నీళ్ళు పోసి అయిదు జాములు పాకముచేసి సాంగశీతలమున అందలి రసమును గ్రహింపవలెను. ఇదివిద్యాధరయంత్రము.

(1) టంకియంత్రము

పాయ్యమీద ఔషధద్రవ్యములతో నిండింపబడిన కుండనుంచి దాని కుతికకింద రంధ్రముచేసి ఆ రంధ్రమునకు సరిపడిన గొట్టమును యిమిడ్చి ఆకుండమూతికి సరిపడిన మూకుడును మూత పెట్టి సంధిబంధము చేసి యెడించి గొట్టముచివర నొక గ్లాసునుగాని సీసానుగాని ఉంచి పాకము చెందినయెడల కుండలోని ఔషధము నళికాముఖమున (గొట్టముద్వారా) గాఢంబై గ్లాసులోగాని సీసాలోగాని పడును. ఇది టంకియంత్రమనియు, ఊర్ధ్వనళికాయంత్రమనియు, చెప్పబడును

(4) కోష్ఠయంత్రము

కొలిమిలో ద్రవ్యమును ఉంచి తీవ్రతో ఊదబడును. ఇది కోష్ఠయంత్రము

(5) డోలాయంత్రము

ఔషధ దవ్యమును వస్త్రమున మూటగట్టి ఆమూటకు దారముకట్టి. పాయ్యిమీద నొక కుండ పెట్టి ఆకుండలో పచనము చేయుటకిన ద్రవ్యముల నుంచి ఆ మూటను కుండలో పోసిన పచనద్రవ్యముల నడుమ వ్రేలాడునట్లు కుండపయిని ఉడ్డుమిగా నొక పుల్లబద్ద పట్టి ఆబద్ద మధ్యభాగమున వ్రేలాడునట్లు కట్టి కుండపైని మూకుడు బోర్లించి యోగమనందు చెప్పబడిన పరిమితిప్రకారము పచనము చేయవలయును. ఇది డోలాయంత్రపనియు, స్వేదనాయంత్రమనియు, చెప్పబడును. లేనిచో పాయ్యిమీద పెట్టనకుండమూతికి వస్త్రముకట్టి దానిపయిని స్వేదసంస్కారము చేయవలసిన ద్రవ్యముల నుంచి దానిపయిని మూకుడుబోర్లించి పాకముచేయుటకూడా స్వేదనాయంత్రమనియు, డోలాయంత్రమనియు, చెప్పబడును.

(6) నాళికాయంత్రము

రక్తేశీతి రభూ త్తతస్య సలిలం రక్తస్య కాంతిప్రదం
రక్తద్రవ్యవిసర్జనే చ కురుతే శశ్వత్సహాయం తనా॥

తా॥ ప్రాణవాయువులలోనే జలమున్ను శరీరమునకు అన్నివిధములచేతను ముఖ్యమైయున్నది. యీజలము ఆహారపదార్థమును జీర్ణింపచేసి జీర్ణమైన యీఆహార రసమును రక్తములో కలుపుచున్నది యీజలము శరీరమయొక్క బభువులో నూటికి (70) పాళ్ళున్ను రక్తములో నూటికి 80 పాళ్ళున్ను యుండును మరియు రక్తమునకు కాంతిని కలుగజేయుటయే గాక శరీరమునందలి వ్యర్థపదార్థమును తొలగించుటయందు సహాయమును చేయును.

శ్లో॥ నాడీకండరమండలైఃప్రచలనం వక్ష్యాంఽతజీర్ణాశయై
ర్జీర్ణం జీర్ణరసప్రసార మసృజ ఘ్రాణాగహృత్పుప్ఫుసైః।
శ్వాసం పుప్ఫుసచర్మమూత్రధిబహిష్కారం హృదస్నాయునై
రసృంపోషణవస్తురక్తసరణిం సర్వే స్వకృత్యోత్తమాః॥

తా॥ నాడీమండలమున్ను కండరములున్ను శరీరావయవములనుచలింపజేయును. పేరు, పిగులు, జీర్ణాశయము ఇవి జీర్ణమండలము యీమండలము ఆహారమును జీర్ణింపచేసి జీర్ణమయిన ఆహారరసమును రక్తమునందు కలియునట్లు చేయును. ముక్కుగొటములు, ఊపిరితిత్తులు ఇవి శ్వాసమండలము. ఇది రక్తమునకు మంచిగాలి నిచ్చి చెడుగాలిని నశింపజేయును ఊపిరితిత్తులు, చర్మము, మూత్రపిండములు ఇది బహిష్కారకమండలము. ఇది శరీరమున తయారయిన పదార్థమును వెడలించును. గుండెకాయ రక్తనాళములు ఇది రక్తపరిసరణమండలము. ఇది ప్రతిఅవయవమునకు రక్తమును, పోషణపదార్థమును పరిసరింపచేయును.

శ్లో॥ ఏవం యంత్రిసమం పృథగ్విసతి తత్ప్రాణానిలం చాశనం
సద్యస్తృ ద్వ్యయమేళనేన తపనం శక్తిః ప్రతీకేఽసృజి।
లుప్తా న్పూరయతే బహిశ్చనయతే వ్యర్థా న్తథా శ్వాసతో
గారత్నోరమరు జ్జలోష్మమలినం మూత్రాశయాంతర్జలైః॥

తాత్పర్యము యీప్రకారము యంత్రముతోపోల్చదగిన మానవదేహము గాలిలో నుండి ప్రాణవాయువును వేరుగాను, ఆహారమును వేరుగాను స్వీకరించును. ఈ ప్రాణవాయువు యొక్కయు ఆహారము యొక్కయు సమ్మేళనమువలన వేడిమి (తనుకాక) శక్తియు, కలుగుటయేగాక శరీరమునందును, రక్తమునందును శిథిలములైన భాగములు పూర్తికాబడుచు ఊపిరితిత్తులవల్ల అంగారకామ్లవాయువును (బొగ్గుపులుసుగాలియు) నీటి ఆవిరియు మూత్రపిండములవలన నీరున్ను, మరికొన్ని పదార్థములున్ను చేగులవల్ల జీర్ణముకాగా మిగిలిపోయిన పనికిమాలిన పదార్థమున్ను చర్మమువల్ల చమటయు విడిచిపెట్టబడుచుండును

—♦ వాతస్వరూపము ♦—

శ్లో॥ పవనో బలవా న్సూక్ష్మ శ్శీతో రూక్షో లఘు శ్చలః ।
రజోగుణమయో నేతా విభాగకరణం చరేత్ ।

వాతము, బలము, సూక్ష్మము, చల్లదనము, రూక్షత్వము, (పరుషత్వము) తేలిక, కదలిక, రజోగుణము, ఆధిపత్యము, ఇవి కలిగి పదార్థవిభాగమును చేయును.

—♦ పిత్తస్వరూపము ♦—

శ్లో॥ పిత్త ముష్ణం ద్రవం తీక్ష్ణం నీలం సత్వగుణాత్మకం ।
కటుతిక్త రసోపేతం విదగ్ధం చామ్లతాం వ్రజేత్ ॥

పిత్తము, ఉష్ణము, ద్రవము, పచ్చదనము, చలుపు, సత్వగుణము, కటు, తిక్త, రసము, ఇవి కలిగి పదార్థములచే విదగ్ధ మగుచు పుల్లతనమును పొందును.

—♦ శ్లేష్మస్వరూపము ♦—

శ్లో॥ కఫస్స్నిగ్ధో గురు శ్శ్వేతః పిచ్ఛిల శ్శీతల స్తథా ।
తమోగుణాత్మక స్స్వాదు ర్విదగ్ధో లవణో భవేత్ ॥

కఫము, స్నిగ్ధము, బరువు, తెలుపు, బంక చల్లదనము, తమోగుణము, తీపు, ఇవి కలిగి పదార్థములచే విదగ్ధ మగుచు ఉప్పతనమును పొందును.

—♦ వాతచర్య ♦—

శ్లో॥ శీతరూక్షాంగరుక్ప్లోషానాశశ్యామసుప్తయః ।
శోషాంకోచపారుష్యశూలావాతభవా గుణాః ॥

శైత్యము, రూక్షత్వము, ఒడలు బరువు, కదలలేకుండుట, నల్లపడుట, నిద్ర, శోష కలుగుట, సంకోచము, పాండుత్వము, శూల, ఇవి వాతముయొక్క చిహ్నాలు.

— ♦ పిత్తచర్య ♦ -

శ్లో॥ తాపాఽమ్లపాకదుర్గంధక్లేశదాహారుణభ్రిమాః ।
పరిశ్రిమస్వేదకోరనూర్చాః పిత్తభవా గుణాః ॥

తాపము, నోరెండుట, దుర్వాసన, శరీరము తడిసినట్లుండుట, దాహము, ఎరుపుపాండుట, భ్రిమ, అయాసము చెమట, దద్దుర్లు, మూర్ఛ, ఇది పిత్తముయొక్క చిహ్నములు.

శ్లో॥ చిరకిద్రోత్లేదసీతలేపపిచ్ఛిలపాండవః।
కండూపదేహస్నేహాంగభారాశ్లేష్మభవా గుణాః॥

తా॥ పనియం దలసత్వము, వాపు, చల్లదనము, నునుపు, బంక, తెలుపు పాండుట, దురద, బద్ధకము, శరీరము ఉడ్డుగ నుండుట, ఒడలు బరువు, ఇవి శ్లేష్మ ముయొక్క చిహ్నములు.

— ♦పంచమహాభూతగుణములు♦—

శ్లో॥ శబ్ద స్పర్శ శ్చ రూపం చ రసో గంధః పరాగుణాః।
పున స్తే భూఽనిలాగ్న్యంబుభువ స్త్యేకగుణాధికాః॥

తా॥ (ప్రతిలోమక్రమముగా) ఆకాశమునకు శబ్దము వాయువునకు స్పర్శము అగ్నికి రూపము జలమునకు రసము భూమికి గంధము ప్రధానగుణములు. మరియు ఆకాశమునకు శబ్దము, వాయువునకు శబ్దస్పర్శములు, అగ్నికి శబ్దస్పర్శరూపములు, జలమునకు శబ్దస్పర్శరూపరసములు, భూమికి శబ్దస్పర్శరూపరసగంధములు ఇట్లు ఒక్కొక్కగుణము అధికముగా కలవి అని తెలియు నగును

శ్లో॥ గురుమందహిమస్నిగ్ధశ్లక్ష్ణసాందర్మృదుస్థిరాః!
గుణా స్సనూత్స్నవిశదా విశతి స్సవిపర్యయాః॥

తా॥ బరువు, లేలిక, మాంద్యము, శైత్యము, ఔష్ణత్వము, స్నిగ్ధత్వము, రూక్షత్వము, మసృణత్వము (నునుపు) పరుసుదనము, సాంద్రత్వము దవత్వము మృదుత్వము, కారిన్యము, స్థిరత్వము, ప్లవత్వము, సూక్ష్మత్వము, శ్లాల్యము, స్వచ్ఛత్వము, జిడ్డు అనునవి '20' గుణములు. ఇవి అవిరుద్ధములై యధిచితముగ ద్రవ్యాశ్రితములై యుండును.

శ్లో॥ "లఘుతీక్ష్ణోష్ణరూక్షాశ్చ భరద్రవదృధ్లవాః।
అమీ సప్తాలవిజలా గుణప్రతిగుణాః కర్మాత్॥

ఇతి శ్రీ చితాగ్నిదసంగ్రహాఖ్యే శ్రీసోమయాజి సత్పథే
సత్పథప్రకాశేషు వర్ణాగదప్రకరణమ్.

చిత్రాగదసంగ్రహాఖ్యే
శ్రీసోమయాజిసత్పథే
సంకీర్ణప్రకరణమ్.

శ్లో॥ యద్వాగ్ని వీసర్పిణిమూలమేన
త్రిదోషసంచాత్మకసప్తధాతూ।
గుణత్రయాచాతినికారకష్టం
తద్వ్యాధి సాధ్యోచితసూత్ర యోగాఃII

తా॥ వు పొంచుటకు, మూలకారణమైన యేశరీరము వాతపిత్తశ్లేష్ములను త్రిదోషములు, పృథివ్యాదిపంచవాయ్వాకాశములను పంచభూతములు, రసరక్త మాంసమేదోమజ్జాస్థిశుక్రములను సప్తధాతువులు, సత్వరజస్తమోగుణములను మూడు గుణములు కలిగి వివిధమ్మైన రోగవికారములకును, వమనాదిస్వేదాదులకును పాన పథ్యమన్నో షధి శరీరమునొక్క సుఖస్థితి కనుకూలమైన సులభక్రియలు చెప్పబడుచున్నవి

— ♦ ఔషధీకల్పకాలము ♦ —

శ్లో॥ చూర్ణాసవాద్వయ మేన క్వాథ ఘృతాసవౌషధక మేకవర్గం।
వనస్పతి శ్చౌషధిలేహ్యమాత్రా రసాయనం భస్మ పురాతనం చ॥

తా॥ చూర్ణములు రెండుమాసములు క్వాథములు, ఘృతములు నాలుగుమాస ములు, వనస్పతులు (పుష్పమువలన పుట్టిన ఫలములు గల మామిడి మొదలగునవి) ఓషధులు, (పుష్పాలు లేకుండా ఫలించెడు మేడి, పనస మొదలైనవి) లేహ్యములు మాత్రలు (కజ్జలిసంబంధములయిన వటికలు లేక కుప్పెలు) కల్ప సంవత్సరము. రసా యనములు (వటకొ షధములు భస్మములు (లోహసంబంధములు, ఖనిసంబంధములు) ఇవి పాశ్చాత్యులకొంని పుస్తకము

శ్లో॥ భద్రాజ్యోష్ణచిత్రితఁడులగుడ క్షౌద్రం పురాణం నగం
తక్కల్తాదివిభిన్నయే స్నానతతే మూలం లేదా గ్రహ్యతాం॥
కామ్యా సింహమఁ విదారి తురగీ కాళి గ్రహ్యేయుక
బ్రహ్మత్వక్పతినీ పరిగ్రహణీ మాంసాం సదా యోజయేత్ ॥

తా॥ ధనియాలు, నెయ్యి, పప్పుళ్ళు వాయువిడంగాలు, శుల్లము, తేనె, పసి (గతసాలువి అనగా పచ్చిపోకుండాను వాసన రాకుండాను ఉన్నంతవరకు ఉంచినవి) పరిశస్తములు చర్మము, అకులు, మొదలైనవాటి వివరము చెప్పని పలమందు వేళ్ళపై చర్మమును గ్రహింపవలెను తిప్పతీగె, అడ్డసరము, నేలగుమ్మడు, పెన్నేరు. కొడిశపాల, మలుగోరింట, పెద్దసదాపు, పిల్లితేగలు, గుంతెనుగొమ్మగు, ఇవి పచ్చివి పరిశస్తములు (పచ్చివి ఎండినవెంటనే వాడుట మంచిది)

— ♦ పత్రసారములు ♦ —

శ్లో॥ భృంగాస్ఫోటయుటాపటోలకితనక్తాద్మికారాత్మనీ।
తాంబూలీవిజయావిపాదిసుషవీ మత్స్యాక్షీ విష్ణుక్రమా।
బహ్మాద్యాః పరిభనంతి పత్రిబలిం॥

తా॥ గుంటగలగ, జిల్లేడు, నేలవుశిరి పాటి, ఉమ్మెత్త, పులిచింతె ఒన్నవి తులసి, తమలపాకు, గంజాయి, హంసవాది, కాకర, పొన్నగంటి, పిల్లికాంత సరస్వతీఆకు. మొదలయినవి పత్రసారములు (ఆకులు ప్రధానములుగాగల వగుట)

— ♦ దారుత్వక్సారములు ♦ —

పాలాశకోగాపహా।
శ్రీమాన్బుబలాకలోధ్రికుటజా స్వక్ఖంధాశిన శ్లేష్మిన॥

తా॥ మోదుగు, రేల, రావి, నేరేడు, బలుసు, లొద్దుగు, కొడిశపాల ఇవి మానుపైనుండు తొక్కలు సారముగా గలవి

— ♦ కందసారములు ♦ —

శ్లో॥ రాస్నాకుష్ఠకవోరమూస్థరజన్యోమండిపుష్కాంబికా
మూర్వాలాగలిశారిశాశతపదీకుంభావియాపానచాః।
ఉశ్యాభేషజనాగమస్థనటిభూతాళాటనీగారణా
భైమజ్యాగమసంహరీనాయసరణే స్యుర్ కందసారా అమీ॥

తా॥ రాస్న, సటగిల్వకోశ్ఫ, కిరాతాలు, తుంగముస్తలు, పసుపు, మంజిష్ఠ, నేలగుమ్మడు, పుల్లబచ్చిలి, చాగ, చన్నచర్లగడ్డి, సుగంధిపాల, పిల్లితేగలు, తెగడ, అతివస, వస, పెన్నేరు, అల్లము, నాగముస్తలు, దుంటిలము, నేలతాడి, అడవికంద, (పాతకుండాదానంతట ఆది పడి మొలచినది) ఇవి దుంపలు సారముగా కలవి

—♦ మూలసారములు ♦—

శ్లో॥ రోధ న్యంశుమతీద్వయాఽభయకడా క్షుద్రా బలాపంచకం।
పారాబర్బరకుండలీద్వయపునర్భ్భమూలసారాన్వితాఃll

తా॥ ములగ, కోటపాన్న, మయ్యాకు పాన్న, కురువేరు, దూలగుండ, వాకుడు, వీరదండకము (లోధ్ర, పాటల, నాగబల, జటిలిక, పేరామట్టి) విష బొర్రి, వావిలి, తెల్లవుమ్మ, నల్లవుమ్మ, గలిజేరు, ఇవి వేరు సారముగా కలవి

—♦ బీజసారములు ♦—

మాషవీహితిలైలస్నపముఖాబీజప్రధానాఃll

తా॥ మినుగులు, ధాన్యము, నువ్వులు, ఏలకులు, ఆవాలు, మొదలైనవి బీజములు ప్రధానములుగా గలవి

—♦ ఫలసారములు ♦—

ఫల। శ్రేష్ఠా దాడిమపూగతాళపనసదార్వీకపిత్థాదయఃll

తా॥ దానిమ్మ, పోక, తాడి, పనస, దార్వీక, వెలగ మొదలైనవి ఫలములు ప్రధానములుగా గలవి

—♦ సారసారములు ♦—

శ్లో॥ శీర్షిండాఽగరుదారుయూపమధురాద్యా సారసారా

మంచిగంధము, అగరు, దేవదారు, చండ్ర, అతిమధురము, మొదలయినవి, లోపలనుండు చాల సారముగా గలవి

—♦ క్షీరసారము ♦—

పయ। స్నానా సౌఖ్యవిరేచనీ బహుపయ।
సూర్యాబ్జదోషాని స్నుహీll

అకుచెముడు, చెముడు, బిల్లేడు, బ్రహ్మచెముడు, మొదలయినవి పాలు సారముగా కలవి.

— ♦ నిర్యాససారములు ♦ —

నిర్యాసాతిబలా స్నువర్ణతరు శైలూషాఽరిమేదాదయో ॥

రేల, మారేడు, తుమ్మ, వేప, నల్లమందు, మొదలయినవి జిగురు సారముగా గలవి

— ♦ సర్వాంగసారములు ♦ —

భూనింశాఽసిత పర్పటాఽబలముస్తా ।
సర్వాంగసారా స్సప్తైతాః ॥

నేలవేము, గుంటగలగర, పర్పాటకము, కలబంద, మొదలైనవి సర్వాంగములు సారముగా గలవి.

— ♦ పుష్పసారములు ♦ —

శ్లో॥ జాతిచంపకసింధువార వకుళాఽశోకోచ్చటాకేతకీ ।
పున్నాగాష్ట, దీమహాసహాచరిఏ వ్యధావదంశేతుమాః
నంద్యావర్తసరోజపాటలముఖాః పుష్పప్రధానా అమీ ॥

జాజి, సంపెంగ, వావిలి, బొగడ, ఆశోకము, గురివింద, మొగలి, పొన్న, మల్లి, చామంతి, రేల, మునగ, నందివర్ధనము, తామర, కలిగొట్టు, మొదలయినవి పుష్పములు సారముగా గలవి

— ♦ క్షీరసారములు ♦ —

వాసాచవ్యపునర్నవాతిలయదాన్యాక్షీరసారా స్సప్తైతాః ।

అడ్డసరము, చవ్యము, గలిజేరు, నువ్వు, వాము, మొదలయినవి క్షీరము (కాల్చిన బూడిది) సారముగా గలవి

— ♦ సామాన్యనియమము ♦ —

శ్లో॥ ముద్గాఢకాదీ స్సతుషా నఖపాయే ।
చూర్ణే పరిదద్యా ద్విదుషా నజస్రం

త్వక్పత్రిమూలాఽవచనే తు మూలం
ఙ్గీరాజ్యమూర్ధ్వేషు చ గవ్య మేవ ॥

పెసలు, కందులు, మొదలైన కాయధాన్యములను కషాయాదులలో పైపొట్టు తోనున్న, చూర్ణాదులలో పైపొట్టుతీసివేసిన్ని ప్రయోగింపవలయును. బెరడు, ఆకులు, వేరు, పువ్వు, చాల, దగురు, పాలు, మొదలైనవాటియొక్క- వివరణ చెయ్యబడని స్థలమందు వేళ్ళునున్ను. పాలు నెయ్యి మొదలైనవాటియొక్క- వివరణ చెయ్యబడినస్థలమందు అవుపాలు, అవునెయ్యి, అవుసంచితము వీటినే గ్రహింప వలయును

ఔషధపాత్రీస్వీకారము

శ్లో॥ ఆయాంతి భుక్తౌషధశేషతత్పరాః
పునర్వ్యాధ్యధిదేవతా స్థితిః
పాత్రీం కనే ద్వామతలే త్వనోముఖం
జాయుం నయోపవిశే న్ముహూర్తతిః ॥

రోగాధిష్ఠానదేవతలు రోగిపుచ్చుకొనగా మిగిలిన ఔషధశేషమునం దాసక్తి కలవాఁడవు వచ్చెదము గాఁ రోగి ఔషధమును పుచ్చుకొన్నపిదప ఆపాత్రను తన కుడిమ్రొక్కున వోర్లించవలయును. రోగి ఔషధమును పుచ్చుకొనిన తర్వాత ఆ ఔషధముతిన శరీరమునం దిముడువరకు క్షణమాత్రము కూర్చుండవలయును.

అపహ్యపరిహారము

శ్లో॥ లాజం పూగం నాగవల్లీసశేం చా
ఖాది స్నిగ్ధే ద్వ్యక్షిరుచ్యై హిమేఽ
గదమం తృడ్వారణా యోదకేన
క్వాథం పేయం రోష్ణమేవాఽమయేషు ॥

మందుపుచ్చుకొనిన ఆసవ్యము పోవుకొరకు పేలపుగింజలును గాని పోకచక్క- ముక్క-ను గాని, తెమలపాకునుగాని, నమిలి మ్రింగకుండా ఉమియవలెను. మందు పుచ్చుకున్న వెంటనే కలిగిన దాహశాంతికొరకు చల్లట నీళ్ళను పుక్కి-లించి ఉమియవలెను. రోగులుపుచ్చుకొను కషాయము గోరువెచ్చగా నుండవలయును.

— ♦ ఉపశయవివరణము ♦ —

శ్లో॥ హేతువ్యాధ్యుభయాత్మకభిన్నవిధం స్యా ద్వైపరీత్యాన్వితం ।
జాయ్వాహారవిహార మేవ చ పున స్తద్వైపరీత్యార్థకృత్
వాతశ్లేష్మభవజ్వరాదిషు భవే త్సుగీశ్రీమోత్థజ్వరే
మాంసాహారనిషేవణం చ దివసన్యాపే నిశాజాగరః ॥

తా॥ ఔషధాహారవిహారములు క్రమముగా హేతువ్యాధ్యుభయాత్మకవిపరీత భేదములచే '9' విధములన్ను తద్విపరీతార్థకరభేదములచే '9' విధములన్ను మొత్తము మీద '18' విధములు అగుచున్నవి ఎట్లన, వాతశ్లేష్మజనితజ్వరాదులయందు తద్విరుద్ధమైన వేడిగుణముగల శొంఠిని ప్రయోగించుట (1) హేతువిపరీతౌషధము. శ్రమజనితజ్వరాదులయందు శ్రమహరిమైన మాంసాద్యాహారము (2) హేతువిపరీతాహారము పగటిభాగమందు నిద్రించుటచే గలిగిన బడలికయందు రాత్రి మేలుకొనుట రాత్రి మేలుకొనుటచే కలిగిన బడలికయందు పగలునిద్రించుట. (3)హేతువిపరీతవిహారము, ఇయ్యవి హేతువిపరీతౌషధాహారవిహారములు

శ్లో॥ నాశే దీపనికామసూర మపి చోదావర్తకే పరిహ్వణం
సంశోషే దశమూలకం కఫమరు ణాతగ్రహాఖ్యం వధిల
స్నిగ్ధాహారదివాసుషుప్తి బుసు స్యా జ్జాగరః పిత్తకం
జాతే రక్త జ్వలనోపనాహగితం వాతభ్రమే భీషణం॥

తా॥ అతిసారమునందు దోషమును లెక్కజేయక తనప్రభావముచే వ్యాధిని తొలగించుసామర్థ్యముగల చిరుబొద్ద (4) వ్యాధివిపరీతౌషధము, అతిసారనిరోధకమైన చిరుశనగలు. (5) వ్యాధివిపరీతాహారము, ఉదావర్తవ్యాధియందు ముక్కుట. (6) వ్యాధివిపరీతవిహారము ఇయ్యది వ్యాధివిపరీతౌషధాహారవిహారములు

వాతజనితశోషయందు వాతశోషహరమైన దశమూలప్రయోగము. (7) హేతువ్యాధివిపరీతౌషధము. కఫవాతజనితగ్రహణీరోగమునందు పెరుగు. (8) హేతువ్యాధివిపరీతాహారము గురుత్వపదార్థభక్షణము, పగటినిద్ర వీటిచే జనించిన బడలికయందు రాత్రిజాగరణము (9) హేతువ్యాధివిపరీతవిహారము. ఇయ్యవి హేతువ్యాధివిపరీతౌషధాహారవిహారములు ఉన్మాదజనితప్రణమునందు ఉష్ణవీర్యముగల ద్రవ్యమును కట్టుకట్టుట. (10) హేతువిపరీతార్థకౌషధము ఉష్ణవీర్యముగల పదార్థభక్షణము(11)

హేతువిపరీతార్థకరాహారము వాతజనితోన్మాదమునందు వాతమును పెంపొందించు భయమును కలుగచేయుట '12' **హేతువిపరీతార్థకరవిహారము** ఇయ్యవి **హేతువిపరీతార్థకౌషధాహారవిహారములు**

శ్లో॥ వాంతౌ చే త్కరహాటకం విషి పమో ఽ ర్ణేగులీ వేశన।
దగ్ధే చాగరుయోజనా మదగదే మద్యం జడే చాలనం।
వాంతాదౌ కరహాటకాదిషు రుజా సంవర్ధకారి ష్వపి
స్వీయేనైవ బలేన హేతువిషమం కుర్వంతి రుగ్వారణం ॥

తా॥ అజీర్ణజనితవమనములయందు వాంతిజనకమైన మ్రింగకాయ (13) వ్యాధివిపరీతార్థకౌషధము విరేచనవ్యాధియందు విరేచనకారియగు పాలను తాగుట (14) వ్యాధివిపరీతార్థకరాహారము అజీర్ణవికారమనందు (గుండెంచుచున్నప్పుడు) చేతవేళ్ళను గొంతుకలోనికి పోనిచ్చి డోకు రప్పించుకొనుట (15) వ్యాధివిపరీతార్థకరవిహారము ఇయ్యవి వ్యాధివిపరీతార్థకౌషధాహారవిహారములు.

కాలినపుండుయందు ఉష్ణగుణప్రధానమైన అగరును పట్టించుట(16) హేతువ్యాధివిపరీతార్థకౌషధము మద్యపానమును (మదాత్యయ) వ్యాధియందు మద్యపానము (17) హేతువ్యాధివిపరీతార్థకరాహారము కదలలేకుండు వాతవ్యాధియందు అవయవములను సాగతీయుట మడిచిటుట నడిపించుట మొదలైనచలనము (18) హేతువ్యాధివిపరీతార్థకరవిహారము ఇయ్యవి హేతువ్యాధివిపరీతార్థకౌషధాహారవిహారములు

వమనాదులయందు మ్రింగకాయ మొదలైనవి రోగమును పెంపొందించు స్వభావముగలవైనను తమ తమ ప్రభావమువలన (హేత్వాదులకు వ్యతిరేకముగా (రోగప్రకోపమునకు బదులుగా) రోగోపశాంతిని కలుగచేయుచున్నవి రోగలక్షణములు పూర్తిగా కాని, స్పష్టముగా కాని కానరాక వాతాదిదోషనిర్ణయావకాశము లేకుండునపుడు యీయుపశయము రోగిజ్ఞానసాధనమగును.

శ్లో॥ అపి యది నస్తుసమాశ్రితా స్స్వయం
రసగుణవీర్యవిపాకసామకాః
నిజగతవస్తునశాంవిహృత్యతే
స్వసమాజకర్మ చరంతి చ క్వచిత్ ॥

తా. పరిభాషాప్రకరణమున చెప్పబడిన "స్యాదేవమధ్వారసః" అను శ్లోకోక్త మధురామ్లలవణకటుకషాయతిక్తరసములు. గురుత్వలఘుత్వగుణములు ఉష్ణశైత్యవీర్యములు,మధురఅమ్లకటువిపాకములు అనునవి దర్శ్యాశ్రయములైనప్పటికిన్ని దానిని విడచి ఒక్కొక్కప్పుడు స్వతంత్రముగానే (తమంతట తాము) తమతమ కార్యమును చెరవేర్చుకొనుచున్నవి.

శ్లో॥ భుక్తిం షడ్రసయుక్తమాత్మశుచిసంయోగాత్త్రిధా పచ్యతే।
తత్రాఽఽబీభమధుద్వయంతుమధురామ్లోఽమ్లాంతత్త్రయం
యాత్యేవం కటుతాం తతస్తు మధురాశ్లేష్మాఽమ్లపాకాచ్ఛ్లచి
ర్వాత స్యాత్కటుకాద్గుణత్రయయుతం పిత్తానిలశ్లేష్మకం ॥

షడ్రసోపేతమైన అన్నాదికము జఠరాగ్నిసంయోగముచే మూడు రకములుగా మారుచున్నది ఎట్లనగా లవణమధురరసములు రెండున్ను మధురరసముగాను, అమ్లరసము అమ్లరసముగాను కటుకషాయతిక్తరసములు మూడున్ను కటురసముగాను పరిపాకమును పొందుచున్నవి వీటిలో మధురరసములవలన శ్లేష్మమును అమ్లరసములవలన పిత్తమును కటురసమవలన వాతమును జనించును పిత్తవాతశ్లేష్మములు క్రమముగా సత్త్వరజస్తమోగుణములు కలవి

శ్లో॥ రుగ్లక్షణాన్యపీతిపాదితాని ।
క్రియాచయతాఽపీతిపాదితాఽత్ర
గ్రంథోక్తతద్గదజాయులింగై
ర్వ్యాధిక్రియాజ్ఞాన మపార్జితవ్యం ॥

యీప్రకరణమనం చెక్కడొక్కడ రోగలక్షణములుగాని రోగోపశాంతికి మందులుగాని తెలుపబడవో అక్కడ ఆయాప్రకరణములయందు చెప్పబడిన రోగలక్షణములు ఔషధగుణములు మొదలైనవాటిచే వ్యాధులను గుర్తించుట, చికిత్సలనూహించుట, అవసరమని తెలియ నగును.

శ్లో॥ వైద్యానపేక్ష్యోపశమస్వభావాః కేచి చ్చికిత్సానుపశాంతిరూపాః।
వైద్యస్యసీమద్వయమస్తిచైవంతద్భిన్నరోగాస్సతతంక్రియార్హాః

చికిత్స అవసరములేకుండ వాటంతట అవియే తగ్గు స్వభావముగల వ్యాధులు కొన్ని యోగ్యమైన చికిత్స చేసినను తగ్గనిస్వభావము కల వ్యాధులు కొన్ని యీరీ

తిగా వైద్యమనకు రెండు హాస్యులు కలవు, యీ రెండు హాస్యులకు భిన్నములగువ్యా ధులే చికిత్సార్హములు.

అగ్నిమాంద్యము— ఆకలిలేకపోవుట (జఠరాగ్ని మందగించుట)

అగ్నిరోహిణి— మంటకలిగి అగ్నికణములవలె చుక్కలలో యర్రగా బయలు దేరుకుగుపులు, లేక పొక్కులు

(1) పాదరసము, గంధకము ఒకటినూరినచో నల్లగా కాటుకవలె తయారగును. యీ కాటుకను నూనె, వెన్న మొదలయిన దిడ్డుపుపార్థములతో కలిపి పూయవలెను.

(2) పైకాటుకలినే హరితికిర్వారవ సున్నము, ఆముదముతోకూడా కలిపి పాకంవచ్చేలా ఏలా స్త్రీవలె నూరి పట్టించవలెను ఆటలుకట్టిన చిడుం కూడా మాడిపోవును పథ్యముగూడా పెనిపిడితో జాగ్రత్తగా గుర్తవలెను

(3) జిల్లేడుపాలతో నల్ల ఉమ్మెత్త చెట్టు ఎండుపెట్ట యీగుడ్డును నూనె లోవేసి మరిగించిన మాడిపోయి వసియగు నీ ఆకు వెలుపల రంగరించి ఆ నూనెను ఆకారాగా పట్టించవలెను

(4) నిరుడుగింజలలోని పప్పును లేకుండవలె నారి కడిగి చూర్ణించవలెను పథ్యముగా నాసాయంకాలం పెసరిపిండితో గుగ్గుళ్ళు మొదలగు సంబంధంవుండే నిరుడు గింజల పప్పులో వాలుగవవంతు యిత్తడి పచ్చితో 26 రోజులు భావన చేసిన భావంచాలు కూడా కలిపి నూరవలెను ఎక్కువగానో వెన్నగాని, నూనె గాని పోసి నూరవలెను

(5) వేపచక్కలు కాల్చి ఆపరిసికగచున్న కొరువులపయిని చల్లించుండినయడల త్వరలో మానిపోవును

(6) వేపాకు పచ్చిది ఆవునేతితోగాని వేసి నూడ్చి దానిలో వేసి, పైనం వేసి కరిగించి పాలాస్త్రీవలె చేసివేసినచో మొండివ్రణములు కూడా మానును.

(7) వేపచిగుళ్ళు మెత్తగానూరి కట్టించున్నయడల, రెత్తుగడ్డలు రాచరణాలు త్వరలో చీముపట్టి పగులును

(8) ఏకురుపు అయినాసరే పాదరసం లాగయితు చితికేవరకున్న, చితికినది లాగా యతుపూర్తిగాపలకుఉడిపోయేవరకున్న జల్లేడు పాలుగాని, కాడిచెముడుపాలు గాని, రోజు1కి రెండు, లేకమూడుసార్లుపొడుచుచున్నయెడల త్వరలోమానును.

(9) మాపలపుకాయ, తములపాకు, వెన్న, రసకర్పూరము, హారతికర్పూరము, పాదరసము, స్వల్పంగా మైలుతుత్థము మెత్తగానూరి పట్టించినయడల చీముము, గజ్జి, దురద, కురుపులు మానును.

(10) వెలిమిడి మెత్తగా తాల్చి మజ్జిగలోకలిపి పూయుచుండినయడల నలిచిడుము, దురదలు మానును.

(11) గోరింటవేళ్ళ పైబెరడులో పసుపువేసి నూరి అముద్ర కట్టినయడల పెగగడ్డలు త్వరలో నయమగును

అజగల్లిక— చిన్నపిల్లలకు శరీరమునందు ఏదోవకభాగ ందు, పెసలవంటి కురుపులు ఒయలుదేరి నిగనిగలాడుచు నొప్పిలేక గుండ్రముగా నండునవి

అజీర్ణము - భుజింపబడిన ఆహారము జీర్ణము కాకుండుట

అతిమూత్రము— మూత్రము బరువుగాను, తీపిగాను (శ్వేతధాతువుతోను) ఉండువ్యాధి ఒకటియున్ను, శ్వేతధాతువుకూడా లేకుండా మూత్ర మెక్కువ పరిమాణముగాగాని, అనేక సార్లుగాగాని పెడలెడువ్యాధి ఒకటియు, రెండువిధములు.

(1) నల్లమందు అలవాటు చేసుకొన్నచో వెంటనే దక్షిణ చేతికి— వ్యాధి నివారణ కాగలదు యీ నల్లమందును చాదోదయంతో గాని, వసంతికుసుమాకరంతో గాని కలిపి సేవింపవచ్చున నల్లమందువలన విరేచనబద్ధ కలుదుతుందని సందేహిస్తే యీ వ్యాధి కుదరది యీవ్యాధికి నల్లమందుతో సరిగా పనిచేసే మందు యింకొకటి కనుపించదు నల్లమందు మానకుండా వేసుకున్నయెడల విరేచనం సాఫీలో పడగలదు కొంతసుంగి చిన్నపిల్లలకు పదిసంత్సరాలు వయస్సు వచ్చెవరకు పక్కలో మూత్రమునువిడుచు బాధ కలిగియుండును విడువకుండా రెండుమాసములు రాత్రి పరుండబోవునపుడు కొంచెము నల్లమందు వేయుచుండుటవలన యీ వ్యాధి పూర్తిగా తగ్గును.

(2) వేపచక్క—చూర్ణం రెండుచిన్నాలు చీనాపంచదార, రెండుచిన్నాలుకలిపి రెండుపూటలాపుచ్చుకోవలెను ఇచ్ఛాపథ్యం లేదు తినవచ్చు.

(3) కరక్కాయపెచ్చులు రాత్రి నీళ్ళలోనానవేసి మరుచటిరోజుఉదయం ఆపెచ్చుల నుగట్టిగాపిడిచి అవునేతిలో దోరగావేయించి పెద్ద ఉల్లిగువేళ్ల కషాయంతో కుంకుడుగింజలవలె మాత్రలుచేసి పరిపూటా భోజనానంతరం రెండుమాత్రలు చొప్పున సేవించవలెను ఇచ్ఛాపథ్యం.

(4) తంగేడువేళ్లచూర్ణముగాని తంగేడుపువ్వులచూర్ణముగాని మేకపెన్నతో పుచ్చుకోవలెను

(5) కృష్ణాభ్రకము త్రిఫలచూర్ణము కలిపి వేడినీళ్ళతో పుచ్చుకోవలెను

అతిసారము— అధికముగా గాని, వికృతిగా గాని అయ్యెడు విరోచనములు.

(1) బాలింతబోలు, రసచిందూరము, వేపజిగురు, ఇంగువ, చింతపండు, సున్నము, నల్లకుంగు, హారతికర్పూరము వీటిని ఆటికాయచ్ నతో నూరి కందిగింజలవలె మాత్రలు చేసి, వాముమ డ్చిన నీళ్ళతో రెండేసివిరేచనముల కొక పొత్తాదు చొప్పున యివ్వవలెను. వాముకాటునీళ్ళవల్ల కొంతవరకి వాంతివచ్చుట గాని, గుడించుటగాని తటస్థించును ఆట్టివారికి నీళ్ళతో గాని, మజ్జిగతోగాని యివ్వ

వలెను వాము కాటునీటిలో తేనె కలిపిన్నో పుచ్చుకొనుటకు అనుకూలముగా నుండును కలరా కూడ తగ్గును మోతాదులను ఊహచే సవరించుకొనుచుండ వలయును.

(2) యింగిలీకము, గంధకము, ఉప్పళ్ళు మిరియాలు, వెలిగారము నాభి, ఉమ్మెత్త గింజలు, వీటిని గంజాయిఆకురసములో ఒకజాము మర్దించి మాత్రలుచేసి పెరుగు తోగాని తేనితోగాని ఇవ్వవలెను

(3) వేపజిగురు, పంచదారకలిపి మాత్రలుచేసి యివ్వవలెను

(4) పెద్దవుశిరిచక్క కషాయం గాని, పెద్దవుశిరికాయల కషాయం గాని యిచ్చిన యడల కొంతమందికి గ్రహణాలు, అతిసారము లు, నీళ్ళవిరేచనములు తగ్గును.

(5) గచ్చచిగుళ్ళు నీటిఆవిరిమీద ఉడికించి రవ్వంత బెల్లం వేసి మాత్రలుకట్టి మంచి నీళ్ళతో యిచ్చినయడల ఆసనముపెంట కండకండలుగా పడే నెత్తురువిరేచన ములు తగ్గును

(6) వసకొమ్ము, జాజికాయ, వీటిని అవుసేలిదీపాన్ని మాడ్చి రవ్వంత నల్లమందు కలిపి తేనెతో మాత్రలుచేసి వాడినయడల చంటిపిల్లల విరేచనములు తగ్గును.

(7) నల్లమందు కుంకుమపువ్వు నూరి పెసరిగింజలవలె మాత్రలు చేసి యిచ్చినయడల విరేచనములు తగ్గును

(8) నల్లమందు చనుపాలతో గాని, వేడినీళ్ళతో గాని అరగతీసి పొత్తికడుపు, నాభి, మూలనాభిమండు ప్రదేశము నావరించునట్లు పట్టువేయవలెను.

ఆధిజిహ్వాక - నాలుకపైని యింకొక నాలుకవలె కొనగలిగిన వాపు ఉప జిహ్వాక యనియు, అట్లే నాలుకకింద కలిగిన వాపు ఆధిజిహ్వాక, అనియు చెప్పబడును. నాలుక మంటగాని దురదకలిగి నీళ్ళికారుట గాని కలిగి పుండుపడియుండును. ఒక్కొక్కప్పుడు నాలుక మొద్దుసారి కదలించుటకు వీలులేకుండా కూడా ఉండును. నాలుకచివర పుండుమల్లే వున్న లక్షణమును వదలకుము.

(1) రావిచక్క కషాయం పుక్కిట పట్టవలెను.

(2) పెద్ద నేపాలపు పాలు పుక్కిట పట్టవలెను.

(3) జాపతి నమలవలయును

(4) మూపాలపుకాయ నీళ్లతో అరగదీసి ఆ గంధము పట్టించవలెను

(5) వేడిఅన్నం మీద నూనెవేసి ఆ అన్నంతో నాలుకపైని కానవలెను

(6) కాకరకాయ చనుపాలతో నూరి పట్టించవలెను.

ఆధిమందము — ఆభిష్యందమునకు సకాలమునందు చికిత్స చేయనిచో ముదిరి పోయి తీవ్రమయిన బాధ కలిగియుండును.

(1) కళ్ళకలక ప్రారంభం కాగానే బ్రహ్మదండిచొన (పిల్లలు పేలని వాటిగింజ లను కుక్కుకుని ఆడుచుండు చెట్టుచొన) రోజు 1కి రెండుమూడుసార్లు కళ్ళలో పెట్టుచున్నయడల కళ్ళకలక త్వరలో మానును.

(2) ఉత్తరేణాకు పసరు పిండవలెను

(3) అన్నం చిమిడేలా వండి ఆ అన్నంలో పసుపు, అవునెయ్యి వేసి పిసికి బిళ్లలు వలె చేసి కన్నులపయిని కటవలెను

(4) బజారులో విక్రయింపబడు నేత్రబిందు సీసా వాడవలెను నేత్రబిందు వాడు నప్పుడు ఇతరమందులు వాడరాదు

(5) పటిక పొంగించి నీటితో కలిపి పోయవలెను. యీ పటికపాలు కళ్లకలక మర్దు మొగం పట్టినతర్వాత పోయవలెను

(6) మూరెడు పొడవుగల పురుగుడుపుల్లకు చివర ఒక చిన్నసీసా తగిలించి, ఆసీసా మూతికిపైని దారముతో పుల్లకు ఏనుగు మెలికివేసి ఆదారమును సీసా మూతికి కట్ట వలెను. (ఇట్లు కట్టుటచే పుల్లను తిప్పునప్పుడు సీసాజారి పడిపోకుండా వుండును) పమ్మట ఆపుల్లకు మొదటిభాగమందుతాడు కట్టి సత్తువకొలది దానిని చక్రపాట్లం తిప్పినట్లు గిరిగిరాతిప్పనయడల పుల్లలోవున్న చొన సీసాలోనికి చేరును తర్వాత (పురుగుడుపాలను) ఆనీటిని ఉదయం సాయంకాలములయందు రెండేసి బొట్లు చొప్పున కంటిలో వేయుచుండినయడల కలకలు, వాపులు మొదలయిన ఆసేకరోగములు పోగును

అధ్యుషము — తెలుమాంసమున యర్రగావాచిబాధకలిగి మెత్తనెయుండును (ఇగుళ్లవాపుకు చేసే చికిత్సలు చేయవలెను)

అనాసా— (గ్రాంథ్యపదము) గుదసాకరోగమును యీపేరుతో వాడు చున్నారు గుదసంబంధమైన చిన్నపిల్లలకు కలిగే ముడ్డి ఒరుపు

(1) పుండుమానే చికిత్సలు చేయవలెను.

(2) అనాసదుంప (లాంగలి) వేసి కాచిన ఆముదముపెట్టినచో తగ్గుననియు, యీ కారణమువల్లనే ఈవ్యాధికి అనాసజబ్బని పేరనియు కొంతమంది చెప్పుదురు.

అనాహము — మూత్రపురీషబద్ధమై కడుపు ఉబ్బెడు రోగము ఆమమయినను, మలమయినను సరిగా పెరలకి కోష్ఠమున నిలచియుండి వాతాదులచేశుష్కింప చేయబడినది

(1) సాధువిరేచనకారులను వాడవలెను.

(2) కడుపుపయిని కాపడములు పెట్టుటవలన ఉపయోగముండును.

అనుశయం— పాదముపై చర్మము సమవర్ణముగానుండి ఉన్నతముగా ఉబ్బి, లోలోపలనే పక్వమయ్యెడుకురుపు

(1) అష్టశుద్ధులచేతనగంధకము పుచ్చుకొనవలెను —

అపచారజ్వరము — అపథ్యాహారవిహారాదులచేజనించిన జ్వరము—

అపచి— చీముకారుచు తమంతటతామేపుట్ట తమంతటతామేనశించుచు చాలాకాలమువరకు బాధించుచుండు గజ్జి మొదలయినవి

అపస్మారము— స్మృతితప్పి ఏమియుతెలియక వికారముగా చూచుచు కాళ్ళుచేతులు కొట్టుకొనుచు పడిపోయియుండును మూర్ఛ, లేక స్త్రీలకువచ్చెడి "కాకిసోమాల" యనురోగము, కొంతమందికి నోటనుచ్చులు కారుచు ఇంచుమించుగా దయ్యముపట్టినవారిచేష్టలు కలగియుండును. కొంతమందికి కాళ్ళుచేతులు బిగుసుకొనిపోయి స్పృహలేకుండును కొంతమందికి నోటనుచ్చులుండవు. స్పృహయుండును

(1) ఒకనిమ్మపండురసంలో ఒకకొన్నునీళ్ళుపోసి తగుమాత్రంచొప్పడాకలిపినయెడల పొంగువచ్చును దానినిరోగబలమునుబట్టి రోజులకి రెండుమూడుసార్లు పుచ్చుకొనవలెను భోజనమయినవెంటనే వమనమయ్యెడువ్యాధి పైత్యవ్యాధి వికారము, శూల, పైత్యసంబంధమయినమూర్ఛ ఇవన్నియు తగ్గును

(2) పర్పాటకచూర్ణం పూటకు రెండుచిన్నాలుచొప్పున మేహతత్వంకలవారు గార్పాలతోగాని, ఇర్పాలతోగాని, వాతతత్వంకలవారు ఆవుపాలతోగాని, మేకపాలతోగాని పుచ్చుకొనవలెను.

(3) మండలం (నలుబది) రోజులువిడవకుండా ఉదయంపూట ఒకబాదబ్బపండుతినవలెను అవసరమయితే ఉప్పుచేర్చుకోవలెను ఇచ్చాపథ్యం

ఆభిఘాతజ్వరము— ఒళ్ళతెగులుట, దూరమునడచుట, తినశక్తికెమించిన పర్యాయసపడుట, మొదలయినవాటిచే జనించినజ్వరము

(1) తాత్కాలికోపయోగములయిన ఉపచారములుచేయవలెను —

అభిష్యందము - కళ్ళనుండి నీళ్ళుకారెడురోగము

అరతలనొప్పి— పార్శ్వపునొప్పి (1) కొంగిగంధం నల్లమంచుకలిపి పట్టుచేయవలెను

(2) తులకర్పూరంతోగాని, గసగసాలతోగాని నూరిపట్టుచేయవలెను.

(3) నొప్పిగానుండు పార్శ్వమనన్న చెవిలో తెల్లకాకరాకుపసరు పిండవలెను.

(4) నొప్పిగలప్రదేశమందు దూలగుండాకు కట్టవలెను. దూలగుండాకుకట్టినస్థలంలో నూగుగుచ్చుకుని దద్దురెక్కినయడల చింతపండు గుంజుపట్టు వేయవలెను.

అరుచి -- అన్నమునందిచ్ఛకలిగియు భుజింపశక్తిలేకుండుట, భావనజీలకర్ర రోజు1కి రెండుమూడుసార్లు చప్పరించవలెను భావనజీలకర్రచేయువిధము మాదీ ఫలరసంలో తగుమాత్రము సైంధవలవణంకలిపి, జీలకర్రపోసి పగటిభాగమున, జీలకర్రను, రసమునువిడివిడిగా ఎండబెట్టుచు రాత్రిభాగమున ఏకముచేయుచు రసమునంతయిగిరపోయేవరకు చేయవలయును పిమ్మటదానిని చలికంపురాకుండా మధ్యమధ్య యెండబెట్టుచుజాగ్రతచేయవలెను భావనకునిమ్మ, పుల్లదబ్బపళ్ళరసం రండపత్రము.

అరూంషికము — శరమునందు చీముకారుచు బయలుదేరు అనేకముఖములు గల కురుపులు. దీనివేపుర్మాదయని కొందరందురు

ఆస్రుగ్నము — కంటియందుండు తెల్లగుడ్లలో నించిన యర్బుదము

అర్బుదము — పొర్లగడ్డలేక శరీరమునందుచ్చటనో ఒకచోటగిరవాచినవాపు

అర్శము — దుర్మాంసము

అరోచకము — అరుచి లేక అసహ్యము

అర్శోరోగము — గుదస్థానమునలోపలగాని, వెలుపలగాని, మాంసపుమొలకలు మొలిచి వేదనకలిగించురోగము (ఇదేమూలశంక)

(1) పాలములలోమనం పెంచకుండా దానంతట అదిబయలుదేరిన కందదుంప (అడవికంద) పుటంపెట్టి రెండుతులముల గుంజులో వకతులం పేరుకొన్న నెయ్యికలిపి పాత్యకాలమందు పుచ్చుకొనవలెను పెసరపప్పు, కందఇగురు, అవుపెరుగు, పెరుగుతోటకూరపథ్యము. ఈప్రకారము పద్ధెనిమిదిరోజులుచేయవలయును.

(2) యింగిలీకం, అవుపాలు పెన్న, మర్దించి గుడ్డికుట్టించి అగుడ్డనుయెండించి వత్తివలెచేసి గోలిలోపెట్టవెలిగించి ఆగోలిపైని తిరగలిబల్లవేసి కూర్చుని అతిరగలి బల్లయొక్క రంధ్రముండా వచ్చేపొగను ఆసనముకు పట్టించవలయును.

(3) ముళ్లితోటకూర సమూలము మెత్తగానూరి చిట్టాముదంతోఉడికించి ఓళ్లవలెచేసి ఆసనముపైని కట్టవలెను. పిలకలు ఊడి పడిపోవును.

అలజి — కంటిలో తెల్లగుడ్డునకున్ను, నల్లగుడ్డునకున్ను మధ్యభాగమున హాక్షపండువంటి బొబ్బలేచి పోటుపుట్టి నీరుకారును.

ఆలస — (పాసిపోవుట) కాళ్ళవేళ్లకును చేతివేళ్లకును కలిగెడు ఒరువు.

(1) పుండుమాను మందులను వేయవలయును.

(2) నూనె మొదలయిన జిడ్డు పదార్థములను వాడుకలెను.

(3) కిరసనాయిలు పోసి పసుపు ఆర్చకలెను. దురదలు మానును.

అలసక — కడుపుఉబ్బరించి మలమూత్రములు పెలుచడకి దాహముకలిగిఉండును.

అలాసకము — అర్ధిఉహ్వక చూడవలెను.

అవపాటుకము — అంగము చివరభాగమున పగులుట

(1) గుగ్గిలము, ఇంగిలీకము, నువ్వులనూని నెయ్యి, పైనము వీటినిగరిటితో మరిగించి గుడ్డకు పట్టించివేయవలెను.

(2) మృదారుచిన్ని, జంగాలపచ్చ, అరిదళం (తాళకం) బేడెత్తు చొ॥ రేవలిచిన్ని పావలాయెత్తు పైనము, గుగ్గిలము రెండేసి తులములు చొ॥ చూర్ణించి నూనె మరగబెట్టి పైనం వేసి ఆమయినం కరిగినతర్వాత గుగ్గిలము వగయిరాల పొడుం వేసి కలియగలిపి సాకానికివచ్చినతర్వాత దింపి జాగ్రత్తపెట్టి ఆపాలస్త్రి గుడ్డకు పట్టించి వేయుచుండవలెను.

(3) రేలచక్క, ఆరువెలగచెక్క, మామిడిచెక్క, పిప్పలీకట్టు వీటిని చూర్ణించి చిట్టాముదంతో వుడికించి గుడ్డకు పట్టించివేయుచుండవలెను.

(4) రసచిందూరం, హారతికర్పూరం, కొబ్బరినూనె కలిపి ఆరారగా రాయుచుండవలెను. కుసుమలు, పుగాకు, పగుళ్ళు, వగయిరా లన్నిటికిన్ని యీ పాలాస్త్రి పనికివచ్చును

అశ్మరి — మూత్రరోగభేదము, మూత్రము కిష్టముగా పెడలుటగాని, మూత్ర శుక్రము లేకపైకిష్టముగా పెడలుటగాని, మూత్రము గడ్డవలె గట్టపడి, పెడకకుండుటగాని, కలిగియుండును

(1) రావిపండు, పంచదార, నీలకర్ర వీటిని పెత్తగా నూరి యీతవేళ్ల రసంతో యివ్వవలయును.

(2) ఉదయమునసే బియ్యం కడిగి, అకిడుగు, సాయంకాలమువరకు ఎండించుచు సాయంకాలము వడబోయుచు మరుచటిరోజున యీకడుగుతోనే బియ్యము కడిగి సాయంకాలమున వడకట్టుచుండవలెను యీప్రకారం యిరవైరక్కరోజు వరకు చేసి ఆప్పటికి మిగిలియున్నచానిలో నిమ్మకాయరసము, పైంధవలవణం తగుమాత్రం కలిపి సీసాలో పోసి కర్కవేసి దాచి విస్తారం కాకచేసినప్పుడు వకరులపెట్టు ఇవ్వవలెను

(3) ఎలక, పందికొక్కు గబ్బిలము వీటిలో ఏపెంటికలనయినా చనుపాలతో నూరి బొడ్డచయిని పట్టు వేయవలెను. (గబ్బిలపు పెంటికలు సులభసాధ్యము)

(4) చోడా నీళ్ళలోచేసి, పంచదారకలిపి ఇవ్వవలెను.

(5) ఆముదాలు ఒలిచి అపప్పును వెచ్చచేసి నూరి నాభిపైనగాని, పొత్తికడుపుపైన గాని వేసి కట్టవలెను దోసగింజలగంధము కూడాపనిచేయును.

(6) నూరేకారం, రేవలిచిన్ని, పటికినీళ్లిలోకలిపి యివ్వవలెను ఇండుపకాయనీళ్లతో అరగదీసి అగదఁలో తగుమాత్రం పటికిబెల్లం చూర్ణం కలిపి కుంకుడుగింజ లగాయితు గచ్చకాయంతవరకు ఇవ్వవలెను. మాత్రం పట్టు విడిపోవును. గాని చిరకాలం యివ్వరాదు. నాభి శైత్యంచేయును.

ఆశీతివాతములు—

అష్టవిధమూత్రికృచ్ఛములు—

అష్టవిధశూలలు—

అష్టవిధోదరములు —

అసృగ్దరము— కుసుమరోగము

(1) బేదానాలు, వట్టివేళ్ళు, సజ్జాగింజలు, పీటినినీళ్ళతోనూరి, కుంకుడుగింజలవలె మాత్రలుచేసి పుచ్చుకోవలెను. ఇచ్ఛాపథ్యం,

(2) తవాషీరి, కుంకుమపువ్వు, మిరియాలు, నాగకేసరాలు, పాల, కలగర, కడుగు తోనూరి, కుంకుడుగింజలవలె మాత్రలుచేసి పుచ్చుకోవలెను ఇచ్ఛాపథ్యం.

(3) నల్లేరునూరి, ఒకగింజతీసిన చింతపండుగుల్ల, పట్టనంత చింతపండు మాటుతో ఉదయం మూడుపూటలు పుచ్చుకోవలెను. చప్పిడిపథ్యం,

(4) రేగుగింజలలోనిపప్పు, తెల్లము, నెయ్యి, పీటినిమాత్రలుచేసి సేవించవలెను

(5) ఉత్తరేణిఅకురసము నెత్తిమీదమర్దనా చేయవలయును.

(6) నేతిలోలక్క—నుకరిగించి దానిని పాలలోకలిపి త్రాగవలెను.

అస్థిగతజ్వరము— పురాణజ్వరము, (జీర్ణించిపోయినజ్వరము)

అస్థిస్రావము— తెల్లకుసుమ.

అహిపూతనము— శిశువులకు మలమూత్రములు జరిగినతెంటనే తడిగుడ్డతో తుడుచుటగాని, కడుగుటగాని, చేయనియడల కురుపులు ఒయలుదేరి ఒకదానితో ఒకటి కలుసుకొనిపోయి విస్తరించెడు స్వభావముకల కురుపులు.

అంగముమ్రుగగలాగుకుపోవుట— ఏరోగమయిననుసరే శిశ్నము మొదట్లోకం టామ్రుగగలాగుకొనిపోయినచో ఎంతతెలివిగాఉన్నాసరే ఆరోగికీవించడని తెలియ వలయును.

అంగసంధాలవాపు— కీళ్ళసంధులవాపు.

అడవిక్షుగ కాటు— మనుషానిచర్ల్లుమర్దనచేయవలెను. గేదెపెన్న, పెద్ద గరము వాటినికలిపి మర్దనాచేయవలెను

అండరోగము— వ్రణములవాపు

(1) కొబ్బరికోరు ఆముదముతో పెచ్చుజేసికట్టవలెను

(2) ఆల్చివేళ్ళు చితుకగొట్టి ఆముదముతో పెచ్చుజేసి కట్టవలెను.

(3) మేకపెంటికలు కాల్చినబూడిద కుర పానివాము, నీళ్ళతోనూరి పెచ్చుజేసి కట్టవలెను

(4) కండులు నీళ్ళతో మెత్తగానూరి ఉడికించి గోరువెచ్చగా ఉండగా పట్టించి చున్నయముల గంటివిడ్డిల వరిబీజం మానిపోవును.

(5) కాకికొండవేళ్ళుగాని, గచ్చచిగుళ్ళుగాని, ఆవునేతితో ఉడికించి కట్టవలెను.

(6) నల్లవుందు నేడినీళ్ళతోగాని, బొండీతోగాని, అరగతీసి వేయవలయును

(7) తాటిమొవ్వు మెత్తగానూరి ఆముదంతో పెచ్చుచేసి కట్టవలయును

(8) తడిగుడ్డ గోసి పెట్టవలయును

(9) గచ్చవేళ్ళు ఆముదంతో పెచ్చుజేసి కట్టవలెను

(10) తాండ్రపిడుగులోనిపప్పు, నల్లమందు వేడినీళ్ళితో అరగతీసి వేయవలయును.

(గలకసంబంధమయిన వ్యాధులకుకూడా ఇదేచికిత్స)

అండవృద్ధి--- అండరోగము

అండవాతము - వ్రణములలో ఒకటిగాని, రెండుగాని వాచి పోటుకలిగి ఉండును

అంతరకుసుమ -- కంటిలోని పువ్వు

అంతర్దాహము - బాధతెలియని తాపము

అంతర్విద్రధి-- గుల్మము కంటె పెద్దది

అంతాలజి— గట్టిగాను ఉబ్బెత్తుగాను ఉండు కురుపులు పుట్టి, వాటి చుట్టూ అవాలుబంటి కురుపులు ఒయలదేరి స్వల్పవయిన చీమకలిగి యుండును

ఆగంతుకరోగము - కాళ్ళతిగుళ్ళట, శక్తికిమించిన పనులు చేయుట, బరువు మోయుట, కొరజంతువులతో పోరాడట, మొదలయినవాటిచే జనించినది. బాధించీ యివ్వవలెను

ఆంత్రవృద్ధి— వాతము ప్రకోపించి సన్నని పేగులలో ఎక్కడనో ఒక భాగమును సంకుచింపచేసి వాటివాటి స్థానమునండి కిందకు నడలింపచేసి గజ్జల యందుచేరి వృషణము (వీర్య) రూపవయిన వాపు

(1) జిల్లేడాకురసంతో తీసిన శొంఠిగంధం పెచ్చుచేసి వేయవలయును

(2) గడసరోజాన, పెచ్చుచేసి గుడ్డకు పట్టించి బిళ్ళ, లేక కంతుపైని వేయవలెను,

చాలాచాపతులు కంతులు, గడ్డల, బిళ్ళలు మొదలయినవి దీనివలన హరించును గండమాలిరోజా కిరాణాకొట్లమీద దొరకును.

(3) పిండికట్లు కట్టవలెను.

(4) శాలింతబోలి నివ్వపిండు రసంలో నూరివేయవలెను.

(5) గోరింటాకు రుబ్బి కట్టవలయును

(6) దేవాలయములో నుండు గిన్నెరువేరు మెత్తగా అరగతీసి వేయవలెను

(7) యితమొవ్వు, పంచదార పాకంవచ్చేలా నూరి బిళ్ళగాచేసి కట్టవలెను

అథ్యానము— గుడిగుడిళ్ళ మకిలిగి నొప్పితోకూడుకొన్న కడుపుబ్బరము

అనికాయ — ముల్లు మొదలయినవి రాక లోపలదిగడుటచె అరిసాదమున ముల్లు విరిగిన స్థలమునందు రాయలదేగగ్రంధి

(1) ఏనుగులద్ది మర్దనచేయుచుండుటవలన హరించును

(2) కాలిలోవిరిగినముల్లు రాక దిగిపడిపోయినయండల ఆచ్చట్టపైపైని పొప్పరతీసి, పైలతుత్థం మంచినీళ్లిలో అరగదీసి, అలంధంపొప్పరతీసిన స్థలంలో పెట్టినయడల మంటమండి, పట్టుసరేసరికి అమంటకూడా స్థిరంగును పైలతుత్థంధం ఎండినతర్వాతఊడదు పిమ్మట రెండుమూడురోజులు పోనిచ్చి, మెంతులనీళ్ళలో నానపెట్టి మెత్తగానూరి ఆమెంతిపిండి కట్టినగో ఎంతలోతునవిరిగినముల్లుఆయినా తప్పకవచ్చును నేర్పుగా చీమపిండవలెను అటుపయమలోనే ముల్లు పైకి వచ్చును

అమము— (అమదోషము) భుజింపడిన పదార్థము సరిగాజీర్ణముగాక కడుపులో ఘనీభవించియున్నది

అమాతిసారము — దీనినేజీగటవిరేచనములనియు, ఆమవిరేచనములనియు అందురు

అయాసము — ఒగర్పు

ఆర్తవదోషము— (ఆర్తవరోగము) కుసుమ లేక సోపరోగము తెల్లకుసుమను శ్వేతప్రదరసమనియు యర్రకుసుమను రక్తప్రదరమనియు చెపెదరు

ఆవర్తవ్రణము — సుడివంటిఆకారముగల కురుపు.

ఆసనగండమాల - ఆసనము, గజ్జల, కక్షము గండలు మొదలయిన ప్రదేశములయ నుగాని వాటిచుట్టుగాని, మలపరై ఏర్పడినచోనేని ఆప్రదేశములనుబట్టి ఆసన గండమాల, నంతణగండమాల, గలగండమాల, కక్షగండమాల, అనిచెప్పుదురు. కంఠమందుజనించిన ఒంటిగ్రంధిని గళగండమందురు

అహికజ్వరము— రోజువిడిచి రోజుగాని మూడురోజు కుగాని, నాలుగు రోజులకుగాని, వచ్చుచుండుజ్వరము దీనినే పాళీజ్వరమనియు, చలిజ్వరమనియు చెప్పుదురు.

(1) నిమ్మకాయ, మువ్వంకాయవలె తిరిగి దానిలో ఆయిను క్వీయినా బిళ్ళలుగాని, ఆయిదు పొట్లములలోవున్న క్వీయినా గాని, పెట్టి చీలమన్నుయిచ్చి పుటము పెట్టి సాంఖశీతలమున గింజలు, తొక్కలు సహితం పాకంవచ్చేలా నూరి గురి గింజలవలె మాత్రలుచేసి పూట 1కి రెండుమాత్రలు చొప్పున నీళ్ళతో పుచ్చు కొనవలయును ఇచ్ఛాపథ్యం. ఎంతబండజాతిజ్వరమయినాసరే జ్వరజాతిఅంతయు శమించును. క్వీయినావల్ల సంధివించే చెముడు, తిప్పు మొదలయిన యొట్టివికారములన్ను కలుగవు. అవసరమునుబట్టి మోతాదులను సవరించుకొనుచుండవలెను.

ఇగుళ్ళావాపు— (1) జామాకి కషాయం పుక్కిటపట్ట ఉమ్ముయవలెను.

(2) శొంఠిపొడుం అద్దవలయును.

ఇరివేల్లిక— శిరస్సుపైని ముక్కలిబధకలిగి గుండ్రముగా లేచెడుకురుపులు.

ఇరుకునొప్పి— (బెణుకునొప్పి)

(1) ఆలివేరు సమూలంనూరి గాని, వేపాకు నూరిగాని ఆముదంతో పెచ్చుచేసి కట్ట వలయును.

(2) ఆముదం రాసి తేలికగా తోమువలెను.

(3) నొప్పిగల అవయవమునకు సంబంధించిన చెయ్యి, లేక కలివేళ్ళ మొటికలు విరుపవలెను.

4) నొప్పిగలఅవయవముకిదిలేటట్లుపట్టుకొనుండు కలగాని చేయిగానిజాడించవలెను.

ఇంద్రలుప్త పేను కొరుకుట, లేక ఒట్టితల ఆందురు. గడ్డము, మీసము ఊడిపోయిన, ఇంద్రలుప్త, తలవెంట్రుకలుమా త్ర మూడిపోయిన, భాలిత్యము, ఈ రెండుపదేశములయందు గాక శరీరమునం దెచ్చటనయినను వెంట్రుక లూడిపో యిన రుగ్మము అని ఈపదకారము భేదములను గుర్తించవలెను.

(1) చేదుపొట్లాకు రసము రాయుచుండవలయును.

(2) మాడీమాడకుండా కాల్చిన ఏనుగుదంతమును గాని, ఏనుగుగోరిజను గాని మెత్తగా నూరి అచూర్ణము, హాగతికర్పూరము కొబ్బరినూనెలో కలిపి రాయు చుండవలెను.

(3) గుంటగలగాకు నిజరసం, కొబ్బరినూనె సమానంగా కలిపి రసం యిగిరిపో తేలా కాచి అనూనెను రాయుచుండవలెను.

(4) ఊడుగుగింజల తైలం రాయవలెను

(5) గుంటగలగరాకు ముద్దగానూరి ఆముద్దకు నాలుగురెట్లు స్వరసమున్ను నూనెయు కలిపి నూనె మిగులునట్లు కాచి దానిలో ఏనుగుదంతమును గాని ఏనుగుగొరిజలను గాని నూడ్చిన బూడిదనున్ను, ఉశిరికవలుపు మడ్చిన బొగ్గునున్ను కలిపి రాయుచుండిన ఊడిపోయిన పెంటుకలు గుబురుగా పెరుగును

(6) ఏనుగుదంతమును పుటముపెట్టి అచూర్ణము, రసాంజనము, మేకపెన్న కలిపి పూయుచుండవలెను.

(7) నల్లజీడిగింజలు నూనెలో వేసి కాచి ఆనూనె రాయుచుండవలెను.

(8) కొర్రలను మాడ్చి ఆమసి నూనెలో కలిపి రాయుచుండవలెను.

ఇంద్రలుప్తము— మధ్యభాగమంగు తామరపువ్వు బొడ్డువంటి ఆకారముగల కురుపున్ను దానిచుట్టూ చిన్నచిన్న కురుపులున్ను ఉండును

ఉదరరోగము— శరీరమునకృశించుట, తెల్లపారుట, భుజములు, తుంట్లు యెండిపోవుట, కడుపులోఒల్లగాని నీరుగాని, బిళ్ళగాని బయలుదేరుట, ఇట్టిచిహ్నములు కలిగియుండును.

ఉదర్దము— దద్దుర్లు (1) చింతిపండు రగిపళ్లెంలో నానపెట్టి పసికి ఆపులుసు ఒళ్ళంతా పట్టించవలెను

(2) జీలకర్ర వేయించి మెత్తగా చూర్ణించి అవుసెతిలో కలివి రాయవలయును.

(3) పుల్లమజ్జిగతో గంగరావిచెక్క గంధం తీసి రాయవలెను

(4) పెద్దబచ్చలాకు మెత్తిగా నూరి రాయవలెను

(5) గంగరావిచెక్క చూర్ణం యిరవైనాలుగు తులములు, ఎరంగిచెక్క చూర్ణం పన్నెండు తులములు, లవంగాలు, యాలకులు, శొంఠి, పిప్పలి, మిరియాలు, కరక్కాయ, తాడికాయ, వుశిరికాయి ఆకుపత్రిక, సీమగుగ్గిలపువ్వులు, దినుసు పక్కంటికి తులంచొప్పున చూర్ణించి ఆచూర్ణమునకు రెట్టింపు పటికిబెల్లం పాకం పట్టి అందులో ఆవునెయ్యి తేనె అరసోలడుచొప్పున పోసిపైచూర్ణములను కలియగలిపి పూట1/4తులంచొప్పున, పుచ్చుకొనిన సమస్తవిధపైత్యములు శమించును

ఉదావర్తము— మూత్రపురీషములు అతికరినముగాపెడలుటగాని, నోటిద్వారా పెడలుటగాని, కలిగియుండునది.

ఉన్మాదకము— కుట్టనచెవినిలాక్షారముగా పెంచుటచే జనించినవాపు, ఇదినొప్పిలేకవాపు కలిగియుండును

(1) నువ్వులనూనె పెచ్చపెట్టి దానిలోగుడ్డిముక్కనుంచి శమనగా కొంతకాలం

పాటు కాచుచుండవలయును ఉప్పరాయి, మిరియంగింజ, మంచినీళ్ళతో అరగదీసి అగంధం వేయుచుండవలెను కుష్ఠుతో బాధలుదేరిన సుగుణుడు కాయలవంటి కురుపులు, కంతులు, తగ్గిపోవును

ఉన్మాదము – (పిచ్చి) అపస్మారము

ఉపజిహ్విక – (అధిజిహ్విక)

ఉపదంశము – మర్మావయవమందు బాధలుదేరిన కొక్కుపువ్యాధి (సవాయి)

(1) రసకర్పూరము, నుదారుచిన్ని, ఆవుగోశిలగంధకము, కవిరి, వెన్నతోనూరి పట్టించుచుండవలెను

(2) సీమనేపాళించెట్టు మొదట (స్తంభమునకు) కత్తినాటుపెట్టినయడల వచ్చినపాలతో రసకర్పూరం కుండపెంకుమీద ఆరగతీసి అగంధంరాసినయడల బాధవెంటనే శాంతించును

ఊబ్బసము— ఊర్ధ్వకాస (1) తెల్లవాకుడుకాయలోని గింజలుతీసివేసి ఆ గుల్లని బాడా ఎప్పళ్ళినూరిపెట్టి పటుముపేసి పాతబెల్లంతో కుంకుడుగింజలువలె మాత్రలుకట్టి జాముకు ఒక్కొక్కటిచొప్పున వప్పరించుచుండవలెను

ఊరుస్తంభము రొమ్ములపగిలకొట్టినట్లుగాని, శీల, నాతినట్లుగాని యుండును దగ్గినప్పుడు నల్లగాగాని. పచ్చగాగానియుండు చిక్కనికఫము రక్తముతోకలసి వెలువడుచుండును

ఊచరపొట్ట – (1) కొండి, బియ్యము మత్తిగానూరి నీళ్ళితోఉడకపెట్టి ఉడుకుచుండగా పటికెకెల్లం, వెయ్యితిగుమ తగినవేసి కలియగిలిన చల్లారినతర్వాత జాగ్రతపరచి ఉదయం పరగడుపున కుంకుడుకాయంత చొప్పున తినిపించవలెను

(2) వాము యిరుసులను గోరగాంచేయించి మెత్తగానూరి వస్త్రగాలితముచేసి దానిలో వస్త్రగాలితముచేసిన కర్పూరము పసుపుపొడులముచొప్పునవేసి ముప్పదితులములతాటకెల్లం గోటిలోవేసి పయిగుండపోసి పాకమువచ్చేలాగున తొక్కవలయును తొక్కుచుండగాగాని తర్వాతగాని దిగుదాయినూని లేహ్యపాకమునకు సరిపోవులాగునపోసి, ప్రతిరోజూ ఉదయానే పరగడుపున గచ్చకాయంత తినిపించుచుండవలయును

ఊర్ధ్వజత్రురోగము మాపుసంధులకు సైభాగమ్మగుండెడు, ముక్కు, కన్ను, చెవి ముఖము, మొదలయినవాటికి సంబంధించిన రోగము

ఊపిరిగొట్టినొప్పి— హిధ్మ, ఊపిరిపీల్చినప్పుడు వెన్నుతోగాని, హృదయమునగాని, పక్కలయందుగాని ఊపిరి అందకుండా కలుగు అనిర్వచ్యమయిననొప్పి.

(1) రాయివలె గట్టిగానున్న బెల్లంముక్క— బుగ్గను పెట్టుకొని ఊటనింగుచుండవలెను.
(2) ఉప్పు కాపడం పెట్టవలెను (3) సోడాపుచ్చుకోవలెను. (4) పుచ్చుకోగలిగినంత వేడిగానున్న మంచినీళ్లను గాని. కాఫీగాని, టీగాని, పాలనుగాని, పుచ్చుకోవలెను

ఊరుస్తంభము - తొడలుకదలింపవీలులేక బరువుకలిగిమిక్కిలిబాధగాఉండును.

బుతుశూల— ముట్టుతోకలిగిగెడ్డు కడుపునొప్పి

(1) శొంఠి, పిప్పలి, మిరియాలు, సైంధవలవణం, ఇంగువ, బెల్లంల్లి, ఇవిమెత్తగానూరి కుంకుడుగింజలవలె మాత్రలుచేసి బహిష్టుఅయినదిలగాయతు పూటకు ఒకటిగాని, రెండుగాని మాత్రలనువేడి నీళ్ళతోపుచ్చుకోవలయును (ఇందులోకొంతమంది గచ్చపప్పును స్వల్పముగావేసి మాత్రలుకట్టు ఆచారముకలదు). ఈఔషధప్రయోగమునకు తగ్గనియడల బహిష్టుఅయినప్పుడల్లా రెండుమూడు పర్యాయములు వాడవలెను ఇప్పుడి పథ్యము

(2) నల్లఉప్పివేళ్ళు, పాతబెల్లం సాధారణంగా ఎక్కుచోప్పున కలియనూరి కుంకుడుగింజలవలె మాత్రలుచేసి బహిష్టుదినములలో ఉదయాన్నే ఒకటిగాని, రెండుగాని, మాత్రలువేడినీళ్లతో వేసుకోవలెను ఇప్పుడిపథ్యం

(3) తంగేడుపువ్వులు రెండుతులములు, తామరపువ్వులోనికేసరములు ఆరతులంనూరి వుస్తిపండ్లవలె మాత్రలుకట్టి ప్రతిరోజూనా ఉదయము సాయంకాలము ఒకటిగాని, రెండుగాని, మాత్రలను పంచదారతో పుచ్చుకొనవలయును మాత్రకావడమునకు అవసరమయితే ఆవుపాలు ఉపయోగపరచవలెను. బుతుకాలమునందుండు బాధ, మంట, శూల చాలాకాలమువరకు బాధించు బుతుసావము తగ్గును.

(4) శొంఠి, వామ, గసగసాలు, కవిరి, పోకచక్క, సోపు, వీటినివేయించి పొడుంకొట్టి వస్త్రగాళితంచేసి బెల్లంతో కుంకుడుగింజలవలె మాత్రలుచేసి కాపుపట్టకుండావున్న మామిడిచెక్కరసంతో పుచ్చుకోవలెను. కాపుపట్టనిమామిడిసేకన్నెమామిడి అనిచెప్పుచుంరు

బుతుసావము— ఆర్తవదోషము. బహిష్టులోగాని స్నానమయినతర్వాత గాని యోనిద్వారమునుండి స్రవించుమైల.

(1) నల్లటిసున్నపుకుండలో నల్లగాతేరినతేట ఉదయంఒక అరజొన్నచోప్పున యిచ్చుచుండవలెను.

ఎండదెబ్బ— వడగొట్టుట, తెరవాణిగాని, మజ్జిగగాని, గంజిగానిపట్టించవలెను.

ఎక్కిళ్ళు— హిక్కా, (1) పెదుళ్ళపైనుండు పొట్టునుగీసి కాగితంలోవేసి చుట్టవలెచుట్టి కాల్చవలయును.

(2) తామరగింజలచూర్ణమును నీళ్లతో సేవించవలెను.

(3) అల్లంముక్కకు ఉప్పు వాసి పండునిప్పైనికాల్చి అముక్కనబుగ్గనుంచుకొని నమలుచు ఊటమింగుచుండవలెను

ఎలుకకాటు— (1) గోనులక తాడుకాల్చి ఎలుకకరిచిన స్థలమందు అ పొగపట్టించుచుండవలెను

(2) పులిసినకడుగు, లేతపత్తిఆకురసం, కలిపిగని పెంపలిరసంలో పటిగిపెల్లం కలిపి గాని ఇవ్వవలెను ఇచ్చాపథ్యం

(3) సూర్యోదయంకాకుండా రోజుఒక కొబ్బరిబొండంలోని నీరు తాగిచుండవలెను ముక్కతినరాదు ఇచ్చాపథ్యం

(4) దినిసెనగింజలు, వేపాకు, గచ్చపప్పు, అవుపంచితంతోనూరి కరిచినస్థలమందు రాయుచుండవలయును

(5) విషదుష్టమగు ఒకొక్కఎలుక ఒంటిమీదపడినను పాకినను, దానిస్పర్శతగిలినంతమాత్రమునే శరీరమున గ్రంథులు బయలుదేరి అపాయస్థితిసంభవించును. గ్రంథులనుండిరక్తము వచ్చునట్లుగీసి వాటిపయిని గాడిదవలమను లేపనము చేయుచుండవలెను

ఏటికిపాములు— ఇవి కడుపులోపెరిగి పలకిపుల్లలు, గిటములవలె ఆకృతి కలిగి ఆసనమునుండిగాని నోటినుండిగాని పడును

(1) ములగగింజలు, చెంగల్వకోష్ఠు మెత్తగనూరి తేనెతోనాకించవలయును

(2) తురకవేపనకు కషాయం లీటరులం వాయువిడంగాలచూర్ణం అణాబరొత్తు కలిపి ఉదయాన్నే తాగవలెను

(3) విషముష్టిగింజలచూర్ణం ఆడ్డిగెత్తు (రాడుగరిజలెత్తు) నేడిసీళ్ళలోకలిపి ఉదయాన్నే తాగవలెను

(4) గొలగుపేళ్ళ చితుకగ్గొట్ట తేనెతో వుస్తికయంత్రమతపేసి ఉదయాన్నే వేడినీళ్లతో వేసుకోవలెను.

(5) వాము తోకమిరియాలు కషాయంతీసి తాగవలెను.

ఒరుపు — ఆకలి

ప్రత్యేకము — పెదవులు పగులుట (1)పెన్న మొదలయిన బిడ్డుపదార్థములను రాయవలెను

కక్షము— (కక్షపిటకము) భుజములు, చంకలు, పార్శ్వములు, వీటియందు బాధతో కూడి నల్లగాగాని, వివిధవర్ణములు కలిగిగానిజనించు కురుపులు—

కచ్ఛపికము— తాబేటిబొరుసువలె మధ్యభాగమునం దున్నతమై దానియందు పొక్కులు కలిగి చూచుటకుభయము కలిగించుకురుపు.

కంటిలోనలక (1)కంటిపైభాగమందున్న యెడల ఆడుగురెప్పయొక్క (వెండు) కలను అడుగుభాగమందున్నయడల పైరెప్పయొక్క (వెండు)కలను కంటిలోనికి పోనిచ్చి నేర్పుగా తుడవవలెను ఇట్లు చేయుటవలన నలక బహుసూక్ష్మముగావచ్చును

(2) కంటిలో వెన్నపూస పెట్టవలెను

(3) గుడ్డ ఉండగా చుట్టి నోటిలో ఊది ఆగుడ్డ విరిపట్టవలెను.

కంఠశాలూకము— రేగుపండు పరిమాణము కలిగి కంఠములో బయలుదేరిన గ్రంథి (శస్త్రసాధ్యము)

కంఠరోగకాటు— తీగిదొండఆకు పసరుతీసి రాయవలెను.

కడుపుబ్బరము— (1)ఉప్పు, వామకలిపి, దానినినమలి వేడినీళ్ళతాగవలెన.

(2) బొగ్గుదీ ఉపయోగించవలెను

(3) సోడా తాగవలెను

(4) వేడికాపడములను కాచవలయును

కడుపులశగపోవుట— మూత్రము పెడలక ఎప్పటికప్పుడే మూత్రమగునని అనుమానము కలిగి కూర్చున్నచోటనుండి లేచుటకు ఇష్టముండక ఒళ్ళక్క బొట్టు చొప్పున మూత్రము అగును

(1) పెలిమిడి మజ్జగలోకలిపి, పొత్తికడుపు మీదను, బొడ్డుమీదను పట్టువేయవలెను.

(2) లేతకొబ్బరికాయలోని నీరు తాగవలెను

(3) వేడికాఫీ, లేక టి తాగవలెను

(4) డేగిసాలో గోరువెచ్చని నీళ్ళుపోసి దానిలో బొడ్డుములిగేటట్లు కూర్చోవలెను మూత్రం కాగానే లేచిరావలెను. ఆశ్మరి చికిత్సలుకూడా ఉపకరించును

కణతపోటు— (1) హారతికర్పూరం, పుదీనాపువ్వు అరచేతిలోవేసి నలిపి స్వాసీరగును ఆదిరాయవలెను

(2) సైనసు, హారతికర్పూరము ఇత్తడిగరిటిలో వేసి, కరిగిస్తె కరిగి మంట వచ్చును ఆసమయమందు దానిని, నీళ్ళుపోసిన బూర్లిమూకుట్లో గాని, పళ్ళెంలో గాని చటాలున దిమ్మరించినట్లో నీటిపై కాగితమువలె అగును. దానిని నొప్పికల ప్రదేశమునవేసి స్థయిని పచ్చిఆకు చేర్చి కట్టు కట్టవలెను.

కణుపుచెప్ప— వేలికణుపునం దయ్యెడు కురుపు

(1) సున్నం, పసుపు కలిపి (పారాయణ) కట్టవలెను.

(2) వేలికి సరిపడేలాగున నిమ్మకాయకు తొలవేసి తగిలించవలెను.

(3) పిండికట్లు కట్టి చితిక్రేలా చేయవలెను.

(4) సున్నం, ఆముదం కలిపి వేయవలెను

కఫరోగము— శ్లేష్మప్రధానమయిన వ్యాధి.

కరపాణికురుపులు — కాళ్ళచేతులమీదనుపపిల్లలకువేసెడికురుపులు.

కర్ణరోగము -- (1) దేవదారుచక్క-కు గాని, మారేడువేరుకు గాని గుడ్డ చుట్టపెట్టి నూనెతో తడిపి వెలిగించిన దానినుండి తైలము స్రవించును. ఆతైలమును జాగ్రత్తపరచి చెలవులలో వేసినయడల పోటు తగ్గును

(2) వెల్లుల్లిరేకలకు జిల్లేడు ఆకుమట్టి నిప్పుమీద బాగుగావెచ్చచేసి దానిని అరిచేతుల మధ్యనుంచి నలిపిపిండిన రసము స్రవించును అరిరసమును వేయవలెను.

(3) చెముడు కాడ వెచ్చవేసి అరసం పిండవలయును

(4) మేకపంచితంలో సైంధలవణంకలిపి పోయవలెను.

(5) పండిరాలిపోయినజిల్లేడాకులకు, నెయ్యిగాని, తేనెగాని, రాసి వెచ్చపెట్టి దాని రసం పిండవలయును.

కర్ణనాదము — చెవిహోరు, నల్లరిమియాలచూర్ణము చెవిలోవేసి వెచ్చచేసిన మంచినూనె వేసిన హోరుతగ్గును.

కర్ణశూల— (1) తేనె వేసినరశికారుట తగ్గును. (2) మేకపాలు, లేక చను పాలుపోయవలెను (3) బాగిందీపోయవలయును. (4) ఆముదంలో వెల్లుల్లిరేకలు వేసి బాగాకాచి గోరువెచ్చగానున్నపుడు పోయవలెను.

కర్ణిక— సన్నిపాతరోగమున చెవులజెనకిగాని, కిందగాని జనించువాపు.

(1) కురుపులకు చేయు చికిత్సలను చేయవలయును.

(2) యీతమొవ్వ, పంచదారనూరి కట్టవలయును

కలరా— విసూచి, దీనినేమరిడిజాడ్యమని చెప్పుదురు

(1) కలరాఅని అనమానం తోచగానే ఒకకోన్ను సున్నమ్మపైని తేరిననల్లనితేట యిచ్చి పిమ్మట చికిత్సలు చేయవలెను

ఇట్లుచేసినయడల సామాన్యముగా ప్రమాదము తటస్థపడదు. విశేషనంక్షేమం దుపవలయును

కవ్వావ్వ - నొప్పలేక పచీయడను అవ్వనెయ్యి రాయనగును.

కంఠశుండి— తాలువుల మొదటవాచి కంఠబిలము నష్టగించువాపు
(1) శొంఠిగంధం ఉడికించి కంఠముపైని వేయవలెను
(2) శొంఠికొమ్ములో తగుమాత్రము ఉప్పుపెట్టి నప్పరం చవలెను.

కంతులు— అంతెవృద్ధి చిక్కిపోవుటలెన

కదరము లేక కందరము— అనికాయ

కంపవాతము— ఎగురువాతము, కాళ్ళుగాని, చేతులుగాని, వీటిలోఒక్కటిగాని లేక శరీరమంతయుగాని, ఎగిరెడు ఒకవిధమయిన వాతరోగము.

కముకు దెబ్బలు (1)కలబంద పెచ్చచేసి దానిపైని పసుపుచల్లి కట్టవలెను
(2) బొంబిందిమర్దనాచేయవలెను బొంబీలోనికిచ్చుచుండవలయును.

కాకవంధ్య— ఒకసంతానముకలిగినపిమ్మట తిరిగిసంతానముకలుగకుండుట.

కామిల— పాండురోగభేదము. దీనియందు మలమూత్రములు పచ్చబడి, కన్నులు పచ్చబడును

కార్శ్యరోగము— ఎండుతెగులు

కాలుపు— (1)జనపగింజమెత్తగా నూరి పెన్నలోకలిపి రాయవలెను
(2) కొబ్బరినూనె, మంచినీళ్లుకలిపి నూరిచ్చో పెన్నవలె అగును దీనినే ననినీతవడుదురు. దీనిని రాయుచుండవలెను
(3) అనపాకుపసరు రాయుచుండవలెను

కాస—దగ్గు

కిక్కసరోగము— గర్భిణీస్త్రీకి ఏడవమాసమున గర్భమునందు తీట పుట్టి అచ్చటి చర్మము పగులును

కిలాసము— బొల్లి, (1)పెసరతీసిన చింతగింజలు భావంచాలు నీళ్ళతో మెత్తగా నూరి రాయుచుండవలెను.
(2) పసుపు, కస్తూరిపసువు, ఉసిరికపప్పు, లక్క, అమరశిలగంధకము, తంగెపుగింజలు, మజ్జిగతోనూరి రాయుచుండవలెను.
(3) జేగురుగాయి, నువ్వులనూనె, మంజిష్ఠ, చిత్రిమూలము, కల్లులో నూరి రాయుచుండవలయును
(4) తెల్లదిండ్లకినవేరు చన్నీళ్లిలో నూరి నెలదినములు రాయవలెను రోగము పాతగిలినచో ఆధికకాలము రాయవలెను
(5) ఏనుగుచర్మము పెద్దపులిచర్మము ఎద్దెబొగ్గుగా వండి, దానిని మెత్తగా నూరి నువ్వులనూనెలో కలిపి రాయుచుండవలెను

(6) గురిగింజలు చిత్రమూలముగాని, మణిసిల ఉత్తరేణిభస్ముగాని నీళ్ళలో నూరి రాయుచుండవలెను

కిర్మిరోగము— నుసిపుప్పగులు, లేక ఏటికిపాములు

కీళ్లవాపు (1)సీమనేపాళపాకులకు అముదంరాసి వెచ్చ చేసి కట్టవలెను

(2) అముదపాకులు వెచ్చ చేసి కట్టవలయును (3)బొ బ్బసిఆకులను అముదంరాసి వెచ్చచేసి కట్టిన మేహవాపు తగ్గును

కుక్క— కాటు — కుక్క కరిచినవాడు నీళ్ళిచూచి భయపడినయడల బ్రతుకుట దుర్లభము దీనినే జలత్రాసమందురు

(1) కుక్క కరిచినచోట చెప్పతో స్పృశించి, పిమ్మట కాకరాకు పసరులో డబ్బు ముంచి కట్టవలెను పుండుమానేవరకు ప్రతిరోజూనా పాత్రస్నాయంకాలముల యందు కట్టువిప్ప డబ్బుపై కాకరాకు పసరుపోసి కట్టుచుండవలెను. పప్పు, దుంప, నూనెపోపు పనికిరాదు

(2) వావిలాకు గాయముపైని కట్టుచుండవలెను

(3) కోడిమలమును గాని,లేక నువ్వులనూని, జిల్లేడుపాలు, బెల్లము వీటి నేకముచేసి గాని గాయముపైని లేపనముచేయుచుండవలెను

(4) ఉత్తరేణివేరు చూర్ణమును తేనెతో యివ్వవలయును. ఇచ్ఛాపథ్యం

(5) నెయ్యి, కలబందరసము వీటి నేకముగా వెచ్చచేసి గోరువెచ్చగా నుండునప్పుడు, తగుమాత్రము సైంధవలవణమును కలిపి రెండుపూటలా సేవింపవలెను. ఇచ్ఛాపథ్యం.

(6) మంచినూనె, నువ్వులచూర్ణము, బెల్లము, జిల్లేడుపాలు వీటిని కుంకుడుగింజల వలె మాత్రలుచేసి. రెండుపూటలా సేవింపవలెను ఇచ్ఛాపథ్యం

కునఖము — ..ఎగోళ్ళు

కురుపులు— మంచిగంధము, వెన్న కలిపి వేసిన, సలుపు, మంట తెగ్గి చల్లగా ఉండును బెల్లల్లిపాయను మెత్తగానూరి ఆమెత్తనిముద్ద కురుపుచివర ముక్కుపై పట్టించి జాగ్రత్తగా ఆరనివ్వవలెను. స్వల్పకాలంలో కురుపు చితుగుట గాని, అణిగిపోవుటగాని జరుగును పట్టు ఆరేసరికి సలపరం తెగ్గిపోవును

కుతూణకము— పాలదోషముచే పసిపిల్లలకు కన్నులు దురద, నీళ్ళుకారుట, తల, కంటిరెప్పలు, ముక్కు వీటిని గోకుకొనుట, ఎండచూడలేక కన్నులు మూసుకొనియుండుట ఇట్టి లక్షణములు కలిగి యుండును.

(1) కరకశాడివృశ్చికలు, లొద్దుగవేరు, కలిజేరువేరు, ఆల్లం, ములగవేరు, వాకుడు

వేరు, వీటిని మంచినీళ్ళతో నూరి పెచ్చుపెట్టి లేపనము చేయవలెను. లేక కంటి చుట్టూ పట్టువేయవలెను.

కుంభకామిల — కోష్ఠము నాశ్రయించి యుండు కామిల.

కుసుమ— అసృగ్దరము

కృత్రిమవిషము— (పెట్టుమందు) (గరవిషము, దూషీవిషము, యీరెండును, కృత్రిమవిషములే) (1) పథ్యతిరోజూనా ఉదయం కాకముందే అరబొన్న అవు పంచితము మూడు లేక అయిదుపూట లివ్వవలెను.

(2) యర్రజీడుగుచక్కరసం అరబొన్న, నల్లమేకపాలు అరబొన్న యీరెండు కలిపి ఉదయాన్నే యిచ్చుచుండవలయును

(3) దిరిశినపుల్లతో దంతధావనము చేయుచుండవలెను.

(4) మంగకాయ చూర్ణమును తరవాణితో గాని, కడుగుతో గాని తాగించిన వాంతి యగును.

(5) నల్లఉడుగపండును నేతితో భక్షించవలెను. విరేచనము లగును.

(6) చందనము, చంగల్వకోష్ఠు, వట్టివేళ్ళు, సోమలత, తిప్పతీగె, తెల్లవస, తామర పువ్వు, అగరు, మనిషిపుచెరడు వీటిని చూర్ణించి పెలగకాయ రసముతో గాని, గోమూత్రముతో గాని తాగించవలెను

కేశశాతము— వెంట్రుకలు రాలిపోవుట

కొరియా— కొంకరలుపోవు వ్యాధి.

కొంకిపురుగు— ఈరోగి జలోదరలక్షణములుకలిగి యుండును.

కొండనాలుకవాపు— శొంఠిపొడుంతో గాని, నారదబ్బకాయ ఊరగాయతోగాని రోజు 1క రెండుమూడు సార్లు అద్దవలెను.

కోథము— యర్రకుష్ఠు.

కోరింతదగ్గు— ఇది మహూచికం వంటి అంటువ్యాధి పదిహేనుసంవత్సరములులోపు వయస్సుగలవారికి సామాన్యముగా వారివారి జీవితములో ఒకసారిమాత్ర మేసంభవించును పెద్దవారికి సంభవించుట అరుదు యీదగ్గు తెరలు తెరలుగా వచ్చును ఊపిరిపీచ్చుటలో కంగారును, ఉక్కిరిబిక్కిరియు కలుగుటయే గాక వాంతియు, కన్నులలోని రక్తనాళములలోనికి రక్తమధికముగా స్రవించి కన్నులయందు చూచుచుటకు ముక్కిలిభయంకరమైన యెరుపును కలుగును ఒక్కొక్కప్పుడు నోటినుండి గాని, ముక్కునుండి గాని రక్తము పడవచ్చును మూర్ఛ కూడ కలుగవచ్చును. విరోచనములు కూడా ఉండును. సామాన్యముగా రెండుమాసములు దాటినగాని యథాస్థితి యేర్పడదు. మొత్తముమీదవ్యాధి ఎంతఅపాయిస్థితిగా కను

పించినను నూటికి తొంభై యెనమండుగురికి సాధ్యమయినురాదు. బాధింది తప్ప యేమం దిచ్చినను ఆంతిగా ఉపయోగమున్నట్లు కనుపించదు తక్కువమోతాదులలో రోజు 1కి రెండుమూడు లేక నాలుగుసార్లు వరకు యివ్వవచ్చును బొత్తిగా చిన్న పిల్లలకు బాధిందిలో గుడ్డముంచి గుండెలు, వీపు, పక్కలు వీటిపైన రాయుచుండవలెను దగ్గు మళ్ళిమొగము పట్టినతర్వాత సాంబ్రాణిపువ్వు రోజు 1కి రెండు మూడు సార్లు లేనెతో యివ్వవలెను పప్పు, దుంప శ్లేష్మవృద్ధికర మయిన పదార్థములు తినరాదు పిల్లలు పాలు తాగువారైనచో తల్లులు పథ్యము చేయుటయేగాక వారి వారి తత్త్వములను పట్టి పయిని వివరించిన మందులను కూడా సేవింపనగును.

కోష్ఠరోగము —మలస్థానము నాశమయించి యుండురోగము.

ఖాలిత్యము— మందారపూవులను నూనెలోమరిగించి రాయవలెను.

గర్దభికము — గుండ్రముగాను, యరుగాను యుండెడు, పిటకలతో వ్యాప్తమై మండలములు కలిగియుండును.

గర్భపాతము - కడుపు పోవుట.

గర్భరక్షణము — పద్మానునూరి పాకముపట్టిన బెల్లంలోకలిపి తినుచుండవలెను ఔషధము బట్టి మోతాదుయేర్పాటు చేయవలెను.

గర్భస్రావము— ఆరుమాసములు దాటకుండ స్రావరూపమున పోవునది.

గరవిషము— దుష్టజంతువుల వివిధాంగజన్యవిషము, స్త్రీరజస్సును పదార్థములలో కలిపి స్వాధీనముకొరకు పెట్టబడునది.

గళగ్రహము— (గళరోగము) స్వరముహీనమై ఆహారమును దిగనివ్వక యుండు శ్లేష్మ ప్రధానమైన వ్యాధి.

గండమాల— మిరియమంత కొందలుకొని రేగుపండు పరిమాణము వరకు మొడ, పెడతలనరములు, కొంకులు వీటి యందు బయలుదేరి చీము కాగుచుండునవి ఇవియేస్థలమందు బయలుదేరిన ఆస్థలమును బట్టి పేరుపెట్టుదురు ఆసనగండమాల, గళగండమాల మొదలయినవి.

గాలిబిళ్లలు— చెవుల క్రింద జనించి వాపుపోటు గల గ్రంథులు.

గుదపాకము — చంటిబిడ్డలకు కలిగెడు ఆసనము ఒరుపు (ఆనాస)

గుదభ్రంశము - పీసర (ఆసనము వెలుపలకు జారివచ్చుట)

(1) పాతతోలు మాడ్చి ఆబూడిదను చల్లుచుండవలెను.

(2) కొమ్మాయిని (గోమూత్రశిలాజితు) కొబ్బరినూనెలోకలిపి రాయుచుండవలెను

(3) వేడినీళ్లలో కూర్చుండవలెను

గోరుమిట్టు — ములగజిగురు పట్టించవలెను

గోళ్ళగూడుపోయుట — ఓర్చుకోగలిగినంత వేడిగానుండు చమురులో గోళ్ళను ముంచుచుండవలెను

గండనాస్మ్రి — చర్మముపైన మశూచికపు పొక్కులవలె లేచెడు కురుపులు

గడగెరుల్లు — మశూచికమునందు కలిగిన సంధిగుణము

గ్రంథి — కంతి లేక గడ్డ.

గ్రంథ్యుత్పాదము — పొర్లగడ్డ (1) పాలమీగడగాని పెరుగుమీగడగాని వేయుచుండవలెను, మంచిగంధం వేయవలెను

చర్మవ్యాధులు — తామర, శోభి, మొదలయినవి

చర్మకీలము — తెలుపు, నలుపు కిలిసినరంగు కలిగి మినపగింజవలె నుండు గ్రంథి లేక మచ్చ

(1) మోదుగుమాడలు తులం, తెల్లకిరితులం, పైలుతుత్తం రండుచిన్నాలు, నిమ్మ పండురసంలో నూరిపట్టించవలెను

చనుకుదురు — పాలునిలవయుండి గడ్డకట్ట వాచి కుప్పువలె అగును.

(1) కలబందకుమ్ములో ఉడికించి కట్టవలయును

(2) ఉప్పేరు ఆవుపెన్నతో అరగతీసి అగంధం వేయవలయును

(3) పిండికట్టు కట్టవలెను చితకనిచ్చో మరల మరల బాధించుచుండును గాన పగు పుగా బయలుదేనప్పుడు చితికే సాధనముచేయుటమంచిది

చప్పి — (1) తెల్లవుశిరి ఆకు నిరియాల నూరి పట్టంచుచుండవలెను.

(2) నిరియాలు గాని, జీలకర్రగాని, ఈరెండుగాని, నూరి వస్త్రగాలితంచేసి మంచి నూనెలోగాని ఆవునేతిలోగాని కలిపి ఆరారగాయుచుండవలెను

చిట్లపిరంగి — నల్లటిమచ్చలు గలిగిన సవాయి, నఖమాంసమునపుట్టును

చిడుము — నేపాళిపుపాలు గాని వీటి బురిగగాని పట్టించుచుండవలెనును.

చిప్పము — గోరుమట్టు

చుండు — తలమీద లేచెడునూగు.

(1) పారుజాతపుగింజలు నీళ్లలోనూరి రాయుచుండవలెను

(2) కొబ్బరినూనె, నిమ్మకాయరసం కలిపి, రాయుచుండవలెను,

(3) తరచుగా క్షౌరము చేయించుకొనుచుండవలెను

చెముడు — (1) ఉంటెమూత్రం పోయుచుండవలెను

(2) భూమిడిపత్రి ఆకురసంలో ఉప్పుకలిపి పోయుచుండవలెను —

ఛర్దిరోగము — వాంతులు, లేక డోకు గా బోవునట్లుండుట, లేక అన్నపానాదుల యందు ద్వేషము కలిగియుండుట

(1) తెల్లజీలకర్ర, దానిసిచక్కా, ఏలకులగింజలు, వరిచేలాలు వీటిని మెత్తగా నూరి తేనెతో నాకించవలెను వాంతులు కుదురును.

(2) పూర్ణచంద్రోదయం ఇయ్యవలెను.

ఛాయారోగము— తలవెంట్రుకలు యర్రబడుట.

జఠరరోగము— ఉదరరోగము.

ఋతుమణి— లక్ష్మి.

జలతాపసము— కుక్కరించినవానికి నీళ్లు కనబడుటచే కలిగెడుభయము

జలోదరము— కడుపులో నీరు పెరిగెడు వ్యాధి.

జ్వరము— (1) తాళికం, మణిశిల, పాలతుత్తం, నాభి సమభాగములు. ఇంగిలీకం రెండుభాగములు వీటిని ముల్లగిచక్కా రసంతోనున్ను, చిత్రమూలం రసంతోనున్ను మర్దించి మినపగింజవడి మాత్రలు కట్టి, మిరియాల రసంతో వేయవలెను. వీటినే పచ్చిమాత్ర లని అందురు

(2) ఇంగిలీకం, నాభి, వెలిగారం, మిరియాలు నిమ్మపండ్లరసంతో నాలుగుజాములు మర్దించి మినపగింజలవలె మాత్రలు కట్టి నీళ్ళతోగాని, మిరియాల కషాయంతోగాని ఇవ్వవలెను.

(3) శుద్ధిచేసిన ఖడ్గలోహం, పాదరసం, గంధకం, నాభి, రసకర్పూరం, ఇంగిలీకం, తాళికం, మసిబొగ్గు, వీటిని, చిత్రమూలం, తులసి, గుంటగలగర, వావిలి రసములతో ప్రత్యేక ప్రత్యేకం ఒక్కొక్కరోజు మర్దించి కుప్పెల కట్టబోయే ముందు తగుమాత్రం వేపచిగురు వేసి నూరి కట్టవలెను. దీనిని లఘువాతరాక్షస మని చెప్పుదురు. రసకర్పూరశుద్ధి ఎట్లనగా, వకతుంరసకర్పూరమును, వకశేరు దంపుడుబియ్యంలో పెట్టి అట్టిసరు పెట్టవలెను. వార్చకూడదు. దానిని ఉపయోగించవలెను (దీనినినే భాండకర్పూర మందురు)

(4) గుంటగన్నేరు రసంతో మిరియాలు నూరి మాత్రలు కట్టి, వేయవలెను

(5) వకతులం గవీరపుపాషాణము, మూడుతులముల మిరియాలు, వీటిని కొబ్బరికాయ నీళ్ళతో కుండయందు దొరికి జాము భస్త్రీకరుపడునుకు వచ్చేలా ఊదకపెట్టి, నిమ్మ నీళ్ళ రసంతో గాని, ఫల్లదార్ల నీళ్ళ రసంతోగాని నూరి పెసలవలె మాత్రలు కట్టి ఇవ్వవలెను కడు రహస్యం చేయవలెను. ఇందు మానినశేషతర్వాత కూడా చాలా కలుగుటకు నూని, ఆవ, గుమ్మడి, ఇచ్చల, ఫలుసు, కూడదు.

జాలగర్భము— విసర్పి వలెనే, శరీరమంతటను, వ్యాపించి గాని, కొంత భాగముగాని, ఒయలుదేరును. కొంతమందికి కేవలము వాపుమాత్రమే జనించును.

జిగటవిరేచనములు — ఆమవిరేచనములు

జిహ్వాదోషము— నాలుక దర్భవహీనమై ముండ్లవలె కరుకుగలిగి ఏవస్తువుయు కూడ రుచింపకుండును.

(1) రుదాక్షిని గాని, మంచిపగడమును గాని కాకిదొండకాయ గిజరు, లేక, కాకిదొండాకు రసంతో అరగతీసి అగంధమును నాలుకపైని వేలితో రాసి, ఒంగారమతో నాలుకను గీయవలెను.

జెర్రికాటు— (1) కుంకుడుకాయ నీళ్ళతో అరగతీసి వేయవలెను.

(2) గుమ్మడిబొగ్గు అరగతీసి వేయవలెను.

జలుబు—

డగ్గుత్తిక— గద్గదస్వరము.

తలతీట— మట్టిమూకుడునందు వేయించిన చెంగల్వకోష్ఠు చూర్ణమును నూనెలోకలిపి రాయుచుండిన తలతీట కన్నులమంట, పునిశెత్తిమీద కురుపులు మొదలయినవి మానును.

తలనొప్పి— (1) గుంటగలగరాకు రసంలో ఆవునెయ్యి కలిపి మర్దనా చేయవలెను (2) హారతికర్పూరం ఫలీనాఫువ్వు వీటిని చేతితో నలిపిన నీరగును. ఆ నీటిని శిరస్సునకు మర్దనాచేయవలెను.

తృష్ణారోగము— (దాహరోగము) మాటిమాటికి దాహమేక్కి, లేక, దాహము పుచ్చుకొన్నప్పుడు పరిమితముగా పుచ్చుకొనుట.

తాపము — వేదన

తామర— (చర్మవ్యాధి) (1) తెల్లుల్లిపాయరసం, ఇంగువ, జిల్లేడుపువ్వులు, తాటిబెల్లం వీటిని నూరి ఆరారగారాయుచుండవలెను (ఉల్లిశేకలను ఊకతోకూడా నఃగకొట్టి గుడ్డలోపెట్టి పిండినయడల రసముపచ్చును.)

(2) కశిందగింజలనుగాని, కశిందవేళ్లనుగాని నిమ్మకాయరసంలో నూరిరాయుచుండవలెను అంతరతామరాకు మసిని నీళ్ళలోకలిపి ఆరారగా రాయవలెను.

తారుణ్యపిటకలు — (ముఖదూషిక) మొటిమలు లేక పోత్రపుబొక్కలు

(1) పురుగుడాకురసం రాయవలెను

తాలరోగము— చలిమిలవ్యాధి

తాలపుష్పటము — చలిమిలసంధులయందు పెసరగింజలవలెగాని కందిగింజలవలెగాని అంతకంపె పెద్దవిగాగాని నొప్పి లేక బనించెడు గ్రంథులు

తాలుపాకము — చలిమిలవధ్య ఒయలుదేరిన ప్రుండు.

తిమిరము — (అంధత్వము) కనపించకపోవుట.

తిమ్మిరి — మేహతత్త్వముగలవారు గిరెచ్చించితేతోన, వాతతత్త్వము కలవారు మేకపంచితేతోను ఊపిపీవేగు గంధం తీసి వాయుచుంభవలెను

తిలకాలకము — నువ్వుగింజపరిమాణముగల నల్లటి మచ్చులు.

తుండికేసరి — తాలవుల మిక్కిలివాచి పోటుకలిగి యుండును.

తేలుకాటు — (1) ఎడమపక్క కుడితే కుడిచెవిలోను, కుడిపక్క కుడితే ఎడమచెవిలోను, గాడిదిగడ్డిపి పురసం రెండు చుక్కలుపిండి, కుట్టినదగ్గిరకూడా కొంచెం రసం మర్దనాచేసి, అపిప్పి నోటిలో నుంచుకొని చప్పరించవలెను

(2) కోడిరెట్ట తమలపాకునకు సున్నంబలె రాసి నమలవలయును

(3) ఇంగువ బిల్లేడుపాలతో అరగతీసి అగంధం కుట్టినస్థలమందు వేసి, గుడ్డపాగ వేస్తూ మంచినూనె మలగారరాసి ఎక్కినదగ్గరనుంచి కిందకు దిగతోమవలెను.

(4) ఈశ్వరవేరు గాని, వేపవేరు గాని, బిల్లేడువేరు గాని పళ్ళితోలాగితే చేళ్ళు లాగున కోసి వుంచుకుని, గ్రహణం పట్టినప్పుడు దినమొలతో వెళ్ళి, ఆవేరును పంటితో ఊడతీసి జాగ్రత్తపెట్టి నీటితో అరగతీసి అగంధం తేలుకుట్టినస్థలంలో వేసి గుడ్డపాగ వేయవలయును

(5) తేలునుచంపి, ఉమ్మెత్తకాయలో పెట్టి, పుటంపెట్టి కణికలు చేసి, జాగ్రత్త పెట్టి, నీటితో అరగతీసి, అగంధం తేలుకుట్టినస్థలంలోవేసి గుడ్డపాగవేయవలెను.

(6) పారాయణవేసిన కొంతమందికి బాధ తగ్గును.

(7) నల్లమద్దు నిమ్మకాయరసంతో రంగరించి పట్టు వేయవలెను

(8) నాగముపిణివేరు గాని, గిరగాని నీటితో అరగతీసి వేయవలెను.

(9) శుద్ధిచేయని నాభిని అరగతీసి వేసి, గుడ్డపాగ వేయవలెను

(10) నవాసాగరము, సున్నమురంగరించిన నీరుగున దానిని కాటుపయినిరుద్దరలెను

(11) కుట్టినతేలు సామాన్యముగా దొరకును దానిని చంపి, అకొండెమును నీటితో అరగతీసి వేయవలెను

(12) నాలుగు లేక అయిదు ఔల్సుల స్పిరిటును మూతి వెడల్పుగల సీసాలోపోసి, రోజు 1 కి ఒకటి లేక 2 తేళ్ళు చొప్పున తెచ్చి ఆస్పిరిటులో వేయుచుండవలయును వేసిన కొంతసేపటికి విషమంతయు స్పిరిటిలో విదజిమ్మి అతేలుచచ్చును. చచ్చినతేలును అమరుచటిరోజున తీసిపారవేసి, మరలమరల కొత్త తేళ్ళను వేయుచుండవలెను ఈవిధముగా 25 తేళ్ళనైనా వేసినయడల ఆ స్పిరిటు అద్భుత

మయిన పనిచేయును. తేలు కుట్టినవెంటనే యీ స్పిరిటు మర్దనాచేసి గుడ్డపాగ వేయవలెను.

దగ్గు— (1) సాంబ్రాణిపువ్వు తేనెతో యిచ్చుచుండవలెను,

(2) తులసి అకు రసంలో తేనె కలిపి ఇచ్చుచుండవలెను.

(3) ములగవేళ్ళ రసంలో అవసరమయితే, పెల్లలిరసం, తేనె కలిపి యిస్తే చాలా పాపతుల దగ్గులు తగ్గును. ములగరసం అదనంగా యిచ్చినయడలగాని, ఎక్కువ సార్లు యిచ్చియడల గాని నోరు గాబు చేయును గాన కనిపెట్టి చిన్నచిన్న మోతాదులతో అవసరమయినన్ని సార్లు వాడవలయును ఉల్లిపాయరసం తీయు విధానం తామరవద్ద వ్రాయఁబడినది

(4) మేకపాలు పరమాన్నము తినవలెను

(5) వాకుడుగింజలు, దుంపరాష్ట్రం, ఆక్కలకర్ర, పిప్పళ్ళు, మోడి, వీటిని తేనెతో మాత్రలుచేసి సేవించవలెను.

(6) వాకుడుకాయలు, ఆడ్డసరపువ్వులు, గుంటగలగరాకు, జిల్లేడుపువ్వులు. వీటి కషాయంలో తేనె కలిపి సేవించవలెను.

(7) వావిలి, గుంటగలగర, ఉప్పి, తులసి, వీటి చిగుళ్ళు, చిత్రమూలం, మిరియాలు, బటాణీగింజలవలె మాత్రలు చేసి, అనుపానవిశేషముతో వాడవలయును.

(8) చింతబెరళ్ళుమండిగలలో కీలమన్ను యిచ్చి పుటంపెట్ట అభస్మమును పానవిశేషములతో వాడవలెను.

దద్రుర్లు — ఉదర్దము చూచవలెను.

దండకాలసకము—కలరాలో వాతాదులు ప్రకోపించి, స్రోతస్సుల నడ్డగించి, దేహమును ధనుస్సువలె వంచివేయును.

దంతకుళి—దంతమూలాలుగానేయుండిఅపారమైనబాధకలిగియుండుట.

ద్వంద్వరోగము— జంటవ్యాధి.

దారుణకము— పెంట్రికలు గల ప్రదేశమున దురదలుగల సన్ని కురుపులు లేకపగుళ్ళు.

దాహరోగము— తృష్ణారోగము చూడవలెను.

దివాంధము— పగటిభాగమున కనపించకుండుట (పెలుతురుచూడలేకుండుట)

దురదలు— ఆవుంపచితంలో గాని, పుల్లమజ్జిగలో గాని పెలిబూడిది కలిపి రాయవలెను.

దుర్భిధనిదర్శి— మరణసూచకమయిన మగత.

దూషీవిషము – అపథ్యాదులచే (మిథ్యాహారవిహారాదులచే) జనించినదోషము

దోషజ్వరము — అపథ్యభోజనము, స్త్రీసంగమము, పగటినిద్ర. మొదలగు వాటిచే జనించిన జ్వరము.

దొంగనొప్పులు — ప్రసవవేదనను గుర్తెరుంగని తొలచూలు స్త్రీలకు తటస్థ మగునవి.

ధాతునష్టము — శుక్లనష్టము

నక్తాంధము — రేచీకటి

నకులాంధ్యము — పగటిభాగమున వస్తువులు వివిధములయిన రంగురంగులుగ కనుపించుట, యీవ్యాధి యందు రాత్రి దృష్టికనుపించదు.

నడ్డినొప్పి – (1) నిమ్మకాయ, రెండు ముక్కలుగా, కోసి, గుడ్డలోపెట్టి, వేడిగానున్న, అవుపేతిలోముంచి శమనగా కాచవలెను

(2) నల్లమందు కొబ్బరినూనె రంగరించి పట్టువేయవలెను

(3) చిక్కగాపిసికిన చింతపండుగుంజు నొప్పిగలచోట పట్టించి దానిపయిని కలుపు పెట్టకుండా వున్ననుగ్గు ఆద్దవలయును.

(4) మెత్తటిసున్నంరాశి దానిపయిని మెత్తట బెల్లం రాయవలెను.

(5) ఉడకపెట్టిన శొంఠిగంధంరాశి దానిపయిని గంగరావి ఆకులు వేసి కట్ట వలయును.

(6) బాందీ మర్దనాచేయవలయును.

(7) యూకలిపటస్ అయలుఃర్దనాచేయవలయును.

(8) పచ్చగన్నేరుపాలు పాడిచి పసుపు గాని ఆగన్నేరుచెట్టు మొదటనుండు మట్టి నిగాని ఆద్దవలెను

నరుకు — (1) రెల్లుకాడరసం పోసినచో రక్తప్రవాహం కట్టుటయేగాక గాయం కూడా తొందరగా మానిపోవును.

(2) చేతితో నొక్కి పట్టి తడిగుడ్డ మట్టవలెను.

నల్లమందు ఆలవాటు — సాలకొడిశవేరు ఒక చిన్నం తాంబూలంలో వేసుకొను చున్నయడల నల్లమందు మానివేసిన బాధయేమియు కనుపించదు.

నల్లులు — తెల్లకిరసనాలు నల్లులుండుప్రదేశమున పోసినచోచాలాకాలముపర కు నల్లిపుచ్చదు. చంపకుండా కిరసనాలుపోయవలెను కిరసనాలువాసన అరోజు మట్టుకేకాని మరుచటిరోజు నుంచి ఉండదు

నవవిధమూత్రశ్మరులు —

స్వచ్ఛము— శరీరమందు. నొప్పి లేవి, నల్లటి, లేక, యర్రటి, మచ్చలు.

(1) దేవదారుదార్వాదికం రాయుచుండవలెను.

(2) తేనెరాయుచుండవలెను.

నాడీవ్రణము— నారికురుపు, లేక నారకురుపు, దీనినుంచినారవచ్చుచుండును. నార తెగిపోకుండాపుల్లకుచుట్టి చాలాజాగ్రత్తగావుంచవలెను నార తెగిపోయినచో కురుపుమరల బాధించును నారపూర్తిగా బయటకువచ్చేపరకు పుల్లకు చుట్టుచు ఆపుల్ల పరున్నప్పుడున్ను నిద్రపట్ట ఒళ్ళుతెలియనిస్థితిలోను కలిపోకుండా కురుపక్కకుచేర్చి కట్టుచుండవలెను.

(1) వంకాయ వుడికించి ఆగుంజు కట్టుచుండవలెను.

నాలుక పూత— (1)మేకపాలు పుక్కిట పట్టవలయును.

(2) మేకపాలపరమాన్నం తినవలెను

(3) వేడిఅన్నంమీద నూనెవేసి ఆఅన్నంతో నాలుకపయిని శమనగాఆద్దుచుండవలెను.

నాడికారక్తం— ముక్కునుండి రక్తముస్రవించుట.

(1) చల్లనినీటిని ముక్కులోపోయవలెను

నిస్తోదనం—నీరసము—

నిరుద్ధప్రకాశనము— అంగముచివరవాచి మూత్రమునడ్డగించును.

నీరుచప్పలు— పసిపిల్లలకు శరీరమువాచి చర్మము పొట్టువలె ఊడుచు పులిపిరి నీరుకారుచు శరీరమునందుండు పెండుకలు యర్రగానుండును

నీలిక— నల్లటిమండలములు దేహమునందు గాని ముఖమునందు గాని లేచుట. (చీకటికమ్మిన విధమున ఏమియు కనుంచనందున కళ్ళు కనుపించనివ్యాధిని కూడా నీలికయని చెప్పు ఆచారముకలదు)

నెరుపు— శంఖభస్మము, సీసభస్మము వీటిని నీటిలోనూరి రాసిన నల్లబడును.

నొప్పులు ఆగిపోవుట— (1)కస్తూరితేములపాకులో పెట్టి నమలించవలెను

(2) ఆవునేతిలో గుడ్డిముంచి కడుపుపయిని శమనగా కాచి ఆగుడ్డి కడుపుపయిని పరచవలయును. ఇట్లు దభాదభాలు చేయవలయును

నోటిపూత— నాలుకపూత చూడవలెను.

పక్షవాతము శరీరమునందొక పార్శ్వము పడిపోయినరోగము.

యీవ్యాధి అంకురించగానే పుచ్చుకోగలిగినంత పట్టు తేనెపుచ్చుకోవలెను మొదటి పర్యాయం ఇట్లుచేసి తర్వాత ప్రతిరోజూ వుదయంపూట రెండుతులములు తేనె పుచ్చుకొనుచుండవలెను.

పక్ష్మశాతము— కనురెప్పలపై నున్న వెంట్రుకలు ఊడిపోవుట

మనుబొల, దుంపరాస్న (రాస్న) శొంఠి యష్టిమధుకము అముదపువేళ్ళు గంధితగరము తగరము సదాప సైంధవలవణం వాయువిడంగాలు గుంటగలర సమూలము శిలాజిత్తు మేక పాలు నల్లనువ్వులనూనె నూనెకు నాలుగురెట్లు గుంటగలగరాకు రసము వీటిని తైలపాకముగా కాచి, రాయుటవలన శిరోరోగములు, వెంట్రుకలు రాలిపోవుట, నెరయుట దంతములయందుండు దుర్గంధము సమస్త నేత్రవ్యాధులు హరించును శిరోవ్యాధులయందు అయిదు లేక ఆరుచుక్కలు ముక్కులలో వేసి కొనిన అద్భుతమైన పనిచేయును

పచ్చకర్పూరం— (1) ఒక రొయ్యలు బ్రహ్మదండివేళ్ళ రసంలో రెండుచిన్నముల మిరియములపొడుం కలిపి ఉదయం మూడు లేక అయిదుపూటలు పుచ్చుకొనవలెను చప్పిడి పథ్యం. అనగా ఉప్పు పులుసు పనికిరాదు.

(2) ఆరిటిదుంప రసం ఒక రొయ్యలు, మిరియముల పొడుం రెండు చిన్నాలు, రసచిందూరం చిన్నం కలిపి ఉదయం అయిదుపూటలు పుచ్చుకోవలెను. ఇచ్చాపథ్యం.

(3) శిలాజత్తు, శృంగిభస్మ, వంగభస్మ, పచ్చకర్పూరం, కుంకుమపువ్వు, చలవమిరియాలు, దానిసచక్కర, భూమిడిపత్తి ఆకురసంతో మర్దించి కుంకుడు గింజలవలె మాత్రలు చేసి రండుపూటలా వేసుకొనవలెను యిచ్చాపథ్యం.

(4) తిప్పసత్తు, సుంచవాగ, రసచిందూరం, కుంకుడుగింజలవలె మాత్రలు కట్టి ప్రాతస్సాయం కాలములయందు సేవింపవలెను. యిచ్చాపథ్యం.

(5) పత్తిఆకురసం, నేలతాడిగడ్డల రసం, పంచదార వీటిని కలిపి పూట 1s ఒక రొయ్యల చొప్పున రెండుపూటలా పుచ్చుకొన్నయడల కొద్దిరోజులలోనే జీర్ణించిపోయిన ప్రమేహములు, శుక్రము, నిర్మూల మగును చప్పిడి పథ్యం చేయవలెను.

పటలం కంటిపొర (1) ఇండుపుగింజలు, శంఖము, శొంఠి, పిప్పలి, మిరియాలు, పంచదార, సముద్రపునురుగు, రసాంజనము, వాయువిడంగాలు, మణిశిల, కొడిగుడ్డు పెంకులు, వీటిని చనుపాలతో మర్దించి కణికెలు చేసి, కండ్లలో పెట్టుచుండవలెను. పొరలు, పువ్వులు, నీరుకాయట, దురద, పుసులు కట్టుట, మొదలయిన నేత్రవ్యాధులన్నియు కుదురును సామాన్యముగా కంటిలో వేసేమందులన్నియు చనుపాలతో గాని, నీటితోగాని అరగతీసి పెట్టవలెను. మంటకు అరగిలిగినయడల నిమ్మకాయరసంతో కూడా పెట్టవచ్చును. కంటిలో కాటుక పెట్టుచున్న కాలంలో చింతపండుపులుసు, నూని, అవ, గుమ్మిడి, బచ్చల తినినయడల ఆసలు వ్యాధి కుదరకపోవుటయే గాక మిక్కిలి ప్రమాద

స్థితి తప్పక సంభవించును గాన నేత్ర వ్యాధుల యందు పథ్యమే ప్రధాన మని యెరుంగవలెను

(2) సైలుతుత్థం, సైంధవలవణం, పాలతుత్థం, రసాంజనం, సముద్రపునురుగు, కెలిగారం, మిరియాలు, రాగిపళ్లెంలో వేసి, నిమ్మపళ్ళరసంతో రాగిపాత్ర చేతనే మూడురోజులు విడువకుండామర్దించి కణికెలుచేసి యెండబెట్టివాడవలెను.

(3) కఫరి, సైలుతుత్థం, రసాంజనం, సముద్రపునురుగు, శంఖం, మణిశిల, తెల్ల గలిజేరువేరు, కరక, తాడి, వుశిరికలు, వీటిని నిమ్మపండ్లరసంతో ఖల్వమందు మర్దించి కణికలు చేయవలెను.

(4) మిరియాలు రెండుపాళ్ళు, కఫరి నాలుగుపాళ్ళు, నువ్వులపువ్వులు యెనిమిది పాళ్ళు, నిమ్మపండ్లరసంతో ఒకరోజు ఖల్వమందు మర్దించి కణికెలు చేయవలెను.

(5) మిరియాలు వకభాగం, వుశిరికవరుగు రెండుభాగములు, గానుగుగింజలు మూడు భాగములు, వీటిని గుంటగలగరాకు రసంతో ఖల్వమందు మూడురోజులు విడువకుండా మర్దించి కణికెలుచేయవలెను.

(6) సముద్రపునురుగు, ఇనుపరాపొడి, మనుష్యకపాలము, కోడిగుడ్లపెంకులు, మణిశిల, వీటిని జీలకర్రికషాయంతో ఖల్వమందు, మూడురోజులు విడువకుండా మర్దించి కణికెలు చేయవలెను

(7) పసుపు, వేపచిగుళ్ళు, పిప్పళ్ళు, మిరియాలు తాడికాయలోని పలుకులు, గానుగ గింజలు. శంఖము, వస, నాభి, మణిశిల, వీటిని ఖల్వమందు, మేకపంచితముతో మూడురోజులు విడువకుండా మర్దించి కణికెలు చేయవలెను

(8) రసాంజనము, కంటిలో పెట్టుచున్నయడల అనేకవిధములయిన నేత్రవ్యాధులు తగ్గిపోవును,

(9) శంఖం నాలుగుపాళ్ళు, మణిశిల రెండుపాళ్ళు, మిరియాలు వకపాలు, సైంధవ లవణం అరపాలు. వీటిని ఖల్వమందు మేకపాలతో మూడుదినములు విడవ కుండా మర్దించి, కణికెలుచేసి పెరుగుమీదతేరిన తేటతో అరగతీసి పెట్టవలెను.

(10) ఉశిరికవరుగు కరక్కాయపెచ్చులు, తాడికాయపెచ్చులు, నిమ్మపండ్లరసంతో ఖల్వమందు ఒకరోజు మర్దించి కణికెలు చేయవలయును.

పడిశము— రొంప

పద్మినీకంటకము— తామరపువ్వుయందుండు కింజల్కములవలె గాని, తామరకాడమీద నుండు ముండ్లవలె గాని ఉండి, తెల్లటి రంగుగలిగి, దురదతో కూడుకున్న ముండలములు.

పనసకము— చెవిలోపల, కఠినమయినపిటక జనించి, పోటుకలిగియండును.

పరివర్తికము— అంగమునకు చివరభాగమున ఆనగా పోకదగ్గర బయలుదేరిన గ్రంథి, లేక కురుపు.

పరిణామశూల— భుజింపఁబడిన ఆహారము అరుగుదలకు వచ్చెడు సమయమున పుట్టెడు శూల. (అజీర్ణహరౌషధములను వాడవలెను)

పలమేహము— మూత్రముపెంట, మాంసముకలిగిన నీటివలె, లేక, మాంసముపలె పడెడు రోగము.

పరిలేహి— చెవియందు ఆవాలవంటి సన్ననిపొక్కులులేచి, చెవితమ్మియందు వ్యాపించి చెవిని తినెడు వ్యాధి.

పలితము— నెరుపు.

పల్లకురుపు— పండ్లకుచేరిగాని, పండ్లమధ్యగాని, పండ్లపార్శ్వమందఁడు ఇగుళ్ళయందు గాని, జనించు కురుపు.

పరిమ్లాయి— ప్రతివస్తువున్ను పచ్చగాకనుపించును.

పరిదరము— సోమరోగము.

పరిమేహ పిటక— రాచరణము.

పరిమేహము— సెగరోగము, లేక, మూత్రము బొట్లు బొట్లుగాపడెడు సెగరోగము వంటి రోగము

పరిదాహిక— కోష్ఠమందు, వాతముచే, అడ్డపడిన, మలము, శ్లేష్మసంయుక్తమై, మిక్కిలి ముక్కినయడల, కొద్దిగాగాని, అధికముగాగాని ఆసనమునుండి వెడలును.

పరిసవించుట— నొప్పులు ఆగిపోవుట చూడవలెను

పరినూతిరోగము— బాలింతఁబ్బు.

పాదదాలి— అరికాలు మొద్దుపారి పగిలి నొప్పికలిగియండును

పాముకాటు— ఉత్తరేణిలకు, తెలకపిండిలకు, యీరెండింటిని సమానంగా నలిపి అపసరు అరతులం మింగించి రెండుకన్నాలలోను. రెండుచుక్కలు, పిడిచి కరిచినస్థలమందు అపసరు మర్దనాచేయవలెను. స్పృహవుండే ఆపిప్పిబుగ్గను చప్పలింపచేయవలెను తక్కుడుకరచినాతప్పకజీవించును. పురుగుచొంగకును. ఖర్జం తావిడిపోయి వికృతాకారముగల పొడజాతి సంబధమునుకున్న మండలంరోజులు పాటు యీప్రకారంఅపసరు ఉదయాన్నే పుచ్చుకుంటూ యీపసరు ఒంటికిూడా మర్దన చేయవలెను. నూనె, ఉలవలు మొదలయిన పప్పు జాతులు తినరాదు. పాము

కరిచినవానికి దీపం కనపడనివ్వరాదు, పాము కరిచిన అనుమానం వుంటే మిరియపు గింజ గాని, మిరప కాయగింజ గాని నమలించవలెను. పాముకరిచినవానికి ఇది కారముగా నుండక తీపికలిగి యుండును పైఓషధులు రెండింటిని పరిగృహస్తులు ఎప్పుడుపడితే అప్పుడు అందుబాటులో నుండేలాగున ఏనాతి దగ్గరనో పెంచుకొనుచుండుట మంచిది మిక్కిలి ముఖ్యములయిన ఓషధులుకదాఅని వీటిని డొంకల బలె పెంచకూడదు.

పార్శ్వపునొప్పి— శిరస్సుయందొక భాగమున బయలుదేరు నొప్పి.

(1) అగలేని బాధగల పార్శ్వపునొప్పులయందు పోలుగలచ్చోట దూలకుండాకు కట్టవలెను, దద్దురెక్కినయడల చింతపండు చిక్కగా నీటిలో పిసిగి ఆగుంజు దద్దురు పయిని పూయవలెను

(2) ఆక్కలకర్ర గంధంతీసి పట్టువేయవలెను

(3) ఆముదపాకులు వెచ్చచేసి కట్టవలెను

పార్శ్వశూల— ఒంటికణత నొప్పి, లేక పోటు.

పారిగర్భికరోగము — తల్లి గర్భవంతురాలయి యుండగా ఆపాలు తాగిన యడపిల్లలకు, దగ్గు, మందాగ్ని, వాంతి, కునికిపాట్లు, చిక్కట, అరుచి, భ్రమ, కోష్ఠవృద్ధి (ఊచరిపాట్ల) కలిగి యుండును

పాలజ్వరము — చన్నులయందు పాలు నిలువయుండుటచే ఆపాలు గడ్డ కట్టి బయలుదేరును

పాండురోగము — దేహమునందున్న రక్తము క్షీణించుటవలన చర్మము తెల్ల పారి, ముఖము, కంటిరెప్పలు, పాదములు, గుహ్యస్థలము, వీటియందు వాపు కలిగి యుండును.

పాళీజ్వరము — రోజువిడిచి రోజు గాని, 2, లేక 3 రోజులకు గాని, వచ్చెడు జ్వరము.

పిచ్చి— (అపస్మారము ఉన్మాదము)

పిటకామేహము— శరీరమున లేచెడు కంతులు.

పిత్తరోగము— పైత్యరోగము.

పిప్పిగోళ్ళు— కునఖము.

పిప్పిపళ్ళు— లోపలపురుగు లుండుటచే పలుపుచు పండ్లకురంగు దేర్పడి, పుచ్చిన పండ్లు.

(1) ములగఒంక, ముద్దహారతికర్పూరం, నూరి దూదిలోపెట్టి పిప్పిపంటిపయిని పెట్టి నొక్కిపెట్టవలయును.

(2) ఆక్కలకర్పూరాదుంపంటిలో పెట్టవలయును.

పిల్లలమలబద్ధం— ముసాంబరం వేడినీళ్ళతోనూరి బొడ్డుమీదగాని, పాత్తిక దుపుమీదగాని పట్టువేసి దానిపైని తమలపాకుఅద్దవలెను.

శీతజ్వరము— పసుపు సున్నంవేసి కలిపిన యర్రఆన్నము, వసిబొగ్గులు మిరపకాయలువేసిన వేడినీళ్ళు, కొబ్బరికాయపెంకులోపెట్టినెనూని దీపము పీటినన్నిం టిని ఒక బుట్టలో పెట్టి దిగతుడిచి ఇంకొకి రిద్దరిని సహాయంగా తీసుకొని జన సంచారం చేయని మారుమూల పుంతలలో యీదిగతుదుపును విడిచిపెట్టి ఆచ్చటి నుంచి వెనుకకుచూడి చూడకుండా యింటికి తిరిగివచ్చి కాళ్ళుచేతులు కడుగుకొని శరీర మంతటను విభూతిని పూసుకొని, పీర, శ ధి, అను నామములతో ఈశ్వరుని ధ్యానించవలెను.

యీపేర్లతో 108 పర్యాయములు విభూతిని ఆభిమంత్రించి, చంటిపిల్లలకు పెట్టినయడల పోరుపెట్టుట, పలవరించుట, నిద్రలో ఉలికిపడుట, మొదలయిన బాధలుండవు మనస్సుకు భయము తోచినప్పుడు గాని, స్మశానాదులయందు ఒంట రిగా త్రోవ నడువవలసినప్పుడు గాని, జనములేని యింటియందు ఒంటరిగా ఉండ వలసినప్పుడు గాని, యీనామములను స్మరించుచున్నయడల శీతబాధ కలు గదు యెంతమాత్రము సందేహములేదు. నిశ్చయము.

పీనస— దుర్గంధయుక్తమయిన చీము, రక్తము, ముక్కుపెంట పెడలెడు రొంపవంటి రోగము

సీసరి— గుదభ్రంశము

ప్లీహరోగము— బల్ల

పుట్టవ్రణము — చాలా కాలముపరకుమానక పెలలువేయుచుండు పొండికురుపు.

(1) గోరింటచక్క. లేక, రావిచక్క కషాయంతో కడుగుచుండిన చీము పట్టక త్వరలో మానిపోవును.

పునఃపర్యాయజ్వరము — తిరుగపెట్టిన జ్వరము

పురాణజ్వరము— అస్థిగతజ్వరము.

పురిమాద— శిరస్సుయందు అల్లికలుగా బయలుదేరిన దద్దుయినకురుపులు

(1) చిట్టతాంబేలు బొరుసును పుటం పెట్టి, మెత్తగా నూరి, ఆముదం, వెన్న, కొబ్బరినూనె, నువ్వులనూనె మొదలయినవాటిలో కలిపి రాయుచుండవలెను (చిట్ట తాంబేలు బొరుసు ఎరకలవాళ్ళవద్ద దొరకును)

పులిపిర్లు— పచ్చనిరంగు గలిగి గట్టిగా నుండు సురుగుడు కాయలు.

(1) జీడిమామిడి గింజలు చమురు రాయవలెను

(2) గుర్రపుతోక కెంటుకతో ప్రతిరోజూ బిగించుచుండవలెను.

(3) మంచినూనె, బెల్లం అరిచేతిలో సాకవచ్చేలా రంగరించి రాయుచుండవలెను

(4) చాకలిచోడాలో సున్నం గాని, నూరేకారం సున్నంగాని, కలిపి ఎంతమేర తినివేయవలయునో అంతమేర తాటిఆకునకు బరిచేసి, బొరిచేసిన తాటి ఆకు సురుగుడుకాయ, లేక, కంతిమీద పెట్టి దానిపయిని సురుగుడుకాయకు గాని, కంతికి గాని పట్టండిచినయడల ఒప్పటికప్పుడు తినివేయును. ఎక్కడికి తినివేయవలయునో అక్కడికి తినివేసినతర్వాత తక్షణం తుడిచివేసి వెన్న గాని, నెయ్యిగాని, రాయవలెను. యీపనిని మిక్కిలి నేర్పుతో చేయవలెను

(5) చాకలిచోడు, తరవాణిలో అన్నం మెత్తగా పిసిగి కడితే పుండుపడును మండదు ఇది మడమళ్ళూలకు మంచిది

పెట్టుమందు— కృత్రిమవిషము.

పేలు — పాదరసమును తమలపాకురసముతో నూరి వస్త్రముపైన పట్టించి, అవస్త్రమును తలపెంటుకలకు వానినవలె కట్టిన పేలు రాచ్చి, ఆగుడ్డి నంటుకొనును.

పంపర— వుప్పివేరు, గొంరికొమ్మ వుప్పిఆకు పసరుతో ఆరగతీసి వుడక పెట్టకుండా అగంధం రోజు 1కి నాలుగైదుసార్లు వేయుచుండవలెను.

పిరంగిరోగము— సవాయి సంబంధమైన రోగము.

బట్టతల— ఇంద్రలుప్త.

బల్ల— గుల్మము.

బహుమూత్రము— అనేకసార్లు మూత్రము విడచుట, లేక, మూత్రము ఎక్కువ పరిమాణముగా విడచుట లేక. మూత్రము బరువుగానుండుట.

బాలహెపచిన్న. . (చంటిబిడ్డగుణం) పన్నెండు సంవత్సరముల లోపు వయస్సుగల పిల్లలకు సంభవించు మూర్ఛగుణముగల శ్లేష్మవాతవ్యాధి.

(1) యీవ్యాధికి కెంటనే కర్పూరం వేయవలెను.

(2) కస్తూరి వేయవలెను.

(3) శ్లేష్మవాతహరమైన యేమం దిచ్చినను ములగచక్క, కెల్లుల్లిరసం లేక ఆను పానంతో యివ్వవలెను.

బాలింతరోగము— ప్రసూతిరోగము.

బృహత్ — వాతుకపదము బుడ్డి.

బొల్లి — కిలాసము.

బోద శ్లీపదము

భగందరము — వ్రణములకున్ను, పలద్వారము (ఆసనము) నకున్ను మధ్య భాగమందు బయలుదేరి చీము కారుచుండు కురుపు

భ్రమ - కుమ్మరసానమీద కూర్చున్నట్లు ఒళ్ళు తిరిగెడు రోగము. లేక, శరీరము చక్రాకారముగా తిరుగుట, తూలుట మొదలయినవి.

మక్కల్లరోగము - గర్భిణీతోవున్నప్పుడు గాని, ప్రసవానంతరము గాని జనించిన శూల

మడమశూల — (1) కాల్చిన యిటుకపయిని పచ్చిజిల్లేడాకులు పరిచి శమనగా నుండేట్లు మడమతో తొక్కిపట్టవలెను.

(2) చాకలిచెరుడు, తిరివాణిలో అన్నము మెత్తగా వసిగి కట్టవలెను.

మదరోగము — మదించినవానివలె మత్తుగానుండు వ్యాధి

మదాత్యయము — మద్యపానముచే జనించిన వ్యాధి.

మరిడిజాడ్యము — కలరా

మలబద్ధము - విరేచనము కాకుండుట, లేక, విరేచనము స్వల్పముగానగుట.

(1) చెముడుపాలలో తెలకపిండి కలిపి శనగగింజంత మాత్రచేసి, వేడినీళ్ళతో వేసుకోవలెను

(2) వాము గాని, మిరియాలు గాని, లవంగాలుగాని, చెముడుపాలతో అయిదురోజులు భావనచేసి వేడినీళ్ళతో ఎన్ని మిరియాలు, లేక, ఎన్ని లవంగాలు వేసుకుంటే అన్ని విరేచనము లగును.

(3) తెల్లతెగడచూర్ణం, పంచదార చిన్నంలగాయితు దేవతత్త్వమునుబట్టి వేడినీళ్ళతో వేసుకోవలెను ఆరోజుకు చారుఅన్నం తినవలెను

(4) గులాబిమొగ్గలు, వాయువిడంగాలు, కరకతాడివుశిరికిలు, రేలచక్క, సైంధవలవణం. కటకరోహిణి, వీటని చూర్ణించి తేనెతో మాత్రలుకట్టి వాడవలెను. రేలచక్క దొరకనియడల సునాముఖీఆకువేయవలెను సుఖంగా విరేచనమగును.

(7) గంటిభారంగికషాయం తాగవలయును ఒకటొన్ను తిప్పలకషాయంలో కొడిశగింజలచూర్ణం, లవంగాలచూర్ణం, పటికచూర్ణం, ప్రత్యేకం ప్రత్యేకం పాడుంపట్టంత నొప్పున కలిపి తెల్లవారుజామున తాగవలెను సులువుగా 2 లేక, 3 విరోచనము లగును.

(8) బియ్యం తీసివేసిన వాముపొట్ట చేదుపుచ్చకాయరసంతో భావనచేసి తేనెతో

పెద్దల చిన్న మెత్తు, పిల్లలు వడ్లగింజెత్తు పుచ్చుకోవలెను

(9) కుంకుడుకాయ నీళ్ళతోఅరగతీసి అగంధం బొడ్డుమీద పట్టువేసి అసనములో నికి శనగగింజంత పోయేటట్టుగా సాధనం చేయవలెను.

(10) ఖర్జూరపుపండులోని గింజ తీసివేసి ఆకాళీలో శుద్ధిచేసిన నేపాళాలు రెండు గాని, మూడు గాని పెట్టి దారముతో కట్టి గరిటిలో తేనివేసి, దానిలో యీ ఖర్జూరపుపండును బాగాఉడకపెట్టి, మాత్రలుచేసి ప్రతిరోజూనా ఉదయం ఒక్కొక్క మాత్ర చొప్పున వాడుచుండవలెను

(11) జార్జీలక్కవలె యర్రగానున్న రేలజిగురు కందిగింజంత వేసుకొని నీళ్ళు త్రాగవలయును.

మషకము— నల్లగా మినపగింజవలెనుండు బొబ్బ, లేక, కంతి. లేక, మచ్చ.

మసకలు— కన్నులకు బట్టతెర అడ్డమున్న ట్లుండును.

మహోదరము— అసాధ్యమయిన ఉదరరోగము.

మధుమేహము— మూత్రము తీపెక్కి చిక్కనై తేనెవలె నుండును. యీ మూత్రమును నిలువచేసినను, మూత్రముపిడిచిన ప్రదేశమునను చీమలు పట్టును.

మసూరిక— మశూచికము (తట్టమ్మ)

(1) మశూచికం వచ్చినవెంటనే అరికాలిలో కోరింటాకు నూరినముద్ద పెట్టినయడల కన్నులలో పొక్కులు పోవును.

(2) అరికాళ్ళలోను, అరిచేతులలోను ఆవునెయ్యి మర్దనచేసినయడల కన్నులలో పొచ్చులు పోవును.

మండలకుష్ఠు— పొడలు పొడలుగా లేచెడుకుష్ఠు,

మాద— చప్పినిపోలి, సలువు, బాధ కలిగి గజ్జికురుపులవలె దట్టముగా కలుసుకొనిపోయిన కురుపులు.

ముఖదూషిక— ముఖమునందు లేచెడు యౌవననూచకమయిన (పోత్రపు) పొక్కులు. వీటినే యువానపిటకలు అనికూడా అందురు.

ముఖమంగు— ముఖముపై బయలుదేరిన నల్లటిమచ్చలు.

ముఖరోగము— నాలుక, దవుడలు, నోరు వీటియందుపుండ్లుకలిగియుండును.

ముట్టుదోషము— దోసె అడ్డపడకుండా ముప్పేటను జనపనారతాడు నాజూకుగా పేని తొమ్మిదిముళ్ళువేసి, అదండకు సాంబ్రాణి ధూపం వేసి మెడకు సరిపడేటట్టుగాను, పిల్లలకు వత్తకుండా వుండేలాగుననున్ను కట్టవలెను.

మూఢగర్భము — రక్తగుల్మము చూడవలెను.

మూత్రకృచ్ఛ్రము — మూత్రబంధము. మూత్రాశ్మరి చూడవలెను.

మూత్రసాదము — పిల్లలకు పది లేక. పన్నెండు సంవత్సరములు వయస్సు వచ్చేవరకు నిద్రలో పట్టులేకుండా అయ్యెడు మూత్ర విసర్జనము

(1) రాత్రి పరుండబోయే ముందు విడువకుండా రెండు లేక, మూడు మాసముల సాటు నల్లమందు వేయుచుండవలెను.

మూలశంక — అంతరతామరాకు నూరి నేతితో పెచ్చుచేసి కట్టవలెను.

మేఘురంజి — నీటితో కూడిన మేఘములు ఆకాశమున కనుపించినప్పుడు లేచిన ఉబ్బసము.

మేదోరోగము — మదాత్యయము.

మేహరోగము — కొంచెమించుగా ప్రమేహరోగమును పోలిన రోగము.

మేహపిటకము — కంతులు.

మొలగజ్జి (1) పత్తిఆకులను మెత్తగానూరి ఆముదంలోకలిపి పూయవలెను. (2) పటికిబెల్లం, పటికి, గంధకం, నీళ్ళతో నూరి పూయవలెను.

యకృత్ — బల్ల.

యక్ష్మ — క్షయవ్యాధి

యవప్రళ్య - బార్లిగింజలవలె గుండ్రముగాను, కరినముగాను వుండి మాంసాశ్రితములయిన కురుపులు.

యూప్యరోగము — శరీర మున్నంతవరకు మానకుండా వుండు రోగము.

యోనిబిరుపు — సీమనేపాళపు మానుకు కత్తిగాటు పెట్టగా చిక్కటి పాలు కుచ్చును. వాటితో రసకర్పూరమును కుండపెంకుమీద అరగతీసి అగంధం వేశినయడల బాధ వెంటనే తగ్గును

యోనికంద — గూద.

రక్తస్రావణి — (1) మర్రిఊడకొనలు జీలకర్ర మాత్రలు కట్టి అవుపెరుగుతో ఇవ్వవలెను.

(2) పటికిబెల్లం, గసగసాలు మాత్రలు చేసి ఇవ్వవలెను

రక్తగుల్మము — యీవ్యాధియందు, ముట్టుకాకుండుట, కుచాగ్రములు నల్లబడుట, నోటినుండి నీళ్ళుకారుట, మొదలయిన వేవిళ్ళలక్షణములు కలిగి యుండి, గర్భచలనము ప్రత్యేకావయవములతో చలింపక పిండాకారముగ చలించుట, ఇట్టి

లక్షణములు కలిగి యుండును. యీ వ్యాధియందు పదిమాసములు పూర్తి, అయిన తర్వాతనే గర్భము కాదని రూఢిగా తెలుసుకొనిన ఏమ్మట, గర్భపాతమునకు చేయు చికిత్సలను చెయవలయును

రక్తదోషము— రక్తముచెడుట లేక క్షీణించుటవల్ల బయలుదేరిన రోగము

రక్తపిత్తము — ముక్కు, నోరు యోనిద్వారము, మేఢ్రము,ఆసనము, వీటిలో దేనినుండిఅయినను ఆకస్మాత్తుగా రక్తముప్రవహించువ్యాధి.

రక్తవాతము— రక్తముసరిగా ప్రవహింపక, శరీరమంతకు గాడనో ఒకభాగమునకుచేరి వాపు పోటుకలిగి యర్రగానుండును.

రజోవరోధము— రజస్వలకాకుండుట (మాసగమ్మ)

రసతాపము— సాదరసము అధికముగాగల మందులనుగాని, రసకర్పూరమును గాని, పాషాణాదులనుగాని, వేశసతిర్వ్యత జనించిన (వేదన) బాధ

రాజయక్ష్మ— క్షయరోగము

రుద్రవాతము— ఆకస్మాత్తుగా పకోపించిన దారుణ వాతరోగము

రేచికటి— రాత్రిభాగమున కానరాకుండుట

లక్వా— పక్షవాతమువంటి మూలివంకరపోయెడు వ్యాధి

లింగనాశము— కంటిలోనిసన్నపనశించుట

లూత— కంటి, కొలికిలోగాని దగ్గిరగాని పుట్టిన పుండు

లోధ్రము (ఆలసము) హలీమకమునకు మారు పేర్లు.

వడగొట్టుట — ఎంగెబ్బ (1)తరవాణి, లేతకొబ్బరికాయలోనినీరు మజ్జిగతేట ముంజలు, వీటిలో సుందర్భమయినదానిని ఇవ్వవలయును

వమనము— (1)నల్లదిచెనవేరుతోకగ్గ మూడుచిన్నములు, నీళ్లతోనూరితాగినయడల వాంతులను భోజనంచేస్తే వాంతులు తెప్పించు వాంతులు అధికంగా కావలసినయడల వేడినీళ్ళుతాగవలెను.

వరాహదంష్ట్రము - సూకరదంష్ట్రము, వాపు, దురద, కలిగి, గుదస్థానమున యర్రగానుండువ్రణము.

వరిబీజము — ఏదియో ఒకవృషణము పెద్దదిగాఉండి సలుపు పోటు కలిగి గాని లేకుండాగాని యుండును

వల్మీకము— శ్లీపదము, మెడ, భుజశిరసులు చంకలు హస్తములు పాదములు వాచు, వీటిసంధుల కరము, యీస్థలములయందు పా ముపుట్టవంటి గ్రంధులు జనించి అనేకముల యిన ముఖములు కలిగియుండును

వలీ— శరీరము ముడతలు పడుట

వహ్నిదగ్ధము (రక్ష) కాలుపు

వంధ్యాదోషము— గొడ్రాలితనము.

వధ్య— శరీరమున నూదులుగుచ్చినట్లుండెడుబాధ.

వ్యంగము— మంగు (ముఖమునందుండునల్లటిమచ్చ)

వ్యంగ్యము— ముఖమునయిన లేచెడు నల్లటి లేక యెఱ్ఱటి మచ్చలు

వృషణకచ్ఛువు— వృషణములపైని ఒయలుదేరిన గోకుడుకురుపులు.

వ్రణము— కురుపు లేక నగుపు

వికూజనము— పేగులరచుట

విదాలిక— చంకతాళికురుపు, ఇది గుండ్రని ఆకారము కలిగి గజ్జలయందు గాని చంకలయందు గాని జనించుకురుపు.

విద్రధి— అసాధ్యమయిన ఒల్ల లేక, ఉదరమందొక భాగమును మాత్రము వ్యాపించిన బల్ల

విరోచనములు— మందుపుచ్చుకొను కాలమున విరేచనము నల్లగాగాని, మందురంగు కలిగి గాని, యుండును ఇది దోషముకాదు.

విలంబిక— కిలరాలో అహారాదులను, జీర్ణమగానివ్వక, ఊర్ధ్వాధోభాగములను బంధించి కొన్నిమాసనిలచియున్న దోషము.

వివృతపిటక— మంటకలిగి మేడిపండుమాలె ఉండి, నోరుతెరచుకొని దాని చుట్టూ సన్నని కురుపులు కలిగి యుండును.

విపాదిక— పాదదారి.

విషదోషము— విషప్రయోగముచే జనించిన వ్యాధి.

విషమజ్వరము— ఆహికజ్వరము.

విషూచి— కలరా,

విసర్పి— చప్పి.

విస్ఫోటకము— (మశూచికము) కాలిన పుండ్లి వంటి బొబ్బలుగల రోగము.

వేదన— తాపము

శర్కర— తేనె, నెయ్యి, కొవ్వు వీటిలో చేనియొక్కగాని, ఆకృతివంటి పైత్యముగల చిన్నచిన్న గ్రంథులు.

శర్కరార్బుదము— పయి శర్కరవ్యాధి జనించినపిదప దుర్గంధయుక్తమయిన రక్తపైత్యముగల వ్యాధి,

శ్వాస-- పగర్పు.

శిరోభారము-- తలబరువు.

శిల్పకుష్ఠు-- గ్రంథులుగాలేచెడు కుష్ఠురోగము.

శ్విత్రము-- బొల్లి

శతఘ్ని-- ఉమ్మెత్త కాయవలె అనేకములయిన మాంసాంకురములు కలిగి పోటు, మంటతో కంఠనాళమును అడ్డగించును,

శ్లీపదము-- బోదకాలు.

శ్లేష్మసాన్నివము-- తెమడ పెడలుట రెండుడ్రాముల అట్టరసపాకురసంతో పకడ్రాము ఆల్లపురసంకలిపి యిచ్చినయడల కృమముగాశ్లేష్మము తెగిపడిపోవును.

శోఫ-- వాపు

శోభి-- శరీరమందు బాధలేకుండ బయలుదేరిన ముచ్చలు.

(1) పత్తిగింజలలోని పప్పునూరి రాయుచుండవలయును.

శోష-- నీరసముచే సొమ్మసిల్లుట.

షండదోషము-- నపుంసకత్వము

షండరోగము--

సన్యాసరోగము-- మూర్ఛకంటె ప్రబలమయినది. వెంటనే గాఢమయిన శ్లేష్మవాతఘ్న చికిత్సచేయనిచో తక్షణమే ప్రాణము పోవును, శ్వాస బంధించినచో చికిత్సవలన లాభములేదు సన్యాసరోగికిన్ని శవమునకున్ను భేదమేమన, సన్యాసరోగి కంటిపాపలో ఎదటివాని ప్రతిబింబము కనుపించుచుండును. శవమునకు అట్లు కను పించదు. ఇదియే యీరోగమునకు రోగికిని పరీక్షింపవలసిన గుర్తు. కంటిపాపలో ఎదటివాని ప్రతిబింబము కనుపించకపోయినను, ముక్కులో యీగలు దూరినప్పటికి రోగి చలించకున్నన, ఆట్టిరోగి మృతినొందినట్లు తెలియనగును

సన్నిరుద్ధగుదము-- మలద్వారము సన్నగిలి మలము ధారాళముగా పెడలు టకు సావకాశములేక బాధ పెందుచుండుట.

సంగ్రహణి-- అపాయస్థితిలోవున్న గ్రహణిరోగము

స్తనవిదర్ధి-- చనుకుదురు లేక. చనుకురుపు.

స్వరభంగము-- స్వరహీనము

స్వరభేదము-- స్వరము మారుట.

స్వరహీనము-- (స్వరసాదము) స్వరహీనము

సంధిభంగము-- కీళ్ళు పట్టులేకుండుట.

సూతిక-బాలింతజబ్బు--

సూర్యావర్తము-- ఎండఎక్కినకొలది హెచ్చయ్యెడు సార్శ్వపు నొప్పి

స్నాయురోగము-- కీళ్ళజబ్బు.

స్త్రీదోషము-- సంగమదోషము

సోమరోగము— కుసుమ లేక అప్రయత్నముగా మూత్రము ఒక్కొక్కబొట్టుగా ప్రవహించువ్యాధి

హలీమకము — ముదిరిపోయిన కామిలావ్యాధి.

హృదయబాధర్యము— మనస్థిమితము లేకుండుట.

హల్లాసము— ఓకిరింత

హిక్క— ఎక్కిళ్ళు

సిద్ధ్మ— ఊరిగొలుసొప్పి

హృచ్ఛూల— (ముంతగుండెలో) గుండెలమధ్యపోటు,

అంజనము— కంటిలోకలికముచేయుట (కలికములన్నిటిలోను మిరియపుగంధము చాలామంచిది ఇదిగాక ఇతర కలికములు వేయుటవల్ల ఒక్కొక్కప్పుడు కంటికిఅపాయము, కలుగును మిరియపుగంధంకలికవల్ల మంటతప్ప ఇతర ప్రమాదం వుండదు)

అంతరకుసుమ— కంటిలోపువ్వు.

అంతఃపరిమార్జనము— విరేచనసాధనము

అనులేపన— పైపూత లేక మర్దనా

అనులోమము— పైనుండి కిందికి వ్యాపించుట

అనువాసవస్తి— తైలాదులతో చేయతగిన పిచికారీ (ఎనీమా).

అపతర్పణము (కర్షణము) తీక్ష్ణములైన ఔషధకషాయాదులచే శరీరమును కృశింపచేయుట.

అవపీడనము— నశ్యక్రియ (కొంత మిరియాలు మొదలగు వాటిచూర్ణమును ముక్కురంధ్రములయందు ప్రవేశపెట్టుట.)

అస్థాపవస్తి (అస్థాపనవస్తి) (నిరూహవస్తి) కషాయాదులతో చేయతగినపిచికారీ

ఇచ్ఛాపథ్యము— నూని, పులుపు, ఆవ, గుమ్మడి బచ్చలి, పప్పు, దుంపజాతి, వీటిని తినకుండతేలికగా జీర్ణమగు పదార్థములను భుజించుట.

ఉత్తరబస్తి— మూత్రముకొరకుచేయు పిచికారీ.

ఉద్వరనము— నలుగుపెట్టుట

ఉపనాహస్వేదము – దోషముండు స్థలమందు కట్టుకట్టుట లేక (కాపుట) చమట పట్టుట.

ఊష్మస్వేదము— కషాయాదులతో అవిరిపట్టుట.

కటుమర్దన— కాలిచట్టలు.

కబళక్రియ — కల్కాదులను నమలుట

కలికము— అంజనము,

కషాయము — చితుకకొట్టబడిన ద్రవ్యమును నీటిలోవేసి యెనిమిదవ వంతు మిగిలినట్లు కాచబడినది

కర్ణపూరణ తైలము— కొర్రలనుండి తీయబడిన చమురు.

క్వాథము తేనెవలె చిక్కగా కాచబడినది

క్లేదక్రియ (క్లేదకర్మ) తడిపూత (తడిగుడ్డతో శరీరమును తుడుచుట బటారులో విక్రయింపబడు స్పంజి చాలానీటిని పిల్చుకొనును. అవసరమయినప్పుడు దానితో రోగిశరీరమును తుడిచినయడల తడిగుడ్డతో తుడుచుటకంటె మరుగుగానుండును)

క్షేత్రీకరణము— పాదరసపక్వమున సప్తకంచుకదోషములు (1)నాగదోషము (2) మలదోషము(3)చాంచల్యదోషము (4)విషదోషము (5)గిరిదోషము (6)అగ్నిదోషము (7)స్వతస్సిద్ధదోషము ఇదేఘంటదోషము) లేకుండునట్లుచేసి ఔషధముల యందుపయోగించుటకు తగినస్థితిలోనుంచుట.

రోగిపక్వమున వమనవిరేచనములచే రోగియొక్క శరీరమును శోధించి ఔషధసేవకు యోగ్యమైన దశకు తెచ్చుట.

గండూషము— పుక్కిలించి ఉమ్మివేయుట,

చప్పిడి పథ్యము— ఉప్పు, కారం, వేయకుండా చట్టుడుకునీళ్ళు అన్నం తినుట. లేదా ఆవుపాలలో ఏమియు కలుపుకోకుండా అన్నంమాత్రంకలుపుకొని తినుట.

జతుమూలము— పెండకొరికులు

జంగమవిషము— పాము, తేలు, ఎండిన సాలిపురుగు (పురికొసలని నాడిమా) కుక్కపిల్లలయినవి వీట్లకాటునె వివించిన విషము

జంగపుస్నేహము-- నెయ్యి, కొవ్వు మొదలయినవి.

డగ్గుత్తిక-- గద్గదస్వరము.

తంద్ర-- కునికిపాట్లు లేక సోమరితనము.

తప్తఖల్వము-- మేకపెంటికలన, ఊకను కలిపి రాజవేసి అదిబాగా కాలిన తర్వాత దానిని తీసివేసి వేడెక్కినప్రదేశమున ఖల్వమునుఉంచి, ఆఖల్వమున మందు మర్దన ప్రారంభింపవలయును దానికే తప్తఖల్వమని వైద్యశాస్త్రమున సంజ్ఞ.

తర్పణము-- (సంతర్పణము) (బృంహణము) ఔషధము ఆహారము మొదల యినవాటిచే శరీరబలముకొరకు చేయబడు చికిత్స

తాపస్వేదము-- ఇది 6 విధములు.

(1) అంగారస్వేదము (2) గరిటిలో లేక పెకులో నిప్పులు పోసిగాని కొరకంచుతో గాని కాచుట

(2) మధ్యభాగమందు 2 ½ అంగుళములు కాళీవుండులాగున చుట్టకుదురుచుట్టి రోగి యొక్క నెత్తికుంచి కోరమతోకోరిన జిల్లేడువేరుయొక్క పొట్టు అచుట్టుకుదురు నిండా గుల్లగాపోసి నిప్పలను చెంబులోపోసి పచ్చికమ్మలతోగాని, పట్టకారులతో గాని ఆనిప్పులుగల చెంబును జాగ్రత్తగా పట్టుకొని చుట్టకుదురుపై రోగికి ప్రమాదము కాకుండా చూచుచు కాచవలెను (ఇట్లుచేయుటవలన వేడిచమురులో ముంచి పెట్టిన మిరియాలమూట అంతిపనిచేయును)

(2) కపాలస్వేదము-- పెంకులను నిప్పులమీద కాచి కాపడము పెట్టుట.

(3) కందుకస్వేదము-- ఒట్టును బంతివలెచుట్టి కాచుట.

(4) వస్త్రస్వేదము-- వస్త్రమును నిప్పులమీద కాచి, దానితో కాచుట.

(5) వాలుకాస్వేదము-- యిసుక మొదలయిన వాటిని వేయించి ఆముదపాకులలో పోసికాచుట

(6) హస్తస్వేదము-- చేతులను నిప్పులమీద గాచి కాపడము పెట్టుట.

ఏస్వేదమయినాసరే ఆహారము జీర్ణమయిన తర్వాత రోగిని గాలిలేని స్థల మందు కూర్చుండబెట్టి చేయవలెను. హృదయము, వృషణములయందు మాత్రము యీస్వేదములను ఉపాయముతో జాగ్రతగా చేయవలయును.

దగ్ధస్వేదము-- (1) మసలకాచిన నీటిలో పసుపు వైచి శరీరమునైని గుడ్డ ముంచిగిడి అవిరిని పీల్చుట.

(2) కషాయాదులనుగాని, గోరువెచ్చని నీటిని గాని డేగిసాలోపోసి బొడ్డు మునుగునట్లు కూర్చుండుట.

ద్వంద్వమేలాపకాషధములు-- నాభివెలిగారములు మహిసాక్షీ శిలాజిత్తులు, తారమాక్షీక హేమమాక్షీకములు, పాపరిచెట్లుచిట్టమాండూరములు,

ధాతువాదము-- బంగారమును పుట్టింతుమని వాదించుట.

నళ్యము-- (నళ్యకర్మ) (నావనము) అవపీడనము (ముక్కు-తోపీల్చుతగినది)

నిజరసము-- కలగలుపులేకుండా ద్రవ్యమునుండి తీయబడిన రసము

నిరూహము-- ఆస్థాపనవస్తి.

ప్రతిసారణము-- జిహ్వాదోషము పోవుటకొరకు నాలుకపైని రాయతగిన ద్రవ్యము

ప్రతిలోమము-- కిందినుండి పైకివ్యాపించుట.

పంచకర్మలు-- (1)వమనము (2)విరేచనము (3)నళ్యము (4)నిరూహము (పిచికారీ) (5)అనువాసనము (ఎనీమా.)

ఫాంటము-- మసల కాగుచున్న నీటియందు చూర్ణముచేయని ద్రవ్యములను వేసి తయారు చేయబడిన కషాయము

బహిఃపరిమార్జనము-- రుద్దుట (తోముట)

భావన -- ఊరబెట్టుట

మరిచాళ్యము-- తేనె

మంథము-- శర్కర, దాక్ష,చెరుకు మొదలయినవాటితో సిద్ధముచేయబడినది

యూషము-- పెసలు మొదలైనవాటితో చేయ డిన కట్టు

రక్త మోక్షము-- రక్తమును శరీరమునుండి పయకితీయుట.

రసము-- చితుకకొట్టబడిన యెండుద్రవ్యములను వేసి, రెండు లేక, మూడు పాంగులను పాంగించినది, లేక, పచ్చిద్రవ్యమునుండి పిండి తీసిన నిజరసము.

రసవాదము-- ఇమునుగాని రాగిని గాని బంగారముచేయుదుమనియు, మాలికలను సంపాదించి తెచ్చెదమనియు చెప్పుట,

లగణము-- కంటిరెప్ప లోపలిభాగమందు జనించి నొప్పి లేకుండా వుండుగ్రంథి, దీనిని నగణమని కూడాఅంటారు.

లంఘనము — రోగమందు ఆహారము లేకుండా ఉండుస్థితి (ఉపవాసము) దీనియందు భేదములగలవు

లాజమండెము — పేలాలగంజి

లేపనకల్పము — మర్దనా (లేపనము,)

వప్ప — ఒచికారిలోవుండు దండము

వ్యధ — శరీరమున సూదులు గుచ్చినట్లుండు బాధ.

వ్యాయామము — పరిశ్రమ లేక సంచారము

వికూజనము — పేగులరచుట

విశ్వామిత్రకి పాలము — ఎంగాణిపాత్ర

విషమాశనము హెచ్చుగాగాని తక్కువగాగాని భుజించుట

విషవాదము - ప్రతివస్తువయందు విషము కలదని వాదించుట

వేగము — మలము లేకమూత్రము, లేకవాంతి లేక ఇవన్నియు.

వేగవారణము -- మలమునుగాని మూత్రమునుగాని లేక వీటనన్నిటిని గాని బిగపట్టుట

వేసవారము పోపు (వుషాళి)

శిరోవస్తి — ఎండి మెదడైనవాటితో శిరస్సుమీద కుండుకట్టి దానియందు తైలక షాయాదులను పోయుట

శూకము - నీటియందుండు కప్ప

షష్టికధాన్యము - అరువది దినములకు పండుధాన్యము.

సముద్రఫేనము సముద్రఫలమురుగు.

సంశోధనకల్పము విరోచనమునకు గాని, వాంతులకు గాని యీరెండిటికి గాని ఇచ్చు మందు

సాంగశీతలము — వేడి దానంతట అది చల్లారేవరకు ఉంచుట.

సాత్మ్యము — అలవాటు.

స్థావరవిషము — వసనాభి, నల్లమందు, గన్నేరుపప్పు, గచ్చపప్పు, ముషిణి గింజలు మొదలైనవి.

స్థావరస్నేహము — నువ్వులనూనె, కొబ్బరినూనె, ఆముదము, ఆవనూనె మొదలైనవి.

స్నాతకులు— (1) వంశము నిలుపుకొనుటకొరకు పెండ్లియాడదలచి అందు నిమిత్తమై ధన మార్జించువాడు.
(2) తనకున్న ధనమంతయు యాగదక్షిణగా యిచ్చివేసి, తనజీవితమునిమిత్తమై ధన మార్జించువాడు
(3) తెరువరి (తోడుపడచువాడు)
(4) యాగముచేయుతలంపుతో ధనమార్జించువాడు
(5) తల్లితండ్రులు గురువులు మొదలైనవారిని పోషించుటకొరకు ధనమార్జించువాడు.
(6) వేదాభ్యాసము చేయువాడు
(7) రోగపీడితుడు వీరు ఏడుగురున్ను స్నాతకులు అని చెప్పబడుదురు.

సిరామోక్షణము— నరములను తెగగొట్టుట

నూక్తము— తేనె నెయ్యి, బెల్లము, ఉదకము, ద్రాక్ష, దానిమ్మ, కంద మూలములు, ఇతరఫలములు, తైలములు, లవణములు, మద్యభేదములు మొదలైన వాటి సమ్మేళనముతో తయారుచేయబడిన పానకము (పిరిప్)

సేచనము— శరీరమునందు నీళ్ళు మొదలైనవాటిని చిలకరించుట

హనుగ్రహము— కాలిచట్టలు కొట్టుకొనుట

హిమకల్పనము— కాచకుండా యిచ్చెడు ద్రాక్షరసము, మొదలైనవి (శీతకషాయాదులు)

అగదము— దిరిశనచెట్టుయొక్క ఆకు, తొక్క, పువ్వు, పేరు, పండు వీటి సముదాయము. ఇది సర్పవిషమును హరించును

ఆమ్లచతుష్టయము— రేగు, చానిమ్మ, చింత, ఫలిచింత ఇది అరుచి, వాంతి పైత్యము మొదలైనవాటిని హరించును

చాతుర్జాతములు— ఏలకులు, లవంగాలు, లవంగపత్రి) నాగకేసరములు వీటి చూర్ణము లేక, కషాయము వాంతి, ఎక్కిళ్ళు, అతిసారము మొదలైన వాటిని హరించి కాంతిని బలమును ఇచ్చును.

చాతుర్భద్రికములు— అతివస, తుంగముస్తలు, తిప్పతీగె, శుంఠి వీటిచూర్ణము లేక కషాయము ఆమదోషమును, అతిసారమును హరించును

త్రికటుకములు-- కొంరి, పిప్పలి, మరియాలు వీటిచూర్ణము లేక కషాయము. అగ్నిమాంద్యము, శ్లేష్మము, కుష్ఠము. వాతము,జ్వరము మొదలయినవాటినిహరించును

త్రిజాతికములు-- చాతుర్జాతకములలో నాగకేసరములు గాక మిగిలినవి. ఇవి చాతుర్జాతక గుణముకలవి.

త్రిఫలములు-- కరక్కాయ, తాడికాయ, ఉసిరికాయ వీటి చూర్ణము లేక కషాయము రక్తదోషము, వాతము, అగ్నిమాంద్యము. కుష్ఠము, మూలశంక త్రిదోషములు మొదలైనవాటిని హరించును.

దశమూలములు-- మారేడు, గుమ్మడు. తక్కలి, కలిగొట్టు, డుండుకము (గురుపంచమూలములు) మయ్యాకుపొన్న, కోలపొన్న, ములకవాకుడు పల్లేరు (లఘుపంచమూలములు) ఇవి రెండును కలిసి దశమూలములు. గురుపంచమూల కషాయము కఫవాతమును, లఘుపంచమూల కషాయము పిత్తమును, దశమూలకషాయము త్రిదోషజనితవ్యాధులను హరించును

పంచకోలములు— చవ్యము చిత్రిమూలము పిప్పలి పిప్పలిమొళ్ళు వీటి చూర్ణము లేక కషాయము. సన్ని పాతము మహోదరము మలబంధము శూల విరేచన బంధము వాతము గుల్మరోగము మొదలైన వాటిని హరించును.

పంచగవ్యము— గోవుయొక్క మూత్రము పురీషము పాలు పెరుగు నెయ్యి ఇది సమస్తపాపములను, గుల్మమును అనేకవిధములైన వ్యాధులను సర్వవిషములను హరించును

పంచసుగంధములు, తక్కోలములు పోక జాజికాయ పచ్చకర్పూరము లవంగములు వీటిచూర్ణము క్రిములను శైత్యదోషమును అగ్నిమాంద్యము మొదలైన వాటిని హరించును.

ఫలపంచామ్లములు-- చింత నారదబ్బ నిమ్మ ఫల్లపిబ్బలి మాదీఫలము ఇవి దాహమును, వాంతిని, అరుచిని, రక్తదోషమును, అగ్నిమాంద్యము మొదలైన వాటిని హరించును

లవణత్రయము -- సైంధవలవణము, సౌవర్చలవణము, బిడాలవణము ఇవి అగ్నిమాంద్యము వాతము, గుల్మవ్యాధులు మొదలైనవాటిని హరించును

యక్షకర్దమం-- అగరుగంధము, కస్తూరి, కుంకుమపువ్వు, చందనము, పచ్చకర్పూరము, వీటిసముదాయమును శరీరమునకు పూసుకొనినయడల దుర్గంధమును పోగొట్టి పరిమళమును, రంజకత్వమును వశ్యమునుచేయును.

శ్లో॥ భవంతు మూలా న్యఖిలాని భూమ్యాం
సంత్వశ్వినాభా భిషజ స్సమస్తాః ।
పర్యాంతు గోగా స్సర్వరితపర్జాతిం
జీవంతు లోకా నిరుజ శ్శతాబ్దం ॥

తా॥ భూమియందు సమస్త ఓషధులు వృద్ధినొందుగాక వైద్యవృత్తియందున్న వారందరు, అశ్వినీదేవతలతో సమానప్రజ్ఞగలవారగుదురుగాక రోగములన్నియు శీఘ్రముగా శాంతించుచుండుగాక ప్రజలందరు రోగవిహీనులై నూరు సంవత్సరములు జీవింతురుగాక.

ఇతి శ్రీ చితాగ్నిదహనసంగ్రహాఖ్యే శ్రీ సోమయాజిసత్పథే
సత్పథప్రకరణము సంపూర్ణప్రకరణమ్
సర్వంసమాప్తమ్.

తప్పులపట్టిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
11	2	మేము	నీవు
”	3	గలము	గిలవు
32	4	వరాసు	వోర్వరాసు
36	28	రుగ్లాం	రుగ్లం
39	17	నుచికిత్సికిత్స	సుచికిత్సకస్య
45	15	సమూహూయచ	సమూహూయతి
46	2	రుజుత్వ	ఋజుత్వ
49	3	శగ్ఘరణ	శరుగ్ఘరణ
59	11	అహార	వాహార
70	21	కషాయ	తిక్తరసము, వాయువు, ఆకాశము పీటిచేకటు
”	22	తిక్త (వగరు)	కషాయ
74	6	శేశః	శేశః
77	22	పరివిపదం	పరిపదం
79	14	చేపేపు	చాపేపు
105	24	తేవ్యస్తి	తకాస్తి
108	10	వచ్ఛపుచ్ఛ	వర్సపుచ్ఛ
”	13	వచ్ఛపు ఛ	వర్సపుచ్ఛ
109	4	చాహార	వాహార
110	1	మెతుకులను	పనులను
”	”	బిందువులచే	పనులను విడచి
110	17	రుగ్లాం	రుగ్ల
112	16	ఒవా	విసా
113	16	పరివానీత్య	నివానీతవ్యం
116	15	రుగ్లాం	రుగ్లే
119	14	శ్వాశ్రిమ	శ్వప
122	3	ఇమోత్తమాంగే,	ఇహోత్తమాంగే
132	13	భుక్తేకయం	భుక్తే శేకేయం

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
134	4	ఋరస్య	ఋరశ్చ
147	11	తధోం	తధాం
149	4	దప్తిశ్చ	వస్తిశ్చ
”	5	దూధ్మా నాదుశ్చ	దాధ్మానాగ్రుక్ష్మ
158	20	ముక్తాసనాయాం	ముక్తాసనాయాం
164	26	దేహేతి	దేహీతి
169	25	వ్యాధిణి కాలం	వ్యాధికాలం
171	5	రుగాకృతీ:	దృగాకృతీ:
”	13	వాక్రందితో	ఆక్రందితో
173	19	సుర్విషమ	దుర్విషమ
”	28	పృథారోగ వతాం	మ్రియస్సన్ప్రస్వ రుజాం
”	29	తత్రిగుణా	పంచగుణా
”	30	హృచ్ఛ్వాస తస్త్రత్రచతు ర్గణేన	హృచ్ఛ్వాదమా శ్రిత్య సప్తవ వాడీ
174	1	ఆరు	మూడు
”	2	మూడురెట్లధి	ఐదురెట్లధి
”	3	వాలుగురెట్లధక	సమాన
”	11	భాగ్రజకం	భాజకం
175	14	అద్యం	డాద్యం
177	21	సన్నిమూర్ఛ	సన్ని పాత
198	27	పూర్వానురక్త	పూర్వానురక్త
201	21	రభి	రపి
218	26	ఋతధు	ఋధధు
”	27	వక్తోసమ్యా	వక్తాసమ్యా
222	5	సకామం	పరికామం
229	1	ఎపవ్యాయ:	పరిపత్తేయ: